కేబుల్ వ్యవస్థతో పాటు డైరక్ట్ టూ హోమ్ (డిజిటల్ టివి) కూడా విస్తరిస్తోంది. పెద్ద పెద్ద కంపెనీలు వీటిని నడుపుతున్నాయి. కేబుల్ వ్యవస్థపై కొద్దిమంది గుత్తాధిపత్యం నడుస్తోంది. వారు ఏ ఛానల్‌కు ఎంత ప్రాధాన్యతనివ్వాలో నిర్ణయిస్తారు. అనేక పట్టణాల్లో రాజకీయనాయకులే వాటిని నియంత్రిస్తున్నారు. కర్నాటకలో గాలి బ్రదర్స్ 10 జిల్లాల్లో కేబుల్ వ్యవస్థను నియంత్రిస్తున్నారు. కర్నూలు జిల్లాలో సిపియంకు అనుకూలంగా వార్త వస్తే వెంటనే ఆ ఛానల్‌ను కట్ చేస్తున్నట్లు ఇటీవల వెల్లడైంది. స్థానిక ఎమ్మెల్యేకు దీనిపై నియంత్రణ ఉండటమే కారణం. ఫలితంగా మీడియా ద్వారా పాలకపార్టీల భావజాలమే ప్రధానంగా నడుస్తోంది. వామపక్ష ప్రభావం తగ్గిపోతోంది. పత్రికలు, టివీలే కాకుండా ఇంటర్‌నెట్, మొబైల్స్‌లు నూతన ప్రచార సాధనాలుగా ప్రవేశించాయి. ఇవి కూడా వేగంగా విస్తరిస్తున్నాయి.

ఈ పూర్వరంగంలో వ్యాపారధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని పురిగొల్పే మీడియా ఆవశ్యకత ఎంతైనా ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఇది చాలా బలహీనంగా కూడా ఉంది. దీన్ని బలపరచుకోవడం, మరింత ముందుకు తీసుకుపోవడానికున్న అవకాశాలను పరిశీలించాలి.

ప్రత్యామ్నాయ మీడియా.. అవరోధాలు

ముందుగా ప్రత్యామ్నాయ మీడియాకున్న అవరోధాలేంటో పరిశీలిద్దాం... 1. పెట్టుబడి ఎక్కువగా అవసరం కావడం, 2. వృత్తి నైపుణ్యం కలిగిన సాంకేతిక సిబ్బంది అవసరం ఎక్కువగా ఉండటం, 3. యాడ్స్ కోసం బడా కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడాల్సి రావడం. 4. సెన్సేషన్ పేరుతో పోటీలో నెగ్గుకు రాగలగడం, 5. వార్త ఏజెన్సీలపై బహుళజాతి గుత్త కంపెనీల ఆధిపత్యం, 6. సర్వర్లు, ఇంటర్‌నెట్ కేబుల్స్, ఉపగ్రహ లింకేజీలు అంతర్జాతీయ గుత్తాధిపత్యంలో ఉండటం, 7. చౌకబారు ప్రచారాలతో ప్రజలను (వీక్షకులను) ఆకర్షించడం - దానితో వాస్తవం పోటీ పడలేకపోవడం... ఇంకా ఇంకా ఇలా ఎన్నో అవరోధాలు ఎదుర్కొని ముందుకుపోవాలి. అన్నింటిలోకి ముఖ్యమైంది ఈ అవరోధాలన్నింటికీ ఎదురొడ్డి, ప్రజల హృదయాలను గెలుచుకోవడం.

అవకాశాలు

1) ఇంటర్‌నెట్ లాంటి సాధనాలు అందరికీ అందుబాటులోకి రావడం ఇటీవల కాలంలో గొప్ప మార్పు కింద చెప్పుకోవచ్చు. దీనిద్వారా తాజా వార్తలందించవచ్చు. ఆడియో, వీడియో కార్యక్రమాలు ప్రసారంచేయొచ్చు. ఆఖరికి లైవ్ ప్రసారం చేసే అవకాశం కూడా లభిస్తుంది. సాపేక్షంగా ఖర్చు చాలా తక్కువ. ఇంటర్‌నెట్ ద్వారా లభిస్తున్న సేవలు చాలానే ఉన్నాయి. వెబ్‌సైట్ ద్వారా వార్తలు, వ్యాఖ్యానాలు అందించడమే కాదు నెటిజెన్స్‌ను భాగస్వాముల్ని చేయొచ్చు. వారి అభిప్రాయాలను సేకరించి చర్చల్ని నిర్వహించవచ్చు. ఇది ఒకరకంగా ఉత్తమోత్తమ సాధనం కూడా. దీన్నే ఇంటరాక్టివ్ మీడియా అంటారు. ఇంటర్‌నెట్ ద్వారా టెలివిజన్ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. ఐపిటివి తాజాగా వచ్చిన కాన్సెప్ట్. జి3 స్పెక్ట్రమ్ అందుబాటులోకి వచ్చాక లైవ్ టెలివిజన్ కార్యక్రమాలను సులభంగా ప్రసారం చేయొచ్చు. అభ్యుదయ గీతాలను, ముఖ్యమైన ఉపన్యాసాలను ఆడియో ఫైల్సు రూపంలో ఇంటర్‌నెట్‌లో అప్‌లోడ్ చేయొచ్చు. వీడియో క్లిప్పింగ్సును యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేయొచ్చు.

సెల్‌ఫోనూ ప్రచారసాధనమే

ఇండియాలో గత దశాబ్దకాలంలో సెల్‌ఫోన్ విప్లవం వచ్చింది. ఇన్‌కమింగ్‌కాల్స్ ఉచితంగా లభించడంతో సామాన్యులు సైతం మొబైల్‌ను కొనుక్కుంటున్నారు. మన దేశంలో 40 శాతం మందికి సెల్‌ఫోన్‌లున్నట్లు ఒక అంచనా. ఆపరేటర్స్ తమ మధ్యనున్న పోటీతో అనేకరకాల స్కీముల్ని ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతానికివి చౌకగా లభ్యమవుతున్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య సంబంధాలనే కాదు టెలికాన్ఫరెన్సుల రూపంలో అనేకమంది ఒకేసారి అభిప్రాయాలను మార్పిడి చేసుకోవచ్చు. ఇందులో ఉండే ఎస్ఎంఎస్‌ల సౌకర్యం, మెయిల్ సర్వీసు, వాయిస్ రికార్డింగు, ఫొటో, వీడియో రికార్డింగు వగైరా అనేక మల్టీమీడియా సౌకర్యాలన్నీ ప్రచారాందోళనా సాధనాలే. తమ ఫోన్లలో ఉండే సౌకర్యాలను చాలా మంది ఉపయోగించుకోగలిగిన స్థితిలోలేరు. ఆధునిక (లేదా స్మార్ట్) ఫోన్లను ప్రతిష్టకోసమే కొంతమంది వినియోగిస్తుంటారు. అలా డబ్బు వృథా చేసుకునేకన్నా దాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటేనే సమాజానికి లాభం. లేకుంటే అది శాస్త్ర దుర్వినియోగం కిందకే వస్తుంది. ముఖ్యంగా సామాజిక దృక్పథం కలిగిన కార్యకర్తలు ఈ అవకాశాలను చైతన్యవంతంగా ఉపయోగించుకోవాలి.

సోషల్ నెట్‌వర్కింగ్: నేడు అనేక రకాల సోషల్ నెట్‌వర్కింగ్ సైట్స్ వెలువడుతున్నాయి. వీటికి పెద్ద సంఖ్యలో ఖాతాదారులున్నారు. ప్రధానంగా వ్యాపారులు తమ సరుకుల ప్రచారానికి దీనిని ఉపయోగించుకుంటున్నారు. సామాజిక, ప్రగతిశీల భావాల వ్యాప్తికి వీటిని ఉపయోగించుకోవచ్చు. ప్రపంచంలో అనేకమందితో కొత్త పరిచయాలు ఏర్పరచుకోవచ్చు. ఇందులో అందరూ జర్నలిస్టులే. అందరూ పాఠకులే.

టెక్నాలజీ కన్వర్జన్స్: క్రమంగా వివిధ రకాల మీడియాల మధ్య సమన్వయం పెరుగుతోంది. ఇంటర్నెట్, టివి, మొబైల్, ప్రింట్‌మీడియా, ఈ నాలుగు ఒకదానిపై ఒకటి ఆధారపడడమే కాకుండా పరస్పరం ప్రభావితం చేసుకుంటూ మిళితమవుతున్నాయి. ఈ గొలుసులో ఏ లింకు ద్వారానైనా మిగతా వాటిలో ప్రవేశించే అవకాశం వుంది. ప్రత్యామ్నాయ మీడియా కోసం కృషి చేసేవారు దీనిని ఉపయోగించుకోవడంలో సాధ్యాసాధ్యాలపై కూడా దృష్టి సారించాలి.

ఇక టెలివిజన్ విషయానికొస్తే దీని నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకున్నది. అదే సమయంలో ఇది అన్నింటిలోకి ఉత్తమోత్తమ సాధనంగా కూడా ఉంది. దీని ప్రాధాన్యతను గుర్తించే దేశంలో ప్రగతిశీల సంస్థలు, పార్టీలు దీనిపై దృష్టి పెడుతున్నాయి. అమెరికా సమాచార గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా ఆల్‌జజీరా టీవీ పోరాడుతున్న విషయం నేడు ప్రపంచ ప్రజలందరి దృష్టికి వచ్చింది. అలాగే లాటిన్ అమెరికాలో టెలిసుర్ (వెనిజులాలో) ఆరంభమైంది. కేరళలో సిపియం ఆధ్వర్యాన కైరాలి సృష్టించిన సంచలనం అందరికీ తెలిసిందే. ఇది విజయవంతమైన ప్రయోగం. మొదట్లో అనేక ఒడిదుడుకుల్ని ఎదుర్కొన్న ఈ ఛానల్ నేడు లాభాల బాటలో నడవడమే కాకుండా, అదనంగా మరో రెండు ఛానళ్లను అనుబంధం చేసింది. షేర్ హోల్డర్లకు మొదటిసారి ఈ సంవత్సరం డివిడెండు కూడా ప్రకటించారు. ఇందులో ఏ షేర్‌హోల్డర్‌కూ గుత్తాధిపత్యం లేదు. అదే దీని ప్రత్యేకత. బెంగాల్‌లో కొంతమంది వామపక్ష అభిమానులు ఛానల్ పెట్టి ప్రజాతంత్ర ఉద్యమానికి పరోక్షంగా సహకరిస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో విభిన్నమైన ప్రయోగాలు జరిగాయి. అయితే మిగతాచోట్ల ఇలాంటి ప్రయోగం జరగలేదు. వామపక్షపార్టీలు బలహీనంగా ఉండటమే దీనికి కారణం. అనేకచోట్ల కార్పొరేట్ రంగంలో ఉన్న ఛానళ్లలో అభ్యుదయవాదులు పనిచేస్తున్నారు. వారు తమ శక్తి కొలదీ వామపక్ష భావజాల ప్రచారానికి సహకరిస్తున్నారు. కాని అది ప్రధానంగా కొన్నితరహా అంశాలకే, సమస్యలకే పరిమితమవుతోంది. కొంతమంది జర్నలిస్టు మిత్రులకు వామపక్ష భావజాలానికి, అస్థిత్వ రాజకీయాలకు మధ్య విభజన రేఖ అర్థం కావడం లేదు. రెంటినీ గందరగోళపరుస్తుంటారు కూడా. జాతీయ ముఖ్యంగా ప్రాంతీయస్థాయి అంశాల్లో వారిది నిర్ణయాత్మక శక్తికాదు. యజమానులు చెప్పినట్లు నడుచుకోవాల్సిందే. అయితే వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమస్థాయి, శక్తిని బట్టి అనేక రాష్ట్రాల్లో వారికీ కొంత సమయం కేటాయిస్తున్నారు. ఎందుకంటే వారి వెనుకా ప్రజలున్నారు. వారూ టీవీలను చూడాలి. తమ టిఆర్‌పీ రేటు పెంచుకోవాలంటే వామపక్ష అభిమానులు చూడకుండా అందులోనూ న్యూస్‌ఛానల్స్‌లో సాధ్యం కాదు. యజమానులు వారి స్వంత అజెండాలకనుగుణంగా వార్తల్ని మలుస్తుంటారు. అది ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉంటే దాన్ని వ్యతిరేకించేటప్పుడు వామపక్షశక్తుల మద్దతుంటే ప్రజల్ని మరింత సులభంగా అంగీకరింప చేసుకోవచ్చన్న తపనతో కూడా కొంత సమయం వారికి కేటాయిస్తారు. ఇలా ఆయా సందర్భాలను బట్టి ఈ అవకశాలను తగినవిధంగా వామపక్ష ఉద్యమకార్యకర్తలు ఉపయోగించుకోవాలి. అదే సమయంలో వామపక్ష ఉద్యమకార్యకర్తలు వ్యక్తిగత ప్రచారం కోసం పాకులాడకూడదు. అది పార్టీ ప్రతిష్ఠను దిగజారుస్తుంది. ఉద్యమ కర్తవ్యంలో భాగంగానే ప్రచారాన్నీ చూడాలి తప్ప, ప్రచార పటాటోపంలో పడిపోయి తమనుతాము మరచిపోయే పరిస్థితి రాకూడదు.

ఇక పత్రికలు. కమ్యూనిస్టుల చేతిలో ఇదొక సంప్రదాయక సాధనం. కమ్యూనిస్టు ఉద్యమ ప్రారంభం నుండి ప్రచారం కోసం పత్రికల మీదనే ఆధారపడుతున్నారు. స్వాతంత్ర్యోద్యమంలోనూ మన నాయకులు దీన్నే ప్రధాన సాధనంగా ఎంచుకున్నారు. గాంధీ సైతం ఎడిటర్ అవతారం ఎత్తి ప్రజలకు చేరువ కావడానికి, తన పంథాను ప్రజల్లోకి తీసుకుపోయి వారిని సంఘటితపర్చడానికి ప్రయత్నించారు. లెనిన్ పత్రికలను ప్రచారందోళనా సాధనంగానే గాక దాన్నొక సంఘటిత ఆర్గనైజర్‌గా భావించారు. పత్రికను

కార్మికుల్లోకి తీసుకుపోవడం కష్టసాధ్యంగా ఉండే రోజుల్లో దాని సర్క్యులేషన్ కోసం చేసే కృషే ఒక పెద్ద ఉద్యమంగా ఉండేది. ఎంతో నిర్బంధం, అడ్డంకుల మధ్య జయప్రదంగా పత్రికలను నడిపారు. దాన్ని సమిష్టిగా చదివేవారు. చదువురాని వారికి చదివి వినిపించడం ఉద్యమంగా సాగేది. సుందరయ్య, ఇయంఎస్ నంబూద్రిపాద్‌లాంటి త్యాగధనులు తమ ఆస్తిపాస్తుల్ని అమ్మి, పత్రికలను ఆరంభించారు. మన రాష్ట్రంలోనూ డి.వి. సుబ్బారావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు లాంటి వారు అనేకమంది పత్రికల వ్యాప్తికి సహకరించారు. అయితే నేడు టీవీల రాకతో పత్రికల స్వరూప స్వభావాలూ మారిపోయాయి. టీవీలలో కవర్ కాని అంశాలను విభిన్నరీతిలో, గ్రాఫిక్స్‌తో తప్పకుండా పత్రికలు చదవకపోతే ఏదో కోల్పోతామన్న భావన కలిగిస్తున్నాయి. అందువల్లే మన దేశంలో పత్రికలు నిలదొక్కుకోగలిగాయి. వాటి సర్క్యులేషన్ పెరుగుతోంది. ఆధునీకరించబడిన పత్రికలతో పోల్చుకుంటే వామపక్ష పత్రికలు బాగా వెనుకబడ్డాయి. కేరళ, బెంగాల్‌లో కొంతవరకు ఈ పోటీని తట్టుకొని ప్రజల్లోకి పోగలుగుతున్నాయి. దేశాభిమాని కేరళలో మూడో స్థానంలో ఉంది. ఐదు లక్షలకు పైగా సర్క్యులేషన్‌తో దూసుకుపోతోంది. దుబాయి, బెంగళూరులో కూడా ఎడిషన్లు పెట్టింది. బెంగాల్‌లో మూడున్నర లక్షల సర్క్యులేషన్‌తో ఐదో స్థానంలో ఉంది. త్రిపురలో ఆదర్శంతంగా సిపియం దినపత్రిక మొదటిస్థానంలో ఉంది. 32 లక్షల జనాభాతో దేశంలోనే అతి చిన్న రాష్ట్రంగా, అందులోనూ గిరిజనులెక్కువగా ఉన్న ఈ ఈశాన్య రాష్ట్రంలో దాదాపు 30 వేల సర్క్యులేషన్ కలిగి ఉండటం చిన్న విషయమేమీ కాదు. ఇది నిజంగా ప్రజాతంత్ర ఉద్యమ ఘనతే. అది ఆ రాష్ట్ర ప్రజల చైతన్యస్థాయికి నిదర్శనం. ఇదే స్థాయిలో మన రాష్ట్రంలోనూ ప్రజాశక్తిని ముందుకు తీసుకుపోగలిగితే ప్రత్యామ్నాయ మీడియా నిర్మాణంలో అదొక పెద్ద ముందడుగవుతుంది.

ఆధునికతకు విషయం, రూపం రెండూ ముఖ్యమే

ఒక మంచి విషయం ప్రజల్లోకి పోవాలంటే దానికి మంచి రూపం తోడైనప్పుడే సాధ్యమవుతుంది. మంచి రూపం రావాలంటే మంచి మిషన్లు, టెక్నాలజీ, వృత్తి నైపుణ్యం ఎంత అవసరమో అంతకన్నా ఎక్కువగా సృజనాత్మకతా ఉండాలి. దీనికి పెట్టుబడి అవసరం లేదు. చైనా, రష్యా క్యూబా, వియత్నాం విప్లవాల్లో సామాన్య కార్మికులు, రైతులు ఎంతో సృజనాత్మకతను ప్రదర్శించారని పుస్తకాల్లో చదువుకొని ఉత్సాహపడుతుంటాం. అదే విప్లవ స్ఫూర్తిని మనం ప్రదర్శించలేమా అని ప్రశ్నించుకోవాలి. సబెడిటరే ప్రథమ పాఠకుడన్న విమర్శనాత్మక దృష్టితో పనిచేస్తే ప్రత్యామ్నాయ మీడియా అభివృద్ధిని సాధించడం సులభ సాధ్యమవుతుంది. ◆

ఆంధ్రప్రదేశ్‌లో భూ వినియోగం

(హెక్టార్లలో)

వ.నెం.	వివరములు	2004-05	2005-06	2006-07	2007-08	2008-09
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	మొత్తం భూ విస్తీర్ణం	2,74,40,049	2,74,40,049	2,75,04,500	2,75,04,500	2,75,04,500
2.	అడవులు	61,99,225	61,99,225	62,10,369	62,10,369	62,10,369
3.	పడావు, సాగులోలేని విస్తీర్ణం	20,83,664	20,83,664	20,97,779	20,59,435	20,55,568
4.	వ్యవసాయేతర అవసరాలకోసం భూమి	26,07,795	26,15,481	25,91,194	26,37,160	26,51,817
5.	సాగుకు యోగ్యంకాని భూమి	6,94,418	6,92,128	6,95,495	6,58,864	6,49,648
6.	పశువుల మేత బీళ్లు	6,76,062	6,76,062	6,02,308	5,71,055	5,68,762
7.	నికర సాగులో చూపని భూములు (మొక్కలు, చెట్లు, పొదలతో కూడుకున్నవి)	2,77,805	2,77,653	3,19,845	3,05,519	2,98,747
8.	ప్రస్తుతం బీడుగా పడివున్న భూములు	28,18,639	24,34,190	31,66,317	27,19,180	26,23,528
9.	ఇతర బీడు భూములు	16,50,702	16,23,024	15,82,839	15,00,018	14,87,789
10.	నికర సాగులో వున్న భూములు	1,04,31,739	1,08,38,622	1,02,38,354	1,08,42,900	1,09,58,272
11.	ఒక పంట కంటే ఎక్కువ పండే భూములు	21,91,078	26,17,047	26,64,110	28,11,439	29,61,748
12.	మొత్తం పంట భూముల విస్తీర్ణం	1,25,18,548	1,33,62,084	1,28,10,880	1,35,66,998	1,38,30,091

నోట్ : సాగులో వున్న నికర భూమి, మత్స్య పెంపకంతో సహా 2004-05 నుండి 2008-09.

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055065

ప్రజాశక్తి
30
వసంతాల ప్రత్యేక సంచిక

సారంపల్లి మల్లారెడ్డి

వ్యవసాయ రంగం ఎటుపోతోంది?

1997 నుండి వ్యవసాయ రంగంలో అమలవుతున్న సంస్కరణలకు ప్రత్యేక స్థానం వుంది. 2004 మే వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఆ తరువాత నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు బాట పట్టాయి. వాటి ఆదేశాలకు, ఒత్తిళ్లకు లొంగి పాడి ఆవులాంటి వ్యవసాయాన్ని ఛిద్రం చేస్తున్నాయి. ఉత్పత్తులు పెరిగినా రైతులు వ్యవసాయ రంగంపై నిలబడలేకపోతున్నారు. ఏటా 8 శాతం రైతులు ఈ రంగాన్ని వదలి ఇతర రంగాలకు వలసలు పోతున్నారు. సంస్కరణలు ప్రారంభమైన తరువాత నేటికి 10 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇది సంస్కరణల ప్రభావమే తప్ప మరోటికాదు.



కొందరు ఇతర రాష్ట్రాలకేకాక ఇతర దేశాలకు వలసలు వెళుతున్నారు. వీరి వలసల ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పనిచేస్తున్నది. ధనిక దేశాలైన అమెరికా తదితర దేశాల వ్యవసాయోత్పత్తి విధానాన్ని ఇక్కడ అమలు చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం మీద ఆధారపడిన సన్న, చిన్నకారు రైతులను పూర్తిగా తొలగించి కార్పొరేటు సంస్థలకు వ్యవసాయాన్ని అప్పగించే విధానాలు అమలు చేస్తున్నది. అందుకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు తెచ్చింది.

1. 2009 జూలై 16 రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా మిగులు భూముల పంపిణీకి చట్టం చేస్తూ "1973 చట్టం సెక్షన్ 14లో మిగులు భూములను వ్యవసాయకార్మికులకు, వృత్తిదారులకు పంపిణీ చేయాల్సివుండగా, పరిశ్రమలకు అమ్ముకోవడానికి" సవరణ తెచ్చారు. ఈ చట్టం 2004 జనవరి నుండి అమలులోకి వచ్చే విధంగా నిర్ణయించారు. ఈ చట్టం వలన మిగులు భూములను పరిశ్రమలకు [illegible]ం దారాదత్తం చేయడానికి హక్కు ఏర్పడుతుంది.

2. అదేవిధంగా "డి"ఫారం పట్టా భూములపై పేదలు హక్కులు కోల్పోయే విధంగా 9/77 చట్ట సవరణ చేశారు. భూస్వాముల దగ్గర అసైన్డ్ భూములపై వారికే హక్కులు కల్పించబడుతాయి. ప్రభుత్వ భూమి పొందిన పేద రైతులకు హక్కులు హరించివేస్తారు.

3. స్వయం సహాయక మహిళా గ్రూపులకు కౌలుకు భూములను ఇవ్వడానికి 2010 జూలై 16న చట్టం తెచ్చారు. 5 సంవత్సరాల పాటు ప్రతి మహిళా ఎకరం కౌలుపై చట్టబద్ధత కల్పించడానికి చట్టం చేశారు. (ప్రస్తుతం మూజువాణి కౌలు కొనసాగుతున్నది) సంయుక్త సేద్య విధానం పేరుతో మరో చట్టానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

4. సంయుక్త వ్యవసాయ క్షేత్రం (కంపెనీ సేద్యం)కు భూమిని రైతులు అన్ని హక్కులతో అప్పగించాలి. ఆ భూమి విలువలను రైతుకు కంపెనీలో వాటాను నిర్ణయిస్తారు. ఆ తరువాత రైతుకు భూమితో ఎలాంటి హక్కూ వుండదు. లాభాలు వచ్చినప్పుడు వాటాలను బట్టి డివిడెంట్ రూపంలో (లాభం) ఇస్తారు. నష్టాలు వస్తే భూమిలో వాటాలు కోల్పోవాలి.

5. పేదల నుండి బలవంతంగా భూముల సేకరణ చేస్తున్నది. సాగునీటి ప్రాజెక్టుల కొరకు 8.5లక్షల ఎకరాలు, ఎస్.ఇ.జడ్‌లకు 5లక్షల ఎకరాలు, పరిశ్రమలు, విమానాశ్రయాలకు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, ఓడరేవులకు,

5

గనులకు, రహదారుల, భవనాల నిర్మాణానికి మరో 4లక్షల ఎకరాలు సేకరించింది. ఈ భూములన్ని సన్న,చిన్నకారు రైతులకు చెందినవే. వీరికి కనీస పరిహారాలు కూడా చెల్లించలేదు. తోటపల్లి, ముదిగొండ, గంగవరం, సోంపేట, భద్రాచలంలలో పేదలపై ప్రభుత్వం కాల్పులు చేసి భూములు అక్రమించపూనుకుంది. 10మంది ఈ కాల్పులలో మరణించారు.

పై ఐదు చట్టాలను ఆమోదించడం ద్వారా ప్రభుత్వం పేద రైతులకు భూములపై హక్కులు కోల్పోయే చర్యలకు ఉద్యమిస్తున్నది. రియల్ ఎస్టేట్‌వారికి సాగు భూములను బలవంతంగా అప్పచెప్పుతున్నది. భూ విధానంలో తీవ్రమైన మార్పులు తెస్తున్నది. ఈ విధానాల వల్ల సాగు విస్తీర్ణం తగ్గుతున్నది. వివిధ రూపాలలో లక్షలాది ఎకరాల సాగు భూములు బీడులుగా మారాయి. ఎకనమిక్ సర్వే 2009-10 ప్రకారం రాష్ట్రంలో 101.67 లక్షల ఎకరాలు బీడుగా మారింది. 355లక్షల ఎకరాల సాగుభూమి 253 లక్షల ఎకరాలకు కుదించబడింది. దీని ప్రభావం ఉత్పత్తిపై పడింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2008-09సంవత్సరంపై 2009-10లో (-)26.25శాతం తగ్గింది. అయినా ప్రభుత్వం అధిక లక్ష్యాలు నిర్ణయిస్తూనే వుంది. లక్ష్యాలు దిగువ విధంగా వున్నాయి.

సంవత్సరం	విస్తీర్ణం	ఉత్పత్తి	పెట్టుబడి
2007-08	72.76	179.97	45,297
2008-09	74.15	183.35	58,325
2009-10	77.58	214.87	55,590
2010-11	78.77	209.87	77,897

(విస్తీర్ణం: లక్షల హెక్టార్లలో, ఉత్పత్తి : లక్షల టన్నులలో, పెట్టుబడి: కోట్లలో)

కానీ ఈ లక్ష్యాలు కాగితాలకే పరిమితమైనాయి. హార్టికల్చర్ శాఖ రైతులను ప్రోత్సహించి 2008-09 సంవత్సరాంతానికి 49.11లక్షల ఎకరాలకు విస్తరించింది. ఇందులో పండ్లతోటలు, ప్లాంటేషన్, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పూల తోటలు, ఔషధమొక్కలు చేరి వున్నాయి. 2009-10 సంవత్సరంలో ఈ శాఖ ద్వారానే మరో 5లక్షల ఎకరాలకు విస్తరిస్తున్నారు. కానీ రైతులకు మార్కెట్ సౌకర్యం లేక పెద్దఎత్తున రుణగ్రస్తులవుతున్నారు. రాష్ట్రంలో కూరగాయలు 47.63లక్షల టన్నులు ఉత్పత్తి అవుతున్నా కనీస పెట్టుబడిరాక దివాళా తీస్తున్నారు. వీరి నుండి కొనుగోలు చేసిన రిలయన్స్‌ఫ్రెష్, స్పెన్సర్, హర్యాలి, మోర్ లాంటి గుత్తా సంస్థలు తక్కువ ధరకు కొనుగోలు చేసి, వినియోగదారులకు 10 రెట్ల వరకు ధరలు పెంచి కోట్ల రూపాయలు లాభాలు ఆర్జిస్తున్నారు. పండ్లతోటల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంకాదు. బత్తాయి తోటలు, బొప్పాయి తోటల రైతులు నష్టాల్లో కురుకుపోయి 10-15 సంవత్సరాల వయస్సుగల తోటలను నరికివేస్తున్నారు. చెరకు విస్తీర్ణం సగానికి తగ్గింది. గతంలో 6 లక్షలు వేసే చెరకు తోటలు 3 లక్షల ఎకరాలకు తగ్గాయి. ప్రైవేటీకరించిన పంచదార మిల్లులు చెరకు విస్తీర్ణం తగ్గడంతో మూతపడుతున్నాయి. 12లక్షల టన్నుల పంచదార దిగుబడి అవుతున్న రాష్ట్రంలో ప్రస్తుతం 7లక్షల టన్నులకు తగ్గింది. చెరకు రైతులకు రూ.2000 (టన్నుకు)లు చెల్లించడానికి ఫ్యాక్టరీలు ముందుకు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధ సలహాధరను గత ఐదు సంవత్సరాలుగా నిర్ణయించడం నుండి వెనుక్కు తగ్గింది. పైగా దిగుమతులపై ఆధారపడడం వలన ఆ ప్రభావంతో చెరకు రైతులు దివాళా తీశారు. రాష్ట్రంలో 10 జిల్లాల్లో 2.5 లక్షల ఎకరాల్లో పామాయిల్ వేశారు. 322 మండలాలు ఈ తోటలు పెంపకానికి అనువైనవిగా గుర్తించారు. 10.52 లక్షల ఎకరాలలో ఈ పంటలు వేయటానికి అనువైన భూములు వున్నట్లు తెల్పారు. కోస్తా జిల్లాలతోపాటు చిత్తూరు, ఖమ్మం జిల్లాలను గుర్తించారు. 12 ఆయిల్ కంపెనీలు ప్రాసెసింగ్ చేసి నూనె ఉత్పత్తి చేస్తున్నాయి. ఆయిల్ ఫామ్ ధరలను టన్నుకు రూ.6,210 చెల్లిస్తానని ప్రభుత్వం అంగీకరించింది. అంతకు తక్కువ అమ్మినచో వారికి రావాల్సిన ధర రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తుందని ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇవాల్సిన సబ్సిడీకోసం హైదరాబాద్, ఢిల్లీ పట్టణాల చుట్టూ తిరుగుతున్నారు. రేయాన్స్ కంపెనీ, ప్రభుత్వం ప్రోత్సహించి రాష్ట్రంలో 12లక్షల ఎకరాలలో సుబాబుల్, జామాయిల్ తోటలను 11 జిల్లాల్లో వేయించింది. కానీ కొనుగోలు ఒకే ఒక ఐటిసి కంపెనీ గుత్తాధిపత్యం కలిగి వుండడం వలన ప్రభుత్వం మరియు ఐటిసి కంపెనీ ఇతర కంపెనీలు, రైతులతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం నిర్ణయించిన ధర జామాయిల్ టన్ను రూ.1850, సుబాబుల్ టన్ను రూ.1750లు చెల్లించడానికి నిరాకరిస్తున్నాయి. టన్నుకు రూ.600-800 మధ్య చెల్లిస్తున్నారు. ఇది కటింగ్, రవాణకు సరిపోదు. దేశంలో 90 లక్షల టన్నుల కాగితం వినియోగంలో వుంది. దేశంలో జరుగుతున్న ఉత్పత్తి 76 లక్షల టన్నులు మాత్రమే. అంతర్జాతీయ కాగితం తలసరి వాడకం 45 కిలోలు కాగా మనదేశంలో తలసరి వాడకం 8.5 కిలోలు మాత్రమే వుంది. 3.5 టన్నులకు ఒక టన్ను "పల్పు" దిగుబడి వస్తుంది. పల్పు అమ్మకం ద్వారా కంపెనీలకు విపరీతమైన లాభాలు వస్తున్నాయి. కొబ్బరి రైతుల పరిస్థితి అతిదారుణంగా వుంది. రాష్ట్రంలో 2008-09 గణాంకాల ప్రకారం 2.80 లక్షల ఎకరాలలో కొబ్బరి తోటలు వున్నాయి. 1120 మిలియన్ల కొబ్బరి కాయలు ఉత్పత్తి అవుతున్నాయి. 2.5 ఎకరాలకు 11,047 కొబ్బరికాయల దిగుబడి వస్తున్నది. తమిళనాడు, పశ్చిమబెంగాల్, లక్షద్వీప్, పుదుచ్చేరి తరువాత ఉత్పాదకత వుంది. కోస్తా జిల్లాలో ఈ తోటలపై అనేక కుటుంబాలు ఆధారపడి వున్నాయి. మధ్యదళారీలు అతితక్కువ ధరలకు కొనుగోలు చేసి రెట్టింపు లాభాలకు వినియోగదారులకు అమ్ముతున్నారు. ఈ విధంగా చెరకు,ఆయిల్‌పామ్, సుబాబుల్, కొబ్బరి తోటల రైతులేకాక ఇతర పంటల రైతులు కూడా దివాళా తీస్తున్నారు. ముఖ్యంగా ప్రత్తి రైతులు నేటికి ఆత్మహత్యలు చేసుకుంటేవున్నారు. రాష్ట్రంలో 35 లక్షల ఎకరాలలో ప్రత్తి పంట వేస్తున్నారు. సంస్కరణ అనంతరం మన్‌శాంటో కంపెనీ చేతుల్లోకి విత్తన రంగం వెళ్లిన తరువాత నాణ్యత లేని విత్తనాల వల్ల ఏటా 4,5 లక్షల ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లుతున్నది. విత్తనాల ధరలు 8 రెట్లు పెరిగాయి. బహుళజాతి విత్తనాలు మినహా మిగిలిన విత్తనాలను మార్కెటు నుండి అదృశ్యం చేశారు. పత్తికి కనీస మద్దతు ధర లభ్యం కావడం లేదు. ఏటా రాష్ట్రంలో 35 లక్షల బేళ్ళు ఉత్పత్తవుతున్నది. మధ్యదళారీలు కోట్లు గడిస్తున్నారు. పత్తి పరిశోధనా కేంద్రాలను మూసివేశారు. 29.5-30.5 మధ్య స్టేపుల్ పొడవు పెంచడానికి తగిన పరిశోధనలు జరగనందున ఎక్కువ స్టేపులు పొడువుగల పత్తిని దిగుమతి చేసుకుంటున్నారు. పలితంగా స్థానిక ఉత్పత్తి ధరలు తగ్గిపోతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు సంస్థలు కొనుగోలు నిరాకరించడంతో వ్యాపారుల దయాదక్షణ్యాలకు రైతులు బలవుతున్నారు. విత్తన రంగం 90 శాతం బహుళజాతి సంస్థల అధీనంలోకి చేరిపోయింది. రాష్ట్రానికి ఏటా 50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అసవరం. కాగా ప్రభుత్వం 15-17 లక్షల క్వింటాళ్ళు మాత్రమే సరఫరా చేస్తున్నది. మిగిలిన విత్తనాలు ప్రైవేట్ కంపెనీలు అత్యధిక ధరలకు అమ్ముతున్నాయి. వీటి నాణ్యతపై గ్యారంటీ కూడా లేదు. పంటలు నష్టపోయినప్పుడు పరిహారం రాబట్టడానికి ఎలాంట చట్టాలూ లేవు. గతంలో వున్న పరస్పర అవగాహన ఒప్పంద చట్టం ఈ ప్రభుత్వం రద్దు చేసింది. పైగా రాష్ట్రంలో విత్తనాల ఉత్పత్తి బాగా వుంది. దేశీయ విత్తన అవసరాలలో 60శాతం విత్తనాలు రాష్ట్రం నుండే కంపెనీలు సరఫరా చేస్తున్నాయి. విత్తన ఉత్పత్తి- పంపిణీ-సరఫరాలపై రాజ్యాంగ పరంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాల్సివున్నా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి తొసి బహుళజాతి సంస్థలకు పెత్తనం అప్పచెప్పింది. విత్తనాల కొరత సృష్టించి విత్తనాల ధరలను 10 రెట్ల వరకు పెంపుదల చేసి అమ్ముతున్నారు. రాష్ట్రంలో సాగౌతున్న 60శాతం మెట్టపంటలకు సంబంధించి నూతన విత్తనాల పరిశోధనను ప్రభుత్వం ఇక్రిసాట్‌కు అప్పగించింది. 3వేల ఎకరాల విస్తీర్ణం కలిగిన ఇక్రిసాట్ రాష్ట్ర రైతాంగానికి

పట్టిక 1

(బడ్జెట్ కోట్లలో)

సంవత్సరం	ప్రణాళికేతర	ప్రణాళిక	మొత్తం
2005-06	684.18	642.34	1326.51
	(2.0)	(4.43)	(2.73)
2006-07	855.68	922.58	1778.26
	(2.21)	(4.04)	(2.89)
2007-08	1023.53	11.61.40	2184.93
	(2.20)	(3.52)	(2.74)
2008-09	900.33	2722.82	3623.51
	(1.74)	(5.61)	(3.61)
2009-10	360.13	1476.89	1837.02
2010-11	430.22	1421.00	1851.22

(బ్రాకెట్లో నివి మొత్తం బడ్జెట్‌లో శాతాలు)

With Best Compliments from...

Jocil Limited (A Subsidiary of The Andhra Sugars Ltd.)

BOX 216, ARUNDELPET P.O., GUNTUR - 522002, A.P.

Fax : 0863 - 2290090 *Tel :* 0863-2290190 • *Email :* jocil@jocil.net • Web :www.jocil.in

Factory & Regd. Office : DOKIPARRU, GUNTUR - 522 438, A.P.

Jocil

An ISO 9001:2000 Certified Company

Manufacturers of :

STEARIC ACID • FRACTIONATED FATTY ACIDS • TOILET SOAP • SOAP NOODLES

REFINED GLYCERINE • FATTY ACID PITCH • INDUSTRIAL OXYGEN • POWER

సంపాదనలో IIT కన్న మిన్న...

కష్టంలో EAMCET కన్న ఈజీగా...

మారిన CA

CA/ICWAలో 3 సం॥లో 6 All India 1st Rankలు

CA-CPTలో Full Day Classes నడుపుతున్న ఏకైక CA విద్యా సంస్థ

MPC విద్యార్థిచే All India 1st ర్యాంకు సాధింప చేసిన సంస్థ

CA-CPTలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా Residential కోచింగ్‌ను ప్రవేశపెట్టిన విద్యా సంస్థ

CA-IPCCలో Nov 2009 పరీక్షల్లో All India Rank సాధించిన ఏకైక సంస్థ

దేశంలోనే అత్యధిక పాస్ %

CA-CPT ఫలితాలలో Master Minds ప్రభంజనం

TOP 10

CA-CPT TOP 10 ర్యాంకులలో All India 1st ర్యాంకుతో పాటు 21 ర్యాంకులే కాకుండా CA పరీక్షల్లో రాష్ట్రంలోనే అత్యధిక పాస్ % సాధిస్తున్న సంస్థ

భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా

Single Step Programme

కేవలం 55,000

4 సంవత్సరాల రూ॥లకే

CA-CPT నుండి CA Final వరకు

Full Free Programme

Interలో 95% మార్కులు దాటిన వారికి CA-CPT నుండి CA-Final వరకు ఉచిత కోచింగ్

(Conditions Apply)

MASTER MINDS

గుంటూరు
రాజమండ్రి
కర్నూలు

Guntur (Head Office) : 3/11, Brodipet. Cell : 98851 25025/26

Rajahmundry : Sri Venkateswara Complex, Thadithota Junction. Cell: 92487 13338

Kurnool : Madhava Nagar, Nandyala Road, Above MORE super market , Cell: 92487 333 43

ఉపయోగపడటం లేదు. రాష్ట్రంలో వున్న ప్రభుత్వం వ్యవసాయపరిశోధనా కేంద్రాలన్ని మూసివేశారు.

వ్యవసాయ బడ్జెట్‌లో కోత

ప్రతి ఏటా బడ్జెట్‌ను తగ్గిస్తూ ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నారు. ఫలితంగా లాభాలు ప్రైవేట్ వారికే చెందుతున్నాయి. ప్రైవేట్ పెట్టుబడులు విత్తనం, పరిశోధన, మార్కెట్ టోకు చిల్లర వ్యాపారంలోకి దాదాపుగా 8 వేల కోట్లు వచ్చాయి.

సంస్కరణల అనంతరం వ్యవసాయ రంగంలోకి పెద్దయెత్తున విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్.డి.ఐ) వస్తున్నది. దీనికి తోడు ఆహారధాన్యాలకు పార్వర్డుట్రేడింగ్ (ముందస్తు వ్యాపారం) వలన రైతులు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తుంది. అయినా వ్యాపారులు మాత్రం పార్వర్డుట్రేడింగ్ వలన రైతులకు లాభాలు బాగా వస్తాయంటూ మీడియా విస్తృతంగా ప్రచారం చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం - నాబార్డు (జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు) తో 2006 ఆగస్టు 29న చేసుకొన్న ఒప్పందంలో సహకార రంగాన్ని ప్రక్షాళనచేసి అభివృద్ధిపథంలో నడపాలని నిర్ణయించింది. సహకార రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిన దశలో వైద్యనాథన్ కమిటీ సిఫారసులను యథాతథంగా అమలుచేస్తానని అంగీకరించింది. ఒప్పందం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రు.1500 కోట్లు గ్రాంట్‌గాను, రాష్ట్ర ప్రభుత్వం రు. 600కోట్లు సర్దుబాటుచేసి సంక్షోభాన్ని నివారిస్తాయి. దివాళా తీసిన సహకార సొసైటీలను యితర సొసైటీలలో విలీనం చేయడంతోపాటు సహకార సంఘాలకు పూర్తిస్థాయి స్వయంప్రతిపత్తి ఇస్తారు. దీనిప్రకారం రాష్ట్రంలో 4610 సంఘాలుండగా ప్రభుత్వం 2940కి 2005 సంవత్సరంలో కుదించింది. సభ్యత్వాన్ని 1.38 కోట్ల నుండి 27 లక్షలకు తగ్గించారు.రాష్ట్రంలో 25లక్షల మంది కౌలుదారులతో కలిపి 40 లక్షల మంది రుణ అర్హత గలవారు వున్నారు. కొత్త సభ్యులకు రుణాలు ఇవ్వడంలేదు. మైక్రోఫైనాన్స్, ప్రైవేట్ వడ్డీవ్యాపారులపై రైతులు ఆధారపడుతున్నారు.

రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు అనేక వక్రమార్గాలు అనుసరిస్తున్నాయి. బుక్ అడ్జస్ట్‌మెంట్, వడ్డీవసూలు చేసి తిరిగి కొత్త రుణంగా వ్రాయడం, ఆర్థికం ఉన్నవారికే రుణాలు ఇవ్వడం చేస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం 2.03 లక్షల గ్రూపులను ఏర్పాటు చేసింది. (15 మంది సన్నచిన్నకారు రైతులు) కాంగ్రెస్ ప్రభుత్వం మే 2004లో అధికారానికి వచ్చిన తర్వాత మరొక లక్ష గ్రూపులను ఏర్పాటు చేస్తానని 31-12-2009 నాటికి 34,245 గ్రూపులను మాత్రమే ఏర్పాటు చేసింది. ఇవికాక జాయింట్ లయబులిటీ గ్రూపులను (ఐదుగురికి ఒక గ్రూపు) ఏర్పాటు చేశారు. వీటికి గ్రూపు జామీన్‌పై రుణాలు ఇస్తామన్నారు. గ్రూపులవారు బ్యాంకుల చుట్టు తిరిగినా రుణాలు మాత్రం రావడంలేదు.

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటిస్తున్న రుణ విధానం అమలు జరుగుతున్నది, లేనిది పర్యవేక్షణ చేసేవారు లేరు. అర్హత కలిగినవారికి రుణాలు అందుబాటులోలేవు. మైక్రోఫైనాన్స్ సంస్థలు వ్యవసాయరంగంలోకి చొచ్చుకు వస్తున్నాయి. వారికి అనుకూలంగా రాష్ట్ర శాసనసభ చట్టం రూపొందించింది. 2009-10 సంవత్సరం ఇచ్చిన అన్ని రుణాలనూ రీ-షెడ్యూల్ చేయాలని ప్రభుత్వం ప్రకటించినా బ్యాంకులు మాత్రం అందుకు సుముఖంగాలేవు. సకాలంలో పడిన వర్షాలకు ఎరువులు, విత్తనాల కొనుగోలుకు రైతులు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. అయినా ప్రభుత్వం రైతుసంక్షేమం కొరకు నిరంతరం కృషిచేస్తున్నామని ఊకదంపుడుగా ప్రచారం చేసుకుంటూనే వుంది. ఈ దిగువ టేబుల్ చూసిన రుణ పంపిణీ కాగితాలపై తిరిగి వ్రాసిన రుణాలే సింహభాగం వున్నాయి.

పట్టిక 2

వ్యవసాయ రుణ పంపిణి(కోట్లలో)

సం॥	వివరాలు	వాణిజ్య	గ్రామీణ	సహకార	మొత్తం
04-05	పంటరుణాలు	6402	1951	1932	10285
	దీర్ఘకాలిక	2455	7336	145	3336
05-06	పంటరుణాలు	8019	2489	2798	13306
	దీర్ఘకాలిక	2018	328	328	2674
06-07	పంటరుణాలు	6965	1941	2392	11297
	దీర్ఘకాలిక	4960	1382	1705	8047
07-08	పంటరుణాలు	10994	2901	3405	17300
	దీర్ఘకాలిక	3400	896	1054	5350
08-09	పంటరుణాలు	10,300	2889	3280	16469
	దీర్ఘకాలిక	2042	409	418	2869
09-10	పంటరుణాలు	8611	2862	2914	14407
	దీర్ఘకాలిక	5059	329	27	5414

వ్యవసాయశాఖను నిర్వీర్యం చేయడానికి ఆదర్శ రైతుల పథకాన్ని అమలు చేస్తున్నది. 50వేల మందిని నియమించామని చెప్పిన ప్రభుత్వం అందుల్లో 10వేల మంది అసమర్థులని తొలగించింది. వాస్తవానికి ఆదర్శ రైతులకు వ్యవసాయ అనుభవం లేదు. వారు కాంగ్రెస్ కార్యకర్తలుగానే చలామణి అవుతున్నారు. రైతులకు సలహాలు ఇవ్వడానికి మందుల షాపుల యజమానులే దిక్కైనారు. పంపుసెట్ల సేద్యం నమ్మకం లేనిదిగా వుంది. ఉచిత విద్యుత్ అంటూ విద్యుత్ సరఫరాను 7 గంటలనుండి 3,4 గంటలకు తగ్గించారు. పంపుసెట్టు క్రింద రెండవ పంట వరి వేస్తే ఉచిత విద్యుత్ రద్దు అంటూ విధానం రూపొందించారు. ఒక పంపుసెట్టుక్రింద ఎకరం పండించడం కష్టంగా వుంది. లిఫ్టుపథకాలు, మైనర్ ఇరిగేషన్‌లు రిపేర్లు లేక వాటి క్రింద గల 10లక్షల ఎకరాల ఆయకట్టుకు గ్యారంటీలేదు.

కరువూ, వరదల వల్ల నష్టపోయిన రైతాంగం పరిహారాలు చెల్లిస్తామంటు ప్రకటనలు చేయడం తప్ప ఇంత వరకు అమలు చేయలేదు. 2009 ఖరీఫ్‌లో 38.06 లక్షల హెక్టార్లు సాగుకాగా 9.5లక్షల హెక్టార్లలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయి. శాసనసభలో ప్రభుత్వం సమర్పింస్తున్న నివేదికల ఆధారంగా వున్న గణాంకాలను పరిశీలించినా రైతులు నష్టపోతున్న పంటలకు పరిహారాల చెల్లింపు అతిస్వల్పం. పంటల బీమా పథకం పేరుతో ప్రీమియం వసూలు చేయడం తప్ప చెల్లింపులు అతి తక్కువ. ఈ చెల్లింపుల పరిహారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. వారు పరిహారాన్ని బీమా కంపెనీకి చెల్లిస్తే, కంపెనీ రైతులకు చెల్లిస్తుంది. 2005-06లో 22.47 లక్షల మంది బీమా చెల్లించగా 6.71లక్షల మందికి, 2006-07 22.59లక్షల మందికిగాను 6.88లక్షల మందికి 2007-08లో 23.33లక్షల మందికిగాను 0.25లక్షల మందికి 2008-09ఖరీఫ్ 17.04లక్షలమందికిగాను 6.35లక్షలమందికి మాత్రమే పరిహారం చెల్లించారు.

అన్నివైపుల నుండి రైతులపై సంస్కరణల ప్రభావం తీవ్ర సంక్షోభాన్ని కలిగిస్తున్నది. భూమి యాజమాన్యహక్కులు లేకపోవడం సాగునీటికి అధిక వ్యయం చేయడం, రుణలభ్యతలేకపోవడం, వ్యవసాయశాఖను నిర్వీర్యం చేయడం, విత్తనాలు బహుళజాతి సంస్థల పరం చేయడంతోపాటు మార్కెట్ చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా సవరించడం వలన రైతులకు రక్షణలేని పరిస్థితి ఏర్పడింది. ప్రపంచంలో ఏ దేశమైనా వ్యవసాయ రంగానికి పూర్తి రక్షణ, సహకారం అందిస్తున్నాయి. కానీ మన దేశంలో గతంలో వున్న కొద్దిపాటి రక్షణలు, సహకారం నుండి ప్రభుత్వం వైదొలుగుతున్నది. ఆహార పంటల ఉత్పత్తులు తగ్గించడం ఎగుమతి ఆధారిత పంటలకు ప్రోత్సహం కల్పించడం జరుగుతున్నది. ఎగుమతి ఆధారిత పంటలకు పెట్టుబడులురాక రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికే బహుళజాతి సంస్థలు ఈ రంగంలోకి చాలా వరకు చొచ్చుకువచ్చాయి. ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా లక్షలాది ఎకరాలు భూసేకరణ చేస్తున్నాయి. ప్రభుత్వాలు మారినా విధానాలు మారకపోవడం వలన ప్రస్తుతం నెలకొంటున్న సంక్షోభ ప్రభావం నుండి వ్యవసాయరంగాన్ని తప్పించజాలం. రైతులను వ్యవసాయరంగానికి దూరం చేసే విధానాన్ని ప్రభుత్వాలు అమలు జరుపుగుతున్న సంస్కరణలు జయప్రదం చేస్తున్నాయి. ఈ రంగంపై నేటికీ 67శాతం మంది ప్రజలు ఆధారపడివున్నారు. ఇంత మంది ఉపాధికి నష్టం కలిగించే విధానాలను అనుసరించడం దేశ సమగ్రతకు, స్వతంత్రతకు హానికలిగిస్తుంది. బహుళజాతి సంస్థలను వ్యవసాయ రంగానికి దూరంగా వుంచాలి. రైతుకు రక్షణ, గిట్టుబాటు కల్పించేవిధంగా పూర్తిగా ప్రభుత్వాలు బాధ్యతలు చేపట్టాలి.

(రచయితఅఖిలభారత కిసాన్‌సభ ఉపాధ్యక్షులు) ◆

స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...

పేరం సాంబశివరావు

మండల పరిషత్ అధ్యక్షులు

శ్రీమతి కుసుమదేవి ఎం.ఎ

మండల పరిషత్ అభివృద్ధి అధికారి

శ్రీ కె.కృష్ణారెడ్డి, ఇఓపిఆర్‌డి

కె.విజయలక్ష్మి ఎపిఓ

ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఎన్‌ఆర్‌ఐజెసి సిబ్బంది

మండల పరిషత్ కార్యాలయం

మేడి కొండూరు

- ఎన్ వేణుగోపాలరావు



మాయని గాయం

భోపాల్ విషాదం

హిరోషిమాను తలపించిన భోపాల్ కార్బైడ్ కంపెనీ ఘాతకం (భోపాషిమా) భోపాల్ విషవాయు ప్రమాదం భారతదేశ ప్రజలకు మాయని గాయంగా పరిణమించింది. అరవైనాలుగేళ్ల స్వతంత్ర దేశం ఎంత నిస్సహాయ దశలోకి నెట్టబడిందో ఈ అతిపెద్ద పారిశ్రామిక దుర్ఘటన బయటపెట్టింది. ఇరవైఆరేళ్లు గడిచినా ఇప్పటికీ బాధితులగోడు అరణ్య రోదనగానే ఉంది. ఆవిషవాయువు భారిన చిన్నారులు, వయసు మళ్లిన వాళ్లు కాలగర్భంలో కలసిపోయారులే, మానవజాతి చరిత్రలో ఇటువంటి ఎన్నోజరిగాయిలే అని సమర్థించుకోవచ్చు. కొందరు నాగరికులైతే లక్షలాది అవిటివాళ్లు, అనాధలు బ్రతికుండీ శవాల్లాగా జీవిస్తున్నారు. ఈ కొత్త, పాతతరాల వారు కళ్ల ముందు కదలాడుతూనే ఉన్నారు. అయినా వాళ్ల గురించి దేశంలో ఎక్కువ మందికి పట్టనేలేదు. పారిశ్రామికుల విచ్చలవిడితనం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధిపేర మారణహోమాలు, పర్యావరణ వినాశనాలు నడుస్తూనే ఉన్నాయి. అవి చేస్తేనేగాని ఎనిమిది శాతం ఆర్థిక వృద్ధిరేటు నిలబడదు. బిలియనీర్ల సంఖ్య పెరగదు మరి!

నిన్న జూన్ 7 వతేదీ (26 ఏళ్ల తరువాత)8 మంది భోపాల్ యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ ఉద్యోగులకు రెండేళ్ల జైలు శిక్ష, 2000డాలర్ల అపరాధ రుసుం వేసిన భోపాల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ తీర్పుతో మళ్లీ ఈ దుర్ఘటన వార్తల్లోకి ఎక్కింది. ఆ ఎనిమిది మందిలో ఒకరు ఇప్పటికే చనిపోతే మరొకరు 90 ఏళ్ల వృద్ధుడుపైగా ఇందులో కీలక ముద్దాయి కంపెనీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ముసుగుతో ఉన్న అమెరికా దేశస్తుడికి శిక్ష వేయలేని నిస్సహాయతను మన న్యాయవేత్తలది, న్యాయ వ్యవవస్థదీ బాధ్యత. కోర్టుల పాలకుల నైజాన్ని ఈతరం వాళ్లకు 25 ఏళ్లనాడు జరిగిన ఘాతకం ద్వారా మరోసారి బహిర్గత పరచింది ఈ భోపాల్ ఘోరం.

విమాన ప్రయాణీకులకు అత్యంత ఆధునికమైన మూడో సౌకర్య సౌధాన్ని రూ.12,700 కోట్లతో దేశ రాజధానిలో కేవలం మూడేళ్లలోనే నిర్మించగలిగిన మన పాలకులకు భయంకరమైన నేరాలు చేసిన ముద్దాయిల్ని శిక్షించడానికి 26ఏళ్లు చాలలా! భోపాల్ గోడు పట్టించుకొనే తీరిక ఇన్నేళ్లుగా పాలిస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు లేకుండా పోయింది !

ఎందుకిలా జరిగింది? దీనికి కారకులెవరు? అభివృద్ధి ఆధునిక

టెక్నాలజీ పేరుతో భారతీయుల జీవితాలతో ఆడుకొనేహక్కు ఈ కార్పొరేషన్లకు ఎవరిస్తున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం గత నెలరోజులుగా వస్తున్న మీడియా వార్తల్ని విశ్లేషణల్ని పరిశీలిస్తే కొంత అర్థంచేసుకోవచ్చు. వాటిలో కొన్నింటి



ఆధారంగా సైన్స్ ప్రచార కార్యకర్తలుగా మనం గ్రహించాల్సిన విషయాన్ని చర్చకు పెట్టే ప్రయత్నమిది.

కార్బైడ్ కంపెనీ 1984 నిర్వాకం....

అది డిసెంబర్ 2. 1984 అర్థరాత్రి, మిగతా దేశం మాదిరే భోపాల్ నగర ప్రజలూ నిద్రలోకి జారుకున్నారు. ఆ నిశిరాత్రి భోపాల్ వాసులపై మృత్యువు విరుచుకుపడింది. దానికి కారణం భూకంపం కాదు. ప్రళయంకాదు. అక్కడి పురుగుమందుల ఫ్యాక్టరీ నుండి బయటకు వెలవడిన మిథైల్ ఐసోసైనేట్ (మిక్)అనే విషవాయువు. ఆ విషవాయువు వ్యాపించడం మొదలవగానే (దాని పరిసరాలక్కూడా) వ్యాపించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది. ఆ మిక్ వాయువు వ్యాపించడం మొదలవగానే దాదాపు 3,790 మంది చనిపోయారు. మూడోరోజుకు మరో 5 వేల మంది విగతజీవులయ్యారు. నరకయాతన అనుభవించిన తరువాత నెలగడిచే సరికి మృతులు సంఖ్య 25 వేలకు చేరింది. దాదాపు 2లక్షల మంది శాశ్వత రోగగ్రస్తులుగా మారిపోయారు. ఇవన్నీ ప్రభుత్వ నివేదికలు తెలిపిన గణాంకాలు, వాస్తవానికి ఈసంఖ్యలకు రెండు మూడింతలు ఎక్కువగా బాధితులున్నారని భోపాల్ గ్యాస్ పీడిత మహిళా ఉద్యోగ్ సంఘటన (అబ్దుల్ జబ్బార్ ఖాన్) భోపాల్ గ్రూప్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ యాక్షన్ (సతి నాథ్ సారంగి, రచనా ధింగ్రా) భోపాల్ గ్యాస్ పీడిత్ సంఘర్ష్ సహయోగ సమితి (జయప్రకాశ్, సాధనా కార్నిక్) భారత జ్ఞాన విజ్ఞాన సమితి- మధ్యప్రదేశ్ (అశామిశ్రా) టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (ఆర్మెటీ దేశాయి) నివేదికలు బయటపెట్టాయి. మిక్గ్యాస్ వల్ల మనుషులేకాదు జంతువుల కళేబరాలతో భోపాల్ నగరం నిండిపోయింది. అప్పటి స్థితి ప్రకారం మిక్ విషవాయువు ప్రభావం భోపాల్ వాడవాడల్లోకి వ్యాపించింది. అందమైన సరస్సుల నిలయం భోపాల్ మరుభూమిగా మారింది. పచ్చని చెట్లు మాడి మోడుబారాయి. తాగేనీరు, తినే తిండి విషపూరితమయ్యాయి. భయంకర నరకాన్ని అనువించారు భోపాల్ వాసులు ఆ నెలరోజులు.

ఈ ఘోరాన్ని ఆధునిక చరిత్రలో నరహంతక హిట్లర్ గ్యాస్ చాంబర్ మారణహోమం, అమెరికా దేశ హరోషిమా, నాగాసాకీలపై న్యూక్లియర్ బాంబుల దాడి, వియత్నంపై అమెరికా నడిపిన యుద్ధ రసాయనాలువాడకం, సెప్టెంబరు 11- 2001 న్యూయార్క్ ప్రపంచ వాణిజ్య కేంద్రంపై ఆల్ఖైదా జరిపిన బాంబుదాడి వంటి వాటితో పోల్చవచ్చని ప్రముఖ న్యాయవేత్త జస్టిస్ కృష్ణయ్యర్ విశ్లేషించినట్లు ఇది భోఫాషిమా మారణహోమం. గాస్సాసినేషన్ విశ్వరూపమిది అమెరికాలోని త్రిమైల్ ఐలాండ్, రష్యాలోని చెర్నోబిల్ అణుథార్మిక ప్రమాదాల కంటే అత్యంత తీవ్రమైంది. ఈ మిక్ గ్యాస్ ఘాతకం. ఇప్పటి వరకూ ప్రపంచంలో అనేక పారిశ్రామిక ప్రమాదాల్ని ఎదుర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇంత ఘోరకలికి, ప్రాణబలికి గురికావడం, ఈ పారిశ్రామిక యుగ చరిత్రలో కనీవినీ ఎరుగని ప్రత్యేకతను సంతరించుకుంది. అందుకే భారత ప్రజలకి ఇదో మాయని మచ్చగా మిగిలిపోయింది.

అదిజరిగి ఇప్పటికి 26 ఏళ్లయినా నేరస్తుల్ని శిక్షించలేకపోతున్నాం. రసాయన పురుగు మందుల వికృత చిహ్నాలుగా మిగిలిన భోపాల్ విషవాయువు బాధిత ప్రజలకు తగిన చేయూత ఇవ్వలేకపోయాం. జూన్ 7వ తేదీ 2010 భోపాల్ జుడీషియల్ ఇచ్చిన తీర్పు దాన్నే నగ్నంగా బయటపెట్టింది. ఇటువంటి నేరస్తులకు తగిన శిక్ష విధించే స్థాయి భారత చట్టాలకు లేదని, బాధితుల్ని ఆదుకునే అవసరం విషపదార్థాలను ప్రక్షాళన చేసే బాధ్యత ప్రభుత్వాలకు లేదని చెప్పకనే చెప్పింది. పెట్టుబళ్లు, సాంకేతికా దన్నుతో ప్రవేశించి బహుళజాతి కంపెనీల భారత ప్రజాస్వామ్యంపై బలాదూర్కు ఇదొక నిదర్శనం.

26 సంవత్సరాల ప్రహసనం ..

డిసెంబరు 2, 1884 రాత్రి 9 గంటలకు రోజూ మాదిరే గ్యాస్ పైపుల్ని నీళ్లతో శుభ్రపరిచారు. 10 గంటలకు తుప్పుపట్టిన చిల్లు గొట్టాల ద్వారా నీళ్ల ట్యాంక్ 610లో ప్రవేశించడం రసాయనిక చర్య మొదలవడం (అత్యంత ప్రమాదకర చర్య) గమనించలేదు. మరో అరగంటలో ట్యాంక్లో ఉన్న మిక్ (మిథైల్ ఐసోసైనెట్) వాయువు బయటకు నెట్టబడింది. రాత్రి 12-30 గంటలకు పెద్ద ప్రమాద సూచికగా సైరన్ మోగింది. అయితే దాన్ని వెంటనే ఆపేశారు. అంటే ప్రమాద సూచిక (సైరన్ మోతను) కేవలం ఫ్యాక్టరీ లోపలి కార్మికులు పట్టించుకొన్నారు. బయట వాళ్లకు తెలియదు.

రాత్రి 10-30 గంటల నుండే మిక్ గ్యాస్ బయటకు వెలువడడం మొదలయ్యింది. దాని తాకిడికి గురైనవారు ఉక్కిరిబిక్కిరై దగ్గుతో పరిగెత్తటం వాంతులు చేసుకోవడం కళ్లు నులుముకోవడం మొదలెట్టారు. రాత్రి 1 గంటకు (డిసెంబరు 3 ,1984) తరువాత మాత్రమే పోలీసు శాఖ అప్రమత్తమయ్యింది. ఫ్యాక్టరీ పరిసరాల్లో నివాసముంటున్న వాళ్లను ఖాళీచేయించటం మొదలెట్టారు. కాని యూనియన్ కార్బైడ్ కంపెనీ నిర్దేశకుడు ఎటువంటి గ్యాస్ వెలువడలేదని బుకాయించటం విశేషం. భోపాల్ హమీడియా వైద్యశాలకు రాత్రి 2 గంటల నండి విషవాయువుల తాకిడికి గురైన మనుషుల ప్రవాహం మొదలయ్యింది. ఎక్కువ ప్రభావం వల్ల కళ్లు కనబడని వాళ్లు, శ్వాశాడని వాళ్లు, నురగలు కక్కే వాళ్లు వాంతులు చేసుకునే వాళ్లు పెరుగుతూ వచ్చారు. అప్పుడు (2గంటల 10 నిమిషాలు) మాత్రమే, అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది. విషవాయువు వెలువడే కవాటాన్ని మూయగలిగారు. ఉదయం 6 గంటలకు. పోలీసు శాఖ అంతా మామూలయ్యింది. (సబ్టీక్ హై) అనే ప్రకటన ఇవ్వటం మరో వింతైన విషయం డిసెంబరు 4, 1984 భోపాల్ నగర అధికారుల వివరణ ప్రకారం భోపాల్ మున్సిపల్ కార్పొరేషన్ 1984 జనాభా 8,94,539 (56వార్డులు). విషవాయువు భారిన పడే అవకాశమున్న ఆవాసాల జనాభా 5,59,835 (36 వార్డులు). తక్షణ మృతుల సంఖ్య 3,800. మొత్తం విషవాయువు బారిన పడిన జనాభా 5,29,517.

ఈ ఘటనకు బాధ్యులు...

- వారెన్ అండర్సన్ - చైర్మన్, ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో, యుసిసి)

- కేషబ్ మహేంద్ర - స్థానిక యూనిట్ చైర్మన్ .

- విజయ గోఖలే -మేనేజింగ్ డైరెక్టర్ .

- కిషోర్ కామదర్ - ఉప చైర్మన్ .

- జె.మకుంద్ -కార్యనిర్వహకుడు .

- ఆర్ బిరాయ్ చౌదరి -ఉప కార్యనిర్వామకుడు (విచారణ మధ్యలో చనిపోయాడు) ఎస్పి చౌదరి ఉత్పత్తి నిర్వాహకుడు .

- కె.వి.శెట్టి -యంత్రాలపై నిఘా అధికారి .

- ఎస్.ఐ.ఖురేషీ - సహాయ నిర్వాహకుడు .

మిక్ విషవాయువుతో 42 టన్నులు నిండిఉన్న రెండో ట్యాంక్ (611) కూడా పేలుంటే ప్రమాద తీవ్రతను ఊహించలేము. వాస్తవానికి ఈ 610,611 ట్యాంక్ల్లో నిల్వ చేయాల్సిన 84 టన్నుల మిక్ గ్యాస్‌ను వివిధ చిన్న చిన్న ట్యాంక్లుల్లో మాత్రమే ఉంచాలి. దానికి విరుద్దంగా నిర్వాహకులు ఇలా నిల్వ చేయడం చాలా పెద్దనేరం. 611 ట్యాంకులో ఉన్న మిక్ గ్యాస్‌ను నిరపాయ స్థితికి తెచ్చేందుకు ఎందరు శ్రమ పడాల్సి వచ్చిందో డాక్టర్ డి బాలసుబ్రహ్మణ్యం వంటి శాస్త్ర వేత్తలు విపులీకరించారు.

చట్ట సభల నిర్వాకం ...

మొదటి దశలో (మార్చి 1985) భారత పార్లమెంట్ ద్వారా ఈ దుర్ఘటనపై చర్చ జరిగింది. కేంద్ర ప్రభుత్వం భోపాల్ విషవాయువు బాధితుల తరపున బాధ్యత తీసుకొంటున్నట్లు ప్రకటించింది. అమెరికా కోర్టులో 330 కోట్ల డాలర్ల నష్టపరిహారం కోసం ప్రభుత్వం దావా వేసింది. అయితే అప్పటికే అనేక సంస్థలు, ఉద్యమకారులు బాధితులు తరపున 145 కేసుల్ని అమెరికా కోర్టుల్లో వేశారు. వీరికి సహకరించిన ప్రముఖ అమెరికా భారత న్యాయవాది హిమాంసు రంజన్ శర్మ దీనిపై వివరణ ఇచ్చారు. ఈ కేసులన్నిటినీ సమన్వయ పరచి న్యూయార్కు కోర్టు ముందు పెట్టడం తరువాత పరిణామం. అయితే న్యూయార్కు కోర్టు వీటిని తిరగ్గొట్టింది. యూనియన్ కార్బైడ్ కార్పొరేషనర్ ఇండియా లిమిటెడ్ నేరాలకు అమెరికా యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్‌కు సంబంధంలేదనే వక్రవాదన ముందుకు తెచ్చింది. పైగా భారత దేశ పరిధిలోనే వీటిని విచారించాలని వివరించింది. ఫలితంగా భోపాల్ న్యాయస్థానం బాధితులు గత్యంతరం లేని కేంద్ర ప్రభుత్వం మళ్లీ భోపాల్ కోర్టులో కేసు వేసింది. ఫలితంగా భోపాల్ న్యాయస్థానం బాధితుల తాత్కాలిక నష్టపరిహారంగా కంపెనీని వెంటనే రూ.350కోట్టిమ్మని తీర్పిచ్చింది. అయితే కంపెనీ ఖాతరు చేయకుండా హైకోర్టు కెక్కింది. హైకోర్టు తాత్కాలిక నష్టపరిహారంగా రూ. 250 కోట్లు ఇమ్మంది. అయినా కంపెనీ అంగీకరించలేదు. సుప్రీం కోర్టుకెక్కింది. ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించి విషయాన్ని తాత్సారం చేసింది. సుప్రీంకోర్టు దశాబ్దకాలం (1989-99) ఈ విషయంపై చర్చలు జరిపి కంపెనీ కేంద్ర ప్రభుత్వాలు ఒక ఒప్పందానికి వచ్చేట్లు చేసింది. అదీకోర్టు బయట చర్చల ద్వారా నష్టపరిహారం చెల్లించేట్టు. 1999 అంగీకారం ప్రకారం కంపెనీ చెల్లించిన నష్టపరిహారం 470 మిలియన్ డాలర్లు 5 లక్షల మందిని క్షతగాత్రుల్ని చేసినందుకు 20 వేల మంది చావుకు మిలియన్ల టన్నుల మలినాలు పోగు పడినందుకు గాను మాత్రమే. కేంద్ర ప్రభుత్వం తరపున బాధితుల ఒకొక్కరికీ 1-4-90 నుండి రూ. 200లు నెలకు చెల్లించాలనే నిర్ణయం కూడా ఇందులో భాగమే.

సరే ఈ 470 మిలియన్ డాలర్లు పంపకం జరిగిన తీరు చూస్తే మన కార్యనిర్వాహణ విభాగ వైఖరి అర్ధమౌతుంది. మూడేళ్ల (1999-2002) కాలంలో 10,29,254 మందిని విచారించి వారిలో 50 శాతాన్ని బాధితులుగా గుర్తించి డబ్బు పంచితే ఇంకా రూ.1360 కోట్లు మిగిలాయి. మళ్లీ సుప్రీంకోర్టు మందలించిన మీదట మిగిలిన డబ్బు పంచటం మొదలెట్టారట. అయితే ఆ పంపకం ఎలా జరిగిందో రాష్ట్ర ప్రభుత్వానికి గాని, కేంద్ర ప్రభుత్వానికి గాని పట్టలా. జూన్ 7- 2010 నాడు మరోసారి భోపాల్ బాధితులు గోడు దేశ వ్యాపితంగా చర్చనీయాంశమై కోర్టులు, చట్ట సభల వైఖరి బహిర్గతమౌతున్న దశలో ప్రత్యేక మంత్రుల సంఘం రంగ ప్రవేశం చేసింది. జూన్ 21-2010 నాడు బాధితుల్ని తక్షణమే ఆదుకోబోతున్నట్లు ప్రకటించింది. దాని ప్రకారం ఒక్కో బాధితునికి ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.25000-50000 మినహాయించి(కంపెనీ ఇచ్చిన ముష్టి) రూ.10 లక్షల రొక్కాన్ని పంచబోతున్నారు. (మరి ఇదెంత కాలం పడుతుందో ? ఇప్పటికే బాధితుల్లో సగంపైగా పైకెళ్లారు వాళ్ల తరువాతి తరంవాళ్లు బాధితులౌనో కాదో అధికారులు నిర్ణయించాలి).

ఆరోగ్య , వైద్య సమస్యలు..

ఈ దుర్ఘటన జరిగిని వెంటనే టాటా సామాజిక శాస్త్ర అధ్యయనాల సంస్థ గ్యాస్ బాధితుల పరిస్థితుల్ని పరిశీలించడం మొదలెట్టింది. దాదాపు జనవరి - ఫిబ్రవది , 1985 లో ఆసంస్థ అధ్యయనకారులు గ్యాస్ బాధితుల ఆరోగ్య వైద్యపరిస్థితలు అధ్యయనం చేశారు. అయితే వారి అధ్యయనాల్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం సొంతం చేసుకోవడమేగాదు వెలుగుచూడకుండా చేసింది. అర్జున్ సింగ్ అప్పటి ముఖ్యమంత్రి రాజీవ్ గాంధిల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ట వైఖరికి నిదర్శనమని టిస్ సంస్థ అప్పటి నిర్దేశకురాలు, ఆర్మైటీ దేబూయి వ్యక్తపరిచింది. భారత వైద్య పరిశోధనా మండలి భోపాల్ గ్యాస్ బాధితులపై తక్షణ దీర్ఘకల పరిశీలనే లక్ష్యంతో 1985లో రంగ ప్రవేశం చేసింది. అయితే తమ అధ్యయనాన్ని మధ్యలోనే ముగించింది. అనగా బాధితులకు సంబంధించిన తరువాతితరం వాళ్లపై కలిగిన విషప్రభావాల్ని గర్తించే ప్రయత్నం చేయలేదు. పైగా బాధితులకు నివేదికను బహిరంగ పరచలేదతు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ధోరణికి ఇది మరో నిదర్శం. 1998లో మళ్లీ వివిధ సామాజిక సంస్థలు బాధితులు తరపున స్వయం ప్రతిపత్తిగల వైద్యనిపుణుల సంఘాన్ని నియమించమని కోరాయి. అలానే ఐసియంఆర్ అధ్యయనాన్ని కొనసాగించే నిమిత్తం కూడా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఆ దశలో బాధితుల్లోని వివిధ రకాలైన వైకల్యాల్ని అనారోగ్యస్థితిని వ్యక్తపరిచే వారిని కోర్టు ముందవుంచారు. కోర్టు వెంటనే మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి తాఖీదులు జారీచేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిధులులేవని చేతులెత్తేసింది. అయినా సుప్రీంకోర్టు 25- 01-2000 రాష్ట్ర ప్రభుత్వాన్ని రూ.11 కోట్లు నిధులిచ్చి కార్బైడ్ కంపెనీ వారిచ్చే నష్ట పరిహారం ద్వారా నిర్మించబడుతున్న వైద్యశాల పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారు. అయినా నిధుల్లేక నత్తనడకన సాగుతుంది. 2004లో సుప్రీంకోర్టు మళ్లీ ఆసంస్థను నడిపే నిఘా సంఘాన్ని నియమించి వైద్య సంస్థను మళ్లీ పునరుద్దరించే ప్రయత్నం చేసింది. ఆ నిఘా సంఘనిపుణులు 2005-2007 కాలంలో వైద్యశాల నిర్వహణ పరంగా నడిచేలోపాల్ని ఎత్తిచూపారు. పైగా ఆసంస్థ నిర్దేశకుడు చనిపోయాడు. ఫలితం మళ్లీ వైద్యశాల దిక్కులేని సంస్థగా మారింది. బాధితులకు అరకొర వైద్య పరిశోధనా మండలి, స్థానిక శాఖద్వారా దానినిర్వహణ చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అదెంత వరకూ ఆచరణలో



కొస్తుందో చూడాలి! ఇంతకూ ఈప్రసహనం నడవడానికి మూలమెక్కడుంది. యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ దేశంలోకి ప్రవేశించడంలో ఏముంది. అదెలా జరిగింది.

యూనియన్ కార్బైడ్ (ఇండియా లిమిటెడ్) ...

ఆధునిక టెక్నాలజీ ముసుగుతో బ్రిటిష్ ఇండియాలోకి ప్రవేశించిన అమెరికన్ కంపెనీల్లో యూనియన్ కార్బైడ్ ఒకటి. ఈ కంపెనీ బ్యాటరీలు కర్బన ఉత్పత్తులు వెల్డింగ్ సాంకేతికాలు ప్లాస్టిక్ పరికరాలు పారిశ్రామిక రసాయనాలు, సముద్ర ఉత్పత్తి టెక్నాలజీల్లో ప్రముఖంగా నిలిచి ప్రపంచ వ్యాపితంగా వ్యాపారం చేసే స్థాయికి ఎదిగింది. వ్యవసాయ రసాయనాల విస్తృత వాడకం మొదలవుతున్న దశలో అమెరికాలో వ్యవసాయంలోకి ఇది తన కంపనీ ఉత్తత్తుల్ని విస్తరింపజేసింది. ముఖ్యంగా రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంతో ముందుకు తేబడిన యుద్ధ రసాయనాల్ని వ్యవస్యారంగంలోకి తెచ్చే ప్రయత్నం చేసిన సంస్థల్లో ఇదొకటి క్లోరిన్ ఆధారిత డిడిటి తరగతి మందుల పనితగ్గిపోతున్న దశలో ఫాస్ జీన్ మిథైల్ అమైన్ ఆధారిత కార్బమేట్ తరగతి మందులు ప్రవేశించాయి. దీనివాడకం ద్వారా కార్బోరిల్, కార్బోప్యురాన్, కార్బోసల్ఫాన్, ఆల్డీకార్బ్ వంటి ఘాటు రసాయనాల్ని ఈకంపెనీ ప్రవేశపెట్టింది. ఇవిప్రారంభంలో ఎంతో ఆకర్షణీయంగా పనిచేసి పురుగుల్ని హతమార్చగలగడం వల్ల అమెరికా ఐరోపాల్లో అతివేగంగా విస్తరించాయి. ఆ క్రమంలో భారత దేశానికి కూడా వ్యాపింపబడ్డాయి.

మిక్‌గ్యాస్ ప్రమాద పూర్వాపరాలు...

1982-84 మధ్యకాలంలో వివిధ సందర్భాల్లో భోపాల్ గ్యాస్‌ప్లాంట్‌పై నిపుణుల పర్యవేక్షన కమిటీలు పరిశీలించి ఆచరించవలసిన విషయాన్ని కంపెనీ ముందు పెట్టారు. 1982లో రక్షక ఆడిట్ కమిటీ తన నివేదిక ద్వారా స్పష్టంగా 30 ముఖ్యమైన సూచనల్లో పేర్కొంది. అమెరికా యూనియన్ సంస్థను దృష్టిలో పెట్టుకొని వారు ఆచరించినట్లేగానే ఆ ప్రమాణాల్ని పాటించాలని స్థానిక యాజమాన్యానికి నిపుణులు సూచించారు. అయితే వార్డెన్ అండర్సన్ దగ్గర నుండి చిన్న అధికారి వరకూ వాటిని ఖాతరు చేయలేదు. దీనిపై ఫిర్యాదు చేసిన కార్మికులను పనిలో నుండి తొలగించేవారు. కింది స్థాయి ఉద్యోగులను, కార్మికులను భద్రతలపై పైస్థాయి ఉద్యోగులు నిర్లక్ష్యం వహించారని విచారణలో బయట పడింది.

మిక్ ఘాటు విషవాయువు...

మిక్ గ్యాస్ కేవలం 0.02 పిపియం పరిమాణంలో కూడా ప్రమాదకరమైన రసాయనం. దీన్ని గాలిద్వారా పీల్చినా ఆహారం, నీళ్ళద్వారా తిన్నా ఆఖరికి స్పర్శద్వారా నైనా శరీరం విషపూరిత మౌతు[illegible] ఫలితంగా దగ్గు, ఛాతి నొప్పి, ఆయాసం, కళ్ల మంటలు, గొంతునొప్పి వంటి బాధలు మొదలవుతాయి. తరువాత శరీరం నల్లబడటం, ఊపిరితిత్తులు కుచించుకుపోవడం, రక్తనాళాలు చిట్లడం, చివరిగా చనిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.

దీని భారినపడిన పశువులు పెంపుడు జంతువులు క్షీణించి పోవటం, మొక్కలు, చెట్లు, వడిలిపోతాయి. గర్భిణీలు, పసిపిల్లలు, వయసు మళ్లినా వాళ్ల ఈ గ్యాస్ భారిన పడి 72గంటలో చనిపోతారు. గర్భంలో ఉన్న శిశువులపై కూడా ఈగ్యాస్ ప్రభావం ఎక్కువని అనేక ఉదంగాలు బహిర్గత పరిచాయి.

భోపాల్ ప్రస్తుత పరిస్థితి ...

మధ్యప్రదేశ్ రాజధాని అందమైన సరస్సుల నగరంగా విలసిల్లుతున్న భోపాల్ నగరం ఇప్పటికీ 1984లో చేసిన మిక్ విషవాయువు మలినాల్ని భరిస్తూ ఉంది. 2009 డిసెంబరులో మధ్యప్రదేశ్ జన విజ్ఞాన సమితి, దేశంలోని సైన్స్ సంస్థల కార్యకర్తల దృష్టికి భోపాల్ ప్రజల ప్రస్తుత స్థితిని తెచ్చే ప్రయత్నం చేసింది. ఇరవైఐదేళ్ల కన్వెన్షన్ జరిపింది. ఆ సందర్భంగా అనేక మంది సామాజిక రంగ కార్యకర్తలు, పర్యావరణ రక్షణ ఉద్యమకారులు, సైన్స్-టెక్నాలజీలు వ్యాపారుల వశమై ఎలా వినాశకరవస్తువులుగా మారుతున్నాయి. మరో భోపాల్ దుర్ఘటన జరక్కుండా ఉండాలంటే సైన్స్ ఉద్యమం ఏదిశంలో పనిచేయ్యాలో వివరించారు.

ఆ సందర్భంగా మధ్యప్రదేశ్ బిజివియస్ కార్యకర్తలు తాము నవంబర్ డిసిబర్ 2009లో భోపాల్ వాడల్లో చేసిన కుటుంబ సర్వే వివరాల్ని కూడా చర్చకు పెట్టారు. ఆ సర్వే నివేదిక ప్రకారం...25 సంవత్సరాల నాడు వదిలేసిన 390 టన్నుల విష రసాయనాలు ఇంకా అక్కడే ఉన్నాయి. ఆప్రాంతపు నీరు మట్టి కలుషితమైపోతాయి. ఎన్‌యియి ఆర్ఐ విశ్లేషించినట్లు 1.1మి.టన్నుల మట్టి విషాలతో నిండి పోయింది. ఫలితంగా ఆ ప్రాంత ప్రజలు ఆనీళ్లను వాడలేకపోతున్నారు. ఆప్రాంతంలో మాడిపోతున్న మొక్కల్ని చూసి భయపడుతున్నారు. బావులు, చెరువుల నీళ్లల్లో ఇంకా విష అవశేషాలు, ప్రమాదకర లవణాలు, ఖనిజాలు ఉన్నట్లు గమనించారు. 25 ఏళ్లు గడుస్తున్నా బాధితులకు అరకొరసాయం తప్ప పూర్తిగా నిలదొక్కుకొని బ్రతికేందుకు తగిన అసరాలేక ఎక్కువ మంది చితికిన ఆరోగ్యాలతో, చాలీచాలని నివాస వసతుల్లో బతుకులీడుస్తున్నారు. సర్వే చేసిన 260 కుటుంబాల్లో 1487 మంది వివరాలు సేకరించడమైనది ఇందులో 67 శాతం పైగా ముస్లిం మైనారిటీలుండడం గమనించాల్సిన విషయం. సుమారు 47 శాతం మహిళలు, అలాగే 62 శాతం మంది యవ్వనదశ (18.22) వాళ్ళు. దాదాపు 57 శాతం మంది శ్వాసకోశ వ్యాధులు 10 శాతం మంది గుండెజబ్బుతో, 9 శాతం మంది కంటి జబ్బుతోఉన్నారు. ఒక్కొక్క వ్యక్తి సగటు నెలకు 300వరకూ వైద్యానికి ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ సహాయం ఎక్కువ మందికి 25వేలకు మించలేదు. కొందరికి మాత్రం 50 వేలు ఇచ్చారట. గత 10-12 ఏళ్లల్లో 10-11మంది గర్భిణీ స్త్రీలకు గర్భస్రావం జరిగినట్లు కేసులు నమోదైనాయి. మొత్తం సర్వేలో ఉన్న కుటుంబాల్లో 55 శాతం మంది మధ్యస్థాయి వాళ్లు 32 శాతం మంవది చిన్ని ఆదాయం వాళ్లు ఎక్కుమంది కార్మికులు ముఖ్యంగా ఆసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న వారు ఉన్నారు. కేవలం 6 శాతం మంది ఉద్యోగాల్లో ఉన్నారు. 260 కుటుంబాల్లో 9 మంది వికాలంగుల జీవన భృతితో 8 మంది వైధవ్య భృతితో బతుకుతున్నారు. ఇతర వసతులేమీ లేవు. 5 మందికి మాత్రం బ్యాంకుఅప్పు లభించింది.

(రచయిత : జెవివి రాష్ట్ర మాజీ అధ్యక్షుల

- ఏ కోటిరెడ్డి

భూమి కోసం పోరాటం

గుంటూరు జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన భూమి, కూలి, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై అనేక పోరాటాలు జరిగాయి. వేలాది ఎకరాల భూములను సంఘం నాయకత్వాన పేదలు సాధించుకున్నారు. వందలాది గ్రామాల్లో పోరాటాలు జరిగాయి. వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన జరిగిన పోరాటాలు పేదలు జీవితాల్లో గణనీయమైన మార్పులు తెచ్చాయి.

భూములు సాధన కోసం జరిగిన పోరాటాలు...

బోధనం, రొంపేరు, కృష్ణానది లంకభూముల సాధన కోసం పోరాటాలు జరిగాయి. అచ్చంపేట మండలం బోధనం వద్ద ప్రభుత్వ భూముల కోసం పేదలు పెద్ద పోరాటం చేశారు. సంఘ కార్యకర్తలు ఆప్రాంతానికి వెళ్లి పేదలను సమీకరించి, భూపోరాటానికి సన్నద్ధం చేశారు. మొదట వెళ్లిన కార్యకర్తలు కొందరు అక్కడ ఉండలేక వెనక్కి తిరిగివచ్చారు. అమరజీవి కామ్రేడ్ తుంబాక వెంకటపతి అక్కడే ఉండి పేదలను సమీకరించారు. మొదట పేదలు పట్టించుకోలేదు. వారం పదిరోజులు మొండిగా అరుగుల మీద పడుకుని మంచినీళ్ళు తాగుతూ గడిపాక అప్పుడు పేదలు దగ్గరికి చేరారు. పేదలంగా కలిసి భూ ఆక్రమణలకు వెళుతుంటే అటవీభూమి పేరుతో అధికారులు ఆంక్షలు విధించారు. పేదలు ఆంక్షలను లెక్కజేయకుండా ముందుకు నడిచారు. ఫారెస్ట్ హద్దులను అతిక్రమించారనే పేరుతో కేసులు పెట్టారు. వెంకటపతికి మూడు నెలలు జైలుశిక్ష విధించారు. పోరాటం ఉధృతం కావడంతో ఆభూములు పేదలకు పంచక తప్పలేదు. బోధనం, ఎమ్మాజీగూడెం, [illegible]పాలపురం గ్రామాల పేదలకు భూమిని [illegible]చారు. ఆ విధంగా భూపోరాటం విజయం [illegible]ంచింది.

బాపట్ల ప్రాంతంలోని రొంపేరు బంజరు భూముల్ని వ్యవసాయ కార్మికులు పేదలు, సాగు చేసుకునేవారు. రాజకీయనాయకులను బాధితుల పేరుతో ఆభూమిని కాంగ్రెస్ నాయకులకు కట్టబెట్టడానికి ప్రభుత్వ పథకం రూపొందించింది. రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రభుత్వ పథకాన్ని దమ్ముచేసి, భూములు నిలబెట్టుకున్నారు.

కృష్ణానదిలోని సాగు భూములపై చల్లపల్లి జమీందారు పెత్తనం చేసేందుకు నదిలో ఎక్కడ భూమి కనబడినా ఆభూమిని జమీందారు స్వాధీనం చేసుకునేవాడు. శ్రీకాకుళం, గాజుల్లంక, మోపిదేవి ప్రాంతాల్లో రెండువేల ఎకరాలకు పైగా భూమిపై జమీందారు పెత్తనం చేసేవాడురైతాంగం చేసిన పోరాటాలకు ఐక్యంగా ఆభూములు చివరకు రైతులు స్వాధీనమయ్యాయి. ఈ పోరాటంలో వీరనారి బావిరెడ్డి వియ్యమ్మ వెంకటేశ్వర్లుతోపాటు అనేకమంది అమరులయ్యారు, కామ్రేడ్ గుంటూరు బాపనయ్య ఇతర నాయకులు ఈ పోరాటానికి నాయకత్వం వహించారు.

కృష్ణానదిలోని లంకభూములు అమరావతి నుండి రేపల్లె వరకూ వేల ఎకరాల ఆహారోత్పత్తి పెంపుదల కార్యక్రమంలో భాగంగా దళితులు, బిసిలకు బ్రిటిష్ ప్రభుత్వం కేటాయించింది. ఆతర్వాత ప్రభుత్వం భూస్వాముల పశువులు తిరగడానికి భూమి లేదనే సాకుతో దళితులు భూమిలో మూడోవంతు భూమిని వేలంవేసి భూస్వాములకు అప్పగించడానికి పూనుకుంది. వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన వేలాన్ని ప్రతిఘటించి భూముల్ని నిలబెట్టుకున్నారు. ఆ తర్వాత వ్యక్తిగత పట్టాలు సాధించి ఈనాడు సొంతగా సాగుచేసుకుంటున్నారు. సాగు భూములు ఇళ్ల స్థలాల సాధన కోసం 2007 సంవత్సరంలో పెద్దఎత్తున భూ ఆక్రమణ జరిగింది. వేలాది పేదలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. అరెస్టులు, లాఠీఛార్జీలు చేసినా పేదలు వెనుకంజ వేయలేదు. తుళ్లూరు మండల కేంద్రంలో ప్రభుత్వం పంచిన భూస్వామి సీలింగ్ భూమిని అనేక సంవత్సరాలు పోరాటం తర్వాత పేదలు స్వాధీనం చేసుకున్నారు. నర్సరావుపేట మండలం పమిడిమర్రు గ్రామంలో దళితులు భూమిఅయిన 87 ఎకరాలు అక్రమంగా అనుభవిస్తున్న చేపల వ్యాపారిని ఎదురించి తమ భూమిని స్వాధీనం చేసుకున్నారు.

కూలీ రేట్లు పెంపుదల కోసం పోరాటాలు...

వ్యవసాయ కార్మికుల కూలీరేట్ల పెంపుదల కోసం జిల్లాలో విస్తృతంగా పోరాటాలు జరిగాయి. తెనాలి, మంగళగిరి రేపల్లె, సత్తెనపల్లి ప్రాంతాల్లో ప్రధానంగా పోరాటాలు జరిగాయి. తెనాలి డివిజన్‌లోని అమర్తలూరు, వేమూరు కొల్లిపర, మండలాల్లోని గ్రామాల్లో కూలీరేట్ల పెంపుకోసం రోజుల తరబడి సమ్మెలు జరిగాయి. వ్యవసాయ కార్మికులు కులమతాలతో నిమిత్తం లేకుండా ఐక్యంగా నిలబడి గ్రామాల్లోని భూస్వాములను, పెత్తందార్లను ఎదిరించి ఐక్యంగా నిలబడి కూలిరేట్లు పెంచుకున్నారు. మంగళగిరి, తాడేపల్లి డివిజన్లలో అనేక గ్రామాల్లో కూలి పోరాటాలు జరిగాయి. రేపల్లె డిబిజన్లలో రేపల్లె భట్టిప్రోలు చెరుకుపల్లి మండలాల్లో కూలీ పోరాటాలు జరిగాయి. సత్తెనపల్లి డివిజన్‌లో సత్తెనపల్లి, ఫణిదం మండలాల్లో కూలి పోరాటాలు జరిగాయి.

ఈ విధంగా జిల్లాలో భూమికోసం, ఇళ్ల స్థలాల కోసం జరిగిన పోరాటాలు విజయవంతమై నేడు వాటి ద్వారానే పేదలకు కూడు, గూడు అమరాయి .

- రచయిత
సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

శుభాకాంక్షలతో

పంచాయతీరాజ్ డివిజన్, తెనాలి

కె. ప్రభాకర రెడ్డి, ఎం.టెక్.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తెనాలి

ఎ.రాజేంద్రప్రసాద్ ఆచారి
డిఇఇ, పిఆర్, తెనాలి

ఎం.నాగాంజనేయులు
డిఇఇ, పిఆర్, వేమూరు

ఎన్.శాంతమూర్తి
డిఇఇ, పిఆర్, రేపల్లె

జెడ్. రమేష్
డిఇఇ, పిఆర్, బాపట్ల

ఎస్.సుబ్రహ్మణ్యం
డిఇఇ, (ప్రాజెక్ట్స్) పిఆర్, రేపల్లె

డి.పుల్లారావు
డిఇఇ, (ప్రాజెక్ట్స్) పిఆర్, తెనాలి

ప్రజాశక్తి దినపత్రిక
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మంగళగిరి
సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు

స్టాంప్ వెండర్స్,
దస్తావేజుల లేఖర్లు
మరియు సిబ్బంది

124 13a

- లక్కరాజు శ్రీనివాస భారవి



ఔషధ రంగం - తిరోగమనం

మనకు స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలోని మందుల పరిశ్రమలు, విత్తనాల పరిశ్రమలో 99% విదేశీ బహుళజాతి కంపెనీల చేతుల్లో ఉండేవి. 1947-57 దశాబ్దంలో 1704 రకాల మందులలో మన దేశంలో వినియోగంలో ఉండేవి. ప్రజలకు కలరా, మలేరియా, క్షయ, మసూచి, డయేరియా అంటువ్యాధులు ఏవొచ్చినా మందుల ధరలు ఆకాశంమంత ఎత్తులో ఉండటం వలన ఎక్కువ మంది కొనలేక చనిపోయే పరిస్థితి నెలకొని ఉండేది. ఈ స్థితిని గమనించిన అప్పటి ప్రధాని పండిట్‌జవహర్‌లాల్ నెహ్రూ మూడు అధ్యయన కమిటీలు వేశారు. 1959లో అయ్యంగార్ కమిటీ, 1960లో బక్షి కమిటీ, జస్టిస్ యన్ రాజగోపాల్ కమిటీ. ఈ కమిటీలు ప్రజల పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగానే మొట్టమొదటిసారిగా 1967లో పార్లమెంట్‌లో పేటెంటు బిల్లును ప్రవేశపెట్టారు. సుదీర్గ చర్చల అనంతరం 1970లో భారత పేటెంట్ చట్టం కార్యరూపం దాల్చింది. ఒక వైపు శాస్త్రసాంకేతిక ఆవిష్కర్తలు మేధోసంపత్తి హక్కును రక్షిస్తూనే, మరోవైపు భారతదేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కల్పన కలిగే విధంగా సామాన్య ప్రజలకు అత్యవసరమైన మందులు, ఆహారపదార్ధాలు సరసమైన ధరలకు అందుబాటులోకి తెచ్చేందుకు పేటెంటు చట్టాన్ని రూపొందించారు.



మన పేటెంట్ చట్టాలు ఉత్పత్తులను, ఆవిష్కరణలను మూడు రకాలుగా విభజించాయి.

1. అసలు పేటెంటు హక్కులు మంజూరు చేయడానికి వీలులేనివి.
2. కేవలం ఉత్పత్తి విధానానికే పెటేంట్లు మంజూరు.
3. ఉత్పత్తులకు ఆవిష్కరణలకు పూర్తి స్థాయిలో పేటెంట్లు (ప్రొడక్ట్‌పేటెంట్లు) మంజూరు చేయతగ్గవి.

వీటిలో ముఖ్యమైనవి ప్రొసెస్ పేటెంటు విధానం. మందులు, అలాగే మందుల ఉత్పత్తిలో వినియోగించే మధ్యంతర పదార్ధాలకు కేవలం తయారు చేసే విధానం మీదే పేటెంట్లు ఇచ్చారు. ప్రొడక్ట్ పేటెంటు అనుమంతించలేదు. అందువలన మన దేశీయ మందుల పరిశ్రమలు బ్రహ్మాండంగా అభివృద్ధి చేందడం ప్రారంభించాయి. ఈ పేటెంటు చట్టంతో పాటు కంపల్సరీ లైసెన్సింగ్ విధానం,లైసెన్స్‌ఆఫ్ రైట్, పేటెంటు కాలపరిమితి, ధరలనియంత్రణ చట్టం ప్రభుత్వం అమలు చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రారంభించింది. కంపల్సరీ లైసెన్సింగ్ విధానం వలన పేటెంటుదారుని లేదా సంస్థను వారు ఉత్పత్తి చేసే వస్తువులను దేశ ప్రజల అవసరాలకొరకు అదుపులో ఉంచుతుంది. అంటే ఒక వ్యక్తి లేదా సంస్థకు ఒక వస్తువుపై పేటెంటు మంజూరు అయిన తరువాత వారు సహేతుకమైన ప్రజా అవసరావలకు అనుగుణంగా పేటెంటును ఉపయోగించకలేకపోయినా, సహేతుకమైన ధరలలో ప్రజలకు అందించకపోయినా, ఆ వస్తువును ఉత్పత్తి చేయడానికి మరొక వ్యక్తికి లేదా సంస్థకు లైసెన్స మంజూరు చేసే విధానం కంపల్సరీ లైసెన్సింగ్ విధానం. అలాగే లైసెన్స్ ఆఫ్ రైట్ చట్టం ద్వారా, ఆహరం, మందులు, రసాయనాల రంగంలో పేటెంటు దారుయొక్క పేటెంట్ సీలు వేసిన తేదీనుండి మూడు సంవత్సరాల తరువాత ఆవస్తువు ఉత్పత్తికి ఆటోమేటిక్ లైసెన్స్ ఆఫ్ రైట్ మంజూరు అవుతుంది. మన దేశంలో కాలపరిమితి14సంవత్సలు. అయితే ఆహారం, మందుల రంగంలో మాత్రం ప్రొసెస్‌పేటెంట్ కాలపరిమితి గరిష్టంగా 7 సంవత్సరాలు ఉంటుంది. వీటితో పాటు ధరల నియంత్రణ చట్టం (డిపిసిఒ) తీసుకువచ్చి దాదాపు 356 రకాల మందుల ధరలను అదుపులో ఉంచింది.

భారత దేశంలో మందుల రంగం పెరగడానికి పనికొచ్చిన మరొక బ్రహ్మాస్త్రం, ప్రభుత్వ రంగ సంస్థలే. స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా విదేశీ కంపెనీ తమ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేయడానికి ముందుకు రాకపోవడంతో, ప్రభుత్వమే యూనిసెఫ్ సాయంతో హిందూస్తాన్ యాంటీబయాటిక్స్‌ను, సోవియట్ యూనియన్ సహకారంతో ఐడిపిఎల్ ప్రారంభించింది. అలాగే బెంగాల్ ఇమ్యూనిటీ, బెంగాల్ కెమికల్స్, కర్నాటక యాంటీబయాటిక్స్ లను స్థాపించింది. వీటితో పాటు ప్రజలకు ప్రధాన అవసరాలైన వ్యాక్సిన్‌లను అందించడానికి మూడు వ్యాక్సిన్ కంపెనీలను ప్రారంభించింది. ఐపిడిఎల్, హెచ్‌ఎఎల్ సంస్థలు దాదాపు అన్నిరకాల ఔషధాల ముడి సరుకులను కారుచౌకగా తయారు చేసి ప్రయివేటు కంపెనీలకు సరఫరా చేసేవి. దీనివలన 70ల తరువాత మందుల రంగలో వేల పరిశ్రమలు ప్రయివేటు రంగంలో అభివృద్ధిలోకి వచ్చాయి. ప్రజలకు

శుభాకాంక్షలతో..

డి. నరసారెడ్డి
ఆర్.ఐ. పెదకూరపాడు

ఎ. నరసింహమూర్తి
వి.ఆర్.ఓ

కె. సుబ్బారావు
వి.ఆర్.ఓ

కె. సీతారామ్
వి.ఆర్.ఓ

టి.ఎల్. రామదాసు
సర్వేయర్

ఆర్. కొండలరావు
ఎ.ఎస్.ఒ

ఎస్.కె. జాన్‌షైదా
వి.ఆర్.ఓ

జి. జయపాల్
వి.ఆర్.ఓ

జి. రాంబాబు
వి.ఆర్.ఓ

ఎల్.వి. రాజగోపాలరావు
సూపరిడెంట్

ఐ. గోపాలరావు
పంచాయితీ కార్యదర్శి

కె.ఎన్.ఎస్.ఆర్ ప్రసాదు
జూనియర్ అసిస్టెంట్

మందులు అందుబాటులోకి వచ్చాయి. ఉదా: పార్క్ డేవిస్ అనే బహుళజాతి కంపెనీ క్లోరోమైసిన్ ఒక క్యాప్సుల్‌ను రూపాయలకి అమ్మగా మన ప్రభుత్వరంగ సంస్థలు రూ.0.70పైసలకు అందించాయి. ఫైజర్ తన టెట్రాసైక్లిన్‌ను రూ.6-00 అమ్మగా, మన ఐడిపిఎల్ రూ.0.47 పైసలకే అందించింది. దీనివలన 1971లో 350కోట్లుగా దేశీయ మందుల పరిశ్రమ టర్నోవర్ నేడు 2010కి రూ.45వేల కోట్లకి పెరిగింది. ప్రపంచంలో మొత్తం500రకాల బల్క్ డ్రగ్స్ ఉండగా మన దేశంలోనే 300రకాలు కారుచౌకగా ఉత్పత్తి చేయగలుగుతున్నాము. రివర్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ద్వారా 100రకాల కొత్త ప్రాసెస్‌లను అభివృద్ధి చేశాము. ఎయిడ్స్ వలన బాధపడుతున్న 22 దేశాలకి మనమే కారు చౌకగా మందులు ఎగుమతి చేస్తున్నాము. ఇతర దేశాలలో ఎయిడ్స్‌కి ఏడాదికి రూ.4నుండి5లక్షల వరకు ఖర్చుఅవుతుంటే మన పరిశ్రమలు కేవలం 18వేలకే మందులు అందిస్తున్నాయి. అలాగే బ్లడ్ క్యాన్సర్‌కి వాడే గ్లెదాక్ అనే మందు నావాల్టిస్ (బహుళజాతి సంస్థ) ఒకే కోర్సుకి 50వేలు వసూలు చేస్తుంటే మన పరిశ్రమలు 8నుండి 10వేలకే కోర్సును అందిస్తున్నాయి.

1980 తరువాత..

ఈ పరిస్థితి దాదాపు 90వ దశకం వరకు కొనసాగింది. 90నాటికి మన దేశీయ పరిశ్రమలు విపరీతమైన లాభాలు గడించి అతి పెద్ద పరిశ్రమలుగా అవతరించాయి. ఉదా: డాక్టర్ రెడ్డీస్, సిప్లా, రాన్‌బాక్స్, ల్యూపిన్, టొరెంట్, హెటిరో, తదితరాలు. బలం పెంచుకున్న మన దేశీయ పరిశ్రమలు కొన్ని బహుళ జాతి కంపెనీలు ప్రభుత్వం మీద వత్తిడి పెంచడం ప్రారంభించి ధరల నియంత్రణ చట్టం పరిధిలోంచి ఈ దశాబ్దంలోనే దాదాపు 270రకాల మందులు బయటకు తీసుకువచ్చాయి. 2010నాటికి కేవలం 73 రకాలు మాత్రమే డిపిసిఒలో మిగిలాయి. అందువల్లనే 2000- 2010లోపల మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.



సరళీకృత ఆర్థిక విధానాలు- పర్యవసానాలు....

1991లో పివి నరసింహారావుగారి సారథ్యంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఎల్‌పిజి విధానాలను ప్రారంభించిన సంగతి మనకు తెలిసిందే. గ్లోబలైజేషన్ విధానాల పర్యవసానంగా 1994డిశంబర్‌లో మన దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)లో సభ్యులుగా చేరింది. డబ్ల్యుటిఓ నిబంధనలను పాటించాలి కనుక 2004డిశంబర్‌లో యుపిఎ ప్రభుత్వం డిశంబర్ 26న ఆర్డినెన్స్ రూపంలో పేటెంటు యాక్ట్‌ను సవరణ చేసి ప్రొడక్ట్ పేటెంటుకు అనుమతిచ్చింది. ప్రపంచవాణిజ్య సంస్థ ఒప్పందాలలో మేధోసంసంపత్తి హక్కులు చేర్చినప్పటికీ, ప్రపంచ దేశాల నిరసనలు తట్టుకోలేక, ట్రిప్స్ ఒప్పందంలో కొన్ని క్లాజులు చేర్చి ఆయా దేశాలు వారికవసరమైన కీలక రంగాలను, సహజసంపదలను, ప్రజలను కాపాడుకునేందుకు అవకాశం కల్పించారు. కాని మన పాలకులు వాటిని కూడా వదలేసి బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తలొగ్గి పేటెంటు చట్ట సవరణలు తీసుకొచ్చింది. కాని దేశ వ్యాపితంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్, వామపక్ష ట్రేడ్‌యూనియన్లు పెద్ద ఎత్తున పోరాటం చేసి వాటిని సవరించాలని ఒత్తిడి తేవడంతో పార్లమెంట్‌లో వామపక్షాలు తీవ్రమైన ప్రతిఘటనతో కొన్ని సవరణలు చేయడానికి యుపిఎ-1 అంగీకరించింది. ఈ సవరణలతో భారత దేశమందుల పరిశ్రమల మనుగడ 'ఒక దశాబ్ద కాలంపాటు కొనసాగే అవకాశం కలిగింది.' ఇప్పటికే మెయిల్ బాక్సులలో మూలుగుతున్న వేల సంఖ్యలో ఉన్న పేటెంట్ల అప్లికేషన్లకి అనుమతి తిరస్కరించడంద్వారా, దేశీయంగా అమ్ముడవుతున్న వేలాది మందులు అలాగే కొనసాగే విధంగా ఉపయోగపడింది. దీనితో దేశీయ కంపెనీలు, ప్రజలు ఇద్దరూ లాభపడ్డారు. కాకపోతే ఇవన్నీ తాత్కాలిక ఉపశమనాలుగానే మిగలబోతున్నాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా 2010 జనవరినుండి పూర్తి స్థాయి పేటెంటు హక్కులు మన దేశంలో కూడా ప్రారంభమయ్యాయి. దీని పర్యవసానంగా మన దేశంలో నూతన ఆవిష్కరణలు జరిగే పరిస్థితి కనుమరుగవబోతుంది. విదేశీ బహుళజాతి కంపెనీలు వారి పేటెంటు పొందిన మందులను విచ్చలవిడిగా తెచ్చే ప్రమాదం మనమీద ఉంది.

విదేశీ బహుళజాతి కంపెనీల దాడి భారతదేశం పరిశ్రమల మీద, ప్రజల మీద తీవ్రంగా పెరగనుంది. ఇప్పటికి ఈసంవత్సరకాలంలోనే జపాన్ కి చెందిన డయిచీ కంపెనీ ర్యాన్‌బ్యాక్సీని, అమెరికాకు చెందిన ఎబాట్ కంపెనీ, సాల్వే ఇండియా, నికోలాస్ పిరమిల్, ఫైజర్ కంపెనీ అంతర్జాతీయంగా వైత్‌ని కొనేశాయి. ఇతర కంపెనీలు కూడా తమను కాపాడుకునే ప్రయత్నం చేయకుండా తమను ఎవరు కొంటారో అని ఎదురు చూసే పరిస్థితి. అందుకు అనుగుణంగా తమ రూపురేఖలు మార్చుకుని అందంగా కనిపించే ప్రయత్నం చేస్తున్నాయి. రానున్న ఐదు ఏళ్ల కాలంలో దేశంలో మందులు పరిశ్రమలన్నింటినీ కొనేసి బ్రాండెడ్ జనరిక్ మార్కెట్ మొత్తాన్ని కబళించాలని బహుళజాతి కంపెనీలు ఉవ్విళ్లూరుతున్నాయి. దీని వల్ల మందుల రంగంలో పనిచేస్తున్న లక్షలాది మెడికల్ రిప్‌లు ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం ఈ పరిణామాలకు మరింత ఊతమిచ్చేదిగా ఉంది.

ప్రపంచంలో ప్రస్తుతం సుమారు 65వేల బహుళజాతి కంపెనీలు, వాటికి అనుబంధంగా 8లక్షల అనుబంధ విభాగాలు పనిచేస్తున్నాయి. వాటి వార్షిక టర్నోవర్ సుమారు 22లక్షల కోట్ల అమెరికన్ డాలర్లు ఉంటుందని అంచనా. అంటే వీటి బలమేంటో అర్థమవుతుంది. అందుకే నోవార్టిస్‌లాంటి బహుళజాతి కంపెనీ మన రాజ్యాంగాన్ని, మన చట్టాలను సవాల్ చేస్తూ ఇప్పటికే కోర్టులో కేసు వేసి మనల్ని, మనపాలకుల అసమర్థతను బజారుకీడ్చింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి కేవలం 35కోట్ల జనాభా ఉన్న మనదేశంలో పేదరికాన్ని, ప్రజల కొనుగోలు శక్తిని గమనించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ స్వావలంబనను, ఆర్థిక సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వ రంగసంస్థల ప్రాముఖ్యతను గుర్తిస్తే, 113కోట్ల జనాభాలో ఇప్పటికీ అత్యధికులు పేదరికంలోనే నలుగుతున్నారు. నేడు పాలక వర్గాలు సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి కొద్దిమందికి లాభాలు చేకూర్చి సామాన్యులను పీల్చి పిప్పిచేసే విధానాలు అనుసరించడం దురదృష్టకరం. అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో నీటిమీద రాతలా మారింది. ఆరోగ్యమే మహాభాగ్యం ఎక్కడికో పోయింది.

ఇప్పటికే ప్రజారోగ్య పరిరక్షణ గురించి ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్‌రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మేధావులతో ప్రజాసంఘాలుతో మమేకమై ఆరోగ్య రంగంలో ప్రధాన పాత్రఉన్న మందుల రంగాన్ని, ప్రజా అవసరాలను కాపాడడంకోసం కృషి జరుపుతూనే ఉంది. కానీ ఈ బలం సరిపోదు. కుంభకర్ణుడి నిద్ర నటిస్తున్న పాలక వర్గాలను కుళ్లబొడిచి లేపే సమరాలు రావాలి. ఈ దేశ ప్రజల స్థితి గతులను అధ్యయనం చేస్తున్న మేధావులు, శాస్త్రవేత్తలు, సంఘ సంస్కర్తలు, ప్రజాసంఘాలు, ట్రేడ్‌యూనియన్‌లు, మహిళలతోపాటు సమాజం మార్చుకోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రామిక వర్గం అందరం చేయిచేయి కలిపి పోరాటాలను ఉధృతం చేస్తే తప్ప ఈ స్థితి నుండి బయటపడలేం. భావి తరాల ఉజ్వల భవిష్యత్ రూపుదిద్దే కార్యక్రమం మనచేతుల్లోనే ఉంది. అమర్త్య సేన్ చెప్పినట్లు ఆకలి, పేదరికం ఉన్న సమాజం ముందుకు పోదు. అలాగే ఆరోగ్యంలేని సమాజం ముందుకు పోదు. నీరుగారి పోతూ ఉంటుంది. దానిని ఆపాలంటే మనమందరం కర్తవ్యోన్ముకులం కావాలి. ప్రజారోగ్యం గురించి పాలక వర్గాలు తమ పద్ధతులను విదానాలను మార్చుకునేంత వరకూ అవిశ్రాంత పోరాటాలు కొనసాగించాలి.

- లక్కరాజు శ్రీనివాస భారవి
ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు,
ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్.

ప్రజాశక్తి 30 వసంతాల ప్రత్యేక సంచిక

బి.వెంకట్

బకాసురులకు ఆమోదం...

పేదలపై ఉక్కుపాదం...

భూమి సూర్యుని చుట్టూ తిరగటం ఎంత నిజమో, పాలకులు భూమి చుట్టూ తిరగడం అంతకన్నా నిజం. పార్టీలు మారొచ్చు, వ్యక్తులు మారొచ్చు. భూమి విషయంలో పాలక పార్టీలన్నీ ఒకే మూసలో ఉంటాయి. రాజశేఖరరెడ్డి చనిపోయారు. రోశయ్య భూములు పెద్దగా పట్టించుకోరని కొంతమంది అపోహపడ్డారు. రోశయ్య వాటన్నింటిని పటాపంచలు చేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ సమగ్రాభివృద్ధి మండలి (ఎన్‌డిసి) సమావేశానికి హాజరైన రోశయ్య "సెజ్‌లకు ప్రాధాన్యతలను, ప్రోత్సాహాన్ని తగ్గించవద్దని" ప్రముఖంగా కోరారు. అంటే భూ కామాంధులకు 'రాజశేఖర్‌రెడ్డి లేరని అధైర్యపడవద్దు నేనున్నాన'ని అండనిచ్చారు. అడ్డొస్తే ముదిగొండే కాదు సోంపేటలా కాల్చేస్తామని మరీ చేసి చూపించారు. కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం కాదు, సామాజిక పార్టీలుగా చెప్పకుంటున్న బిఎస్పీ, ఎస్‌పీ, ఆర్‌జెడి, డిఎంకె, మొన్ననే వచ్చిన పిఆర్‌పి, లోక్‌సత్తా అన్నీ భూ బకాసురులకు అండగా, పేద ప్రజలపై ఉక్కుపాదం మోపాయి.



మరోవైపు ఈ పార్టీలు, వారి అనుయాయులు భూములపై అనేక అంశాలను లేవనెత్తుతున్నారు. రాష్ట్రంలో 50 లక్షల భూములు పంచామని ఒక పార్టీ అంటుంటే, పంచడానికి భూములెక్కడ ఉన్నాయని ఇంకొంతమంది అంటున్నారు. భూములు ముక్కముక్కలయితే దిగుబడులు తగ్గి వ్యవసాయమే నాశనం అవుతుందని ఇంకొందరు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే భూములని చెప్పి సుఖంగా బ్రతుకుతున్న వ్యవసాయ కార్మికులను బలి తీసుకుంటారని చెప్పి ఇంకొంతమంది వెటకారం చేస్తున్నారు. పనికిమాలిన భూ సమస్యను పట్టుకుని కమ్యూనిస్టులు, ప్రజాసంఘాలు రెచ్చగొడుతున్నాయనే వాదనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అందరూ ఏం చెప్పినా ఈ వాదనలో ఉన్నదల్లా భూములు పంచాలంటే వ్యవసాయం దెబ్బతింటుంది. రాష్ట్రం దివాళా తీస్తుందన్న నిర్ధారణతో ఉన్నారు. మరో ఆసక్తికర, ఆశ్చర్యకర కార్యక్రమాన్ని ప్రధాని మన్మోహన్‌సింగ్ స్వయంగా చేపట్టారు. వ్యవసాయాన్ని ఎలా అభివృద్ధి చేయాలో పరిశీలించడానికి కమిటీని వేశారు. అందులో ముఖేష్ అంబానీ, జంషెడ్ గోద్రేజ్‌లాంటి పారిశ్రామిక దిగ్గజాలను సభ్యులుగా నియమించారు. ఎన్‌డిసి మీటింగ్ అయిన వారం రోజుల్లో వ్యవసాయంపై వారితోనే చర్చించారు. ముంబయి చుట్టూ 10 వేల ఎకరాల భూముల నుండి రైతులను రోడ్డు మీదకు నెట్టి, దేశంలో అందరికంటే ఎక్కువ భూములు తన గుప్పెట్లో ఉంచుకున్న కూరగాయల్లోకి ప్రవేశించిన ముఖేష్ అంబానీ వ్యవసాయాన్ని ముంచే సూచనలిస్తారే తప్ప బయట ఎలా పడెయ్యగలడు?

భూములు పేదల వద్ద ఉన్నాయా?

1969 సంవత్సరం నుండి 2001 వరకు 42,45,607 భూమిని పంచారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో నాలుగుదశల భూ పంపిణీలో 6,03,908 ఎకరాలు పంచారు. రోశయ్య ముఖ్యమంత్రి అయ్యాక 5వ దశ భూ పంపిణీలో 85,382 ఎకరాలు పంచారు. ఇవన్నీ ప్రభుత్వమే తన వెబ్‌సైట్‌లో పెట్టింది. మొత్తం 49,34,797 ఎకరాల భూమి 34,15,344 మంది లబ్ధిదారులకు పంచినట్లుగా లెక్కలు కనిపిస్తున్నాయి. ఈ లెక్కలు కాకి లెక్కలు కాకుండా ఉంటే రాష్ట్రంలో భూమి లేని వారి సంఖ్య తగ్గాలి. పేదరికంలో మార్పు రావాలి. రేషన్‌కార్డులపై ఆధారపడటం కాకుండా సొంత పొలాల్లో పండిన పంటను తినాలి. పరిస్థితి అందుకు భిన్నంగానూ, భయంకరంగానూ ఉంది.

2001 జనాభా లెక్కల ప్రకారం కోటి 35 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారు. 1991 కన్నా 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు పెరిగారు. జనాభా లెక్కల్లో కౌలుదారులను, ఒక ఎకరం, రెండు ఎకరాలున్న వారిని వ్యవసాయకార్మికుల్లో కలపలేదని నివేదికలోనే పేర్కొన్నారు. మా సర్వే ప్రకారం రెండు కోట్ల మందికి పైగా భూములు లేనివారు ఉన్నారు. ఇన్ని లక్షల ఎకరాల

భూములు పంచితే ఇంత సంఖ్య ఎలా మిగులుతుంది. బెంగాల్‌లో 25 లక్షల ఎకరాల భూముల్లో భూ పంపిణీకానీ, కౌలుదారులకు భూములపై హక్కులు ఇవ్వడంగానీ చేశారు. జనాభా లెక్కల్లోనే పశ్చిమ బెంగాల్‌లో 73 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, బెంగాల్ జనాభాలో సమానంగా ఉంటాయి. అయితే భూమి లేని వ్యవసాయకార్మికుల సంఖ్యలో వైరుధ్యం ఎందుకుంది? అక్కడ భూములిచ్చారు. ఇక్కడ కాగితాలపై లెక్కలిచ్చారు.

గత ఆరేళ్లుగా జరుగుతున్న భూ పంపిణీ పేదలకు భూములు ఇచ్చే దానికన్నా పెద్దలకు పట్టాలివ్వటంలో విజయం సాధించింది. పేదల సాగులో ఉన్న భూములు, ప్రభుత్వ భూములు లక్షల ఎకరాల్లో ధనవంతులు కబ్జా చేశారు. గతంలో పేదలు ఈ సమాచారం తెలుసుకునే స్థితిలో లేరు. కుటుంబాలు పెరగటం, భూముల ప్రాధాన్యత రావటంతో తాము కోల్పోయిన భూములు, ప్రభుత్వ భూములపై పోరాటాలు మొదలయ్యాయి. ధనవంతులు అన్యాయంగా కబ్జా చేసిన భూములపై ఉద్యమాలు జరుగుతున్నాయి. పెద్దలు ఉమ్మడి కుటుంబాలను విడివిడి కుటుంబాలుగా చూపించారు. తమకు గతంలో ఉన్న భూములను ముక్కముక్కలు చేసి, ఇప్పుడు ఈ భూ పంపిణీలో వారి ఆక్రమణలో ఉన్న భూములకు పట్టాలు పొందారు. ఇది చట్ట ద్రోహులకు చట్టబద్ధమైన హక్కులివ్వటం తప్ప మరొకటి కాదు. ఎక్కడన్నా పేదలకు పట్టాలు వచ్చాయంటే తాతల నుండి సాగులో ఉన్న భూములకు తప్ప, కొత్తగా వచ్చిందేమీ లేదు. నూటికి 70, 80% పట్టాల పంపిణీ తప్ప భూ పంపిణీ కాదు. పొరపాటున ఎక్కడన్నా కొత్తగా భూములిస్తే పనికిరాని కొండలు, గుట్టలే ఉన్నాయి. మెదక్ జిల్లాలో ప్రధాన మంత్రి ప్రారంభించి అరూరా, తంగడపల్లి, జగ్గంపేట గ్రామాల్లో ఇచ్చిన భూములింతవరకు సాగులోకే రాలేదు. పట్టాలు తీసుకుని భూములు చూపించండని తిరుగుతున్న వారు రాష్ట్రంలో వేలమంది ఉన్నారు.

చిన్నకమతాలైతే దిగుబడి తగ్గుతుందా?

భూమి ముక్కముక్కలైతే ఉత్పాదన తగ్గి, ఉత్పత్తి పడిపోతుందన్న వాదన ఉంది. రాష్ట్రంలో 2001-02లో 115.32 లక్షల కమతాలుండగా, 352 లక్షల ఎకరాలు సాగులో ఉంది. సరాసరి కమతాల కింద ఉన్న భూమి 3.12 ఎకరాలు. 2005-06 సంవత్సరానికి 120.44 లక్షల కమతాలు వచ్చాయి. 362 లక్షల ఎకరాల భూమి సాగులో ఉంది. కమతాల సరాసరి భూమి మూడెకరాలకు తగ్గింది. తయారవుతున్న నివేదికలో ఉన్న లెక్కల ప్రకారం 2010 నాటికి కమతాలు మరో పది లక్షలు, సగటు సాగు 2.7 ఎకరాలకు తగ్గుతుందనే అంచనాతో ఉన్నారు. పై వాదన ప్రకారం కమతాలు పెరిగాయి. కాబట్టి ఉత్పత్తి, ఉత్పాదన పడిపోవాలి. కానీ దానికి భిన్నంగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత ఉత్పత్తి, ఉత్పాదన ఈ పదేళ్లలో పెరిగింది. కరువు కాలంలో కూడా పంటలు పండిన ప్రాంతాల్లో ఉత్పాదన పెరిగింది. 2001లో 160.27 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అరగ్గా, 2008-09 నాటికి 204.21 లక్షల మెట్రిక్ టన్నులకు ఉత్పత్తి చేరిందని ప్రభుత్వం శాసనసభలో పెట్టిన ఆర్థిక సర్వే నివేదికలో పేర్కొంది. వరి ఉత్పాదన 2001-02లో హెక్టారుకు 2938 కిలో గ్రాములుండగా, 2008-09కి 3,240 కిలోగ్రాములకు పెరిగింది. మొక్కజొన్న 3,401 కిలోగ్రాముల నుండి 4,874కు పెరిగింది. మన రాష్ట్రమే కాదు దేశ, ప్రపంచ అనుభవాలు కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేవు.

బెంగాల్లో సాగుభూమి 54 లక్షల హెక్టార్లు. మన రాష్ట్రంలో కోటి 6 లక్షల హెక్టార్లు. మన సాగుభూమిలో సగం విస్తీర్ణంలో ఉన్న బెంగాల్ వరి పంటలో అక్కడ 2 కోట్ల టన్నుల ఉత్పత్తి చేస్తుంది. మనం కోటి 40 లక్షల టన్నులకే పరిమితమయ్యాం. చిన్న కమతాల ద్వారానే అక్కడది సాధ్యం అయిందని ప్రభుత్వ నివేదికలే చెపుతున్నాయి. జపాన్, కొరియా, మలేషియాలాంటి దేశాల్లో చిన్న కమతాలు ఉంటాయి. గోధుమ పంటనే పరిశీలస్తే భారత దేశంలో హెక్టారుకు 2.9 టన్నులు రాగా, జపాన్‌లో 6.42 టన్నులు, కొరియాలో 6.7 టన్నులుగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆర్థికసర్వేలో పేర్కొంది. చిన్న కమతాలుంటే ఎలా ఉత్పాదన పెరుగుతుందో, ఆహారభద్రత వస్తుందో ప్రముఖ వ్యవసాయరంగ నిపుణులు ఎం.ఎస్.స్వామినాథన్‌తో సహా ఇతరులు పేర్కొన్నారు. సొంత కమతాలైతే కుటుంబ సభ్యులంతా పనిచేస్తారు. సమయం దొరికినపుడల్లా పొలాలకు పోతారు. అంగుళం భూమిని వృథా చేయరు. అంతకన్నా ఆహారపంటలు పండించటంపై దృష్టి పెడతారు. దీనివలన ఉత్పత్తి, ఉత్పాదనేకాదు ఆహారభద్రత కలుగుతుందనే అధ్యయనాలు కోకొల్లలు ఉన్నాయి. భూ కేంద్రీకరణ అయితే వ్యక్తులకు లాభాలు పెరుగుతాయి. మొత్తం వ్యవస్థ అధఃపాతాళానికి పోతుందని ప్రజానుకూల మేధావులంతా గగ్గోలు పెడుతున్నారు.

పేదలకివ్వటానికి భూములు లేవా?

'పంచడానికి ఇంకెక్కడున్నాయి భూములు?' అనే చర్చ సర్వత్రా జరుగుతుంది. ఇది తెలియక చేస్తుంది కాదు, తెలిసే జరుగుతుంది. దానికి భిన్నంగా రాష్ట్రంలో ఇంకా కోటి ఎకరాలకు పైగా భూములు పేదలకు పంచడానికి అవకాశం ఉందని అనేకమంది తేల్చి చెప్పారు. కోనేరు రంగారావు భూ కమిటీ ప్రభుత్వలెక్కల ఆధారంగానే ప్రతి కుటుంబానికి ఎకరం భూమి తగ్గకుండా ఇవ్వచ్చని తన నివేదికలో 12.1 సిఫారసులో పేర్కొంది. భూ సంస్కరణల చట్టం వచ్చినపుడు 16,63,881 ఎకరాల భూములు ప్రభుత్వానికి స్వాధీనం చేసినట్లు 64,911 డిక్లరేషన్‌లు అందాయి. వాస్తవంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది 5,71,632 ఎకరాలు మాత్రమే. మిగిలిన 11 లక్షల ఎకరాల భూములు ఏమయ్యాయి? భూ దాన ఉద్యమంలో 3.5 లక్షల ఎకరాల భూములు వస్తే లక్షన్నర ఎకరాలకే హక్కులు ఇచ్చారు. డెల్టా జిల్లాల్లోనే ఇంకా పంపిణీ కాని భూ దాన భూములున్నాయి. అలాగే మన రాష్ట్రం 275.04 లక్షల చ.కి.మీ. విస్తీర్ణంలో ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సాగుకు యోగ్యమైన భూములు 14 లక్షల ఎకరాలు ఉన్నాయి. 80 లక్షల ఎకరాలు వ్యవసాయానికి పనికొచ్చే భూములు పడావుగా ఉన్నాయి. 20 లక్షల ఎకరాలు పచ్చికబయళ్లు, వ్యవసాయానికి అనుకూలమైనవి ఉన్నాయి. స్థూలంగా ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే కోటి ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూముల్నే పైసా ఖర్చు లేకుండా ప్రజలకు పంపిణీ చేయవచ్చు.

ఇవిగాక గ్రామ అవసరాల కోసం ప్రతి గ్రామంలో 10, 15 శాతం మొత్తం భూముల్లో గ్రామ కంఠాలు, బంజరులున్నాయి. ఇప్పుడు అత్యధిక శాతం గ్రామాల్లో ఈ భూములను గ్రామ పెత్తందార్లు ఆక్రమించుకున్నారు. వాటిని వెలుగు తీయగలిగితే లక్షల ఎకరాలు పంపిణీ చేయవచ్చు. అలాగే అటవీ భూముల్లో చెట్లకు నష్టం కాకుండా, పంటలేసుకునే అవకాశం పేదలకిస్తే లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. 40 సం॥ల క్రితం అప్పటి నీటి వనరులు, ఉత్పాదన ఆధారంగా సీలింగ్ పరిమితి పెట్టారు. ఎకరానికి 6.7 బస్తాలు పండేటప్పుడు ఉన్న సీలింగ్ 30, 40 బస్తాలు పండేటప్పుడు అవసరం లేదు. మాగాణి 10 ఎకరాలు, మెట్ట 15 ఎకరాలు పరిమితిని సీలింగ్ చేస్తే, లక్షల ఎకరాల భూములు తేలుతాయి. నీటి వనరులు వచ్చిన దగ్గర భూముల రీక్లాసిఫికేషన్ చేయటం ద్వారా ఇంకొన్ని భూములు పేదలకు ఇవ్వొచ్చు.

ధనవంతుల వద్ద ఇప్పటికే భూమి ఎలా కేంద్రీకరించబడి ఉందో వాసన్ సంస్థ నిర్వహించిన సర్వేలో వచ్చిన లెక్కలు దిమ్మ తిరుగుతున్నాయి. 2008-09 సం॥లో ఈ సంస్థ 22 జిల్లాల్లో 88 గ్రామాల్లో 14,831 వ్యవసాయ ఆధారిత కుటుంబాలను సర్వే చేసింది. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాల్లో సర్వే జరిగింది. అన్ని కుటుంబాలకు కలిపి 41,637 ఎకరాలు 14,831 కుటుంబాల్లో 9,228 కుటుంబాలు అంటే 62% వ్యవసాయ కార్మికులున్నారు. ఎకరా, అర ఎకరా కలిగిన వారందరి భూములను కలుపుకుంటే 5,858 ఎకరాలు ఉంది. అంటే మొత్తం భూమిలో 14.07% ఎకరాల భూమి ఉంది. అదే ధనిక రైతులు 166 కుటుంబాలు ఉంటే, వారి సాగులో 4,487 ఎకరాలు ఉంది. కుటుంబాల్లో వారు 1.12% అయితే, భూమిలో మాత్రం 10.78% వారి స్వాధీనంలోనే ఉంది. భూస్వాములు 54 కుటుంబాల వద్ద 3,474 ఎకరాలు ఉంది. మొత్తం [illegible] 8.35% వీరి స్వాధీనంలో ఉండగా కుటుంబాల్లో మాత్రం వీరు 0.36% మాత్రమే ఉన్నారు. ఇంకా విశ్లేషించాలంటే భూస్వాములు, ధనిక రైతుల వద్ద [illegible]62 ఎకరాలు ఉంది. కుటుంబాల్లో ఈ రెండు వర్గాలు 1.48% మాత్రమే. [illegible] భూములు మాత్రం 19.12% వీరి

స్వాధీనంలో ఉన్నాయి. ప్రతి భూస్వామ్య కుటుంబానికీ 64.38 ఎకరాలు ఉంది. పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ కేంద్రీకరణ మరింత అధికంగా ఉన్నట్లు వాసన్ సర్వే నిర్ధారించింది. ఆ జిల్లాలో వారు 916 కుటుంబాలను సర్వే చేయగా అన్ని కుటుంబాలకు కలిపి 1,485 ఎకరాల భూమి ఉంది. వ్యవసాయ కార్మికులు 682 కుటుంబాలు ఉండగా వారి సాగులో ఉన్న భూమి 182.83 ఎకరాలు మాత్రమే. అదే ధనిక రైతులు ఆరు కుటుంబాలు ఉంటే వారి సాగులో 182 ఎకరాలు ఉంది. భూస్వాములు నాలుగు కుటుంబాలకుగాను 255 ఎకరాల భూమి ఉంది. అంటే వ్యవసాయకార్మిక కుటుంబాలకు సరాసరి 0.18 ఎకరాలు ఉంటే ధనికరైతులకు 30.42, భూస్వాములకు 63.75 ఎకరాలు కలిగి ఉన్నారు. కేంద్ర డెల్టాగా ఉన్న పశ్చిమ గోదావరిలో ఒక్కొక్క కుటుంబం బతకడానికి ఇన్ని ఎకరాల భూములు కావాలా? ఈ భూములు పేదలకు పంచగలిగితే వేల కుటుంబాలకు భూములు అందుబాటులోకి వస్తాయి.

అలాగే రియల్ ఎస్టేటు యాజమాన్యాలు లక్షల ఎకరాల భూములు స్వాధీనంలో ఉంచుకుని, వ్యవసాయం చేయకుండా పడావుగా ఉంచుతున్నారు. నిర్మాణాలు జరిగేంతవరకు ఆ భూములు పేదలకు సాగుకివ్వగలిగితే ఉత్పత్తి పెరుగుతుంది. వారి ఆర్థిక స్థోమతా పెరుగుతుంది. ఏ కోణం నుంచి చూసినా మన పాలకులకు చిత్తశుద్ధే వుంటే ప్రతి కుటుంబానికి భూమి ఇవ్వవచ్చు.

భూ పంపిణీ పేదలకేనా? రాష్ట్రానికేం ప్రయోజనం లేదా?

భూ పంపిణీ జరిగితే తప్ప రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని నివారించలేమని కమ్యూనిస్టులు గాఢంగా విశ్వసిస్తారు. భూ పంపిణీ జరిగితే పేదలకు ఆర్థిక భద్రత వస్తుంది. సామాజిక గౌరవం, ఆత్మాభిమానం పెరుగుతుంది. బేరమాడగలిగే శక్తి లభిస్తుంది. భూమి వస్తేనే రాజ్యాంగంలో చెప్పినట్లు జీవించే హక్కు, ఓటింగ్ హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పొందే వీలు కలుగుతుంది. మరోవైపు ఎక్కువమంది చేతుల్లోకి భూములు వస్తే ఆహార ఉత్పత్తులు పెరుగుతాయి. ప్రజలకు ఆహారభద్రత, ధరలు నియంత్రణలోకి వస్తాయి. పనులకు పట్టణాలకు వలసలు పోవటం తగ్గి, అక్కడి ప్రభుత్వం సౌకర్యాలకు కల్పించే వ్యయం తగ్గుతుంది. పేదల కొనుగోలు శక్తి పెరిగి పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెట్ లభిస్తుంది. బెంగాల్, కేరళ, త్రిపురలో భూ పంపిణీ ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి పెరిగింది. జాతి, మత, ప్రాంత, భాషలాంటి అస్థిత్వ ఉద్యమాల వైపు ప్రజలు కొట్టుకుపోకుండా కొంతైనా నివారించగలుగుతాం. కాబట్టి, పేద ప్రజలకే కాకుండా దేశం, రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభం నుండి బయటపడాలన్నా భూ పంపిణీ తప్ప, దేశానికి మరో మార్గం లేదు.

భూ సమస్యపై పాలకవర్గాల ప్రస్తుత వైఖరి ఏమిటి?

భూముల వికేంద్రీకరణ చేసి ఎక్కువమంది ప్రజలను సాగుదార్లుగా తయారుచేయాల్సిన ప్రభుత్వాలు రివర్స్‌గేర్‌లో ఉన్నాయి. పేదలకు భూములివ్వటం పక్కనపెట్టి చిన్న, సన్నకారు రైతుల వద్ద ఉన్న భూముల సేకరణను ఉధృతం చేశారు. సెజ్‌లు, ఇతర ప్రాజెక్టులకు లక్షల ఎకరాలు ఇవ్వటమే కాకుండా వ్యవసాయ స్వరూపాన్ని పూర్తిగా మారుస్తున్నారు. వ్యవసాయాన్ని పూర్తి వ్యాపారమయం చేశారు. భూమి సరుకైంది. లాభాలు ధ్యేయం అయ్యాయి. కంపెనీలు, కోటీశ్వరులు భూముల ద్వారా వ్యాపారాలు ప్రారంభించారు. వారికి లాభాలు పెరగాలంటే వ్యాపార పంటలు కావాలి. యాంత్రీకరణ జరగాలి. చిన్న కమతాలు పోయి, పెద్ద కమతాలు రావాలి. ఇదంతా జరగాలంటే సాంప్రదాయ వ్యవసాయం పోయి, పెట్టుబడిదారీ వ్యవసాయం రావాలి. అందుకోసమే వ్యవసాయంలో సంస్కరణలు చేపట్టారు. అమెరికా తరహాలో వ్యవసాయాన్ని కూడా పరిశ్రమలుగా మార్చుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు మాయమై కంపెనీ వ్యవసాయం వస్తుంది.

వ్యవసాయ వ్యాపారీకరణను చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి పోటీపడి రూపకల్పనలు చేశారు. చంద్రబాబునాయుడు ప్రారంభిస్తే రాజశేఖర్‌రెడ్డి పూర్తిచేశారు. అందుకోసమే రాజశేఖర్‌రెడ్డి పేదలకు ఇచ్చిన భూములు పేదలకే చెందుతాయన్న 9/77 అసైన్‌మెంట్ చట్టాన్ని సవరించి, ఆ భూములు కంపెనీలకు ఇచ్చే సౌలభ్యం కల్పించారు. సీలింగ్ భూములు పేదలకే పంచాలన్న నిబంధనలు సవరించి, కంపెనీలకు ఇవ్వొచ్చని సవరించారు. సెజ్‌లకు 5 లక్షల ఎకరాల భూములిచ్చారు. రియల్ ఎస్టేట్‌లు లక్షల ఎకరాల సాగుభూమిని నిరుపయోగంగా ఉంచుకునే అవకాశమిచ్చారు. వ్యాపార పంటలను ప్రోత్సహించి, భూ కేంద్రీకరణను పెంచే ప్రయత్నం చేశారు. రాజశేఖర్‌రెడ్డి బతికున్నప్పుడు తయారుచేసిన 'డ్వాక్రా మహిళలకు భూమి లీజు చట్టం' ఆర్డినెన్స్ తెచ్చి, వారి వారసులు కౌల్దారులను ఉరికంబాలెక్కిస్తున్నారు. సంక్షేమ పథకాలతో తాత్కాలిక ఉపశమనం కలిగించి, పేదలకు అనుకూలమైన భూ చట్టాలను అన్నింటినీ తలకిందులుగా మార్చి, పేదలను బలిచ్చి, పెద్దలకు లాభం చేకూర్చి, వైఎస్ఆర్ రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని కలిగించారు.

మనమేం చేయాలి?

కమ్యూనిస్టులు చేసిన తెలంగాణా సాయుధపోరాటం భూ సమస్యను దేశ ఎజండాలోకి తెచ్చింది. ఆ ప్రభావంతోనే నెహ్రూ మొదలు ఇందిరాగాంధీ వరకూ అనేక భూ సంబంధిత చట్టాలు తెచ్చారు. కమ్యూనిస్టు ఉద్యమాలే లేకపోతే పేదలకు ఈ మేరకైనా భూములు వచ్చేవికావు. ఉన్న భూములు మిగిలేవి కావు. చట్టాల మౌలిక స్వరూపాన్నే మారుస్తున్న ఈ తరుణంలో వీటికి వ్యతిరేకంగా ప్రజాప్రతిఘటన తీవ్రతరం కావాలి. చట్టాలన్నీ ఉంటేనే కొన్ని భూములైనా సాధించగలం. అలాగే చట్టాలను ఈ పాలకులు ఉన్నవారికి చుట్టాలుగా మార్చగలరు. ప్రజా ప్రత్యక్ష కార్యాచరణ ద్వారానే భూములు పొందగలుగుతాం. చూస్తూ ఉంటే పాలకులు మేస్తూ పోతారు. ప్రతిఘటిస్తే తలొంచుతారు. ముదిగొండలో కాల్పులు జరిపారు కానీ, అనంతరం భూ పోరాటాన్ని ఆపలేకపోయారు. కమ్యూనిస్టులకు సీట్లు తగ్గించగలరు కానీ, ప్రజా తిరుగుబాట్లను రాకుండా ఆపలేరు. తెలంగాణా పోరాట వారసత్వం, ముదిగొండ భూ పోరాట వీరుల రక్తార్పణల జ్వాలలు కూలీల్లో రగిలితే ధనాఢ్యవర్గం భస్మం అవక మానదు. తాత్కాలిక దెబ్బలు, వెనుకపట్లు పోరాటాల లోపాలను సవరించుకునే పాఠశాలలుగా మార్చుకోగలిగితే కమ్యూనిస్టులు మా వాళ్ళన్న కూలీల హృదయాలు మళ్ళీ స్పందిస్తాయి. ఎర్రజెండాపై నమ్మకంతో భూ పోరాటాలు చేపడతారు.

◆

పేద ప్రజల వాణి

తెలుగు వెలుగుల రాణి - పేద ప్రజల వాణి
శ్రమజీవి సౌందర్యాన్ని - చాటిచెప్పు గీర్వాణి
జనజాగృతి వేదిక - ప్రజాశక్తి పత్రిక
సత్యపరిశోధనయె - పత్రికా పరమార్థముగ
చీకటి తెరలపై - వేకువ కిరణమై
అవినీతి పరులపై - అక్షర బాణమై
పేదల పక్షాన నికరంగా - నిలుస్తున్న పత్రిక
కులమత తత్వాలు - ప్రాంతీయ భేదాలు
అస్తిత్వ రాజకీయాలు - సంకుచిత ధోరణులు
వెనకమున్న కుట్రలను - బట్టబయలు చేస్తూ
సమభావన సౌరభాలు - వెదజల్లే మాలిక
సామ్రాజ్యవాద దోపిడీ - రహస్యాలు విప్పిచెప్పి
ప్రపంచీకరణ మోసాన్ని - పసిగట్టి తెలియజేస్తూ
అగ్రవాద అమెరికా - దురాగతాల నెండగడుతు
సైద్ధాంతిక భావాల - ప్రచారాల వేదిక
అహర్నిశలు కష్టజీవికి - అండగా నిలబడి
కష్టాలకు కన్నీళ్లకు - కారణాలు వివరిస్తూ
కర్తవ్యబోధనతో - భవితవ్యపు బాటజూపు
ఎందరో త్యాగధనుల- మానస ప్రియపుత్రిక
లౌకిక భావాల వేదిక - జనజాగృత గీతిక
కష్టజీవి కరదీపిక - ఉద్యమాల వేదిక
ప్రజాస్వామ్య వేదిక - అభ్యుదయభావ వీచిక
శ్రమజీవులనైక్య పరచు - వైతాళిక గీతిక

- అన్నమనేని

ప్రజాశక్తి 30 వసంతాల ప్రత్యేక సంచిక

మిడియం బాబూరావు

గిరిజనులు - భూ సమస్య

అడవిపై పూర్తి హక్కులున్న అడవి బిడ్డలు భూముల నుంచి నెట్టివేయబడుతున్నారు. అత్యధిక శాతం మంది గిరిజనులు తమ సంప్రదాయపు రెవెన్యూ, అటవీ భూములకు దూరమౌతున్నారు. మన రాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది గిరిజనులు నివసిస్తున్నారు. వీరు 35 తెగలకు సంబంధించిన వారు. వీరిలో 30 లక్షల మంది ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. గిరిజనుల ప్రధాన జీవనాధారం భూమి, అడవి. అటవీ ఉత్పత్తుల సేకరణ వీరి జీవనానికి ఏడాదిలో మూడు నెలలే ఆధారం. గిరిజనుల భూమి సమస్య గిరిజన తెగలాగే పురాతనమైనది. వీరిలో 93.67 శాతం చిన్న, మధ్యతరహా, పేద రైతాంగమే. రెండు ఎకరాలకు పైబడి భూమి కలిగిన వారు 0.46 శాతం మాత్రమే ఉన్నారు. భూమికి సంబంధించిన చట్టాలు మైదాన ప్రాంతాలకు భిన్నంగా ప్రత్యేక చట్టాలుగా రూపొందించబడ్డాయి.

గిరిజనుల సాగు పద్ధతి పోడు (స్థిర వ్యవసాయానికి ముందు దశ) వద్దనే ఉండిపోయింది. ఆధునిక సాగు పరికరాలు వినియోగించకపోవడం, సంప్రదాయక విత్తనాలనే వాడటం, సస్యరక్షణపై అవగాహన లేకపోవడం వంటి కారణాలతో స్థిరమైన ఆదాయమివ్వలేని పోడు పద్ధతి వద్దే నిలిచిపోయారు. ప్రతి రెండు మూడేళ్లకు పోడు చేస్తున్న భూమిని పడావుగా వదిలేయడం జరుగుతోంది. మరో ప్రాంతంలో తమ పోడు సాగును కొనసాగిస్తారు. తిరిగి వచ్చేటప్పటికి గతంలో చేసిన పోడు భూమి అటవీ శాఖ లేదా పెత్తందారు ఆక్రమణలోకి వెళ్లిపోతోంది.

భూ బదలాయింపు చట్టాల అమలు

1959 భూ బదలాయింపు చట్టం గిరిజనుల మధ్య భూమి హక్కులను కొనుగోలు, అమ్మకాలను నియంత్రిస్తుంది. నిషేధిస్తుంది. దీని ప్రకారం గిరిజనులు ముఠాదారుల నుంచి పొందిన భూమికి హక్కుదారులయ్యారు. పన్ను చెల్లింపు ప్రత్యక్షంగా ప్రభుత్వానికి కట్టే పద్ధతి అమల్లోకొచ్చింది. అయితే భూమిని గిరిజనేతరులకు బదలాయించడానికి తాకట్టు / అమ్మకం నిషేధించబడింది. 1969 నాటి ఎల్‌టిఆర్ (భూ బదలాయింపు) చట్టానికి 1970లో మరింత కఠినతరం చేశారు. దీన్నే మనం 1/70 చట్టంగా పిలుస్తున్నాము. దీని ప్రకారం భూ బదలాయింపు గిరిజనుల మధ్య కూడా ఏజెంట్ (కలెక్టర్) అనుమతి లేకుండా జరగడానికి వీల్లేదని నిషేధం వచ్చింది. అమ్మకం, కొనుగోలు గిరిజనులకూ, గిరిజనేతరులకూ మధ్య పూర్తిగా నిషేధించబడ్డాయి. భూమి రిజిస్ట్రేషన్స్ రద్దు చేయబడ్డాయి.

అయినా గిరిజనుల సంప్రదాయపు భూములు బినామీ పేర్లతో, గిరిజన సొసైటీల పేర్లతో అన్యాక్రాంతమవుతూనే ఉన్నాయి. ఇది ఖమ్మం (52%), పశ్చిమ గోదావరి (47%), తూర్పు గోదావరి (37%), విజయనగరం (72%), వరంగల్ (72%), ఆదిలాబాద్ (61%), విశాఖపట్నం (2.2%), శ్రీకాకుళం (3%) జిల్లాల్లో గిరిజనుల భూములు గిరిజనేతరుల హస్తగతమయ్యాయి. ఎల్‌టిఆర్ చట్టం ప్రకారం పెట్టిన కేసులు సుమారు ఎనిమిది ఐటిడిఎల్లో 5,614. వీటిలో కోర్టు విచారణలో ఉన్నవి 2,075. కొట్టివేసిన కేసులు 227. గిరిజనులకు శిక్షలు పడినవి 27. గిరిజనేతరులకు అనుకూలంగా కొట్టివేసిన కేసులు 2,329. అంటే ఎస్‌డిసి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్) కోర్టుల్లో సుమారు 50 శాతం కేసులు గిరిజనేతరులకు అనుకూలంగా ఇచ్చిన దాఖలాలే కన్పిస్తున్నాయి. చట్టవిరుద్ధ భూ ఆక్రమణదారుడైన ఒక్క గిరిజనేతరుడికి కూడా శిక్ష

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055065

శుభాకాంక్షలతో...

ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి
చెందుతూ 30వ వసంతంలోకి అడుగిడుచున్న
సంధర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల చౌక డిపోల
డీలర్ల అసోసియేషన్

కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా

ప్రజాశక్తి దినపత్రిక
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...

బి.మనోరమ

హెచ్.డబ్ల్యు.ఓ. బి.సి.బాలికల హాస్టల్, వేమూరు

ప్రజాశక్తి దినపత్రిక
30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సబ్ రిజిష్ట్రార్
మరియు **కార్యాలయ సిబ్బంది**

గుంటూరు

పడలేదు. జైలుకు వెళ్లిన పరిస్థితి లేదు.

అటవీ హక్కుల చట్టం- 2006

దేశవ్యాపిత గిరిజనుల భూ సమస్యను ముఖ్యంగా అటవీ భూములపై హక్కును ధృవపరుస్తూ చేయబడింది. అయితే పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాలైన 276 గ్రామాల్లో గిరిజన భూములపై అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం నిరాకరిస్తోంది. అలాగే బాక్సైట్ ప్రాంతంలో సుమారు 10 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న గ్రామాల గిరిజనులను మినహాయించింది. అటవీ భూములు గిరిజన తెగలకు దేశవ్యాప్తంగానే ప్రధాన జీవనాధారంగా ఉన్నాయి. అయితే అటవీ శాఖాధికారులు దౌర్జన్యాలు, గిరిజనులపై కేసులు పెట్టడం, జైలుకు పంపడం, పోడు చేసుకుని బతుకుతున్నందుకు లంచాలు తీసుకోవడం నిత్యకృత్యంగా సాగాయి. ఫలితంగా గిరిజనులు అటవీ శాఖకు (ప్రభుత్వానికి) వ్యతిరేకంగా అనేక పోరాటాల్లో భాగస్వాములయ్యారు. కొన్ని సందర్భాల్లో వీరిలో కొందరు విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలుపుతూనే ఉన్నారు.

మన రాష్ట్ర ప్రభుత్వం 14 లక్షల ఎకరాలు పంపిణీ చేసినట్లు గొప్పలు చెప్పుకున్నప్పటికీ వాస్తవంగా గిరిజనులకు దక్కింది నామమాత్రమే. లక్షా 71 వేల మందికి మూడు లక్షల 66 వేల ఎకరాలు మాత్రమే వ్యక్తిగతంగా పంపిణీ చేశారు. సుమారు 400 వీఎస్ఎస్‌లకు 9.48 లక్షల ఎకరాలు ఈ చట్టం కింద దఖలుపర్చారు. అయితే పట్టాలు వీఎస్ఎస్‌ల ఉమ్మడి యాజమాన్యం పేరుతో ఇవ్వబడ్డాయి. వాస్తవంగా ఈ భూమి అటవీ శాఖ కబ్జాలోనే ఉంది. వీఎస్ఎస్‌లో సభ్యులైన గిరిజనులకు కూలి పనులు మినహా ఆ భూమిపై హక్కు ఇవ్వబడలేదు. కానీ ప్రభుత్వం గిరిజనులకు పట్టాలిచ్చినట్లుగా తప్పుడు లెక్కలు చూపుతోంది.



ప్రభుత్వ ఆక్రమణలు

ఎ. అటవీ అభివృద్ధి పథకాలు (వీఎస్ఎస్, జెఎఫ్ఎం, ఫ్లోరీకల్చర్, హార్టీకల్చర్, కాఫీ తోటలు, రబ్బరు తోటలు, అండ్ టూరిజం) పేరుతో నేటికీ ప్రభుత్వమే సుమారు 15 శాతం గిరిజనుల భూమిని ఆక్రమించుకుంది.

బి. నీటిపారుదల ప్రాజెక్టులు, గనులు (బొగ్గు, రంగురాళ్లు, లాటరైట్, బాక్సైట్, డోలమైట్), సహజవనరుల తరలింపుకు అవసరమైన రహదారుల నిర్మాణం చేపట్టేందుకు సుమారు 26 శాతం అటవీ భూమిని వినియోగించారు.

5. గిరిజనుల అమాయికత్వాన్నీ, ఆచారాలనూ వినియోగించుకుని భూమిని ఆక్రమించుకోవడం.

వారపు సంతల్లో వ్యాపారులుగా వచ్చే గిరిజనేతరులు షెడ్యూల్డ్ ఏరియాల్లోనే స్థిరపడిపోవడం, గిరిజనులకు కొత్త కొత్త వస్తువుల వినియోగాన్ని అలవాటు చేస్తున్నారు. తద్వారా వారితోపాటు గిరిజనుల భూముల్లోనే నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. గిరిజన యువతులను ప్రేమ పేరుతో లోబర్చుకుని, సంప్రదాయక వివాహం చేసుకోవడం, వారి పేరుతో భూములను స్వాధీనం చేసుకోవడం పరిపాటిగా మారింది. సాధారణ గిరిజనుల వివాహానికి అవసరమైన ఆర్థిక వనరులు లేక గిరిజన వ్యతిరేకుల వద్ద పెళ్లి ఖర్చుల నిమిత్తం అప్పులు చేస్తారు. ఆ అప్పులు ఎప్పటికీ తీరవు. గిరిజనుల భూమిని అప్పు పేరుతో అక్రమించుకోవడం జరుగుతోంది. చివరిగా రెవెన్యూ అధికారుల చేతులు తడిపి, నకిలీ పట్టాలు తెచ్చుకుని అధికారికంగా అనుభవిస్తున్నారు.

భూమి కోసం గిరిజనుల పోరాటాలు

గిరిజన తెగల వారు అడవుల మధ్య అటవీ భూమితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉన్నారు. వారిని అటవీ శాఖ, పర్యావరణవేత్తలు, అటవీ విస్తీర్ణాన్ని నాశనం చేసేవారుగా చిత్రీకరిస్తున్నారు. అటవీ ఫలసాయాన్ని అనుభవించే సంప్రదాయపు హక్కును సవాల్ చేస్తున్నారు. ఇది ఆధునికత, పర్యావరణ పరిరక్షణ పేరుతో గిరిజన తెగలపై జరుగుతున్న దాడిగా మనం చూడాల్సి ఉంది. సంప్రదాయకంగా అనేక గిరిజనతెగలు చెట్లను లేదా వృక్షాలను పూజిస్తారు. వాటిని నిర్మూలించడాన్ని ఒక పాపంగా భావిస్తారు. ఆధునిక పెట్టుబడిదారీ సమాజం అడవిని లాభదాయకమైన వనరుగా పరిగణిస్తోంది. కలప, ఖనిజాలు, నీటి వనరులు, ఔషధమొక్కలు మొదలైన ముడి సరుకుల కోసం అటవీ ప్రాంతాలను నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదులు తమ ఆధిపత్యంలోకి తెచ్చుకున్నారు. ఈ ప్రభుత్వ, ప్రయివేటు దోపిడీ ప్రక్రియను ప్రతిఘటిస్తున్నారు. తమ జీవనం కోసం అడవి కలకాలం ఉండాలని నాడు గిరిజన తెగలు తిరుగుబాట్లు చేశాయి.

భూ పోరాటం

1922 ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు 'మన్యం విప్లవం' అడవిబిడ్డల అటవీ హక్కులు, బ్రిటీష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గిరిజనుల భాగస్వామ్యంతో సాగిందే. 1940 ప్రాంతంలో జల్ జమీన్ జంగల్ (నీరు, భూమి, అడవి) కోసం కొమరం భీం చేసిన తిరుగుబాటులోనూ గిరిజనుల భూమి, అటవీ హక్కులు కాపాడటమే కీలకం. స్వాతంత్ర్యం అనంతరం గిరిజనులకూ, వారి ప్రాంతాలకూ ప్రత్యేక హక్కులను రాజ్యాంగం కల్పించింది.

1.గిరిజనుల తెగలకు రిజర్వేషన్లు. 2 ప్రత్యేక గిరిజన జిల్లాలు, షెడ్యూల్డ్ ప్రాంతాల ప్రకటన. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది జిల్లాల్లోని 5,948 గ్రామాలను 5వ షెడ్యూల్డ్ గ్రామాలుగా ప్రకటించారు. మరో 809 గ్రామాలను నూటికి నూరుశాతం గిరిజనులు నివసిస్తున్న గ్రామాలను షెడ్యూల్డ్‌లో చేర్చాల్సి ఉంది. ఐదో షెడ్యూల్డ్ ప్రధానంగా భూమి సమస్యను ప్రస్తావించి షెడ్యూల్డ్ గ్రామ సభల ద్వారా భూ పంపిణీ జరగాల్సి ఉంది. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చట్ట సవరణ, మినహాయింపులు టిఎసి (గిరిజన సలహా సమితి) సహకారంతో గవర్నర్‌కు విస్తృత అధికారాలు ఇవ్వబడ్డాయి. షెడ్యూల్డ్ గ్రామాల్లోని భూ సమస్యపై ఐటిడిఎ అధికారులకు పాత్ర ఉండకూడదని, భూస్వాములు కోర్టులో సవాల్ చేశారు. ఇటీవలే తీర్పు కూడా వెలువడింది. దానిలో భూ సమస్యను పరిష్కరించడంలో గిరిజన సంక్షేమానికి బాధ్యత వహిస్తున్న అధికారులకు రెవెన్యూ సమస్యలను పరిష్కరించే హక్కు కూడా షెడ్యూల్డ్ ఏరియాలో ఉందని కోర్టు ధృవీకరించింది.

1996లో 'పీసా' చట్టం షెడ్యూల్డ్ ఏరియాల్లో పంచాయతీరాజ్ విస్తరణ చట్టం ప్రకారం గ్రామసభల తీర్మానంతో భూ సమస్యను పరిష్కరించుకోవచ్చును. ఈ చట్టానికి ఇప్పటివరకూ నియమ నిబంధనలు రూపొందలేదు. ఈ ఆలస్యానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం భూమి విషయంలో గిరిజనేతర భూస్వామ్య పక్షపాతిగా ఉండటమే.

2006 గిరిజన తెగల అటవీహక్కుల చట్టం మరింత స్పష్టంగా సంప్రదాయపు గిరిజన భూములు, అటవీ భూములపై హక్కును కల్పించింది. అయినా మన రాష్ట్రంలో గిరిజన భూ సమస్యను పరిష్కరించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం లేదు. అటవీహక్కుల చట్టం అమలును ఆలస్యం చేయడంలోనూ, నీరుగార్చడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం స్పష్టంగా కన్పిస్తోంది. జనవరి 2009లో నాటి ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్‌లో చెప్పినట్లుగా వీఎస్ఎస్ భూములపై వ్యక్తిగత హక్కును ఇవ్వరాదనే ఆదేశాన్ని పిసిసిఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు) అన్ని జిల్లాల డిఎఫ్ఓలకు ఇచ్చారు. ఈ చర్య ఒక జాతీయ శాసనాన్ని

Nurturing Global Standards in

MEDICAL EDUCATION

Katuri Medical College and Hospital is the latest avenue in medical advancements where young enthusiastic minds are blessed and taught with the science, art and knowledge of medicine. The institution is dedicated to excellence in medical education, research and patient care.

- **Specialty Services**: Chest & Pulmonology, Dermatology, ENT, General Medicine, General Surgery, Obstetrics & Gynecology, Ophthalmology, Orthopedics, Pediatrics, Psychiatry, Physiotherapy & Radiology.
- **Super-Specialty Services**: Cardiology, Cardio-thoracic surgery, Neuro surgery, Pediatric surgery, Plastic surgery, Urology and Vascular surgery.
- **State-of-the-art Equipment:**
  - MRI
  - 16 Slice CT Scan
  - Color Doppler
  - Mammography
  - Cath Lab
  - Life saving equipments

KMC

KATURI MEDICAL COLLEGE & HOSPITAL

for admissions Contact in person : The Vice-Principal,
Katuri Nagar, Chinakondrupadu, GUNTUR - 522 019. A.P.
Ph: +91-863-2288555 -57, Fax : +91-863-2288205. E-mai:ed@katurigroup.com

No mediators / consultants will be entertained for admissions.

FOCUS ADS - 98480 44080

20a

శుభాభినందనలు
ప్రజా ఉద్యమాల రథసారది
ప్రగతి చైతన్య వారధి ప్రజాశక్తి దినపత్రిక
30వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా
శుభాకాంక్షలతో...
మేనేజింగ్ పార్టనర్
సామినేని శ్రీనివాసరావు
శ్రీ చైతన్య స్టోన్ క్రషర్
కారంపూడి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో....
శ్రీ పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం
బాపట్ల, గుంటూరు జిల్లా
రాష్ట్ర దేవాదాయ, స్టాంపులు రిజిస్ట్రేషన్
శాఖా మంత్రి శ్రీ గాదె వెంకటరెడ్డి గారికి
63వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
దుర్గా ప్రసాద్ ఇ.ఓ.
తూర్పు సత్రం, బాపట్ల

శుభాకాంక్షలు
శ్రీ అమరేశ్వరస్వామి వారి దేవస్థానం
అమరావతి, గుంటూరుజిల్లా
శాశ్వతపథకాలు
- 516 రూ. శాశ్వత అభిషేకం సంవత్సరంలో ఒక రోజు
శాశ్వత అన్నదానం సంవత్సరంలో 10 మందికి ఒక రోజు శక్తి కొలది
1 రోజు 10 మందికి అన్నదానం : రూ.150/-
1 రోజు ఉచిత ప్రసాదం : రూ.150/-
మాస శివరాత్రి అభిషేకాలు : రూ.516/-
భక్తుల ఆదరణతో అభివృద్ధిపథంలో
నడుస్తూ అమరేశ్వరాలయానికి
మరింత తోడ్పాటు అందించాలి.
గూడూరి సుబ్బారావు, ఇ.ఓ.

శ్రీకోడెల శివప్రసాద్‌రావు
శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి
ఎం.పి.నరసరావుపేట
శ్రీ.జి.వి.ఆంజనేయులు
శాసనసభ్యులు, వినుకొండ
పేద, కార్మిక, కర్షక, పీడిత వర్గాల పత్రిక ప్రజాశక్తి
30వ సంవత్సరంలోకి అడుగిడుచున్న
శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయచూ..
భవిష్యత్‌లో ఈ పత్రిక మరింతగా అభివృద్ధి
చెందాలని ఆకాంక్షిస్తూ... అభినందనలతో...
సౌజన్య కన్‌స్ట్రక్షన్ కంపెనీ
బెంగుళూరు
మేనేజింగ్ డైరెక్టర్
మంజుల ఆంజనేయులు
సంతగుడిపాడు,
రొంపిచర్ల (మండలం)
గుంటూరు(జిల్లా)


శుభాకాంక్షలతో...
ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా పని చేస్తున్న
ప్రజాశక్తి 30 వ సంవత్సరంలోకి అడుగిడుచున్న
శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో
శ్రీ మోపిదేవి రమణారావు
రాష్ట్రమంత్రి
శ్రీ చెన్ను కోటేశ్వరరావు
అధ్యక్షులు
మండల పరిషత్, చెరుకుపల్లి
చీరాల ప్రసాద్‌రెడ్డి
ఉపాధ్యక్షులు
మండల పరిషత్, చెరుకుపల్లి
ఐ.సత్యనారాయణ
ఇ.ఓ.పి.ఆర్.& ఆర్.డి.
చెరుకుపల్లి

ప్రజాశక్తి దినపత్రిక
30 వసంతాలలోకి
అడుగిడుతున్న సందర్భంగా
శుభాకాంక్షలతో...
శ్రీ తన్నీరు శ్రీనివాసరావు
ఎంపిపి. నరసరావుపేట
బి. అర్జునరావు
ఎంపిడిఓ. నరసరావుపేట

ప్రజాశక్తి దినపత్రిక 30వ వార్షికోత్సవాల
సందర్భంగా శుభాకాంక్షలు

శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానము

కోటప్పకొండ, నరసరావుపేట

కాసు కృష్ణారెడ్డి
ఎమ్మెల్యే, నరసరావుపేట

గాదె వెంకటరెడ్డి
దేవాదాయశాఖామంత్రి

పి.చంద్రశేఖరరావు, ఇ.ఓ.
శ్రీ త్రికోటేశ్వర స్వామివారి దేవస్థానం, కోటప్పకొండ, నరసరావుపేట

**శ్రీ రాజా మల్రాజు బహద్దూర్
వెంకట రామకృష్ణ కొండలరావు**
ట్రస్టీ, కోటప్పకొండ దేవస్థానం, కోటప్పకొండ

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ వి.సత్యనారాయణగారు
తహశీల్దార్, పెదనందిపాడు

గుంటూరుజిల్లాలో రెవిన్యూశాఖలో పలు ప్రాంతాలలో
ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, అందరి మన్ననలు పొంది
పెదనందిపాడు తహశీల్దార్ గా ఉద్యోగ విరమణ
చేసిన సందర్భముగా వారి
భావిజీవితం సుఖమయం కావాలని కోరుతూ...

కుటుంబ సభ్యులు
కార్యాలయ సిబ్బంది వి.ఆర్.ఓ.లు గ్రామ నౌకర్లు
మరియు చౌకదుకాణాల డీలర్లు, పెదనందిపాడు మండలం

శుభాకాంక్షలు

ఒక ప్రత్యామ్నాయ పత్రికగా ఎల్లప్పుడూ ప్రజలను అంటి పెట్టుకుని...
ప్రజాసమస్యలపై నిరంతరం స్పందించే పత్రిక ప్రజాశక్తి
30వ వసంతంలోకి అడుగిడుచున్న సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...

గోపీ చంద్ | **అంకారావు**
పూర్ణచంద్రరావు | **భాస్కర్**

వడ్లమూడి, చేబ్రోలు మండలం

శుభాకాంక్షలు

భక్తులకు, అధికారులకు, సిబ్బందికి
స్వాతంత్ర్యదినోత్సవ, 30 సంవత్సరాల ప్రజాశక్తి
పత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ...

కొమ్మూరు గ్రూపు దేవస్థానములు

కొమ్మూరు గ్రామం, కాకుమాను (మం), గుంటూరుజిల్లా

నల్లమోతు శ్రీనివాసరావు
మేనేజర్

శ్రీ అగస్త్యేశ్వర స్వామివారి దేవస్థానం - కొమ్మూరు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

మండల తహశీల్దార్ వారి కార్యాలయం

పిట్టలవానిపాలెం మండలం



యస్.వి. శ్రీనివాసులు తహశీల్దార్
& మండల రేషన్ డీలర్స్ & కిరోసిన్ హాకర్స్

దోమా వెంకటేశ్వరరెడ్డి
వైస్ ప్రెసిడెంట్, డీలర్స్ అసోసియేషన్

బాబురావు, జి.పి.ఎ.

సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & రీసెర్చ్

Affiliated to Dr. N.T.R.U.H.S. Recog by Govt. of A.P.

ఆఫీస్ : పొగాకు బోర్డ్ ఎదురు, సత్యా హాస్పిటల్, జి.టి. రోడ్, గుంటూరు-4.
ఫోన్స్ : 0863-6587721, 6533721, 2356721

కోర్సులు :	అర్హతలు :
B.P.T. (ఫిజియోథెరపి)	Inter BiPC / VOC PT
B.Sc. (Nursing)	Inter BiPC / VOCMPHW (F)
B.Sc. (MLT)	Inter BiPC/VOCMLT/DMLT
G.N.M. స్టాఫ్ నర్సింగ్ (Satya Son)	Inter Pass any Group

అత్యుత్తమ క్రమ-శిక్షణ, అంకిత భావంతో కూడిన బోధన

100% రిజల్ట్

ఎస్.టి., ఎస్.సి., బి.సి. (సి) వారికి
స్కాలర్ షిప్ సౌకర్యం

శుభాభినందనలు

మహనీయుల త్యాగాలతో సాధించిన
మనదేశ స్వాతంత్ర్యం ఘన పతాకం
యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం కావాలి
మీ

డా॥ బెల్లంకొండ నాంచారయ్య
పిట్టలవానిపాలెం

విశ్వాసానికి మారుపేరు-శ్రీ సత్యసీడ్స్ విత్తనములు

AN ISO 9001: 2008 CERTIFIED COMPANY

బి.టి. ప్రత్తిరకములు

హనుమాన్ బి.జి. II

గాయత్రి బి.జి. II

మిరప రకములు

చంద్రముఖి (SCV-06)

స్నేహ (SCV-04)

హాట్‌క్యాప్ (SCV-15)

క్రిష్టల్ (SCV-12)

మా వద్ద అన్ని పంటల విత్తనములు లభించును.

Sri Sathya SEEDS
A Symbol of Trust

శ్రీ సత్య అగ్రి బయోటెక్ ప్రై.లి.

రిజిష్టర్డ్ ఆఫీసు : 8-2-103/1, శక్తినగర్, ఎల్.బి. నగర్, హైదరాబాదు., ఫోన్ : 040-24123699
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : డోర్ నెం. 5-80-10/1, అశోక్‌నగర్, 1/1, గుంటూరు., ఫోన్ : 0863-2338596

63వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రియతమ శాసన సభ్యులు
గౌరవనీయులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గార్కి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఆర్. సురేంద్ర
ఆర్.డబ్లు.ఎస్. ఎ.ఇ.
కారంపూడి



శుభాకాంక్షలతో...
ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
డీలర్స్ అసోసియేషన్
దాచేపల్లి

ప్రజల పత్రికగా పేరొందిన
ప్రజాశక్తి దినపత్రిక 30వ వసంతంలోకి
అడుగిడుతున్న సందర్భంగా శుభాకాంక్షలతో...
శుభాకాంక్షలతో
సబ్ రిజిస్ట్రార్ & సిబ్బంది
మరియు
దస్తావేజు లేఖరులు మాచర్ల


30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI
పత్రికా రంగంలో విశేష సేవలందించి
ముచ్చటగా మూడు దశాబ్దాలు పూర్తి
చేసుకున్న సందర్భంగా యాజమాన్యానికి,
పాత్రికేయులకు, పాఠకులకు, మరియు
హెచ్.పి. గ్యాస్ వినియోగ దారులకు
శుభాకాంక్షలు
వినుకొండ గ్యాస్ కంపెనీ
ఎన్.టి.ఆర్ రోడ్డు, మున్సిపల్ ఆఫీసు ఎదురు,
వినుకొండ - 522647
సయ్యద్ సలీం
హెచ్.పి. గ్యాస్ ఆథరైజ్డ్ డీలర్, వినుకొండ


శుభాకాంక్షలతో..
30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI
ప్రజా ఉద్యమాల రథసారథి
ప్రగతి చైతన్య వారధి
ప్రజాశక్తి 30 వసంతాలు
పూర్తి చేసుకొన్న సందర్భంగా
శుభాకాంక్షలతో..
మీ
ప్రజాశక్తి
శ్రేయోభిలాషి
పిడుగురాళ్ళ

With Best Wishes...
125 గ్రా ఎక్స్‌ట్రా డిటర్జంట్ పౌడర్
ఉచితం
ప్రతి సబ్బుపై
HYDET MICRO POWER FORMULA
SUPER MICRO POWER
Rs. 12.50
XTRA
DETERGENT FINE POWDER
500g
Rs. 10/-
XTRA
DISH BAR
RAINBOW POWER
XTRA
PREMIUM
QUALITY
SUPER
XTRA

శుభాకాంక్షలతో...

30వ వసంతలోకి అడుగిడుచున్న
ప్రజాశక్తికి
శుభాకాంక్షలు తెలుపుతూ...

వాణిజ్య పన్నుల కార్యాలయం

సి.టి.ఓ. & కార్యాలయ సిబ్బంది

బాపట్ల, గుంటూరుజిల్లా

ప్రజా ఉద్యమాల రథరసారథి, ప్రగతి చైతన్య వారధి,
ప్రజల పత్రిక ప్రజాశక్తి దినపత్రిక మరింత
అభివృద్ధి చెందాలలని ఆశిస్తూ... ఆకాంక్షిస్తూ....

1981 - 2010 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి

బి. ప్రసాద్ ఎ.ఇ.

మైనర్ ఇరిగేషన్, మాచర్ల



With Best Compliment from :

30వ వార్షికోత్సవం
సందర్భంగా ప్రజాశక్తికి
ఇవే మా శుభాకాంక్షలు

సావరిన్ ఆక్సిజన్

Plot No. 2, Block No. 41, IDA Autonagar,
Guntur. Ph : 0863 - 6535058, 2238652

Mfg. of : ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ డై ఆక్సైడ్ (సోడా గ్యాస్)

201

ధిక్కరించేదిగానే ఉంది. ఒక పిసిసిఎఫ్ ఆదేశం కేంద్ర శాసనాన్ని పూర్వపక్షం చేయడం ఏమి న్యాయం? అదేకాకుండా 2009లోనే అటవీ భూమిపై పట్టాల పంపిణీ పూర్తయిపోయిందనీ, గిరిజనులకు ఇప్పుడు ఇచ్చిన భూమిని మినహాయించి మిగిలిన భూమిని రిజర్వు ఫారెస్టుగా స్వాధీనం చేసుకోవచ్చుననీ, గిరిజనులను ఇకపై ఈ భూములపై పోడు సాగు చేయనివ్వరాదని చెబుతున్నారు. వివిధ జిల్లాల్లో అటవీ శాఖాధికారులు గిరిజనులపై అటవీ భూములను సాగు చేస్తున్నారనే పేరుతో కేసులు పెట్టడం, జైళ్లకు పంపడం, అపరాధ రుసుం వేయడం, శిక్షలు పడేలా చేస్తున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో పోడు సీజన్ ప్రారంభం కావడంతో గిరిజనులపై కేసులు అధికమయ్యాయి. ఖమ్మం జిల్లా కూనవరం మండలం కూటూరు, అభిచర్ల గ్రామాల్లో 25 మంది గిరిజన పోడు రైతులపై కేసు పెట్టి, 15 మందిని 10 రోజులపాటు జైలుకు పంపించారు. విశాఖపట్నం జిల్లా డుంబ్రిగుడ మండలం కొట్నాపల్లిలో 20 మంది గిరిజనులపై కేసు పెట్టారు. ఆ భూమిపై సదరు గిరిజనులకు భూమి హక్కు పట్టాలను జారీ చేశారు. అయినా గిరిజనులపై కేసు పెట్టారు. వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలం చల్పాక, వీరాపురం గ్రామాల్లో 20 మంది గిరిజనులపై కేసు పెట్టడం ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.

గిరిజనులకు భూమి దక్కేది ఎప్పుడు?

గిరిజనులు భూమి కోసం, స్వయంపాలన కోసం చిరకాలంగా పోరాటాలు సాగిస్తున్నారు. ఇట్టి పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అండదండలు అందిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా గిరిజన తెగలు అటవీ భూమిలపై హక్కు కోసం చేస్తున్న పోరాటాలకు యుపిఎ-1 పాలనలో వామపక్షాల ఒత్తిడితో మాత్రమే చట్టం రూపంలో ఫలితమొచ్చింది. ఇట్టి పోరాటాలు అనేక పాయలుగా జరుగుతున్నప్పటికీ దేశ రాజకీయ ఆర్థిక విధానాలతో ఢీకొనగల్గిన పోరాటాలు మాత్రమే పరిమితంగానైనా ఫలితాలు ఇస్తాయి.

మన దేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవం కోసం జరుగుతున్న కార్మికవర్గ పోరాటాలతో గిరిజనోద్యమం మమేకమై సాగినప్పుడు మాత్రమే భూమిపై గిరిజనులకు సంపూర్ణ హక్కు కలుగుతుంది. సిపిఎం కార్యక్రమంలో చెప్పినట్లుగా కోట్లాది మందిగా ఉన్న ఆదివాసీలు అమానుషమైన పెట్టుబడిదారీ అర్ధ ఫ్యూడల్ దోపిడీకి బలౌతున్నారు. వారి భూములు అన్యాక్రాంతమౌతున్నాయి. అడవులపై వారికి గల హక్కును నిరాకరించబడుతున్నాయి. కాంట్రాక్టర్లు, భూస్వాములు వారిని చౌకగా దొరికే శ్రామిక వనరుగా ఉపయోగిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక భాష, సంస్కృతి గల తెగలు అధికంగా నివసించే సాంద్రమైన ప్రాంతాలు ఉన్నాయి. తమ గుర్తింపునూ, సంస్కృతినీ కాపాడుకుంటూనే హక్కుల సాధనకు పోరాడే నూతన చైతన్యం గిరిజనుల్లో పెంపొందుతోంది. తమ గుర్తింపునకూ, తమ ఉనికికీ ముప్పు ఏర్పడటం వల్ల బూర్జువా, భూస్వామ్య పాలకుల నిర్లక్ష్యపూరిత విధానాల వల్ల గిరిజనుల్లోని కొన్ని తరగతుల్లో వేర్పాటువాద ధోరణులు పెరిగాయి. గిరిజనులు అధిక సంఖ్యాకులుగా ఉన్న దట్టమైన ప్రాంతాల్లో వారి హక్కులు కాపాడేందుకు ప్రాంతీయ స్వయంపాలన కల్పించాలనే డిమాండ్ న్యాయమైనది. ప్రజాస్వామికమైనది. గిరిజన నాయకుల్లో ఒక భాగానికి రాయితీలు కల్పించడం ద్వారా వారిలో సంప్రదాయకంగా ఉండే సంఘీభావాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పెట్టుబడిదారీ - భూస్వామ్య- కాంట్రాక్టర్ కూటమి నిరంతరం ప్రయత్నిస్తోంది. వారి న్యాయమైన హక్కులను నిరాకరిస్తూ కిరాతకంగా అణిచి వేస్తోంది. (పేరా 5.6).

శాస్త్రీయమైన పై విశ్లేషణతో గిరిజన తెగలు, గిరిజన ఉద్యమం పయనించడమే మనముందు ఉన్న కీలక కర్తవ్యం.

డిమాండ్లు..

1 అటవీ హక్కుల చట్టాన్ని, 1/70 చట్టాన్ని, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

2. గిరిజనోద్యమాలపై అటవీ, పోలీస్ దౌర్జన్యకాండను నిలిపివేయాలి. అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

3. గిరిజన స్వయంపాలన కోసం ఐదో షెడ్యూల్డ్‌లో ఆరో షెడ్యూల్డ్ నియమ నిబంధనలను అమలు చేయాలి.

(రచయిత గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి)

లక్ష్యసిద్ధికే ప్రస్థానం...

- శాంతిశ్రీ

ఉద్యమాల ఒడిలో పుట్టి
పోరాటాల ఐడిలో పెరిగింది
సుందరయ్య చేతిలో ఓనమాలు దిద్దుకుని
ఎంహెచ్ బడిలో విజ్ఞానం పెంచుకుంది
'ప్రజాశక్తి' పేరు సార్థకం చేసుకుని
ప్రజావాణిగా ప్రజలందరికి చేరువైంది
పోరాటాలకు ఆయుధమై నిలిచి
కార్యకర్తలకు దిక్సూచిగ మారింది.
సామ్రాజ్యవాదాన్ని దునుమాడి
సోషలిజమే మార్గమని చాటింది
మతోన్మాదాన్ని తెగనాడి
లౌకికతత్వమే సరైనదంది
పేదవాడి ఊసులన్నీ వింటూ
బాధితుల బాధలన్నీ రాస్తుంది
శ్రామికులకు శక్తిగా మారి
మహిళలకు ఆదరువుగా నిలిచింది
చేతివృత్తులకు చేరువుగా నిలిచి
దళితుల ఆక్రందనలను వెలుగులోకి తెచ్చింది
యువతరానికి మార్గమవుతూ
విద్యార్థులకు విజ్ఞాన దీపికైంది
అధ్యయనం పెంచుతూ
అవగాహన కలిగిస్తుంది
మూఢనమ్మకాలు నమ్మనంటూ
శాస్త్రీయతనే నమ్ముతుంది
చిన్నారులకు ఆశయాలు నేర్పుతూ
వృద్ధులకు జ్ఞాపకాలు పంచుతుంది
పాలకుల విధానాల గుట్టు రట్టు చేస్తూ
అదిలింపులకు బెదిరింపులకు బెదరనంది
వాస్తవాలను రాసేందుకు వెరవనంటూ
మీడియాలో కాంతిరేఖగా వెలుగొందింది
ప్రపంచీకరణ ఆటుపోట్లు ఎదుర్కొంటూ
భావితరానికి పెట్టనికోటగా నిలిచింది
30వ వసంతంలోకి అడుగిడి
శత శత వసంతాలూ చిగురిస్తుంది
అలుపన్నది ఎరగనంటూ
అజరామరమై సాగుతోంది
భావవాదం భ్రమలు అంటూ
భౌతికవాదమే వాస్తవమంది
అరుణారుణ దారిలోనే ప్రస్థానమంటూ
సమసమాజ స్థాపనయే లక్ష్యమంది

ఎం.వి.ఎస్.శర్మ

ప్రజలు కోరుకునే అభివృద్ధి ఇది కాదు

రోశయ్య, ధర్మాన చెప్పే అభివృద్ధి కాదు ప్రజలు కోరుకుంటున్నది. వారు నిజమైన అభివృద్ధిని కోరుతున్నారు. రాష్ట్రంలో అడ్డగోలుగా జరుగుతున్న ప్రకృతి వనరుల లూటీని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు జరుగుతున్నాయి. ప్రజలకోసం పరిశ్రమలు అన్నది వామపక్ష విధానమైతే ప్రైవేటు పరిశ్రమాధిపతుల లాభాలకోసమే పరిశ్రమలు అన్నది కాంగ్రెస్, బిజెపిల విధానం. పర్యావరణం, ప్రజలు పరస్పర సహజీవనంతో కూడిన అభివృద్ధి సాధించాలన్నది వామపక్షాల విధానమైతే పర్యావరణాన్ని, ప్రజల్ని నాశనం చేసి పెట్టుబడిదారుల బొక్కసాలు నింపాలన్నది కాంగ్రెస్, బిజెపిల విధానం.



అడవులే వారి జీవనాధారం

అభివృద్ధి కావాలంటే పరిశ్రమల ఏర్పాటును అంగీకరించండి

-ప్రభుత్వం

ప్రజల హక్కులను, పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలు వద్దు

-నిర్వాసితులు, పర్యావరణ వాదులు

ఈ చర్చ నేడు రాష్ట్రంలో ముందుకొచ్చింది. పర్యావరణాన్ని, అడవులను, ప్రాజెక్టు బాధితులను కాపాడేందుకే ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్టు,చెప్తోంది. అటవీ హక్కుల చట్టాన్ని, ఉపాధి హామీ చట్టాన్ని, పీసా చట్టాన్ని, పునరావాస విధానాన్ని చూపించి తన చిత్తశుద్ధిని ఎవరూ శంకించవద్దంటోంది.

అటవీహక్కుల చట్టం(2006) ఆదివాసుల పట్ల ఎంతో కాలంగా వ్యక్తమౌతున్న వివక్షను, నిర్లక్ష్యాన్ని తొలగించే లక్ష్యంతో రూపొందిందన్నది నిజం. అయితే వామపక్ష పార్టీల వత్తిడితో రూపొందిన ఈ చట్టాన్ని ఆచరణలో నీరుగార్చడానికి అటవీశాఖ అధికారులు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. చట్టం అమలుకు అభ్యంతరాలు పెడుతున్నారు. అయినప్పటికీ, ఈ చట్టం అటవిపై ఆదివాసీలకు సహజ హక్కు ఉన్నదని గుర్తించింది. ఇది ఒక పెద్ద మలుపు. ఉద్యమాలతో, ప్రజాబలంతో ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయించుకోవడం రానున్న రోజుల్లో ఒక ముఖ్య కర్తవ్యంగా ఉంటుంది.

ఇంకోవైపు పర్యావరణ పరిరక్షణ పట్ల పచ్చదనం పట్ల సర్వత్రా చర్చ జరుగుతోంది. జీవకోటి వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాలని, జలవనరులను కాపాడుకోవాలని, భూమి ఉష్ణోగ్రత పెరిగిపోకుండా చూసుకోవాలని అన్ని వైపుల నుండీ ప్రచారం జరుగుతోంది. సుప్రీంకోర్టు పర్యావరణంపై సాధికారిక కమిటీని నియమించింది. అడవులు, పర్యావరణ శాఖ కేంద్ర మంత్రి చాలా ఘాటుగా పర్యావరణానికి హానికలిగించే ప్రాజెక్టులకు, పరిశ్రమలకు అనుమతులివ్వబోమని ప్రకటిస్తున్నారు. తాజాగా కొన్ని అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. (అయితే ఆ ప్రకటనలో అనుమతి రద్దైన సదరు పరిశ్రమల పేర్లు వెల్లడించకపోవడం గమనార్హం)

అటవీశాఖ, పర్యావరణశాఖ, కాలుష్య నియంత్రణ శాఖల అనుమతులు ముందస్తుగా పొందితేనే ఏ పరిశ్రమ అయినా, గనుల తవ్వకమైనా, నీటి ప్రాజెక్టు అయినా ప్రారంభించడం వీలవుతుంది. వీటికి తోడు పీసా చట్టం(పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్) ప్రకారం, 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం ఏ గ్రామంలో పరిశ్రమలు పెట్టనున్నారో అక్కడ గ్రామ సభలు జరపాలి. గ్రామ సభ ఆమోదం లేకపోతే పరిశ్రమకు అనుమతి రాదు. పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి ప్రజలతో బహిరంగ

విచారణ జరుపుతారు. ప్రజల అభ్యంతరాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. పై నిబంధనలను అధికారులు, ప్రభుత్వం సక్రమంగా పాటించకపోతే అప్పీలేట్ అథారిటీలు ఉన్నాయి. ఇదీకాకపోతే న్యాయం చేయడానికి కోర్టులు ఎటు దిరిగీ ఉండనే ఉన్నాయి. ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన ప్రజలకు అన్యాయం చేయడానికి సహాయ పునరావాస పాలసీ రూపొందించారు. దీని ప్రకారం నిర్వాసితులకు, ప్రాజెక్టు బాధిత ప్రజలకు న్యాయం జరిగేలా విధివిధానాలు రూపొందించారు.

“ఇంత పకడ్బందీగా ప్రజల్ని, పర్యావరణాన్ని కాపాడుకుంటూనే ఇంకో పక్క జయప్రదంగా మేము సరళీకరణ విధానాన్ని అనుసరించగలుగుతున్నాం, ఆర్థికాభివృద్ధిని సాధించగలుగుతున్నాము”. ఇదీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకుంటున్న తీరు.

సరళీకరణ యుగంలో మన చుట్టూ జరుగుతున్నదేమిటి? భూములు, గనులు, అడవులు వంటివి ప్రకృతి వనరులు. ఇవి ఎవరూ తిరగి ఉత్పత్తి చేయలేనివి. వీటికి సహజ హక్కు దారులు ప్రజలు. కాని ఇవి మూడూ ప్రైవేటు పెట్టుబడిదారులకు కైంకర్యమైపోతున్నాయి. లక్షల ఎకరాల భూములు పరిశ్రమలకి కారుచవగ్గా అప్పజెప్తున్నారు. విలువైన ఖనిజాలను అడ్డగోలుగా అమ్ముకుంటున్నారు. గనుల యజమానులు జార్ఖండ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రాజకీయాలనెలా శాసిస్తున్నారో చూస్తున్నాం.

1993-2008 మధ్య ఖనిజ తవ్వకాలు 7శాతం అభివృద్ధి సాధించాయి. అయితే 2006-2007 నాటికి ఈ రేటు అమాంతంగా 19.4 శాతంకు పెరిగింది. (బ్యూరో ఆఫ్‌మైన్స్ డేటా ఆధారంగా)

ఆందోళనలో గిరిజన మహిళలు

2,854 గనులు(పెట్రోలియం, సహజ వాయువు, అణు సంబంధిత ఖనిజాలు, చిన్న తరహా ఖనిజాలు మినహాయించి) 2008-09లో నడుస్తున్నట్టు గనుల మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక తెలిపింది. ఖనిజాల ఎగుమతుల వల్ల ఆదాయం రూ.95,022 కోట్లు 2007-08 సంవత్సరానికి వచ్చింది. గనుల రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 2006-07లో రూ.196.5కోట్లు ఉంటే అది 2007-08 నాటికి రూ.2,157 కోట్లకి పెరిగింది. అంటే ఒక్క సంవత్సరంలోనే పదిరెట్లు పెరిగిందన్నమాట. మనదేశ భవిష్యత్తు అవసరాలను పట్టించుకోకుండా అమూల్యమైన ఖనిజసంపదను అమ్ముకోవడం ద్వారా మన దేశం శాశ్వతంగా నష్టపోతున్నది. అయినా ప్రభుత్వానికి పెట్టుబడిదారుల తక్షణ లాభాలే పరమావధిగా అగుపిస్తున్నాయి. విచ్చలవిడిగా గనుల తవ్వకాలవల్ల ఇంకో నష్టం పర్యావరణానికి ఉంది. ఈ ప్రమాదం గురించి పెట్టుబడి దారులకి ఏమాత్రం ఆందోళన లేదు. సరికదా పర్యావరణ పరిరక్షణ కూడా పెట్టుబడిదారులకు ఒక ఆకర్షణీయమైన లాభసాటి వ్యాపారంగా మారింది. సౌర విద్యుత్తు, గాలి ద్వారా విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడికి రూ.6,10,000 కోట్ల మేరకు అవకాశం ఉన్నట్టు గ్లోబల్ ఫుట్‌ప్రింట్ నెట్‌వర్క్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీల సంయుక్త నివేదిక(2000) అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రభుత్వం గోద్రెజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్‌కి రూ.23 కోట్ల ఖరీదు చేసే స్థలాన్ని హైదరాబాద్‌లో ఉచితంగా ఇచ్చింది. భవన నిర్మాణ రంగంలో కూడా పర్యావరణ పరిరక్షణకి తోడ్పడే బిల్డింగ్ మెటీరియల్స్ మార్కెట్ రూ. 1,50,000 కోట్ల మేరకు ఉన్నట్టు నివేదిక తెలిపింది.

జల విద్యుత్ ప్రాజెక్టులు, సౌరశక్తి ప్రాజెక్టులు, మొక్కలు పెంచే కార్యక్రమాలు పరిశ్రమల కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకునే చర్యలు - ఇవన్నీ కర్బన ఉద్గారాలను తగ్గిస్తాయి. అలా తగ్గించిన దేశాలకు 'కార్బన్ క్రెడిట్స్' ఇస్తారు. అలా ఇచ్చిన క్రెడిట్స్‌ని ఇతర దేశాలకు అమ్ముకోవచ్చు. అమెరికాలాంటి దేశాలు కర్బన ఉద్గారాలని పెంచుతూ కాలుష్యాన్ని పెంచుతాయి. అటువంటి దేశాలు తాము వెలువరించే కాలుష్యాన్ని తగ్గించనవసరం లేదు. కాలుష్యాన్ని తగ్గించి కార్బన్ క్రెడిట్స్ పొందిన దేశాల నుండి ఆ క్రెడిట్స్‌ను కొనుక్కుంటే చాలు. సంపన్నుల ఇళ్ల నుండి చెత్త బైటకు పోస్తే ఆ చెత్తను ఎత్తి పేదలుండే మురికివాడల దగ్గర పోగేస్తారు. అలాగే అమెరికా కాలుష్యాన్ని పెంచుతూ మూటగట్టుకున్న పాపాన్ని భారతదేశం నుండి కార్బన్ క్రెడిట్స్ కొనుక్కోడం ద్వారా కడుక్కోవచ్చు. కాలుష్యం పెరిగిన కారణంగా కలిగే పర్యావరణ హాని ప్రజలందరూ, ముఖ్యంగా పేద ప్రజలు అనుభవించాల్సి వుంటుంది. పర్యావరణ రక్షణ చర్యలు చేబట్టి కార్బన్ క్రెడిట్స్ సంపాదించిన మన దేశం ఆ కార్బన్ క్రెడిట్స్ అమ్మకాలవల్ల వచ్చే లాభాన్ని ప్రజలకు పంచదు. ప్రైవేటు రంగం చేతుల్లోనే ఆ లాభమంతా చేరుతుంది. మున్సిపాలిటీ చెత్తను ఊడ్చే వర్కర్‌కి జీతం అతి తక్కువగా ఉంటుంది. చెత్త కాంట్రాక్టర్‌కి డబ్బులు బాగా గిడతాయి. అదే మాదిరిగా మన దేశ పారిశ్రామికవేత్తలు అమెరికా కలిగించే కాలుష్యానికి పరిహారం చెల్లించే విధంగా కాంట్రాక్టు తీసుకున్నారన్నమాట. క్లీన్ డెవలప్‌మెంట్ మెకానిజమ్(సిడిఎం) అథారిటీ ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం 2012నాటికి 'పర్యావరణ లాభాలు' రు.26,811 కోట్ల మేర ఉంటాయి. పేదలకి అందులో వాటా ఉండదనేది వేరే విషయం.

పెట్టుబడిదారుడు లాభం కోసం పర్యావరణానికి హాని చేయనూచేస్తాడు. మళ్లీ లాభంకోసవమే పర్యావరణ రక్షణా చేపడతాడు. అటూ, ఇటూ రెండు విధాలా వాడికి లాభమే. రెండు విధాలా నష్టపోయేది పేద ప్రజలూ, శ్రామికులే. ఈ పర్యావరణ పరిరక్షణ వ్యాపారం బాగా జరగాలంటే భూమి, నీరు వంటి ప్రకృతి వనరులపై ప్రైవేటు యజమానులకు ఆధిపత్యం ఉండాలి.

1981-2008 మధ్య కాలంలో సుమారు 30 లక్షల ఎకరాల అటవీ భూమి రక్షణరంగం, నీటి ప్రాజెక్టులు, గనుల తవ్వకాలు తదితర అవసరాలకోసం 'మళ్లించబడింది'. ఇప్పుడు 50 హెక్టార్ల విస్తీర్ణం దాటిన ప్రాంతంలో ప్రాజెక్టు చేపడితే పబ్లిక్ హియరింగ్ తప్పనిసరిగా చేయాలి. ఈ పరిమితిని 500 హెక్టార్లకు(1250 ఎకరాలకు) పెంచాలని గనుల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నత సలహాల సంఘం సూచించింది.

ఈ విధంగా అడవులు తరిగిపోతే పర్యావరణం దెబ్బతింటుంది కదా. అప్పుడు కార్బన్ క్రెడిట్స్ ఎలా వస్తాయి? ప్రపంచబ్యాంకు దీనికో 'అద్భుతమైన' పరిష్కారం చూపింది. తరిగిపోయిన అడవి విస్తీర్ణానికి పరిహారంగా పేద మధ్యతరహా రైతుల భూముల్లో సరుగుడు, నీలగిరి తోటల్ని పెంచే ప్రాజెక్టుని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో 8750 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టింది. ఈ సరుగుడు, నీలగిరి కలపను జె.కె.పేపర్ మిల్స్ కొంటుంది. మరి ఆ కలపకోసం తోటల్ని నరికేస్తే పర్యావరణం దెబ్బతినదా అంటే దెబ్బతినకుండా మళ్లీ తోటల్ని పెంచుతాం కదా! అంటోంది ప్రపంచబ్యాంకు.

మొత్తంగా చూస్తే అటు అడవులూ తరిగిపోతాయి, ఇటు ఆహార ధాన్యాలు పండించాల్సిన పొలాల విస్తీర్ణమూ తగ్గుతుంది. కాని పెట్టుబడి దారుల లాభాలు మాత్రం బాగా పెరుగుతాయి. ఇదే ప్రపంచబ్యాంకు అమలుపరిచే పర్యావరణ రక్షణ కార్యక్రమం. దీని సారాంశం మాత్రం పర్యావరణాన్నీ ప్రజల్ని కలిపి నంచుకుతినే దోపిడీ విధానం అని మనం గమనించాలి.

ప్రముఖ మార్క్సిస్టు లెబోవిట్జ్ మాటల్లో చెప్పాలంటే : “మానవజాతి మనుగడ కొనసాగాలంటే ఆరోగ్యవంతమైన పర్యావరణం, ప్రకృతితో సహజీవనం ఆవశ్యం ఉండాలి. కాని పెట్టుబడి దృష్టిలో అటు ప్రకృతీ, ఇటు మానవులు - రెండూ లాభాలు తెచ్చి పెట్టే సాధనాలుగానే ఉంటాయి. అందుకే “తక్షణమే లాభాలను పోగేసుకోవడంపై మాత్రమే దృష్టిని నిలిపివుంచే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానానికీ, ప్రకృతిని, భూమిని సహేతుకంగా వినియోగించుకోవాలనే దృక్పథానికీ పొత్తు కుదరదు” అని మార్క్స్ చెప్పాడు. “సంపద సృష్టికి నిజమైన మూలాధారాలైన భూమి, కార్మికులు –వీటిని నాశనం చేయడంతోబాటే పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతుంది” అని మార్క్స్ అన్నాడు..

భూమినీ, అడవులనూ కొల్లగొట్టడంతోబాటు కార్మికుల శ్రమను కారుచవగ్గా కొల్లగొట్టడం ప్రపంచీకరణ కాలంలోపెరిగింది. పరిశ్రమల వల్ల ఉపాధి అదనంగా కల్పించినది పెద్దగాలేదు సరిగదా కార్మికులపై దోపిడీ పెరిగిపోయింది. సంఘటిత రంగంలో సంఘటిత కార్మికుల సంఖ్య 1999-2004 మధ్య 3.2 కోట్ల నుండి 3.4 కోట్లకి పెరిగింది. అదేకాలంలో సంఘటితరంగంలోని అసంఘటిత కార్మికుల సంఖ్య 2.3 కోట్ల నుండి 2.9 కోట్లకి పెరిగింది. అసంఘటితరంగంలోని అసంఘటిత కార్మికుల సంఖ్య 34 కోట్ల నుండి 39 కోట్లకి పెరిగింది. వేగంగా పెరుగుతున్న సేవారంగంలో సైతం అసంఘటిత ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. ఉద్యోగభద్రత కరువైపోతోంది. సంక్షేమ చర్యలు అమలు చేసే యజమానులు తగ్గిపోతున్నారు. అందుకే ఒక పక్క సంపన్నులు సంఖ్య, వారి సంపద విలువ విపరీతంగా పెరుగుతున్నా, ఇంకోపక్క రోజుకి రూ.20 కూడా ఖర్చు చేయలేని పేదల సంఖ్య 77 కోట్లు. స్థూల జాతీయోత్పత్తి పెరుగుతూంటే తలసరి ఆహార వినియోగం పడిపోతున్నది.

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి, మానవాభివృద్ధి రెండూ ఇంకెంతో కాలం కలిసి కొనసాగలేదని మళ్లీ మళ్లీ చెప్పాలా!

మనం ప్రస్తుతం ఉంటున్నది పెట్టుబడిదారీ విధానంలో గనుక ఇప్పుడు మనం ఏం చేయాలి? ప్రజల తరపున పోరాడేవారు ఏ వైఖరి అవలంబించాలి అన్నది తక్షణ ఆచరణ సమస్యగా ముందుకి వస్తుంది. వామపక్షాలు ఈ సమస్యనే పరిష్కరించడానికి ప్రయత్నించాయి, ప్రయత్నిస్తున్నాయి. వామపక్షాలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో భూసంస్కరణలను విస్తృతంగా చేపట్టి ప్రకృతి ప్రధాన వనరుపై ప్రజల హక్కును పరిరక్షించడానికి పూనుకున్నాయి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలు క్షేత్రస్థాయిలో తమ హక్కులను రక్షించుకునే వీలు కల్పించాయి. గిరిజనులకు స్వయంపాలన హక్కు కల్పించాయి. అధికారంలోలేని ఆంధ్రప్రదేశ్‌లో కూడా 1/70 చట్టం అమలుకోసం పోరాడుతున్నాయి. యుపిఎ మెడలు వంచి అటవీహక్కుల చట్టాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చాయి. ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణకై గట్టిగా నిలబడ్డాయి. మాగాణి భూములను పరిశ్రమల నిమిత్తం ఉపయోగించరాదన్న వైఖరి తీసుకున్నాయి. పర్యావరణ రక్షణకోసం సరైన పునరావాస చర్యల కోసం పోరాడుతున్నాయి.

అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు తప్పనిసరి. ప్రస్తుత ప్రపంచీకరణ శకంలో కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికీకరణ అంటేనే ప్రైవేటు పెట్టుబడికి, విదేశీ పెట్టుబడికి పెద్ద పీట వేయడంగా చెప్తున్నది. రాష్ట్రాల ఆర్థిక వనరులపై కోతలు పెడుతున్నది. అన్యాయమైన షరతులు విధించి రాష్ట్రాలు తలవొగ్గేలా వత్తిడి చేస్తున్నది. లక్షలకోట్ల ఆర్థిక వనరులు ఉన్న ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడులు ప్రజలకోసంగాకుండా బడా పెట్టుబడిదారులకోసం దారి మళ్లిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రజలు వామపక్ష ప్రభుత్వాలపై ఏర్పరచుకున్న ఆకాంక్షలు నెరవేర్చడమంటే, పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించడమంటే అది కత్తి మీద సాములా తయారైంది. భూములను పరిశ్రమలకు కేటాయించే క్రమంలో అక్కడి ప్రజల ప్రయోజనాలను కాపాడటం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, గణనీయంగా పారిశ్రామిక ఉపాధిని సాధించడం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై శ్రద్ధ వహించడం, చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం, సహకార రంగాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ రంగాన్ని పటిష్టం చేయడం, ముఖ్యంగా ఈ పనులన్నీ ప్రజామోదంతో నిర్వహించడం -ఈ అంశాలు వామపక్షాల విధానంగా ఉన్నాయి. వీటి అమలు కోసం జరిగే పోరాటమే దేశం మొత్తం మీద సరళీకరణ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాన్ని ప్రజలకు అందించగలుగుతుంది.

గుజరాత్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో అభివృద్ధి పేదలను బలిచేసే అభివృద్ధి, దుర్భరమైన స్థాయిలో గుజరాత్‌లో కాలుష్యకారక పరిశ్రమలు కేంద్రీకృతమై ఉన్నాయి. అతి తక్కువ వేతనాలతో, కనీస వసతుల కొరతతో హీనమైన బతులకులు గడుపుతున్నారు అక్కడి కార్మికులు. నిర్వాసితులకు ఎటువంటి పునరావాసమూ లేదు. ఆ గుజరాత్‌నే ఆదర్శంగా తీసుకోవాలని రోశయ్యగారు ఇప్పుడు చెప్తున్నారు. ఇప్పటికే దేశంలోని అత్యంత కాలుష్యపూరిత నగరంగా విశాఖపట్నం గుర్తింపు పొందింది. విస్తారమైన మన సముద్రతీర ప్రాంతమంతటా రానున్న కాలుష్య కారక పరిశ్రమలు రాష్ట్ర ఆదాయాన్ని, సంపదను, ఉపాధిని పెంచవు సరికదా సముద్ర తీరంలో మత్స్యకారుల ఉనికినే లేకుండా చేస్తాయి. రోశయ్య, ధర్మాన చెప్పే అభివృద్ధి కాదు ప్రజలు కోరుకుంటున్నది. వారు నిజమైన అభివృద్ధిని కోరుతున్నారు. రాష్ట్రంలో అడ్డగోలుగా జరుగుతున్న ప్రకృతి వనరుల లూటీని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు జరుగుతున్నాయి.

ప్రజలకోసం పరిశ్రమలు అన్నది వామపక్ష విధానమైతే ప్రైవేటు పరిశ్రమాధిపతుల లాభాలకోసమే పరిశ్రమలు అన్నది కాంగ్రెస్, బిజెపిల విధానం. పర్యావరణం, ప్రజలు పరస్పర సహజీవనంతో కూడిన అభివృద్ధి సాధించాలన్నది వామపక్షాల విధానమైతే పర్యావరణాన్ని, ప్రజల్ని నాశనం చేసి పెట్టుబడిదారుల బొక్కసాలు నింపాలన్నది కాంగ్రెస్, బిజెపిల విధానం. తమ ప్రజావ్యతిరేక విధానాల అసలు రూపాన్ని కప్పిపుచ్చడానికే "అభివృద్ధికావాలంటే మేం చెప్పినట్టు పరిశ్రమలకి ఒప్పుకోండి" అని దబాయిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం. ఈ దబాయింపుల పప్పులు ప్రజాఉద్యమాల ముందు ఉడకవు.

(రచయిత ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు)

ఆంధ్రప్రదేశ్ వివిధ నీటి వనరుల ద్వారా సాగులో వున్న నికర భూమి

(హెక్టార్లలో)

వ.నెం.	నీటివనరుల వివరాలు	2004-05	2005-06	2006-07	2007-08	2008-09
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	ట్యాంకుల ద్వారా	4,77,100	6,61,626	6,02,227	5,84,965	6,47,809
2.	కాలువల ద్వారా	13,45,979	15,72,222	16,22,754	16,09,418	16,69,447
3.	బావుల ద్వారా (గొట్టపు బావులు, నేలబావులు)	19,03,636	19,86,228	20,73,540	22,87,184	23,23,168
4.	ఇతర వనరులు	1,53,875	1,72,227	1,54,357	1,62,583	1,79,827
	మొత్తం	38,80,590	43,92,303	44,52,878	46,44,150	48,20,251

- వివికె సురేష్



బీమా రంగంలో విదేశీ ఈక్విటీ పెంపుదల

దేశ ఆర్థిక ప్రయోజనాలకు హానికరం

ప్రపంచ ఆర్థిక సంక్షోభ ప్రభావాన్ని తట్టుకునేందుకు లేదా నివారణకు వివిధ దేశాల ప్రభుత్వాలు అనేక ఉద్దీపన పథకాలతో సతమతమవుతుంటే మనదేశంలో బీమా రంగాన్ని మరింత సరళీకరించేందుకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం సన్నద్ధమైంది. నయా ఉదారవాద విధానాలకు కట్టుబడి ఉన్నామని, సంస్కరణలను వేగవంతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ విధానాలు, జాతీయకరణ నాటి నుండి ప్రగతి పథంలో నడుస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న ఎల్ఐసిని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మన దేశ బీమా రంగంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిద్దాం.

ఎల్ఐసి ప్రగతి

1956 లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 245 ప్రయివేటు బీమా కంపెనీలను విలీనం చేయడం ద్వారా బీమారంగాన్ని జాతీయం చేసి 'ఎల్ఐసి ఆఫ్ ఇండియా'ను ఏర్పాటు చేసింది. ఆనాటి ప్రయివేటు బీమా కంపెనీల మోసాలు, ప్రజలలోనున్న జాతీయోద్యమ స్ఫూర్తి, ఇన్సూరెన్స్ ఉద్యోగుల వీరోచిత పోరాటం బీమా రంగ జాతీయకరణకు మార్గాన్ని సుగమం చేశాయి. జాతీయకరణ అనంతరం ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ అద్భుత ప్రగతి సాధిస్తూ సామాజిక సేవకు అంకితమైన ఎల్ఐసి అనేక ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. ఇప్పటికే సుమారు 30కోట్ల పాలసీలను సేకరించిన ఎల్ఐసి ప్రతిసెకనుకు రెండు క్లెయిమ్స్ చొప్పున పరిష్కరిస్తూ ప్రపంచంలోనే అగ్రభాగాన ఉన్నది. రూ.11.52లక్షల కోట్ల ఆస్తులతో మార్చి,2010 నాటికి దేశంలోనే అత్యధిక ఆస్తులు కలిగిన ఆర్థికసంస్థగా ఎల్ఐసి ప్రథమ స్థానంలో నిలిచింది. బీమా మార్కెట్‌లో పలు ప్రయివేటు, బహుళజాతి కంపెనీలు ప్రవేశించిన నేపథ్యంలో అనేక విపత్కర పరిస్థితులను అధిగమించి పాలసీదారులతో సహా దేశ ప్రజల విశ్వాసాన్ని పొందిన ఎల్ఐసి తిరుగులేని శక్తిగా ఎదిగి బీమా మార్కెట్ లీడరుగా కొనసాగుతోంది. కేవలం మూడు దేశాలు చైనా, భారత్, అమెరికా మాత్రమే ఎల్ఐసి పాలసీల సంఖ్య కన్నా ఎక్కువ జనాభా సంఖ్యను కలిగి ఉండటం ఎల్ఐసి పట్ల ప్రజలకున్న విశిష్టమైన ఆదరణను తెలియజేస్తోంది. ఎకనమిక్ టైమ్స్ పత్రిక నిర్వహించిన సర్వేలో అత్యంత విశ్వసనీయమైన సర్వీస్ బ్రాండ్ అవార్డును ఎల్ఐసి 2004 నుండి వరుసగా 6వసారి గెలుచుకుంది. 'జాతీయకరణనాటి నుండి ప్రతి ఆర్థిక కార్యక్రమ నిర్వహణలో ఎల్ఐసి ప్రభుత్వ భాగస్వామిగా నున్నది' అని మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పేర్కొనడం వాస్తవమైన విషయం.

'ప్రజల సొమ్ము ప్రజాసంక్షేమం కొరకే '

రూ. 5కోట్ల ప్రభుత్వ పెట్టుబడితో ప్రారంభమైన ఎల్ఐసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీస్‌లో 31.03.09 నాటికి రూ 4,29,370 కోట్ల పెట్టుబడులను కలిగిఉన్నది. హౌసింగ్, విద్యుత్ , ఇరిగేషన్ రోడ్లు, రైల్వేస్ తదితర మౌలిక రంగాలకు రూ 1,00,789 కోట్ల నిధులను సమకూర్చటం ద్వారా సామాజిక బాధ్యతను ఎల్ఐసి నిర్వర్తిస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన అనేక సందర్భాలలో ప్రజల సౌకర్యార్థం ఎల్ఐసి విరివిగా విరాళాలనందించింది. యుటిఐ సంక్షోభంలోను, స్టాక్ మార్కెట్ క్షీణ దశలోనున్నపుడూ కోట్లాది రూపాయలందజేసి ఇన్వెస్టర్లను ఎల్ఐసి ఆదుకుంది. 'ప్రజలసొమ్ము ప్రజాసంక్షేమం' కొరకే అన్న నినాదంతో ఆవిర్భవించిన ఎల్ఐసి ఆ సూత్రాన్ని అక్షరాలా పాటిస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల కోసం ఆవిర్భవించిన సంస్థలని, ఆధునిక దేవాలయాలని పేర్కొన్న పండిట్ నెహ్రూ కలలను ఎల్ఐసి పూర్తిగా సాకారం చేస్తోంది.

బీమా రంగ ప్రయివేటీకరణ

ప్రతి సంవత్సరం సగటున 20 శాతం అభివృద్ధితో ప్రగతి పథంలో నడుస్తున్న మన దేశ బీమా రంగంపై విదేశీ కంపెనీల దృష్టి పడింది. బీమా రంగాన్ని ప్రయివేటీకరించి విదేశీ ఈక్విటీని అనుమతిస్తే వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులు మన దేశానికి తరలి వస్తాయని పాలక వర్గాలు ప్రచారం చేశాయి. 26 శాతం విదేశీ ఈక్విటీతో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రయివేటు బీమా సంస్థలను అనుమతించింది. ఇప్పటికే బీమారంగంలో అడుగుపెట్టిన ప్రయివేటు కంపెనీలు అన్నీ నష్టాల్లో ఉన్నాయి. గత 10 సంవత్సరాల అనుభవాన్ని పరిశీలిస్తే ఈ కంపెనీలు దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఏ మాత్రం నిధులు కేటాయించలేదన్నది అక్షర సత్యం. పాలకులు చేసిన వాదనలు మోసపూరితమని నేడు స్పష్టంగా రుజువైంది. పైగా విదేశాల నుండి మన దేశానికొచ్చిన నూతన టెక్నాలజీ ఏమీ లేదు. ప్రజల



ప్రజాశక్తి 30వ వసంతంలోకి
అడుగిడుతున్న సందర్భంగా
మరియు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

విజయలక్ష్మి గ్యాస్ ఏజన్సీస్

సత్తెనపల్లి

రిజిష్టర్ :DGET-6/1/21/81-TC

శ్రీ వేంకటేశ్వర ఐ.టి.సి.

కూచిపూడి, అమృతలూరు

కోర్సులు :

- ఎలక్ట్రీషియన్ - 2 సం॥లు
- ఫిట్టర్ - 2 సం॥లు
- ఎలక్ట్రానిక్స్ - 2 సం॥లు
- డీజిల్ మెకానిక్ - 1 సం॥

అనుభవజ్ఞులైన
అధ్యాపకులతో
పూర్తిస్థాయి
వర్క్‌షాపు కలిగిన సంస్థ
క్యాంపస్ ఇంటర్వ్యూలు
నిర్వహించబడుచున్న
ఏకైక శిక్షణా సంస్థ
శ్రీ వేంకటేశ్వర
ఐ.టి.సి.

అడ్మిషన్లు జరుగుచున్నవి
దరఖాస్తు చేసుకోగలరు

కె.ఎస్.ఎస్.వి.ప్రసాద్, ప్రిన్సిపాల్
తుమ్మల శ్రీరాములు, కరస్పాండెంట్

మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, సిబ్బందికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రికకు అభినందనలు
తెలుపుతూ....

30 YEARS CELEBRATIONS
30 Years
30 PRAJASAKTI SONS

ప్రత్తిపాటి కోటేశ్వరరావు

వి.ఆర్.ఓ
పాలపర్రు పెదనందిపాడు (మండలం)

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

బాపట్ల నియోజకవర్గ
ప్రజానీకానికి
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు తెలుపుతూ...

సుభానీ మురళి

కాంట్రాక్టర్స్, పొన్నూరు

ఆదరణను పొందలేకపోయిన ప్రైవేటు కంపెనీలు తమ మనుగడ కోసం ఐఆర్‌డిఎ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. బీమా రంగంలో మరిన్ని సంస్కరణలను అమలు చేయాలని కోరుతున్నాయి. ఇక్కడ ఐఆర్‌డిఎ గురించి ఒక మాట కూడా చెప్పాలి. ఎల్‌ఐసిని ఒక వైపు నియంత్రిస్తూ మరొక వైపు ప్రయివేటు కంపెనీల కొమ్ముకాస్తూ వాటి అభివృద్ధికి మాత్రమే పనిచేసే సంస్థగా ఐఆర్‌డిఎ వ్యవహరిస్తోంది.

ఈ నేపథ్యంలో బీమా రంగంలో రెండో దశ సంస్కరణలను అమలుచేసే క్రమంలో భాగంగా పార్లమెంటులో విడివిడిగా ప్రభుత్వం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా సాగించిన పోరాట ఫలితంగానూ, పార్లమెంటులో వామపక్ష పార్టీలు బీమా బిల్లులను తీవ్రంగా వ్యతిరేకించడం వల్లనూ ఈరెండు బిల్లులు ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగానున్న స్టాండింగ్ కమిటీకి నివేదించబడ్డాయి..

ప్రచారోద్యమంలో ఏఐఐఇఏ

బీమా బిల్లులను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకత్వంలో విస్తృతమైన ప్రచారం కొనసాగుతోంది. 400 మంది పార్లమెంటు సభ్యులను కలిసి, ఎల్‌ఐసి చట్ట సవరణబిల్లు 2009 లో పొంచి ఉన్న ప్రమాదాలను వారికి వివరించడం జరిగింది. విదేశీ ఈక్విటీ పెంపుదల వల్ల కలిగే అనర్థాలను ఏఐఐఇఎ వారికి తెలియజేసింది. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బీమా బిల్లులను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా 17,13,968 పాలసీదారులు ప్రధానమంత్రికి పోస్ట్‌కార్డ్ ద్వారా విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక ప్రయోజనాల రీత్యా బీమా రంగంలో సంస్కరణలను విడనాడాలని, జాతీయ సంస్థ ఎల్‌ఐసిని పరిరక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి ఆర్ కృష్ణయ్యర్ ప్రధానమంత్రికి ఒక లేఖ వ్రాశారు. అనేక మంది ఆర్థికవేత్తలు, యాక్చురియల్ నిపుణులు తమ వ్యాసాల ద్వారా బీమా రంగంలో ప్రభుత్వం తలపెట్టిన మార్పులను వ్యతిరేకించారు. అత్యంత విజయవంతంగా పనిచేస్తున్న ఆర్థికసంస్థ ఎల్‌ఐసిపై చట్ట సవరణల ఫలితంగా దుష్ప్రభావం పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని బీమా చట్టాల సవరణల బిల్లులలో ఇమిడి ఉన్న విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని స్టాండింగ్ కమిటీ ముందు హాజరైన ఏఐఐఇఏ నాయకత్వం కోరింది. ఎల్‌ఐసి చట్ట సవరణలకు సంబంధించిన బిల్లులోని ఈ అంశాలపై ఏఐఐఇఏ సమర్థవంతంగా తమ వాదనలను వినిపించడమే కాకుండా వ్రాత పూర్వకంగా ఒక నోట్‌ను స్టాండింగ్ కమిటీకి అందజేసింది.

ఎల్‌ఐసి చట్ట సవరణ బిల్లు 2009ను పార్లమెంటులో ప్రవేశ పెట్టే ముందు దీనివల్ల కలిగే దుష్ఫలితాలను సక్రమంగా ప్రభుత్వం ఆలోచించకపోవడం పట్ల స్టాండింగ్ కమిటీ తన అసహనాన్ని వ్యక్తంచేసింది. వివిధ అంశాలపై ఏఐఐఇఏ చేసిన వాదనలకనుగుణంగా స్టాండింగ్ కమిటీ పార్లమెంటుకు తన నివేదికను సమర్పించింది.

ఎల్‌ఐసి చట్ట సవరణలు

(1). 1956 ఎల్‌ఐసి చట్టానికి సవరణలు ప్రతిపాదిస్తూ ఎల్‌ఐసి మూలధనాన్ని రూ.5కోట్ల నుండి రూ.100 కోట్లకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఎల్‌ఐసి ఆస్తుల విలువ, సంస్థకున్న లయబిలిటీ కన్నా అదనంగా సుమారు రూ.2 లక్షల కోట్లు ఎక్కువగా ఉన్నాయి. ఎల్‌ఐసికున్న ఆర్థిక పునాదితో పోల్చినప్పుడు కేవలం రూ 95 కోట్ల మూలధనం కోసం చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరంలేదు. అయితే ప్రభుత్వ ఆలోచన ఏమిటి? రూ.5 కోట్ల పెట్టుబడిని డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయాలంటే చాలా తక్కువ సొమ్ము అది. దానిని రూ.100కోట్లకు పెంచితేనే డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ మెరుగ్గా జరుగుతుంది. అంటే ఎల్‌ఐసి ప్రయివేటీకరణకు క్రమంగా మార్గాన్ని సుగమం చేయడమే. ఎల్‌ఐసి మూలధన మార్పుకు సంబంధించిన ఈ అంశం అత్యంత ముఖ్యమైనదని, అందువలన ఇది పార్లమెంటు అనుమతి ద్వారానే జరగాలని, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా కాదని స్టాండింగ్ కమిటీ తేల్చి చెప్పింది.

(2). పాలసీదారులకు ప్రభుత్వం ఇస్తున్న గ్యారంటీని ఉపసంహరించాలని ఎల్‌ఐసి చట్ట సవరణ బిల్లు 2009 పేర్కొన్నది. ప్రభుత్వ గ్యారంటీని ఎల్‌ఐసి ఏనాడు వినియోగించుకోలేదు. బీమారంగంలో నెలకొన్న పోటీ కారణంగా ఈ సదుపాయాన్ని ఉపసంహరించాలని ప్రయివేటు కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. అయితే ఈ వాదనను స్టాండింగ్ కమిటీ త్రోసిపుచ్చింది. జీవిత బీమా వ్యాపారంలో ఎల్‌ఐసి కీలక స్థానంలో ఉండటానికి సావరిన్ గ్యారంటీ ముఖ్య కారణమని, ఎల్‌ఐసి బలహీనపడితే ఆమేరకు దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై ఉంటుందని స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది.

(3). ఎల్‌ఐసి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం ఎల్‌ఐసికున్న మిగులు నిధులలో 95 శాతం పట్టాదారులకు బోనస్ రూపంలోనూ, 5 శాతం ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలోనూ చెల్లించడం జరుగుతోంది. 90 శాతం మాత్రమే పట్టాదారులకు బోనస్‌గా యిచ్చి మిగిలిన 10 శాతం మిగులును ప్రభుత్వానికి డివిడెండ్‌గా ఇవ్వాలని బిల్లులో ప్రతిపాదించారు. ఇది పాలసీదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ చేసిన వాదనలతో స్టాండింగ్ కమిటీ పూర్తిగా ఏకీభవిస్తూ, ప్రస్తుతమున్న నిబంధనలను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించింది.

(4). ఎల్‌ఐసికున్న మరొక ఆయుధం ఏజెన్సీ నెట్ వర్క్. దేశ వ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది ఏజెంట్స్‌ను ఎల్‌ఐసి కలిగి ఉన్నది. ఏజెంట్స్ రెగ్యులేషన్స్ లో మార్పులు చేయాలని చట్టసవరణ బిల్లులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఏజెంట్స్‌కు చెల్లించే కమిషన్ అంశంలో నిబంధనలను మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో డి స్వరూప్ కమిటీ కూడా ఏజెంట్స్ ప్రయోజనాలను దెబ్బతీసే పలు సిఫార్సులను చేసింది. ఎల్‌ఐసి ఏజెంట్స్‌కు వర్తించే ప్రస్తుత నియమ నిబంధనలను యధాతథంగా కొనసాగించాలని స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది.

ఇంకా అనేక ఇతర అంశాలపై ఏఐఐఇఏ చేసిన పలు సూచనలను స్టాండింగ్ కమిటీ ఆమోదించడం శుభపరిణామం. అయితే గతంలో పలు అంశాలపై వివిధ స్టాండింగ్ కమిటీలు చేసిన సిఫార్సులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఉదాహరణకు ధరలను అదుపు చేసేందుకు ఆహార రంగంలో ఫ్యూచర్ ట్రేడింగ్, ఫార్వర్డ్ ట్రేడింగ్‌లను రద్దుచేయాలని, ముఖ్యమైన 25 ఆహార ఉత్పత్తులను వీటి పరిధినుండి మినహాయించాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సూచనలను ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా పెడచెవిన పెట్టింది. అందువల్ల పాలసీదారులు, ఇతర ప్రజానీకం సహకారంతో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చేందుకు గాను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది.

బీమా రంగంలో ఎఫ్‌డిఐ అవసరమేంటి ?

ప్రపంచ ఆర్థిక సంక్షోభ ప్రభావం అమెరికా, యూరోప్, జపాన్ దేశాలలోని బీమారంగంపై పడింది. ఏఐజి, మెట్‌లైఫ్, న్యూయార్కు లైఫ్, ఐఎన్‌జి, ఆగ్లాన్, ప్రుడెన్షియల్, అలయెంజ్, స్టాండర్డ్‌లైఫ్, జెనరలి తదితర గ్లోబల్‌స్థాయి బీమా కంపెనీలు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. ఫిచ్ రేటింగ్ ప్రకారం ఈ సంస్థలు తిరోగమన దశలో ఉన్నాయి. 123 బిలియన్ డాలర్ల బెయిలవుట్ ప్యాకేజీతో ఫెడరల్‌రిజర్వ్, ఏఐజిని ఆదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిని 'క్యాష్ ఫర్ ట్రాష్' గా జోసెఫ్ స్టిగ్లిడ్జ్ వర్ణించారు. రాబోయే 2సంవత్సరాల కాలంలో బీమా పరిశ్రమ వృద్ధిరేటు చాలా తక్కువగా ఉంటుందని ఫిచ్ సంస్థ అంచనా వేసింది. బీమా మార్కెట్‌ను నియంత్రించడంలో రెగ్యులేటరీ వ్యవస్థ ఘోరంగా విఫలమైందని ప్రపంచ ఆర్థిక సంక్షోభం నిరూపించింది.

ఈనేపథ్యంలో బీమా రంగంలో విదేశీ ఈక్విటీని ప్రస్తుతమున్న 26 నుండి 49 శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించడం, దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడం దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని, స్వాతంత్రాన్ని కాలరాయడమే.

సాధారణ బీమారంగం

జనరల్ ఇన్సూరెన్స్ రంగంలో మల్హోత్రా కమిటీ చేసిన సిఫార్సులను అమలుచేయడానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలను తీసుకుంది. జీఐసి నుండి నాలుగు అనుబంధ కంపెనీలను విడదీసి ఆ కంపెనీల మూలధానాన్ని ఒక్కొక్క కంపెనీకి కనీసం రూ.100 కోట్లు ఉండేలా పెంచింది. నాలుగు కంపెనీల మొత్తం మూలధనం రూ.550 కోట్లకు చేరుకుంది. సాధారణ బీమా జాతీయకరణ


1981 - 2010
30 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ఆర్.సాంబశివరావు
శ్రేయోభిలాషి


With Best
Compliments
from...
Satya Constructions
2/12, Brodipet, Guntur
Partners
M.Sambasiva Rao
93933 63145
P.Satyanarayana
93933 63149


ప్రజాశక్తి 30వ వార్షికోత్సవం
సందర్భంగా శుభాకాంక్షలతో
పి.జోజప్ప, ఆర్‌డబ్ల్యుఎస్, ఎ.ఇ.,
మరియు ఆఫీసు సిబ్బంది, ఫిరంగిపురం


శుభాకాంక్షలతో...
పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్
సబ్ డివిజన్ - పొన్నూరు
కె.ఎస్.ఎస్.త్రిమూర్తినాయుడు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పొన్నూరు
జి.శ్రీనివాసరావు
అసిస్టెంట్ ఇంజనీర్, పొన్నూరు
ఆర్.మోహన్‌రావు
స్పెషల్ జె.ఇ. పొన్నూరు
పి.ఎస్.వెంకట్రావు,
ఎ.ఇ.ఇ., చేబ్రోలు
ఎ.గాంధి,
ఎ.ఇ.ఇ., పెదకాకాని

26 a

చట్టాన్ని సవరిస్తే నాలుగు కంపెనీల్లో ఉన్న ప్రభుత్వ ఈక్విటీని ఉపసంహరించు కునేందుకు వీలు కలుగుతుంది. దీనికోసం ఈ నాలుగు కంపెనీలు విస్తరణ పేరుతో ఐపిఓకు వెళ్లేందుకు అవకాశ మేర్పడుతుంది. నాలుగు ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ప్రభుత్వ విధానాలు, నియంత్రణా వ్యవస్థకు లోబడే పోటీ మార్కెట్‌లో చక్కటి అభివృద్ధిని సాధించాయి. ఆర్థిక వ్యవస్థలో కీలక భూమికను పోషిస్తున్న ఈ కంపెనీలను ప్రయివేటీకరిస్తే జాతి నిర్మాణ ప్రయత్నాలకు తీవ్ర ఆటంకమేర్పడుతుంది.

'ఆర్థికాభివృద్ధికి దేశీయ పొదుపే కీలకం'

భారతదేశ ఆర్థికాభివృద్ధికి ఎఫ్‌డిఐలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ప్రచారం సాగుతున్న క్రమంలో, నయా - ఉదారవాద విధానాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్న 'కమీషన్ ఆన్ గ్రోత్ అండ్ డెవలప్‌మెంట్' ఒక ఆసక్తి కరమైన, ముఖ్యమైన అంశాన్ని వెల్లడించింది. నోబెల్ బహుమతి గ్రహీత మైఖెల్ స్పెన్స్ నేతృత్వంలోని ఈ కమిషన్‌లో మాన్‌టెక్ సింగ్ అహ్లువాలియా కూడా ఒక సభ్యులుగా ఉన్నారు. ఎఫ్‌డిఐల గురించి ఈ కమిషన్ ప్రస్తావిస్తూ 'మా దృష్టిలో ఆర్థిక వ్యవస్థలో బూమ్ తెచ్చేందుకుగాను ప్రజల పొదుపును పెట్టుబడిగా పెట్టడంతో సహా, దేశీయ పొదుపుకు విదేశీ పొదుపు ఎంత మాత్రం సరైన ప్రత్యామ్నాయం కాదు' అని వ్యాఖ్యానించింది.

దేశీయ పొదుపు నిధులపై ప్రభుత్వానికి తప్పనిసరిగా నియంత్రణతోపాటు పూర్తి అజమాయిషీ ఉండాలి. బీమా రంగంలో ఎఫ్‌డిఐల పెంపు ప్రతిపాదన దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. బీమారంగంలో విదేశీ ఈక్విటీని మరింత అనుమతించడం వలన దేశీయ పొదుపుపై మన అజమాయిషీని కోల్పోతాం. ఇటువంటి చర్యలు భారత దేశ ఆర్థిక వ్యవస్థకు చేటు కలిగిస్తాయి.

ఈ నేపథ్యంలో దేశ ఆర్థిక విస్తృత ప్రయోజనాల రీత్యా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బీమా బిల్లులను తక్షణమే ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి. ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసితో సహా నాలుగు సాధారణ బీమా సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకోవాలి. జాతీయ బీమా రంగ పరిరక్షణకు ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ దేశభక్తియుతమైన తన దేశ వ్యాప్త ఉద్యమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా కొనసాగించేందుకు సమాయత్తమౌతుంది.

- రచయిత
సంయుక్త కార్యదర్శి,
ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్
మచిలీపట్నం డివిజన్.

నగరాభివృద్ధే ధ్యేయం

గుంటూరు సిటి ప్రతినిధి

మేయర్ మోహన్‌సాయికృష్ణ

నగరాభివృద్ధియే తన ధ్యేయమని మేయర్ మోహన్‌సాయికృష్ణ తెలిపారు. ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాయకత్వం రాష్ట్ర అన్నివిధాల అభివృద్ధి చెందుతుందఅన్నారు. సిఎం ప్రోద్భలంతో తాము కూడా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి వార్డులో సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకుని ప్రాధాన్యతల వారీగా సమస్యలు పరిష్కరించే చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రధానంగా పేద ప్రజలకు అవసరమైన ఏ పనైనా త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషిచేస్తామన్నారు. అన్ని విధాలుగా నగరాన్ని తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని చెప్పారు. ప్రజలకు అవసరమైన వివిధ సదుపాయాల్ని కల్పిస్తానని వివరించారు. ప్రధాన నగరాలకు తీసిపోని విధంగా గుంటూరును మార్చేందుకు విశేషంగా మురికివాడల్లో నివసించే పేదలకు మౌలిక వసతులు ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ఐహెచ్ఎస్‌డిపి పథకం ద్వారా 40కిపైగా మురికివాడల్లో మౌలిక సదుపాయలు కల్పించే పనులు చేపట్టామన్నారు. మిగిలిన మురికివాడల్లో కూడా వసతుల కల్పనకువందకోట్లతో ఐహెచ్ఎస్‌డిపి నిధులకు ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు సమీకరించి, నగరంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. గుంటూరు ఎంపి రాయపాటి సాంబశివరావు సహకారంతో నిధులు సేకరణపై ప్రత్యేక దృష్టిపెట్టానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలోని ఉన్నతాధికారులు, కేంద్రమంత్రుల్ని కలిసి విన్నవించామని చెప్పారు.నగరంలో గత20సంవత్సరాలనుండి మంచినీరు ఎద్దడిఉందన్నారు.ఈసమస్య రెండొ పైపులైను నిర్మాణంతో తీరిందన్నారు.దీనివల్ల నగరానికి అధనంగా 15ఎంఎల్‌డి నీరు సరాఫరా జరుగుతుందన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు వెల్లడించారు. ఎన్నో ఏళ్ల నుండి నగరంలో మంచినీటి సమస్య పట్టిపీడిస్తుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు 150 కోట్ల రూపాయల నిధులతో శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు రక్షిత మంచినీరు పధాకానికి ప్రతిపాదనలు పంపామన్నారు.అలానే భూగర్భ డ్రైనేజి, వరదనీటి ప్రవాహానికి అవసరమైన కాల్వలు కూడా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో సమానంగా అభివృద్ధి చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రహదారులు, అవటర్ రింగురోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్న వివరించారు..డ్రైయిన్లు, కల్వర్టులు సైతం నిర్మిస్తున్నామని చెప్పారు. నగరంలోని 52 వార్డుల్లో బిపిఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలు...

కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలన్నీ సమర్థవంతంగా అమలుజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాజీవ్‌యువశక్తి పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన పేదవారందరికీ గృహనిర్మాణాలు కల్పిస్తున్నామని చెప్పారు. అలానే వితంతు, వికలాంగ, వృధ్యాప్య పెన్షన్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదవారందరికీ పెన్షన్లు అందుతున్నాయని గుర్తు చేశారు. అర్హులైన వారెవ్వరికైనా పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఇస్తున్న వారితో పాటు మరికొందరికి పెన్షన్లు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుండి అమలయ్యే అన్ని పథకాలు వర్తింపజేసేందుకు కృషిచేస్తామన్నారు. రాజీవ్ గృహకల్ప ద్వారా ఇప్పటికే అడవితక్కెళ్లపాడులో అర్హులైన వారందరికీ అపార్టుమెంట్లు నిర్మించి ఇచ్చామన్నారు. అలానే చౌడవరం తదితర ప్రాంతాల్లో కూడా రాజీవ్ గృహకల్ప కింద ఇళ్ల నిర్మించి ఇస్తామన్నారు. పొదుపు సంఘాల మహిళలకు నగరంలో కోట్ల రూపాయల రుణాలు ఇచ్చామన్నారు. స్వయంసహాయక బృందాల్లోని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు తోడ్పాటునందిస్తున్నామని చెప్పారు. బ్యాంకుల ద్వారా ఇచ్చేటువంటి లింకేజి రుణాలు సంఘాలకు ఇప్పించే చర్యలు చేపడుతునట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉద్యోగులకు నేరుగా జీతాలిచ్చేందుకు ప్రత్యేక జిఓలు జారీచేయడం ఎంతో హర్షనీయమన్నారు. నగర పాలక సంస్థకు ఎంతో ఆర్థికభారమైన ఉద్యోగుల జీతాలు ప్రభుత్వం ఇస్తామని ప్రకటించడం పట్ల ఉద్యోగ వర్గాల్లో ఎంతో ఆనందాన్ని నింపిందన్నారు. మొత్తంగా నగరాభివృద్ధితో పాటు ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా నగర పాలక సంస్థ పాలన ముందుకెళుతోందని పేర్కొన్నారు.

కె.స్వరూపరాణి

ప్రపంచీకరణ యుగంలో మహిళలు

ప్రపంచీకరణలో ఛాందసత్వం, మతోన్మాదం కవల శిశువుల్లాంటివి. ప్రజా ఉద్యమాలవైపు ప్రజలను సమీకృతం కానీయకుండా కులం, మతం, ఛాందసభావాలు, మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నాయి. ఈ కాలంలో నకిలీ బాబాలు, కల్తీ స్వాములు మహిళలను మోసగించి లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు కోకొల్లలు. ప్రపంచీకరణ విధానాలవల్ల కోటీశ్వరులు శత కోటీశ్వరులు కాగా, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికస్థితి మరింత దిగజారింది. పైపెచ్చు ఈ దుష్ఫలితాలకు లింగ వివక్ష కూడా తోడవటంతో మహిళల పరిస్థితి మరింత దుర్భరంగా మారింది.



'ప్రపంచీకరణ విధానాల అమలుతో దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది. కొత్త సాంకేతికత వస్తుంది. పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయి. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి' అని పాలకవర్గాలు విస్తృత ప్రచారం చేశాయి. కానీ గత రెండు దశాబ్దాలుగా సరళీకరణ విధానాల అమలు తర్వాత పేదరికం పెరిగింది. ఉపాధి రహిత అభివృద్ధి జరిగింది. శాశ్వత ఉద్యోగాల స్థానే కాంట్రాక్టు ఉద్యోగాలు పెరిగాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భారీ కోతతో పాటు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా వస్తున్న ప్రజాప్రతిఘటనను పక్కదారి పట్టించడానికి పాలకవర్గాలు మతోన్మాదం, వేర్పాటువాదం, ఛాందస భావాలను పెంచుతున్నాయి. పై ప్రభావాలు బహుముఖంగా మహిళలపై తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్నాయి.

శ్రమదోపిడీ..

1991 నుంచి ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల మూలంగా ప్రజల మధ్య స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు పెరుగుతున్నాయి. మహిళల ఆర్థికస్థితి దిగజారుతోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో మహిళగా, శ్రామిక మహిళగా, పౌరురాలిగా అనేక భారాలు పడుతున్నాయి. ప్రపంచబ్యాంకు (డబ్ల్యుబి), అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) విధించే షరతుల వల్ల ధనికులు మరింతగా లాభపడుతున్నారు. ఈ తిరోగమన విధానాల వల్ల స్త్రీ, పురుషులిద్దరూ అన్యాయానికి గురవుతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజలకిచ్చే సబ్సిడీలు ఎత్తివేయడం, దిగుమతి సుంకాలు తొలగించడం, ఎగుమతి, దిగుమతులను సరళీకరించడం వల్ల మన వ్యవసాయాన్నీ, పరిశ్రమలనూ సంక్షోభంలోకి నెడుతున్నాయి. ఈ విధానాల వల్ల నిరుద్యోగం పెరిగింది. సామాజికరంగ కేటాయింపుల్లో కోత విధించడం, అత్యవసర సేవల నుంచి ప్రభుత్వం తప్పుకోవడం వల్ల మహిళల పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి.

అసంఘటితరంగ కార్మికులు

నేడు దేశవ్యాప్తంగా మహిళలకు కనీసవేతనాలు, ఉద్యోగ భద్రత, సరైన ఉపాధి కొరవడుతున్నాయి. స్త్రీలకు ఇంటా బయటా పనిభారం పెరిగింది. ఆదాయం మాత్రం పెరగటం లేదు. అంగన్‌వాడీ, బీడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, భవన నిర్మాణం, ప్రయివేటు విద్యావైద్యం, వ్యవసాయరంగం వంటి సుమారు 150 వృత్తుల్లో మహిళా కార్మికులు పనిచేస్తున్నారు. వ్యవసాయ కార్మికులుగా నూటికి 70 మంది మహిళా కూలీలు పనిచేస్తున్నారు.

1980వ దశకంలో సంఘటితరంగంలో మహిళా ఉద్యోగుల సంఖ్య ఎనిమిది శాతం ఉంటే, నూతన ఆర్థిక విధానాలు అవలంబించిన తరువాత ఆ సంఖ్య రెండు శాతానికి పడిపోయింది. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ప్రభుత్వరంగ సంస్థల్లో నూతన ఉద్యోగ నియామకాలు లేవు. ప్రయివేటీకరణ వల్ల ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెడుతున్నారు. చివరికి పాఠశాలలు, ఆసుపత్రులు వంటి

సేవారంగాల్లో నియామకాలు నిలిచిపోయాయి. దేశంలో లక్షలాది పరిశ్రమలు మూతపడటం వల్ల మహిళా నిరుద్యోగులు పెరిగారు. 1990-91నాటికి మొత్తం మహిళా ఉద్యోగుల్లో తాత్కాలిక పనివారు 41 శాతం ఉండగా, ఆ తరువాత కాలంలో ఆ సంఖ్య 45.3 శాతానికి పెరిగింది. సంఘటితరంగంలో ఆరు శాతం ఉండగా, ఏ చట్టాల్లేని, ఉద్యోగ భద్రతలేని అసంఘటిత రంగంలో 94 శాతం మంది పనిచేస్తున్నారు. సరళీకరణ విధానాల తరువాత మహిళలకు ఉద్యోగాలు ఎక్కువగా సెజ్, ఎగుమతి ఆధారిత జోన్లలోనూ, హోటళ్లు, టూరిస్టు ఏజెన్సీల్లోనూ, బహుళజాతి కంపెనీల్లో పెరుగుతున్నాయి. వీటిలో అవివాహితులకు, అందమైన వారికి మాత్రమే ఎక్కువ అవకాశాలుంటున్నాయి. వారు రోజుకు 10 నుంచి 12 గంటలు పనిచేస్తున్నారు. వారికి యూనియన్ పెట్టుకునే అవకాశం లేదు. హక్కుల కోసం గొంతెత్తితే ఉద్యోగం పోతుంది.

గృహ కార్మికులు

బహుళజాతి సంస్థల్లో పనిని ముక్కలుగా విభజించి, పీసురేటు పద్ధతిలో గృహ కార్మికులుగా మహిళల చేత చేయిస్తున్నారు. గతంలో పరిశ్రమ కేంద్రంగా జరిగిన ఉత్పత్తి నేడు కార్మికురాలి ఇంటికి మారింది. మిషన్ కుట్టడం, బీడీలు చుట్టడం, అగరవత్తులు, విస్తరాకులు, గాజులు, లేసుల అల్లిక, పూసల దండలు, అద్దకం, పచ్చళ్లు, ఎలక్ట్రికల్ వస్తువులు అసెంబ్లింగ్ చేయడం వంటి అనేక రకాల పనులకు ముడిసరుకు తెచ్చుకుని ఇంటివద్దనే తయారుచేయడం పెరిగింది. ఈ పనులు చేసే మహిళలకు రోజువారీ కూలి రూ. 20 నుంచి రూ. 50 మాత్రమే ఇస్తున్నారు. యజమానుల, మధ్య దళారుల దోపిడీకి మహిళలు గురవుతున్నారు. దీనికి సమాజంలో పాతుకుపోయిన లింగ వివక్ష తోడుకావడంతో మహిళలు మరింత శ్రమదోపిడీకి గురవుతున్నారు. గతంలో వున్న రాత్రిషిఫ్టు నిషేధాన్ని ఎత్తివేసిన ప్రభుత్వం ఆ సమయంలో పనిచేసే మహిళలకు భద్రత కల్పించడం లేదు.

ప్రభుత్వ మాతా శిశుసంక్షేమ పథకాలను అమలుచేసేందుకు అంగన్‌వాడీ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. దేశవ్యాప్తంగా 12 లక్షల మంది అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు. వీరితోపాటు ఆశ, ఐటిడిఏ, మధ్యాహ్న భోజనం, ఐకెపి వంటి ప్రభుత్వ ప్రాజెక్టుల్లో లక్షలాది మంది మహిళలు పనిచేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో అమలుచేస్తున్న వీరికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపులేదు. గౌరవ వేతనం పేరుతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు.

వలసలు

గ్రామీణ ఆర్థికవ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల ఫలితంగా గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గాయి. సరళీకరణ విధానాలు వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాయి. వాణిజ్యపంటల ఉత్పత్తి పెరిగింది. ఫలితంగా పనిదినాలు తగ్గి వలసలు పెరిగాయి. పట్టణాలకు వలసపోతున్న మహిళల్లో అధికశాతం నిరక్షరాస్యులు కావడం వల్ల ఎక్కువమంది ఇంటి పనివారుగా మారుతున్నారు. వీరు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. అక్రమరవాణా, పేదరికం కారణంగా మహిళలు, యువతులు వలసలు పోవడం సర్వసాధారణమైపోయింది. ఈ వలసలు ఉపాధి, ఉద్యోగం లేదా వ్యభిచార కూపాల్లో సమిధలుగా మారుతున్నారు.

అక్రమరవాణా

వలసల పేరిట మహిళల అక్రమరవాణా దేశంలో వివిధ రాష్ట్రాల మధ్యనేగాక, ఖండాంతరాలకు మారింది. అక్రమ రవాణా సాగేది శ్రమ, శారీరక దోపిడీల కోసమే. సమాజంలో మహిళలను సెక్స్‌కు ప్రతీకగా, ఒక సరుకుగా మార్చివేసిన పర్యవసానాలలో మహిళల అక్రమరవాణా ఒకటి. ఈ దుర్మార్గమైన పెట్టుబడిదారీవ్యవస్థ మహిళలను నిండా బతికి బట్టకట్టడానికి వీల్లేని పరిస్థితుల్లోకి నెట్టివేస్తోంది. వలసలు పోయిన మహిళలకు ఈ పరిస్థితి చాలా దుర్భరంగా మారుతోంది. ప్రపంచీకరణకు మద్దతు తెలిపేవారు మాత్రం 'దేశాల మధ్య సరిహద్దులు చెరిగిపోయి, ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయింది. బతకడం కోసం ఎక్కడికైనా వెళ్లొచ్చు' అని చెబుతున్నారు. దేశంలో 20 లక్షల మంది మహిళలు బతుకు తెరువు కోసం వ్యభిచార వృత్తిలోకి నెట్టబడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 5.5 లక్షల మంది ఈ రొంపిలో కూరుకుపోయారు. హెచ్ఐవి బారిన పడ్డారు. పడుతున్నారు. వేల కోట్ల రూపాయల సెక్స్ వ్యాపారం జరుగుతోంది. ఈ సెక్స్ రాకెట్లలో అనేకమంది ప్రముఖుల హస్తమున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ వృత్తిలోకి నెట్టబడే వారిలో 18 సంవత్సరాలలోపు బాలికలు 40 శాతం మంది ఉన్నారు.

అద్దె గర్భాలు (సరోక్రసీ)

సంతానంలేని వారికి గర్భాన్ని అద్దెకిచ్చే వ్యాపారం మన దేశంలో విస్తరిస్తోంది. పేదరికంతో బిడ్డని నవమాసాలు మోసి, కనిచ్చేందుకు గర్భాన్ని అద్దెకివ్వడానికి సిద్ధమవుతున్నారు. మనదేశంలో తక్కువఖర్చుతో బిడ్డను కనివ్వడానికి సిద్ధపడటంతో ఇతర దేశాల నుండి పెద్దసంఖ్యలో వస్తున్నారు. ఇలాంటి వారి కోసం దళారీ వ్యవస్థ ఏర్పడింది. ఇందులో సుమారు 2000 కోట్లరూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇది దళారీలకు లాభసాటి వ్యాపారంగా మారింది. ప్రభుత్వం కూడా సరోక్రసీపై విధివిధానాలు రూపొందించే యోచన చేస్తోంది. ప్రపంచీకరణ విధానాల దుష్ఫలితాలు చివరకు మానవీయతను మంటగలిపి, డబ్బు కోసం బిడ్డల్ని కనిచ్చే దుస్థితికి నెట్టబడింది.

అందని ఆరోగ్యం

పేదరికం, ఆకలి కారణంగా మెజారిటీ ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. సరైన పోషకాహారం లేకపోవడం వల్ల నూటికి 80 శాతం మహిళలు రక్తహీనతతోనూ, పుట్టేబిడ్డలు 45 శాతం బరువు తక్కువతోనూ పుడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల మహిళలు ఆరోగ్యానికి పెట్టే ఖర్చులో 83 శాతం స్వతంత్రంగానే ఖర్చు పెట్టాల్సి వస్తోంది. మొత్తం సంవత్సరాదాయంలో సగానికి పైగా ఆరోగ్యం మీద ఖర్చు పెడుతున్నారు. 40 శాతం ప్రజలు వైద్యం కోసం అప్పులు చేస్తున్నారు. మానవాభివృద్ధి సూచిక భారతదేశంలో 134వ స్థానానికి పడిపోయింది. ప్రతి 1000 మందిలో 62 శిశు మరణాలు సంభవిస్తున్నాయి. ప్రతి సంవత్సరము 1.3 లక్షల మంది సరైన వైద్య సదుపాయాలు, సరైన పోషకాహారం లేకపోవడంవల్ల భారతీయ మహిళలు ప్రసూతి సమయంలో మరణిస్తున్నారు.

విద్యలో వెనుకబాటు

ప్రాథమిక విద్యను తప్పనిసరి చేస్తూ చట్టాలు చేసినా వనరులు లేకపోవడంతో ఫలితాలు రావడం లేదు. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయి. మన రాష్ట్రంలో మహిళల అక్షరాస్యత 54.15 మాత్రమే. 2004 ఆర్థిక సర్వే లెక్కల ప్రకారం 100 మంది బాలికలు ప్రాథమిక పాఠశాలల్లో చేరగా వారిలో 36 మంది ప్రాథమికోన్నత పాఠశాలలకెళ్లేసరికి చదువు మానేస్తున్నారు.

మార్కెట్టు సరుకుగా...

ప్రపంచీకరణ స్త్రీ శరీరాన్ని మార్కెట్లో అమ్మే సరుకుగా మార్చేసింది. తమ లాభాల పెంపుకు ఆమె మెదడు, ఆలోచనలు, శరీరం అన్నీ తమ సొంతం అని మార్కెట్‌శక్తులు భావిస్తున్నాయి. సబ్బుల నుండి కారుల వరకూ ప్రతి వస్తువుకూ మహిళల శరీరాన్ని ప్రకటనల కోసం వినియోగిస్తున్నారు. టీవీ, సినిమాల్లో స్త్రీని వలువలు విప్పి, అసభ్యంగా చిత్రీకరిస్తున్నారు. వ్యాపార సంబంధాలు తప్ప నైతిక విలువలకు తిలోదకాలు వదిలారు. విదేశీ విషసంస్కృతి విచ్చలవిడిగా దిగుమతవుతోంది. పబ్బులు, ఇంటర్‌నెట్‌లు, ఛాటింగ్ సెంటర్లు, బ్లూఫిల్మ్‌లు, బార్లు పెరిగాయి.

బహుళజాతి సంస్థల కాస్మోటిక్స్ అమ్మి, లాభాలనార్జించేందుకు అందంపట్ల మోజును పెంచేందుకు విశ్వసుందరి పోటీలు నిర్వహిస్తున్నారు. చివరకు ఈ సంస్కృతి గ్రామస్థాయికి కూడా చేరింది. 1990లో 2,311కోట్లు వున్న కాస్మోటిక్స్ అమ్మకాలు 20 వేల కోట్లకు పెరిగాయి. వినిమయతత్వం, వస్తు వ్యామోహాన్ని మీడియా పెంచి పోషిస్తూ బహుళజాతి కంపెనీల అమ్మకాలకు తోడ్పడుతోంది. దీని వలన వరకట్న వేధింపులు, వరకట్న మరణాలు పెరిగాయి. స్త్రీలపై హింస పెరిగింది.

మూఢ నమ్మకాలు

ప్రపంచీకరణలో ఛాందసత్వం, మతోన్మాదం కవల శిశువుల్లాంటివి ప్రజా ఉద్యమాలవైపు ప్రజలను సమీకృతం కానీయకుండా కులం, మతం, ఛాందసభావాలు, మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నాయి. ఈ కాలంలో నకిలీ బాబాలు, కల్తీ స్వాములు మహిళలను మోసగించి లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు కోకొల్లలు. ప్రపంచీకరణ విధానాలవల్ల కోటీశ్వరులు శత కోటీశ్వరులు కాగా, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికస్థితి దిగజారింది. పైపెచ్చు ఈ దుష్ఫలితాలతో పాటు లింగ వివక్ష తోడవటంతో మహిళలు మరింత కడగండ్ల పాలవుతున్నారు.

ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన, పోరాటాలు పెరుగుతున్నాయి. మహిళలు తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకునేందుకు ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాల్లో భాగస్వాములు కావాల్సి ఉంది.

(రచయిత ఐద్వా రాష్ట్ర కార్యదర్శి)

ప్రజాశక్తి 30 వసంతాల ప్రత్యేక సంచిక

పిన్నమనేని మురళీకృష్ణ

రాజకీయ రాబందుల కల్పవృక్షాలు

ఇందిరమ్మ ఇళ్లు

ఇల్లు కట్టుకోవడమనేది పేదల జీవన స్వప్నం. వారి స్వప్నం తీరుతుందో లేదోగానీ వారి పేదరికం, అమాయకత్వం రాజకీయ రాబందులకు కల్పతరువైంది. అధికారపార్టీ నేతలు అందినకాడికి దండుకున్నారు. పేదల పేరు చెప్పి కాకిలెక్కలు చూపి నిధులు బొక్కేసినవారు కొందరైతే, వారి అనుయాయులకు ఇబ్బడిముబ్బడిగా ఇళ్లు కేటాయించినవారు మరి కొందరు. ఇల్లే కట్టిస్తామంటే ప్రజాసంఘాల వారు స్థలమడుగుతారేంటంటూ ఎద్దేవా చేసిన కీ॥శే॥ వై.ఎస్. బతికుంటే నేడు పేదలు పడే అగచాట్లు చూసేవారేమో! ఈ పథకం వల్ల మంజూరైన నిధులు సరిపోక పేదలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, అప్పులపాలయ్యారు. ఇక అదనపు గ్రాంటు నీటిమీద రాతలుగానే మిగిలిపోయింది.



ఇందిరమ్మ ఇళ్లు....అక్రమాల లోగిళ్లు

నిరుపేదలకు నివేశన స్థలాలివ్వాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నప్పుడు, తాము ఇళ్లే కట్టిస్తుంటే వీళ్లు (ప్రజాసంఘాల వాళ్లు) ఇళ్లస్థలాలడుగుతారేంటని నాటి ముఖ్యమంత్రి వైఎస్ ఎద్దేవా చేసేవారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అవినీతిమయం కావడం, పేదలకు దక్కాల్సిన ఇళ్లు పెద్దలు దక్కించుకోవడం, ఇళ్లు కట్టుకోడానికి ఆర్థిక ఆధారం లేక, అప్పుల పాలై, 'అన్నమో రామచంద్రా' అంటూ ఊళ్లొదిలిపోయిన కఠోర వాస్తవాన్ని వైఎస్ బతికుంటే చూసేవారేమో. వాస్తవంగా అర్హులకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇళ్లు 30 శాతం వరకూ అధికారపార్టీ నేతల అండదండలున్న అనర్హులే ఎగరేసుకుపోయారు. మరో 20 శాతం ఇళ్లు స్థిర, చరాస్తులున్నవాళ్లు కొట్టేశారు. మిగిలిన 50 శాతంలో 25 శాతం దిగువ మధ్యతరగతివారు. మరో 25 శాతం పేదలు ఇళ్లు కట్టుకోవడానికి ముందుకొచ్చారు. అయితే జరిగిందేమిటి? అనర్హులు, స్థిరాస్తులున్నవాళ్లు ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకోగా, దిగువ మధ్యతరగతివారు కొద్దిమేరకే కట్టుకోగలిగారు. ఇంతమందిలో ఇళ్లు అతితక్కువగా కట్టుకున్నవాళ్లు పేదవాళ్లే. వారి పేదరికం, అమాయకత్వం ఆసరాగా చేసిన అవినీతి, రాజకీయ రాబందుల (పాలకుల) పాలిట కల్పవృక్షంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక సర్వేల్లో వెలుగు చూసిన వాస్తవాలివి!

మోసాలు మచ్చుకు కొన్ని..

శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా పరిషత్ ఛైర్మన్ సొంత మండలం. 10 వేల ఇళ్లు మంజూరయ్యాయి. ఆన్‌లైన్‌లో 4,155 ఇళ్లు పూర్తయినట్లుగా ఉంది. వెయ్యి ఇళ్లకు సంబంధించి చెల్లించినట్లు చెప్పబడే బిల్లుల నగదుకానీ, సిమెంట్‌గానీ లబ్దిదారులకు అందనేలేదు. ఇక్కడే కోటి రూపాయల అవినీతి బయటపడింది. ఆనాడు శ్రీకాకుళం జిల్లాలో శ్రీకారం చుట్టిన ఉద్యమం ఇప్పుడు రాష్ట్రమంతా విస్తరించింది. అనంతపురం జిల్లా గుంతకల్లు 9వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ 113 మంది పేదల పేరుతో రూ.21.31 లక్షల నగదు, మెటీరియల్‌కు సంబంధించిన రూ.3.92 లక్షలు స్వాహా చేశారు. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలంలోని 16 గ్రామాల్లో మొత్తం రూ.20 లక్షల అవినీతికి పాల్పడ్డారు. ఖమ్మం జిల్లా ఇల్లెందులో 21 ఇంక్లెయిన్‌లో స్థానిక కౌన్సిలర్ 31 మంది ఎస్‌టిల పేరుతో రూ 4,19,805 కాజేశారు. అశ్వారావుపేట మండలం అనుపాక గ్రామంలో 400 మంది లబ్దిదారులకు తెలియకుండానే ఉపాధి హామీ కింద పునాదికి కేటాయించిన రూ.12.80 లక్షలు (ఇంటికి రూ.3200 చొప్పున) డ్రా చేశారు. కరీంనగర్ 4వ వార్డులో పేదల పేరుతో రూ.1.35 లక్షలు, 900

సిమెంట్ బస్తాలు మాయం చేశారు. నిజామాబాద్‌లో ఎస్.లలిత వితంతు పింఛనుకు దరఖాస్తు చేయగా వేరే ఫొటో పెట్టి ఇంటి బిల్లు కింద రూ.39,700 ఎత్తేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రతిస్టేజి బిల్లుకూ లంచం ఇస్తేనే డబ్బు లబ్దిదారులకు ముట్టింది. లబ్దిదారుడికి ఇచ్చిన రూ.29,850లలో వెయ్యి నుండి ఐదువేల వరకు లంచాలే గుంజారు. చాలాచోట్ల లబ్దిదారుల అకౌంట్ పుస్తకాలు సర్పంచ్, ఎంపిటిసి లేదా పైరవీకార్ల ఇళ్ల వద్ద ఉన్నాయి. కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు ప్రవేశించి, ఇంటి నిర్మాణం పూర్తిచేయకుండా బిల్లులు చేసుకుని లబ్దిదారుల నెత్తిన శఠగోపం పెట్టారు.

సంక్షోభంలో పేదలు

మహాయజ్ఞంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలను మహా సంక్షోభంలోకి నెట్టింది. పథకం ప్రారంభించి ఐదేళ్లయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం 80 లక్షల ఇళ్లను లక్ష్యంగా ప్రకటించింది. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో 61,61,433 ఇళ్లు ప్రారంభించినట్లు ఉంది. అయితే ఇప్పటికి 31,44,554 (51.41శాతం) ఇళు మాత్రమే పూర్తయ్యాయి. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవి 14,83,983 (24.26 శాతం). ఇంకా నిర్మాణమే ప్రారంభించనివి 14,87,896 (24.33శాతం). రాష్ట్ర ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్లే ఇంకా సగం ఇళ్లు పూర్తికాలేదు. సాధారణంగా పునాది వేసిన తర్వాత ఏడాదిలోగా ఇంటి నిర్మాణం పూర్తిచేయాలి. ఇది మధ్యలో విరమించుకునే ప్రక్రియ కాదు. ఓట్లు దండుకునే పథకాలు పెట్టడంలో ఆరితేరిన కాంగ్రెస్ ఎన్నికలముందు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో పక్కా గృహాల నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించింది. ఎన్నికల తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో రూ.1800 కోట్లు మాత్రమే విదిలించింది. దీనివల్ల అప్పటికే ఇళ్లు ప్రారంభించి, వివిధ దశల వరకూ నిర్మాణాలు చేపట్టిన వారికి బిల్లులు రాక, చెల్లింపులు నిలిచిపోయాయి. ఫలితంగా ఏ ఊళ్లో చూసినా మొండిగోడలే దర్శనమిస్తున్నాయి. ఈ స్థితిలో ప్రజాసంఘాలు రాష్ట్రవ్యాప్తంగా మండలాలు, గ్రామాల్లో సర్వేలు చేసి వాస్తవ పరిస్థితిని కళ్లకుకడుతూ, వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి లేఖలు రాశాయి. ఒక్క లేఖకు కూడా ముఖ్యమంత్రి దగ్గర్నుంచి సమాధానం రాలేదు. సర్వేల్లో ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన ప్రజలు వెతలు, అవినీతి, అక్రమాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. కనుకనే రాష్ట్రవ్యాప్తంగా ఏ మండలంలో ఉద్యమం చేపట్టినా ప్రజల నుంచి అపూర్వ స్పందన వ్యక్తమవుతోంది. 'ఇందు గలదు అందు లేదని సందేహము వలదు, ఎందెందు చూసినా అందందే కలదు అవినీతి' అన్న చందాన అవినీతి జరగని ప్రాంతంగానీ, ఇల్లుగానీ లేదంటే అతిశయోక్తి కాదు. పాలక పార్టీ నేతలు, సర్పంచులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు ఈ అవినీతి అక్రమాలకు కేంద్ర బిందువులుగా ఉన్నారు. వీరిని రక్షించుకోవడానికి కొన్నిచోట్ల మంత్రులు కూడా పడరాని పాట్లు పడుతున్నారంటే ఇందులో వారి పాత్రనూ వేలెత్తి చూపుతోంది.

పునాదులతో ఆగిన ఇందిరమ్మ ఇళ్లు



తేలిన అవినీతి 1300 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం 2009లో అవకతవకలపై థర్డ్‌పార్టీతో (ప్రభుత్వానికి చెందిన వేరే శాఖలకు చెందిన అధికారులతో) సర్వే చేయించింది. వీరు 22 జిల్లాల్లోని 606 మండలాలకు చెందిన 1620 గ్రామాల్లో 4,96,386 ఇళ్లను సర్వే చేశారు. 2.66 శాతం ఇళ్లలో అవినీతి జరిగిందనీ, దీని విలువ రూ.273 కోట్లనీ వారు నిర్ధారించారు. ప్రజాసంఘాలు చేసిన సర్వే నివేదిక ఆధారంగా పరిశీలిస్తే రాష్ట్రం మొత్తం ఇళ్ల నిర్మాణంలో 12 శాతం అవినీతి జరిగినట్లు తేలింది. దాని విలువ రూ.1300 కోట్లు. మొదట్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పాలకపక్ష అనుయాయులు అవినీతిమయం చేస్తున్నారనీ, దీని ప్రక్షాళనకు 'అంబుడ్స్‌మన్' వ్యవస్థను ఏర్పరిచి పారదర్శకతతో నడపాలని సిపిఎం అనేకసార్లు ప్రభుత్వాన్ని కోరింది. అయినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు. అవకతవకలపై 2007లో ప్రభుత్వానికి వెయ్యి లేఖలు రాయగా వాటిని చెత్త బుట్టలో వేసింది. ప్రజా నిరసన వెల్లువెత్తిన చోటే గృహ నిర్మాణ శాఖాధికారులపై చర్యలు తీసుకున్నారు. అంతేతప్ప, పాలకపార్టీ ప్రజాప్రతినిధులు, వారి అనుయాయులు, సర్పంచులు, పెత్తందార్లు, పైరవీకార్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. జలయజ్ఞం గుత్తేదారుల, బడా కంపెనీల బొక్కసాలు నింపగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకుల జేబులు నింపింది.

విస్తీర్ణం, వ్యయం నిర్ణయంలోనే అసమగ్రత

154 చదరపు అడుగుల విస్తీర్ణంలో పక్కాగృహం నిర్మించాలన్న నిర్ణయమే అసమగ్రం. భార్య-భర్త, ఇద్దరు పిల్లలు, ఆధారపడిన పెద్ద కలిపి సాధారణ కుటుంబంగా వ్యవహరిస్తున్నారు. సహజంగా పేదలు వ్యవసాయ కార్మికులుగానో, పేద రైతులుగానో, వృత్తిదారులుగానో ఉంటారు. ఇల్లు నిర్మించడమన్నది పేదలకు ఓ జీవనస్వప్నం. ఇళ్లల్లో ధాన్యం నిల్వ చేసుకోవాల్సి ఉంటుంది. గొర్రెలు, మేకలు, కోళ్లు, వృత్తి సామగ్రిని భద్రం చేసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి అవసరాల రీత్యా నిర్ణయించిన కొలతలకు మించి, ఇంటి విస్తీర్ణం పెంచుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ కొలతల ప్రకారమే ఇల్లు కట్టినవారు నూటికి ఒక్కరైనా లేరంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం నిర్మించిన ఇళ్లను పరిశీలిస్తే 350 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించిన వారు 60 శాతం వరకూ ఉన్నారు. అందువల్లే ఇంటి నిర్మాణానికి రూ.80 వేల నుండి రూ.లక్ష వరకూ కనీసంగా ఖర్చు చేస్తున్నారు. ఇల్లు నిర్మించుకునేవారికి గ్రామాల్లో మరుగుదొడ్డి లేకుండా రూ.31,200 కేటాయిస్తున్నారు. ఇందులో శాఖాపరమైన ఖర్చు కింద రూ.1350 పోగా, నికరంగా అందేది రూ.29,850 మాత్రమే. సిమెంటు, ఇటుకలు, ఇసుక, ఇనుము ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అలాగే తాపీమేస్త్రీ, ఇతర కూలీల మజూరీలు కూడా పెరిగాయి. గతంలో వెయ్యి ఇటుకల ధర రూ.1500 ఉండగా నేడు రూ. మూడు వేలయ్యింది. ట్రాక్టర్ ఇసుక రూ.450 నుండి రూ.1500కు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం అర్బన్ ప్రాంతాల్లో ఇంటికి రూ.80 వేల చొప్పున ఇస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బును తన ఖజానాలో వేసుకొని ఇంటికి రూ.40 వేలు మాత్రమే కేటాయిస్తోంది.

కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఈ వాస్తవాలను గమనించి, పక్కా ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయలు మంజూరు చేయడానికి నిర్ణయించింది.

ఆస్తులమ్మి నిర్మాణం..

మన రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల అంచనాలను పెంచుతోంది. ఎమ్మెల్యే, ఎంపీల జీతాలు పెంచుతోంది తప్ప, ఇంటి యూనిట్ నిర్మాణ వ్యయం పెంచడం లేదు. ఇల్లు కట్టినవారు కూడా ఆనందంతో లేరు. అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అనంతపురం జిల్లా కూడేరులో ఎర్రమ్మ భర్త సుంకన్న (వీరిది దళిత కుటుంబం) 30 మేకలు అమ్మి ఇల్లు కట్టాడు. రంగారెడ్డి జిల్లా పూడేరులో ఒకరు ఇంటి కోసం చేసిన మైక్రోఫైనాన్స్ అప్పులు చెల్లించలేక ఏకంగా ఇల్లే అమ్మాడు. మహబూబ్‌నగర్ జిల్లా పులిచర్లలో కాడెద్దులు, చింతకుంటలో పాడిపశువులు, గొర్రెలు అమ్మగా, వరంగల్‌జిల్లా కమ్మరిగూడెంలో 15 మంది ఎస్‌సిలు భూములు అమ్ముకున్నారు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలంలో గిరిజనులు తమ జీడితోటలను తాకట్టు పెట్టారు. పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెంలో శీలం వెంకటదుర్గమ్మ 50 సెంట్ల భూమి అమ్మి, ఇల్లు పూర్తిచేసింది. పక్కా ఇల్లు కట్టి అప్పుల పాలై, వాటిని తీర్చడానికి వలసలకు వెళుతున్నారు. వీటిని గమనించి తక్షణమే ఇంటి యూనిట్ల వ్యయం పెంచాలి.

అనువుగానిచోట స్థలాలు.. లబ్దిదారులకు కడగండ్లు

గతంలో ఇళ్లస్థలాల కోసం ప్రతి ఏటా గ్రాంటు కేటాయించేవారు. ఇందిరమ్మ

స్వాతంత్ర్య దినోత్సవం
శుభాకాంక్షలు...

మీ భద్రత కోసం... మీ సురక్షిత జీవనం కోసం....

మద్యం సేవించి వాహనము నడుపుట,
అతి ప్రమాదము, నేరం, 6 నెలలు జైలు శిక్ష

ప్రయాణిస్తున్నపుడు తప్పకుండా పాటించవలసినవి

★ డ్రైవర్ సక్రమమైన లైసెన్స్ కలిగి ఉండుట
★ సురక్షితమైన డ్రైవింగ్ ★ డ్రైవర్ మద్యపానం సేవించకుండా ఉండటం.
★ వాహనాలపై అధికలోడు ఉండకుండా చూడటం.
★ విధిగా హెల్మెట్ ధరిండం ★ కారునడిపేటప్పుడు సీటుబెల్టు ధరిచడం
★ వామన నడిపేటప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించకుండా ఉండటం
★ కాలుష్యరహిత వాహన వినియోగం

మద్యంసేవించి వాహనం నడిపే వ్యక్తి పట్టుబడితే ఇప్పడు ఫైన్ కట్టించుకునే సౌకర్యము లేదు. నేరుగా అతనికి సెక్షన్ 185 కింద మోటరు వాహన చట్టప్రకారం కోర్టులో హాజరుపరుస్తారు. 6 నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.

రోడ్డు నియమాలను పాటించి వాహనాలు నడపండి!
ప్రమాదాలు నివారించండి !!

కె. బుజ్జి
మోటారు వాహనముల తనిఖీ అధికారి, తెనాలి



ప్రజాశక్తి
30వ వార్షికోత్సవం
సందర్భంగా
శుభాకాంక్షలతో...

శ్రీమతి మున్నంగి శివకుమారి
ఎంపిపి, ఫిరంగిపురం

శ్రీ మున్నంగి సుధాకరరెడ్డి
రాష్ట్రయువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి
ఫిరంగిపురం

ఓం శ్రీ మహాత్మాగాంధినే నమః

శ్రీ మహాత్మా సేవా శాంతి ఆశ్రమం
ట్రస్ట్ రి.నెం. 1/2005
డొ.నెం. 22-8-16, కొల్లావారి వీధి, గాంధీచౌక్, తెనాలి.

మహాత్మాగాంధీజీ స్ఫూర్తితో
నిరాదరణకు గురైన 30 మంది
వృద్ధులకు ఉచిత భోజనం, వసతి,
ప్రాధమిక వైద్య సేవలందించుట జరుగుచున్నది.

ఆశ్రమ స్థాపన : **ది. 2-1-2004**
ప్రారంభకులు : స్వాతంత్ర్య సమర యోధుడు
కన్నెగంటి వెంకట్రావుగారు

"గాంధి హృదయధారి"
వజ్రాల రామలింగాచారి, ఎం.కాం
వ్యవస్థాపక అధ్యక్షులు, తెనాలి.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ రామకృష్ణ టింబర్ అండ్ ప్లైవుడ్స్
(హోలసేల్ & రిటైల్ డీలర్స్)
డోర్ నెం : 11-1-17, చెంచుపేట, తెనాలి - 522202, ఎ.పి
ఫోన్ : 9966536629

బర్మా, బస్తర్, బలార్ష టేక్ వుడ్
రోజ్ వుడ్, యాగిసా, మద్ది, సాల్

ప్రొప్రయిటర్
కోగంటి రామారావు

ఇళ్ల పథకం వచ్చిన తర్వాత మంజూరైన వారికి స్థలం చూపించే బాధ్యత ప్రభుత్వానిదేనని ప్రకటించారు. పథకం ప్రారంభించి ఐదేళ్లయినా మంజూరైన వారికి స్థలాలు చూపడంలో ప్రభుత్వం విఫలమైంది. అనంతపురం ఒకటో డివిజన్ వారికి పది కిలోమీటర్ల దూరంలో అనువుగానిచోట స్థలాలు చూపింది. అక్కడకు వెళ్లడానికి దగ్గరదారిలో ఉన్న కాలువపై వంతెన కట్టాలని కోరినా పట్టించుకోలేదు. కురుకుంటలో 372 మందికి పట్టాలిచ్చారు. ఓ రైతు కోర్టుకెళ్లడంతో పట్టాలు రద్దయ్యాయి. రంగారెడ్డి జిల్లా నాగన్‌పల్లిలో 132 మందికి పట్టాలిచ్చి 2009లో మరలా వెనక్కి తీసుకున్నారు. ప్రజల సౌకర్యాన్ని గమనించకుండా ఏదో ఒకచోట పట్టాలిచ్చి, చేతులు దులుపుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసింది. కొన్నిచోట్ల పల్లపు ప్రాంతాల్లో స్థలాలకు పట్టాలిచ్చారు. అక్కడ మెరక పోసుకోవడానికే సుమారు రూ.10 వేలు ఖర్చవుతుంది. కడపలో గృహ నిర్మాణశాఖ వారు 206 ఇళ్లు కట్టించారు. 80 మంది మాత్రమే ఇళ్లల్లో చేరారు. అ ఇళ్లకు ప్లాస్టింగు, ఫ్లోరింగు చేయలేదు. తలుపులు, కిటికీలు లేనేలేవు, మరుగుదొడ్ల సౌకర్యమే లేదు. ఇళ్లు కట్టుకునేవారికి సిమెంటు, ఇనుము ఇస్తామనే ప్రకటనలతో ఊరించారు. తీరా కట్టుకోవడం మొదలుపెట్టాక వాటిని ఇవ్వనేలేదు. ఇంటికి ఇస్తానన్న 50 బస్తాల సిమెంట్‌లో కూడా 10 నుంచి 20 బస్తాలు మాత్రమే ఇచ్చారు. మిగతా సిమెంటుకు బస్తాకు రూ.150 ధర కట్టి ఇచ్చారు. లబ్దిదారులు బయటి మార్కెట్లో రూ.200 నుంచి రూ.250 ధరతో కొనుక్కోవాల్సి వచ్చింది.

అవసరానికి అందని అదనపు గ్రాంటు

ఎస్‌సి, ఎస్‌టిలకు అదనంగా రూ.20 వేల చొప్పున గ్రాంటుగా ఇస్తామనీ, బిసి, ఓబిసిలకు బ్రిడ్జి లోన్లు ఇస్తామనీ ఆర్భాటపు ప్రకటనలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు మండలం పోణంగిలో 113 మంది ఎస్‌సి, ఎస్‌టిలకు అదనంగా ఇస్తామన్న రూ.20 వేల చొప్పున చెల్లించనే లేదు. 85 శాతం గిరిజనులున్న సీతంపేట మండలంలో 20 వేల చొప్పున గ్రాంటు ఇవ్వకపోవడంతో 67 శాతం ఇళ్లు ఇంకా వివిధ నిర్మాణ దశల్లోనే ఆగిపోయాయి. బ్రిడ్జిలోన్లు బ్యాంకువారి దయాదాక్షిణ్యాలను బట్టే తప్ప ప్రభుత్వ జోక్యంగానీ, పాత్రగానీ ఉండటం లేదు. ఇలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అస్తవ్యస్త పథకంగా మార్చేసింది. అవినీతికి ఆలవాలం చేసింది. దూరదృష్టి కొరవడి ప్రజలను కడగండ్ల పాల్జేసింది. ప్రారంభించిన ఇళ్లను వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి. పెండింగు బిల్లులు వెంటనే చెల్లించాలి. నిర్మాణ వ్యయం పెంచాలి. మౌలిక వసతులు కల్పించాలి. వీటిని సాధించుకోవడానికి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలి.

(రచయిత ఆం.ప్ర.వ్య.కా.స. రాష్ట్ర కార్యదర్శి)

ఇళ్ల వినియోగ వర్గీకరణ పట్టిక - 2001 (జిల్లాల వారీగా)

వ.నెం.	జిల్లా	తిరిగిన ఇళ్లు మొత్తం	ఖాళీగా వున్న ఇళ్లు మొత్తం	నివాసం వున్న ఇళ్లు మొత్తం	నివాసాలు	నివాసం ఇతర ప్రయోజనాలకు ఉపయోగించేవి	దుకాణాలు కార్యాలయాలు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	శ్రీకాకుళం	7,35,393	72,059	6,63,334	5,66,523	15,860	16,391
2.	విజయనగరం	6,15,914	45,123	5,70,791	4,95,056	11,666	16,206
3.	విశాఖపట్నం	10,13,717	56,354	9,57,363	8,32,941	12,422	32,373
4.	తూర్పు గోదావరి	13,05,984	48,859	12,57,125	10,99,319	27,486	36,569
5.	పశ్చిమ గోదావరి	10,41,120	37,384	10,03,736	8,64,656	15,188	30,933
6.	కృష్ణా	11,54,847	39,490	11,15,357	9,19,153	19,609	43,298
7.	గుంటూరు	12,63,640	57,424	12,06,216	10,16,255	19,546	37,801
8.	ప్రకాశం	9,07,076	70,621	8,36,455	6,80,588	18,780	21,749
9.	నెల్లూరు	7,75,182	47,820	7,27,362	6,13,955	17,403	27,779
10.	చిత్తూరు	10,55,020	83,100	9,71,920	8,14,787	19,059	36,687
11.	కడప	7,15,928	56,423	6,59,505	5,52,142	21,492	17,263
12.	అనంతపురం	9,70,320	80,038	8,90,282	7,34,949	37,674	23,870
13.	కర్నూలు	8,54,658	74,112	7,80,546	6,53,690	30,179	22,845
14.	మహబూబ్‌నగర్	8,28,185	50,983	7,77,202	6,89,947	21,205	19,493
15.	రంగారెడ్డి	8,36,168	51,750	7,84,418	6,83,022	16,727	31,688
16.	హైదరాబాద్	8,06,667	40,080	7,66,587	6,30,035	13,468	88,705
17.	మెదక్	6,17,725	36,742	5,80,983	4,98,703	16,050	17,810
18.	నిజామాబాద్	5,84,414	41,820	5,42,594	4,55,054	9,122	16,321
19.	ఆదిలాబాద్	6,52,731	31,285	6,21,446	4,96,968	9,130	17,093
20.	కరీంనగర్	9,33,380	53,040	8,80,340	7,66,962	18,794	24,709
21.	వరంగల్	8,28,374	38,599	7,89,775	6,88,552	18,180	16,122
22.	ఖమ్మం	6,85,308	22,752	6,62,556	5,60,679	11,248	14,905
23.	నల్గొండ	8,28,593	37,058	7,91,535	6,85,038	26,610	19,906
	ఆంధ్రప్రదేశ్	2,00,10,344	11,72,916	1,88,37,428	1,59,98,974	4,26,898	6,30,516

ప్రజాశక్తి
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

బి. మీనాక్షి

హెచ్.డబ్ల్యు.ఓ., ఎస్.సి. బాలికల హాస్టల్, వేమూరు

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవం
సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...

వాకా రామగోపాల్ గౌడ్ గుంటూరుజిల్లా ఉపాధ్యక్షులు
రేఖా సుధాకర్‌రావు, గుంటూరుజిల్లా కార్యదర్శి
చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, కార్యదర్శి

మంగళగిరి పట్టణ గౌడ సంక్షేమ సంఘం

పలగాని కోటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు
గోరా రంగారావు, ఉపాధ్యక్షులు
పరసా రంగనాథ్, కార్యదర్శి
యెనుమల మాధవరావు, కార్యదర్శి
తాతా కోటయ్య, ఎగ్జిక్యూటివ్ చైర్మన్
తాతా సాంబశివరావు, న్యాయవాది
కోసూరి చంద్రశేఖర్, న్యాయవాది
కంచర్ల కాశయ్య, గీత పనివారల సంఘం నాయకులు
వాకా ముత్యాలు, మాజీ ఎస్ఎల్ఎన్ఎస్ ట్రస్ట్ సభ్యులు

With Best Compliments from...

Sai Krishna Constructions

Sai Greeshma Constructions

Murali Krishna Architects

Architects, Planners, Engineers & Builders
10th Lane, Arundelpet, Guntur - 522 002
Cell : 94401 72769, 91777 70077
Ph : 0863 - 2246459

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవం
సందర్భంగా శుభాకాంక్షలతో

నికో ఆయిల్ ప్రొడక్ట్స్ ప్రై. లిమిటెడ్

పేరేచర్ల, మేడికొండూరు మండలం, గుంటూరుజిల్లా
ఫోన్: 0863 - 2290234, 2291234

ప్రజాశక్తి

30 వసంతాల ప్రత్యేక సంచిక



గుంటూరు జిల్లా మ్యాప్

ఘనచరిత గుంటూరు చరిత్ర

దేశవ్యాప్తంగానే గుంటూరుకు ఘనచరిత్ర ఉంది. ఎన్నో రంగాల్లో జిల్లా ముందంజలో ఉంది. ఎందరో ప్రముఖులు జిల్లాకు చెందిన వారున్నారు. రాజకీయరంగంలోనేగాక అనేకమంది మేధావులు, కవులు, రచయితలు జిల్లాలో పుట్టి పెరగడం విశేషం. వ్యవసాయరంగంలోనేగాక, విద్య, వైద్యరంగాల్లో సైతం గుంటూరుకు విశేష స్థానముంది. ఇక రాజకీయపరంగా గుంటూరు కేంద్రబిందువు అని చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఏ కీలక నిర్ణయాలు, పరిణామాలు జరిగినా అవి కచ్చితంగా గుంటూరు జిల్లా రాజకీయాలతో ముడిపడి ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచలోనే గుంటూరు అంటే ఒక ప్రత్యేకమైన పేరు ఉంది. గుంటూరు జిల్లా అక్టోబర్ ఒకటి 1904న ఆవిర్భవించింది. గుంటూరు ముఖ్యకేం ద్రంగా జిల్లా ఏర్పాటైంది. ఆంధ్ర రాష్ట్ర అవతరణ తర్వాత నెల్లూరు, కృష్ణా జిల్లాల నుండి గుంటూరు విడిపోయి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైంది. గుంటూరుకు ఉత్తరంగా కృష్ణా, నల్లగొండ జిల్లాలు న్నాయి. పశ్చిమంగా ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలు ఉన్నాయి. తూర్పున బంగాళాఖాతం ఉంది. 11,391 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణ ంలో జిల్లా వ్యాపించి ఉంది. 2001 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ జనాభా జిల్లాలో 31 లక్షలా 79 వేల 384 మంది ఉన్నారు. అర్బన్ జనాభా 12 లక్షలా 85 వేల 760 మంది ఉన్నారు. జనసాంద్రత స్క్వేర్ కిలోమీ టర్‌కు 394 మంది ఉన్నారు. జిల్లాలో 11 మున్సిపాల్టీలు ఒక కార్పొరేషన్ ఉంది. మొత్తం జిల్లావ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లో 386 వార్డులు న్నా యి. జిల్లాలో అక్షరాస్యతా శాతం 62.8గా ఉంది. జనాభా పరంగా జిల్లా 47 లక్షలా 74 వేల 035 మంది ఉన్నారు. వీరి లో షెడ్యూలు కులాలకు చెందినవారు 8 లక్షలా 18 వేల 005 మ ంది ఉన్నారు. షెడ్యూ లు తెగలు 2 లక్షలా 8 వేల 157 మంది ఉన్నా రు. జిల్లాలో 1,61940 హెక్టార్లలో అడవులున్నాయి. జిల్లా సాగు భూమి 5,96,977 హెక్టార్లు. జిల్లాలో అపారమైన సహజసంపద ఉంది. సున్నం, సున్నం కంకర, నాపరాయి, రాగి, లెడ్ వంటి సహజ వనరులు పల్నాడు ప్రాంతంలో దొరుకు తాయి. వీటిని సిమెంట్ కంపెనీలు ఉపయోగించు కుంటు న్నాయి. ఈపూరు మండలం అగ్నిగుండాలలో కాపర్ మైన్స్ ఉన్నాయి. జిల్లా సాధారణ వర్షపాతం 851 మిల్లీమీటర్లు. జిల్లాలో ప్రధానంగా కృష్ణానదితోపాటు నాగులేరు, చంద్రవ ంక, గుండ్లకమ్మ, నదులున్నాయి. కృష్ణానది జిల్లాలో 250 కిలోమీటర్ల మేరకు ప్రవహిస్తుంది. జిల్లాలో పంటల సాగుకు ప్రధానంగా కృష్ణాపశ్చిమ డెల్టా ఆయక ట్టుతోపాటు నాగార్జున సాగర్ కుడికాల్వల ఆయకట్టు ఉంది. కెడబ్ల్యుడి కింద ప్రధానంగా వరి పంట సాగవుతోంది. రెండు లక్షల హెక్టార్లలో వరి సాగవుతోంది. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద 6 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతు న్నాయి. జిల్లాలో 70 శాతం నల్లరేగడి భూములున్నాయి. 24 శాతం ఎర్ర నేలలున్నాయి. ఇసుక నేలలు 6 శాతం ఉన్నాయి. ప్రధాన పంటలుగా జిల్లాలో వరి, పత్తి, మిర్చి పండిస్తారు. వరి ఉత్పత్తిలో జిల్లా నాల్గో స్థానంలో ఉన్నాము. పత్తి ఏడో స్థానంలో ఉన్నాము. మిర్చి రెండో స్థానంలో ఉన్నాము.



నాగార్జున సాగర్

వ్యవసాయరంగం పరంగా జిల్లా అన్నపూర్ణగా పిలవబడుతోంది. ప్రపంచవ్యాప్తంగానే అత్యంత అరుదైన బహుళార్థకసాగర్ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్ జిల్లాలోనే ఉంది. 409 అడుగుల ఎత్తులో ఉండి ప్రపంచంలో అత్యంత ఎత్తైన ప్రాజెక్టుగా నిలిచింది. 20 వేల క్యూసెక్కుల నీరు ఈ ప్రాజెక్టు ద్వారా బయటకు వెళుతోంది. జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రాలు కూడా ఉన్నాయి. గుంటూరుకు 35 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉంది. ఇక్కడ అమరేశ్వరాలయం ఉంది. మహాశివరాత్రి ఉత్సవాలు బాగా జరుపుతారు. అలానే నరసరావుపేట సమీపంలో కోటప్పకొండ ప్రముఖ పుణ్యక్షేత్రంతో పాటు పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. శివరాత్రి ఉత్సవాలు కోటప్పకొండ తిరునాళ్ల పేరుతో అత్యంత వైభవంగా జరుపుతారు. విజయవాడ రహదారిలో మంగళగిరిలో పానకాలరాయస్వామి గుడి ఉంది. అక్కడ ఉన్నటువంటి కొండపై ఈ ఆలయం ఉంది. పొన్నూరులో సైతం అత్యంత ప్రాచీనమైన అనేక ఆలయాలున్నాయి. మొత్తంగా గుంటూరు జిల్లాకు ఖండఖండాల్లో కూడా ఘనమైన కీర్తి ఉందనే విషయం తేటతెల్లమవుతోంది.



గుంటూరు ఏసి కళాశాల

విద్యాలయాల ఖిల్లా గుంటూరు జిల్లా

విద్యాలయాల ఖిల్లా గుంటూరు జిల్లా అనే నానుడు ఎప్పటినుండో ఉంది. విద్యారంగ విషయంలో గుంటూరు జిల్లాకు ప్రముఖస్థానం ఉంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే విద్యారంగంలో గుంటూరే అగ్రస్థానంలో ఉందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎంతో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, ఇక్కడ చదువుకునే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయనే పేరు ఉంది. జిల్లాకు చెందిన ప్రజలు ఎంతో చైతన్యవంతులుగా ఉండటానికి కారణం కేవలం విద్యాపరంగా జిల్లా అభివృద్ధి చెందడమనే విషయం స్పష్టంగా తెలిసిన విషయమే. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థలతోపాటు ఎన్నో ప్రైవేటు విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కూడా ఇక్కడే ఉంది. ఎంతో ప్రసిద్ధి గాంచిన గుంటూరు మెడికల్ కళాశాల కూడా గుంటూరు నగరంలోనే ఉంది. ఈ జిల్లాలో చదివిన ఎంతోమంది వ్యక్తులు గొప్ప గొప్ప మేధావులుగా వెలుగొందారు. జిల్లాకు చెందిన లెదర్ టెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ నాయుడమ్మ దగ్గర నుండి జంట కవలలల్ని విడదీసేందుకు ఆపరేషన్లు నిర్వహించిన మరో డాక్టర్ నాయుడమ్మ వంటి ఎంతోమంది మహనీయులు జిల్లాకు చెందినవారు కావడం, ప్రాథమిక విద్యాభ్యాసం ఇక్కడే పూర్తిచేయడం విశేషం. వీరుగాక మరెంతో మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వేలాదిమంది ఇంజనీర్లు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో సేవలు అందిస్తున్నారు. జిల్లా కేంద్రంలో దశాబ్దాల చరిత్ర ఉన్న ఎసి కళాశాల, హిందూ కళాశాల, టిజెపిఎస్ కళాశాల, తదితర విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. వీటిలో ప్రముఖంగా ఎసి కళాశాలలో ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు సైతం ఇదే కళాశాలలో చదువుకున్నారు. అలానే శోభన్‌బాబు కూడా ఎసి కళాశాలలో విద్యనభ్యసించారు. వీరితోపాటు పలువురు జడ్జిలు, మంత్రులూ ఇక్కడే చదువుకున్నారు. ప్రాథమిక విధ్యాభ్యాసం నుండి ఉన్నత విద్యాభ్యాసం వరకూ విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఎన్నో విద్యాసంస్థలు జిల్లాలో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యాపరంగా జిల్లాలో రిగక్నైజైడ్ పాఠశాలలు 3022 ఉన్నాయి. అన్‌రిగ్నైజ్‌డు 331 ఉన్నాయి. అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 502 గుర్తింపు పొందినవి ఉండగా 157 గుర్తించని పాఠశాలలున్నాయి. ఉన్నత పాఠశాలలు 627 వరకూ ఉన్నాయి. ఈ పాఠశాలల్లో మొత్తం 6 లక్షలా 95 వేల 94 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 19,786 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సైతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సంపాదించారు. 2009 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణతా శ్రేణిలో రాష్ట్రంలోనే జిల్లా మూడో స్థానంలో ఉంది. 78.6 శాతం ఉత్తీర్ణతతో ముందు నిలిచింది. మున్సిపాల్టీల్లో సైతం 2383 ప్రాథమిక పాఠశాలలున్నాయి. పట్టణ ప్రాంతాల్లో సైతం పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలే సాధిస్తున్నారు. గుంటూరు నగర పాలక సంస్థలోని పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు ఏడుకుపైగా ఉన్నాయి.



గుంటూరు మెడికల్ కళాశాల

అనూహ్యంగా సాంకేతిక విద్యాభివృద్ధి

జిల్లాలో సాంకేతిక విద్యాభివృద్ధి గడిచిన దశాబ్దకాలంలో అనూహ్యంగా పెరిగింది. 53 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యాయి. 22 ఫార్మసీ కళాశాలలు సైతం నెలకొల్పారు. మరోరెండు మెడికల్ కళాశాలలు కూడా స్థాపించారు. సాంకేతిరంగంలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగింది. గతంలో ఇంజనీరింగ్ చదవాలంటే పొరుగు జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఆ ఇబ్బందులేవీ లేవు. జిల్లాలో నెలకొన్న పదుల సంఖ్యలో కళాశాలల్లో అడ్మిషన్లు దొరుకుతున్నాయి. ఇంటర్ పూర్తయిన తర్వాత విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశం అత్యంత తేలికగా జరిగిపోతోంది. చదువుకోవడంతో పాటు ఏదోక ఉపాధి సైతం దొరుకుతోంది. జిల్లాలో ఉన్న కళాశాలల్లో చదువుకోవడం వల్లే ఇంతమంది విద్యార్థులకు ఉద్యోగాలు దొరుకుతున్నాయి. సాంకేతిక విద్యాభివృద్ధిలో రోజురోజుకు పురోగమనం జరుగుతోంది. పెద్ద సంఖ్యలో కళాశాలలు విస్తరించడంతోపాటు కళాశాలల్లోనే ఉపాధి అవకాశాలు చూయిస్తున్నారు. ఇంజనీరింగ్ కళాశాలలతోపాటు పాలిటెక్నిక్ కాలేజీలు కూడా పుష్కలంగా ఏర్పాటుచేశారు. మొత్తంగా జిల్లాలో సాంకేతిక విద్యారంగ అభివృద్ధి వృద్ది చెందుతోందనే విషయం స్పష్టమవుతోంది.

- ఎన్ తాండవ కృష్ణ



విద్యారంగం పట్ల పాలకుల వైఖరి -ఉపాధ్యాయుల కర్తవ్యం

విద్య అనేది వ్యక్తులలో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికితీసి అవసరాలను తీర్చడానికి పనికి వచ్చేలా తయారు చేసే ప్రక్రియ. జాతికి సత్ఫలితాలను, సుఫలాలలను అందించే ఉత్తమ పౌరులను తయారు చేసి విలువలతో కూడిన విద్యను వారికి విద్యా వ్యవస్థ అందించించాలి.

కాని మన దేశంలో విద్యా వ్యవస్థ పాక్షికంగానైనా అటువంటి ఉత్తమమైన విలువలు కలిగిన విద్యనందించడంలో సఫలం కావాలన్నది కఠినమైన వాస్తవం. బ్రిటిష్ పాలకులు విద్యను తమ దోపిడీ పాలనను పారిశ్రామిక దోపిడీని కొనసాగించడానికి ఒక సాధనంగా వాడుకుని, గుమాస్తాలను,కార్మికులను రూపొందించారు. అధికార మార్పిడి అనంతరం మన దేశపు విద్యావిధానం ప్రధానంగా దోపిడీ, భూస్వామ్య, పెట్టుబడి దారీవర్గాల ప్రయోజనాలను పెంపొందించి, ఆ వర్గాల పాలనను నిర్వహించే సాధనంగా మలచబడింది. ఫలితంగా విద్యకు తమానికమయిన ఉన్నత విద్యను, నాణ్యమైన విద్యను ఎక్కువ మేరకు ఉన్నత వర్గాల శ్రేణులకు అందించడదానికే వీలుకల్పించబడింది. అయితే తక్కువ మేరకు మధ్య, పేద తరగతులకు చెందిన వారు ఉన్నత విద్యనభ్యసించడానికి అవకాశం మాత్రం మిగిలిఉంది.

కాల క్రమేణా విద్యావ్యవస్థలో ఉన్న కనీస నాణ్యత, విలువలు కూడా తగ్గిపోవడం ప్రారంభించాయి. విద్యావ్యవస్థలో వ్యాపార ధోరణులు ప్రబలాయి. విద్యార్థులు కనీసపు సామాజిక స్పృహ కల్పించక కేవలం ధనార్జనే లక్ష్యంగా ఎంచుకునే పరిణామాలు పెంపొందాయి. పాలకులు ప్రభుత్వాలు, అనుసరించిన పలువిధానాలు విద్యా వ్యవస్థను అధోముఖం పట్టించాయి. విద్యారంగం లాభసాటి వ్యాపారంగా మారింది. నాణ్యమైన విద్య నేర్పేందుకు బదులు, కోకొల్లలుగా పుట్టుకొచ్చిన మాయదారి విద్యాసంస్థలు లాభాల కోసం అడ్డమైన గడ్డి కరుస్తున్నాయి. విద్యార్థుల మేథో వికాసానికి తోడ్పడాల్సిన విద్యారంగం నేడు ర్యాంకుల పేరుతో బట్టీ విధానపు ఊబిలోకి విద్యార్థులను లాగుతోంది. ఈ పరిస్థితులను సమీక్షించి దాన్ని మెరుగు పరచాల్సిన ప్రభుత్వము అటువంటి చర్యలను చేపట్టకపోగా విద్యావ్యవస్థను స్వదేశీ, విదేశీ కంపెనీల దోపిడీకి దాసోహం చేసే విదానాలను . రూపొందించి ఉన్నత విద్యను సంస్కరించబోతున్నట్లు ఘనంగా చాటుకుంటుంది. సమాజంలో గౌరవాన్ని ఉన్నత స్థానాన్ని పొందాల్సిన విద్యకు, విద్యాబోధకులకు నేడు మన పాలకులు ఇటువంటి దుర్గతిని పట్టిస్తూ దాన్నే ప్రగతిగా మనల్ని నమ్మమని బలవంతం చేస్తున్నారు.

64 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో 32.88 శాతం నిరక్ష్యరాస్యులుండడం సిగ్గుపడాల్సిన విషయం. ప్రయివేటీకరణ చేయడం ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని పాలకులు ఊకదంపుడు కబుర్లు చెబుతున్నారు. ఒకవైపు ఉన్నత విద్యారంగంలో సబ్సిడీలు తొలగించి, ప్రాథమిక విద్య అందరికి అందుబాటులోకి తెస్తామని పాలకులు మభ్య పెడుతున్నారు. పాఠశాలలకు, గ్రంథాలయాలకు, పరిశోధనలకు, లేబరేటరీలకు, హాస్టళ్ల కు నిధులు తగ్గిస్తోంది. మరోవైపు ప్రయివేటు సంస్థలో విద్య ఉన్నతమైనదిగా ప్రచారం చేస్తున్నది. కావున ఇది ధనిక వర్గాల వారికి మాత్రమే అందుబాటులో ఉండి ప్రతిభ గల ఎస్సి, బిసి, ఎస్టి తదితర బీద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మిగిలియున్నారు. వీరికి శిక్షణనిచ్చి ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి కొంత మేరకు సత్ఫలితాలిస్తున్నా పూర్తి స్థాయిలో సాధ్యపడుటలేదు: 87.3 శాతం పదవ తరగతి ఫలితాలు, 500పైగా విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలో 500 పైగా మార్కులు సాధించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఘనమైన ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించాల్సిన అధికారులు అభిశంసన పేరుతో అవమానకరంగా మాట్లాడటం విద్యారంగ అభివృద్ధికి శ్రేయస్కరం కాదు.

ఉపాధ్యాయులు - కర్తవ్యాలు

అందరికీ నాణ్యమైన విద్య అందించడం సామాజిక బాధ్యత. దీనికి విరుద్ధంగా నాణ్యమైన విద్య ధనిక వర్గాలవారికి, నాసిరకం విద్య బడుగు వర్గాల వారికి అందుతున్న ఈ దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సిన బాధ్యత విద్యారంగ శ్రేయోభిలాషులందరిపైనా ఉన్నది. దీనిగురించి జరుగుతున్న అనేక ఉద్యమాలను బలపరచాల్సిన బాధ్యత మనపై ఉన్నది. దీనిపై ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని, నైతికతను పదిల పరచడానికి మార్గ దర్శకత్వ నైతిక నియమావళిని రూపొందించుకోవలసిఉంది. దీనికోసం పారిస్‌టు యునెస్కో ఆధ్వర్యంలో 1966 అక్టోబరు 5న ఉపాధ్యాయుల హోదాపై అంతర్జాతీయ సదస్సుకు ఆమోదించిన పత్రంలో ఈ క్రింది అంశాలున్నాయి.

పీఠిక: గుణాత్మక విద్యను పొందుటకు ప్రతి విద్యార్థికి గల ప్రాథమిక హక్కును గుర్తించడం ప్రజాస్వామ్యం, సాంఘిక న్యాయం, లౌకికత్వం అనెడి రాజ్యాంగ వ్యవస్థ యొక్క మార్గదర్శక సూత్రాలలో విశ్వాసం పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తించడం.సంపన్నమైన, మన సాంస్కృతిక వారసత్వాన్ని జాతీయ స్మృతులు అంతర్జాతీయ అవగాహనను ప్రపంచ శాంతిని విద్య ద్వారా పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తించడం.సామాజిక పరిసరాల్లో భాగంగా ఉపాధ్యాయులు ప్రజల అవసరాలతో ఆకాంక్షలతో పాలు పంచుకొనుటను గుర్తించుట. మెరుగైన బోధన వృత్తిపట్ల ఉపాధ్యాయులకున్న సరియైన దృక్పథం అనే వాటిపై ఉపాధ్యాయ వర్గానికి సమాజం ఇచ్చే గౌరవం మద్దతు ఆధారపడి ఉంటాయని గుర్తించడం. ఉపాధ్యాయ వర్గానికి చెందిన వారిలో స్వీయ దృక్పథం స్వయం కృషి, శిక్షణ అవసరమని గుర్తించుట,

ఉపాధ్యాయుడు విద్యార్థులతో సంబంధం

పాఠశాలకు , విధులకు సకాలంలో హాజరుకావాలి.

బోధించాల్సిన పాఠ్యాంశములపై సమగ్రంగా తయారైన తర్వాతనే బోధించాలి.

కుల,మత లింగ, జాతి ,భాష హోదాలతో సంబంధం లేకుండా విద్యార్థులను ప్రేమ, వాత్సల్యములతో వారిపట్ల వివక్షా రహితంగా ఉండాలి . విద్యార్థులకు వారి శారీరక సామాజిక , మేథోపరమైన అభివృద్ధికై తగు మార్గదర్శకం చేయాలి.

తల్లిదండ్రులు,సంరక్షకులు పట్ల మర్యాద పూర్వ సంబంధాలు ఏర్పరచుట .

పిల్లల సాధనలకు లోపాలకు సంబంధించిన సమాచారమును క్రమం తప్పకుండా తల్లిదండ్రులకు అందించాలి.

పిల్లలకు తమ తల్లిదండ్రులు సంరక్షకుల పట్ల విశ్వాసాన్ని పెంచాలి.

ఉపాధ్యాయుడు. దేశము సమాజాలతో సంబంధం

విజ్ఞానం , సమాచారమందించెడి , నైపుణ్యములు దృక్పథములు కేంద్రంగా పాఠశాలలను తీర్చిదిద్దాలి.

సామాజిక సమస్యలను అర్ధంచేసుకుని ,అట్టిసమస్యలకారణంగా ఉత్పన్నమయ్యే సవాళ్లను ఎదుర్కొనడానికి దోహదపడే కార్యకలాపాల్లో భాగస్వాములు కావాలి.

కుల,మత భాషలకు చెందిన వారిలో ద్వేష భావన శతృత్వము పెరిగి దానికి దారితీసే కార్యకలాపాలకు దూరంగా ఉండాలి .

అందరూ ఒకటిగా ఉండేందుకు సమైక్య భావనను కలుగజేయాలి.

భారతదేశ సంస్కృతిని గౌరవిస్తూ విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథం పెంపొందించాలి. పాఠశాలను సమాజాన్ని ప్రేమించేవాడికి విశ్వాస పాత్రుడిగా ఉండాలి.

ఉపాధ్యాయుడు - వృత్తి సహచరులు

తన పట్ల ఇతరులు ఏవిధంగా ప్రవర్తించాలనుకుంటాడో అదే విధంగా వృత్తిలోని ఇతరులతో తాను ప్రవర్తించాలి.

తన సహచరులపై తనపై నిరాధారమైన ఆరోపణలు చేయరాదు.

వృత్తిపరమైన మెరుగుదలకై దోహదపడే స్వతంత్ర్య విద్య, శిక్షణ, సదస్సులు గోష్టులు, మహా సభలలో పాల్గొనాలి. స్వీయ ఆధ్యయనాన్ని కొనసాగించాలి.

విద్యార్థుల ప్రయోజనం, విద్యా సంస్థ అభివృద్ధికి సంబంధించిన నివేదికను అధికారులకు అందించడం వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలి.

విద్యా ప్రణాళిక, ప్రణాళికేతర కార్యక్రమాలలలో ప్రధానోపాధ్యాయుడికి, సహచరులకు సహకరించాలి.

ఉపాధ్యాయుడు -వృత్తి సంఘాల సంబంధం

వృత్తిపర బాధ్యతగా వృత్తి సంఘాలతో సభ్యత్వం స్వీకరించాలి.

వృత్తి సంఘాల విధి విధానాలు రూపకల్పనలోనూ కార్యకలాపాలలోనూ ఒక హక్కుగా పాల్గొనాలి. ఆ సంఘాలు బలపరచడానికి, ఐక్యతకు సహృద్భావమునకు తోడ్పడాలి.

ఉపాధ్యాయుడు - పాలనా యంత్రాగం మధ్య సంబంధం

తన అభివృద్ధికి దోహదపడే వనరుగా యాజయాన్యమును గుర్తించాలి.

తన వృత్తిపర కార్యకలాపాల ద్వారా పరస్పరము గౌరవము విశ్వాసము పెంపొందించాలి.

పై నియమావళిని పాటించడం ద్వారా విద్యారంగ ఔన్నత్యానికి ఉపాధ్యాయులు వృత్తిగౌరవాన్ని పెంపొందిద్దాం. విద్యారంగాన్ని రక్షిద్దాం.

- రచయిత : యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.

ప్రపంచాన్ని పీడిస్తున్న రుమటాయిడ్ ఆర్థరైటిస్

ప్రపంచ వ్యాప్తంగా సమాజమును పట్టి పీడిస్తున్నటువంటి వ్యాధి ఈ రుమటాయిడ్ ఆర్థరైటిస్ తాజా పరిశోధనలు ద్వారా ఈ వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చునని వైద్యనిపుణులు వారు జరిపిన పరిశోధనలను బట్టి తెలియజేస్తున్నారు. ముఖ్యంగా రుమాటాయిడ్ ఆర్థరైటిస్ అనే వ్యాధి రెండు ప్రధాన లక్షణాలను కలిగి ఉంటుంది. 1) కీళ్ళు నొప్పి మొదటిది 2) ఉదయం పూట కీళ్ళు పట్టేయడం అంతేకా శరీరములోని కొన్ని ముఖ్యమైన జాయింట్లు పట్టివేస్తాయి చేతివేళ్ళు, మణికట్టు, అదే విధంగా కాలునందు పాదాలు తదితర భాగములలోని పెద్దవారికి చిన్నకీళ్లు, చీలమండలము, మోకాళ్ళు ఇవన్నీ ఈ వ్యాధికి గురవుతాయి.అ ంతేగాకుండా ప్రతి జాయింట్ వాపుతో నుండి, వాపు ఉన్నచోట వేడిగా ఉటుంది. పై లక్షణాలు కలిగియున్నవారు కీళ్ళునొప్పులు లేకుండా నీరసంతోను, బరువు తగ్గిపోయి తరచు జ్వరము బారిన పడుతుంటారు. దీన్ని ఆలోపతి వైద్యం ద్వారా పైనున్న బాధలను నియంత్రిస్తున్నారు. వ్యాధి తీవ్రతను తగ్గిస్తున్నాయి. కాని శాశ్వతంగా రోగి కోల్కోలేకపోవుచున్నాడు. అంతేగాక కొన్ని దుష్పరిణామాలకు లోనవుతున్నారు.ఈ యొక్క రొమటాయిడ్ ఆర్థరైటిస్ ముఖ్యంగా చల్లటి ప్రాంతములో నివసించేవారికి చలిప్రాంతములో నివశించే వారికి ఈ వ్యాధి ఎక్కువగా బాధిస్తుంది. ఈ వ్యాధి వయస్సుతో నిమిత్తం లేకుండా వస్తుంది. సహజంగా 25 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి వస్తుంది. ఇది వంశపారంపర్యంగా కూడా రావచ్చును. ఇది స్త్రీలలోనే అధికంగా కనిపిస్తుంది. కుటుంబ సభ్యులకు ఎవరికైనా ఉన్నయెడల వారి పిల్లలకు కూడా సంక్రమించే అవకాశమున్నది. ఈ వ్యాధి ముఖ్యమైన భాగములో వ్యాపిస్తుంది. నిత్రలేచినప్పుడు జాయింట్లు పట్టుకుపోయినప్పుడు మొదటి దశలో అనేక మంది అశ్రద్ధ చేస్తారు. క్రమేపి వ్యాధి తీవ్రత దాలుస్తుంది. కొంత మందిలో ఈ వ్యాధి వేగంగా బయటపడుతుంది. ఒకేసారి అన్ని జాయింట్ల నందు నొప్పివాపులు ప్రారంభమవుతాయి. కీళ్లన్ని పట్టుకుపోయి తమ పనులు తాము చేసుకోవడం కూడా కష్టమవుతుంది. దీనికి తోడు వారిలో చిరాకు, అసహనం, కోపం లాంటివి తోడవుతాయి. ఈ స్థితిలో ఉన్నవారికి త్వరితగతిన ఫిజియోథెరపి వైద్యం జరిపించిన వైద్యుని సలహా మీద మంచి సత్ఫలితముంటుంది. ఈ వ్యాధి కొందరిలో మధ్యమధ్య కనిపించిపోతూ ఉంటుంది. వారిలో వ్యాధి లక్షణాలు కనిపించి కనిపించనట్లు ఉంటుంది. అంతేకాకుండా పైన చెప్పిన భాగములలో కాకుండా ఇతర భాగములలో చాలా మందిలో రక్తహీనత మరియు నీరసత్వం మున్నగునవి కనిపిస్తాయి.

ఎక్కువ చమట పడుతుంది. శరీరం వేడిగా ఉంటుంది. ఈ వ్యాధి ఇతర భాగములలో వ్యాపించుట అనగా కంటిలోపల ఇన్ఫ్లేమేషన్ ఏర్పడినప్పుడు కన్ను పొడిబారిపోయి మెరమెరలాడుతూ ఉంటుంది. గుండె, ఊపిరితిత్తులు మున్నగు ప్రాంతములలో కూడా దీని ప్రభావమునకు లోనవ్వవచ్చును. ఇది ప్రధానముగా ప్రారంభదశలో కనుగొనవలేము వ్యాధి దశలను బట్టి క్రమేపి పరీక్షల ద్వారా దీన్ని నిర్ధారించవచ్చును. రక్త పరీక్షల ద్వారాను ఎక్స్‌రే తదితర పరీక్షల ద్వారా దీన్ని నిర్ధారించవచ్చును. దీన్ని నివారించుటకు ప్రధానముగా వ్యాధిగ్రస్తులు తగినంత విశ్రాంతి తీసుకోవాలి. అదే విధంగా అనుభవాజ్ఞులైన ఫిజియోథెరఫిస్టుల ద్వారా ఒక క్రమపద్ధతిలో అవసరంను బట్టి ఎలక్ట్రికల్ మిషన్స్ ద్వారా ట్రీట్‌మెంటు మరియు వ్యాయామమును చేయవలెను. విశ్రాంతి ద్వారా వాపు మరియు నొప్పి కొంత వరకు తగ్గుతుంది. అలాగని కదలికలు చేయకపోయిన జాయింట్లు బిగుసుకుపోయే అవకాశమున్నది.

బయోడేటా

పూర్తిపేరు	: లయన్ డాక్టర్ కొత్తపల్లి రాజకుమార్
జననీ జనకులు	: కొత్తపల్లి నాగరత్నం, ఆనందరావు
జన్మస్థలము	: నందివెలుగు, తెనాలి మండలం.
ప్రస్తుత నివాసము	: తెనాలి, గాంధీనగర్, తాడిబోయినవారి వీధి.
విద్యార్హతలు	: (ఫిజియోథెరఫిస్టు)బి.ఎ., ఎంఎల్‌టి., డిపిటిఎల్.
శ్రీమతి	: కొత్తపల్లి సుమలి
పిల్లలు	: అనుషారాణి, అనుపమ, అనురాగ్.
పూర్తి చిరునామా	: కొత్తపల్లి రాజకుమార్ అనుఫిజియోథెరపి హాస్పిటల్, తాడిబోయినవారి వీధి, డోర్ నెం.2-2-27, గాంధీనగర్, తెనాలి, ఫోన్: 08644-228910 సెల్: 9440308535
వృత్తి ప్రవేశము	: 1993 నుండి ఇప్పటి వరకు
వృత్తిపై ప్రత్యేక ప్రచార కార్యక్రమములు	: కరపత్రముల ద్వారా, క్యాసెట్ల ద్వారా ప్రచారము మరియు ఆకాశవాణివారి దాఫిజయోథెరపిపై ప్రసంగ కార్యక్రమములు.

- వై నేతాజి



ఉద్యోగ, కార్మికులకు అండ సిఐటియు జెండా

గుంటూరు జిల్లాలో జరిగిన ప్రధాన కార్మిక పోరాటాలన్నింటిలో సిఐటియు కీలక పాత్ర పోషించింది. పలు పోరాటాలకు స్వయంగా నాయకత్వం వహించి కార్మికులను ముందుకు నడిపించింది. జిల్లాలో అతిపెద్దపరిశ్రమగా ఉన్న గుంటూరు భజరంగ జూట్‌మిల్లు రెండున్నర దశాబ్దాల క్రితం యాజమాన్యంలోని అంతర్గత గొడవల కారణంగా అర్ధాంతరంగా మిల్లు మూసేశారు. మిల్లును తిరిగి తెరిపించేందుకు అన్ని కార్మిక సంఘాలు, రాజకీయపార్టీల భాగస్వామ్యంతో పెద్ద పోరాటం జరిగింది. ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకో, రైలురోకోలు, నగర బంద్‌లు జరిగాయి. ఈ పోరాటాల ఫలితంగా మిల్లు తెరవడం వేలాది మంది కార్మికులకు ఉపాధి లభించింది. ఈ పోరాటంలో అందరినీ ఒకతాటిపైకి తీసుకొచ్చేందుకు సిఐటియు విశిష్ట కృషి చేసింది.

నాగార్జున యూనివర్శిటీ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఫుడ్ ఫర్ వర్కర్స్ 1992లో తమ సమస్యల పరిష్కారం కోసం పర్మినెంట్ ఉద్యోగులతోపాటు సమ్మెలోకి వెళ్లారు. అనంతరం హాస్టల్ వర్కర్స్ 44 మందిని వైఎస్ ఛాన్సలర్ పనిలోకి రానీయలేదు. దీనిపై 50 రోజుల పాటు నిరాహారదీక్షలు జరిగాయి. వారికి మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. అసెంబ్లీలో చర్చ లేవనెత్తారు. లేబర్ కోర్టునుండి సుప్రీంకోర్టు వరకూ కేసు నడిచింది. చివరికి ఎరియర్స్‌తో సహా వేతనాలు పొంది కార్మికులు తిరిగి పనిలోకి వెళ్లారు.

గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య పొగాకు కంపెనీని యాజమాన్యం చట్టవిరుద్ధంగా అర్ధాంతరంగా మూసేసింది. కార్మికులకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించలేదు. దీనిపై వందరోజులకు పైగా ఫ్యాక్టరీ వద్ద నిరాహారదీక్షలతో పాటు వివిధ రూపాల్లో పోరాటాలు చేసి 35 లక్షల రూపాయల నష్టపరిహారం కార్మికులకు ఇపించారు. గుంటూరు బైపాస్‌రోడ్డులోని బిజిటిఐ ఆయిల్‌మిల్లు మూతబడినప్పుడు ఏడాది సర్వీసుకు రెండు నెలల 22 రోజుల జీతం చొప్పున నష్టపరిహారం ఇప్పించారు. నవ భారత్ పొగాకు కంపెనీ మూత బడి ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించకుండా యాజమాన్యం తప్పించుకుంది. సుదీర్ఘకాలంపాటు కృషిచేసి హైదరాబాద్‌లోని యజమాని ఇంటి ముందు ధర్నా చేసి చివరికి నష్టపరిహారం ఇప్పించగలిగారు.

గుంటూరులో టైలరింగ్ వర్కర్స్‌కు యూనియన్ ఆధ్వర్యంలో పోరాడి సర్వీసు ఫారాలు బోనస్ తదితర సౌకర్యాలు కల్పించడం జరిగింది. వీటిని ఇవ్వకుండా తప్పుకునేందుకు యాజమాన్యాలు వర్క్ షాపులు ఎత్తివేసే ప్రయత్నంచేశారు. మద్రాసు టైలర్స్‌లో నెలరోజులపాటు సమ్మె జరిపి వర్క్ షాపులు నిలబెట్టడం జరిగింది. నేటికీ అవి కొనసాగుతున్నాయి. తెనాలిలో దాల్ మిల్లు వర్కర్స్ పోరాటం చేశారు. దీని ఫలితంగా జిల్లాలో ఎక్కడా లేని విధంగా 50 కిలోలకు మించి బస్తాలు ఉండరాదని ఒప్పందాన్ని సాధించుకున్నారు. దీనికితోడు ప్రావిడెంట్ ఫండ్ తదితర సౌకర్యాలు కూడా ఈ పోరాటంతో సాధించు కోగలిగారు. వినుకొండలోనూ దాల్ మిల్లు వర్కర్స్ కూలీలు సిఐటియు ఆధ్వర్యంలో ముఠా వర్కర్స్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉమ్మడిగా పోరాటం నిర్వహించారు. పోరాటం మధ్యలో ముఠా వర్కర్స్ జారుకోవడంతో అది విఫలమయింది. నేటికీ అక్కడ కార్మికులు ఈ ప్రభావం నుండి కోలుకోలేదు.

తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీ 17 ఏళ్ల క్రితం మూతపడింది. కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా చట్టవిరుద్ధంగా యాజమాన్యం ఇలాంటి చర్యకు పూనుకుంది. కార్మికులు నష్టపరిహారం కోసం సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న సమయంలో ఫ్యాక్టరీ భూమిని ఎన్నారై యాజమాన్యం వేలంపాటలో పాడుకుంటూ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు పూనుకుంది. తమకు నష్టపరిహారం అందేవరకూ భూమిలోకి అడుగుపెట్టనివ్వమని కార్మికులు ప్రతిఘటనకు పూనుకున్నారు. 550 రోజులు నిరాహార దీక్షలు జరిగాయి. ప్రదర్శనలు, శవపేటిక యాత్రలు, కృష్ణనగర్‌నుండి గుంటూరుకు పాదయాత్ర తాడేపల్లి మండలంలో సైకిల్ యాత్రలు జరిగాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సంఘీభావ సదస్సులు జరిగాయి. పోలీసులను యాజమాన్యం తరపు మనుషులను ప్రతిఘటించి పోరాటం జరిపారు. తాత్కాలిక పరిష్కారంగా ఒక్కొక్కరూ లక్ష రూపాయలు సాధించు కోగలిగారు.

ఆటో వర్కర్స్‌పై అక్రమ కేసులు, వేధింపులకు నేషనల్‌హైవే పై తిరగరాదన్న జీఓను రద్దుచేయాలని కోరుతూ గట్టి పోరాటం జరిగింది. వివిధ పట్టణాల్లో ప్రదర్శనలు రాస్తారోకోలు, ఆర్టీఓ ఆఫీసు ముట్టడి, కలెక్టరేట్ వద్ద ధర్నా జరిపారు. ఉండవల్లి నుండి గుంటూరు వరకూ పాదయాత్ర జరిగింది. గుంటూరులో వారంలో రెండుసార్లు ఆటోలబంద్ చేశారు. అధికారులు మంత్రి నుండి హామీ లభించడంతో కొంత ఉపశమనం పొందారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు జరిగాయి. రాష్ట్ర కమిటీ 3రోజులు సమ్మెకు పిలుపునిస్తే సత్తెనపల్లి కార్మికులు తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె కొనసాగించారు. మున్సిపల్ కార్యాలయాన్ని రెండు రోజుల పాటు ముట్టడించారు. రెండో రోజు అధికారులు దిగొచ్చి బకాయిలు చెల్లించారు. దీంతో సమ్మె విరమించారు. ఇటీవల తాడేపల్లిలో తొలగించిన మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్‌ను తిరిగి పనిలోకి తీసుకోవాలని, బకాయిలు చెల్లించాలని పోరాటం చేశారు. చివరకు విజయం సాధించారు. తెనాలి, నర్సరావుపేట, మంగళగిరి, పిడుగురాళ్లలో పలుమార్లు మున్సిపల్ వర్కర్స్ బకాయి జీతాల కోసం కనీస వేతనాల అమలుకోసం ప్రావిడెంట్ ఫండ్ స్లిప్‌ల కోసం సమ్మెలు చేశారు.

చిలకలూరిపేటలో ఆర్టీసీ గ్యారేజీ కాంట్రాక్టు వర్కర్స్‌ను తొలగించినందుకు 13 రోజుల పాటు నిరాహార దీక్షలు, మానవహారం చేయడంతో పాటు డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆఫీసును ముట్టడించారు. అదేరోజు లేబర్ ఆఫీసులో జరిగిన చర్చల్లో ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుకున్నారు. బకాయి జీతాలు చెల్లింపు వేతనంతో కూడిన సెలవులు సాధించుకున్నారు. విద్యుత్-కాంట్రాక్టు వర్కర్స్ బకాయి జీతాల కోసం చిలకలూరిపేట పిడుగురాళ్లలో పోరాటాలు చేసి విజయం సాధించారు.

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

అంగన్‌వాడి కార్యకర్తలకు,
సూపర్ వైజర్లకు, ఆయాలకు
కార్యాలయ సిబ్బందికి 63వ స్వాతంత్ర్య
దినోత్సవ శుభాకాంక్షలు

బి. సుజాత

సిడిపిఒ,
ఐసిడిఎస్ ప్రాజెక్టు, తెనాలి

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
తెపల్లె. Cell : 9392055665

& స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

డాబా హోటల్

పెట్రోలు బంక్ ప్రక్కన - నూజండ్ల

ప్రొప్రయిటర్:

సోమేపల్లి వెంకట్రావు

మేనేజర్:

గంగవరపు భాస్కరరావు

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
& ప్రజాశక్తి 30 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

కె. కృష్ణవీర

విద్యుత్ ఎ.ఇ., శావల్యపురం మండలం

పి. సుబ్బారావు ఎల్.ఐ

డి. వెంకటేశ్వర్లు ఎల్.ఐ

& సిబ్బంది

శుభాకాంక్షలతో

మండల విద్యాశాఖ, తెనాలి

వై. నాగమునీంద్రరావు
ఎం.ఇ.ఓ

జె. రాజశేఖర్
ఎం.ఆర్.పి

జి. ఏడుకొండలు
ఎం.ఆర్.పి

మరియు సిబ్బంది

రెవెన్యూ కంప్యూటర్ ఆపరేటర్లు 16 నెలల బకాయి జీతాల కోసం కలెక్టరేట్ వద్ద మూడువారాలు నిరాహార దీక్షలు చేశారు. అంతిమంగా పాక్షిక విజయం సాధించారు.

ఆర్‌డబ్ల్యుఎస్‌లో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను పనిలోపెట్టుకోవాలని, బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ బాపట్ల, రేపల్లెలో పోరాటాలు జరిగాయి, కార్మికులను తిరిగి పనిలోకి తీసుకుని, బకాయి వేతనాలు చెల్లించారు. గుంటూరులో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఆఫీసు ముందు మూడురోజులపాటు నిరాహారదీక్షలు, చివరి రోజు ముట్టడి కార్యక్రమం జరిగింది. వేతనాల అమలుకు రాతపూర్వకమైన ఉత్తర్వులు సాధించుకున్నారు.

అంగన్‌వాడీ నాదెండ్ల ప్రాజక్టు సిడిపిఓ అంగన్‌వాడీలపై చేస్తున్న వేధింపులకు వ్యతిరేకంగాను అధికారుల అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం జరిగింది. ప్రదర్శనలు, మానవహారం, రౌండ్‌టేబుల్, గుంటూరు పిడి ఆఫీసు ముట్టడి జరిగాయి. సిడిపిఓపై ఎంక్వైరీ కమిటీ వేసి అయనను బదిలీ చేయడంతో పోరాటం విజయవంతమైంది.

మధ్యాహ్న భోజనపథకాన్ని గుంటూరు నగరంలో నాంది పౌండేషన్ అనే సంస్థకు ఇవ్వాలని ప్రయత్నించారు. ఇతర ప్రజా సంఘాలను కలుపుకుని దీనికి వ్యతిరేకంగా ధర్నాలు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేశారు. ప్రయివేటీకరణను తాత్కాలికంగా వెనక్కు కొట్టగలిగారు.

శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు చెల్లించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెల రోజులకు పైగా ఫ్యాక్టరీ వద్ద నిరాహారదీక్షలు చేశారు. వేతనాలు పెంచుకోగలిగారు. గుంటూరులో కూలిరేట్ల పెంపుదల కోసం ఉల్లిపాయల ముఠా వర్కర్స్, అల్యూమినియం వర్కర్స్ సుదీర్ఘ సమ్మెలు చేసి విజయం సాధించారు.

చిలకలూరిపేట వద్ద పొలిశెట్టి సోమసుందరం పొగాకు కంపెనీలో తొలగించిన కార్మికులను పనిలో పెట్టుకోవాలని యూనియన్‌ను గుర్తించి చర్చలు జరపాలని, వేతన పెంపుదలపై ఒప్పందం చేయాలని కోరుతూ పోరాటం చేశారు. ఫ్యాక్టరీ వద్ద ధర్నాలు నిరాహారదీక్షలు కలెక్టరేట్ వద్ద, ఫ్యాక్టరీ సమ్మె నేషనల్ హైవేపై రాస్తారోకో చేశారు. సంఘీభావంగా పొలిశెట్టి పొగాకు కంపెనీలన్నింటి వద్ద, మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లోను పెద్ద ఎత్తున సంఘీభావ కార్యక్రమాలు జరిగాయి. ఇటీవల కాలంలో జిల్లాలో పెద్ద ప్రభావం కలిగించిన పోరాటం ఇది. చివరగా 31 శాతం వేతనాల పెంపుదల, తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవడం ఇతర అంశాలతో ఒప్పందం జరిగింది.

ఉద్యోగులు పోరాటాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకరణ విధానాల్లో భాగంగా వివిధ రంగాల్లో ప్రయివేటీకరణకు పూనుకున్న సందర్భంలో జిల్లాలో దీనికి వ్యతిరేక పోరాట కవిటీని ఏర్పాటు చేసి మధ్య తరగతి ఉద్యోగులందరినీ సమీకరించి ఐక్య పోరాటాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వృత్తి పన్నును అసాధారణంగా పెంచిన సందర్భంగా వృత్తిపన్ను వ్యతిరేక పోరాట కమిటీని ఏర్పరచి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆర్టీసి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగిని సమ్మెకు అండగా నిలబడడంలోనూ సంఘీభావాన్ని కూడగట్టడంలోనూ సిఐటియు ముందుంది. గ్రామసేవకుల పోరాటాలు, కాంట్రాక్టు ఉద్యోగుల పోరాటాలకు అండగా నిలబడుతోంది.

సిఐటియు విశిష్టత ...

పైన పేర్కొన్న పోరాటాల్లో అత్యధిక భాగం 15 రోజుల నుండి ఏడాదిన్నర పాటు జరిగినవే. ఎంతకాలమైనా, ఎంతకష్టమైనా పోరాటాన్ని చివర వరకూ కొనసాగించి కార్మికుల సమస్యలు పరిష్కరించే విషయంలో సిఐటియు చూపిస్తున్న పట్టుదల, పోరాట పటిమ జిల్లాలోని కార్మిక వర్గాన్ని సిఐటియు దగ్గరకు చేరుస్తున్నది.

రచయిత : సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

కమ్యూనిస్టు 'ఉద్దండుల'కు ఆశ్రయం కల్పించిన చిర్రావూరు

ప్రజాశక్తి - తాడేపల్లి

అది 1953వ సంవత్సరం..... కాంగ్రెస్ కసాయి ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలను కనిపిస్తే కాల్చివేయమని ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రా పోలీసులు అయితే కమ్యూనిస్టుల త్యాగాల పట్ల సానుభూతిగా ఉంటారనే భయంతో మలబారు నుంచి ప్రత్యేకంగా 'మలబారు పోలీసుల'ను రప్పించారు. విజయవాడ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామాన్ని ఓ తెల్లవారు జామున మలబారు పోలీసులు చుట్టుముట్టారు. కమ్యూనిస్టు పార్టీ అగ్రనేతలు పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు,పిసిజోషి చిర్రావూరులో తలదాచుకున్నారని ప్రభుత్వానికి సమాచారం. ప్రభుత్వం మలబారు పోలీసులను ఉసిగొల్పింది. ఇంకేముంది పోలీసులు ఊరుమీద పడి సోదాలు, తెలియని భాషలో హుంకరింపులు. కమ్యూనిస్టు అగ్రనేతల ను చిర్రావూరు ప్రజలు కంటికి రెప్పలా కాపాడారు. పోలీసుల కంట పడకుండానే చాకచక్యంగా నాయకులను అక్కడ నుంచి తప్పించారు. పోలీసులు చేసేదేమీ లేక చిర్రావూరు కట్ట వెంట (ప్రస్తుతం ఉన్న కరకట్ట) నడుచుకుంటూ వెళ్లారు. ఆ రోజుల్లో ప్రయాణ సౌకర్యాలు అంతగా లేవు. ఆనాటి సంఘటనలకు ప్రత్యక్ష సాక్షులు మేకల వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి), పోకల రామయ్య, తాడేపల్లి వెంకటేశ్వర్లు ఇప్పటికీ ఉన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఎర్రజెండాను వదలకుండా సిపిఎం తో మమేకమై ఉన్నారు. కుటుంబసభ్యులను సిపిఎం కార్యకర్తలుగా నిలిపారు. ఆనాటి వివరాలు వారి మాటల్లోనే.... స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా భారత ప్రభుత్వం కమ్యూనిస్టులను అణిచి వేయాలని పూనుకుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు కనిపిస్తే కాల్చి వేయమని ఉత్తర్వులు అందు కున్న పోలీసులు గ్రామాలపై పడి నాయకుల అడ్రసులు చెప్పమని వేధిస్తున్నారు. కృష్ణానది లంకల్లోకి (చిర్రావూరు గ్రామంలో ప్రస్తుతం ఇసుక క్వారీల ప్రాంతం) కమ్యూనిస్టు అగ్రనేతలు పుచ్చపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, పిసి జోషి వచ్చారు. నాయకులు రాక గ్రామంలోని ముఖ్యులకు సమాచారం అందింది. సంగతి తెలుసుకున్న కార్యకర్తలు మూడో వ్యక్తికి తెలియనీయకుండా జాగ్రత్తపడ్డాం. గొర్రెలను, గేదెలను మేపుకుంటూ వెళ్లి కమ్యూనిస్టు అగ్రనేతలకు భోజనాలు అందించే వాళ్లం. జొన్న సంకటి, గోంగూర పచ్చడి, మజ్జిగ ఇవే ఆ రోజుల్లో అందుబాటులో ఉండేవి.



ఒక్కోరోజు కూర లేకపోతే ఉప్పుగళ్లు వేసుకుని,నీళ్లు పోసుకుని జొన్న సంకటి తినేవారు. అన్నం ఆలస్యమైతే పుచ్చకాయలు తిని కడుపు నింపుకునేవారు. నెలల తరబడి పొలాల మీద లంకల్లో ఉన్న నాయకులను ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకున్నారు. గ్రామంలో రజకుల ఇళ్లల్లో (మచ్చు) అటకల మీద దాచిపెట్టి పోలీసుల కంటపడకుండా కమ్యూనిస్టు అగ్రనేతలను కాపాడి చిర్రావూరు గ్రామం ప్రత్యేకతను సంతరించుకుంది. నేటికీ అనేకమంది యువకులు ముందుకొచ్చి పార్టీని విజయపథాన నడిపిస్తున్నారు. ఆనాటి ఉద్యమ వారసత్వాన్ని నేటి యువతరానికి అందించి పార్టీ అబివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇస్తున్న పెద్దలు ఉన్నారు. చంద్రునికో నూలుపోగులాగా దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చపల్ల సుందరయ్య విగ్రహాన్ని చిర్రావూరు లైబ్రరీ సెంటర్ లో ఆవిష్కరించి తమ ప్రియతమ నేతపై గ్రామస్తులు అభిమానాన్ని చాటుకుంటున్నారు.

సాంఘిక సంక్షేమ సహాయ సంచాలకుల కార్యాలయం - తెనాలి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..

ఎన్.సోమయ్య హెచ్.డబ్ల్యు.ఒ.
బాలుర హాస్టల్ - 1, తెనాలి

కె. కృపాదానం హెచ్.డబ్ల్యు.ఒ.
బాలుర హాస్టల్ - 2, తెనాలి

కె.జె.వి. కుమార్ హెచ్.డబ్ల్యు.ఒ.
బాలుర హాస్టల్ - 3, తెనాలి

ఎస్. సూర్యకుమారి హెచ్.డబ్ల్యు.ఒ.
బాలికల హాస్టల్ - 1, తెనాలి

కె. జగదీశ్వరమ్మ హెచ్.డబ్ల్యు.ఒ.
బాలికల హాస్టల్ - 2, తెనాలి

డి. రాహేలు హెచ్.డబ్ల్యు.ఒ.
బాలికల హాస్టల్ - 3, తెనాలి

పి. చెంచులక్ష్మి హెచ్.డబ్ల్యు.ఒ.
ఆనంద నిలయం, తెనాలి

పంచాయితీ రాజ్ సబ్ డివిజన్

వేమూరు (తెనాలి)

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..

ఎం.ఎన్. ఆంజనేయులు
డి.ఇ.ఇ

టి. గోవర్ధన్‌రావు
ఎ.ఇ.ఇ. స్పెషల్ వర్క్స్, భట్టిప్రోలు

వై.వి. శ్రీనివాసకుమార్
ఎ.ఇ. స్పెషల్ వర్క్స్, వేమూరు

సి.హెచ్.ఆర్.కె. ప్రసాద్
ఎ.ఇ. వేమూరు

కె. పరమేశ్వరరావు
ఎ.ఇ., చుండూరు

పి. పిచ్చిబాబు
ఎ.ఇ.,మండల పరిషత్ - భట్టిప్రోలు

కె. కృష్ణారావు
ఎ.ఇ.,కొల్లూరు

గిరిధర్
ఎ.ఇ., అమృతలూరు

డా॥గేయానంద్

సంస్కరణల ప్రభావం

పడకెక్కిన ప్రజారోగ్యం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో 1995 ఒక ముఖ్యమైన సంవత్సరం. రాష్ట్రంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని సాకుగా చూపి వ్యవస్థాగత సర్దుబాట్లు ప్రారంభమైంది అప్పడే. ఆరోగ్య రంగాన్ని కూడా ఒక సంక్షేమ రంగంగా కాకుండా వ్యాపారం రంగంగా చూడడం ప్రారంభమైంది కూడా అప్పడే. ప్రభుత్వాసుపత్రుల నిర్వహణా బాధ్యతల నుండి ప్రభుత్వం తప్పుకోవడం ప్రారంభమైంది కూడా అప్పడే. ఈ సంస్కరణలు ప్రజారోగ్య రంగంనుంచి ప్రభుత్వం క్రమేపీ వైదొలగడానికి దారితీశాయి. గ్రామీణ పేదలకు ఎంతగానో ఉపయోగపడే ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వమే పడకెక్కించింది.



భారత దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య రంగ సంస్కరణలను ప్రపంచ బ్యాంకు ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్‌ను ప్రయోగశాలగా మార్చింది కూడా అప్పుడే. 2000 కోట్ల రూపాయలకుపైగా అప్పును ప్రాథమిక వైద్య సేవలలో మార్పుల కోసం, మధ్యస్థాయి ఆసుపత్రుల కోసం ఇస్తున్నట్లు ప్రకటించింది. గత 15 సంవత్సరాల సంస్కరణల అనంతరం ఆరోగ్య రంగ స్థితిగతులు ఏవిధంగా ఉన్నదీ ఒకసారి చూద్దాం.

1) ప్రజల ఆరోగ్య ప్రమాణాలను, వైద్య వ్యవస్థల అందుబాటును లెక్కవేయడానికి, శిశుమరణాల రేటును (ఇన్‌ఫాంట్ మోర్టాలిటీ రేటు) ఒక సూచికగా గుర్తిస్తారు. 1000 మంది సజీవంగా శిశువులు పుడితే వారిలో ఒక సంవత్సరంలోపు మరణించే వారి సంఖ్యను శిశుమరణాల రేటు అంటారు. మన రాష్ట్రంలో ఇది 62. (కర్నాటక 58, కేరళ 16, తమిళనాడు 53) ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రలన్నింటిలోకి అధమ స్థానంలో ఉన్నది మన రాష్ట్రమే.

2) దళిత, గిరిజ, బలహీన వర్గాల పిల్లల ఆరోగ్యం గురించి వారికి వైద్య సదుపాయాల అందుబాటు గురించి కూడా కొన్ని సూచికలున్నాయి. నవజాత శిశు మరణాల సంఖ్య సాధారణంగా 35.7 ఉంటే అదే దళితులలో 69.4, గిరిజనుల్లో 57.7, బిసిలలో 42.9గా ఉంది. అదేవిధంగా ఐదేళ్లలోపు చిన్నపిల్లల్లో జరిగే మరణాలు సాధారణ జనాభాలో 64.7 ఉంటే దళితులలో 122.4, గిరిజనులలో 115.9, బిసిలలో 89.5గా ఉంది.

3) అదేవిధంగా ప్రసవ మరణాల (ఎంఎంఆర్) సంఖ్య కూడా ఆరోగ్య పరిస్థితులకు ఒక ముఖ్యమైన సూచిక. లక్ష సజీవ శిశు ప్రసవాలలో జరిగే మాతృమరణాల సంఖ్య ఇది. మన రాష్ట్రంలో 341 ఉంటే కేరళలో 262, తమిళనాడులో 284 ఉంది.

4) ఆసుపత్రుల్లో అయ్యే ప్రసవాల సంఖ్య 63.7 శాతంగా ఉంది. కానీ దళితులలో 37.6 శాతం, గిరిజనులలో 22.3 శాతం, బిసిలలో 49.5 శాతం మాత్రమే ఆసుపత్రి ప్రసవాలున్నాయి.

5) ప్రజల ఆరోగ్య స్థాయిని సూచించే మరో సూచిక.. పిల్లలలో పౌష్టికాహార లోపం. మన రాష్ట్రంలో 54.7 శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. అదే కర్నాటకలో 51.6 శాతం, కేరళలో 21.5 శాతం, తమిళ నాడులో 36.4 శాతం ఉంది. పౌష్టికాహార లోపంతో అంటువ్యాధులు వస్తాయి. అంటువ్యాధులతో పౌష్టికాహారలోపం మరింత ఎక్కువవుతోంది. ఇదొక విషవలయం. దీన్ని ఛేదించాలంటే సమగ్ర కుటుంబ, శిశు, స్త్రీ సంక్షేమ విధానాలను ప్రభుత్వం చేపట్టాలి. కానీ అందుకు సంస్కరణ విధానాలు అడ్డు వస్తున్నాయి. ఆరోగ్య రంగంలో సంస్కరణలు ఒక ప్యాకేజీ పద్ధతిలో ఉంటాయి తప్ప, సమగ్రమైన పద్ధతిలో ఉండవు. పిల్లల్లో పౌష్టికాహార లోపం వల్ల మెదడు పెరుగుదల నెమ్మదిస్తుంది. చదువులో వెనకబడతారు. పెద్దవాళ్లయిన తర్వాత

వారిని అనేక జబ్బులు వెంటాడతాయి.

6) అదేవిధంగా మహిళల్లో రక్తహీనత కూడా. మన రాష్ట్రంలో మహిళలలో (15-49) 49.8 శాతం మందిలో రక్తహీనత ఉంది. అదే కర్నాటకలో 51.6 శాతం, కేరళలలో 27.1 శాతం, తమిళనాడులో 36.4 శాతం ఉంది. మహిళలలో రక్తహీనతకు ప్రధానమైన కారణం పౌష్టికాహారలోపం. పౌష్టికాహార లోపం వల్ల గర్భిణులలో చాలా ముఖ్యమైన సమస్య ఒకటి వస్తుంది. గర్భంలోని శిశువు మెదడు పెరుగుదల ఆగిపోతుంది. దీని వల్ల బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలు, ఇతరత్రా బలహీనులైన పిల్లలు పుడతారు. సంస్కరణల తర్వాత మహిళల ఉపాధి, ఆరోగ్య పరిస్థితులు మరింత దెబ్బతిన్నాయి.

7) మన రాష్ట్రంలో కొన్ని ముఖ్యమైన జబ్బులకు సంబంధించిన అధికారిక సమాచారం చాలా లోపభూయిష్టంగా ఉంది. వాటిని చూస్తే అసలు ఆ జబ్బులు మన రాష్ట్రంలో ఉన్నాయా లేదా అనిపిస్తుంది. ఉదాహరణకు ప్రాణాంతకమైన ఫాల్సిఫాం మలేరియా మన రాష్ట్రంలో విజృంభిస్తోంది. క్షయ నిరోధం కోసం రోగుల ఇళ్లకే వెళ్లి మందులను నోట్లో వేసే పథకాలు వచ్చినా రోగుల సంఖ్య మాత్రం తగ్గలేదు.

8) హెచ్ఐవి-ఎయిడ్స్ కూడా మన రాష్ట్రంలో ఎక్కువే. జనాభాలో ఒకటి నుంచి రెండు శాతం దాకా ఇది ఉంది. అంటే దానర్థం ఏమిటంటే హెచ్ఐవి అత్యవసర పరిస్థితి ఉన్నట్లు. ఇదే ధోరణి కొనసాగితే 2015 వచ్చేసరికి రాష్ట్రంలోని ఆరోగ్య సమస్యలలో 15 శాతం సమస్యలు హెచ్ఐవి ప్రభావిత సమస్యలుగా ఉంటాయని నిపుణుల అంచనా.


ఖరీదవుతున్న వైద్యం

9) మన రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జబ్బు చేసినప్పుడు 25.5 శాతం మంది ఏ జబ్బు చేసినా వైద్యం చేయించుకోవడం లేదు. ప్రభుత్వాసుపత్రులకైనా వెళ్లడం లేదు. దేశ వ్యాప్తంగా చూసినప్పుడు ఈ సంఖ్య 17.3 శాతంగా ఉంది.

10) మొత్తం రోగులలో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే వారి సంఖ్య అవుట్ పేషెంట్లలో 17.17 శాతం, అడ్మిట్ అయిన పేషెంట్లలో 26.3 శాతంగా ఉంది. మొత్తం జనాభాలో ప్రభుత్వాసుపత్రులు (సిహెచ్‌సి, పిహెచ్‌సి) ఉపయోగించుకుంటున్న వారి సంఖ్య 5.7 శాతం మాత్రమే. కానీ నిరుపేదల్లో ప్రభుత్వాసుపత్రులకు వెళ్లేవారి సంఖ్య 52.1 శాతం. దీనర్థం ఏమిటంటే పేదల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వాసుపత్రులే ఒక ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నాయనేది. ప్రభుత్వాసుపత్రుల అందుబాటును మరింతగా విస్తరించాలనే విషయం కూడా అర్థమవుతోంది.

11) ఆసుపత్రుల్లో చేరినప్పుడు అయ్యే ఖర్చుల కోసం పేదలలో 60 శాతం మంది అప్పులు చేస్తున్నారు. చచ్చీచెడీ పొదుపు చేసిన సొమ్మును ఖర్చుపెట్టి మరొక 20 శాతం మంది వైద్యం చేయించుకోవాల్సి వస్తోంది.

12) 2001-02 హెల్త్ అకౌంట్ విశ్లేషణ ప్రకారం ఆరోగ్య రంగంలో పెట్టే ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం, కేంద్ర ప్రభుత్వం 17 శాతం భరిస్తున్నాయి. ప్రణాళికా వ్యయంలో 77 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులే. అందుకే స్థానిక అవసరాలు బట్టి కాకుండా కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతను బట్టి ఆరోగ్య కార్యక్రమాలుంటున్నాయి. మొత్తం ఖర్చులో జీతాలు, ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం అయ్యే ఖర్చులు 61 శాతం ఉండగా దాన్ని రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు భరిస్తోంది.

13) ప్రభుత్వం ఆరోగ్యం కోసం చేసే ఖర్చులో ప్రాథమిక ఆరోగ్యం కోసం 46 శాతం, ద్వితీయ స్థాయి ఆసుపత్రుల కోసం 24 శాతం, పైస్థాయి / తృతీయ స్థాయి ఆసుపత్రుల కోసం 21 శాతం అవుతోంది. వైద్య విద్య, శిక్షణ, పరిశోధనల కోసం మిగిలింది ఖర్చుపెడుతున్నారు. నిజానికి 75 శాతం ప్రజలు నివసించే గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం కోసం చాలా ఎక్కువగా ఖర్చుపెట్టాల్సి ఉంది. అదిపోయి ఈ మధ్య కాలంలో తృతీయ స్థాయి ఆసుపత్రులకు బడ్జెట్ కేటాయింపులు పెరుగుతున్నాయి.

14) ప్రజల ఆరోగ్య అవసరాలు తీరాలంటే జి.డి.పి.లో 2 నుంచి 3 శాతం దాకా ఆరోగ్యం కోసం ఖర్చుపెట్టాలని అనేక రిపోర్టులు చెబుతున్నాయి. మొత్తం బడ్జెట్‌లో 10 నుంచి 15 శాతం దాకా ఆరోగ్యానికి కేటాయింపులుండాలని కూడా అంటున్నారు. కానీ మన ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం పెట్టే ఖర్చు ఒక శాతం జిడిపి కూడా లేదు. బడ్జెట్ కేటాయింపులు 3 నుంచి 4 శాతానికి మించడం లేదు. మన ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థల శక్తి సామర్థ్యాలను ఎంతగా దెబ్బతీశారంటే, అనుకోకుండా నిధుల శాతం పెరిగినా వాటిని వెనక్కు తిప్పి పంపకుండా సక్రమంగా ఖర్చు చేసే సామర్థ్యం కూడా మన వైద్య ఆరోగ్య వ్యవస్థలకు లేకుండా పోతోంది.

15) ఒక న్యాయమైన సమాజంలో పేదలకైనా,ధనికులకైనా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరిసమానమైన అవకాశాలుండాలి. సంక్షేమ రాజ్యానికి, ప్రజాస్వామ్యానికి అప్పుడే ఒక అర్థం చేకూరుతుంది. వైద్యానికయ్యే ఖర్చులో ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుంది, పౌరుడు ఎంత ఖర్చుపెడతాడు అనే లెక్క దీనికొక సూచిక. డబ్బున్నవారు చిన్న జబ్బు వచ్చినా, పెద్ద జబ్బు వచ్చినా ఖర్చుపెట్టగలరు. కానీ పేదవాడికి చిన్న జబ్బు వచ్చినా పెద్ద సమస్యే. మన రాష్ట్రంలో 100 రూపాయలు ఖర్చు అయ్యింది అనుకుంటే అందులో పౌరుడు తన జేబులోంచి రూ.77.33 పైసలు ఖర్చుపెడితే ప్రభుత్వం రూ.19.39 పైసలు మాత్రమే ఖర్చుపెడుతోంది. నిజానికి అభివృద్ధి చెందిన ఏ దేశాన్ని తీసుకున్నా ప్రభుత్వాలు పెట్టే ఖర్చు 80 శాతం ఉంటే, పౌరులు పెట్టే ఖర్చు 20 శాతం ఉంటుంది. మన లాంటి దేశాలలో కూడా నూటికి 80 శాతం ప్రభుత్వమే ఖర్చుపెట్టి నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వ వ్యవస్థల ద్వారా అందించినప్పుడే పేదవారికి న్యాయం జరుగుతుంది.

16) సంస్కరణలు ప్రారంభమైన తర్వాత మన రాష్ట్రంలో అనేక జబ్బులు విజృంభించాయి. దీనికి ప్రధాన కారణం వ్యాధి నిరోధక చర్యలను చేపట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం బలహీనపడడం. అందుకే డెంగ్యూ, చికున్ గున్యా లాంటి జబ్బులను నియంత్రించలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో అనేకచోట్ల లెప్టోస్పిరోసిస్ అనే వర్షాకాలం జబ్బు బయటపడుతోంది.

17) నిమోనియా, క్షయ, హెపటైటిస్ రోగాలు సంఖ్యలో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల వల్ల వచ్చే మరణాల సంఖ్యలోనూ, కుక్కకాటు మరణాల సంఖ్యలో మన రాష్ట్రం దేశంలోనే రెండు లేక మూడు స్థానాల్లో ఉంది.

జాతీయ ఆరోగ్య గ్రామీణ మిషన్ పరిష్కారమా?

18) పై సమస్యలకు పరిష్కారంగా జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2005 ఏప్రిల్‌లో ఐదేళ్ళనాడు ప్రధాని మన్‌మోహన్‌సింగ్ జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌ను ప్రకటించారు, దేశవ్యాప్తంగా ఉన్న 72.2 శాతం గ్రామీణ ప్రజల ముంగిట్లోకి సమగ్ర ప్రాథమిక వైద్యసేవలను అందిస్తామని, జి.డి.పిలో 2-3 శాతం ఇందుకోసం కేటాయిస్తామని ఆరోగ్య సూచికలలో వెనుకబాటు ఉన్న 18 రాష్ట్రాలపై కేంద్రీకరిస్తామని ప్రకటించింది. మన రాష్ట్రం కూడా నాన్‌ఫోకస్ రాష్ట్రాల్లో ఒకటిగా నిధులను అందుకొంటోంది.

19) ఈ మిషన్ ఆరోగ్య వ్యవస్థ నిర్మాణంలో మార్పులను తెస్తామని నిధుల వినిమయ సామర్థ్యాన్ని పెంచుతామని ప్రకటించింది. కానీ ఆచరణలో మన రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలహీనపరిచింది.

20) శానిటేషన్, మంచినీరు, పౌష్టికాహారం తదితర అంశాలపై కూడా కృషి జరుగుతోందనీ, వైద్య సేవలను మెరుగుపరుస్తాననీ, సంప్రదాయ వైద్య విధానాలకు స్థానం కల్పిస్తామనీ, మహిళలు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామనీ, ఆరోగ్యపాలనను వికేంద్రీకరించి జిల్లాస్థాయిలో ఆరోగ్య ప్రణాళికలకు రూపకల్పన చేసి, పంచాయితీ రాజ్ సంస్థలకు అధికారం కల్పిస్తామనీ - ఇలా అనేక వాగ్దానాలు చేసింది. కానీ ఐదేళ్ల తర్వాత వైద్య ఆరోగ్య పాలనలో క్షేత్రస్థాయిలో వచ్చిన ఫలితాలు పెద్దగా లేవు.

21) మనరాష్ట్రంలో 2012 వచ్చేసరికి శిశుమరణాల రేటును 52 నుండి 30కి, మాతృ మరణాల నిష్పత్తిని (యం.యం.ఆర్) 154 నుండి 100 కి తగ్గించాలని, తీర్మానించారు. అదేవిధంగా 2010 సంవత్సరంలో మలేరియా మరణాలను, డెంగ్యూ మరణాల తగ్గింపురేటును సగానికి సగం తగ్గించాలని కూడా ఈ పథకం ప్రకటించింది. క్షయవ్యాధికి జరిగే డాట్స్ వైద్యంలో 85 శాతం క్యూర్‌రేటును

సాధించాలని కూడా లక్ష్యం పెట్టుకొన్నారు. ఈ లక్ష్యాలు దరిదాపుల్లో కూడా లేదు.

22) 2012 వచ్చేసరికి ప్రతి గ్రామంలో ఒక సుశిక్షిత ఆరోగ్య కార్యకర్త ఉండాలని మిషన్ భావించింది. అందులో భాగంగా ప్రతి గ్రామంలోనూ ఆశ (అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ ఆక్టివిస్ట్) పేరుతో ఒక గ్రామ ఆరోగ్య సామాజిక సేవికలకు శిక్షణ ఇవ్వబడింది. 70,700 మంది 'ఆశ' కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి, మందుల కిట్ ఇచ్చారు. దీనివల్ల ప్రతి గ్రామంలోనూ కొంత ప్రథమ చికిత్స సేవలు అందుబాటులోకి వచ్చాయి. కానీ ఆశ కార్యకర్తలు పేద వర్గాల నుంచి వచ్చినవారు. వారి నుండి సేవలు రాబడుతున్నారు కానీ వారికి తగిన జీతభత్యాలను కానీ, సౌకర్యాలను కానీ, శిక్షణను కానీ ఇవ్వడం లేదు. గ్రామాలలోనే స్థానికంగా ఉండి సేవలందిస్తున్న ఆశ కార్యకర్తలకు గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఉన్న స్థానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

23) 21,916 గ్రామీణ ఆరోగ్య పారిశుధ్య కమిటీలను ఏర్పాటుచేసి, 36 కోట్లరూపాయలను వ్యయం చేశారు. జననీ సురక్షాయోజన కింద 19.64 లక్షల మంది గర్భిణులు ఇంట్లో కాకుండా ఆసుపత్రిలో కాన్పు చేయించుకున్నారనీ వారికి ప్రోత్సాహకాలుగా, 140.50 కోట్ల రూపాయలను 1100 ప్రైవేటు,ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేశారనీ ప్రభుత్వం ప్రకటించింది. పన్నెండు వేలకు పైగా వున్న సబ్ సెంటర్లకు 40.15 కోట్ల రూ॥ ఆన్‌టైడ్ నిధులను విడుదల చేశారు. రెండువేలకు పైగా వున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీలకు 33.37 కోట్లరూ॥ విడుదల చేశారు. ఆరోగ్యరంగంలో కొత్తగా వైద్య లబ్దిదారులేకాకుండా, ఆర్థిక లబ్దిదారులు తయారుకావడం కొత్తపరిణామం. సంస్కరణల తర్వాత రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగంలో పెద్ద ఎత్తున అవినీతి పెరిగింది. రాజకీయ నాయకుల జేబు సంస్థలుగా కమిటీలు తయారయ్యాయి.


తొలినాళ్ళలో స్టానియా జనరల్ హాస్పిటల్

24) ఆసుపత్రులలో, సబ్‌సెంటర్లలో జెనెరిక్ మందులు, నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయనీ ఈ పథకం భావించింది. ఇది అమలు జరగలేదు. దీంతోపాటు ప్రజలకు అంతో ఇంతో ఉపశమనం ఇవ్వగలిగిన ఔషధి కార్యక్రమాన్ని, అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా చొరవ చూపడం లేదు. ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్య పరిరక్షణపట్ల పెద్దగా శ్రద్ధలేదనడానికి ఇది కూడా ఒక గుర్తు.

25) 104 ఫిక్స్‌డ్ హెల్త్‌డే క్లీనిక్‌లు, 104 హెల్ప్‌లైను లాంటి అంశాలు రూరల్ హెల్త్‌మిషన్‌లో భాగమే. కానీ వీటి వల్ల ప్రాథమిక వైద్య కేంద్రాల పరిధి తగ్గిపోయింది. ఈ సమాంతర వ్యవస్థలో ఎన్ని రోజులు ఉంటాయో కూడా హామీ లేదు. ఈ మధ్యకాలంలో ఇందులో పనిచేసే సిబ్బందికి సరిగా జీతభత్యాలు అందడం లేదనే ఆందోళన కూడా చేశారు. ఆదేవిధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసుకున్న 108 అంబులెన్సుల ట్రిప్పుల సంఖ్యలపైకూడా ఈమధ్య పరిమితులు విధిస్తున్నారు. వాటి మరమ్మతుల నిర్వహణ వ్యయాలను పటించుకోవడంలేరు.

26) ఎన్‌ఆర్‌హెచ్‌ంలో కీలకమైంది మాతాశిశు సంరక్షణ, పునరుత్పత్తి ఆరోగ్యం. మాతా శిశు వైద్యంలో మెరుగుదల కోసం, 24గంటల నిరంతర వైద్యసేవలు అందిస్తాయని ప్రకటించారు. 800 పి.హెచ్.సిలలో ముగ్గురు స్టాఫ్ నర్సులను నియమించారు. 1032 సబ్ సెంటర్లలో 9505 రెండో ఎ.ఎన్.యం.లను నియమించామని చెప్పారు. కానీ వీరికి ఇవ్వాల్సిన శిక్షణపై శ్రద్ధ పెట్టలేదు. ఐదువేల ఎ.ఎన్.యం.లకు ప్రసూతి సహాయకులుగా శిక్షణ ఇవ్వాల్సి ఉండగా 2,135 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చారు. 228 మంది డాక్టర్లకు అనస్థీషియాలో శిక్షణ ఇవ్వాల్సి ఉండగా 8 మందికి ఇచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆచరణలో 24 గంటలు పనిచేసే పిహెచ్‌సిలు వేళ్ళ మీద లెక్కవేసే సంఖ్యలో కూడా లేవని వైద్యులే చెబుతున్నారు. కానీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా 500 మంది డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల చిన్న పట్టణాల్లో కూడా ప్రభుత్వ వైద్యం దొరకని పరిస్థితి ఏర్పడింది. వీటి పర్యవసానంగా 2004 -2008 మధ్య పూర్తిస్థాయిలో ఆరోగ్యసేవలు అందుకున్న గర్భిణుల సంఖ్య 44.2 శాతం నుండి 37.9 శాతానికి దిగజారింది. అదేవిధంగా అతిసార లాంటి జబ్బులకు వాడే జల-లవణ వైద్యం (ఒ.ఆర్.యస్.) అందుకునే వారి సంఖ్య 57.8 శాతం నుండి 43.3 శాతానికి తగ్గింది. అలాగే తల్లిపాలు తాగే బిడ్డల 41.9 శాతం నుండి 32.3 శాతానికి తగ్గింది. పూర్తిస్థాయి ఇమ్యూనైజేషన్ చేయించుకునే వారి సంఖ్య గతం కంటే 7 శాతం మాత్రమే పెరిగింది. శాస్త్రీయ ఆరోగ్య విద్యను ప్రజలకందించి, తద్వారా వారి ఆలోచనలు అలవాట్లు ప్రభావితం చేయడంలో ప్రభుత్వం విఫలమౌతున్నట్లు ఇది సూచిస్తోంది.

27) ఆంధ్రప్రదేశకు రావాల్సిన దానికన్నా 157 కోట్లరూపాయలు ఎక్కువే వచ్చాయి. కాని మన రాష్ట్రంలో ఆరోగ్య మిషన్ నిధులను ఖర్చుపెట్టడంలో బాధ్యతారాహిత్యం కన్పిస్తోంది.

జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికల కోసం 40 లక్షలు కేటాయిస్తే అందులో 28 లక్షలు మాత్రమే ఖర్చు అయింది. 2008వ-2009 లో శిశువైద్యానికి 7.27 కోట్లు కేటాయించగా 1.87 కోట్ల రూ॥ మాత్రమే వ్యయంచేశారు. రాష్ట్రంలో ఆసుపత్రులను బలోపేతం చేయడం కోసం 75 కోట్ల రూపాయలు అప్రమత్తంగా 2.39 కోట్లు మాత్రమే వినియోగించారు 2005-2009 మధ్యలో మన రాష్ట్రానికి 1603.12 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 1505.06 కోట్లు మాత్రమే వినియోగించారు. దాదాపు 100 కోట్లు మురిగిపోయాయి. ఇటువంటి చేతకానితనం ఒకవైపు కన్పిస్తే మరోవైపు ఖర్చయిన నిధులలో అవినీతి కన్పిస్తున్నది. కాని మన రాష్ట్రంలో 23.36 కోట్ల రూ॥లను అనుచితంగా నిబంధనలకు విరుద్ధంగా ఖర్చుపెట్టినట్లు కాగ్ విమర్శించింది.

28) జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌లో కీలకమైన అంశం పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యం. నిజానికి వైద్య సర్వీసుల ప్రయివేటీకరణకు ఇది దారితీస్తుంది. ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటికే 2000 కోట్ల రూపాయలు కార్పొరేటు ఆసుపత్రులకు చేరడంలో ఈ భాగస్వామ్యానిదే కీలకమైన పాత్ర. పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యం ప్రభుత్వ ఆరోగ్యవ్యవస్థలపై ప్రయివేటు యాజమాన్యానికి దారితీస్తాయి. వీటి వల్ల ఉన్న వ్యవస్థలు కనుమరుగవుతాయి. నిజమైన ప్రత్యామ్నాయాలు కాకుండా వ్యాపార ప్రత్యామ్నాయాలు ముందుకొస్తాయి. నిజానికి ప్రయివేటు వ్యక్తులుగాని, సంస్థలుగాని లాభదాయకం కాని అంశాలలో పెట్టుబడి పెట్టరు. కాబట్టి దీర్ఘకాలికంగా చూసినప్పుడు ఆరోగ్యరంగంలో ప్రయివేటు సంస్థల ప్రమేయం సంక్షేమ ప్రయోజనాన్ని కాకుండా, వ్యాపార ప్రయోజనాలకు పెద్దపీట వేస్తుంది. నిజానికి నూటికి 80 శాతం పేద, దిగువ మధ్య తరగతి ప్రజలున్న మనలాంటి దేశంలో ఆరోగ్య రంగంలో ప్రభుత్వం బలమైన వైద్య ఆరోగ్య వ్యవస్థలను, ఆసుపత్రులను నిర్మించి నడపడమే సరైన పరిష్కారం. పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యం ఇందుకు సరిగ్గా వ్యతిరేకం.

29) మెడికల్ కాలేజీ ఆసుపత్రులకు స్వయం ప్రతిపత్తి ఇస్తామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యాన్ని అమలు చేయడంలో భాగంగానే ఈ చట్టాన్ని తెచ్చింది. డాక్టర్లకు లక్షల రూపాయల జీతాలను ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ తర్వాత వాటి బాగోగులను పట్టించుకోవడం మానేసింది. కడపలోని రిమ్స్‌లో డాక్టర్లకు సక్రమంగా జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని చూశాం. ప్రభుత్వం ప్రయివేటీకరణ కోసం అనేక పద్ధతులను అమలు చేయబోయి వాటికి అడ్డంకులు ఏర్పడితే వైద్య ఆరోగ్య వ్యవస్థలను మధ్యలోనే వదిలివేస్తోంది.

30) ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మరికొన్ని మార్పులకు కూడా ప్రకటించింది. వైద్య ఆరోగ్య శాఖను ఆరోగ్య రక్షగా పేరుమార్చింది. కానీ ఆ తర్వాత ఆ విషయాన్ని పట్టించుకోవడం మానేసింది. పిహెచ్‌సిలను, సిహెచ్‌సిలను అనుసంధానించి ఒక యూనిట్‌గా పనిచేయిస్తామని ప్రకటించింది. సిబ్బంది హాజరు మెరుగుపరచడం కోసం బయోమెట్రిక్ విధానాన్ని అనుసరిస్తామని కూడా చెప్పింది. పైస్థా... ఉన్న అనేక డైరెక్టరేట్లను విలీనం చేసి ఒకే అధికారి కిందికి తెస్తున్నట్లు ...ంది. 2010 -11 సంవత్సరంలో ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నుంచి వెయ్యి కోట్ల...గా నిధులను వీటి కోసం ప్రతిపాదించింది. వీటి అమలు ఫలితాలు ఏవిధంగా ... చూడాలి.

అరిబండి ప్రసాదరావు

వ్యవసాయ విధానంపై పునరాలోచన ఏదీ?

గత రెండు దశాబ్దాలుగా మార్కెట్ సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలు బహిరంగంగా అమలవుతున్నాయి. అంతకు ముందు 1980 దశకం మధ్య భాగం నుండి నూతన ఆర్థిక, పారిశ్రామిక, విద్య, విత్తన విధానాల పేరుతో సరళీకరణ విధానాలు అమలుకావడం ప్రారంభమైంది. కొంతమంది ఇందిరాగాంధీ పాలనలోనే ఏసియాడ్ ఆటల పోటీల సందర్భంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐ.ఎం.ఎఫ్) నుండి రుణాన్ని పొందినప్పటి నుండి రహస్యంగా ఈ విధానాలు ప్రారంభమయ్యాయని చెప్తున్నారు.

ఏమైనా ఈ విధానాలు ప్రారంభంలో పారదర్శకత లేదని చెప్పొచ్చు. ఈ విధానాల మంచిచెడ్డలు పార్లమెంట్‌లో చర్చించకుండానే ప్రారంభమయ్యాయి. అభివృద్ధి క్రమంలో ఈ కాలం చిన్నదేమీకాదు.



వ్యవసాయరంగంలో సరళీకృత విధానాలు రైతాంగాన్ని అనేక కష్టాల పాల్జేసింది. దుర్భిక్ష పరిస్థితులను సృష్టించింది. ఆత్మహత్యలను పురిగొల్పింది. మొత్తంమీద, రైతులకు చేదు అనుభవాలనే మిగిల్చింది. గొప్పగా చెప్పుకోవాల్సిందేమీలేదు. ఓ ఇంగ్లీషు సామెతలో చెప్పినట్లు 'రోగి చనిపోయేంత వరకూ అవే మందులను వాడాలా?' అంటే 'ఇదే విధానాలు కొనసాగించాలా?'

అంగీకరించిన వాస్తవాలు

ఈ విధానాలకు ఆద్యులు అప్పటి ప్రధానమంత్రి పి.వి. నర్సింహారావు ఈ విధానాలను మానవ ముఖంతో అమలు చేయాలని చెప్పాడు. ప్రస్తుత ప్రధాని మన్మోహన్‌సింగ్ ఈ విధానాల అభివృద్ధి ఫలాల్లో అందరికీ భాగస్వామ్యం ఉండేలా అమలుచేయాలని నేడు ఉద్బోధిస్తున్నాడు. వాస్తవం ఏమిటంటే, ఈ విధానాలకు ఈ రెండూ లేవు.

ఈ విధానాలను గట్టిగా అమలుచేయాలని చెప్పే ప్రపంచబ్యాంకు తాజా లెక్కలనే (వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2010) తీసుకుందాం. 2004-05లో దేశ జనాభాలో అత్యల్ప ఆదాయం గల 10 శాతం జనాభా ఆదాయం / ఖర్చు జాతీయాదాయంలో 3.6 శాతంగా ఉంటే, అత్యధిక ఆదాయంగల 10 శాతం ధనికుల ఖర్చు / ఆదాయం 31.1 శాతం. కింది 20 శాతం పేద జనాభా ఆదాయం / ఖర్చు కేవలం 8.1 శాతంకాగా, పై 20 శాతం ధనికుల ఆదాయం 45.3 శాతంగా ఉంది. అంటే పేదలు, ధనికుల మధ్య వ్యత్యాసాలు ఈ కాలంలో తీవ్రంగా పెరిగాయి. పెరుగుతున్నాయి.

ఇదే నివేదిక ప్రకారం (అంతర్జాతీయ పేదరికపు లెక్కల ఆధారంగా) దేశంలో 75.6 శాతం జనాభా రోజువారీ ఆదాయం / ఖర్చు రెండు డాలర్లకన్నా తక్కువగా ఉంది. ఇక 41.6 శాతం జనాభా దినసరి ఆదాయం / ఖర్చు 1.25 డాలర్ల కన్నా తక్కువగా ఉంది. కానీ తగ్గించిన ఆహార ప్రమాణాలతో మన ప్రభుత్వం దేశంలో పేదరికం తగ్గినట్లు మభ్యపెట్టే లెక్కలను చెప్తుంది.

ఈ విధానాలు ఉన్నతవర్గాల వారికే ఏకపక్షంగా ఉపయోపడుతున్నాయి. పేదలు ఉన్న సదుపాయాలను, వనరులను కోల్పోతున్నారు. వ్యయసాయ రంగంలో కొట్టొచ్చినట్లుగా వీటి దుష్ప్రభావాలు కనపడుతున్నాయి. భూమి కోల్పోయి, వ్యవసాయ కార్మికులుగా మారుతున్న రైతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. (వివరాలను ఇవ్వడం లేదు) వీరి భూముల్ని స్పెక్యులేటర్లు,

ఇతరులు కారుచౌకగా కొట్టేస్తున్నారు. చివరికి ప్రభుత్వం కూడా ఏదో ఒక పేరుతో పేదల భూముల్ని కారుచౌకగా లాక్కుంటోంది.

చేయాల్సిన పునరాలోచన

ఈ విధానాల్లో ఏవో కొన్ని భాగాలు నష్టపరుస్తూ మిగతావి సానుకూలంగా ఉంటే, నష్టదాయక భాగాలను మార్చమని రైతాంగం కోరవచ్చు. కానీ, ఈనాటి విధానాలు మొదటి నుంచి చివరిదాకా రైతులకు వ్యతిరేక ఫలితాలనే ఇస్తున్నాయి. వీరి ఉపశమనం కోసం (సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా) తీసుకుంటున్న ఏ చర్యలూ ఆశించిన ఉపశమనాన్ని రైతులకు కలిగించడం లేదు. పైగా రైతాంగస్థితి రోజురోజుకూ కునారిల్లుతోంది. ఈ నేపథ్యంలో అనుసరిస్తున్న వ్యవసాయవిధానాలను పునఃపరిశీలించాల్సిందిగా కోరటం తప్ప, రైతులకు మరో మార్గం లేదు.

పునరాలోచన దిశ

దుష్ట మార్కెట్‌శక్తుల నుండి ఎంతో కొంత రక్షణ కల్పించే ఎరువుల ధరల నియంత్రణ ఎత్తివేయబడింది. ఎరువులపై ఇచ్చే సబ్సిడీని స్థిరరూపంలో పోషక విలువల ఆధారంగా లెక్కించే విధానానికి మార్చబడింది. ఇచ్చే సబ్సిడీ కూడా తగ్గించబడింది. ఎరువుల తయారీ కంపెనీలతో చేసుకున్న లాలుచీ అవగాహన ద్వారా ఈ ఖరీఫ్ పంట వరకూ ఎరువుల ధరలు సగటున 7-8 శాతం కన్నా పెరగకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకుంది. అదనంగా వ్యాపారస్తులు బస్తాకు రూ. 50 -70లు వసూలు చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అంతర్జాతీయ స్పెక్యులేషన్‌తో అడ్డగోలుగా పెరిగే చమురు, ఎరువుల ధరలతో రైతులు సేద్యాన్ని కొనసాగించగలరా అనే ప్రశ్న నేడు ముందుకొస్తోంది.

విత్తనంపై రైతుల హక్కు విడదీయలేని జన్మహక్కు. ఇటువంటి హక్కును దుష్ట మార్కెట్‌శక్తులకు అప్పగించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం నూరు శాతం విత్తన మార్పిడి లక్ష్యంతో పనిచేస్తోంది. ప్రయివేటీకరణతో విత్తన ధరలు రైతులకు అందుబాటులో ఉండడం లేదు. ఫలితంగా 50 శాతం సబ్సిడీతో విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేస్తున్నట్లు చెప్తోంది. ప్రచారమైతే చేస్తుందికానీ కోరుకుంటున్న విత్తనాలు, రకాలు రైతులకు సకాలంలో అందడం లేదు. విత్తనంపై రైతుల హక్కును పటిష్టపరిచే గ్రామీణ విత్తన పథకం ఆచరణలో నీరుగార్చబడుతోంది. అసలు రైతుల స్వంత విత్తన వాడకాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిరుత్సాహపరుస్తోంది.

నూతన మార్కెట్ ఆర్థిక విధానాల వల్ల పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. రైతుల కుటుంబ ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఫలితంగా రుణభారం పెరుగుతోంది. పెరిగిన ఖర్చులకనుగుణంగానే వ్యవస్థాగత రుణసౌకర్యం అందడంలేదు. మైక్రోఫైనాన్స్ పేరుతో దోపిడీశక్తులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడింది. దీని దుష్ఫలితాలు అధికవడ్డీలు, అననుకూల వడ్డీలు, అసలు చెల్లింపులు, సాంఘిక అవమానాల రూపంలోనూ, ఆత్మహత్యల రూపంలోనూ పేద రైతులు భరించాల్సి వస్తోంది. కానీ, మైక్రోఫైనాన్స్ ఉన్నతమైందంటూ ప్రచారహోరు మాత్రం తగ్గటం లేదు.

ప్రకృతి సహజంగా అన్ని జీవులకూ అందించిన నీటిని 'మార్కెట్ వస్తువు'గా మార్చే విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. దీని అమలుకు ఏర్పాట్లు జోరుగా జరుగుతున్నాయి. ఇక, నీటి వనరుల (ప్రాజెక్టులు) ప్రయివేటీకరణ కూడా పూర్తిచేస్తే వచ్చే దుష్ఫలితాలు ఊహాతీతంగానూ, అమానుషంగానూ ఉంటాయి. ఈ విధానాలే పూర్తిగా అమల్లోకొస్తే పేదలందరూ తాగే ప్రతిగ్లాసు నీటినీ కొనుక్కొని తాగాలి. సేద్యానికి వాడే ప్రతి లీటరు నీటినీ కొలిచి, చెల్లించాలి. వరి సేద్యానికి కేవలం నీటి ఖర్చే ఇప్పటి రేట్ల ప్రకారం రూ. రెండు వేలకు పైగా అవుతుందట. మరి పండిన పంటల రేట్లు కూడా ఈ మేర పెరగాల్సిందేకదా. ఇంత రేట్లు చెల్లించి అసలు రైతులు పండించగలరా? పండిన పంటను మన ఆదాయాలతో కొని తినగలమా? ఈ దుష్ట విధానాలు ఎవరి లాభాల కోసం? ఈ విధానాలు మన వ్యవసాయాన్ని కార్పొరేటీకరించి, రైతుల్ని ఆధునిక పెట్టుబడికి బానిసలుగా మార్చి, దేశంపై బహుళజాతి కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యం పెంచటానికి దోహదపడుతుందని మెక్సికో, ఆఫ్రికన్ దేశాల అనుభవాలు చెబుతున్నాయి. ఈ దుష్ట విధానాల దిశ మార్చకుండా మన దేశ సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలమా?

విస్తరణ సేవల నిర్వీర్యకరణ రైతులకు ఎంతో నష్టదాయకంగా మారింది. ఒక పద్ధతి ప్రకారం రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనలకు నామమాత్రపు మద్దతు అందుతోంది. పరిశోధన లక్ష్యాలు భారత్-అమెరికా వ్యవసాయ విజ్ఞాన చొరవ ఒప్పందం ద్వారా బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా మార్చబడింది. క్షేత్రస్థాయిలో రైతులెదుర్కొంటున్న అసలు సమస్యల పరిష్కారానికి పరిశోధనలను కొనసాగించడం లేదు.

ఆర్థికవ్యవస్థను నిర్వహించడంలో మార్కెట్ విధానాలే అత్యుత్తమమైనవని ప్రచారం చేస్తున్నారు. ఇదే ఉత్తమమైందని వీరు నిరూపించే ఏ సూచికలనూ, ఏ గణాంకాలనూ చూపడం లేదు.

30వ వార్షికోత్సవ
సందర్భంగా
శుభాకాంక్షలతో...

ప్రజాశక్తి
శ్రేయోభిలాషి
మంగళగిరి

ప్రజాశక్తికి
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



పేద, బడుగు వర్గాల
ఆశాజ్యోతి, నిజాలను నిర్భయంగా
వ్రాసే ప్రజాశక్తి 30వ
వసంతంలోకి
అడుగిడుతున్న
శుభ సందర్భంగా
శుభాకాంక్షలు
తెలియజేయుచూ...

చపారపు గోపాలరెడ్డి
మండల కాంగ్రెస్ నాయకులు,
రొంపిచర్ల, రొంపిచర్ల (మండలం)
గుంటూరుజిల్లా



శుభాకాంక్షలతో...

ఆర్థల సూర్యనారాయణ
కాంట్రాక్టర్,
కాజ

ఆర్థల సాంబశివరావు
కాంట్రాక్టర్, కాజ

మంగళగిరి మండలం,
గుంటూరు జిల్లా.

కూడా కోర్సులు వినియోగించుకుంటూ ఉన్నత శిఖరాలు వైపు పయనిస్తున్నారు.

పరిశోధనలు

నాగార్జున యూనివర్శిటీ పరిశోదనలకు పెద్ద పీఠ వేస్తోంది. ఫలితముగా సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోంది. పరిశీలనకు పార్ట్‌టైమ్, ఫుల్ టైమ్, ఎక్స్‌ట్రా మోడల్ పద్ధతిలో వర్శిటీలో అడ్మిషన్లు జరుగుతూ వుంటాయి. అందువల్ల పరిశోదనలు కూడా బాగానే జరుగుతున్నాయి.

మౌలిక సదుపాయాలు

యూనివర్శిటీలో ఏర్పాటు చేస్తున్న నూతన కోర్సుల వల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో వాడుకలలో లేని భవనాలను సైతం వినియోగంలోకి తీసుకొస్తున్నారు. మౌలికంగా అనేక సౌకర్యాలను వర్శిటీ అధికారులు కల్పిస్తున్నారు. విద్యార్థులకు, ఉద్యోగులకు బీమా వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు

యూనివర్శిటీలో విద్యా ప్రమాణాలు అభివృద్ధితో పాటు సాంకేతికంగా వివిధ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్, ఆన్‌లైన్ కౌన్సిలింగ్ సెంటర్, స్టూడెంట్ కౌన్సిలింగ్ సెంటర్, త్వరలో వినియోగంలోకి రానున్న యోగా సెంటర్‌లు ప్రధానంగా వున్నాయి. ఈ కేంద్రాలు విద్యార్థులకు అనేక సేవలను అందిస్తున్నాయి. వీటితో పాటు విద్యార్థులకు గ్రూప్-1, గ్రూప్-2లలో ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని మొదటి సారిగా యూనివర్శిటీనే చేపట్టింది. అదే విధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులలో కమ్యునికేషన్ స్కిల్స్ లోపాన్ని భర్తీ చేసేందుకు ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహిస్తోంది.

వర్శిటీకి వెన్నెముక దూర విద్యా విభాగం

దూర విద్యా విభాగం ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి ఒక వెన్నెముక లా వుంది. యూనివర్శిటీ వైస్‌చాన్స్‌లర్‌గా వేణుగోపాలరెడ్డి (2003)వున్న కాలంలో దూరవిద్యా కేంద్రాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 114 కోర్సులను డిగ్రీ, పిజి, ఎంబిఎ, ఎంసిఎ, ఇంజనీరింగ్, పిజి డిప్లమో, సర్టిఫికెట్, పరిశోదనా కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది. లక్షా 70 వేల మంది దూర్య విద్య కేంద్రం ద్వారా చదువులు సాగిస్తున్నారు. ఉద్యోగులు, గృహిణులు ఈ అవకాశాన్ని ఎక్కువగా సద్వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 122 అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తెచ్చారు. అదే విధంగా గల్ఫ్ దేశ్శాలలో అధ్యయన కేంద్రాల ఏర్పాటుకు వర్శిటీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా వుండగా వర్శిటీలో దూర విద్యకేంద్రం భవనాన్ని 8 కోట్ల రూపాయలతో నిర్మించి అన్ని మౌళిక సదుపాయాలు కల్పించారు. ఈ కేంద్రం ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన మెటీరియల్‌ను అందిస్తున్నారు. ఈ విధంగా దూరవిద్య కేంద్రం అనేక ప్రాంతాలలోను అందరి మన్ననలు పొందుతోంది.

క్రీడలకు పెద్ద పీట

నాగార్జున యూనివర్శిటీ విద్యాకుసుమాలను వెదజల్లడంతో పాటు ఆటపాటలకు కూడా సమాన స్థాయిలో ప్రొత్సాహాన్నందిస్తుంది. దానిలో భాగంగానే వర్శిటీలో జిల్లా, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటలను సైతం నిర్వహించిన ఘనత నాగార్జున యూనివర్శిటీకి దక్కుతుంది. ఈ విధంగా ఆటలకు మంచి ప్రాదాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఆటలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి విద్యలోను రాయితీలు కల్పిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోనే మొదటి సారిగా అత్యంత ఆధునిక హంగులతో కోట్లాది రూపాయలు వెచ్చించి స్పోర్ట్స్ హాస్టల్‌ను క్రీడాకారుల సౌకర్యార్థం నిర్మించారు. ఇది పలు యూనివర్శిటీలకు స్ఫూర్తిదాయకంగా దర్శనమిస్తుంది. ఇటువంటి స్పోర్ట్స్ హాస్టల్ వుండటం వల్ల మరిన్ని ప్రముఖ స్థాయి క్రీడలకు భవిష్యత్తులో నాగార్జున యూనివర్శిటీ వేదికగా మారనుంది.

30 వసంతాల ప్రత్యేక సంచిక

స్వాతంత్రోద్యమంలో బాపట్ల

బ, ా ం త దే శ స్వాతంత్ర్యసముపార్జన కోసం బ్రిటీష్ పాలకులపై సాగిన సమరంలో బాపట్ల ప్రముఖ పాత్ర పోషించింది. బాపట్ల నేతలు అనేక పోరాటాలు, సత్యాగ్రహాలు నిర్వహించి ఈప్రాంత ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తికి నాంది పలికారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మహాత్మగాంధీజీ గుంటూరు, ప్రకాశం ప్రకాశం జిల్లాలో చేసిన ప్రసంగాలు నూతనోత్తేజాన్ని కలిగించాయి. 1930-31స్వాతంత్ర ఉద్యమ కాలంలో జాతీయ జేండా ఉన్న గ్రామాలపై పోలీసులు దాడిచేసి పతకాలను తొలగించేవారు. మంతెన వెంకటరాజు, ఆయన స్నేహితులు నల్లూరు గ్రామ నివాసి వెంకటకృష్ణయ్య, ఒంగోలు తాలూకా దేవరంపాడు గ్రామానికి చెందిన సాగి విజయరామరాజు గుళ్ళపల్లి వాస్తవ్యులు గుళ్ళపల్లి ఆదినారాయణరావులు గ్రామాలలో జేండాలు తీసివేయకుండా బ్రిటీష్ పాలకులకు గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నారు. మహాత్మగాంధీ 1929 ఏప్రిల్ 17న ఖద్దరు ఉద్యమ వ్యాప్తి కోసం మంతెనవారిపాలెం విచ్చేసి, ఆరాత్రి ఆగ్రామంలోనే బసచేసారు. దీనికి గుర్తుగా 1933జూన్ 6న మంతెనవారిపాలెం గ్రామం మధ్యనున్న చెరువు అంచున నిజాంపట్నంలోని పల్లెకారుల సహాయంతో స్తంభాన్ని ప్రతిష్ఠచారు. 1934 జనవరి 18న మాగంటి బాపినీడు సతీమణి అన్నపూర్ణమ్మలు ఆవిష్కరించారు. ఈస్తంభంకోసం తవ్విన గోతిలో గ్రామస్తులు దమ్మిడీ, నాణేలు పోసిన తర్వాత గొయ్యిని పూడ్చారు. స్తంభం ఎదురుగా ఉన్న పురమందిరంలో గ్రంధాలయం వరండాలో, బస్సు , పులిజూదం ఆడుకునేవారు. చాలా మంది హిందీ చదువుకునేవారు. పురమందిరం స్థలాన్ని హైస్కూల్‌కు కేటాయించారు. రేపల్లె మండలం నల్లూరులోని చాట్రగడ్డ రోడ్డు సమీపంలో ప్రతిష్ఠించిన గాంధీజీ సత్రం భవనానికి బీటలు వచ్చాయి. ఈ దంపతులిద్దరు అమెరికాలో చదుకున్నారు. ఆయన భార్య అన్నపూర్ణమ్మ 1933 జనవరి 1 న ఆంద్ర సంచారం (హరిజనోద్ధరణ) కు విచ్చేసిన సమయంలో గాంధీజీ ఆమెను నీ నగలు ఇమ్మని కోరగా మారు మాట్లకుండా ఒక్క తాళిబొట్టు మినహా అన్నినగలు ఇచ్చిన మహిళాగా చరిత్రపుటలకు ఎక్కింది. ఆసమయంలో మహిళలు ప్రభావితులై స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు గొల్లపూడి సీతారామశాస్త్రి 1920- 21లో బాపూజీ కోరిక మేరకు గుంటూరు పట్టణంలో న్యాయవాది వృత్తి మానుకొని సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. 1933 లో వినాశ్రయంలో గాంధీజీ స్థూపాన్ని నిర్మించారు. 1933 డిసెంబరు 23న వినాశ్రయం ప్రారంభించారు. ఆరోజు రాత్రి ఆయన అక్కడ విశ్రమించారు. భారతదేశంలో పూడగడవని నిరుపేద ప్రజలకు అప్పట్లో ఉన్న గ్రామీణ పరిశ్రమలే శరణ్యం మని ఆయన వాటినే ప్రోత్సాహించారు. ఈ పరిశ్రమంలో నిరుపేదకలు శిక్షణ ఇచ్చిన తీర్చిదిద్దారు. కావూరులో వియానాశ్రమాన్ని స్థాపించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమయోధుడు బాపట్ల మాజీ శాసనసభ్యుని తనయుడు మంతెన కృష్ణంరాజు, మంతెన వెంకరాధాకృష్ణంరాజులు ఈ ఆశ్రమంలో 7 సంవత్సరాలు వయస్సులో ప్రాధమిక విద్యతో పాటూ 1933 నుంచి ఏడాది పాటూ గ్రామీణ పరిశ్రమలలో శిక్షణ పొందారు. ఈ ఆశ్రమానికి కారంచేడు వాస్తవ్యులు జాగర్లమూడి కుప్పు స్వామి చౌదరి వందల ఎకరాల భూములు ధానంగా ఇచ్చారు. కావూరు వాస్తవ్యులు కార్యశీలురు తుమ్మలబసవయ్య తన ఆస్థినంతా ఆశ్రమానికి ఇచ్చి ఆయన సతీమణీ దుర్గాంబతో కలిసి ఆశ్రమానికి ఆదాయాన్ని కూర్చడానికి వారి శేషజీవితాన్ని ధారపోసారు. ఇప్పటికి 90 ఎకరాలు మెట్ట, మాగాణి భూములు ఉన్నాయి. ఆశ్రమమంలో వృత్తి విద్యానేర్చుకొన్న వారికి ఉచిత బోజన వసతులు ఏర్పాటు చేసారు. ఇక్కడ నూలు వడకటం, నవారు నేయడం, తాటిబెల్లం తయారీ, నూనె గానుగచెక్క తిరగళ్లలో ధాన్యం వలసచటం , చెప్పుల తయారీ చేయటం, పశువుల కొమ్ములతో గుండీలు తయారు చేయటంలో తర్ఫీదు ఇచ్చేవారు. హిందీ భాషను కూడా వినాశ్రమంలో నేర్పించేవారు. శ్రీస్వామి సీతారామశాస్త్రి తన జీవితాన్ని ధారపోసి ఆయన కుమారుడుతో ఆయుర్వేద కళాశాలను నెలకొల్పారు. తరువాత కుటీర పరిశ్రమలు చాలా వరకు మూతబడ్డాయి. ఆగ్రామం స్వయంసమృద్ధి దిశకు రాకపోవటంతో కళతగ్గింది. ఆ సమయంలో చిత్తూరు జిల్లాకు చెందిన సంఘసేవకులు, పార్లమెంట్ సభ్యులు దివంగత పి రాజగోపాలనాయుడు వినాయాశ్రమానికి 30 ఎకరాల మాగాణి భూమి, 20 ఎకరాల మెట్టభూమికి సీనియర్ పార్లమెంటేరియన్ పద్మవిభూషణ్ ఆచార్య ఎన్‌జిరంగా కృషీ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి అఖిలభారత వ్యవసాయ పరిశోధనస్థానం (న్యూఢీల్లీ) సహకారంతో ఈ ప్రాంతంలో వ్యవసాయదారులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి సూచనలు, ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు భవనాన్ని నిర్మించారు. వినయాశ్రమాన్ని ఒక ట్రస్ట్‌గా తీర్చిదిద్దారు. ఖద్దరు, గ్రామీణ పరిశ్రమల సంస్థకూడా దీనిని దత్తత తీసుకుంది. వినయాశ్రమానికి సమీపంలో ఉన్న కావూరును రెండు పేర్లతో పిలిచేవారు. గొల్లపూడి సీతారామశాస్త్రి కావూరులా సాగేలా ఉద్యమాన్ని నడిపారు. అప్పట్లో మంతెనవారిపాలెం లో ఉన్న క్షేత్రంలో పేరుతో ఉన్న ప్రక్కనే ఉన్న శిరిపూడి బ్రాహ్మణకోడూరు, శిరిపూడి క్షేత్రములను ఈ గ్రామాన్ని రచశిరిపూడిగా పిలిచేవారు. సీతారామశాస్త్రి ప్రభావంతో రెండు స్వగ్రామంలోని ప్రతిఒక్కరు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. ఆసమయంలో 34 మంది జైలు శిక్ష అనుభవించారు. మంతెనవారిపాలెంలోని గాంధీ స్థంభంపై మహాత్ముని విగ్రహం చుట్టూ గౌతమ బుద్ధుడు, మహావీరుడు, ఏసుక్రీస్తు విగ్రహాలను ఏర్పాటు చేసారు. బాపూజీ విగ్రహాన్ని కీర్తి శేషులు కాశీనాధుని నాగేశ్వరరావు అవిష్కరించారు. బర్మా దేశంలో పర్యటించిన సమయంలో ఆయనకు అక్కడి తెలుగువారు గౌతమబుద్ధుని విగ్రహాన్ని బహుకరించారు. ఈ విగ్రహాన్ని సీతారామశాస్త్రి ప్రతిష్టంచారు. ఈ విగ్రహాలకు ఎదురుగా గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసారు. ఆవూరి గ్రామస్థులు ఈ భవనాన్ని 1918 లో తిలక్ గ్రంధాలయంగా నామకరణం చేసారు. హిందీ భాషను ప్రకటించగానే నెల్లూరు వాస్తవ్యులు ఓరుగంటి కుటీంబికులు హిందీ పాఠశాలను ఏర్పాటు చేసారు.

- వీరన్నారాయణ, బాపట్ల.

దక్షిణ భారత దేశ రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజం

జనచైతన్య హౌసింగ్

రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో జనచైతన్య హౌసింగ్ తనకంటూ ప్రత్యేకతను ఏర్పర్చుకుంది. దక్షిణ భారతదేశ రియల్ ఎస్టేట్‌రంగంలో దిగ్గజంగా నిలిచింది. కొన్ని సంవత్సరాలు రియల్ ఎస్టేట్ రంగాల్లో బూమ్ కొనసాగుతూ వస్తోంది. 2007 సంవత్సరంలో ఈ బూమ్ ప్రకంపనలు సృష్టించిన విషయం మనకు తెలిసిందే. జనచైతన్య సంస్థ ఆధీనంలోని ల్యాండ్ విలువలు ఈ బూమ్‌తో ఆ సంస్థను దిగ్గజంగా నిలపాలనడంలో సందేహంలేదు. ఆంధ్రప్రదేశ్ ఈ రంగానికి ఒక ప్రత్యేకతను తీసుకొచ్చిన జనచైతన్య హౌ
సింగ్ లిమిటెడ్ అధినేత **మాదల సుధాకర్** ప్రజాశక్తికి రియల్ ఎస్టేట్ రంగం గురించి వివరించారు.

రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్ఆర్ఐలు, స్సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, కార్పొరేట్‌సంస్థలు పెట్టుబడులు పెట్టడంతో భూముల రేట్లు బాగా పెరిగాయని మాదల తెలిపారు. భూమిపై పెట్టిన పెట్టుబడి లాబాలను ఇస్తుంది కావున రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడుతున్నారన్నారు. ఈ రంగంలో సంవత్సరం తిరిగేలోపే పెట్టుబడికి చాలారెట్లు ఆదాయం రావడం, పెట్టుబడికి భద్రత ఉండడం వల్ల చాలామంది ఈ వైపు ఆకర్షితులవుతున్నారు.

తమ జనచైతన్య సంస్థలో చాలామంది ఈ తరహా వారు పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించారనితెలిపారు. వీరేకాక మధ్య తరగతి, ఉద్యోగులు తమ సంస్థలోని వెంచర్స్‌లో పెట్టుబడి పెట్టి సంతృప్తి చెందుతున్నారని తెలిపారు. జనచైతన్య గత రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్రంలోని గుంటూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, నెల్లూరు తదితర ముఖ్యనగరాల్లో లక్షల ఎకరాల్లో ప్రతిష్టాత్మక వెంచర్లను వేసి లక్షల మంది ప్రజలకు ఇళ్లస్థలాలను సమకూర్చుతున్న ఘనత దక్కించుకుందని తెలిపారు.

సమాజంలో ప్రతి మనిషికి ముఖ్య అవసరమైన గృహవసతిని తీర్చుతూ సమాజిక సేవలో భాగమైన తృప్తి తాము పొందుతున్నామని తెలిపారు. జనచైతన్యలో పెట్టుబడి పెట్టిన వారు ఈరోజు చాలా సంతోషంగా లాభాలు ఆర్జిస్తున్నారని తెలిపారు. సంస్థపట్ల వారికున్న నమ్మకంతోనే ప్లాట్లు కొంటున్నారన్నారు. జనచైతన్యవేసే వెంచర్స్‌వల్ల కస్టమర్ల సంతృప్తిని చూస్తున్నామన్నారు. హాస్పటల్స్, విద్యాలయాలు, రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్, వ్యాంకు, పోస్టాఫీసు, హైవేరోడ్డు దగ్గరగా వెంచర్లు వేస్తామని, విద్యుత్, ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ సౌకర్యం ఉచోటనే వెంచర్స్ వేయడం తమ సంస్థ ప్రత్యేకత అని తెలిపారు. జనచైతన్య ...టీ, క్రమశిక్షణ, నమ్మకం, మంచి సర్వీసు తమ అభివృద్ధికి కారణమని ...పారు.

మధ్యతరగతి, పేదవర్గాల నుండి గృహ వసతి సమకూర్చుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని ఇండస్ట్రీగా ప్రభుత్వం గుర్తించాలి, ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ వేలమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఈ రంగానికి గుర్తింపు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సిమెంట్, స్టీల్, మైనింగ్ ఎలక్ట్రీసిటీ మొదలైన రంగాలు రియల్ ఎస్టేట్ రంగం వల్ల ప్రయోజనాలు పొందుతున్నాయని తెలిపారు.

ఈ రంగానికి ప్రభుత్వం సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న సిస్టమ్‌వల్ల ఫైల్ అప్రూవల్ కావాలంటే 30చేతులు మారాల్సి వస్తుందని, ఈ క్రమంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని, అందుకే సింగిల్ విండో క్లియరెన్స్ అవసరమని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా ప్రాంతాన్ని బట్టి నిర్ణయించాలని కోరారు. ఉడా వంటి వాటిని బోర్డును ఏర్పాటు చేయాలని, దీనివల్ల ప్రభుత్వానికి కూడా ఉపయోగమని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న రాజీవ్‌గృహకల్ప వంటి ప్రాజెక్టుల్లో సరైన ప్రమాణాలు పాటించితే మంచి పేరు ప్రభుత్వానికి వస్తుందని, వీటి నిర్మాణంలో హాలోబ్రిక్స్‌కి బదులు ఇటు క ఉపయోగించితే మంచిదని, పల్లపు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ఇవి నీటమునిగి నిరుపయోగం అవుతున్నాయని, ఇంత ఖర్చుపెట్టి ప్రయోజనం లేకుండా పోతుందని, మెరక ప్రాంతాల్లో సరైన ఏర్పాటు చేస్తే బావుంటుందని ప్రభుత్వానికి సూచించారు. పేదలకు, మధ్యతరగతికి ప్రభుత్వం 40గజాల స్థలంలోనే పక్కా గృహ సముదాయాలను నిర్మించి వారు అమ్ముకునే హక్కు లేకుండా నివాస హక్కు మాత్రమే వారి వారసత్వాలకు కల్పించి, వాటి నర్వహణ ప్రభుత్వం చేపడితే బావుంటుందని సూచించారు.

మాదల సుధాకర్
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రభుత్వం ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన తీసుకురావాలని, అందుకోసం ప్రచార ఉద్యమం చేపట్టాలని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రభుత్వం చాలా ఖర్చు చేస్తోందని, అయితే బాలకార్మిక కుటుంబాల్లో ఉపాధి కల్పించినట్లయితే ఇంకా ఉపయోగమని, ఈ కుటుంబాలను గుర్తింస్తే బాగుంటుందని సూచించారు.

సేవా కార్యక్రమాల్లో 'జనచైతన్య'

జనచైతన్య పలు స్వచ్చంద సేవా, ఆద్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నట్లు సుధాకర్ తెలిపారు. నీరుకొండలో ఉచిత ఐ క్యాంప్స్, పల్నాడులోని పలుచోట్ల ఐ క్యాంప్స్, ఉచిత వైద్యసేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పెదకాకాని వద్ద ఎన్‌హెచ్5 పక్కన కంచిపీఠం వారి శంకర్ ఐ ఆసుపత్రికి ఐదెకరాల స్థలాన్ని గతంలో ఇచ్చినట్లు తెలిపారు. అంబులెన్స్, బెడ్స్‌కూడా అందజేశామన్నారు. గుంటూరు నగరానికి సమీపంలోని సుధాకర్ టౌన్‌షిప్‌లో షిర్డీసాయి మందిరాన్ని నిర్మించి ప్రత్యేక ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవాలయంలో ఉచిత భోజన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

కన్‌స్ట్రక్షన్ రంగంలో పలు నగరాల్లో అపార్టుమెంట్లు నిర్మాంచామన్నారు. గుంటూరులో గతంక్ష హ్యాపీ హోం తర్వాత ఇప్పుడు శ్రీనివాసరావుతోటలో జీటి రోడ్డులో 160ప్లాట్లు ప్రాజెక్టును నిర్మించినట్లు వివరించారు. భవిష్యత్‌లో ఒక ట్రస్టు కూడా ఏర్పాటు చేసి దాని ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. తమ సంస్థ అభివృద్ధికి కారణమైన కస్టమర్లకు సిబ్బదికి ధన్యవాదాలు తెలిపారు.

అందరికీ అందుబాటులో పీపుల్స్ ట్రామా హాస్పటల్

గత 10 సంవత్సరాలు గా గుంటూరు, పరిసర ప్రాంతాల్లో వారికి యాక్సిడెంట్, పాయిజన్ కేసులు, మెదడులో కనుతులు కలిగిన వారికి అందరికీ అందుబాటులో ఉండే హాస్పటల్ పీపుల్స్ ట్రామా ఎంతో మంది పేద ప్రజలకు సేవ చేస్తుంది. ఎన్నో అత్యవసర కేసులు, ట్రామా కేర్‌లు ఎంతోమంది పేషెంట్స్‌ని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని రక్షించి ప్రజల మన్ననలు తెచ్చిపెట్టింది. క్షణం యొక్క విలువ తెలిసిన వారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఎంత త్వరగా తీసుకొస్తే ఎంతోమంది ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. ఆ క్షణం విలువ అందరికీ తెలియాలి. ఎళ్లవేళ్లలా నిష్ణాతులైన డాక్టర్లు అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడూ అనుభవజ్ఞులైన నర్సింగ్ స్టాఫ్, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరికరాలతో, వ్యాధి నిర్ధారణ పరీక్షలు అన్ని సమయాల్లో నడపబడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న హాస్పటల్ అదే విధంగా ఆరోగ్యశ్రీ వర్తించే పేద ప్రజలకు హాస్పటల్‌లో ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా ఉంది. ఎన్నో పాయిజన్ కేసులు, నరాలు బలహీనత, మెదడులో కనుతులు, యాక్సిడెంట్ కేసులు వారికి ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి.

శ్రమిస్తేనే ఉన్నత స్థితి

క్రేన్ గ్రూపు సంస్థ అధినేత గ్రంధి సుబ్బారావు



గుంటూరుజిల్లా కొర్నెపాడు గ్రామంలో 1931 ఫిబ్రవరి14న క్రేన్ గ్రూపుసంస్థల అధినేత గ్రంధి సుబ్బారావు జన్మించారు. గ్రంధి లక్ష్మీకాంతయ్య, రంగనాయకమ్మలకు నలుగురు సంతానం. వీరిలో సుబ్బారావు ఒకరు. అటు వవ్యసాయంలోనూ, ఇటు వ్యాపారంలోనూ నష్టాలు పాలవడంతో కుటుంబం అప్పులపాలైంది. ఉన్న ఆస్థిని అమ్మి అప్పులు తీర్చి కట్టుబట్టలతో గుంటూరు వలస వచ్చేసింది. సుబ్బారావు తండ్రి నెలకు 25రూపాయల జీతానికి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. సుబ్బారావు పెద్దగా చదువుకోలేదు. ఆయనకు అసలు చదువు వచ్చేదికాదు. అందరూ మొద్దు సుబ్బారావు అనే పిలిచేవారు. నేడు అదే మొద్దు సుబ్బారావు కోట్ల టర్నోవర్‌తో నడిచే క్రేన్ గ్రూపు సంస్థలను ఎంతో అభివృద్ధి చేశారు. వేలాది మందికి ఉపాధి చూపుతున్నారు. అంతేగాక అనేక సేవా కార్యక్రమాలను కూడా చేస్తూ గుర్తింపు పొందారు. ఆగస్టు పదిహేను ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : మీ కుటంబ నేపథ్యంలో వివరాలు చెబుతారా?

జ : భార్య లక్ష్మీనరసమ్మ లేనిదే నేను లేను. నా ఈ విజయం వెనుక ఆమెదే కీలక పాత్ర. నాకు ఐదుగురు పిల్లలు, నలుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి, పేరు వెంకటసత్య లక్ష్మీకాంతారావు, ప్రస్తుతం విరాట్ క్రేన్‌గ్రూపు సంస్థలకు నేను ఛైర్మన్. అయితే మా అబ్బాయి వైస్ ఛైర్మన్‌గా గ్రూపు కంపెనీల వ్యవహారాలు చూస్తున్నాడు. ప్రస్తుతం వ్యాపారం రీత్యా జర్మనీలో ఉంటున్నాడు.

ప్ర : వ్యాపారరంగంలో ఎలా ప్రవేశించారు?

జ : ఆరో తరగతిలో ఉండగా చదువు మానేసిన నేను ఒక ఆరునెలలపాటు గుంటూరులో పేరొందిన బీడీ, సిగిరెట్ హోల్‌సేల్ డీలర్ కొండూరి గంటయ్య దుకాణంలో అసిస్టెంట్‌గా పనిచేశారు. నెలకు 15రూపాయల జీతం. ఆరునెలలు పనిచేసి మానేశా. అప్పటకి నా వయస్సు 15సంవత్సరాలు. అయితే నాకు వ్యాపారం చేయాలనే తలంపు బాగాఉండేది. అప్పట్లో కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా కనీస పెట్టుబడి పెట్టే స్తోమత కూడా లేదు. ఏదైతే అద్దెందని వ్యాపారం ప్రారంభించాలనే లక్ష్యంతో మా తండ్రిని 50రూపాయలు అడిగాను. అతి కష్టంమీద ఆయన ఆమొత్తాన్ని ఇచ్చారు. ఆ పెట్టుబడితో గుంటూరు లీలామహల్ వద్ద ఓ బీడి బంకును ఏర్పాటు చేశాను. కొద్దిరోజులకు ఈ వ్యాపారంలో నష్టపోయాను. మళ్లీ కొన్నాళ్లకు వక్కపొడి వ్యాపారం ప్రారంభించాలనే తలంపు కలిగింది. అయితే గతంలో నేను 50రూపాయలు నష్టపోయిన అనుభవాన్ని మర్చిపోని మా తండ్రి. ఈ ప్రయత్నానికి మొదట్లో అభ్యంతరం చెప్పారు. పెట్టుబడి నిమిత్తం అడిగిన వంద రూపాయలను ఇవ్వడానికి నిరాకరించారు. అన్ని విధాలా అయనకు నచ్చచెప్పాను. ఈసారి వ్యాపారంలో విజయవంతం కాకపోతే కూలిపనికి వెళ్లమన్నా వెళతానని చెప్పాను. అయన అతికష్టంమీద అడిగిన వంద రూపాయలు తన నెలజీతం నుండి ఇచ్చారు. వంద రూపాయలు ఇచ్చినందుకు కొద్దిరోజులపాటు కుటుంబంలో అందరూ పస్తులు ఉండాల్సి వచ్చింది. ఆ వంద రూపాయల పెట్టుబడితోనే వక్కపొడి వ్యాపారం ప్రారంభించాను. ఇదంతా 1957-58 సంవత్సరాల మధ్య కాలంలో జరిగింది.

ప్ర : వ్యాపార విస్తృతి ఎలా జరిగింది ?

జ : ఆ పెట్టుబడితోనే వక్కపొడి తయారీకి కావాల్సిన దినుసులను కొని తెచ్చుకొనే వాడిని, వాటిని మిశ్రమంగా కలిపి ఒక్కపొడి తయారు చేసేవాడిని. ఒంటిపై నిక్కరుతో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా భుజాన సంచిలో ఒక్కపొడి ప్యాకెట్లు వేసుకుని ఊరూరా తిరిగే వాడిని. మార్కెట్లో ఎన్నో ఒడిదుడుకులు చవిచూశాను. స్వదేశీ ఒక్కపొడి పేరుతో మొదట, కొంతకాలం తర్వాత నెంబర్‌ఒన్ వాణిగా మార్చాను. పొల్లాలపై నా ఫొటో కూడా ముద్రించే వాడిని.

ప్ర : క్రేన్ అనే పేరు ఎలా వచ్చింది ?

జ : ఏ ఉత్పత్తికైనా, ఎంత న్యాణమైనదైనా ప్రచారం చాలా అవసరం. లేకుంటే రాణించడం కష్టం. ఊరూరా నేను తిరుగుతూ అమ్మడంతో పాటే కనిపించిన గోడలపై రేకులపై చెక్కించిన అక్షరాలను రంగు నీళ్ల ద్వారా ముద్రించే వాడిని. ఈ ప్రచారం వల్ల వ్యాపారం కొంత విస్తరించింది. వక్కపొడి పేరు నలుగురికీ తెలసింది. మరింత ప్రచారం వ్యాపార విస్తృతికి అవసరమైంది. ఒక సంవత్సరం నాఫొటోతోపాటు వ్యాపారం ప్రకటనలతో ఓ క్యాలెండర్ ముద్రించి దాదాపు ప్రతి సిగరెట్ బంకుకూ పంపిణీ చేశాను. దీంతో అదికాస్త సేల్స్‌టాక్స్ అధికారుల దృష్టిలో పడింది. దాని ఫలితంగా ఆర్‌సి నెంబర్ నమోదు చేయించుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగానే క్రేన్ పేరుతో నా వ్యాపార సంస్థను రిజిస్ట్రేషన్ చేయించాను.

ప్ర : క్రేన్ పేరు పెట్టడానికి ప్రత్యేకించి కారణం ఏదైనా ఉందా?

జ : క్రేన్ అంటే కొంగ. నేను ఈ పక్షి నుండి స్ఫూర్తి పొందాను. నాకు ఆదర్శం కూడా ఇదే. ఆహార అన్వేషణలో ఓపిగ్గా ఒంటికాలపై నిలబడి అది చూపించే సహనం నన్ను ప్రభావితం చేసింది. ఇదే స్ఫూర్తి నన్ను ఇంతటి వాడిని చేసింది. అందుకే ఆ పేరు పెట్టాను.

ప్ర : క్రేన్ ఒక్కపొడి ఇంతటి ప్రాచుర్యానికి కారణం ?

జ : వినియోగదారులే? వ్యాపారస్తుల అండ. వారి ఆదరణే మాకు శ్రీరామరక్ష. క్వాలిటీయే మా విజయరహస్యం. ముడిసరుకు తెప్పించే వద్ద నుండి ప్యాకింగ్ వరకూ అప్రమత్తంగా వ్యవహరిస్తాం. వినియోగదారులు అభిమానులకు అనుగునంగా ఒక్కపొలుకులకు రుచులు సమకూర్చాం. రకరకాల సైజుల్లో ఆకర్షణీయంగా ప్యాకింగ్ చేస్తున్నాం. జర్మనీ నుండి తెప్పించిన మిషన్‌ని ఇందుకోసం వాడుతున్నాం. భారతదేశంలో ఇలాంటి మిషన్ మా ఒక్కరి వద్దే ఉంది. నాణ్యతలో రాజీ పడము. ఇదే మా క్రేన్ ప్రాచుర్యానికి కారణం.

ప్ర : మీ జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన ఏది? అలాగే జీవితంలో మర్చిపోలేని సంఘటన ఏది?

జ : మలుపు తిప్పినది ఆరో తరగతిలో చదువు మానేయడం. చదువుకొని ఉంటే ఏ గుమస్తాగానో రిటైర్ అయ్యేవాడిని. చదువు మాని వ్యాపారంచేయబట్టే ఇంతటి వాడిని అయ్యాను. ఇన్ని వందల మందికి ఉపాధి కల్పిస్తూ సంతృప్తి చెందుతున్నాను. నా జీవితంలో మర్చిపోలేని సంఘటన బదరీనాథ్‌లో యజ్ఞం నిర్వహించడం.

ప్ర : మీ జీవితాశయం ఏమిటి ?

జ : ఓపిక ఉన్నంత వరకూ పనిచేయాలి, సంపాదించాలన్నదే నా బలహీనత. ఆ సంపాదనతో ఎన్నో సత్కారాలు, చేయాలని ఆశ. ముఖ్యంగా పంచాలయాలను నిర్మించాలన్నదే జీవిత ఆశయం. ఒకటి దేవాలయం. రెండు విద్యాలయం. మూడు వైద్యాలయం. నాలుగు గ్రంథాలయం. ఐదు శరణాలయం. పైన చెప్పిన వాటిలో శరణాలం, వైద్యాలయం నిర్మిస్తే పంచాలయాలు నిర్మించిన వాడిగా తృప్తి పొందుతాను.

ప్ర : మీ విజయం వెనుక మీ శ్రీమతి సహకారం ఎలాంటిది?

జ : మాది పెద్దలు కుదిర్చిన వివాహం. ఒక్కపొడి వ్యాపారం చేస్తున్నాననే చిన్న చూపుతో నాకు చాలా మంది పిల్లనివ్వడానికి వెనుకాడారు. పైసా కట్నం లేకుండా లక్ష్మీ నరసమ్మతో నాకు వివాహమైంది. అర్ధాంగి అనే పదానికి నిర్వచనం ఆమె. అన్ని విధాలా నాకు తగిన భార్యగా, ఆదర్శ గృహిణిగాను ఆమె నాతో జీవితం పంచుకుంది. నా భార్యే నా బలం. నా విజయంలోని ప్రతి అడుగు వెనుక ఆమె కృషి ఉంది. నా ఉన్నత స్థితికి ఆమె ప్రోత్సాహం ఉంది. నా మహాధైర్యం నా భార్య. ఉత్తమ తల్లిగా నా పిల్లలను పెంచింది. వ్యాపారంలోను నాతోపాటు శ్రమించేది. ఆమెలేని లోటు నా జీవితానికి, నాకుంటుంబానికి తీరనది.

ప్ర : మీ అభిరుచులు, అలవాట్లు గురించి చెబుతారా?

జ : వ్యాపార నిర్వాహణ, సేవా కార్యక్రమాలు ప్రధానమైనవి. పాత సినిమాలు ఇష్టం. ఎన్‌టిఆర్, ఎంజిఆర్ వీరు ఇద్దరంటే నాకు అమిత అభిమానం. అంజలీదేవి, కన్నాంబ నా అభిమాన నటులే. నా ఇష్టదైవాలు అయ్యప్పస్వామి, షిర్డీ సాయిబాబా, మహాత్మాగాంధీ, నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణ, అల్లూరి సీతారామరాజు అంటే నాకిష్టం.

ప్ర : మీ జీవనశైలిలో నాటికీ, నేటికీ తేడాలున్నాయా?

జ : మా పూర్వీకులు నాటి పాత పెంకుటిల్లే ఇప్పటికీ నా నివాసం. మాది ఉమ్మడి

కుటుంబం. అందరూ నా మాటను గౌరవిస్తారు. కోట్ల రూపాయల ఆస్తులున్నా విలాసాలు, ఆడంబరాలు అంటే నాకు గిట్టవు. మనిషిని మహనీయుని చేసేలా డబ్బుని మనమేమల్చుకోగలగాలి. మనిషి స్థాయి బేధాలను డబ్బును బట్టి అంచనా వేయకుడదు. విలువల ప్రాతిపధికన గౌరవించాలని నా అభిప్రాయం.

ప్ర : రాజకీయాలపై మీ అభిప్రాయం ఏమిటి ?

జ : రాజకీయాలంటే నాకిష్టం లేదు. నాతరం విలువలు, నమ్మిన ఆదర్శాలను ఇప్పటిక రాజకీయాల్లో ఉండటం కష్టం. రాజకీయాల్లో ప్రశేశించి నాస్వేచ్ఛను దూరం చేసుకోలేను. చాలా మంది నాకు పదవుల ఆశ చూపించారు. నాకు ఇష్టం లేదని తిరస్కరించాను. ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉంటే ఎలాగైనా చేయొచ్చు.

ప్ర : మీ వ్యాపార లక్ష్యాలు ఏమిటి ?

జ : క్రేన్ ఒక్కపొడిని భవిష్యత్‌లో భారతదేశమంతా విక్రయించాలన్నదే నాలక్ష్యం.

ప్ర : నేటి యువతకు, ప్రభుత్వానికి, ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి ?

జ : అపార వనరులు మనదేశంలో ఉన్నాయి. వీటిని ప్రభుత్వం పట్టించుకుని వెలికితీసి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలి. ఇండియాలో మానవ వనరులు ఎక్కువ ప్రచారం. ప్రపచంలో యువశక్తి ఎక్కువగా గల దేశం భారత్ ఒక్కటే. అయితే యువత తమ ప్రతిభను వినియోగించడంలేదు. స్తొమతకు తగ్గట్టుగా స్వయం ఉపాధిని ఎన్నుకోవాలి. తద్వారా రాణించాలి. ఏరంగంలోనైనా శ్రమించనిదే ఉన్నతి స్థితికి చేరలేము. విద్య విజ్ఞానం కోసమే కానీ ఉద్యోగాల కోసం అనే భావన వీడాలి. ఎటువంటి ఆధానం లేదని వారు మాత్రమే ఉద్యోగం కోరుకోవాలని నా ఉద్దేశం.

ప్రభుత్వం రిజర్వేషన్లను కులాల ప్రాతిపదికన కాకుండా ప్రతిభ, ఆర్థిక స్తోమత ప్రాతిపదికన నిర్ణయించి అవకాశం కల్పించాలి. ప్రభుత్వాలు ప్రజలకు ఉపాధి చూపించాల్సిన బాధ్యత కలిగి అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వాలి. యువశక్తిని నిర్వీర్యం చేయకూడదు. సద్వినియోగం చేసుకోవాలి. ఐటి రంగంలోనూ, సేవా రంగంలోనూ ప్రస్తుతం ఉపాధి బాగానే ఉంది. అయితే ఇదే సరిపోదు. ఉత్పాదక రంగం పెరిగితేనే నిరుద్యోగం తగ్గుతుంది.దానిపట్ల భవిష్యత్‌లో ప్రభుత్వం శ్రద్ధ చూపాల్సి ఉంది. పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతులను ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలన్నారు. ముందు పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం అభివృద్ధి కావాలి. నూటికి 80 శాతం భారతీయులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయరంగం అభివృద్ధి చెందితే పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు మారుతున్నా కాలమాన పరిస్థితితులను గమనించి అభివృద్ధివైపు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రమైక్య జీవన స్వయంకృషీవలుడు క్రేన్ సుబ్బారావు

ఆంధ్రప్రదేశ్‌లో క్రేన్ వక్కపొడి రుచి చూడనివారు, గ్రంధి సుబ్బారావు పేరు వినని వారుండరంటే అతిశయోక్తి కాదు. శ్రమించేతత్వం, పట్టుదల, ఆత్మవిశ్వాసం, స్వయంకృషితో ఆయన ఒక్కొక్కమెట్టు అధిగమించి క్రేన్ గ్రూప్ సంస్థనే మహావ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించారు. గుంటూరుకు ఒక కిలోమీటరు దూరంలోని కొర్నెపాడు గ్రామంలోని గ్రంధి లక్ష్మీకాంతయ్య, రంగంనాయకమ్మలకు నలుగురు సంతానం. వారిలో ఒకరైన సుబ్బారావు 1931 సంవత్సరంలో ఫిబ్రవరి 14వ తేదీన జన్మించారు. సుబ్బారావు తండ్రి ఆ గ్రామంలో మోతుబారి రైతు వ్యాపారవేత్త పప్పుధాన్యాలు ఫైనాన్స్ వ్యాపారం చేసేవారు. వ్యాపారంలో నష్టాల పాలై జీవనం కోసం 1935లో గుంటూరు 'వచ్చారు. సుబ్బారావుని మున్సిపల్ స్కూల్లో చేర్పించారు. ఆరో తరగతిలో ఉండగా చదువు మానేశారు. కొందూరు ఘంటయ్య అనే వ్యాపారి వద్ద నెలకు 15రూపాయల జీతానికి చేరారు. 6నెలలు మాత్రమే అక్క పనిచేశారు. సొంతంగా వ్యాపారం చేయాలనే కోరికతో 50 రూపాయలతో పెట్టుబడి పెట్టి గుంటూరు లీలామహల్ వద్ద ఒక బీడి బంకును తెరిచారు. అందులో నష్టపోయారు. లక్ష్మీకాంతయ్యలకు నలుగు రు సంతానం. ఇద్దరుకుమారులు, ఇద్దరు కుమార్తెలు. అదులో చిన్నకుమారుడు సుబ్బారావు, పెద్దాయన మూర్తి. ఆయన పొగాకు కంపెనీలో గుమస్తాగా చేస్తుండేవారు. ఇంటో భార్యతో కలిసి వక్కపొడి తయారు చేసి సెగరెట్ షాపులకు విక్రయించేవారు. ఈ వ్యాపారం సుబ్బారావును ఆకర్షించింది. వెంటనే 100రూపాయల పెట్టుబడితో వక్కపొడి కంపెనీని ప్రారంభించారు. సంచితో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఊరూరా తిరుగుతూ వక్కపొడి అమ్మేవారు. కొన్నిచోట్ల ప్రోత్సాహం, మరికొన్ని చోట్ల నిరుత్సాహం లభించేది. కొద్దిగా వ్యాపారం పుంజుకొని ట్రంకు పెట్టే నెత్తిన పెట్టుకొని కొంతకాలం వక్కపొడి అమ్మారు.

దానగుణంలోకర్ణుడి వారుసుడే ...

వ్యాపార కార్యక్రమాలతోపాటు సుబ్బారావు దానధర్మాల్లో కూడా ఆయనకు ఆయనే సాటి. ఎందరో వ్యాపారాలు చేస్తుంటారు. సంపాదింస్తుంటారు. సమాజశ్రేయస్సును ఆలోచించే వారు మహావీరులైన వారు కొందరే ఉంటారు. వారిలో ఒకరు మన క్రేన్ సుబ్బారావు. ఆయన సేవా కార్యక్రమాల్లో ముఖ్యమైనవి.

1. వేసవి కాలంలో 50ఏళ్లు పై బడిన వృద్ధులకు రోజుకు 300 నుండి 400మందికి స్థానిక అయ్యప్పదేవాలయంలో అన్నదానం నిర్వహిస్తున్నారు.
2. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరిలో అయ్యప్పమాల దారులకు 40రోజులపాటు అన్నదానం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 2లక్షల మంది ఈ దీక్షలు స్వీకరిస్తారు.
3. నగరంలోని నిర్మల్ హృదయ్, దయాహృదయ్, అనాధ శరణాలయం వంటి సేవా సంస్థలు, హాస్పటల్స్‌లో ఎన్నో ఆశ్రమాలకు భారీ విరాళాలు అందిస్తున్నారు.
4. గుంటూరు జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు ట్యాంకర్ల ద్వారా మంచినీరు ఉచితంగా సరఫరా చేస్తున్నారు.
5. పేద విద్యార్థులకు, వృద్ధులకు, అనాధలకు దానధర్మాలు నిర్వహిస్తున్నారు. తన సంస్థలోని పేద వారికి సహాయం చేస్తున్నారు. వ్యాపారంలో తన వాటాగా వచ్చిన లాభాన్ని దానధర్మాలకు కేటాయించాలని ఆయన తీసుకున్న నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఆదాయపు పన్నును ప్రభుత్వం మినహాయిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా పేదలకు సహాయం చేయాలని ఆయన భావిస్తున్నారు.

మహానుభావుల సరసన చేరిన సుబ్బారావు...

సుబ్బారావు జీవితం ఆధ్యాత్మికమయం. భారతదేశ ఆధ్యాత్మిక చరిత్రలోనే మహానుభావుల సరసన క్రేన్ సుబ్బారావు స్థానం సంపాదించారు. 21వ శతాబ్ధపు అత్యద్భుత ఏకశిలా వరసిద్ది వినాయకుని ఏకశిలా విగ్రహ ప్రతిష్ట గావించారు. గుంటూరులోని విరాట్ క్రేన్ కంపెనీలో ఎకరం స్థలంలో ఫిబ్రవరి 21వ తేదీ ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వేదపండితులచే జరిపించారు. ఈ విగ్రహం 18అడుగుల ఎత్తు, 60టన్నుల బరువు కలిగి ఉంది. తమిళనాడులోని నాగర్‌కోయిల్ కొండల నుండి తీసుకొచ్చిన కేలంబాకలో 50మంది శిల్పులతో చేయించారు. కోట్లు రూపాయల బడ్జెట్‌లో దేవాలయ నిర్మాణానికి పథకం చేయించారు. దేశంలోను, రాష్ట్రంలోను వివిధ పుణ్యక్షేత్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భాక్తుల సౌకార్యర్థం విగ్రహప్రతిష్టలకు, అన్నదాన కార్యక్రమాలకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రపంచశాంతికి ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలనే తపనతో యజ్ఞయాగాలు చేయిస్తున్నారు. వివిధ దేవాలయాల్లో దేవతామూర్తుల అలంకరణార్ధం ఎన్నో ఆభరణాలు చేయిస్తున్నారు. గుంటూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయానికి 125కిలోల వెండిని బహూకరించారు.

ధైర్యానికి బెబ్బులే....

సుబ్బారావు ధైర్యానికి బెబ్బులే. ఎవరికీ లొంగని తత్వం. బెదిరింపులకు తలవగ్గని ధైర్యం ఆయన సొంతం. ఒక ప్రభుత్వం రంగ అధికారిపై సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కేసు గెలిచారు. ఆ అధికారి ఆజ్ఞలను కాదని న్యాయపోరాటం చేసిన ఘనుడు. అలాంటివి చాలా ఉన్నాయి. ఆయన కేక వినపడితేచాలు ఆఫీసు, కంపెనీ, ఇల్లు అంతా నిశ్శబ్ధమే. అలాగని కోపిష్టి కాదు సుమా. ఆయన మనస్సు వెన్న, ఇతరులు బాధపడితే చూడలేని కరుణామూర్తి. సంస్థ నిర్వాహణకు యజమానికి ఉండాల్సిన లక్షణాలు కుంటుంబ పెద్దగా నిలబెట్టుకోవాల్సిన గౌరవమర్యాదలు, అన్ని మూర్తీభవించిన మహా వ్యక్తి గ్రంధి సుబ్బారావు.

శుభాకాంక్షలు...

ప్రజాశక్తి దినపత్రిక 29 వసంతాలు
పూర్తి చేసుకొని 30వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా శుభాకాంక్షలతో..

ఐ. మురళి
వ్యవసాయ సహాయ సంచాలకులు
సత్తెనపల్లి

వి. జగదీశ్వరరెడ్డి
మండల వ్యవసాయ శాఖ అధికారి
సత్తెనపల్లి

మరియు

వ్యవసాయ శాఖ సిబ్బంది

అభినందనలతో....

దిన దినాభివృద్ధి చెందుతూ
పురోగమిస్తున్న 'ప్రజాశక్తి' కి
అభినందనలతో...

జె. చినవెంకటేశ్వర్లు
ఎస్.ఐ., మరియు
స్టేషన్ సిబ్బంది తుళ్ళూరు

పూర్వ పుస్తక సేకరణ
పూర్తి: డా॥ వెలగా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell: 939205

దిన దినాభివృద్ధి
చెందుతూ పురోగమిస్తున్న
'ప్రజాశక్తి' దినపత్రిక 30వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు

జె. శ్రీనివాసరావు
వ్యవసాయ శాఖాధికారి
మరియు **సిబ్బంది**
తుళ్ళూరు

శుభాకాంక్షలు

అక్షర పోరాటంలో 29 వసంతాలు
పూర్తిచేసుకొని 30వ వసంతంలోకి
అడుగిడుతున్న ప్రజాశక్తి కి మా శుభాకాంక్షలు



కూరపాటి నూకారావు
మిత్ర నర్సరీ ఫాం, అచ్చారు మరియు
దార్ల యానాదిరావు
బెల్లంకొండ సాయి ప్రసాద్
ఆవుల లక్ష్మీ నారాయణ

55a

తండ్రి అడుగుజాడల్లోనే.. తనయుని పయనం.

సుబ్బారావు అడుగుజాడల్లోనే లక్ష్మీకాంతయ్య పయనిస్తున్నాడు. క్రేన్ మహాసంస్థను నేడు ఎన్నో శాఖలుగా విస్తరింపజేసి తండ్రికి పేరు తెచ్చిన తనయుడిగా కీర్తింపబడుతున్నాడు. తండ్రి మాదిరిగా కాంతారావు పెద్దగా చదువుకోలేదు. ఏడవతరగతి వరకూ మాత్రమే చదివారు. అయితేఆన తండ్రి నుండిస్ఫూర్తి దాయకమైన వ్యక్తిత్వాన్ని సొంతం చేసుకున్నారు. తండ్రి దగ్గర ఆయన ఎన్నో విషయాలను ఒంటబట్టించుకున్నారు. నేటి కాలానికి తగినట్లుగా క్రేన్ సంస్థను విస్తరింపజేస్తున్నారు. ప్రస్తుతం ఆయన విరాట్ క్రేన్ ఇండస్ట్రీస్‌కి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. కాంతారావు ఆలోచనలు ఆధునికమైనవి. చదివిందిఏడో తరగతి అయినా సంపాదించిన జ్ఞానానికి, వ్యాపార దక్షతమే కొలమానాలు లేవనే చెప్పాలి. క్రేన్ ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి చేర్చాలనేది ఆయన లక్ష్యం. 1975సంవత్సరం నుండి ఆయన పూర్తిస్థాయిలో వ్యాపార బాధ్యతుల చేపట్టారు. 1986 లో ఆయనకు వివాహం జరిగింది. 1993లో వైశ్యాబ్యాంకు ద్వారా రుణం పొందినప్పటి నుండి క్రేన్ విస్తరణ ప్రారంభమైంది. ఆగ్రోటెక్, బాట్లింగ్, ఫుడ్‌ప్రొడక్ట్స్, ఫుడ్‌ప్రాసెసింగ్, ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, ఐటి రంగాల్లో కాలుమోపింది. కోట్ల టర్నోవర్‌తో ఎన్నో అనుభవాలను చవిచూసిన కాంతారావు గొప్ప వ్యాపారదక్షత గలవ్యక్తిగా సర్వోన్నతంగా ఎదిగారు. ఆయన నిర్వహణలో క్రేన్ గ్రూపు ఇంకా విస్తరించి, ఎందరికో ఉపాధి కల్పించి, కల్పవృక్షంగా రెదగాలని ఆశిద్దాం.

ప్రజలకోసం చేసే పనుల్లో అందరూ భాగస్వాములు కండి

డాక్టర్ ఎన్‌కిషోర్, స్టేట్ ప్రెసిడెంట్, ఐఎంఎ

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా 161 బ్రాంచీలతో, 19వేల సభ్యులతో లార్జెస్ట్ ప్రొహిబిషన్‌గా గుర్తింపు పొందిందని, రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్స్ నలు మూలలుగా విస్తరించియున్నది. ఇండియన్ మెడిక్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ కిషోర్ ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. గవర్నమెంట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఎ ప్రొహిబిషన్ గాను డాక్టర్స్‌ని అన్ని అవసరాల ప్రజలకు డాక్టర్లు సహాయంతో హెల్త్ క్యాంప్‌లు చేస్తూ నేషనల్ అండ్ స్టేట్ గవర్నమెంట్స్ వారితో కలిసి హెచ్‌ఐవి నిర్మూలనకు అవగాహన, పల్స్‌పోలియో,కలరా, టీకాలు వేయించడం జరుగుతుందని అలాగే ఎలాలంటి అవాంతరం వచ్చినా సరే ఐఎంఎ డాక్టర్స్ అందరూ కలిసి కట్టుగా చేయుటమే ఐఎంఎ ముఖ్య ఉద్దేశం అన్నారు. హెల్త్‌క్యాంప్స్‌లో రక్తహీనత, క్యాన్సర్, లాంటి రోగాలను గుర్తించడానికి పల్లెపల్లెలకు వెళ్లి కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని ఐఎంఎ తగిన సలహాలు, సహాయాలు చేయట ప్రజల్లో స్టాఫ్ సెలక్టర్ (లింగ నిర్ధారణ) విలువ తెలియజేస్తూ దీనిపై అవగాహనా కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఆదివారం ఐఎంఎ ఆఫీస్‌లో ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. చాలాచోట్ల బ్లడ్ డొనేషన్స్ చేసే కార్యక్రమాల్లో ఐఎంఎ డాక్టర్స్ ప్రయత్నం చాలా ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గుర్తింపు ఉన్న డాక్టర్స్‌ని కలిసి సరైన మందులు, సరైన మోతాదులో వాడాలని ఆయన సూచించారు. మందులు తీసుకునే సమయంలో మెడికల్ సర్టిఫికెట్ ఉన్న మందుల షాపులోనే మందులు తీసుకోవాలని, ఏదైనా సమస్య ఉన్నపుడు డాక్టర్స్ సలహా, లేదా చికిత్స చేయించుకని మందులు వాడాలన్నారు. వైద్యో నారాయణ హరి సూత్రంలో డాక్టర్స్‌ని దేవునితో కొలుస్తారు. కొన్ని కొన్ని అనివార్య పరిస్థితుల్లో జరిగిన షాక్ డాక్టర్ బాధ్యులు కాడు. ఏ డాక్టరూ కూడా ఆ పేషెంట్ చనిపోవాలని అనుకోడు. అనుకోని సంఘటన జరిగినప్పుడు డాక్టర్‌ని ఇబ్బందిపెట్టి వారి ప్రతిష్టని, వారి సపేవలను భంగం కలిగించడం వల్ల ప్రజలకు జరిగే నష్టం ఎక్కువ. డాక్టర్‌కి జరిగిన నష్టం గుర్తించి గవర్నమెంట్ వారు ఆర్డినెన్స్(మెడికల్ ప్రొడక్ట్ యాక్ట్) ప్రకారం నష్టపరిహారం, అన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ ఇవ్వమనే ఆర్డర్ చేసింది. డాక్టర్‌దే కారణం అయితే ఏపి మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకొస్తే దీనిపై తగిన చర్యలు తీసుకొనుటకు వెనుకాడం అని ఆయన అన్నారు.

ఆధునిక యుగంలో ఆయుర్వేద వైద్యానికి ఆదరణ

నేటి ఆధునిక యుగంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ఆధునిక వైద్యసేవల పట్ల ఆదరణ పెరిగినా అదే సమయంలో ప్రాచీనమైన ఆయుర్వేద వైద్య సేవలకు అనూహ్య స్పందన వ్యక్తమవుతోంది.

ఆయుర్వేదంలో ముఖ్యంగా కేరళ పంచకర్మ వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. మన మాజీ ప్రధాని వాజ్‌పేయి దగ్గర నుండి సినీహీరో జూనియర్ ఎన్టీఆర్ వరకు అందరూ కేరళ వెళ్లి పంచకర్మ వైద్యాన్ని చేయించుకున్నారు. ఆయుర్వేద వైద్యంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన "కొట్టక్కల్ ఆర్య వైద్యశాల (కేరళ)" లోనే మన ప్రముఖులు విదేశాల నుండి వచ్చే ఎంతోమంది విఐపిలు ఆయుర్వేద చికిత్స పొందుతూ ఉంటారు.

'కొట్టక్కల్ ఆర్యవైద్యశాల' 600 బెడ్ సౌకర్యం కలిగి ఉండి ప్రపంచంలోని అతి పెద్ద ఆయుర్వేద ఆసుపత్రి. సుమారు 520 రకాల ఆయుర్వేద మందులను తయారుచేస్తుంది. ఈ మందులను ప్రపంచవ్యాప్తంగా తన అనుబంధంగా 1200 సంస్థల ద్వారా రోగులకు అందిస్తోంది. ఆయుర్వేద మందు మొక్కల ప్రదర్శన 200 ఎకరాల స్థలంలో ఏర్పాటుచేసిన ఘనత 'కొట్టక్కల్ ఆర్యవైద్యశాలకు మాత్రమే ఉంది. మొండి వ్యాధులైన క్యాన్సర్, డయాబెటిస్, వంటి వ్యాధులపై పరిశోధన చేస్తోంది. అన్ని రకాల ఆధునిక వసతులతో కూడిన ఆర్ అండ్ డి ల్యాబ్ కలిగి ఉంది.

ఈ ఆర్యవైద్యశాలకు అనుబంధంగా గుంటూరు నగరంలో ఒకటవ లైన్ చంద్ర నగర్ నందు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు బిఎఎంఎస్, డిప్లొమా ఇన్ యోగా, పంచకర్మ (కేరళ) వారిచే



ఏర్పాటు చేయబడిన 'చరక ఆయుర్వేద పంచకర్మ వైద్యశాల' ఈ రోజు తృతీయ వార్షికోత్సవం జరుపుకుంటోంది.

ఈ వైద్యశాల నందు కేరళ పంచకర్మ వైద్యవిధానాలు, ఎలక్కిడి, పొడిక్కొడి, నవరక్కొడి, శిరోధార, తలపొతిచ్చిల్, పిఛిల్ వంటి వైద్య సేవలను డాక్టర్ పర్యవేక్షణలో అందిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్లనొప్పులు, రుమాటిజమ్, పక్షవాతం, సోరియాసిస్, పక్షవాతం, ఆస్మా, ఫైల్స్ సెక్స్ సమస్యలు, మైగ్రేన్ తలనొప్పి వంటి అనేక వ్యాధులకు సమర్థవంతంగా ఆయుర్వేద వైద్యంను అందిస్తున్నారు. ఎంతో దూరంలో ఉన్న కేరళకు వెళ్లనవసరం లేకుండా గుంటూరులోనే 'కొట్టకల్ ఆర్యవైద్యశాల'(కేరళ) అందుబాటులో ఉండటం గుంటూరు ప్రజలకు ఎంతో మేలు చేకూర్చుస్తోందని వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 24 నుండి మే 2 వరకు ఉచిత పరీక్షల సౌకర్యం, మెడిసిన్ నందు 10 శాతం తగ్గింపు ఉంది. పంచకర్మ వైద్యం నందు 10 నుండి 20 శాతం తగ్గింపు సౌకర్యం వైద్యశాల వారు అందిస్తున్నారు.

63వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

APSPDCL

APSPDCL

అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వారి కార్యాలయం

చెరుకుపల్లి

పి. శంకరయ్య, ఎ.డి.ఇ.

శ్రీనివాసరావు
అసిస్టెంట్ ఇంజనీర్
చెరుకుపల్లి

దేవదాసు
అడిషనల్ అసిస్టెంట్
ఇంజనీర్, నగరం

శ్యాంసుందరబాబు
అసిస్టెంట్ ఇంజనీర్
నిజాంపట్నం

కుమార్
అడిషనల్ అసిస్టెంట్
ఇంజనీర్, పి.వి.పాలెం

ప్రజాశక్తి 30 వసంతాలలోకి అడుగుపెడుతున్న
సందర్భంగా శుభాకాంక్షలతో...

ది బులియన్ మర్చంట్ అసోసియేషన్

సత్తెనపల్లి

అధ్యక్షులు:
ఆతుకూరి నాగేశ్వరరావు
టిడిపి ఫ్లోర్ లీడర్,
సత్తెనపల్లి మున్సిపాలిటీ

కార్యదర్శి :
శ్రీ ఇమ్మడి శెట్టి జగన్‌మోహన్‌రావు
ఫోన్: 08641-232478

ట్రెజరర్ :
శ్రీ కొప్పు రావూరి కనకయ్య
ఫోన్ : 08641 232478

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

FISHERS Department

Guntur

ప్రజాశక్తి 30వసంతాల
శుభాకాంక్షలు

విజయదుర్గా రెస్టారెంట్ & బార్

దుర్గా రెస్టారెంట్ & బార్

మహేశ్వరి రెస్టారెంట్ & బార్

విజయదుర్గా వైన్స్,

సత్తెనపల్లి

56a

కె.వేణుగోపాల్

బీమా రంగం సరళీకరణ - అనుభవాలు

ద్రవ్యపెట్టుబడి (ఫైనాన్స్ క్యాపిటల్) పెరిగింది. 1970వ దశకం నుండి ప్రపంచంలో పెద్ద ఎత్తున పోగుబడింది. దీని ప్రపంచవ్యాప్త సంచారాన్ని మనం చూశాం. ఈ ద్రవ్య పెట్టుబడి అశ్వమేధ యాగంలో గుర్రం లాంటిది. అది ప్రపంచమంతా సంచరిస్తూ అనేక దేశాలలో ప్రవేశించాలని ప్రయత్నిస్తూ ఉంటుంది. ఆ అశ్వాన్ని ఎవరైనా నిలువరించే ప్రయత్నం చేస్తే వారితో అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాలు శతృత్వం పెట్టుకుంటాయి. అమెరికా వాణిజ్య శాఖమంత్రి కార్లాహిల్స్ ప్రకటనను ముందు ఉదహరించాం.



1989వ సంవత్సరంలో అమెరికా వాణిజ్య మంత్రి కార్లా హిల్స్ ఒక ప్రకటన చేశారు. "ఏ దేశమైనా మా కంపెనీలకు ద్వారాలు తెరవకపోతే ఆ ద్వారాలను పలుగుతోనైనా పెకలించి తెరిచివేస్తాం" అనేది ఆమె హెచ్చరిక. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడి చొరబాటుకు మొదటి సంకేతాలు ఇవి. 1991లో మన దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు మొదలైన తరువాత ఈ వత్తిడి మరింత పెరిగింది. 1993లో రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ మల్హోత్రా ఆధ్వర్యంలో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. సర్కారు విధానాలకు అనుగుణంగా ఆ కమిటీ తన సిఫార్సులను ఆరునెలల కాలంలోనే అందచేసింది. ఈ సిఫార్సులను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పెద్ద ఎత్తున క్యాంపెయిన్ చేపట్టింది. 1999లో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణకు సంతకాల రూపంలో అనూహ్య స్పందన లభించింది. ఒక కోటీ 54 లక్షల మంది ఇన్సూరెన్స్ రంగంలో ప్రయివేటు కంపెనీలను అనుమతించరాదని పార్లమెంటుకు ఒక పిటిషన్‌ను అందజేశారు. అయినా ఆనాటి ఎన్.డి.ఏ. ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున నమోదైన ప్రజాభిప్రాయాన్ని పక్కనబెట్టి పార్లమెంట్‌లో చట్టాన్ని ఆమోదింపచేసుకొంది. దీనికి కాంగ్రెస్ మద్దతునిచ్చింది. వామపక్షాలు మాత్రమే నికరంగా ఈ బిల్లును వ్యతిరేకించాయి. ఆ తరువాత అక్టోబరు 2000 నుండి ప్రయివేటు కంపెనీలు ఇన్సూరెన్స్ రంగంలో పనిచేయనారంభించాయి. భారతదేశ ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ, స్వదేశీ ప్రయివేటు పెట్టుబడి ప్రవేశించి దాదాపు 10 సంవత్సరాలు అవుతోంది. ప్రయివేటు కంపెనీలను అనుమతించేందుకు ఆనాడు ప్రభుత్వం చెప్పిన కారణాలు ఇవి.

(1) భారతదేశంలో ఇన్సూరెన్స్ వ్యాప్తి తక్కువ స్థాయిలో ఉన్నదని,

(2) మౌలిక సదుపాయాల రంగంలో కావలసిన పెట్టుబడులకు అవసరమైన మొత్తాలు సేకరించాలంటే ఇన్సూరెన్స్, పెన్షన్ వంటి దీర్ఘకాలిక పొదుపు రంగాలను సరళీకరించాలని

(3) విదేశీ పెట్టుబడిని అనుమతిస్తే, ఆ కంపెనీలు ఇతర దేశాలలో పోగుచేసే ఇన్సూరెన్స్ ప్రీమియం మన దేశ మౌలిక సదుపాయాల రంగానికి తరలివస్తుందని చెప్పారు.

ఈ వాదనలు ఎంతవరకు వాస్తవమో పరిశీలించాలి.

(1) ఇన్సూరెన్స్ రంగంపై ప్రతి సంవత్సరం "సిగ్మా" అనే నివేదిక వెలువడుతుంది. 1998 సంవత్సరం "సిగ్మా" రిపోర్టు ప్రకారం సర్వే చేసిన 86 దేశాలలో సగటు ఆదాయాల ప్రాతిపదికన భారతదేశం 83వ స్థానంలో ఉండగా

జీవితబీమా ప్రీమియం ఆదాయం ప్రాతిపదికన 38వ స్థానంలో ఉంది. ఆనాడు భారతదేశంలో ప్రీమియం ఆదాయం జి.డి.పి.లో 1.39 శాతంగా ఉండి మన కన్నా ఆర్థికంగా ముందున్న కొన్ని దేశాల కన్నా 5 రెట్లు ఎక్కువగా ఉంది. అందువలన ఇన్సూరెన్స్ వ్యాప్తి భారతదేశంలో తక్కువగా ఉంది అనేది వాస్తవం గాదు.

(2) విదేశీ పెట్టుబడి మన దేశంలో అనుమతించినంత మాత్రాన వారు ఇతర దేశాల్లో పోగుచేసిన ప్రీమియం మన దేశంలోకి వస్తుందనేందుకు నాడు దాఖలాలు లేవు. నేడు మనం స్పష్టంగా చూస్తున్నాం కూడా. ఎందుకంటే వారు లాభార్జననే చూస్తారు తప్ప, మన దేశం మీద అమిత ప్రేమనైతే చూపరు.

(3) 1956లో జీవిత బీమాను, 1971లో సాధారణ బీమాను జాతీయం చేసిన అనుభవం మన దేశానిది. ప్రజల సొమ్ముకు భద్రతతోబాటు పాలసీదారుల నుండి సేకరించిన ప్రీమియమును సామాజిక మౌలిక సదుపాయాల రంగాలకు కేటాయించిన ఘనత ప్రభుత్వ రంగానికే ఉంది.

అందువలన నాడు ప్రభుత్వం చెప్పిన వాదనలలో పసలేదు. వాస్తవానికి కారణాలు ఇవికావు.

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో పెట్టుబడిదారీ విధానం తాత్కాలికంగా ముందంజ వేసింది. వారిని కట్టడి చేసే ప్రత్యామ్నాయ శక్తి లేకపోవడంతో అమెరికా నాయకత్వంలో సామ్రాజ్యవాద దేశాలు మూడో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలలోకి చొరబడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసాయి.

రెండవ అంశం ద్రవ్యపెట్టుబడి (ఫైనాన్స్ క్యాపిటల్) పెరుగుదల. 1970వ దశకం నుండి ప్రపంచంలో పెద్ద ఎత్తున ద్రవ్యపెట్టుబడి పోగుబడింది. దీని ప్రపంచవ్యాప్త సంచారాన్ని మనం చూశాం. ఈ ద్రవ్య పెట్టుబడి అశ్వమేధ యాగంలో గుర్రంలాంటిది. అది ప్రపంచమంతా సంచరిస్తూ అనేక దేశాలలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తూ ఉంటుంది. ఆ అశ్వాన్ని ఎవరైనా నిలువరించే ప్రయత్నం చేస్తే వారితో అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాలు శతృత్వం పెట్టుకుంటాయి. అమెరికా వాణిజ్య శాఖమంత్రి కార్లాహిల్స్ ప్రకటనను ముందు ఉదహరించాం. ద్రవ్య పెట్టుబడి స్వేచ్ఛా విహారానికి అనుగుణంగా ప్రభుత్వాలు తమ చట్టాలను, విధానాలను మార్చుకోవాలి. దాంతో ప్రభుత్వ జోక్యం పూర్తిగా తగ్గి స్వేచ్ఛా మార్కెట్ విధానాలు అమలులోకి వచ్చాయి. దీని ప్రభావం కార్మికులు, పేద ప్రజానీకంపై పడుతోంది. 1991 నుండి భారత పాలక వర్గాలు సరళీకరణ విధానాలకు తలొగ్గి, పబ్లిక్ రంగంపై దాడి చేయడం మొదలుపెట్టాయి. అయితే తమ విధానాలకు కొంత నిబద్ధత కల్పించేందుకు కమిటీల రూపంలో నివేదికలను తయారు చేయించుకున్నారు. ఇన్సూరెన్స్ రంగంపై మల్హోత్రా కమిటీ, బ్యాంకింగ్ రంగంపై కె.పి. నరసింహన్ కమిటీ ఈ కోవకు చెందినవే. అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడి కోర్కెలను తీర్చడానికి భారతదేశ ఆర్థిక సంస్థల సరళీకరణ మొదలైంది.

ఎల్ఐసి కార్యాలయం

ఇన్సూరెన్స్ రంగంలో సరళీకరణ జరిగి దాదాపు 10 సంవత్సరాలు గడిచింది. ఈ పది సంవత్సరాలలో జీవిత బీమా రంగం నూతన వ్యాపారం 2001-02లో రూ.20 వేల కోట్ల నుండి 2009-10 నాటికి రూ.1 లక్ష కోట్లకు చేరుకుంది. దీనిలో ఎల్ఐసి వాటా 70 శాతంగా ఉంది. అట్లాగే మొత్తం జీవిత బీమా రంగంలో ఉన్న నికర ఆస్తులలో 90 శాతం వాటా ఎల్ఐసి వద్దనే ఉంది. అదే విధంగా సాధారణ బీమా వ్యాపారంలో కూడా పబ్లిక్‌రంగ కంపెనీలు 67 శాతం వాటాతో ముందంజలో ఉన్నాయి. జీవిత బీమా రంగంలో పోగుచేసిన ప్రీమియం 2008-09 సంవత్సరంలో మన దేశ జి.డి.పి.లో 4.1 శాతానికి చేరుకుంది. ఇది దాదాపు ప్రపంచ సగటుకు సమానంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 2008-09లో వచ్చిన ఆర్థిక సంక్షోభాన్ని కూడా తట్టుకుని భారతదేశ ఇన్సూరెన్స్ రంగం పురోగమించింది. అయితే ప్రయివేటు పెట్టుబడిని సమర్థించే వారు బీమారంగ వ్యాపారాభివృద్ధికి కారణం ప్రయివేటు కంపెనీలను అనుమతించడమేనని వాదిస్తుంటారు. ఇది అవాస్తవం. ఎందుకంటే ఏ దేశంలోనైనా ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రజల పొదుపుపై ఆధారపడి ఉంటుంది. ప్రజల పొదుపు వారి ఆదాయాలపై ఆధారపడి ఉంటుంది. భారత ఆర్థిక రంగం గత అయిదేళ్లుగా 8 శాతం వృద్ధి రేటుతో ఉన్నది. 1999-2000 నాటికి రూ.19,52,036 కోట్లుగా వున్న జి.డి.పి. 2008-09 నాటికి రూ.53,21,753 కోట్లకు చేరుకుంది. అదేవిధంగా స్థూల జాతీయ పొదుపు 1999-2000 లలో రూ.4,84,256 కోట్ల నుండి 2008-09 నాటికి రూ.18,11,585 కోట్లకు చేరుకుంది. దీనిలో 65 శాతం వ్యక్తిగత పొదుపు ఉన్నది. అందువలన ఇన్సూరెన్స్ ప్రీమియంల పెరుగుదలకు, పెరుగుతున్న ఆర్థిక పరిస్థితికి, వ్యక్తిగత పొదుపు మొత్తాలకు సంబంధం ఉందని గ్రహించాలి. 2007 సంవత్సరంలో మెకిన్సె కంపెనీ వారు తయారు చేసిన రిపోర్టు ప్రకారం "ఎల్ఐసి పని విధానం పట్ల ప్రజలలో ఉన్న నమ్మకం కారణంగానే ఇతర పొదుపు పథకాల కంటే జీవిత బీమా పట్ల భారత ప్రజలకు విశ్వాసం ఉన్నది." అంటే ఈనాటికీ ఎల్ఐసి పని విధానమే గీటురాయిగా జీవిత బీమా రంగం ఎదుగుతోంది అంతేతప్ప ప్రయివేటు కంపెనీల పని విధానాన్నిబట్టికాదు.

అయితే, విదేశీ పెట్టుబడికి ఎల్ఐసి నుండి ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీల నుండి వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడం కష్టమౌతోంది. అందుకే తన శక్తిని పెంచుకోవడానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తోంది. దీనిలో భాగమే ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు 2008, ఎల్ఐసి (సవరణ) బిల్లు 2009. ఈ రెండు బిల్లులూ విదేశీ పెట్టుబడి శక్తిని పెంచడానికి, ఎల్.ఐసిని దెబ్బతీయడానికి ఉద్దేశింపబడి నవి. ఆల్ ఇండియా ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఈ రెండు బిల్లుల పైనా క్యాంపెయిన్ కొనసాగించింది.

"అభివృద్ధి చెందుతున్న ఏ ఆర్థిక వ్యవస్థకైనా విదేశీ పెట్టుబడి కంటే స్వదేశీ పొదుపు ఏరోజైనా మెరుగైనదే" అని నోబెల్ బహుమతి గ్రహీత మైఖేల్ స్పెన్స్ చెప్పిన అంశాన్ని గమనిస్తే ఇన్సూరెన్స్ రంగంలోకి వచ్చే స్వదేశీ పొదుపును విదేశీ పెట్టుబడి నియంత్రణలోకి పంపించడం సరైంది కాదు అని అర్థమౌతుంది. ప్రజల మధ్య ప్రజా ప్రతినిధుల మధ్య ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ చేపట్టిన క్యాంపెయిన్ కారణంగా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎల్ఐసి (సవరణ) బిల్లులోని అంశాలకు వ్యతిరేకంగా ఏకగ్రీవంగా రిపోర్టును తయారుచేసి పార్లమెంటుకు సమర్పించింది. సరళీకృత విధానాలకు వ్యతిరేకంగా ఇన్సూరెన్స్ ఉద్యోగులు చేపట్టిన క్యాంపెయిన్‌కు ఇది ఒక విజయం. అట్లాగే, ఎల్ఐసి, ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలు ఈనాటికీ నూరుశాతం ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్నాయంటే అది కూడా విశేషమే. దీనికి కారణం సరళీకృత విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులతోపాటు పాలసీదారులను కూడా భాగస్వాములను చేయడం వలననే అని గమనించాలి.

ప్రభుత్వం విధానపరంగా తన బాధ్యతల నుండి తప్పుకొని ప్రజానీకంపై భారాలను మోపుతున్నప్పుడు ఆ ప్రజలను సమీకరించకుండా విధానాలను మార్చడం సాధ్యం కాదు అనేది ఇన్సూరెన్స్ ఉద్యోగుల అనుభవం.

(రచయిత ఎ.ఐ.ఐ.ఇ.ఎ. ప్రధాన కార్యదర్శి)

టి.రామకృష్ణ

విత్తన రంగంలో ప్రభుత్వ విధానం

రైతు మనుగడకే ప్రమాదం!

వ్యవసాయం మనుగడ సాగించాలంటే ముందుగా నాణ్యమైన విత్తనం తప్పని సరి. స్వచ్ఛమైన విత్తనాన్ని విత్తి, పంట దిగుబడిని పెంచి, అధికోత్పత్తి సాధించాలంటే రైతులకే విత్తనం, ఎరువులు, రుణ సౌకర్యం, గిట్టుబాటు ధర ఉండాలి. వీటిని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. అయితే ప్రభుత్వం రైతులకు సహకరించకపోగా వారు సంక్షోభంలో కూరుకపోవడానికి కారణమవుతోంది. ప్రభుత్వ సహకారంతో విచ్చలవిడిగా విదేశీ, స్వదేశీ విత్తన కంపెనీలు రైతులను కొల్లగొడుతున్నాయి.

మోన్‌శాంటో, కార్గిల్, సింజాంటా, అడ్వాంటా, బేయర్ తదితర విదేశీ కంపెనీలు దేశీయ విత్తన రంగాన్ని తమ గుప్పెట్లోకి తెచ్చుకునేట్లుగా ప్రభుత్వం వారికి సహకరించింది. ఇంకా సహకరిస్తూనే ఉంది. మోన్‌శాంటో బి.టి పత్తిని ప్రవేశపెట్టింది. క్రమేణా మొత్తం పత్తిలో 90 శాతానికి పైగా అది ఆక్రమించింది. దీనికి కారణం 'శనగ పచ్చ పురుగును నివారించడమే కాదు, 30 శాతం అధికోత్పత్తి వస్తుంది' అని రైతాంగంలో భ్రమలు కల్పించడమే. దీనివల్ల మొదట్లో రైతులకు కొంత లాభించినట్టు అనిపించినా రానురానూ అది నష్టదాయకంగా మారింది. భ్రమలు తొలిగాయి. బి.టి పత్తి కంటే ముందున్న పత్తి విత్తనాలు, మహేంద్ర 44 తదితర అనేక సంప్రదాయక విత్తనాలు ఇప్పటికే కనుమరుగయ్యాయి. మోన్‌శాంటో కంపెనీ బిటి1 పత్తి విత్తనం పని అయిపోయిందని (గుజరాత్ రాష్ట్రంలో) బిటి2 విత్తనాన్ని వాడమని చెబుతోంది. అవసరమయితే బిటి 3 విత్తనాన్ని కూడా మార్కెట్‌లోకి రిలీజ్ చేస్తానని చెబుతోంది.

పత్తి విత్తన రేట్లపై ఫలించిన పోరాటం

బిటి పత్తి విత్తనం 450 గ్రాములు రూ.1800కు మొదట్లో అమ్మేవారు. ఇందులో మోన్‌శాంటో కంపెనీ రాయల్టీ కింద రు.1200 జమచేసుకునేది. రైతులు, రైతుసంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి హైకోర్టులో కేసు వేయించాయి. ఫలితంగా ప్రస్తుతం బిటి-1 ప్యాకెట్ (450గ్రాములు) రూ.65లకు, బిటి2 రూ.750లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఈ సంవత్సరం మోన్‌శాంటో కంపెనీకి అనుకూలంగా మన రాష్ట్రంలోని కొన్ని విత్తన కంపెనీలు బిటి1 రేటు రూ.950కు, బిటి2 రూ.1050కు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. దీనిపై ప్రభుత్వం కొంత ఊగిసలాడింది. కమిషనర్ (వ్యవసాయశాఖ) ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని రైతు సంఘాలూ దీనిని వ్యతిరేకించాయి. కంపెనీలు కోర్టులో రిట్ వేయగా దానికి కౌంటర్ పిటిషన్ ప్రభుత్వం వేసింది. గమ్మత్తేమిటంటే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ(ప్రముఖ అడ్వకేట్) మన రాష్ట్ర హైకోర్టులో మోన్‌శాంటో తరపున వాదించడానికి సిద్ధపడ్డారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం మోన్‌శాంటో కంపెనీకి వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ వేస్తే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వారికి అనుకూలంగా కేసును వాదించడం. ఈ కేసును నీరు గార్చడానికే ప్రభుత్వం నాటకాలాడుతున్నట్లుగా ఉంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ రాష్ట్ర కమిటీ ఈ కేసులో మూడో పార్టీగా చేరుతూ ఒక పిటిషన్ వేసింది. ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అడ్డుకోవడం వల్ల ప్రభుత్వ విధానాలను కొంత మేరకు అడ్డుకోగలుగుతున్నాం.

రాష్ట్రంలో వివిధ విత్తన కంపెనీల దోపిడీ

రాష్ట్రంలో కొత్తకొత్త విత్తన కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.

ఇంతవరకు బాగా విస్తరించి ఉన్న నూజివీడు, రాశి, తులసి, కావేరి, గంగా, కావేరి తదితర కంపెనీలతో పాటు రాష్ట్ర వ్యాపితంగా చిన్నచిన్న కంపెనీలు, పేరు నమోదు కాని కంపెనీలు సుమారు మూడొందల దాకా ఉంటాయి. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేదు. రైతు నష్టపోతే వారిని ఆదుకునే స్థితి నుంచి ప్రభుత్వం వైదొలుగుతోంది. అధికారులు కంపెనీల చెప్పుచేతల్లో కీలుబొమ్మలుగా తయారయ్యారు. కంపెనీలు ఆర్గనైజర్లను పెట్టి రైతులను నమ్మించి వారిచేత వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల విత్తన పంటలను వేయిస్తున్నాయి. ఈ రెండు మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో కరీంనగర్, వరంగల్, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కర్నూలు, ఖమ్మం తదితర జిల్లాల్లో విత్తన రైతులు ప్రధానంగా పత్తి పండించే వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. పత్తి రైతులు 20 సంవత్సరాల క్రితం ఒక క్వింటాలు పత్తి అమ్మి 15 గ్రాముల బంగారం కొనేవారు. ఇప్పుడు 15 క్వింటాళ్ళ పత్తి అమ్మితే ఐదు గ్రాముల బంగారం కూడా రాని పరిస్థితి. ఇదీ మన వ్యవసాయ రంగ దుస్థితి.

ఉదా: కావేరి కంపెనీ : ఇది రాష్ట్రంలో గుర్తింపు కలిగిన కంపెనీ. పశ్చిమగోదావరి తూర్పుగోదావరి, కృష్ణా, ఖమ్మం, ప్రకాశం జిల్లాలో, విత్తన పత్తి పంటకు ఫౌండేషన్ సీడ్ సరఫరా చేసి పంట వేయించారు. 901-004.005.006.007.008 అనే ఆరు రకాల పత్తి విత్తనాన్ని ఇచ్చి రైతులతో విత్తన పంట వేయించారు.

వీటినే కాక సాధారణ పత్తి విత్తన రకాలను ప్యాకెట్‌కు (750 గ్రాములు) రూ.280 లకే లభిస్తుండగా, దిగుబడి ఎక్కువ వస్తుందని చెప్పి బిటి విత్తనాలను అధిక రేట్లకు అమ్మారు. ఈ విత్తనాలతో ఎకరానికి లక్షా 50 వేలు దాకా పంటదిగుబడి వస్తుందని చెప్పారు. కానీ, ఆచరణలో అందుకు భిన్నంగా జరిగింది. దీంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు. అయినా ఆ కంపెనీ ఈ నష్టానికి బాధ్యత వహించడానికి తిరస్కరించింది.

సన్‌ఫ్లవర్ పంట 6 క్వింటాలు దిగుబడి అని అగ్రిమెంట్ ఇస్తే 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఎక్కువ పంట పండించారు కాబట్టి మాకు అవసరం లేదని ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట మండలం, పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు ప్రాంతంలో కావేరి కంపెనీ, అనంతపురం జిల్లాలో విశాలి కంపెనీ రెతుల దగ్గర నుంచి పంట తీసుకెళ్లడం లేదు. పంట ఎక్కువ పండించడం కూడా రైతులపాలిట శాపంగా మారింది.

అడ్వాంటా కంపెనీ: కృష్ణాజిల్లా నూజివీడు ప్రాంతంలో మొక్కజొన్న సీడ్ ఎకరానికి 4 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని క్వింటాలుకు 14వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆచరణలో దిగుబడి క్వింటాలులోపే వచ్చింది. కంపెనీ ఇచ్చిన హామీ ప్రకారం 4 క్వింటాళ్లకు 56వేల రూపాయలు వస్తుంది. కాని ఇప్పుడు ఆ రైతులకు రూ14వేలు కూడా రాని పరిస్థితి. ఈ నష్టపరిహారం ఇప్పించాలని ఎంత మొత్తుకున్నా ఫలితం లేకపోయింది. సిపిఎం ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఈ విషయమై మంత్రిపై ఒత్తిడి తెస్తే హైదరాబాద్ నుంచి ఒక విచారణ కమిటీని పంపారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదికను కమిషనర్ తొక్కిపట్టారు.

గద్వాలలో పత్తి రైతుల ఆందోళన: మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల అసెంబ్లీ పరిధిలోని 6 మండలాల్లో సుమారు 2,500 మంది సన్న,చిన్నకారు రైతులు 20 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను వేశారు. నూజివీడు, రాశి, కావేరి. పయనీర్, తులసి ఇంకా కొన్ని కంపెనీలు పౌండేషన్ సీడ్ సప్లయి చేశాయి. 50-60 రోజుల మధ్య ఆడ మగ విత్తనాలు క్రాసింగ్ చేయాలి. కానీ, ఆ ప్రయోగం ఫలించలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. గద్వాల ఆర్.డి.ఓ కార్యాలయం ముందు వారం రోజులు గ్రామాల వారీగా వంతులేసుకుని ధర్నాలు నిర్వహించారు. వందలాది మంది రైతులు హైదరాబాద్‌కి వచ్చి విత్తన రైతు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిశారు. ముఖ్యమంత్రి స్థానికమంత్రి డి.కె. అరుణ స్థానిక ఎం.పి. జగన్నాథం రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇప్పించి చేతులు దులిపేసుకున్నారు.

రైతాంగ పోరాటాలు

ఈ మధ్యకాలంలో విత్తన కంపెనీలు అతి తక్కువ రేట్లు ఇచ్చి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. పత్తి విత్తనం 750 గ్రాముల ప్యాకెట్ రూ.280కు రైతుల దగ్గర కొని, అవే విత్తనాల్ని ప్రాసెసింగ్ చేసి తిరిగి ఆ రైతులకే ప్యాకెట్ రూ.750 లకు అమ్ముతున్నారు. దీనిపై విత్తన రైతులు కర్నూలులో ఆందోళనకు దిగారు. కర్నూలులో ఉన్న సుమారు 30 విత్తన కంపెనీలకు తాళం వేసి 20 రోజుల పాటు బంద్ నిర్వహించారు. విత్తన కంపెనీ యజమానులను ఘెరావ్ చేశారు. కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు.

కర్నూలు జిల్లా నంద్యాల డివిజన్‌లోని ఆగ్రో పయనీర్, అడ్వాంటా కంపెనీలు సీడ్ వరి పంటల దిగుబడి తగ్గితే ఆ ప్రాంతపు రైతులు వేలాదిగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడమేగాక ఆయా కంపెనీల ఆర్గనైజర్లను నిర్బంధించారు. దీంతో కంపెనీలు దిగివచ్చి ఎకరాకు 28వేల రూపాయల చొప్పున సుమారు 5వేల ఎకరాలకు 2వేల మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాయి.

కరీంనగర్ జిల్లాలో మొక్కజొన్న విత్తన రైతులకు కంపెనీ ఇచ్చిన గ్యారంటీ ప్రకారం దిగుబడి రాలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి స్థితిలో రైతులు జిల్లాలో ఎడిఎ ద్వారా కంపెనీలను పిలిపించిన నష్టపరిహారం ఇప్పించమని ప్రయత్నించినా ఫలితంలేకపోయింది. తప్పనిసరి స్థితిలో హైదరాబాద్‌లో కృషి ధన్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. అయినా కంపెనీయాజమాన్యం దిగి రాలేదు. ఉదయం 11 గం॥ నుంచి రాత్రి 10 గం॥ దాకా కృషిధన్ రాష్ట్ర కార్యాలయాన్ని, సిబ్బందిని నిర్బంధించారు. అనంతరం పోలీసు ఎసిపి వచ్చి రైతులతో మాట్లాడి కంపెనీలను రప్పించి నష్టపరిహారం ఇప్పించాల్సొచ్చింది. అలాగే వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేసి పరిహారం సాధించుకున్నారు.

ప్రభుత్వం విత్తన చట్టాన్ని సత్వరమే తీసుకొచ్చి నష్టపోయిన రైతాంగానికి కంపెనీలనుంచి తగు పరిహారం ఇప్పించాలి. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలి. ఇలా చేస్తే తప్ప రైతాంగానికి సరైన న్యాయం జరగదు.

డిమాండ్లు

- రైతులకు అనుకూలమైన విత్తన చట్టాన్ని వెంటనే పార్లమెంట్ ఆమోదించాలి.
- రైతుకు, కంపెనీకి మధ్య జరిగిన ఒప్పందం కాపీని రైతులకు ఇవ్వాలి.
- కంపెనీలు గ్యారెంటీ ఇచ్చి విత్తనోత్పత్తి రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలి.
- విత్తనోత్పత్తి పెట్టుబడిలో 50శాతం దాకా రైతులకు వడ్డీలేకుండా ఇవ్వాలి.
- దిగుబడి నిర్ధారణ కాకుండానే కొత్తరకాలను విత్తనోత్పత్తికి అనుమతి ఇవ్వకుండా చూడాలి.
- విత్తనోత్పత్తిలో ఆర్గనైజర్లు చేసే ప్రతిచర్యకూ కంపెనీలే బాధ్యత వహించే విధంగా చట్టబద్ధమైన నిబంధన ఏర్పాటు చేయాలి.
- విత్తన ఉత్పత్తిదారులు, కంపెనీ ప్రతినిధులు, శాస్త్రజ్ఞులు, ప్రజాప్రతినిధులు గల ప్రత్యేక బోర్డు ద్వారా న్యాయమైన విత్తనోత్పత్తి, అమ్మకం ధరలను నిర్ణయించే వ్యవస్థాగత సంస్థను ఏర్పాటు చేయాలి.
- సొంత విత్తనాన్ని సేకరించి నిల్వవుంచుకొని వాడుకునే హక్కు రైతులకుంది. దీని పటిష్టతకు గ్రామీణ విత్తన పథకం ద్వారా మండలానికి ఒక గ్రామంలో హైబ్రిడ్ విత్తనాలతో సహా విత్తనోత్పత్తి కార్యక్రమాన్ని పటిష్టపరచాలి.

(రచయిత ఆం.ప్ర.రైతు సంఘం రాష్ట్ర నాయకులు)

జమలయ్య

తీరూ తెన్నూ లేని వృత్తిదారుల బీమా

ఎక్స్‌గ్రేషియో చెల్లింపు ప్రభుత్వ సామాజిక బాధ్యత. బీమా నష్టపరిహారం కంపెనీలు ఇచ్చేస్తాయి. వృత్తి నిర్వహణలో మరణిస్తే వారి వారసులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికే వుంటుంది. వీటిని నిర్లక్ష్యం చేయడంతో ప్రజల్లో వస్తున్న అసంతృప్తిని బీమా కంపెనీలపైకి నెట్టి ప్రభుత్వాలు తప్పకుంటున్నాయి. ప్రమాదపుటంచున జీవిస్తున్న వృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాలు ఆదుకోవడం లేదు.

ఎక్స్‌గ్రేషియోలను రద్దు చేసి కులవృత్తులకు కల్పతరువు బీమా పథకాలని నామకరణ చేసి పథకాలను తీసుకొచ్చింది. ఈ పథకాల వల్ల వృత్తిదారులకు ఒరిగిందేమీ లేదు. ప్రతి సంవత్సరం గీత కార్మికులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు, వివిధ రకాల ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. వీరి కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎక్స్‌గ్రేషియో పథకాలను తెచ్చింది. వీటిని భారంగా భావించి వృత్తిదారుల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించే బాధ్యత తనది కాదంటూ బీమా కంపెనీలపైకి నెట్టేసి చేతులు దులుపుకుంది. చేతివృత్తులను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. (1) సేవావృత్తులు (2) ఉత్పత్తి వృత్తులు (3) ఆశ్రిత వృత్తి కళాకారులు

ఉత్పత్తి వృత్తుల్లోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వడ్డెర, మేదర, గీత, గొర్రెలపెంపకం, మత్స్య మొదలగు వృత్తులవారు ప్రతిరోజు దినదినగండంగా నూరేళ్ళ ఆయుష్షుగా జీవించే పరిస్థితి నెలకొంది. ఇటీవల కరీంనగర్ జిల్లాలో కల్లుగీయటానికి తాటిచెట్టు ఎక్కి పట్టుతప్పి, వెల్లికిలా పడి సగం చెట్టు మధ్యలోనే ఉన్నాడు. దించడానికి వీలుగాక జనం అందరూ చూస్తుండగానే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన చూస్తూ కుటుంబసభ్యులు చెందిన ఆవేదన వర్ణనాతీతం. శత్రువులకు కూడా ఈ దుస్థితి రాకూడదని కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను, వరదలు వచ్చినపుడు మత్స్యకార్మికులు చనిపోవడం లేదా విదేశీ సముద్రజలాలతో కొట్టుకుపోవడం, మార్గం మధ్యలోనే చనిపోవడంలాంటి ఎన్నో జరుగుతున్నాయి. సముద్రంలోకి పోయిన వ్యక్తి తిరిగి వస్తాడని కుటుంబ సభ్యులకు గ్యారంటీ లేదు. జీవాలు మేపడానికి అడవులకు వెళ్లిన గొర్రెల కాపరులు పిడుగులుపడి, పాములుకరిచి చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. మేదర వృత్తిదారులు అడవిలో క్రూరమృగాలకు బలైన సంఘటనలున్నాయి. కాంట్రాక్టుల కల్తీవల్ల జరిగే ప్రమాదాలు వడ్డెర వృత్తిదారులే భరించాల్సిన దుస్థితి. ఈ విధంగా వివిధ వృత్తులలో జరిగే ప్రమాదాలు ఆ కుటుంబాలకు నిత్యం ప్రమాణాలతో చెలగాటమే. ఈ నేపథ్యంలో సంఘాల ఆందోళన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియో పథకాన్ని ప్రకటించింది. ఈ పథకాన్ని కొంత కాలం కొనసాగించింది. ఏ సంవత్సరం కూడా పాలకవర్గాలు చనిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించడంలో చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో పథకం స్థానంలో బీమా పథకాన్నిరూపొందించింది. నష్టపరిహారం రూ. లక్ష నుంచి రూ. 2 లక్షలకు పెంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసిఐసిఐ బ్యాంకుతో కంపెనీతో ఎం.ఓ.యు కుదుర్చుకొని చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు నష్టం పరిహారం ఇచ్చే బాధ్యతను అప్పగించింది. ఈ ప్రైవేట్ కంపెనీ తన లాభాలు చూసుకుంది తప్ప గీత కార్మికుల సంక్షేమాన్ని

శుభాకాంక్షలతో...

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం, తెనాలి

వి.రవీంద్రనాధ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్

బి.రంగారావు, సబ్ ఇన్‌స్పెక్టర్

ఎం.భుజంగరావు, సబ్ ఇన్‌స్పెక్టర్

ఎ.రాధాకృష్ణమూర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్

మరియు సిబ్బంది

శుభాకాంక్షలతో

జె. నాగేశ్వరరావు ఇన్‌స్పెక్టర్

తూనికలు, కొలతలు డిపార్టుమెంట్, తెనాలి

సి.హెచ్. బాబావలిరావు ప్రిన్సిపాల్

ప్రభుత్వ జూనియర్ కాలేజి - వేమూరు

టి. ఆదినారాయణ హెచ్.డబ్లు.ఓ

ఎస్.సి బాలురు హాస్టల్, వల్లభాపురం



గొట్టిపాటి పూర్ణకుమారి అధ్యక్షురాలు

మండల పరిషత్ అమృతలూరు

ఎన్నడూ పట్టించుకోలేదు. దీనిపై గీతకార్మికులలో నిరసనవ్యక్తం కావడంతో ప్రభుత్వం ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో బీమా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రాష్ట్ర మొత్తంగా 50 లక్షల మంది గీతకార్మికులు ఉంటే కేవలం 2.62 లక్షల గీత కార్మికులకే ఈ పథకాన్ని వర్తింపచేసింది. రూ. 2.25 కోట్లను ఈ కంపెనీకి చెల్లించింది. 2006-07లో 1000 మంది చనిపోతే 591 మందికి మాత్రమే నష్టపరిహారం చెల్లించింది. 2007-08లో 600 మంది చనిపోతే 369మందికి మాత్రమే చెల్లించింది. 2008 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పెండింగ్ కేసులు 1800 వున్నాయి. ఈ కేసులు పరిష్కారానికి సుమారు రూ. 36 కోట్లు అవసరం. కాని 2008-09 సంవత్సరానికి కేవలం 1.63కోట్లు మాత్రమే మంజూరు చేయడం అరచేతిలో బెల్లం పెట్టి మోచేతి నుంచి నాకమన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

గొర్రెలు, మేకలు పెంపకందార్ల సొసైటీలోని సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం 2009 ఆగస్టులో ఎక్స్‌గ్రేషియో పథకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో 30 లక్షల మంది పెంపకందార్లు వున్నారు. కేవలం బీమా కింద కోటి రూపాయలు మాత్రమే కేటాయించింది. సంవత్సరానికి 100 మందికి పైగా చనిపోతున్నారు. వీరంతా గొర్రెలు, మేకలను మేపేటప్పుడు పిడుగులుపడి చనిపోవడమో, ఇంటికి వచ్చేటప్పుడు వెళ్ళేటప్పుడు రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోవడమో జరిగింది. వీరంతా సొసైటీలో సభ్యులు కారు. దీంతో ఈ పథకం ఫలితం లేకుండా పోయింది. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తోంది. 27 వేల గ్రామ పంచాయతీలు వుంటే సొసైటీలు వున్న గ్రామాలు కేవలం 5,200 మాత్రమే. ఈ సొసైటీలో వున్న సభ్యులందరికీ జీవాలే లేవు. ప్రభుత్వ రుణ సహాయం అందిస్తుందనే ఆశతో జీవాలు లేనివారు కూడా ఎక్కువ మంది సొసైటీ సభ్యులుగా చేరారు. ఈ వృత్తిపట్ల అవగాహన లేని పాలకవర్గాలు ఈ ఎక్స్‌గ్రేషియో పథకాన్ని తీసుకొచ్చి పెంపకందార్లకు ఫలితం లేకుండా చేసింది. "పళ్ళెంలో పాయసం పోసి కొంగను విందుకు ఆహ్వానించిన చందంగా" ఈ పథకం తెచ్చి ఆచరణలో ఒక పైసాకూడా ఖర్చు చేయకుండా పబ్బం గడుపుకుంటుంది. ప్రతి సంవత్సరం మాంసం, పాలు, ఉన్ని, ఎరువు, చర్మాల ద్వారా రూ. 2 వేల కోట్లు ఆదాయం వస్తోంది. 1991 లెక్కల ప్రకారం మాంసం ఎగుమతుల ద్వారా రూ. 3 వేల కోట్లు విదేశీ మారకద్రవ్యం వస్తోందని గణాంకాలు చెపుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన పెంపకందార్లపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. చేనేత కార్మికుల ప్రయోజనం నిమిత్తం మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన పథకాన్ని తీసుకొచ్చింది. లక్షలాది మంది చేనేత కార్మికులకు ఉపయోగపడే విధంగా ఈ పథకాన్ని అమలు చేయాలి. గత సంవత్సరం అనుభవాలు చూస్తే ఈ పథకం వల్ల పెద్దగా ఫలితం చేకూరలేదు. 2008-09 సంవత్సరంలో 1.20 లక్షల మంది చేనేత కార్మికులకు మాత్రమే ఈ పథకం వర్తింప చేసింది. 18 సంవత్సరాలు పైబడి 59 సంవత్సరాల లోపు వారికి ఈ పథకం ఉపయోగపడుతుంది. బీమా చేసిన చేనేత కార్మికులు 59 సంవత్సరాలలోపు చనిపోతేనే నష్టపరిహారం వస్తుంది. లేకపోతే రాదు. అంటే నష్టపరిహారం కావాలంటే 59 సంవత్సరాలలోపే చనిపోవాలనే ఉద్దేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే చెపుతోంది. ఈ సంవత్సరం ఈ పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. బీమా పథకాల ఉద్దేశ్యం ఆ కుటుంబాలకు రక్షణ వుంటుందనే ధైర్యాన్ని కల్పించాలి తప్ప అభద్రతా భావాన్ని కల్పించకూడదనే జ్ఞానం ఈ పాలకులకు ఉండటంలేదు.

అనునిత్యం సముద్రజలాల్లో చేపలను వేటాడుతూ బతుకు వెళ్ళబుచ్చు కుంటున్న మత్స్యకార్మికులను ఆదుకోవడానికి ఎక్స్‌గ్రేషియో పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. గతంలో రూ. లక్ష మాత్రమే నష్టపరిహారం ఇచ్చేవారు. ప్రస్తుతం రూ. 2 లక్షలు ఇస్తామని చెపుతోంది. ఇప్పటివరకు 450 మంది మత్స్యకార్మికులు మృతి చెందితే కేవలం 160 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియో చెల్లించింది. సంవత్సరానికి 8,500 కోట్ల విలువైన చేపలను ఉత్పత్తి చేస్తున్నారు. జీఎస్‌డిపిలో వీరి వాటా 2.63 శాతం. ఒక్క విదేశీ మారకద్రవ్యమే ఈ రంగం నుండి రూ. 3 వేల కోట్లు వరకు వస్తుందని అంచనా. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ రంగానికి కేవలం రూ. 65 లక్షలు మాత్రమే బీమా నష్టపరిహారం కింద కేటాయించారంటే ఎంత హాస్యాస్పదంగా వుందో అర్థమౌతుంది. 20 లక్షల మంది మత్స్య కార్మికులు వుంటే 4.5 లక్షల మందిని మాత్రమే బీమా పథకం కిందికి తీసుకొచ్చింది. మరణించిన వారికి రూ. 2 లక్షలు నష్టపరిహారం అని చెప్పి ఆచరణలో మాత్రం రూ.1.50 లక్షలు మాత్రమే మంజూరు చేస్తోంది. చనిపోయిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన సందర్భంలో రూ.లక్ష, పాక్షిక అంగవైకల్యం సందర్భంలో రూ. 50 వేలు చెల్లిస్తుంది. అంటే మనిషిని సరుకుగా కంపెనీ చూస్తోంది. శరీరాన్ని ముక్కలుగా విభజించి విలువ కడుతోంది. మానవత్వం మరచి లాభాల పిపాసతో కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. వీరితో పాటు అందమైన రోడ్లు, బిల్డింగులు నిర్మించి సంపన్నవర్గాల విలాసాల కోసం మండుటెండల్లో కష్టించి పనిచేసే వడ్డెర వృత్తిదారులకు ఎక్స్‌గ్రేషియో పథకమే లేకుండా పోయింది. కాంట్రాక్టర్ల అవినీతి వల్ల జరిగిన ప్రమాదాల్లో బలిపశువులయ్యేది ఈ వర్గం వారే. ఈ వృత్తే చాలా ప్రమాదకరమైంది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియదు. అయినా తరతరాల నుండి ఈ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వడ్డెర బతుకులు బండ బ్రతుకులుగానే వున్నాయి. ఎన్నో సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తున్నా కనీసం వీరి గోడు వినడానికి కూడా పాలకవర్గాలు సమయాన్ని కేటాయించలేకపోతున్నాయి. మేదర్ల పరిస్థితి కూడా ఇదే విధంగా వుంది.

వృత్తిదారులమీద ఆధారపడి బతికే వృత్తి కళాకారుల సమూహం రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో వుంది. వీరిని ఆశ్రిత కులాలు లేదా కళాకారులుగా పిలుస్తారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన ఆర్థిక విధానాల వల్ల వీరిలో దారిద్ర్యం పెరుగుతోంది. వీరంతా సంచార జీవితాన్ని గడుపుతుంటారు. రాష్ట్ర ప్రభుత్వం వీరిని సాంస్కృతిక కళాకారులుగా గుర్తించింది. వీరి జీవిత భద్రతకు నాదలహరి బీమా పాలసీని రాష్ట్ర సాంస్కృతిక శాఖ ద్వారా తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ వాటాగా బీమా ప్రీమియం చెల్లించాల్సి వస్తుందని ఈ పథకాన్ని ఆదిలోనే తుంగలో తొక్కింది. సినీ కళాకారులకు ఇచ్చిన ప్రాధాన్యత వృత్తి కళాకారులకు ఇవ్వకపోవడం మనకు కన్పిస్తూనే వుంది. ఈనాటి సమాజాభివృద్ధికి ఈ కళలు ఎంతో తోడ్పాటునిచ్చాయి. ఉత్పత్తిని పెంచడానికి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి, మానవత్వాన్ని పెంచడానికి, సమాజంలో జరుగుతున్న విజ్ఞానాన్ని ఒక తరం నుండి మరో తరానికి అందించడానికి ఈ వృత్తి కళాకారులే వాహకాలుగా పనిచేశారు. ఈ కళారూపాల్లో పెట్టుబడి ప్రవేశించడంతో వీరికి ఆదరణ తగ్గింది. ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.

రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబ పెద్ద మరణించినా, వికలాంగులైనవారికి ఆమ్ ఆద్మీ పథకం ద్వారా సమగ్ర బీమా నష్టపరిహారాన్ని అందిస్తుంది. గ్రామాల్లో కేవలం కూలిమీద ఆధారపడి జీవించే వారికి కుటుంబ యజమానిపై కుటుంబం ఆధారపడి వున్న వ్యక్తి చనిపోతే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంలోకూడా అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. ప్రభుత్వాలు కంపెనీలను బీమా ప్రీమియం చెల్లిస్తేనే ఈ పథకం అమలు జరుగుతుంది. అంటే పాలకవర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వుంది. వీరితో పాటు వెనుకబడిన తరగతుల హాస్టళ్ళలో పిల్లలకు ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. వీరే కాక బీడి కార్మికులకు, అసంఘటిత కార్మికులకు, ప్రతి ఒక్కరికి ఏదో ఒక బీమా పథకం తగిలించి మీ చావు మీరు చావండి అని రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. సంపదను పెంచి, సమాజాభివృద్ధిలో భాగస్వాములవుతున్న గ్రామీణ చేతివృత్తిదారులను, వ్యవసాయ కూలీలను ప్రారంభం నుండి భూమికి దూరంగా ఉంచుతున్నారు. సంపదను ఉత్పత్తి చేయడమే తప్ప అనుభవించే హక్కులేదని శాసించారు. చదువుకునే హక్కు లేకుండా చేశారు. సేవ చేయడం కోసమే పుట్టిన వర్గంగా సమాజంలో వీరిని సృష్టించారు. ఇప్పుడేమో జీవనోపాధిని దెబ్బతీసి బతకడానికి నీడ లేకుండా చేస్తున్నారు. పాలకవర్గాల పట్ల వస్తున్న అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి ఏదో చేస్తున్నామన్నట్లు బీమా పథకాలను తీసుకొచ్చి ఈ రూపంలో ప్రయివేట్ బీమా కంపెనీలకు, కమీషన్లు ఇచ్చే సంస్థలకు డబ్బును ధారాదత్తం చేస్తున్నారు. చేసిన శ్రమకు తగిన ప్రతిఫలం అందితే ఈ పథకాలవల్ల ప్రయోజనం ఎవ్వరూ ఆశించరు. రోజురోజుకూ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు కోత విధించడం, ప్రమాదపుటంచున జీవిస్తున్న కుటుంబాలకు శాశ్వత రక్షణ కల్పించే పథకాల రద్దుకు పూనుకోవడం, శాంతి భద్రతల సమస్యగా చూడడం తప్ప ఏ ఇతర సంక్షేమ పథకాలూ అమలు చేయడం లేదు.

పై అంశాలను పరిశీలించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కష్టాల్లో ఉన్న పేదల కన్నీళ్ళు తుడిచే పథకాలు కాకుండా భవిష్యత్‌కు భరోసా ఇచ్చే చట్టాలు తీసుకురావాలి. ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి. అది కూడా సులభమైన పద్ధతుల్లో ఆర్థిక సహకారం అందితే ఆ కుటుంబాలకు కొంత మేలు జరుగుతుంది.

(రచయిత ఆం.ప్ర. చేతి వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్)

63 to 65

Page missing

నాగసూరి వేణుగోపాల్

గత కాలమే మంచిదా!?

ఎనిమిదేళ్ల పిల్ల విచిత్రమైన దుస్తులు వేసుకుని టీవీ డాన్స్ షోలో పాల్గొంటోంది. ఆ అమ్మాయి పాడుతున్న పాటకు సరిగానే అతికిందికానీ, ఆ పిల్ల వయస్సుకుకాని, భావవ్యక్తీకరణ విషయంలోకానీ ఏమాత్రం పొంతనలేదు. అయితే, ఆ బాలిక ఉత్సాహంగా నర్తిస్తోంది. చూస్తున్న వారు కేరింతలు కొడుతున్నారు. అందులో ఉన్న అమ్మాయి తల్లిదండ్రులు మరింత తుళ్లిపోతున్నారు. ప్రజాశక్తి సంపాదకులు తమ త్రిదశాబ్ది సంచికకు ప్రయివేటు ఛానళ్లకు పూర్వం భారతీయ టెలివిజన్ ఎలా ఉండేదో గుర్తుచేస్తూ ఒక విశ్లేషణ రాయమని కోరారు. అప్పటి ఛానెల్‌కు నేటి పరిస్థితికి పోలిస్తే నాకు ఈ ఉదాహరణ గుర్తుకు వచ్చింది. ఇందులో దోషం ఆ అమ్మాయిదా లేదా ప్రోత్సహించే తల్లిదండ్రులదా లేదా ఛానళ్లదా కాకుంటే భరించే సమాజానిదా? అని ఎవరు తర్కించాలి? ఎక్కడ తర్కించాలి? సరిగ్గా ఇటువంటి పరిస్థితే నేటి టీవీ ఛానళ్ల గురించి మనం చెప్పుకోవాల్సి ఉంటుంది.



భారతదేశంలో బుల్లితెర ప్రవేశించి 50 ఏళ్లు కాగా, రంగుల టీవీకి ఇరవై ఎనిమిదేళ్లు. అదే భారతీయ వార్తాఛానళ్లకు వయస్సు పన్నెండే. ఇక తెలుగు ప్రైవేటు ఛానళ్ల విషయానికొస్తే వాటి వయస్సు పదహారు. మరి వార్తా ఛానళ్ళ విషయమైతే అవి అష్టవర్ష.. అని చెప్పుకోవాలి. అందుకే ఇక్కడ గెంతులేసే అమ్మాయిలు గుర్తుకు వస్తున్నారు. కానీ, మనదేశంలో టీవీ ఎలా మొదలైంది అన్న విషయం గమనిస్తే ఎటువంటి తొందరపాటుతనం కనబడదు. ప్రపంచంలో భారతదేశంతోపాటు ఇతర దేశాల్లో కూడా రేడియో దాదాపు ఒకేసారి పలికింది. అయితే, టీవీ విషయంలో అలా జరగలేదు. టీవీ వంటి వినోదాత్మకమైన, ఖరీదైన సాధనం భారతదేశం వంటి పేద దేశానికి అవసరమా? లేదా ఈ దేశం భరించగలదా అని ఎంతోకాలం చర్చించారు. ఉపగ్రహ నిర్మాణాలకు ఆధారమైన సాంకేతిక విజ్ఞానం సాధించే సమయంలో తీసుకున్న నిర్ణయం ఏమిటో తెలుసా? తద్వారా మారుమూల ప్రాంతాల్లో, కొండల్లో, కోనల్లో నివసించే పేద ప్రజలందరికీ విద్యాగంధాన్ని టీవీ ద్వారా అందించాలని విక్రమ్ సారాభాయి వంటి దార్శనికుడు ప్రతిపాదించినప్పుడు ప్రభుత్వం పలుసార్లు ఆలోచించి పచ్చజెండా ఊపింది. 1959లో టెలివిజన్ మనదేశంలో ప్రవేశించింది. జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో టెలివిజన్‌కు అంత ప్రోత్సాహం లేదు. హడావుడి లేకుండా ప్రజాసంక్షేమం ముఖ్యమనే ఆలోచనాకాలమది. శ్రీమతి ఇందిరాగాంధీ సమయంలోనే టెలివిజన్‌కు మంచి తోడ్పాటు లభించింది.

తరువాత 1975-76లో శాటిలైట్ ఇన్‌స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్‌పర్మెంట్ (సైట్) ప్రాజెక్టులో 2,400 గ్రామాల్లో నివసించే లక్షలాది గ్రామస్తులకు విద్యా కార్యక్రమాలు అందించిన ఘనత మనకుంది. ఈ 2,400 గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గ్రామాలు కూడా ఎన్నో ఉన్నాయని మనం గుర్తు చేసుకోవచ్చు. 1982 ఆగస్టు 15న రంగుల టీవీ మన దేశంలో కాలుపెట్టింది. అది కూడా ఏషియాడ్ క్రీడల కోసం మొదలైన ప్రయత్నం. మరి సీరియళ్లు ఎలా మొదలయ్యాయి? ఆ నేపథ్యం కూడా ఆసక్తికరంగా ఉంటుంది. భారతీయ బుల్లితెరకు స్ఫూర్తి అమెరికా తెర అని చాలా మంది ఇప్పుడు భావించవచ్చు. కానీ, అది ఎంతమాత్రం నిజం కాదు. 'కమ్ విత్ మి' అనే అర్థంగల మెక్సికో మాతృక స్ఫూర్తి. ఇది కుటుంబ నియంత్రణ సందేశం వ్యాప్తి చేయడానికి ఒక ప్రైవేటు సంస్థ చేసిన ప్రయత్నం. వలస వచ్చిన ఒక అమ్మాయి కుట్టుపనితో ధనవంతురాలు కావడం ఇందులో వస్తువు. అది కూడా 'సింగర్' కుట్టుమిషను ఉపయోగించి, ఈ కార్యక్రమాన్ని 'సింగర్' కుట్టుమిషన్ ప్రాయోజితం చేసింది. ఈ కార్యక్రమం ప్రసారం తర్వాత కుట్టుమిషన్లకు బాగా గిరాకీ పెరిగిందట. ఈ

విజయాన్ని పురస్కరించుకుని 1983లో వర్ధమాన దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. అభివృద్ధి అంశంగా సోప్ పెరా ప్రయోగాలు ఎలా చేయాలని ఆలోచించడమే ఆ సమావేశం లక్ష్యం. ఆ స్ఫూర్తితో 1984 జులై 7వ తేదీన 'హమ్‌లోగ్' మొదలైంది. అది వారానికి రెండురోజులు ప్రసారమయ్యేది. ఆ కార్యక్రమంలో సందేశం, వినోదం కలిసి ఉండేవి. స్థూలంగా ఉత్తర భారతదేశపు వాతావరణంతో కథ సాగినా అందులో స్మగ్లింగ్, రాజకీయ అవినీతి, మాఫియా వంటి అంశాలు చర్చకు వచ్చేవి. ప్రతి ఎపిసోడ్ చివర సినీనటుడు అశోక్‌కుమార్ సందేశం ఉండేది. కుటుంబ నియంత్రణ వంటి సందేశంతో పదమూడు ఎపిసోడ్లు ప్రసారమైన పిదప ఇతర అంశాలు అంతర్భాగమయ్యాయి. అలా భారతదేశంలో తొలి సీరియల్ ఒక ప్రయోజనం సాధించాలని మొదలైంది.

ప్రపంచపు తొలి సీరియల్ ద్వారా 'సింగర్' కుట్టుమిషన్ సంస్థ లాభపడితే, భారతదేశపు తొలి సీరియల్ ద్వారా లబ్ధి పొందిన సంస్థ నెస్లే. ఈ సంస్థ తయారుచేసే మ్యాగి టు మినిట్స్ నూడిల్స్ విశేషంగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ సీరియల్ విజయం మరిన్ని సీరియళ్లకు, ప్రకటనా సంస్థలకు, మరిన్ని ప్రయోగాలకు ద్వారాలు తీసింది. అంతవరకు టీవీకి ప్రకటనలు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు.

నేడు చాలా మందికి ఆశ్చర్యం కలిగించవచ్చుగాని, ఇండియా–పాకిస్తాన్ ఏర్పాటు నేపథ్యంలో 'బునియాద్' (పునాది) సీరియల్ ప్రసారమైంది. అంతేకాదు, బాసూ ఛటర్జీ, సత్యజిత్ రే, శ్యామ్ బెనగల్, గోవింద నిహలానీ వంటి గొప్ప సినీ ప్రముఖులు టీవీలో ప్రవేశించారు. అందుకే రజని, నుక్కడ్, తమస్, భారత్ ఏక్ కోజ్ వంటి అద్భుతమైన ప్రయోగాలు వినోదాత్మక టెలివిజన్ మాధ్యమంలో జరిగాయంటే నేటి కంప్యూటర్ తరానికి ఆశ్చర్యం కలుగవచ్చు. జీవన్‌రేఖ, డాక్టర్ సాహెబ్, కాకాజీ కహానీ, మాల్గుడి డేస్, అమరావతి కహానియా వంటి అర్థవంతమైన ప్రయోగాలూ విశేషంగా జరిగాయి. 1987లో రామాయణ్, 1988లో మహాభారత్ ధారావాహికలు విపరీతంగా సంచలనం కలిగించాయి. ఇటువంటి నేపథ్యం ఉన్న భారతీయ టెలివిజన్ పరిస్థితి 'నేడు ఎలా ఉంది?' అని అడిగితే చాలా నిరాశగా వివరణ ఇచ్చుకోవాల్సి వస్తుంది.

ఈ మొత్తం ప్రయివేటు టీవీ ఛానళ్ల ప్రస్థానం అంటే 1990వ దశకం నుంచి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. స్వేచ్ఛ అనేది ఎవరి స్వేచ్ఛ అనే రీతిలో ప్రశ్నార్థకంగా మిగిలింది. ఒకప్పుడు ఒక్క దూరదర్శన్ ఉంటే ఇప్పుడు నాలుగొందలకు మించి ఛానళ్లు ఉన్నాయి. అప్పట్లో దూరదర్శన్ పది పదిహేను గంటలతో ప్రసారాలు చేయగా, ఇప్పుడు 24 గంటలు ఛానళ్లు అలుపులేక సాగుతున్నాయి. అప్పట్లో కేవలం యాంటెనా తోడుగా సాగే టీవీ ఉండగా, నేడు కేబుల్ టీవీ, డి.టి.హెచ్.టీవీ, ఇంటర్నెట్ టీవీ అనే రీతిలో ఎన్నో రకాలుగా టీవీ విస్తృతి చెందింది. ఆనాడు ఏదో అర్థం కాని హిందీలో కార్యక్రమాలు వస్తుంటే ఎంతో కొంతసేపు చూసి సమాధానపడేవారు. కానీ, నేడు మన భాషలో, మన యాసలో పూర్తిస్థాయిలో వినోదం మేళవించిన కార్యక్రమాలు రసవత్తరంగా సమాజాన్ని ముంచెత్తుతున్నాయి. సీరియళ్లు అంటే వారానికొకసారి ప్రసారమయ్యేవి అని కాకుండా నేడు డైలీ సీరియళ్లకు సర్వనామంగా మారింది సీరియల్ అనే పదం. ఈ సీరియళ్ల కథాకమామిషు గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఎందుకంటే ఎవరికి మాత్రం ఈ విషయం తెలియదు కనుక.

అంతేకాదు. కేవలం ఎన్నికల కోసమే మూడే మూడు నెలల కోసం మొదలైన స్టార్‌న్యూస్, తర్వాత దేశంలో న్యూస్ ఛానళ్ల విస్ఫోటనానికి కారణం అయ్యింది. అయితే, వార్తలు అంటే ఏమిటి, వార్తలు ఎందుకోసం, ఎవరికోసం, వార్తలు ఏ రకంగా క్రైమ్, సెక్స్, ఫ్యాషన్ వంటి వాటికి విభిన్నం అని ప్రశ్నలు వేసేవారు కాలంచెల్లిన వారుగా మిగిలిపోతున్నారు. నేడు వినోదం వార్తకు పర్యాయపదమైంది. అందుకే ఛానళ్లు వార్తలు సృష్టించడమే కాక రాజకీయాలను నడుపుతున్నాయి. ఈ మారిన దృశ్యాన్ని చూస్తే వ్యవస్థకు సంబంధించి మారిన మనదేశపు ఆలోచనా పరిణామాలేంటో బోధపడతాయి. నేడు అనవసర విషయాలు అప్రతిహతంగా సాగుతూ అసలు విషయాలను మరుగున పడిపోతున్నాయి.

ఇటీవల ఒక ఆలోచనాపరుడు రాసిన ఉత్తరాన్ని తెలుగు పత్రికలో చూశాను. అతని వాదన ఏమిటంటే ఇదివరకు టెలిఫోన్ ఛార్జీల ధరలు ఇరవైనాలుగ్గంటల్లో ఒక నిర్దిష్ట వ్యవధిలో ఒక్కో రేటు చొప్పున మూడురకాల రేట్లు ఉండేవని, అదే మెరుగైన విధానమేమో అని వ్యాఖ్యానించారు. ఇటువంటి వెసులుబాటు ఉన్నా ఒక్కసారిగా అందరూ టెలిఫోన్ వాడకుండా ఉండడమే గాక, కొంత జాగ్రత్త పడేవాళ్లు అర్థికపరమైన పొదుపు కూడా సాధించగలిగేవారు అని ఆయన గుర్తు చేస్తూ ఈనాటి మొబైల్ మోతల గురించి కళవళ పడ్డారు. సరిగ్గా టీవీ గురించి కూడా ఇటువంటి పరిస్థితే ఉందని చెప్పుకోవాలి. ఎన్నికల సమయంలో టీవీ కార్యక్రమాల తీరుపై మనకు లెక్కలేనన్ని అభియోగాలు వినపడుతున్నాయి. అసలు టీవీ ఎందుకనే మీమాంస ఎదురవుతోంది.

నియంత్రణలేని వ్యవస్థ సంక్షేమం పట్టించుకోని వ్యవస్థ కేవలం వాణిజ్యవేత్తల ప్రాముఖ్యతలతో సాగే వ్యవస్థ కారణంగానే ఇటువంటి విపరిణామాలు పొడసూపుతున్నాయి. ఒకతరం క్రితం కుట్లు, అల్లికలు అని ఈసడించుకున్న పత్రికలే నేడు పేజీలకు పేజీలు రంగురంగుల రంగవల్లులు ప్రచురించడానికి కారణం ఈ మధ్యలో అటువంటి అప్రాధాన్య విషయాలకు టీవీ సంపాయించి పెట్టిన జనాభిప్రాయమే. దూరదర్శన్‌లో రామాయణ్, మహాభారత్ ఏమిటని విమర్శించేవారు సైతం మరలా ఇరవై ఏళ్లకు ఎన్‌డిటీవీ ఇమాజిన్‌లో మరలా రామాయణ్ మొదలైనప్పుడు ఎవరూ స్పందించక పోవడానికి కారణం ఏమిటి? దీనికీ ఈ మధ్యకాలంలో టీవీ పుణ్యమా అని పెరిగిన నిర్లిప్తతే కారణం. నేటి టెలివిజన్‌లో అనేక ప్రయోగాలు వాణిజ్య ప్రయత్నాలుగా జరుగుతూ ఉండవచ్చు. కానీ, బృహత్తర ప్రయత్నం జరిగిన దాఖలాలు లేవు. తెలుగునాట పౌరాణిక సినిమాలు చాలా వచ్చి ఉండవచ్చు. అవన్నీ భారత, రామాయణాల్లో అంతర్భాగాలైన చిన్న చిన్న కథల ఆధారంగా తయారైన సినిమాలే. వీటితో పోల్చినప్పుడు దూరదర్శన్‌లో ప్రసారమైన రామాయణ్, మహాభారత్ సీరియళ్లు ఒక ప్రణాళికతో, ఖర్చుకు వెనుకాడకుండా జరిగిన బృహత్తర, సమగ్రమైన ప్రయోగాలే. ఇటువంటి ప్రయోగాలు ప్రైవేటురంగం నుంచి ఎందుకు జరగలేదు? అలాగే మహామహా దర్శకులతో నిర్మితమైన ప్రయోజనకర కార్యక్రమాలను ప్రసారం చేయడం లేదెందుకు? టీవీ శ్రీ భాగవతం అనే బృహత్తర ధారావాహికను ప్రారంభించినా తర్వాత్తర్వాత తొలిదశ స్థాయి శ్రద్ధతో ఎందుకు కొనసాగించలేదు? దీనికీ, జెమిని ప్రసారం చేసే కలహాల, కల్లోల సీరియళ్ల వెల్లువకూ సంబంధం లేదా? అలాగే తొలిదశలో మొదలైన టీవీ–9 సంచలనాలకు ఆ స్థాయిలో దిగబడకుండా ఉంటే నేడు తెలుగు టీవీ న్యూస్ ఛానళ్ల మీద ఇంత తీవ్రంగా విమర్శలు వినబడేవా?

టీవీ ఛానళ్లను కొంతకాలం మూసివేస్తే మంచిదేమో అనే స్థాయిలో టీవీ ఛానళ్లపై విమర్శలు వినబడుతున్నాయి. అందుకే కొన్ని గంటల ప్రసారాలు, ఐదారు గంటలకోసారి వార్తలు లేదా గంట గంటకూ ఐదు పది నిమిషాల వార్తలు, అలాగే వినోదం, ప్రయోజనం మేళవించిన కార్యక్రమాలు వాటి మధ్యన ప్రసారం చేసే 'ఆకాశవాణి తరహా నమూనా' మెరుగేమో అనే పరిస్థితి క్రమంగా నెలకొంటోంది. ప్రజలకు ప్రసారాలు అనే రీతిలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పర్యవసనాలు ఇలా ఉంటే తీవ్రమైన ఆలోచనలు రాకమానవు. ముందుముందు ఎటువంటి పరిణామాలు వస్తాయో వేచి చూడాలి. ◆



దుండిపాలెం గ్రామ పంచాయితీ

దుండూరు మండలం, గుంటూరుజిల్లా

పంచాయితీ వార్డు మెంబర్లు

కుంచకర జానేష్ 2వ వార్డు
పి. రఘురామిరెడ్డి 3వ వార్డు
కుక్కల వెంకటేశ్వరరెడ్డి 4వ వార్డు
వాకా ఈశ్వరమ్మ 5వ వార్డు
భగతుల కిషోర్ 6వ వార్డు
దాసరి స్వరూపరాణి 7వ వార్డు
ఆరె విజయకుమారి 8వ వార్డు
గంజిర బోయిన బ్రమరాంబ 9వ వార్డు
పిట్ల వెంకటేశ్వరరెడ్డి 10వ వార్డు
తమ్మా సముద్రాలు 11వ వార్డు
పులి వెంకటేశ్వర్లు 12వ వార్డు

63 వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలతో...

కడలి వీరభద్రాచారి
పంచాయితీ కార్యదర్శి

జంపని పీటర్
సర్పంచ్

ఇప్పటం గ్రామ పంచాయితీ

తాడేపల్లి మండలం

లచ్చి శంకరయ్య ఉప సర్పంచ్
బి. శివారెడ్డి పంచాయితీ సెక్రెటరీ

పంచాయితీ పాలకవర్గం

1. జెముడు గాని రత్తయ్య
3. వీరంకి వాణి
4. మున్నంగి సంజీవరెడ్డి
5. ఇండ్ల సాంబ్రాజ్యం
6. అమిరి శెట్టి సత్యవాణి
7. తాళ్ళూరి కోటేశ్వరరావు
8. బెల్లం కొండ శివపార్వతి
9. సాధు నాగేశ్వరరావు
10. పెన్నేపల్లి లక్ష్మయ్య

శంకరశెట్టి పిచ్చయ్య
సర్పంచ్

గ్రామంలో అభివృద్ధి పనులు :
1. ఎం.ఎల్.ఎ నిధులు 6 లక్షలతో నిర్మాణం
2. ఏకగ్రీవ పంచాయితీ నిధులు 6 లక్షలతో సైడ్ డ్రైన్స్ నిర్మాణం
3. ఎం.పి నిధులతో పైపులైను నిర్మాణం 4. లక్షలాది రూపాయలతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు

63వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు

సహాయ వెనుకబడిన తరగతులు సంక్షేమాధికారి వారి కార్యాలయము

తెనాలి - గుంటూరు జిల్లా

ఆర్. కొండలరావు, ఎబిసిడబ్ల్యుఓ

వి. బిక్షాలు హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలుర హాస్టల్, తెనాలి

జి. హనుమంతురావు హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలుర హాస్టల్, దుగ్గిరాల

కె.రవి ప్రకాష్‌కుమార్ హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలుర హాస్టల్, అమృతలూరు

మురళీకృష్ణ హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలుర హాస్టల్, చెరుకుపల్లి

జి. శివనాగేశ్వరరావు హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలుర హాస్టల్, రేపల్లె

ఎం.ఎస్. చంద్రశేఖర్ హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలుర హాస్టల్,భట్టిప్రోలు

బి. మనోరమ హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలికల హాస్టల్, వేమూరు

కె. ఝాన్సీ లక్ష్మీభాయి హెచ్.డబ్లు.ఓ.,
బి.సి. బాలికల హాస్టల్, రేపల్లె

ఎ. ముత్తయ్య జూనియర్ అసిస్టెంట్
జె.వై. దానం అటెండర్

67a

కె.ఎల్.కాంతారావు

60 ఏళ్ల స్వతంత్ర భారతంలో

శాస్త్ర సాంకేతిక రంగం పురోగమనం

60 ఏళ్ల కాలంలో ముగ్గురు నలుగురికంటే ప్రముఖ శాస్త్రజ్ఞులు ఆవిర్భవించలేదు. ఒకటి రెండుకు మించిన ఆవిష్కరణలు జరగలేదు. అందుకు కారణం పాలకపక్షాలు పెంచి పోషిస్తున్న అశాస్త్రీయత. ఇలాంటి పరిస్థితి మారి, శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనల్లో మనదేశం అనేక విజయాలు సాధించాలంటే, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలంటే ప్రజలు డాక్టర్ రాజారామన్న ఉద్బోధించినట్లు ప్రస్తుతం అమలులో ఉన్నది "అశాస్త్రీయ విద్య" అని గ్రహించాలి. శాస్త్రీయ విద్యావిధానం కోసం పోరాడాలి. మూఢ నమ్మకాలను పెంచే పాలకుల విధానాలను ఎండగట్టాలి. అప్పడే రాబోయేతరంలో శాస్త్రీయ అవగాహన పెరుగుతుంది. శాస్త్రీయ పరిశోధనలపై ఆసక్తి ఇనుమడిస్తుంది. ఆ తరం శాస్త్ర సాంకేతిక రంగాలలో అనేక విజయాలు సాధిస్తుంది. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచదేశాలలో చాటుతుంది. దానికోసం మనం కృషి చేయాలి.



ప్రాచీనకాలంలో భారతదేశం శాస్త్ర, విజ్ఞానరంగాలలో బ్రహ్మాండమైన ఆవిష్కరణలు చేసింది. అద్భుతమైన పురోగతిని సాధించింది. గణిత శాస్త్రవేత్త భాస్కరాచార్య (క్రీ.శ.598-648) గణితశాస్త్రాన్ని బ్రహ్మాండమైన మలుపు తిప్పిన సున్నాను ఆవిష్కరించి, ప్రపంచానికందించారు. ఖగోళశాస్త్ర మహా పండితుడు ఆర్యభట్ట (క్రీ.శ.476-55) తన ఆర్యభట్టీయంలో 'అనులోమ గతిర్నాస్థః పశ్యత్యచలమ్ విలోపగమ్ యద్వత్ అచలాని భాని తద్వత్ సమ పశ్చిమగాని లంకాయామ్' అని సెలవిచ్చి ప్రపంచాన్ని అబ్బురపరిచారు. అంటే గుండ్రంగా ఉన్న భూమి తన అక్షం మీదనే తిరుగుతుంది అని అర్థం. ఆ ప్రకారంగా భూమి గుండ్రంగా ఉందని తెలియజేసిన తొలి శాస్త్రవేత్త ఆర్యభట్ట. మహావైద్యులు చరకునికి అన్ని ఆకుల ఔషధగుణాలూ తెలుసునని 'చరక సంహిత' తెలియజేస్తోంది. శ్రుతుడు ప్లాస్టిక్ సర్జరీలు కూడా చేసేవాడని చరిత్ర తెలియజేస్తోంది. క్రీ.శ.4వ శతాబ్దంలో రూపొందించబడి, ఢిల్లీలో ఆరుబయట ప్రతిష్ఠించబడిన ఒక ఇనుప స్తంభం ఈనాటికీ తుప్పుపట్టకుండా ఉండటం భారతీయ లోహ శాస్త్రవేత్తల గొప్ప ఆవిష్కరణలకు మరో ఉదాహరణ.

ఇదంతా గత చరిత్ర. 1947లో స్వాతంత్ర్యం సాధించుకున్నాం. 60 ఏళ్ళు గడిచాయి. ఈ 60 ఏళ్లలో ప్రపంచంలో అనేక గొప్ప ఆవిష్కరణలు జరిగాయి. శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచం ఎంతో పురోగమించింది. ఈ రంగాలలో భారతదేశం నిర్వహించిన పాత్ర ఏమిటి? భారతీయ శాస్త్రవేత్తలు ఈ కాలంలో ఏవైనా గొప్ప ఆవిష్కరణలు చేశారా? ప్రస్తుత పరిస్థితి ఏమిటి? పరిశీలిద్దాం.

1947 తర్వాత ప్రపంచం శాస్త్ర విజ్ఞాన సాంకేతిక రంగాలలో చాలా వేగంగా పురోగమించింది. వేలవేల విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలు చేయబడటమేకాదు, అసలు విజ్ఞానశాస్త్రమే అనేక విభాగాలుగా విభజించబడటం ఈ కాలపు ప్రత్యేకత. ఈ 60 ఏళ్ళ కాలంలో బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ, జెనెటిక్ టెక్నాలజీ, బయో కెమిస్ట్రీ, బయో ఫిజిక్స్, మాలెక్యులర్ బయో ఫిజిక్స్, బయో ఇనఫర్మాటిక్స్, ప్రోటిమిక్స్, ఆప్టిమిక్స్, మెకట్రామిక్స్ వంటి అనేక నూతన శాస్త్ర విభాగాలే అవతరించాయి. ఉదాహరణకు బయో ఇనఫర్మాటిక్స్ ద్వారా శాస్త్రజ్ఞులు కాంతిని డిఎన్ఎకి అనుసంధానం చేసే ప్రోగ్రామింగ్ చేయగలుగుతున్నారు. ఆప్టిమిక్స్ ద్వారా కాంతి ద్వారా ఎలక్ట్రానులను పనిచేయించగలుగుతున్నారు. సెల్‌ఫోన్లు, రాడార్లు ఆప్టిమిక్స్ పరిశోధనా ఫలితాలే. మెకట్రామిక్స్ అనే శాస్త్ర విభాగ పరిశోధనల ద్వారా మార్స్ గ్రహానికి రోబోట్‌ను శాస్త్రజ్ఞులు పంపగలిగారు. దురదృష్టమేమంటే ఈ 60 ఏళ్ళ కాలంలో భారతదేశంలో ఇద్దరు, ముగ్గురు కంటే

ప్రజాశక్తి
30 వసంతాల
శుభాకాంక్షలతో

30 YEARS CELEBRATIONS
PRAJASAKTI

ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న ప్రజాశక్తి దిన పత్రిక
30వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా మరియు
హోంగార్డు సోదరులకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు,
కార్యకర్తలకు, నాయకులకు, జిల్లా ప్రజానీకానికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

పొత్తూరు రామకృష్ణారావు

స్టేట్ చైర్మన్ ఎ.పి. హోంగార్డు వెల్ఫేర్ అసోసియేషన్
గుడిపాడు, క్రోసూరు మండలం, పట్టాభిపురం, గుంటూరు

ప్రజాశక్తి దినపత్రిక 30వ వార్షికోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...

తహసీల్దార్ వారి కార్యాలయం

మేడికొండూరు మండలం

శ్రీమతి **టి.జయకుమారి**, తహశీల్దార్
మరియు
ఆఫీస్ సిబ్బంది

మండల రేషన్ డిపో డీలర్స్ అసోసియేషన్
కిరోసిన్ హాకర్స్ సంఘం, మేడికొండూరు

68a

30 YEARS CELEBRATIONS
30
PRAJASAKTI

శుభాకాంక్షలు

దినపత్రికగా ప్రజాశక్తి 30వ వసంతంలోకి
అడుగిడుచున్న సందరర్బంగా శుభాకాంక్షలు
మరియు పెదకాకాని మండల ప్రజలందరికీ
స్వాతంత్ర్య దిన్సోతవ శుభాకాంక్షలు
తెలుపుతూ...

సిహెచ్.వసంతరావు
అసిస్టెంట్ ఇంజనీర్
ఎపిఎస్‌పిడిసిఎల్, పెదకాకాని మండలం

ప్రజాశక్తి దినపత్రిక
30వ వార్షికోత్సవం
సందర్భంగా
శుభాకాంక్షలతో...

దుర్గా ఫిల్లింగ్ స్టేషన్
ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్
దుగ్గిరాల. ఫోన్: 08644-279088

ప్రొప్రయిటర్:
పి.శ్రీనివాసరావు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, సిబ్బందికి
విద్యార్థినీ, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవక శుభాకాంక్షలు తెలుపుతూ...
30వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజల పత్రిక ప్రజాశక్తికి శుభాకాంక్షలు తెలుపుతూ...

63వ
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

జి. సాంబశివరావు
హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్
ఎ.సి.సి బాలుర హాస్టల్, కాకుమాను

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
మరియు సిబ్బంది
కాకుమాను, గుంటూరు జిల్లా

కె. శ్రీనివాస్
ఎ.ఇ & సిబ్బంది
మండల హౌసింగ్, కాకుమాను

ఎస్.కె. నజీర్
లైబ్రరీన్
కాకుమాను గ్రంథాలయం

డా॥ బి. భరత్
మరియు సిబ్బంది
కాకుమాను (మం), గుంటూరు జిల్లా

సి.హెచ్. సునీత
వ్యవసాయాధికారి, కాకుమాను (మం)
మండల వ్యవసాయాధికారి గారి కార్యాలయం
ఆదర్శరైతులు, ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్, కాకుమాను

డా॥ జి. స్వప్న
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం & సిబ్బంది
పాండ్రపాడు, కాకుమాను (మం)

పాండ్రపాడు, కాకుమాను అంగన్‌వాడీ సెక్టార్
ఎ.విజయమ్మ,, మేరీ మహిమర్ధిని
సూపర్‌వైజర్స్ మరియు
అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్

ఎస్. నిరంజన్
మండల విద్యశాఖాధికారి
& సిబ్బంది
కాకుమాను, ఎమ్.ఆర్.పి లు

వి.కోటేశ్వరమ్మ, ప్రిన్సిపాల్
ఆర్.సీతారామయ్య,, కరస్పాండెంట్
ది కాకుమాను పబ్లిక్ స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్

68b

With Best Compliments...

O&M SUB DEVISION

పిడుగురాళ్ళ

కె. చెరియన్, D.E.E.

పిడుగురాళ్ళ

పి. ఆదినారాయణ, A.E.

పిడుగురాళ్ళ

ఎస్.వి. నాగేశ్వరరావు, A.E.

దాచేపల్లి

ఎ. వెంకట సుబ్బయ్య, A.E.

మరియు సిబ్బంది

63 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

S&G

సిజెంటా సీడ్ డివిజన్

HPH 5065
HPH 1048
HPH 4579
HPH 404

"సింజెంటా" నూతన హైబ్రిడ్ మిరప రకములు

శుభాకాంక్షలతో...

మెగా ఇంజనీరింగ్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
అభివృద్ధి పథంలో
ఉండవల్లి గ్రామ పంచాయతీ
తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా.
బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్
పాలకవర్గం
సర్పంచ్ : బత్తుల శ్రీనివాసరావు ఉపసర్పంచ్ : పిల్లి లక్ష్మి
మేకల హనుమాన్ ప్రసాద్, శ్రీమతి వల్లభాపురం రజని, కళ్ళం పిచ్చిరెడ్డి
మున్నంగి సాంబిరెడ్డి, శింగంశెట్టి మల్లిఖార్జునరావు, శ్రీమతి సంకురు శ్యామల
కంచర్ల బాబురావు, బత్తుల నర్సమ్మ, సైకం వెంకట నారాయణ
శ్రీరాములు రత్నరాజు, సంకురు వేణు, గుర్రాల సుధాకర్, శ్రీమతి శింగంశెట్టి జయశ్రీ
అభివృద్ధి-పనులు-:
★ 2006లో అధికారంలోకి వచ్చిన తరువాత జెఆర్‌వై, ఎంపి, మండల పరిషత్, 12 ఫైనాన్స్, పంచాయితీ నిధులు రూ.30,50,000/-లతో సిమెంటు రోడ్డులు, డ్రైన్స్, స్కూలు అదనపు గదులు, శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం. ★ ఎఆర్‌డబ్ల్యుఎస్ నిధులు రూ. 25 లక్షలతో దళిత వాడలో ఓవర్ హెడ్ ట్యాంక్, రూ. 5.50 లక్షలతో హరిజన వాడలో సి.సి. రోడ్లు నిర్మాణం
ఎంపిటిసి సభ్యులు : దంటు గోవర్ధనరెడ్డి, శిగిరిశెట్టి రమణ
కార్యదర్శి : శ్రీమతి యం. పద్మావతి దేవి
జె.ఎ.బి.సి కం బిల్లుకలెక్టర్ : ఆదినారాయణ

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీ కన్నా లక్ష్మీనారాయణ
భారీ పరిశ్రమల శాఖామాత్యులు
శ్రీ మేకతోటి సుచరిత
ఎంఎల్ఎ, ప్రత్తిపాడు
శ్రీ రాయపాటి సాంబశివరావు
ఎంపి, గుంటూరు
జె.రాయప్ప, కార్యదర్శి
వార్డుసభ్యులు
పొత్తూరు గ్రామప్రజలు
నాగం అంకమ్మరావు
సర్పంచ్, పొత్తూరు, గుంటూరు రూరల్ మండలం


Courses Offered: B.Tech- CIVIL, CSE, EEE, ECE & M.B.A
For management quota seats contact: 99517 13366, 99089 78444
Sri K. Subba Rao
chairman
KITS
EAMCET CODE: KKSR
My college... my pride...
Unmatched Features
Aesthetic and serene ambience
Dedicated Placement Cell & Digitalized Library
Technical Exhibitions, Workshops & Guest Lectures
Personality development and communication skills
Award winning faculty members
Hostels with holistic features
State-of-art Laboratories
Just 5 Km from Guntur City
KKR & KSR INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Approved by AICTE New Delhi | Affiliated to JNTU, Kakinada
College: Vinjanampadu, Prathipadu Road, Guntur - 17. | City Office: Main Road, Brindavan Gardens, Guntur - 6.
e-mail: kitsgnt@gmail.com | Website: www.kitsgnt.com

68d

గుంటూరు నగరంలో మీ చిన్నారుల బంగారు భవితకోసం...వరల్డ్ క్లాస్ అల్ట్రామోడ్రన్ టెక్నో స్కూల్

విద్యారంగంలో 25 సం॥ అనుభవమున్న జి.ఎస్.ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆవిర్భవించిన స్కూల్ (ALTUS)

Altus
SMART SCHOOL

మీ చిన్నారుల బంగారు భవితకు రేపటి తరం స్కూల్ అల్టస్

- స్మార్ట్ క్లాస్ రూమ్స్ (ఎసి & టెక్నో ఎయిడెడ్)
- హైలీ ఎడ్యుకేటెడ్, ఎక్స్‌పీరియన్స్‌డ్ అండ్ స్కిల్డ్ ఫ్యాకల్టీ
- ప్రతి విద్యార్థి పై ఒత్తిడిలేని వ్యక్తిగత శ్రద్ధ
- ఎల్.సి.డి ప్రొజెక్టర్ / ఆడియో విజువల్ టెక్నో ఎయిడ్స్
- అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్
- రీడింగ్ హ్యాబిట్‌ను పెంచే కాంప్రహెన్సివ్ లైబ్రరీ
- రీజనింగ్‌ను పెంచే ఎక్స్‌ట్రాకర్రిక్యులర్ యాక్టివిటీస్
- శరీర, మనో దారుఢ్యాన్ని పెంచే గేమ్స్

- English Medium,
- A.C. Class Rooms
- Nursery to V montessori Method
- VI to X IIT Foundation
- Physics & Chemistry Laboratories

G.S.R. పబ్లిక్ స్కూల్

Nursery to X (E.M.) VI to X (T.M.)

G.S.R. రెసిడెన్షియల్ కాలేజి

(డే & రెసిడెన్షియల్)

Inter Mediate Courses : M.P.C., Bi.P.C., M.E.C., C.E.C.

G.S.R. డిగ్రీ కాలేజి

Courses :
B.Sc. : Maths, Physics, Chemistry
Maths, Physics, Computers
Maths, Statistics, Computers
B.Com : General

4th line, Brundavan Gardenrs, Guntur, A.P.
Ph : 0863-2236767, Cell : 92469 08999

G.S.R విద్యాసంస్థలు

H.O. : 4వ లైను, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఫోన్ : 0863 - 2236767
B.O. : గౌరీశంకర్ థియేటర్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు, ఫోన్ : 0863 - 5547806

శుభాకాంక్షలు

అక్షర సమరంతో ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాత్రికేయులకు, సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు



జి.నరసింహారావు
సి.ఐ.

వి.సాంబశివరావు
ఎస్.ఐ.

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయం
వినుకొండ

వజ్రం రెస్టారెంట్, ఆర్.టి.సి. డిపో, వినుకొండ
నాగార్జున బార్‌రెస్టారెంట్, ఎన్ఆర్‌టిరోడ్డు, వినుకొండ
నైస్ రెస్టారెంట్, ఎన్ఆర్‌టి రోడ్డు, వినుకొండ
ఖుషి బార్ & రెస్టారెంట్, మార్కాపురంరోడ్డు, వినుకొండ
సాయి తిరుమల వైన్స్, వినుకొండ
సాయి విఘ్నేశ్వర వైన్స్, వినుకొండ
మేఘనా వైన్స్, ఎన్ఆర్‌టి రోడ్డు, వినుకొండ
శ్రీ శ్రీనివాసా వైన్స్, వినుకొండ
మౌర్య వైన్స్, వినుకొండ
విఘ్నేశ్వర రెస్టారెంట్ & బార్, వినుకొండ

Absolute Discipline
Absolute Education

NOBODY DOES IT BETTER

VVIT
VASIREDDY VENKATADRI INSTITUTE OF TECHNOLOGY
Nambur,Guntur Dt., Ph: 2293336, 2118036
City Centre: 0863-2234336

63వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధిపథంలో

నారా కోడూరు గ్రామపంచాయితి

చేబ్రోలు మండలం, గుంటూరుజిల్లా

కనపర్తి సరితాదేవి
సర్పంచ్

దానబోయిన సూర్యచంద్రరావు
ఉప సర్పంచ్

కె.సాంబశివరావు
కార్యదర్శి

పాలకవర్గ సభ్యులు
మరియు ఇతర సిబ్బంది

ప్రజాశక్తి దినపత్రిక
30వ వార్షికోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలతో...

సబ్ రిజిస్ట్రార్
మరియు
ఆఫీసు సిబ్బంది,
దుగ్గిరాల

నాణ్యమైన సిమెంట్...

అభయ గోల్డ్

దాచేపల్లి

శుభాకాంక్షలు

రాఘవ దంత వైద్యశాల



డా॥వి.శంకరరావు
బి.డి.ఎస్.

శ్రీ హరిహరసుత కాంప్లెక్స్, యూనియన్ బ్యాంక్ క్రింద
కళామందిర్ సెంటర్, చిలకలూరిపేట, ఫోన్: 257666

ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా పనిచేస్తున్న
ప్రజాశక్తికి 30వ వసంతపు శుభాకాంక్షలు

గాదె వెంకటరెడ్డి
రాష్ట్ర మంత్రివర్యులు

అట్ల బ్రహ్మానందరెడ్డి
ఎ.ఎం.సి. వైస్ ఛైర్మన్

డి. కిరణ్‌కుమార్ ఎ.ఇ.
గృహనిర్మాణశాఖ, కర్లపాలెం

కె. శ్రీనివాసరావు
వర్క్ ఇన్‌స్పెక్టర్

కె. రాజేష్
వర్క్ ఇన్‌స్పెక్టర్

63వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కె. నారాయణ
సి.పి.ఐ. రాష్ట్ర కార్యదర్శి

30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI

ప్రజాశక్తి దినపత్రిక 30వ
వసంతంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ....

సింహాద్రి భవాని సర్పంచ్

జి. రాధాకృష్ణమూర్తి
ఉపసర్పంచ్

ఇంటూరి శివరామకృష్ణ
కార్యదర్శి

మరియు పాలకవర్గ సభ్యులు

684

శుభాకాంక్షలు

ప్రజాశక్తి 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా
మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా
మండల ప్రజలకు, అధికారులకు శుభాకాంక్షలు

ఎస్. భూషణం
హౌసింగ్ ఎ.ఇ.,
సిబ్బంది శావల్యాపురం

శుభాకాంక్షలు

విద్యార్థినీ, విద్యార్థులకు, అధికారులకు, సిబ్బందికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు 30 సం॥రాల
సామాజిక చైతన్య కరదీపిక ప్రజాశక్తికి శుభాకాంక్షలు తెలుపుతూ...

జి.కరుణాకరరావు, వార్డెన్ సిబ్బంది
సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం
పెదనందిపాడు

శుభాకాంక్షలతో...

ది గుంటూరు పట్టణ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్
గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

పి.వి.సాంబశివరావు
వార్డెన్
బి.సి.హాస్టల్, కోడిగ్రుడ్డు సత్రం, గుంటూరు

శుభాకాంక్షలతో...

దినదినాభివృద్ధి చెందుతూ
పురోగమిస్తున్న 'ప్రజాశక్తి'కి
శుభాకాంక్షలతో...

వల్లంరెడ్డి శ్రీమహాలక్ష్మి
ఎం.పి.పి., తుళ్ళూరు

శుభాకాంక్షలతో

జీనియస్ కాలేజి ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ
బండ్లమూడి హనుమాయమ్మ స్కూలు వెనుక
2/17 బ్రాడీపేట, గుంటూరు

వి.జె. జూనియర్ కాలేజి

షరాబ్ బజార్, మంగళగిరి

కోర్సులు :

M.P.C (EM/TM) + EAMCET
Bi.P.C. (EM/TM)
M.E.C (EM/TM)

మార్చి 2010 లో సీనియర్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు **952/1000**

మార్చి 2010 లో జూనియర్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు **457/1000**

శుభాకాంక్షలు

మండల వ్యవసాయాధికారి వారి కార్యాలయం- చేబ్రోలు
గుంటూరుజిల్లా

ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ... 30వ వసంతంలోకి
అడుగిడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...

సిహెచ్.పద్మాంజలి
మండల వ్యవసాయాధికారిణి, చేబ్రోలు

ఎ.సాంబశివరావు
ఎ.ఇ.ఓ.,

కె.సునీత
ఎ.ఇ.ఓ.,

శుభాకాంక్షలతో...

శ్రీమతి పనబాక లక్ష్మి
కేంద్ర జౌళిశాఖా సహాయమంత్రి

డా॥ మేరుగ నాగార్జున
ఎస్‌సి., ఎస్‌టి కమీషన్ మాజీ ఛైర్మన్

చుండూరు మండలంలోని కాంగ్రెస్ శ్రేణులకు, అన్ని వర్గాల ప్రజలకు, అధికారులకు, అనధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

30 వసంతాలు పూర్తి చేసుకున్న ప్రజల శక్తి "ప్రజాశక్తి" భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ...

గాదె శివరామకృష్ణారెడ్డి
జడ్‌పిటిసి, చుండూరు

ఉయ్యూరు జయలక్ష్మి
అధ్యక్షులు మండల పరిషత్, చుండూరు

With Best Compliments from...

V.Narasimha Rao & Co

Distributors :
PESTICIDES & SEEDS

B.O. : 24-2-121, Chaparalavari Street,
Patnam Bazar, GUNTUR - 522 003.
Ph : 2218670, 2218685

H.O. : 27-23-294/1A, Gopalareddy Road,
Governorpet, VIJAYAWADA

శుభాకాంక్షలతో...

ప్రజాశక్తి దినపత్రిక
30వ వసంతంలోకి అడుగిడిన
సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...

కె.కమల
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,
బిసి బాలికల వసతి గృహం, చేబ్రోలు

శుభాకాంక్షలతో...

దావ్వలూరి శ్యాముల్‌జాన్
ప్రెసిడెంట్, గుంటూరుబార్
అసోసియేషన్ ఎడిడిఎల్.పి.పి.
గుంటూరు
సెల్: 9848025367,
9848815367

సిహెచ్.రాధాకృష్ణమూర్తి
బి.ఎ.,బి.ఎల్.
అడ్వకేట్ గుంటూరు
సెల్:9440264498

జి.రామలింగేశ్వరరావు
బిఎస్సీ బిఎల్.,బి.ఎల్.
అడ్వకేట్ & మాజీ ఎపిపిఎల్.పి.పి.
అడ్వకేట్ ఎ.పి.హైకోర్టు
సెల్: 9440260722

జి.సాయి కృష్ణాశ్రీనివాస్
అడ్వకేట్ గుంటూరు
సెల్: 9440261199

ఆర్.శ్రీరామ్
బిఎస్సీ.బిఎల్.
అడ్వకేట్ ఎడిడిఎల్.పి.పి.
గుంటూరు
సెల్: 9848560442

జె.నరసింహారావు
అడ్వకేట్ గుంటూరు
సెల్: 9848245350

నర్రా శ్రీనివాసరావు
ఎం.ఎ.,ఎల్.ఎల్.ఎం., అడ్వకేట్,
గుంటూరు సెల్: 9440441488

టి.వేణుగోపాలరావు
అడ్వకేట్., గుంటూరు
సెల్: 9848026761

కంకణపాటి శ్రీనివాస్‌రావు
ఎం.ఎ.,బి.ఎల్.
అడ్వకేట్ గుంటూరుజిల్లా
తెలుగుదేశంపార్టీ లీగల్‌సెల్
సెల్: 9440249548
9866874285

బీరం సాయిబాబు
అడ్వకేట్, గుంటూరు
సెల్: 9848026761

లావు అంకమ్మ చౌదరి
బి.ఎస్సీ.,బి.ఎల్.
అడ్వకేట్, గుంటూరు



సిద్దా సత్యనారాయణ
అడ్వకేట్, గుంటూరు

వి.బ్రహ్మారెడ్డి
అడ్వకేట్
మాజీ బార్ అసోసియేషన్
ప్రెసిడెంట్, గుంటూరు
సెల్:9966448668

చుక్కపల్లి రమేష్
అడ్వకేట్,
మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్
గుంటూరు సెల్: 9440262022

కె.వి.జి.ఎం. కృష్ణారావు
బి.ఎస్సీ.,బి.ఎల్.
అడ్వకేట్, పి.పి. గుంటూరు
సెల్: 9440652719

సరిపూడి నాగేశ్వరరావు బి.ఎ.,బి.ఎల్. మాజీ ఎడిడిఎల్‌పిపి
గుంటూరు, సెల్: 9440261417

68 h

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..

వ్యవసాయ శాఖ

తెనాలి - మండలం

కె. రాజకుమారి

మండల వ్యవసాయాధికారి, తెనాలి

శుభాకాంక్షలతో

లాహిరి పిల్లల ఆసుపత్రి

శ్రీ వెంకటేశ్వర థియేటర్ ప్రక్కన,
చిలకలూరిపేట

ప్రత్యేకతలు :

✧ NICU రేడియంట్ వార్మర్, ✧ ఇన్‌క్యుబేటర్, ✧ ఫోటో థెరపీ,
✧ CPAP వెంటిలేషన్ ✧ PICU నెబ్యులైజేషన్, ✧ ఆక్సిజన్
✧ పల్స్ ఆక్సీమీటర్ ✧ ఇమ్యునైజేషన్ మరియు అన్ని రకముల
టీకాలు అన్ని వేళలా వేయబడును

డా॥ తేళ్ల సత్యంబాబు

M.D. (Paediatric)

పిల్లల వైద్య నిపుణులు

BCG పోలియో చుక్కలు ప్రతి శుక్రవారం వేయబడును

అభివృద్ధిపథంలో

మెల్లెంపూడి గ్రామ పంచాయితీ

తాడేపల్లి మండలం

పంచాయితీ పాలకవర్గం

1. కానీడు నాగేశ్వరరావు
2. కొల్లి సాంబిరెడ్డి
3. మేకా శ్రీనివాసరెడ్డి
4. మెల్లెంపూడి జంభు
5. బొమ్మరెడ్డి రాజరాంరెడ్డి
6. మున్నంగి కోటిరెడ్డి
7. కాటూరి కోటేశ్వరమ్మ
9. ఈదులమూడి ధనమ్మ
10. కంచర్ల విజయకుమార్

శౌంరి కళ్యాణి
సర్పంచ్

పఠాన్ ఫతిమాఖాన్
ఉప సర్పంచ్

గంగవరపు నాగసురేష్
గ్రామ కార్యదర్శి

బొమ్మారెడ్డి సునీత
ఎం.పి.టి.సి సభ్యులు

మేకల దేవిడ్
ఎలక్ట్రీషియన్

కొల్లి సాంబిరెడ్డి
బి.సి.ఆర్

కేతావత్ తావ్రురియా నాయక్
అటెండర్

పోతురాజు బాలస్వామి
స్వీపర్

అభివృద్ధి పనులు :

- రూ. 6 లక్షల పంచాయతీ నిధులతో సిమెంటురోడ్ల నిర్మాణం
- రూ.1 లక్షతో 12వ ఆర్థిక సంఘం నిధులతో కల్వర్టు నిర్మాణం
- రూ. 6.5 లక్షలు మండల పరిషత్ నిధులతో సిమెంటురోడ్ల నిర్మాణం - రూ. 2.25 లక్షల ఎంపి గ్రాంటుతో కమ్యూనిటీ హాలుకు ప్రహారీగోడ నిర్మాణం - రూ. 4.65 లక్షల డిపిఈ నిధులతో అదనపు గదుల నిర్మాణం - రూ. 8.97 లక్షల ఎన్ఆర్‌జిసి నిధులతో మెటల్‌రోడ్ల నిర్మాణం - కోటి రూ.ల నాబార్డు నిధులతో మెల్లెంపూడి నుండి నూతక్కి వరకు తారురోడ్ల నిర్మాణం - ఇందిరమ్మ పథకం క్రింద 62 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 7 ఇళ్లు మంజూరయ్యాయి.

---

30 YEARS CELEBRATIONS 30 Years PRAJASAKTI

ప్రజాశక్తి 30వ వసంతంలోకి
అడిగిడుతున్న సందర్భంగా శుభాకాంక్షలతో...

రెడ్డిబత్తుల వీరారెడ్డి

రెడ్డిబత్తుల సత్యనారాయణరెడ్డి

రెడ్డిబత్తు వీరారెడ్డి & రెడ్డి బత్తుల సత్యనారాయణరెడ్డి

పొల్గీ పొరం - పాతూరు గ్రామం, తాడేపల్లి మండలం

68i



మించి ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ఆవిర్భవించలేదు. ఒకటి, రెండు కంటే మించి గొప్ప ఆవిష్కరణలు జరగలేదు. భారత అణుశాస్త్ర పితామహుడుగా పేరుగాంచిన డాక్టర్ హెూమీ జె.బాబా, బోసాన్లను కనుగొన్న డాక్టర్ సత్యేంద్రనాథబోస్, జి.ఎన్.ఆర్.ప్లాట్ల సృష్టికర్త డాక్టర్ జి.ఎన్.రామచంద్రన్ వంటి కొద్దిపేర్లే వినిపించడం భారతీయులకు బాధాకరం. వీరిలో కూడా సత్యేంద్రనాథబోస్ ఆవిష్కరణైన "బోసాన్లు" అనే అణువులోని మూలపదార్థాల పరిశోధన స్వాతంత్ర్యానికి ముందే, అంటే 1922 లోనే జరిగింది. ఇక డాక్టర్ జి.ఎన్.రామచంద్రన్ (1922-2001) కనుగొన్న జి.ఎన్.ఆర్.ప్లాట్ల ద్వారా ప్రొటీన్ ఎలా పనిచేస్తుందో చెప్పగలం. ఆయన పేరును మూడుసార్లు నోబెల్ బహుమతి కోసం కూడా సూచించినా, ఆయనకా బహుమతి ఇవ్వలేదు. అలాంటి శాస్త్రజ్ఞుడు కూడా తన మనస్సులోని భావాలనెవరో చదువుతున్నారనే అశాస్త్రీయ భావాలు కలిగి ఉండేవాడు. భారతీయ శాస్త్రవేత్తల మానసికస్థితికి ఇదో ఉదాహరణ.

మొత్తానికి స్వతంత్ర భారతదేశంలో ఒకటి, రెండుకంటే నూతన ఆవిష్కరణలు జరగలేదు. వ్యవసాయ రంగంలో అనేక నూతన వంగడాలను కనుగొన్నామని ప్రచారం జరిగింది. కానీ మనం ఏ నూతన వంగడాలను కనుగొనలేదనీ, నూతన విత్తనాలన్నీ భారతీయ పరిస్థితుల కనుగుణంగా మార్చుకున్నవేననీ (అడాప్టెడ్ సీడ్స్) చెన్నయిలోని ఎం.ఎస్.స్వామినాథన్ ఫౌండేషన్ ఇటీవల ప్రకటించడం వాస్తవ పరిస్థితిని తెలియజేస్తోంది.

కాబట్టి స్వతంత్ర భారతదేశంలో నూతన ఆవిష్కరణలు ఎందుకు జరగలేదు? మహా శాస్త్రవేత్తలలో కూడా అశాస్త్రీయ భావాలు ఎందుకుంటున్నాయి? వీటికి కారకులెవరు? పరిశీలిద్దాం.

దీనికి కారణం 60 ఏళ్ళుగా మన దేశాన్ని పరిపాలిస్తున్న పాలకవర్గం. బ్రిటీష్‌వాళ్ళు పునాది వేసిపోయిన "అశాస్త్రీయ విద్యా విధానాన్ని" వీరు గత 60 ఏళ్ళుగా పెంచి, మరింత పరిపుష్టం చేశారు. అశాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేశారు. ప్రముఖ అణుశాస్త్రవేత్త ప్రొ॥రాజారామన్న మాటలలో చెప్పాలంటే "నా దృష్టిలో కొత్తకొత్త ఆలోచనలు, భావనలను స్వీకరించగలిగే మనస్తత్వమే శాస్త్రీయ దృక్పథం. అయితే మన దేశంలో ప్రజలలో శాస్త్రీయ దృక్పథం ఉందా? అని ప్రశ్న వేసుకుంటే, ఏమాత్రం సంతృప్తికరమైన సమాధానం లభించదు. ఎప్పుడో బ్రిటీష్ కాలంనాటి విద్యావ్యవస్థ కొనసాగుతుండటం, మన విద్యార్థులు ఆయా అంశాలను అవగాహన చేసుకోకుండా వాటిని బట్టీపట్టడం దీనికి ప్రధాన కారణాలు". (ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలు, పేజీ 46). దీనికి మరో ఉదాహరణ చెప్పుకోవాలంటే, ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య ఒక జన విజ్ఞానవేదిక సభలో మాట్లాడుతూ "నా దగ్గరకు ఐఐటి కోచింగుకు (ప్రవేశపరీక్షలో గెలిచి) వచ్చిన విద్యార్థులలో అనేక మంది తాము ఇంతవరకు ఏ సైన్సు ప్రయోగమూ చేయలేదనీ, అసలు తామింతవరకూ పరీక్ష నాళికను కూడా చూడలేదని చెప్పారు." అని చెప్పారు. ఇదీ మన దేశంలో హైస్కూళ్లలో, ఇంటర్‌లో సైన్సులో టాపర్ల విజ్ఞానం! కేవలం మంచిమార్కుల కోసం సైన్సు సబ్జెక్టును బట్టీపట్టి, ఉత్తీర్ణులయ్యే ఈ విద్యార్థుల నుండి విజ్ఞాన ప్రపంచం ఏ పరిశోధనలు ఆశించగలదు? ఏ ఆవిష్కరణలు ఊహించగలదు?

ఈ పరిస్థితికి నూటికి నూరుశాతం బాధ్యత ప్రభుత్వానిదే. విద్యార్థులది కాదు. వారిలో శాస్త్రీయ భావాలు అంకురించకుండా, శాస్త్రీయ దృక్పథం పెరగకుండా చేసే ప్రభుత్వం కావాలని చేస్తున్న కృషిలో భాగమే ఈ బట్టీయం పట్టే విద్యావిధానం కొనసాగింపు. ప్రజలలో శాస్త్రీయ దృష్టి నశించడానికీ, వారు విద్య పేరుమీద మరింత అశాస్త్రీయ దృష్టిని అలవర్చుకోవడానికీ మత గురువులు స్థాపించే విద్యాలయాలను ప్రోత్సహిస్తోంది. ఉదాహరణకు గుజరాత్ ప్రభుత్వం పోరుబందర్‌లో ఒక ప్రయివేటు సంస్థ స్థాపించే 'రుషికుల్' అనే విద్యాలయానికి 85 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అక్షరధామ్ దేవాలయం కోసం ఢిల్లీ, యుపి ప్రభుత్వాలు యమునానది ఒడ్డున ఉన్న స్థలాన్ని 100 ఎకరాలను కారు చౌకగా కట్టబెట్టడం జరిగింది. రాజస్థాన్ ప్రభుత్వం ప్రాచీన దేవాలయాల పునర్నిర్మాణం కోసం 26 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇలాంటి ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగానే ఈనాడు దేశంలో అన్ని మతాల ప్రార్థనాలయాలూ 25 లక్షలు ఉండగా, అన్నిరకాల విద్యాలయాలూ 15 లక్షలు మాత్రమే ఉన్నాయి. అంతేకాదు, మన రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పర్యావరణం కోర్సును సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సుగా ఏర్పాటు చేసి, విద్యార్థుల నుండి భారీ ఫీజులు వసూలు చేస్తోంది. దానివల్ల అనేకమంది ఆసక్తిగల విద్యార్థులు కూడా ఆ కోర్సును చదవలేక వెనకడుగేస్తున్నారు. అదే పరిస్థితుల్లో జ్యోతిష్యం, వాస్తు, ముహూర్తాలు, కర్మకాండ వంటి అశాస్త్రీయమైన కోర్సులకు ప్రతి సంవత్సరమూ భారీగా నిధులు కేటాయిస్తోంది. జ్యోతిష్యం వంటి అంశాల శాస్త్రీయతను పరిశోధించడానికి నిధులు కేటాయించమంటే విననట్లు నటిస్తోంది. డార్విన్ పరిణామవాదాన్ని పదోతరగతి వరకు విద్యార్థులకు బోధించకుండా, సిలబస్ నుండి తీసివేసి, ఆధునిక విజ్ఞాన మూల సిద్ధాంతమైన దానిని ఇంజనీర్లు, గణిత, ఆర్థిక శాస్త్రజ్ఞులకు జీవితంలో తెలియకుండా చేస్తోంది.

ఈ క్రమంలో భాగంగానే ప్రతి సంవత్సరమూ పల్స్‌పోలియో కార్యక్రమం ముగింపు సందర్భంగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలోనూ పల్స్‌పోలియో పూజలు నిర్వహించాలని ఆదేశించడం, మెజీషియన్లుగాను, భూకబ్జాదారులుగాను రుజువు కాబడిన మోసగాళ్ళ కాళ్ళకు ప్రభుత్వాధినేతలు మొక్కడం జరుగుతోంది.

ఈ పరిస్థితి మారాలంటే, శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనల్లో మనదేశం అనేక విజయాలు సాధించాలంటే, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలంటే ప్రజలు డాక్టర్ రాజారామన్న ఉద్బోధించినట్లు ప్రస్తుతం అమలులో ఉన్నది "అశాస్త్రీయ విద్య" అని గ్రహించాలి. శాస్త్రీయ విద్యావిధానం కోసం పోరాడాలి. మూఢ నమ్మకాలను పెంచే పాలకుల విధానాలను ఎండగట్టాలి. అప్పుడే రాబోయేతరంలో శాస్త్రీయ అవగాహన పెరుగుతుంది. శాస్త్రీయ పరిశోధనలపై ఆసక్తి ఇనుమడిస్తుంది. ఆ తరం శాస్త్ర, సాంకేతిక రంగాలలో అనేక విజయాలు సాధిస్తుంది. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచదేశాలలో చాటుతుంది. దానినే మనం కోరుకుందాం. దాని కోసం మనం కృషి చేద్దాం.

(రచయిత జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు)



30 వసంతాల ప్రత్యేక సంచిక



ఆసియాకే తలమానికం గుంటూరు మిర్చియార్డు

గుంటూరు సిటీ ప్రతినిధి

ఆసియాలోనే మిన్నగా గుంటూరు మిర్చి యార్డులో సరుకు క్రయవిక్రయాలు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని మిర్చి పంట ఎక్కువుగా పండించే ఎనిమిది జిల్లాల నుండి ప్రతి సంవత్సరమూ సుమారు లక్ష బస్తాల మిర్చి వస్తోంది. ఏడాదిలో సుమారు రెండు వేల కోట్ల రూపాయిల మేర వ్యాపార లావాదేవీలు కొనసాగుతాయి. గుంటూరు, ఖమ్మం, నల్లగొండ, వరంగల్, ప్రకాశం, కృష్ణ, నెల్లూరు, ప్రశ్చిమగోదావరి జిల్లాలు వ్యాపారానికి ఆయువుపట్టుగా ఉన్నాయి. రాష్ట్రంలో 2.50 లక్షల హెక్టారులలో మిర్చి పంట పండిస్తుండగా, ఒక్క గుంటూరు జిల్లాలోనే 70 వేల హెక్టారుల్లో మిర్చి పంట వేస్తున్నారు. యార్డుకొచ్చే మిర్చి సరుకులో 70 శాతం వరకు ఒక్క గుంటూరు జిల్లా నుండే వస్తోంది. ఇక్కడికొచ్చిన సరుకు మన దేశంలోని ఆయా రాష్ట్రాలకే గాక, శ్రీలంక, అమెరికా, బర్మా, పాకిస్తాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. సరుకు కొనుగోలుపై పన్ను నూటికి రూపాయి చొప్పున వసూలు చేస్తూ సంవత్సరానికి రూ 20 కోట్ల రూపాయిల వరకు ఆదాయం రూపంలో మార్కెటింగ్ కమిటీకి ఆర్జిస్తోంది. 2-6-1969లో యార్డును ప్రారంభించారు.అయితే షార్టు సర్క్యూట్ కారణంగా ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న అనంతరం హైపవర్ కమిటీ సిఫారస్సుల మేరకు చిలకలూరిపేట రోడ్డులో 50 ఎకరాల విస్తీర్ణంలో 600 సెమిపర్మినెంట్ షెడ్లతో 2008లో అధునాతనంగా యార్డు రూపుదిద్దుకుంది. యార్డులో వివిధ కార్యకలాపాల కొరకు 107 మంది రెగ్యులర్, మరో 75 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేస్తున్నారు. సరుకుతో వచ్చిపోయే లోడు లారీలతో, రైతులు, కార్మికులు, ఉద్యోగుల కార్యకలాపాలతో సీజన్‌లో యార్డులో రద్దీగా ఉంటుంది. 3-5-2008న షార్టు సర్క్యూట్ వల్ల యార్డులో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 30 కోట్ల రూపాయిల విలువ చేసే 2 లక్షల 51వేల 746 మిర్చి బస్తాల సరుకు బూడిదపాలయ్యింది. ఈ ప్రమాదంలో 2863 మంది రైతులు వీధిన పడ్డారు. ఆ సమయములో యార్డుకు తెచ్చి అమ్మకం జరగక రికార్డు కాని ఒక లక్షా 94 బస్తాల 1800 మంది బాధిత రైతాంగానికి 12 కోట్ల రూపాయిల మేర యార్డు యాజమాన్యం నష్టపరిహారం చెల్లించారు. మిగిలిన బాధిత రైతాంగానికి ఇన్సూరెన్స్ రూపంలో నష్టపరిహారం అందజేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫుడ్అండ్ కమిషనర్ మార్కెటింగ్, కలెక్టర్, డిజి ఫైర్, జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్ నేతృత్వంలో హైపవర్ కమిటీ పత్తిపాడు మండలం కొత్తమల్లాయిపాలెం గ్రామంలో 200 ఎకరాల స్థలాన్ని సేకరించి అన్ని హంగులతో అత్యాధునికి మిర్చి యార్డును నిర్మించాలని చేసిన సిఫారస్సులు స్థల సేకరణలో ఎదురయిన ఇబ్బందుల వల్ల ఆచరణలో విఫలమయ్యింది.గత ప్రమాదాన్ని గుణపాఠంగా తీసుకున్న యార్డు యాజమాన్యం తదుపరి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండే విధంగా పలు జాగ్రత్తల చర్యలు తీసుకున్నారు. 24 గంటల పాటు అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంటుంది. దీంతో పాటు ప్రతి 60 మీటర్లకు ఫైర్ హైడ్రాట్ సిస్టమ్ అమర్చారు. అంతే గాక ఫైర్‌గన్ అందుబాటులో ఉంటుంది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాత బిల్డింగ్‌లో సుమారు రెండు కోట్ల రూపాయిల వ్యయంతో మిర్చి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.. 580 మంది గుర్తింపు పొందిన లైసెన్స్ వర్తక దారులు క్రయవిక్రయాలు జరుపుతుంటారు. 70 లక్షల బస్తాల నిల్వ సామర్థ్యం కలిగిన 82 కోల్డ్ స్టోరేజ్‌లు గుంటూరు నగరంలో నడుస్తున్నాయి. ఇక్కడికొచ్చే బాడిగ, తేజ, వండర్‌హాట్ మిర్చి రకాలు రుచితో పాటు ఘాటుగా ఉంటాయి. అంతే గాక ఆయిల్ తీసి మందుల తయారీలో కూడా వాడుతుంటారు. పన్నుల రూపంలో రైతుల నుండి యార్డుకొచ్చే కోట్లాది రూపాయిల ఆదాయంతో యార్డులో విశ్రాంతి తీసుకోవటానికి గెస్ట్ హౌస్‌ను ఏర్పాటు చేయటమే గాకుండా రోజుకు 300 మంది రైతులకు మధ్యాహ్న ఉచిత భోజన వసతి కూడా యాజమాన్యం కల్పించారు. తూకంలో జరుగుతున్న మోసాలను అరికట్టటానికి ప్రత్యేక వేబ్రిడ్జి ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ తూకపు మిషన్ల సౌకర్యం కల్పించారు. అగ్మార్క్ నెట్.. నిక్..ఇన్, మార్కెట్..ఏపి..నిక్..ఇన్ ను ఓపెన్ చేస్తే గుంటూరు మిర్చి యార్డు సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఎపి నిక్ నెట్ ఓపెన్ చేసి చూస్తే ఏరోజుకారోజు మిర్చి ధరల పట్టికను తెలుసుకోవచ్చునని యార్డు సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ వి.హరినారాయణరావు సూచించారు.



పుల్లరి పోరాట యోధుడు, పల్నాటి బెబ్బులి కన్నెగంటి

30 వసంతాల ప్రత్యేక సంచిక



సిరిసంపదలతో నిలయమై వెలసిల్లిన దేశం భారతదేశం. పరాయి కుక్కల కసాయి పాలనలో వారి కబందహస్తాలతో చిక్కిన భరతమాతను విడిపించేందుకు ఎందరో దేశభక్తులు అహర్నిశలు శ్రమించారు. తరతరాల పరపీడనకు చరమగీతం పాడి చిరకాల మధురస్వప్నం స్వాతంత్ర్యం సాధించుకోవాలని వీరకిశోరాలు కత్తులతో కోలాటాలు చేశారు. తెల్లవాడి తుఫాకీ గుండ్లు పూలచెండ్లులాగా, ఉరికొయ్యలు ఊయ్యాలలాగా వీరకిశోరాలు ఆహ్వానించారు. స్వేచ్ఛావాయువుల కోసం రగిలిన సమరజ్వాలాగ్నికి సమిధలయ్యారు. ఈ కోవకు చెందిన వారిలో పల్నాడు బెబ్బులి కన్నెగంటి హనుమంతు ఒకరు.

బ్రిటిష్ వారికి వణుకు...

పల్నాడులో కన్నెగంటి పేరు వింటేనే బ్రిటిష్ అధికారులకు వెన్నులో వణుకు పుట్టేది. శ్వేతజాతి ప్రభుత్వానికి సింహస్వప్నమై హనుమంతు పుల్లరి ఉద్యమం నడిపి వారి తుపాకీ గుండ్లకు ఆహుతయ్యాడు. స్వాతంత్ర్య పోరాట చరిత్రలో హనుమంతు వీరగాధ ఒక ఉజ్వల ఘట్టంగా రూపొందింది.

కన్నెగంటి జననం...

దుర్గి మండలంలోని మాంచాలపాడు గ్రామంలో వెంకటప్పయ్య, అచ్చమ్మ దంపతులకు 1870లో హనుమంతు జన్మించాడు. పుట్టింది వ్మవసాయ కుటుంబంలో నైనా నాయకత్వ లక్షణం చిన్నప్పటినుండే హనుమంతుకు ఉండేది.మొట్టమొదటిసారిగా 1920లో సహాయ నిరాకరణ పిలుపు ఆయన ఉద్యమంపై నడిచేందుకు దోహదపడింది. నిరాకరణ ఉద్యమానికి పల్నాడులో 91గ్రామలు ఉండేవి. మూడు తాలుకా స్థాయిలో, 1,92,039మంది జనాభా ఉన్నారు. వేలాది ఎకారాలు సారవంతమైన భూములున్న ప్రజలు కూటికి గుడ్డకు అల్లాడుతుండేవారు.పల్నాడులో అప్పటకీ, ఇప్పటకీ వ్యవసాయం వర్షాదారంగానే సాగుతూఉంది.

ప్రజల దుస్థితి...

వర్షాదారంతో ఆదారపడడంతో సకాలంలో వర్షాలువడక కరువుకాటకాలు సంభవించేవి. పొలాలు పండినా, ఎండినా బ్రిటిష్ వారికి శిస్తులు మాత్రం చెల్లించక తప్పేదికాదు. ప్రజలను రాబందుల్లా పీక్కుతినేవారు. ఫారెస్ట్ గార్డుల శృతిమించి పశువులకు రెండు రూపాయలు చొప్పున, పుల్లరి(సెస్సు) చెల్లిస్తేనే గెదెలకు మేతకోసం అడవికి పంపేవారు. బ్రిటిష్ పాలకుల ఆగడాలను అరికట్టేందుకు పుల్లరి చెల్లించవద్దని ప్రజలకు పిలుపునిచ్చాడు. నారుపోశావా... నీరుపెట్టావా... కోతకోశావా... కుప్పనూర్చావా... ఎందుకు కట్టాలిరా పుల్లరి అన్నో హనుమంతుపై బ్రిటీష్ ప్రభుత్వం కక్షకట్టింది. మరోవైపు హనుమంతు ప్రజలను చైతన్యపరుస్తూ అధికారులకు అన్ని సహాయసహకారాలను నిలిపివేయాలని ఆదేశించాడు. బానిససంకెళ్లు ఎన్నినాళ్లు... ఎదురుతిరిగితే పోయేదేముంది... బానిససంకెళ్లు తప్ప అన్ని ప్రజలను ఉద్రేకపరిచేవాడు.

పోలీసుల దాడులు...

పల్నాడులో సమర్ధవంతంగా జరుగుతున్న సహాయనిరాకరణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బ్రిటీష్ ప్రభుత్వం మిలటరీ దాడులు నిర్వహించింది. ఈ సందర్భంలో రామాపురం, జెట్టిపాలెం, జంగమహేశ్వరపురంగ్రామాలలో మొదటిగా దాడులు చేసి, ఇళ్లలో జొరబడి ధన,మాన,ప్రాణాలను యదేచ్ఛగా దోచుకున్నారు. అయినా సరే ప్రజలు భయపడకుండా శిస్తు చెల్లింపు నిరాకరణ ఉద్యమం చేస్తూనే ఉన్నారు. చివరకు ఉద్యమం ఉగ్రరూపం దాల్చటంతో అప్పటి బ్రిటీష్ రూధర్‌ఫర్డ్ కన్నెగంటికి ధనాశచూపించి ఉద్యమం నుంచి వైదొలగమని సలహా ఇచ్చాడు. హనుమంతు లొంగకపోవటంతో బ్రిటీష్‌వారు కోలగుట్ల కరణం సదాశివయ్యను రాయబారిగా హనుమంతు దగ్గరకు పంపారు. ఉద్యమంనుంచి విరమించుకుంటే నిన్ను జమీందారును చేయిస్తా.. నీయిష్టం వచ్చినట్లు ఉండవచ్చు. బ్రిటీష్‌వారికి అనుకూలంగా మసలుకో అని కరణం చెబుతూ ఉంటే హనుమంతు రక్తం ఉడికిపోయింది. ఉద్యమం నా ఊపిరి... ప్రజలే నాసర్వస్వం... ఉద్యమం విరమించుకోని ప్రజలకు ద్రోహం చేయనని కరణంపై హనుమంతు గర్జించాడు.

పోలీసులకు వణుకు పుట్టించిన కన్నెగంటి...

125 కుటుంబాలు ఉన్న మించాలపాడుకు మూడువైపులా కొండలు, ఒకవైపు దట్టమైన అడవి ఉన్నాయి. 1922 ఫిబ్రవరి 22న మహాశివరాత్రి పర్వదినవేడుకలలో ప్రజలు ఆనందోత్సవాలలో ఉండగా తెల్లదొరలు వందమంది మిలటరీ దళంతో మించాలపాడు బయల్దేరింది. కోలగుట్ల కరణం సదాశివయ్య, దుర్గి ఎస్ఐ రాఘవయ్య మిలటరీ దళాలను అనుసరిస్తున్నారు. అదేసమయంలో ఊరికి దక్షిణభాగంలో ఉన్న కొండలోయల వద్దకు పశువులు మంచినీళ్ళకోసం వచ్చాయి. గేదెలను ముట్టడించి ముటుకూరు చేరుస్తుండగా మిలటరీదళాలను హనుమంతు అల్లుడు పసుపులేటి చిన్నయ్య అడ్డుతగిలి పశువులను వదిలిపెట్టమన్నాడు. పోలీసులు తుపాకీ మడిమతో అతనిని తీవ్రంగా కొట్టి హింసించారు. ఆగ్రహించిన పశువుల కాపరులు పోలీసులపై తిరగబడ్డారు. లారీఛార్జిచేసి రైతులను చెదరగొట్టారు. విషయం తెలుసుకున్న హనుమంతు నిరాయుధుడుగా పోలీసులతో పోరు సల్పేందుకు బయల్దేరగా ఆయనతో ప్రజలు అనుసరించారు. ఆరడుగుల ఎత్తు... విశాలమైన ఛాతీ... దట్టమైన కోరమీసం... బలిష్టమైన బాహువులు కలిగి తలపాగా చుట్టి వస్తున్న కన్నెగంటిని చూడగానే పోలీసుల వెన్నులో వణుకు పుట్టింది. అదిగమనించిన కోలగుట్ల కరణం సదాశివయ్య హనుమంతు దగ్గరకు వస్తే ఎవరినీ బ్రతకనివ్వడు కాల్చండి అంటూ హెచ్చరించటంతో పోలీసులు హనుమంతుపై గుళ్ళ వర్షం కురిపించారు. బుల్లెట్ దూసుకుపోవటంతో హనుమంతు కుడిడొక్క చీల్చుకొని రక్తం కాలువలా పారింది. ఈ సంఘటనలో హనుమంతు పాలేరు ఎల్లంపల్లి శేషు అక్కడికక్కడే నేలకొరిగాడు. దాహం... దాహం... అని కలవరిస్తున్న హనుమంతుకు నీళ్ళివ్వకపోగా బ్రిటీష్ వారు కర్కషులై హనుమంతు గొంతునొక్కి తీవ్రంగా గాయపరిచారు. ఆరోజు రాత్రి 7.30 గంటలకు హనుమంతు తుదిశ్వాసవిడిచాడు. మరుసటిరోజు కోలగుట్ల సమీపంలో ఉన్న దంతెవాగువద్ద హనుమంతు భౌతిక కాయాన్ని ఖననం చేశారు. హనుమంతును సమాధిచేసిన దంతెవాగు మించాలపాడు కొండల్లో పుట్టి, కోలగుట్ల పక్కనుండి ఆత్మకూరు చెరువుమీదుగా మాచర్ల చంద్రవంకై ప్రవహిస్తూ ఎత్తిపోతలవద్ద 66 అడుగుల ఎత్తునుండి కిందకు జాలువారుతుంది. నాటినుండి నేటివరకు హనుమంతువాగు ప్రవహిస్తూనే ఉంది. పల్నాటి బెబ్బులి అని చెప్పుకుంటూ తిరగటమేతప్ప ఇంతవరకు కన్నెగంటి సమాధిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దకపోవటం సిగ్గుచేటని మించాలపాడు ప్రజలు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-ప్రజాశక్తి-దుర్గి

నాటి భావపురే.. నేటి బాపట్ల

ప్రజాశక్తి- బాపట్ల

చోళరాజుల కాలంలో 1406 ఏళ్ల క్రితం శ్రీభావన్నారాయణస్వామి దేవస్ధానం నిర్మాణంతో భావపురిగా ఏర్పడిన పట్టణం అనంతరం బాపట్లగా మారింది. గుంటూరు నగరానికి 50కిలోమీటర్ల దూరంలో జి.బి.సి. రోడ్డులో సుక్షేత్రమైన పంటపొలాల నడుమ ఉన్న ఈపట్టణం అనేక చారిత్రక ఘట్టాలకు సజీవ సాక్ష్యంగా నిలిచింది.

పురాణ కథనం

14 శతాబ్దాల క్రితం ఈప్రాంతమంతా దట్టమైన అరణ్యాలతో ఉండేది. అనేక కుటుంబాలు కట్టెలు కొట్టుకుంటూ జీవితాన్ని సాగించేవి. ఈప్రాంతానికి దగ్గర్లోని కొండపాటూరు గ్రామం నుంచి అలా కట్టెలు కొట్టుకోవడానికి వచ్చిన బావమరుదుల్లో బావ ఇక్కడ ఉన్న క్షీర వృక్షంపై గొడ్డలితో కొట్టగా అందులో నుంచి రక్తం కారిందని చెబుతారు. అదిచూసి అతను మూర్ఛపోగా అతన్ని వెదుక్కుంటూ వచ్చిన బావ మరిది ఈఅడవిలో తన బావ కనపడక పోడంతో గట్టిగా బావా! అని పిలిచాడనీ అంతలో ఆచెట్టునుండి 'ఓ'అనే ప్రత్యుత్తరం వినిపించిందని, ఆశబ్దం ఆధారంగా అక్కడికొచ్చిన బావమరిది మూర్ఛపోయిన బావను లేపుతూ బావా అని పిలవగా మరలా ఆచెట్టునుండి 'ఓ'అను ప్రత్యుత్తరం ద్వారా భావనారాయణుడు ఇక్కడ అవతరించాడని చెబుతారు. ఆతరువాత కొంతకాలానికి చోళరాజైన క్రిమికంఠచోళడు దిగ్విజయయాత్ర చేస్తూ యాముదాలపల్లి గ్రామంలోతన సైన్యంతోవిశ్రమి ంచినపుడు ఆరాజుగారి ఏనుగులు క్షీర వృక్షాన్ని తొండముతో విరిచి తినడానికి ప్రయత్నించాయని, వాటి ఆర్తనాదాలను విని అక్కడికొచ్చిన రాజు ఆదృశ్యాన్నిచూసి ఆశ్చర్యపోయి, ఆచెట్టుదగ్గరకుచేరి, ఓవృక్షరాజమా! నీస్వరూపమేదో ఎరిగేశక్తి నాకులే దు, నానేరమును మన్నించి ఈ నా ఏనుగులను విడిచిపెట్టుము, నాశక్తికొలది నీకు సేవ చేస్తానని వేడుకొన్నారు. స్వామి ఇద్దరు బ్రాహ్మణులతో అరుదెంచి ఓక్రిమికంఠ ! ఈస్థలంలో ఓఆలయాన్ని నిర్మించి అందులో నన్ను ప్రతిష్ఠింప జేయుము. అంతే కాక నాపేరుతో ఇక్కడ పట్టణాన్ని నిర్మించుము అని ఆదేశించడంతో చోళరాజు అక్కడే స్ధిర నివాస మేర్పరుచుకుని ఆలయాన్ని నిర్మించాడని ఇక్కడ శాసనాలు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ ఆలయని ర్మాణం జరుగుతున్న సమయంలో కొండపాటూరు గ్రామంలో ఒక జొన్న పాతరయందు అమ్మవారి విగ్రహం కనిపించి గ్రామస్థులకు తన పేరు రాజ్యలక్ష్మి అని, కొండపాటూరు తన పుట్టినిల్లని, తాను భావనారాయణస్వామి వారి దేవేరిననీ, అంతే కాకుండా పుట్టింటి వారే ప్రతి సంవత్సరం తనకు మంగళ ద్రవ్యాలను సమర్పించాలని కోరడంతో గ్రామస్తులు ఈవిషయాన్ని చోళరాజుకు చెప్పగా ఆయన క్షమత్ సుదరవల్లీ రాజ్యలక్ష్మి అమ్మవారి విగ్రహాలను తెప్పించి, స్వామివారికి వాయవ్య భాగాన ప్రతిష్ఠించినట్లు శాసనాలు చెబుతున్నాయి. క్రీ.శ. 594లో ప్రేమావాతనామ సంవత్సరాన సంక్రమణ యుక్త ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి ఆదివారం నాడు శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీభావన్నారాయణస్వామివారిని ప్రతిష్ఠించి వారికి గజపారాకార స్తంభాలతో ఆలయాన్ని నిర్మించినట్లు ఆధారాలున్నాయి. భావనారాయణస్వామి వారు స్వయంగా వెలసిన వూరు కావడంతో ఈ ఊరికి 'భావపురి' అని పేరు వచ్చింది. కాల క్రమేణా అవి బావపట్లగా చివరకు 'బాపట్ల'గా మారింది. ఆలయనిర్మాణ సమయంలో జరిగిన తవ్వకాలలో బయట పడిన అతి పెద్ద జ్వాలా నరసింహస్వామివారి విగ్రహాన్ని అక్కడనుంచి కదిలించడం సాధ్యంకాక అక్కడే తూర్పు దిక్కున ప్రతిష్ఠించినపుడు శ్రీవారి దృష్టి కొన్ని యోజనాల దూరానగల కారంచేడుపై పడి ప్రతి ఏడాది పంటల సమయంలో ఊరు దగ్ధమయ్యేది. ఆదోష నివారణకు శ్రీకాంతకేశ్వరస్వామి శ్రీజ్వాలా నరసింహస్వామి వారికి అభిముఖంగా ప్రతిష్ఠించారు. ఆనాటి నుండి ఆదోష నివారణ తొలగిందని ప్రచారంలో ఉంది. ఆలయంలో ఈ శాసనభాగంలో ప్రతిష్ఠించిన 'శ్రీరంగనాధుని' విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అంతే కాకుండా ఆలయ ప్రాంగణంలో శ్రీవారికి ఎదురుగా రెండు ధ్వజస్తంభాలను ప్రతిష్ఠించారు. ఇక్కడ తవ్వకాలలో బయటపడిన అనేక బౌద్ధ విగ్రహాలను హైదరాబాదు ఎ.పి. రాష్ట్ర మ్యూజియంలో ప్రదర్శనార్థం ఉంచారు. ప్రతి ఏడాది వైశాఖ శుద్ధ పౌర్ణమినాడు జరిగే ఉత్సవంలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వేలాదిమంది పాల్గొంటారు.

జీవితంలో స్థిరపడటానికి సిఏ ఒక సదావకాశం

ఇంటర్మీడియట్ చేరబోయే విద్యార్థులు జీవితంలో మార్చుకోని నిర్ణయం చేసుకోవాల్సిన అవసరం ఉందని అందులో ముఖ్యంగా సిఎవైపు తమ లక్ష్యాన్ని రిగురిపెట్టినట్లు అయితే అతి తక్కువ వయస్సులోనే సమాజంలో మంచి హోదాతోపాటు జీవితంలో స్థిరపడే అవకాశం ఉంటుందని మాష్టర్‌మైండ్స్ డైరెక్టర్ మోహన్ అన్నారు. మిగిలిన కోర్సులతోపాటు పోల్చినట్లయితే సిఎ ఎప్పటికీ చెక్కుచెదరని ఉపాధి అవకాశాలు కల్పించటంలో తిరుగులేని విద్య అన్నారు. మిగిలిన చదువులతో పోల్చినపుడు అతి తక్కువ ఖర్చుతో సిఎను పూర్తిచేయవచ్చునని ఇంటర్‌లో ఎంఇసి, సిఇసి, ఎంపిసి పూర్తిచేసిన వారు ఎవరైనా సిపిటి, సిఎ ఎంట్రన్స్ టెస్ట్ రాయవచ్చునని దాని తర్వాత ఐపిసి 10 నెలల్లో ఉంటుందని సిఎ రెండున్నర సంవత్సరాలు ఉంటుందన్నారు. మంచి ప్రతిభ ఉన్నవారు సిఎలోకి రావటం జరుగుతుందనీ, సిలబస్‌లో కూడా పెద్దఎత్తున మార్పులు వచ్చాయని సిఎ చదవటం సులభతరమైనదన్నారు. రాష్ట్ర చరిత్రలోనే సిఎకి, ఎంఇసి గ్రూపుకు ఒక గుర్తింపు తెచ్చిన సంస్థగా మాస్టర్‌మైండ్ నిలిచిపోయిందని అన్నారు. దేశంలో ఐదుసార్లు సిపిటి ఎగ్జామ్స్‌లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకులు తమ మాస్టర్ మైండ్ ఉందని, ఎంఇసి ఫలితాల్లో స్టేట్‌ఫస్ట్ నుండి ఏడు ర్యాంక్స్ తమ విద్యార్థులు సాధించగలగారన్నారు. అత్యంత నైపుణ్యం



అనుభవం ఉన్న అధ్యాపక బృందం తమకు ఉందన్నారు. మెరుగైన వసతులతో హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. వందకు పైగా కాలేజీలలో నేడు ఎంఇసి గ్రూపును ప్రారంభించడం తాము గర్వకారణంగా భావిస్తున్నామని ఈ మార్పులకు కారణంగా మాస్టర్ మైండ్స్ తెలిపారు.

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర

30 వసంతాల ప్రత్యేక సంచిక

1940 నుంచి 1960 తర్వాత ఉమ్మడి కమ్యునిస్టు పార్టీ చీలిక దాకా తెనాలి అసెంబ్లీ నియోజక వర్గంలోనూ, తాలూకాలోనూ కమ్యునిస్టు, కాంగ్రెస్ పార్టీలు నువ్వానేనా అన్నరీతిలో ఉండేవి. స్వాతంత్ర్య పూర్వమే ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెనాలి అసెంబ్లీ (తెనాలి-రేపల్లె ప్రాంతం కలిసి ఉండేది) ఏకైక కమ్యూనిసంట శాసన సభ్యుడుగా పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విజయం సాధించారు. 1952లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు రావి అమ్మయ్య కమ్యూనిస్టు పార్టీ తరుపునే పోటీ చేసి గట్టిపోటీనిచ్చారు. తెనాలి మున్సిపాల్టీలో బలమైన ప్రతిపక్షంగా ఉండేది. 62లో కమ్యూనిస్టు పార్టీ చీలికతో పార్టీ అనేక అటుపోట్లను ఎదుర్కొంది. గుంటూరు జిల్లాలో మొదటిగా ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ శాఖలలో తెనాలి ఒకటి. 1934లో తెనాలిలో పోలేపెద్ది నరసింహమూర్తి నాయకత్వాన శాఖ ఏర్పాటు చేశారు. 1933-34లో బెనారస్ విశ్వవిద్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు, పులవపుల శివయ్యలు చదువుకొని కమ్యూనిస్టు విధానాల పట్ల ఆకర్షితులై తెనాలి వచ్చి పార్టీకి పునాదులు వేశారు. మొదటి శాఖలో తుమ్మల వెంకట్రామయ్య, కొత్త సత్యనారాయణ, ముత్తెలి మాధవాచార్య ఉండగా సంవత్సరం తరువాత పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పోలెపెద్ది కృష్ణమూర్తి, కాకుమాను నారాయణ వంటి వారు దీనిలో చేరారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేదం ఉండడంతో 1942 దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించేవారు. తెనాలి ప్రాంతంలో అప్పటికే మాకినేని బసవపున్నయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో పనిచేసే వారు. బహిరంగంగా కమ్యూనిస్టులుగా బయటకు వచ్చిన వారు కొందరైతే, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగాను, రాష్ట్ర కమిటీ సభ్యుడిగాను పనిచేసిన రావి అమ్మయ్య లాంటి వారు బసవపున్నయ్య సహకారంతో కమ్యూనిస్టులుగా మారి పట్టణంలో విశేష కృషి చేశారు. తెనాలి ప్రాంతంలో పార్టీ నిర్మించిన వారిలో మాకినేని బసవపున్నయ్య, మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, కొరటాల సత్యనారాయణ, పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మ, చుక్కపల్లి నర్సయ్య, తుమ్మల వెంకట్రామయ్య, మొత్తెలి మాధవాచార్య, కాబోతు రామస్వామి, కోగంటి. కోటయ్య, కొత్త వెంకటరత్నం, గొరికపూడి జోసఫ్, పి.రంగారావు, కొసరాజు సీతారామయ్య ఎంవి.సుబ్బారావు, రావి అమ్మయ్య, కొండపనేని రామారావు, కొండపనేని రంగారావు, జంపాల పాణి, నిమ్మగడ్డ రత్తయ్య, కోటిపల్లి భాస్కరం, కంచర్ల కోటయ్య, ఊరబండి ఆచారి, కోట వెంకటరత్నం, నాగళ్ళ బాపయ్య, తుమ్మల వెంకటసుబ్బయ్య, పందిపాటి ఆశీర్వాదం ఉన్నారు. పలువురు మహానాయకులు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. తెలంగాణా సాయుధ పోరాటంలో హైదరాబాద్‌లో కొరియర్‌గా పనిచేసిన పరుచూరి నాగేశ్వరరావు తర్వాత తెనాలి పార్టీ నిర్మాణంలో భాగస్వామై సిపిఎం ఆవిర్భవించిన తర్వాత తాలూకా పార్టీకి నాయకత్వం వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం ఉద్యమం తెనాలిలో సాగింది. కమ్యూనిస్టులు తెనాలి ప్రాంతంలో దేశభక్తి పాటలతో పాటు, కళా సాహిత్య రంగాల్లో గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల్లో ముందుభాగాన ఉండి నడిపించారు. బాల్య వివాహ వ్యవస్థను వ్యతిరేకించి స్త్రీలకు చదువుకునేందుకు సమానహక్కులు కావాలని ఆ కాలంలో పోరాటాలు నిర్వహించారు. నిర్బంధాలను తట్టుకుని 'మా భూమి' నాటకాన్ని ప్రదర్శించారు. బుర్ర కథ దళాలు, ఇతర కళలను ప్రోత్సహించారు. మా భూమిలో నటించిన జమున సినీ రంగంలో రాణించారు. మోటూరి ఉదయం నాయకత్వాన బుర్రకథ దళంలో తెనాలికి చెందిన మహిళలు సభ్యులుగా ఉండేవారు. అదే విధంగా ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునేవి. తెలంగాణా సాయుధ పోరాటం రోజుల్లో తెనాలి ప్రాంతంలో తీవ్ర నిర్బంధకాండ సాగింది. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మని గుంటూరులో, కంచర్లపాలెం గ్రామానికి చెందిన చెక్కపల్లి నర్సయ్యని పట్టుకెళ్ళి కొండపల్లి కొండల మీద చంపినట్లు పెద్దలు చెబుతారు. కమ్యూనిస్టుల స్థావరంగా భావించిన పెద్దలు చెబుతారు. కమ్యూనిస్టుల స్థావరంగా భావించిన పోలీసులు పాలపర్రు గ్రామానికి చెందిన యువకుడు బొందలపాటి అమ్మయ్యను తీసుకొచ్చి సుల్తానాబాద్ వద్ద కాల్చి చంపారు. రావి అమ్మయ్య వంటి వారు రహస్యంగా ఉంటారని పోలీసులు భావించి భయపడేట్లు చేయడానికి వీలుగా తన పేరు కల్గిన వ్యక్తిని కాల్చి చంపినట్లు రావి అమ్మయ్య తన అనుభవాలలో రాసుకున్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెనాలి నియోజక వర్గం రేపల్లె కలిసి ఉండేది. 1952లో కాంగ్రెస్ పై కృషికార్ లోక్‌దళ్ పార్టీ పోటీచేయగా 1955, 1962లో కమ్యూనిస్టు పార్టీ తరపున రావి అమ్మయ్య పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్ధి ఆలపాటి వెంకట్రామయ్యకు గట్టి పోటీనిచ్చారు. 1967లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన సిహెచ్.శివరామచౌదరికి మద్ధతు వచ్చింది. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుగా పేరు ప్రకటించింది. తెనాలలోనే 1964లో పార్టీ ప్లీనం సమావేశాలు తెనాలి చెంచుపేటలోని ఒక రైస్‌మిల్లు ఆవరణలో జరిగాయి. ఈ సమావేశంలో ముజఫర్ అహ్మద్, సూర్జిత్, జ్యోతిబసు, ఎకె.గోపాలన్, సుందరయ్య, బసవపున్నయ్య, ప్రమోద్‌దాస్‌గుప్తా వంటి మహాయోధులంతా పాల్గొన్నారు. చివరి రోజున మార్కెట్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ప్లీనం సమావేశాల అనంతరం సుందరయ్య, పరుచూరి నాగేశ్వరరావును వెంటబెట్టుకుని సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ చీలిక, ఉగ్రవాదుల ప్రభావం నుంచి పరుచూరి నాగేశ్వరరావు, గుదిబండి శివబసివిరెడ్డి, తుమ్మల వెంకటసుబ్బయ్య పందిపాటి ఆశీర్వాదం, కోట వెంకటరత్నం, గుదిబండి నాగిరెడ్డి, పఠాన్ మస్తాన్‌ఖాన్, రాచాబత్తుని నాగేశ్వరరావు వంటి వారు పార్టీని నిలబెట్టుకునేందుకు కృషి చేశారు. ఉమ్మడి పార్టీగా ఉండగా రేవేంద్రపాడులో రాష్ట్ర మహాసభలు, 1954లో చిలువూరులో మహిళా సంఘం రాష్ట్ర మహాసభ జరిగింది. 1970 తరువాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు రెండుసార్లు తెనాలిలోనే జరిగాయి. 1970లో లంక భూములు పాటల పోరాటం ద్వారా ఆపింది. పరుచూరి నాగేశ్వరరావు దీర్ఘకాలం డివిజన్ బాధ్యతలు చూశారు. 1984, 86, 96,98 తాలూకాలో జరిగిన కూలి పోరాటాలలో నాయకత్వం వహించి విజయం సాధించారు. అనేక గ్రామాల్లో సంబంధాలు కొనసాగిస్తూ ఉద్యోగ, కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. చైతన్యవంతులైన తెనాలి ప్రాంత ప్రజలు వామపక్ష ఉద్యమాలకు ఎప్పుడూ బాసటగా వున్నారు.

ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తూ
30 వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి శుభాకాంక్షలు

శ్రీనివాస వైన్స్ ఎన్.హెచ్.5, బైపాస్‌రోడ్డు
పాతటోల్‌గేటు వద్ద తాడేపల్లి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
భాసిల్లుతూ.. ప్రజాశక్తి 30వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు

శింగంశెట్టి వెంకటేశ్వరరావు
ఉండవల్లి సెంటర్ - తాడేపల్లి



ప్రజాశక్తి 30వ వార్షికోత్సవాలు
జయప్రదం చేయాలని కోరుకుంటూ

అభినందనలతో,,

దొంతా వి.వి. నాగలక్ష్మి
రేషన్ డీలరు , పోలకంపాడు, తాడేపల్లి
తాడేపల్లి మండల చౌక డీలర్లు - అసోసియేషన్ సెక్రటరీ

డి. మల్లేశ్వరి
రేషన్‌డిపో డీలరు
తాడేపల్లి -

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి 30వ వార్షికోత్సవాలు సందర్భముగా అభినందనలు

1. కార్బన్ ఫిల్టర్ , యువి & ఆర్.ఒ సిస్టమ్ ద్వారా స్వచ్ఛమైన మంచినీరు
2. ప్యూర్ డ్రాప్స్ త్రాగండి ఆరోగ్యంగా వుండండి
3. తక్కువ రేటుకే డోర్ డెలివరీ

ప్రొప్రయిటర్ :
వి. మాల్యాద్రి రెడ్డి

ప్యూర్ డ్రాప్స్
పాతూరు గ్రామము - తాడేపల్లి మండలం

శుభాకాంక్షలతో..

ప్రతి అక్షరం ప్రజల
పక్షం వహిస్తూ...
పురోగమిస్తున్న ప్రజాశక్తికి
30వ వార్షికోత్సవ అభినందనలు

ప్రేమ్‌కుమార్
కాంట్రాక్టరు, తాడేపల్లి మున్సిపాల్టీ
తాడేపల్లి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి 30వ వార్షికోత్సవాలు
సందర్భముగా మా
అభినందనలు

కె.కె.డి.వి ప్రసాదరావు

వుయ్యూరు పూర్ణారెడ్డి

పి.డబ్ల్యు.డి వర్క్‌షాప్స్ డివిజన్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ
సీతానగరం - తాడేపల్లి

ప్రెసిడెంటు : కె.కె.డి.వి ప్రసాదరావు
సెక్రెటరీ : వుయ్యూరు పూర్ణారెడ్డి
మరియు పాలకవర్గం

30 కోటివేల్పుల అండ కోటప్పకొండ

వసంతాల ప్రత్యేక సంచిక

మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటి వేల్పుల అండ కోటప్పకొండకు రాష్ట్రం నలుమూలల నుండి హరోం హరా.. హర హరా.. అంటూ భక్త జనసందోహం తరలివస్తుంటారు. వెయ్యేళ్ల చరిత్ర గలిగిన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని కలియుగ దైవంగా యాత్రికులు కొనియాడుతున్నారు. అంబరాన్ని తాకే ప్రభల సంబరం ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. లక్షలు వెచ్చించి ప్రభలను అలంకరిస్తున్నారు. సాంస్కృతిక కళలు, విద్యుత్ కాంతులు, ప్రకృతి అందాలతో ఈ ప్రాంతమంతా స్వర్గాన్ని తలపిస్తున్నట్లు ఉంటుంది. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ శైవక్షేత్రంగా కోటప్పకొండ భాసిల్లుతుంది. నరసరావుపేట పట్టణానికి 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవాలయానికి దాదాపు వెయ్యేళ్ల చరిత్ర ఉంది. ప్రతిఏటా నేత్రపర్వంగా జరిగే తిరుణాళ్ల రాష్ట్రం నలుమూలల నుండి యాత్రికులు తరలివస్తున్నారు.

అంబరాన్ని అంటుతున్న ప్రభలు

కోటప్పకొండ తిరునాళ్ల అంటే అంబరాన్ని అంటుతున్న ప్రభలను చూడటానికి ప్రత్యేక ఆకర్షణ కలుగుతుంది. ప్రతి ఏడాది మహాశివరాత్రి నాడు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల వైభవంగా జరుగుతుంది. పల్నాడు ప్రాంత గ్రామీణ ప్రజలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరితంగా జరుపుకునే ప్రభల పండుగ ఇదే. దీన్ని ప్రభల పండుగ అని కూడా పిలుస్తారు. గ్రామీణ ప్రజలు పోటీతత్వంతో తమ భక్తిని ప్రదర్శించటానికి ప్రభల ఎత్తును ఎంచుకుంటారు. లక్షలు వెచ్చించి నెల రోజుల ముందు నుండే ప్రభల నిర్మాణాలు చేపడతారు. గ్రామపంచాయితీల గౌరవ ప్రతిష్ఠలకు ప్రతీకగా ప్రభల ఎత్తు ఆధారపడి ఉందంటూ గొప్పలు చెప్పుకుంటారు. అందు కోసమని ఎంత కష్టానికైనా సంసిద్ధులౌతారు. ఎడ్లబండిపై 60 అడుగుల ఎత్తులో ప్రభలను నిర్మించి కోటప్పకొండకు తరలిస్తారు. ఈ సంవత్సరం ప్రమాద సూచకలు జరగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ 50 అడుగులకు మించరాదని నియంత్రించటం జరిగింది. దీనివల్ల చిలకలూరిపేట నుండి వచ్చే గ్రామాల వారికి కొంత అసంతృప్తి కలిగింది. విజయవాడ, శ్రీశైలం, హైటెన్షన్ ఎలక్ట్రికల్ లైన్ వల్ల ప్రభల నియంత్రించవలసి వచ్చింది. ఈ ఎలక్ట్రికల్ లైను ప్రభల ఎత్తుకు అడ్డంగా



అభినందనలతో...

ఇందూరి నరసింహారావు

జడ్‌పిటిసి ముప్పాళ్ళ

63వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారీ ప్రజానీకానికి 63వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అభినందనలతో...

మొండితోక రామారావు

మండల కాంగ్రెస్ ఎస్.సి. సెల్ అధ్యక్షుడు

కొనకంచివారిపాలెం,

రొంపిచర్ల (మం), గుంటూరుజిల్లా

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ సందర్భంగా అభినందనలు

B.S.R. charities & Services society

Thrill Purified Drinking Water

సురక్షిత మంచినీటి పధకము

Advanced R.O. & U.V.technlogy

వి.ఆర్. మోడరన్ రైస్ మిల్ ప్రక్కన,

మున్సిపల్ పంపింగ్ స్కీమ్ దగ్గర, తాడేపల్లి

బండి గోపిచంద్రారెడ్డి

9963889599

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....

బిసి బాలుర వసతి గృహం

ఎ.శివనాగేశ్వరరావు

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

పెనుమాక (పో), తాడేపల్లి మండలం.

---

30 వసంతాలు పూర్తి చేసుకున్న ప్రజల వాణి ప్రజాశక్తికి శుభాకాంక్షలు మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

అమ్మ ఒడి లాంటి బడి

శ్రీ నారాయణా పబ్లిక్ స్కూల్

(ఇంగ్లీషు మీడియం)

శావల్యాపురం- గుంటూరుజిల్లా

మండల స్థాయిలో ఇంగ్లీషు మీడియం విద్యాబోధనలో అగ్రగామి విద్యాసంస్థ

ప్రిన్సిపాల్

కుమారి కె.కె.శోభన

ఫోన్: 08646259100

కరస్పాండెంట్

శ్రీపతి శ్రీనివాసరావు అడ్వకేట్

సెల్: 9440321036, 9490227637

శుభాకాంక్షలు

మిత్రులకు, అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...

డా॥బి.చంద్రశేఖర్

మెడికల్ ఆఫీసర్

ఎం.పి.హెచ్.సి. ప్రత్తిపాడు

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం & సిబ్బంది,

ప్రత్తిపాడు

మారింది. ప్రభల ఎత్తు 50 అడుగులు మించితే ఈ లైన్‌కు విద్యుత్‌ను నిలుపుదల చేయవలసి వస్తుంది. దానివల్ల మూడు రాష్ట్రాలకు విద్యుత్ నిలిచిపోతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక్క రోజు తిరునాళ్ల కోసం మూడు రాష్ట్రాల ప్రజలకు విద్యుత్‌ను ఆపటం సమంజం కాదనే ఉద్దేశంతో జిల్లా అధికారులు ప్రభల ఎత్తును నియంత్రిస్తూ ఆదేశించారు.

స్థలపురాణం

స్వామి బ్రహ్మచారి అయిన దక్షిణ మూర్తి స్వరూప త్రికోటేశ్వర రూపంలో క్షేత్రంపై వెలయటం వల్ల ఇక్కడ కళ్యాణోత్సవం జరగదు. ధ్వజం కూడా లేదు. కాలక్రమంలో యల్లమంద నివాసి సాలంకయ్య రుద్ర శిఖరం మీద ఉన్న శివలింగానికి తొలిపూజలు చేసినట్లు తెలుస్తుంది. ఒకనాడు జంగం దేవర ప్రత్యక్షమై పోలంకయ్య ఇంటికి వెళ్లి కొన్నాళ్లు అక్కడే ఉండి హఠాత్తుగా అదృశ్యంకావటంతో పోలంకయ్య అన్నపానాదులు మాని దిగులు చెందాడు. కోటప్పకొండకు దక్షిణంగా ఉన్న కొండకావూరులో ఆనందవల్లి అనే గొల్లభావ జన్మించిన నాటి నుండి ఆ ఇంటిలో శిరులు పండాయి. ఆమె పరమ శివభక్తురాలై విభూధి, రుద్రాక్షలు ధరించి శివస్తోత్రం జపిస్తూ కొండమీద స్వామిని పూజించింది. ఒక మహాశివరాత్రి నాడు ఓగేరు నదిలో స్నానం చేసి రుద్ర శిఖరంలోని బిల్వాణంలో దక్షిణమూర్తి రూపంలో ఉన్న కోటేశ్వరున్ని గొల్లభామ పూజించి తపం ఆచరించింది. అంతట జంగమయ్య ప్రత్యక్షమయ్యాడు. అప్పటి నుండి ఆమె నిత్య పూజలు చేయటం ప్రారంభించింది. ఈ రుత్తాంశం పోలంకయ్యకు తెలిసి అక్కడికి వెళ్లగా జంగమయ్య మౌనం వహించాడు. ఎండాకాలం కూడా ఆనందవల్లి పూజలు ఆపకుండా పాప వినాశనదొన వద్దకు వెళ్లి తీర్థం రుద్ర శిఖరానికి తెచ్చి సంగమయ్యకు అభిషేకాధిపూజలు చేసింది. ఒకనాడు తీర్థం తెచ్చిపెట్టి మారేడు దళాలు కోసం పోగా కాకి వచ్చి ఆ తీర్థాన్ని నేలపాలు చేసింది. కోపగించిన గొల్లభామ శపించిన కారణంగా కొండ ప్రాంతంలో నేటికి కాకుల సంచారం లేకుండా పోయిందని విశ్వాసం. గొల్లభామను పరీక్షించేందుకు ఆ జంగమయ్య ఎన్నో విధాల కష్టాలు పెట్టినప్పటికి పూజలు మాననందున నీ ఇంటికి వస్తాను... అక్కడే వ్రతం ఆచరించమని ఆమె వెనుకే జంగమయ్య బయలుదేరాడు. ఎలాంటి పరిస్థితుల్లోను వెనుదిరిగి చూడవద్దని చెప్పగా అలాగేనంటూ ఆమె నడవసాగింది. ప్రళయ ధ్వనులకు తాళలేక బ్రహ్మశిఖరం వద్ద ఆమె నిబ్బరం కోల్పోయి వెనుదిరిగి చూడటంతో జంగమయ్య, ఆమె శిలలుగా మారారు. ఆ ప్రదేశంలో కోటేశ్వర ఆలయం గొల్లభామ గుడిని పోలంకయ్య నిర్మించాడు. త్రికోటేశ్వర స్వామి దేవాలయానికి కొంచెం దిగువున గొల్లభామ గుడి ఉంది. భక్తకోటి జనం ముందుగా గొల్లభామను దర్శించి ఆ తరువాతనే త్రికోటేశ్వర స్వామిని పూజిస్తుంటారు. శ్రావణ మాసంలో రుద్ర శిఖరంపైన, కార్తీకమాసంలో విషువు శిఖరంపైన మహాలింగార్చన చేసి ఉపవాస జాగారాలతో ప్రభలు కట్టి వేడుక జరిపి అన్నదానం చేసే వారికి మోక్షం సిద్ధిస్తుందని స్థలపురాణం చెప్తుంది.



మాఘమాసం అంతా భక్తులు పశువులతో గిరి ప్రదర్శనలు చేస్తుంటారు. కొండపైన రుద్ర శిఖరం(పెద్దబోడు) మీద చిన్న గుడి, లింగం, దానికి ఎదురుగా శిథిలమైన ధ్వజం ఉన్నాయి. దీనిని పాత కోటప్ప గుడి అంటారు. మొదట కోటేశ్వరుడు ఉన్న స్థలం ఇదే. అక్కడ నుండే గొల్లభామ వెంట స్వామి దిగి వచ్చాడు. బ్రహ్మశిఖరంపై నూతన కోటేశ్వరుని గుడి ఉంది. భక్తులు ప్రస్తుతం పూజించే స్థలం ఇదే. 11వ శతాబ్ది నాటికే ఇక్కడ ఆలయ నిర్మాణం జరిగినట్లు పురాణ శాసనాల ఆధారంగా తెలుస్తుంది. చోళరాజులకు పూర్వం నుండి ఈ క్షేత్రం ప్రసిద్ధికెక్కడంతో వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందని శిలాఫలాకాల ద్వారా తెలుస్తుంది. గుడికి దక్షిణంగా గణనాధుని గుడి, పశ్చిమాన సాలంకేశ్వరుని గుడి, ఉత్తరాన అరుగు మీద సంతాన కోటేశ్వర లింగాలు ఉన్నాయి. కోటేశ్వరుని గుడికి ఎడమ పక్కన దొన వద్ద మార్కండేయ లింగం, తూర్పున నందీశ్వరుడు, నందికి తూర్పున దిగువమెట్ల వద్ద రామలింగేశ్వరుడు అక్కడికి దక్షిణాన గొల్లభామ గుడి ఉన్నాయి. కోటేశ్వరునికి దక్షిణాన త్రిమూర్తుల ఆకారంగా ఉన్న మూడు లింగాలు కలిసి మహాలింగం అయ్యింది. విష్ణుశిఖరం సమీపంలో పాప వినాశన స్వామి గుడి ఉంది. ఇక్కడి బొచ్చు కోటేశ్వరని మొక్కుబడులకు భక్తులు తలనీలాలు సమర్పిస్తుంటారు. కొండ కింద ప్రసన్న కోటేశ్వరుడు, నీలంరేశ్వర స్వామి దేవాలయాలు ఉన్నాయి. గాలిగోపురం, పక్కన విఘ్నేశ్వర ఆలయం ఉంది.

స్వామిచరిత్ర

సర్వచరా చరసృష్టికి లయకారుడైన పరమేశ్వరుడు దక్షయజ్ఞం విధ్వంసం తరువాత శాంతించి దక్షణామూర్తి స్వరూపంలో కొండపై అవతరించాడని నమ్మకం. స్వామి 12 సంవత్సరాలు వటువుగా మారి బ్రహ్మచర్యానికి పూనుకొని కైలాసంలో సమాధి నిష్టుడై ఉన్న తరుణంలో బ్రహ్మాదులు దక్షణామూర్తిని బ్రహ్మోదేశం చేయవద్దని కోరారు. దేవగణం కోరిక మేరకు శివుడు సమ్మతించి త్రికూటాద్రికి వచ్చి బ్రహ్మోపదేశం చేయటం జరిగింది. మూడు కొండలు కలిగిన త్రికూట పర్వతాన్ని త్రికోటేశ్వరుడుగా పిలవటం వాడుకలోకి వచ్చింది.

పర్యాటక కేంద్రంగా...

రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి తరలివస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేస్తారు. నూతనంగా అభిషేక మండపం, పొంగళి షెడ్, డార్మిటరీ హాల్, మండపం చుట్టూ గ్రానైట్ వంటి పనులు చేపట్టి పూర్తిచేశారు. పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు పొందిన కోటప్పకొండ భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఇక్కడ ఉన్న వనశాల, పక్షుల ఎగ్జిబిషన్, కాళింగ మర్ధనం, రైల్ రేస్, బోట్ షికార్ వంటి వాటిని పర్యాటకుల కోసం సుందరంగా తీర్చిదిద్దారు. దైవ దర్శనం తరువాత మానిసిక ఉల్లాసం కోసం ఈ పార్కులకు భక్తులు వెళుతున్నారు. రూ.5 లక్షల వ్యయంతో దేవాలయానికి ప్రత్యేక ఆకర్షినులైన 40 అడుగుల త్రిముఖ లింగాకార విగ్రహం, కాళీయమర్ధనం, వినాయక విగ్రహం, నాగేంద్రస్వామి పుట్ట, వంటి విగ్రహాలకు రంగులు వేశారు.

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055865

ప్రజాశక్తి 30 వసంతాల ప్రత్యేక సంచిక

యు.వి.కృష్ణయ్య

ప్రపంచీకరణ - ఫార్మారంగం

ప్రపంచీకరణ అంటే అన్ని దేశాలూ ఎటువంటి అడ్డంకులూ, కట్టడులూ లేకుండా ఒక దేశం మీద ఇంకో దేశం ఆర్థికంగా ఆధారపడటానికి దోహదం చేస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక గ్రామంగా చేయాలన్న ఆలోచనతో ప్రారంభించబడింది. కానీ ఈ నేపథ్యంలో ధనిక దేశాలు, వృద్ధి చెందిన దేశాలు పేద దేశాలని, వృద్ధి చెందని దేశాలపై ఆధిపత్యం సాధించే దిశగా ప్రపంచీకరణ దోహదం చేసింది. ఇందులో భాగంగానే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) ఏర్పడి అన్ని దేశాలపైనా ఆర్థికపరమైన పెత్తనం చెలాయిస్తున్నది.



ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంకు ఆదేశాల మేరకు భారత ప్రభుత్వం "క్రమబద్ధ మైన సర్దుబాటు కార్యక్రమం" ప్రవేశపెట్టింది. దీని తీవ్ర ప్రభావం ఫార్మా రంగంపైన, ఆరోగ్యరంగంపైన, కార్మికులపైన, చివరికి దేశ ప్రజలపైన పడింది. ఈ సరళీకరణ విధానాల వల్ల ప్రభుత్వ ప్రమేయం క్రమేపీ తగ్గి, సాంఘిక రంగంలో కోతలు, నిర్వహణ ఖర్చుల పెంపు, ప్రయివేటీకరణ, దేశీయ కంపెనీలను అంతర్జాతీయ కంపెనీలతో పోల్చడం, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం మొదలైన దుష్ఫలితాలు చోటుచేసుకున్నాయి.

1970 పేటెంట్ చట్ట రూపకల్పనకి ముందు ఫార్మారంగ పరిస్థితి

స్వాతంత్ర్యం వచ్చేసరికి భారత ఫార్మారంగం మొత్తం కలిపి 10 కోట్ల రూపాయలుండేది. బహుళజాతి సంస్థలు గుత్తాధిపత్యం ప్రబలంగా ఉండేది. మందులన్నీ వాటి వాటి దేశాల్నించి దిగుమతి కాబడేవి. 1947 నుండి 1957 వరకు 1704 రకాల మందుల్లో 99 శాతం మందులు విదేశీ పేటెంట్ హక్కుల్లో ఉండేవి. దాదాపు 80 శాతానికి పైగా దేశీయ మార్కెట్ వారి చేతుల్లో ఉండేది. ఆ కంపెనీలేవీ మనదేశంలో ఫ్యాక్టరీలు పెట్టడానికి ముందుకు రాలేదు. ప్రపంచంలోనే అధికరేట్లు మనదేశంలో చెలామణి అయ్యేవి. 1954లో మొట్టమొదటి ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ యాంటీబయాటెక్ లిమిటెడ్ (హెచ్ఎఎల్), ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) యుఎన్ఐసిఇఎఫ్‌ల సహాయంతో స్థాపించబడింది. 1961లో ఐడిపిఎల్ (ఇండియన్ డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్ లిమిటెడ్) సోవియట్ యూనియన్ సహకారంతో స్థాపించబడింది. 1970లో పేటెంట్ చట్ట స్థాపన, 1978లో డ్రగ్ పాలసీలతో మందుల ధరలు నియంత్రించబడి ప్రపంచంలోనే మనదేశంలో మందులు తక్కువ ధరలకు లభ్యమయ్యేలా చేశాయి. మనదేశం మందుల రంగంలో స్వయం సమృద్ధి సాధించేలా చేయగలిగాం.

భారత పేటెంట్ చట్టం 1970

పేటెంట్ చట్టం 1967లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడి 1972లో అమలు లోకి వచ్చింది. ఈ చట్ట ప్రకారం అణుశక్తి, వ్యవసాయ సంబంధ పదార్థాలపైన, మందులపైన పేటెంట్ హక్కులను అనుమతించలేదు. వర్ధమాన దేశాలను గుణంగా ఈ చట్టం రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం తయారీ పద్ధతులను 5 నుండి 7 సంవత్సరాలకు పరిమితం చేసింది. ఈ పేటెంట్ చట్టం వల్ల ఈరోజు మన దేశంలో బల్క్ డ్రగ్స్ రంగంలో స్వయం సమృద్ధి సాధించాం. భారతదేశ శాస్త్రవేత్తలు 107 రకాల మందులను దేశీయంగా తయారు చేయగలిగారు. యుఎన్ఐడిఓ ప్రకారం మన దేశంలో మనకి సంపద, మన సొంత సాంకేతిక పరిజ్ఞానంతో మందుల్ని తయారు చేసుకోగలిగాం. 1970 తర్వాత మన దేశంలో అనేక మందుల కంపెనీలు ప్రారంభించబడి దాదాపు 23 వేలకి పైగా సంఖ్యని చేరుకోగలిగాయి.

ప్రపంచీకరణలో భాగంగా ప్రస్తుతం ఈ పేటెంట్ చట్టంపై దాడులు జరుగుతున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటివో) అధీనంతో, బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యానికి నాంది పలికారు. ఇప్పటికే భారత ప్రభుత్వం ఐఎంఎఫ్, డబ్ల్యుబి, డబ్ల్యుటిఓల ఆదేశాలమేరకు బహుళజాతి కంపెనీలకనుగుణంగా అనేక సవరణలు ప్రతిపాదించింది. ఎఫ్ఇఆర్ఎ, ఎంఆర్‌టిపి చట్టాలు ఇప్పటికే సవరించబడ్డాయి. కస్టమ్స్ సుంకం, కార్పొరేట్ పన్నులను తగ్గించారు. ఎంఎన్‌సిలకు అనేక రాయితీలు కల్పించారు. పేటెంట్ హక్కులున్న కంపెనీల మందులపై 20 సంవత్సరాలు ఆధిపత్యం ఉండే దిశగా చట్టాన్ని మార్చుకి ఉపక్రమించారు. దీనివల్ల మందుల ధరలు దాదాపు 5 నుంచి 10 రెట్లు పెరిగిపోయాయి. ఇప్పటికే ఈ చట్ట సవరణల వల్ల పాకిస్తాన్, అమెరికా, ఇంగ్లండ్ లాంటి దేశాల్లో మందుల ధరలు విపరీతంగా పెరిగాయి. అలాగే ఇండియాలో కూడా పెరిగిపోయే ప్రమాదం వచ్చింది. ఉదాహరణకి, రానిటిడిన్ అనే మందు గ్లాక్సో కంపెనీ ఇండియాలో రూ.7-20కి అమ్మితే, పాకిస్తాన్‌లో రూ.65-00, యుఎస్‌ఎలో రూ.545-00లకు అమ్ముతోంది. అలాగే వైరల్ ఇన్ఫెక్షన్‌లో వాడే అసైక్లోవీర్ అనే మందుని ఇండియాలో రూ.33-75లకు అమ్మితే పాకిస్తాన్‌లో రూ.363కి అమ్ముతున్నారు. డయొసిల్ అనే మందు ఇండియాలో 50 పైసలకి అమ్మితే దుబాయ్‌లో రూ.8-00కి, పాకిస్తాన్‌లో రూ.32లకు అమ్ముతున్నారు.

దీనివల్ల ఈ దేశాలలో ఆరోగ్యరంగం ఎంత ఖరీదయినదిగా మారిపోయిందో మీకే అర్థమవుతుంది. కానీ అమెరికా లాంటి దేశాల్లో వైద్యరంగం అంతా ఇన్స్యూరెన్స్ చేతిలో ఉంది. అందుకే వారి వ్యయం అంత ఎక్కువ. ఇన్స్యూరెన్స్ పరిధిలో లేని వైద్యం అక్కడి ప్రజలు అసలు ఊహించుకోలేరు. ప్రాజెక్టుపై పేటెంట్ హక్కులు భారతదేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దేశీయంగా ఇది చాలా తీవ్రమయిన పరిణామాలకీ దారితీస్తుంది.

డ్రగ్ పాలసీని నిర్వీర్యం చేయడం - ధరల పెరుగుదల

ఇతర విలాసవస్తువుల్లాగా ప్రజలు మందుల్ని కొనలేరు. డాక్టరు సూచన మేరకు మందులు కొనుక్కుంటారు. ఇందులో ప్రజలకు ఎన్నుకునే అవకాశం లేదు. 1970లో డిపిసిఓ (మందుల ధరల నియంత్రణ చట్టం) రూపొందించారు. అనేక రకాల మందులని ఈ చట్ట పరిధిలోకి చేర్చారు. దాదాపు 347 మందులు 1987 నాటికి ఈ చట్టంలో ఉండేవి. ఒక్కసారిగా 1994కి 163 మందులకి తగ్గించారు. ఆ తర్వాత ఈ సంఖ్యను 73కి కుదించారు. అప్పటికీ తృప్తి చెందక 17 బల్క్ డ్రగ్స్‌ని ఈ పరిధిలోంచి తప్పించారు. మందుల ధరలు ఏ విధంగా పెరిగాయో ఒకసారి చూద్దాం.

మందుపేరు	ట్రీట్‌మెంట్ నిమిత్తం	ప్యాకింగ్	1995లో	1998కి	పెరుగుదల శాతం
డయజాపాం	నిద్రకి	10	3.13	9.50	210%
యాంపిసిలిన్	యాంటీ బయోటిక్	4	12.85	23.15	80%
సిఫలెక్సిన్	యాంటీ బయోటిక్	10	45.07	113.15	151%
ఇథాంబుటాల్	క్షయవ్యాధికి	10	5.92	33.00	457%
రిఫాంపిసన్	క్షయవ్యాధికి	10	24.00	64.00	167%
పైరరానమైడ్	క్షయవ్యాధికి	10	17.10	46.95	176
లిగ్నొకైన్ జెల్	మత్తుమందు	30ఎంఎల్	4.16	12.40	198%
ప్రోమిథజన్	అలర్జీకి	10	1.25	3.23	158%
యాంటాసిడ్ లిక్విడ్ అసిడిటి		200ఎంఎల్	13.00	23.00	77%
ఆక్సిఫెడ్రిన్	యాంజైనా	10	10.44	21.41	105%

1977లో పేటెంట్ పరిధిలోకి వచ్చిన కొత్త మందుల ధరలు ఈ విధంగా ఉన్నాయి

స్పోరనాక్స్	ఇథనార్ కంపెనీ	100మి.గ్రా	4టాబ్లెట్స్	173.00
ర్యూమిసిల్	నోవార్టిస్	250మి.గ్రా	14క్యాప్సూల్స్	1247.00
స్టారియెక్స్	సన్	200మి.గ్రా	6టాబ్లెట్స్	154.00
లిస్పిడ్	పనాసియా	50మి.లీ.	1మి.లీ/కాప్స్యూల్	141.00
లివియల్	ఇన్ఫార్		28 టాబ్లెట్స్	1225.00
పిట్రసిల్	సైనమిడ్	2గ్రా.	1వాయిల్	215.78 మొ॥నవి.

సాంకేతిక విప్లవంతో దాదాపు 348 మందులని 1981 నుంచి 1988 మధ్యలో 25 కంపెనీలు తయారు చేస్తే అందులో కేవలం 3 శాతం మందులు ప్రజలకి ఉపయోగపడితే 84 శాతం మందులు అనవసరమయినవే. కనుక ఖరీదయిన కొత్తమందుల తయారీలో ప్రభుత్వ చొరవ, ప్రమేయం పెరగాలి.

భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపు ఉద్యోగుల కుదింపు-1

కస్టమ్స్ సుంకం తగ్గించడం వల్ల దిగుమతులు భారీగా అయిపోయి దేశీయ మందులు భారతదేశంలోనే గిట్టుబాటు కాని పరిస్థితి తయారైంది. విదేశీ కంపెనీల పోటీని తట్టుకోలేని దేశీయ కంపెనీలు మూతకి గురయ్యి అందులోని ఉద్యోగులు వీధినపడ్తున్నారు. టైఫాయిడ్‌కి వాడేమందు క్లోరాంఫెనివాల్‌ని తయారుచేసే బోరింగర్ మాన్‌హమ్, పార్క్‌డేవిస్ అనే కంపెనీలు విదేశీ దిగుమతులతో పోటీపడలేక వాటి తయారీని నిలిపేశాయి. సారాభాయి కంపెనీ 'విటమిన్ సి' అనే మందు తయారీని నిలిపేసింది. అలాగే పారా సిటమాల్, మెట్రోనిడజోల్, యాంపిసిల్లిన్, అమాక్సిసిల్లిన్‌లాంటి అనేక మందులు మన దేశంలో తయారీ ఖరీదు కన్నా విదేశీ మార్కెట్‌లో తక్కువ ధరలకి లభించటం వల్ల ఈ ఫ్యాక్టరీలు మూతపడ్తున్నాయి. ఈ మందుల కోసం మన దేశం విదేశీ దిగుమతుల మీద ఆధారపడ్తోంది.

ఇప్పటికే హిందుస్తాన్ సిబాగైగీ (నొవాష్టా) రోష్, అబ్బాట్, బోరింగర్ మాన్‌హమ్, బూట్స్, పార్క్ డేవిస్, యూనికెమ్ లాంటి కంపెనీలు వాటి ఫ్యాక్టరీలని మూసివేసి అందులో పనిచేసే వారిని విఆర్ఎస్ కింద తీసేశాయి. ఆ ఫ్యాక్టరీల భూమిని అమ్మేశాయి. ఫైజర్, హెక్స్ట్, రోన్ పోలెంక్, గ్లాక్సో లాంటి కంపెనీలు ఉద్యోగులని తొలగించి ఉద్యోగాలను కుదించాయి. ఇలా కుదించిన ఉద్యోగాల్లోకి తాత్కాలిక ప్రాతిపదికన, తక్కువ జీతాలకే ఉద్యోగులను తీసుకున్నాయి. ఎక్కువ పనిభారంతో దోపిడీ సాగిస్తున్నాయి. గత రెండు సంవత్సరాల కాలంలో ఒక్క ముంబాయి థానే రీజియన్‌లోనే 30 వేలకి పైగా ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పోయారు ఫార్మారంగంలో.

ఫ్యాక్టరీ కార్మికులని తొలగించడంతోపాటు డిస్ట్రిబ్యూటర్ల స్థానంలో కాస్ట్ & ఫ్రైట్ ఏజెన్సీ సిస్టమ్ (సి & ఎఫ్ ఎ)ని ప్రవేశపెట్టారు. ఈ సిస్టంలో అక్కడ పనిచేసే కార్మికుల విషయంలో కంపెనీ ఎటువంటి బాధ్యతా తీసుకోదు. తక్కువ జీతాలకు ఎక్కువ పని భారంతో అక్కడ ఉద్యోగులు సతమతమౌతున్నారు. గడిచిన గత దశాబ్దకాలంలో 15 వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయారు. పైగా ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు కూడా ఈ ఏజెన్సీ సిస్టంలో కట్టాల్సిన పనిలేదు. అలాగే మార్కెటింగ్‌లో శాశ్వత ప్రాతిపదికన తీసుకునే ఉద్యోగులను కుదించి తాత్కాలిక, కాంట్రాక్టువల్, ఫ్రాంఛైజీ ప్రాతిపదికన ఉద్యోగులను నియమించి వేలాదిమందిని ఉద్యోగాల్లోంచి తొలగించారు.

ప్రభుత్వరంగ మందుల సంస్థలపై ప్రభావం

ఐడిపిఎల్, హెచ్ఎఎల్, బెంగాల్ కెమికల్స్ & ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (బిసిపిఎల్), బెంగాల్ ఇమ్యునిటీ మరియు స్మిత్ స్టానీస్ట్రీట్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ (ఎస్ఎస్‌పిఎల్) లాంటి ప్రభుత్వరంగ సంస్థలు నిత్యావసర, అత్యవసర మందుల తయారీలో ప్రధాన భూమిక నిర్వర్తించాయి. మందుల ధరలను నియంత్రించడంలో, అందుబాటు ధరలలోకి ఈ మందులని తేవడంలో వీటి ప్రమేయం అత్యంత శ్లాఘనీయం. ప్రపంచీకరణ ద్వారా ఈ కంపెనీలపై కుట్రపూరితమైన దాడులు జరిగి, ఇవన్నీ మూతపడేలా చేశారు. హెచ్ఎఎల్ కంపెనీ పెన్సిలిన్ ప్లాంట్ దేశంలోనే అతి పెద్దది. అలాంటి దాన్ని అతి తక్కువ ధరకే ప్రయివేటు కంపెనీలకి తెగనమ్మేశారు. అలాగే స్ట్రెప్టోమైసిన్ ప్లాంటుని మూసివేశారు. 1996లో ఐడిపిఎల్‌ని నష్టదాయకంగా అభాండం మోపి మూసివేశారు. ఐడిపిఎల్ ప్లాంట్ ఆసియా ఖండంలోనే పెద్దదిగా అభివర్ణిస్తారు. అలాంటిది నిరాదరణకి గురై మూతపడేలా చేశారు.

అనైతిక కలయికలు - కబళింపులు

అంతర్జాతీయ, జాతీయ కలయికలు ఫార్మరంగంలో ప్రపంచీకరణలో భాగంగా తీవ్రస్థాయిలో జరిగాయి. అంతర్జాతీయంగా అమెరికన్ హోమ్‌ప్రొడక్ట్, సైనమైడ్ అనే కంపెనీతో కలిసిపోయింది. గ్లాక్సో, బరోస్‌వెల్‌కం, బిడిల్‌సాయర్, అలెనేబరీస్ కంపెనీలన్నీ ఒకటైపోయాయి. సిబాగైగీ, సాండోజ్ కలిసి కోవర్టీస్‌గా మారాయి. హెక్స్ట్, రోన్ పోలెంక్‌తో కలిసి అవెంటిస్‌గా మారింది. సనోఫీతో కలిసి సనోఫీ అవెంటిస్‌గా మారింది. ఎస్ఆర్ గ్లాక్సోతో కలిసి జీఎస్‌కెగా మారిపోయింది. సాల్వే, అబ్బాట్, పిరమల్ గ్రూపు కలిసి అబ్బాట్‌గా మారిపోయింది. ఆర్గనాన్, ఫుల్ ఫోర్డ్‌లను ఎంఎస్‌డి కంపెనీ కొనేసి ఎంఎస్‌డి గ్రూపుగా తయారయింది. ఒకోవా కంపెనీని రాన్‌బాక్సీ కొనేసింది. రాన్‌బాక్సీని డైచీసాంక్యో కొనేసింది. వెయిత్ కంపెనీని ఫీజర్ కంపెనీ కొనేసింది. దేశీయంగా అనేక కంపెనీలకు అనేక అంతర్జాతీయ కంపెనీలు గాలంవేసి ఫార్మారంగం రూపు రేఖలను మార్చేస్తున్నాయి. ఈ విధంగా ప్రపంచీకరణ మనదేశంలో ఫార్మారంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ✦

కందారపు మురళి

వివాదాల తిరుమలకొండ

ప్రపంచంలోనే అతి పెద్ద ఆదాయం కలిగిన రెండవ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం. ఏడాదికి 1300 కోట్ల ఆదాయం, వేల కోట్ల విలువచేసే ఆభరణాలు, దేశవ్యాపితంగా పలుచోట్ల స్థిరాస్తులు ఒక్క మాటలో చెప్పాలంటే వేల కోట్లకు అధిపతి తిరుమల వెంకటేశ్వరుడు. దేశంలోని చిన్న రాష్ట్రాల ఆదాయంతో సరిపోల్చదగిన స్థానం టిటిడిది. ఇన్ని వేల కోట్ల ఆదాయమున్న సంస్థ కాబట్టే అందరి చూపూ దీనిపైనే! ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ముఖేష్ అంబానీ నుంచి, అధికారపార్టీ గల్లీ నాయకుడి వరకూ ఇక్కడ పైరవీలకే ప్రాధాన్యం ఇస్తుంటారు. నిత్యం వివాదాల సుడిగుండంలో కనిపించే తిరుమల కొండకు వివాదాలు కొత్తకాదు. ఆది నుంచి తిరుమల కొండ వివాదాలకు కేంద్రంగా ఉందని చరిత్ర పరిశీలిస్తే అర్థమౌతుంది.



తిరుమల గుడిలోని శ్రీవారి (మూలవిరాట్) విగ్రహాన్ని ఏ శిల్పి తయారు చేశారన్న విషయం ఏ చారిత్రక ఆధారంలోనూ పేర్కొనలేదు. తిరుమల శ్రీవారిని స్వయంభువుగా (ఉద్భవించిన దేవుడిగా) పేర్కొంటారు. చారిత్రక, పౌరాణిక అంశాలలో ఎక్కడా ఆధారం (శిల్పి ఎవరనే విషయం) లేకుండా పాలకులు జాగ్రత్త పడినట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

8 అడుగుల పొడవున్న ఈ విగ్రహం వెంకటేశ్వరస్వామిది కాదని పద్మపీఠంపై ఉన్న బ్రహ్మదేవుడని, శంఖు చక్రాలు లేవు కనుక విష్ణుమూర్తి కాదని, నాగాభరణాలు ఉన్నాయి కాబట్టి శివుడు అని, తిరుమల కోనేరును స్వామిపుష్కరిణి అంటారు కాబట్టి కుమారస్వామి అని, విగ్రహం వెనుక జడలు ఉన్నాయి కాబట్టి శక్తి దేవత అని రకరకాల అభిప్రాయాలు, చర్చలు ఉన్నాయి.

చరిత్రను పరిశీలిస్తే తిరుమల కొండపై ఆదిమ మానవులు నాలుగైదు వేల సంవత్సరాల నుంచి నివాసం ఉన్నట్లు ఆధారాలు బయటపడ్డాయి. తిరుమల కొండలు ఒకప్పుడు ఆటవిక జనసందోహంతో కూడిన ఆవాస ప్రాంతాలు. తిరుమల స్వామివారిని 'ఆటవిక దైవంగా' ఆటవికులు పూజించారన్న అభిప్రాయం ఉంది. తిరుమల క్రీ.శ. 1వ శతాబ్దంలో కొండజాతి వారి ఆధిపత్యంలో ఉండేది. వరాహ పురాణంలో వెంకటేశ్వరస్వామిని ట్రైబల్ జాతులకు చెందిన వ్యక్తిగా అభివర్ణించారు.

తమిళ ప్రాచీన కావ్యం "శిలప్పది కారమ"లో తిరుమల గురించి ప్రస్తావించబడి ఉన్నందున ఒకటో శతాబ్దం నాటికే విగ్రహం ఉండొచ్చన్న అభిప్రాయం కొందరిలో ఉంది.

చారిత్రక ఆధారాలు పరిశీలించినట్టయితే క్రీ.శ. 7వ శతాబ్ది నుంచి ఆలయం ఉన్నట్లుగా కనిపిస్తుంది. 7వ శతాబ్ది నాటికి కేవలం పందిరి లాంటి ఆలయం స్వామివారికి ఉండేదని తెలుస్తున్నది. శాసనాల ప్రకారం క్రీ.శ. 9వ శతాబ్దం లేదా 10వ శతాబ్ద ప్రారంభంలో గుడి నిర్మాణం జరిగింది.

ప్రారంభంలో ఆటవిక దేవుడిగా అభివర్ణించబడిన శ్రీవారు 3-8 శతాబ్దాలలో విష్ణువుగా, శివుడుగా, కుమారస్వామిగా పూజించబడినట్లు సన్నిద్ధాళ్వారుల దివ్యప్రబంధాలలో పేర్కొన్నారు. క్రీ.శ.7-8 శతాబ్దాల కాలంలో వైష్ణవ క్షేత్రంగా రూపుదిద్దుకుంది. ఆ తరువాత శైవాన్ని సమర్థించే చోళరాజుల ప్రాబల్యంతో శైవక్షేత్రంగా రూపుదిద్దుకుంది.

క్రీ.శ. 1000-1140 సంవత్సరాల మధ్యకాలంలో జీవించిన రామానుజాచార్యులు శైవులను ఓడించి వైష్ణవ క్షేత్రంగా మార్చారు. శంఖుచక్రాలను రామానుజాచార్యుల వారే విగ్రహానికి ఏర్పాటు చేశారు. తిరుమలకు అనుబంధంగా 12వ శతాబ్దంలో రామానుజులు తిరుపతిని నిర్మించారు.

13వ శతాబ్దిలో మహమ్మదీయుల దండయాత్రలు జరిగినప్పుడు దక్షిణ భారతదేశంలోని పలు ఆలయాలను, దేవుళ్లను ధ్వంసం చేశారు. కీకారణ్యాల మధ్య ఉండే తిరుమలకు వెళ్లటానికి వారు సాహసించలేదు.

క్రీ.శ. 1336-1681 వరకు పరిపాలించిన విజయనగర రాజులు తిరుమలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి పరిచారు. వీరిలో 1505 -1576లలో తుళువ వంశీయులైన శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతరాయలు కాలంలో తిరుమల బాగా వ్యాప్తిలోకి వచ్చింది.

1509-1530ల కాలంలో విజయనగర చక్రవర్తిగా శ్రీకృష్ణదేవరాయలు ఎనిమిదిసార్లు తిరుమలను సందర్శించారు. శ్రీవారికి కనకాభిషేకం, ఆనంద నిలయానికి బంగారు పూత, బంగారు కిరీటం, ఆభరణాలు రాయలవారు సమర్పించారు. ఆముక్తమాల్యద గ్రంథాన్ని స్వామివారికి అంకితమిచ్చారు. దండయాత్రలకు బయలుదేరేముందు విధిగా శ్రీకృష్ణదేవరాయలు తిరుమలను తప్పక సందర్శించేవారు.

క్రీ.శ.1681లో ముస్లిముల పాలనలోకి తిరుమల వచ్చింది. 1750లో నిజాం దత్తమండలాల కింద తిరుమల ఆదాయాలు అంగ్రేయుల వశమయ్యాయి. 1843లో అంగ్లేయులు మహంతులకు ఆలయాన్ని అప్పజెప్పారు. మహంతుల కాలంలో తిరుమలలో అన్యాయాలకు, అక్రమాలకు అంతులేదని చరిత్ర వివరిస్తోంది.

1933లో నాటి తమిళనాడు ప్రభుత్వం మహంతుల పాలన రద్దు చేసి టిటిడి బోర్డును ఏర్పాటు చేసింది. నేటి వరకూ కొన్ని మార్పులతో బోర్డు వ్యవస్థే కొనసాగుతున్నది.

తిరుమల ఆలయ నిర్మాణ శైలిని బట్టి 13వ శతాబ్దంలో నిర్మాణం జరిగి ఉండవచ్చని చెబుతారు. 13వ శతాబ్దంలో సాళువరాజైన వీరనరసింగదేవరాయలు తన ఎత్తు బంగారాన్ని తూకం వేయించి మొదటిసారి తిరుమల ఆలయం గోపురం (ఆనంద నిలయం)కు బంగారు పూత పూయించారు.

చివరగా 1958లో ఏడోసారి ఆనందనిలయానికి నాటి టిటిడి బోర్డు చొరవతో 12 టన్నుల రాగి, 12వేల తులాల బంగారం ఉపయోగించి ఐదేళ్ళపాటు శ్రమించి బంగారు పూతతో కూడిన రేకులను అతికించారు.

క్రీ.శ. 1800 వరకు తిరుమల గుడి నాలుగు మాడ వీధులు మినహా కొండపై అన్నిచోట్లా అటవీకులతో అడవి పందులు సహజీవనం చేశాయి. ఆరేడు వందల సంవత్సరాల ముందు వరకూ క్రూరమృగాలు, అడవి పందులు, విషసర్పాలు, ఏనుగులు, చిరుతపులులు తిరుగాడుతుండేవి. ఈ కారణంగా తిరుమల కొండపై రాత్రుళ్ళు ఉండేవారుకాదు. ఆఖరుకు అర్చకులు, పూజారులు కూడా ఉదయం తిరుమలకు వెళ్ళి రాత్రుళ్లు తిరుపతి చేరుకునేవారు.

పాలకులు మారేకొద్దీ తిరుమల ఆలయంలో దేవుడూ, సంప్రదాయాలు, పద్ధతులూ మారుతూ వచ్చాయని గమనించవచ్చు. కాకపోతే ముస్లిముల పరిపాలనలో సైతం తిరుమల ఆదరణకు గురికావటం ప్రత్యేకంగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం ఆదాయం. తిరుమల ఆలయ పరిరక్షణకు, భద్రతకు ఏడాదికి 2 లక్షల రూపాయలను పాలకులకు చెల్లించే విధానం 17వ శతాబ్ది నాటికే ఉంది. దీనిని బట్టే తిరుమల ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు.

తిరుమల దేవుడు ఏ దేవుడన్న వివాదం నేటిది కాదు. ప్రాచీనం నుంచి ఈవివాదం నడుస్తోంది. 8 అడుగుల ఎత్తున్న మూలవిరాట్ విగ్రహం శిల్పి ఎవరన్నదీ తెలియదు. మూలవిరాట్ విగ్రహాన్ని పక్కకు జరపటానికి, కదిలించటానికి విగ్రహం కింద అనాడే మంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినట్లు చరిత్ర రుజువు చేస్తోంది.

"దుర్భేద్యం తిరుమల గుడి"

తిరుమలగుడి నెలవై ఉన్న ప్రాంతం దుర్భేద్యమైనది. తిరుమల కొండకు భక్తులు చేరాలంటే ప్రస్తుతం అధునాతన పద్ధతులన్నీ అవలంబించబడుతున్నాయి. 200 ఏళ్ళకు పూర్వం వరకు తిరుమల చేరాలంటే భక్తులు అష్టకష్టాలు పడాల్సొచ్చేది. కనీసం 100 మంది భక్తులుంటే తప్ప కొండకు వెళ్లే పరిస్థితి లేదు. ఒంటరిగా వెళ్లాలంటే క్రూరమృగాల భయం.

హిందూ దేవాలయాలపై దండెత్తిన ముస్లిం పాలకులు తిరుమల గుడిని వదిలేయటానికి కారణం మొదటిది ఆదాయమైతే, రెండోది ఆలయం వద్దకు చేరుకోవటానికి ఉన్న కష్టం.

త్రికోణాకృతిలో ఉత్తరాన కొండల ఎత్తు 3,426 అడుగులు ఉండగా, తూర్పు 2,250 అడుగులు, దక్షిణాన 2,920 అడుగులు, వాయువ్య ప్రాంతంలో 3,620 అడుగులు ఉండేది. వీటి మధ్యన తిరుమల గుడి ఉండేది. ఇదొక రహస్య స్థావరంగా ఉండటం, భద్రతా పరంగా గట్టిగా ఉండటం తదితర కారణాల రీత్యా దక్షిణ భారతంలోని హిందూ దేవుళ్ల ఉత్సవ విగ్రహాలను రక్షించబడే కేంద్రంగా కూడా ఇది విలసిల్లింది.

శ్రీరంగం, కంచి ఆలయాలలోని ఉత్సవ విగ్రహాలను దాదాపు 30,40 ఏళ్ళు ముస్లిం రాజుల నుంచి తిరుమల ఆలయం కాపాడింది.

తిరుమల ఆదాయాన్ని ఎవరు దక్కించుకోవాలన్న కారణంతో 1759 జూలైలో ముస్లిం రాజులకు - ఆంగ్లేయులకు మధ్య యుద్ధం జరిగింది. (1758లో అక్టోబర్ నెలలో బుస్సీదొర హైదరాబాద్ వెళుతూ తిరుపతిలో ఆగి బలవంతంగా తిరుమల పాటదారు నుంచి ఒక సంవత్సర ఆదాయాన్ని గుంజుకున్నాడు. దీనికి నెల్లూరు నజీబుల్లా, చంద్రగిరి అబ్దుల్ వాహబ్‌లు సహకరించారు) తిరుమల ఆదాయంపై కన్నుపడిన బ్రిటిషువాళ్ళు 300 మంది సిపాయిలను, 15 మంది యూరోపియన్ అధికారులను యుద్ధానికి పంపారు. తిరుమల కొండకు 80 మంది సిపాయిలు మాత్రమే చేరుకోవటంతో ఇరువురి మధ్య దేవాలయ ప్రాంగణంలో యుద్ధం జరిగి బ్రిటిష్ సైనికులు అత్యధికులు హత్యగావించబడ్డారు. దీంతో కోపోద్రిక్తులైన బ్రిటిషువారు తిరుపతి సమీపంలోని కరకంబాడి గ్రామాన్ని ముట్టడించి, తగులబెట్టారు. దీంతో ఆర్కాట్ నవాబులు దిగివచ్చి ఆంగ్లేయులతో సంధి చేసుకున్నారు.

1801 నాటికి పూర్తిగా బ్రిటిషర్ల ఆధీనంలోకి తిరుమల వెళ్లింది. 1843 వరకు కొనసాగింది. 1844 నుంచి మహంతుల అధీనంలోకి వెళ్లిన టిటిడి 90 సంవత్సరాల తరువాత 1933లో నాటి తమిళనాడు ప్రభుత్వం టిటిడి బోర్డును నియమించి తిరుమలను బోర్డు పరిధిలోకి చేర్చింది. ఆ తరువాత కొన్ని మార్పులతో టిటిడి బోర్డు వ్యవస్థ నేటికీ కొనసాగుతోంది.

క్రీ.శ.1310 నుంచి 1791 వరకు పలుమార్లు ఈ హిందూ దేవాలయం ముస్లిముల ప్రభావంలోకి వెళ్లినా ఈ దేవాలయానికి నష్టంచేకూర్చాలని ముస్లిం రాజులు భావించలేదు. తిరుమల బ్రహ్మోత్సవాలలో నేటికీ సంప్రదాయాలలో కొన్ని ముస్లిం పద్ధతులు కనిపిస్తాయి. ఇందులో 'బ్యాక్‌సవారీ' అనేది ఒకటి. బ్రహ్మోత్సవాలలో నవాబులు ప్రవేశపెట్టారు. గుడిచుట్టూ 'రివర్స్'లో దేవుడి ప్రదక్షిణ నేటికీ జరుగుతోంది.

ముస్లింరాజులు తెలివిగా వెంకటేశ్వరునితో బంధుత్వం కూడా కలుపుకున్నారు. 16వ శతాబ్దంలో బీబీనాంచారి ప్రవేశం మనకు కనిపిస్తుంది. సుల్తాన్ కూతురు బీబీనాంచారి శ్రీవారిని పెళ్ళాడినట్లు, శ్రీవారు ముస్లిముల అల్లుడని ప్రచారంలోకి తెచ్చారు. మత సమన్వయం, సామరస్యానికి తోడ్పడేందుకు, తమ కార్యాలు చక్కదిద్దుకునేందుకు ముస్లింరాజులు బీబీనాంచారి పాత్రను ప్రవేశపెట్టారు.

17వ శతాబ్దం నాటికి తిరుమల ఆలయంలో 365 రోజులు అంటే ఏడాదికి 429 ఉత్సవాలు నిర్వహించేవారు. ప్రస్తుతం ఇవి 480కి పెరిగాయి. ఏ ప్రామాణికత ఆధారంగా ఇన్ని ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారో చరిత్రలో మనకు కనపడదు. పాలకులు ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు దీన్నొక సాధనంగా వినియోగించినట్లు కనిపిస్తోంది.

క్రీ.శ.1750లోనే భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసే పద్ధతి తిరుమలలో ప్రవేశపెట్టబడింది. హారతికి ఒక రూక (రూపాయి), అర్చనకు 7 రూకలుగా నిర్ణయించారు. ప్రతి ఉత్సవానికీ ధరలు నిర్ణయించారు.

"ముగింపు"

తిరుమల శ్రీవారిని ప్రస్తుతం చూసినా, గత చరిత్ర చూసినా వివాదాలకు నెలవైన దేవుడిగా కనిపిస్తారు. ఏ దేవుడన్న విషయం ఆయా కాలాలలోని పాలకుల చిత్తానికనుగుణంగా పేర్లు నిర్ణయించారు. ఈ వివాదంతోపాటు ఆదాయాన్ని ఎవరు పంచుకోవాలనే ఘర్షణలు చరిత్రలో పలుమార్లు మనకు కనిపిస్తాయి.

శ్రీవారు ట్రైబల్ దేవుడని చరిత్రలో ప్రస్తావనలుండగా 19వ శతాబ్దం వరకూ దళితులకు ఆలయంలో ప్రవేశం లేదు. ఇప్పటికీ కాంట్రాక్టు కార్మికులు ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులలో అత్యధికులు దళితులు, గిరిజనులు. వీరిపట్ల యాజమాన్యం ఇసుమంత శ్రద్ధ కూడా చూపడంలేదు.

తిరుమలలో పద్ధతులు అప్పుడూ, ఇప్పుడూ నిర్ణయించబడేది పాలకుల అభీష్టం మేరకే. ప్రస్తుతం తిరుమల కొండపై సాగుతున్న వివాదాలు అందులో భాగమే. వెంకటేశ్వరస్వామిపై భక్తికన్నా, ఆస్వామికి వస్తున్న ఆదాయంపై పాలకులకు అనురక్తి ఎక్కువ. స్వామిని అడ్డం పెట్టుకుని పైరవీలు చేసుకోవటంలో టిటిడి పాలకులది ఎప్పుడూ అందెవేసిన చెయ్యే- టిటిడిలో సాగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు చరమగీతం పాడాల్సింది ప్రజలే.......... పాలకులు కాదు........

(రచయిత సి.పి.ఎం. రాష్ట్ర కమిటీ సభ్యులు)

శుభాకాంక్షలతో...

రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో

సి.హెచ్. ఆంజనేయులు

ఉద్యానవన శాఖ అధికారి, సత్తెనపల్లి

దిన దినాభివృద్ధి చెందుతూ
పురోగమిస్తున్న
'ప్రజాశక్తి' దినపత్రిక 30వ
వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

జి.ఎస్.వి. సత్యన్నారాయణ రాజు హౌసింగ్ ఎ.ఇ.

ఆర్. కొండలరావు
వర్క్ఇన్‌స్పెక్టర్

నాలాది మల్లి ఖార్జునరావు
వర్క్ఇన్‌స్పెక్టర్

తుళ్ళూరు మండలం

ప్రజాశక్తి 30 వసంతాల
శుభాకాంక్షలతో...

దోకిన గురునాథం

సీనియర్ టెలికాం సూపర్‌వైజర్, బి.ఎస్.ఎన్.ఎల్ - సత్తెనపల్లి

శుభాకాంక్షలతో
ప్రజాశక్తి 30వ వసంతంలోకి
అడిగిడుతున్న సందర్భంగా శుభాకాంక్షలతో...

దాసరి వీరాస్వామి

పంచాయితీ రాజ్ ఎ.ఇ. సత్తెనపల్లి

శుభాకాంక్షలతో...
ప్రజా ఉద్యమాల రథసారథి
ప్రగతి చైతన్య వారధి
ప్రజాశక్తి దినపత్రిక
30 వ వసంతంలోకి
అడుగిడుతున్న సందర్భంగా
శుభాకాంక్షలతో...

తోమండ్రు హనుమ
సాయి రామ శర్వాణి
అచ్చారు

శుభాకాంక్షలతో...

ప్రజాశక్తి 30వ సంవత్సరంలోకి అడుగిడుతున్న
శుభసందర్భంగా అభినందనలతో...

శ్రీ దుర్గా వైన్స్ తాడికొండ

వెంకటేశ్వరవైన్స్ తాడికొండ

ఉద్యోగ, కార్మిక, కర్షక జనావికి
మార్గ దర్శకంగా నిలుస్తున్న
'ప్రజాశక్తి'కి శుభాకాంక్షలతో..

పి. శ్రీనివాసరావు

పశువైద్యాధికారి

&

గ్రామీణ పశు వైద్యశాల

పెదపరిమి, మండలం

79.a

ప్రజాశక్తి

30 వసంతాల ప్రత్యేక సంచిక

ప్రజాశక్తి కృషీవలుడు

అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పయ్యవ వసంతంలోకి త్వరలో అడుగిడుతున్నదంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.



1917 లో కృష్ణా జిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేపి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పయ్యవ వసంతంలోకి త్వరలో అడుగిడుతున్నదంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

స్థాపితం: 1979

గోగులపాడు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం

రిజిష్టర్ నెం : ఎఎంసి/జిఎన్‌టి/డిసిబి/ 97/174

గోగుల పాడు, రొంపిచర్ల (మం) గుంటూరు (జిల్లా)



లింగా వెంకటేశ్వర్లు
పాలకవర్గ అధ్యక్షుడు

వెలమా పాపారావు
వేతన కార్యదర్శి

పాలకవర్గ సభ్యులు

1. లింగా వెంకటేశ్వర్లు అధ్యక్షులు
2. బాల వీరాంజనేయులు
3. వంటేరు వెంకటేశ్వర్లు
4. దావులూరి వెంకటేశ్వర్లు
5. మారెళ్ల సింగరయ్య
6. నాగేండ్ల సుబ్రమణ్యం
7. అల్లూరి రాజమ్మ
8. కానుగల అంజమ్మ
9. పొందూరి కోటేశ్వరమ్మ
10. మారెళ్ళ కాశమ్మ

వెలమా పాపారావు, వేతన కార్యదర్శి

సిబ్బంది : **యర్రగుంట్ల రామయ్య, కొర్నెపాటి శ్రీనివాసరావు**

అభినందనలతో

గుండిమెడ గ్రామ పంచాయితీ

తాడేపల్లి మండలం

పంచాయితీ పాలకవర్గం

2. పాటిబండ్ల నాగేశ్వరరావు
3. వుయ్యూరు నాగలక్ష్మి
4. మందపాటి బాబురావు
5. గుండిమెడ చిన్నన్న
6. జెట్టి కోటేశ్వరరావు
7. పల్లె కృష్ణ
8. మేకల జయరావు
9. నామతోట ఝాన్సీ
10. గుండి మెడ నిర్మలా రాణి

ఎం.ఎస్. సాయిబాబా
పంచాయితీ సెక్రటరి

కొమ్మారెడ్డి కోటేశ్వరరావు
సర్పంచ్

పాలకుర్తి శ్రీనివాసులు ఉప సర్పంచ్

పేరకల పూడి భాస్కరరావు జె.ఎ.బి.సి

దాసరి ప్రభుదాస్ డ్రైవర్

గుండిమెడ తంబికుమార్ ఎలక్ట్రీషియన్

దాసరి నరేష్ కుమార్ మోటార్ ఆపరేటర్

గ్రామంలో అభివృద్ధి పనులు :

1. రూ|| 7 లక్షలతో కొత్త పైపు లైను ఏర్పాటు
2. రూ. 1లక్షతో డ్రైయిన్ + తూములు నిర్మాణం
3. రూ. 6 లక్షలతో గ్రావెల్ మెటల్ రోడ్ల నిర్మాణం
4. పనికి ఆహార పథకం కింద రూ. 5 లక్షలతో పొలాల మీద పూడిక తీత పనులు

అభినందనలతో...

దినదినాభి వృద్ధి చెందుతూ..
పురోగమిస్తున్న 'ప్రజాశక్తి'
దినపత్రిక 30వ వార్సికోత్సవం
సందర్భంగా అభినందనలతో..

పి. సూర్యనారాయణ
కార్యదర్శి

ఎం.పి.టి.సి.లు
మరియు
వార్డు సభ్యులు

తుమ్మల రామస్వామిరెడ్డి
సర్పంచ్ - తాడికొండ

తాడికొండ గ్రామపంచాయతీ

తాడికొండ మండలం

THE BAPATLA CO-OPERTIVE URBAN BANK LTD

BAPTLA NO. 1387, ESTBLISHED NO A.P. 1020

R.B.I LICENCD UBD NO A.P.2010
Financial Particulars as on 31-3-2010
Paid up share Capital : 47-00 Lakshs
Deposits : 920 -00 Lakshs
Loan Outstanding : 430.17 Lakshs

All Type of Deposits Are Acepted And All Types of Deposits Under Deposits Insurance Corporation of India

Invest Rs. 1,000/- For 120 Months And Get Rs. 2,208/- Under Reinvestment

Board Of Directors

1) R.V. Prasad Garu., M.Com., Hdc Chairman
2) K. Rama Rao Garu, Vice chairmn
3) Eleswarapu Narasimh Rao Garu, Director
4) P. Sri Rama Murthy Garu, Director
5) Sk. Haneef Garu, Director
6) B. Harinadha muni Director
7) N. Prakash Rao Director
8) j. Suvatha Rao, Director
9) D. Narayana Rao, Directot

Co-op. Directors

G. Maruthi. M.A. D.C.R.S
Secretary

R.V.R. Prasad. M.Com, L.L.B., H.D.C.,
Chairman

80 a

ప్రజాశక్తి

30 వసంతాల ప్రత్యేక సంచిక

ప్రజాశక్తి అభివృద్ధికి జీవితాలు అంకితం



చాపరాల వెంకటేశ్వరరావు

రహస్య కాలంలో కమ్యూనిస్టు పత్రికలలో పనిచేశారు. తన శక్తినంతటినీ వాటికి ధారపోశారు. 1939లో పార్టీ పత్రిక 'కమ్యూనిస్టు' వెలువరించేవారు. ఆ క్లిష్ట పరిస్థితులలో క్షయవ్యాధి సోకి మరణించారు.

డి.వి.సుబ్బారావు

ఆదర్శ కమ్యూనిస్టు. మంచి చదువరి. తన యావచ్ఛక్తిని పార్టీపత్రికల అభివృద్ధికే అంకితం చేశారు. విశాలాంధ్ర ప్రెస్ మేనేజర్‌గా పనిచేసిన డివి సుబ్బారావు రివిజనిజంపై పోరాటానికి ప్రతీకగా నిలిచారు. సిపిఎం తొలి పత్రికగా జనశక్తి డిక్లరేషన్ తీసుకుని నాయకులంతా జైళ్లలో వున్నా మిత్రుల సహకారంతో దాన్ని తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. ప్రభుత్వ నిర్బంధ కాండకు గురై, జైలులో కాన్సర్ పాలైనారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సరైన చికిత్స లేక చివరకు జైలు జీవితంలోనే 1966లో మరణించారు.

లంక జోగారావు



కమ్యూనిస్టు పత్రికల ముద్రణా బాధ్యతల నిర్వహణలో మేటి. తొలినాటి నవశక్తిలో పనిచేశారు. రహస్య పత్రిక స్వతంత్ర భారత్ పంపిణీ చేస్తూ పోలీసులు అరెస్టుచేయడంతో చిత్రహింసలపాలైనారు. తర్వాత ప్రజాశక్తి, విశాలాంధ్ర, జనశక్తి పునఃప్రారంభమైన ప్రజాశక్తి వారపత్రికలోనూ, దినపత్రికలోనూ ప్రెస్‌మేనేజర్‌గా మిషన్ బాధ్యుడుగా పనిచేశారు. ఆంధ్ర ప్రదేశ్‌ప్రెస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక కార్యదర్శి. క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి సుందరయ్యగారికి అత్యంత సన్నిహితులైనారు. సుదీర్ఘ సేవల తర్వాత 90 వ దశకం చివరలో బాధ్యతలు విరమించి అనారోగ్యంతో 2003లో కన్నుమూశారు.

గోల్లరాధాకృష్ణ మూర్తి



సీనియర్ కమ్యూనిస్టు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. రహస్య జీవితంలో అగ్రనాయకుల తోడుగా వున్నారు. జనత పత్రిక తీసుకురావడంలో భాగస్వామి. విశాలాంధ్ర జనరల్ మేనేజర్‌గా దాని అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1964లో సిపిఎంపై నిర్బంధం సందర్భంలో అరెస్టయ్యారు. తిరిగివచ్చాక సినిమా నిర్మాణంచేపట్టి ప్రముఖనటులతో పలు సినిమాలు తీశారు. 1982లో తిరిగి ప్రజాశక్తి దినపత్రిక జనరల్ మేనేజర్ బాధ్యతలు స్వీకరించి దాన్ని ఆధునీకరించే చర్యలకు దోహదపడ్డారు. అనారోగ్యంతో కన్నుమూశారు.

ఎకెఆర్‌బి కోటేశ్వరరావు



సీనియర్ కమ్యూనిస్టు, రైతు నాయకులు, జర్నలిస్టు ఉద్యమ నేత. నలభయ్యవ దశకంలో కమ్యూనిస్టు కార్యకర్తగా వుండి రహస్యకాలంలో మద్రాసు వెళ్లారు. పార్టీ ఆదేశం మేరకు అక్కడ అజ్ఞాత కార్యకలాపాలు నిర్వహించారు. నిషేధం ఎత్తివేశాక ఉమ్మడి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో విశాలాంధ్ర విలేకరిగా పనిచేశారు. తర్వాత రైతు ఉద్యమంలో పనిచేశారు. స్వగ్రామం ఉప్పులూరు

సర్పంచిగా చేశారు. ఈనాడులో పనిచేస్తూ సమ్మెపోరాటంలో బయటకు వచ్చారు. ఆంధ్రజ్యోతిలో పనిచేస్తూ జర్నలిస్టుల సంఘంలో కీలకబాధ్యతలు నిర్వహించారు. ప్రజాశక్తి పునరుద్ధరణ అనంతరం దానిలో తిరిగి చేరి వివిధ బాధ్యతలు నిర్వహించారు. మంచి చదువరి. సహృదయుడు. 1996లో చనిపోయారు.

తుమ్మల వెంకటసుబ్బయ్య .



రాష్ట్రంలోనే తొలుతగా సభ్యత్వం స్వీకరించిన కమ్యూనిస్టులలో ఒకరు. విద్యార్థి ఉద్యమంలోనూ,రైతు ఉద్యమంలోనూ ,పార్టీ కేంద్రంలోనూ పని చేశారు. ప్రముఖ రచయిత తుమ్మల వెంకట్రామయ్యతమ్ముడు. స్వగ్రామం కొల్లూరు సర్పంచిగా చేశారు. పార్టీ పిలుపుపై ప్రజాశక్తి వారపత్రిక మేనేజర్ బాధ్యతలు స్వీకరించి దినపత్రికలోనూ కొనసాగారు. ప్రారంభ దశలో దాని అభివృద్ధికి దోహదపడ్డారు. 1996లో బాధ్యతలు విరమించిన తుమ్మల 2003లో చనిపోయారు.

ఎవి చౌదరి

రాష్ట్ర కార్యాలయంలో వుంటూ పత్రిక యంత్రాలు, భవనాల ఏర్పాటులో పాల్గొన్నారు. సీనియర్ కమ్యూనిస్టు. 1991లో చనిపోయారు.

ఆచారి



ప్రజాశక్తి వారపత్రికలోనూ, దినపత్రికలోనూ సుదీర్ఘ కాలం కంపోజింగు సెక్షన్ ఫోర్‌మ్యాన్‌గా పనిచేశారు.

ఎం.వెంకటేశ్వరరావు

రైతు సంఘం ఆఫీసు కార్యదర్శిగా వుంటూ కంప్యూటర్ నేర్చుకుని ప్రజాశక్తిలో చేరారు. కంప్యూటర్ సెక్షన్ ప్రారంభదశలో మంచిసేవ చేశాడు. రోడ్డుప్రమాదంలో చిన్నవయసులోనే దుర్మరణం చెందారు.

కె.నర్సయ్య



మంచి యువ కమ్యూనిస్టు. ప్రజాశక్తి దినపత్రిక ప్లేట్‌మేకింగ్ సెక్షన్‌లో పనిచేశారు.ఏజెంటుగా పత్రిక పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో చిన్నవయసులోనే మరణించారు.

నూశెట్టి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తిలో సీనియర్ ఉద్యోగి నూశెట్టి వెంకటేశ్వరరావు (54) గురువారం విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విధినిర్వహణలో భాగంగా విజయవాడ కృష్ణలంక వద్ద జాతీయ రహదారి పక్కన ఆయన నడిచి వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్‌లో సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా ఆయన పనిచేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు మురళి ప్రజాశక్తిలోనే యాడ్ డిజైనర్‌గా, రెండో కుమారుడు సురేష్ జిమ్నాస్టిక్స్ కోచ్‌గా పనిచేస్తున్నారు. వెంకటేశ్వరరావు ప్రజాశక్తిలో రాకముందు దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య కన్నుమూసే వరకూ ఆయన వద్ద కారు డ్రైవర్‌గా పనిచేశారు. సుందరయ్యకు నమ్మకమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. 1986లో అప్పటి సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి అట్లూరు శ్రీమన్నారాయణ వద్ద, అనంతరం ప్రజాశక్తి సంపాదకులు మోటూరు హనుమంతరావు వద్ద కారు డ్రైవర్‌గా పనిచేశారు. పార్టీ, ప్రజాశక్తిలో ఏ బాధ్యతలు నిర్వర్తించినా ఆయన ఎంతో నిబద్ధతతో అగ్రపీఠిన నిలిచేవారు. మాజీ ప్రధాని రాజీవ్, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వి ఎం రంగా మృతి చెందిన సందర్భాల్లో జరిగిన అల్లర్ల నుండి ప్రజాశక్తి కార్యాలయాన్ని కాపాడుకోవడంలో ఆయన విశిష్ట సేవలందించారు. సిపిఎం శాఖ కార్యదర్శిగా గత రెండు దశాబ్దాలుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

తమ్మిన దిగంబరరావు



తమ్మిన పోతరాజుకు స్వయానా తమ్ముడు. ఉమ్మడి పార్టీ నాటి నుండి చీలిక వరకూ ఆయన పత్రికా రంగంలో సర్క్యులేషన్ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. రిటైరయిన కొన్నాళ్ళకు చనిపోయారు. సిపిఎం వైపు నిలబడి సిద్ధాంతపరంగా పలు విషయాలపై చర్చించేవారు. ప్రజాశక్తి ఆఫీసులో అందరికన్నా ముందు వచ్చి, ఆఖరికి వెళ్ళేవారు. కుటుంబంలోనూ కమ్యూనిస్టు భావాలను పెంపొందించి వారిని సిపిఎం వైపుగా మలచడంలో ఆయన పాత్ర అమోఘం. ఆనాటి నాయకత్వానికి మంచి స్నేహితుడిగా మెలిగేవారు. అనేక విషయాల్లో వారికి చేదోడువాదోడుగా ఉండేవారు.

తమ్మిన బుచ్చియ్య

అంకితభావం తమ్మిన బుచ్చియ్య సొంతం. ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ నుండి పత్రికా రంగానికి చెందిన అనేక బాధ్యతలు నిర్వహించడంలో బుచ్చియ్య అద్వితీయమైన పాత్ర నిర్వహించారు. ఆయన కృషి వెలకట్టలేనిది. విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తిలో అనేక సంవత్సరాలపాటు తన సేవలందించారు. పార్టీ కార్యకర్తగా కృషి చేయాల్సి వచ్చినా వెనుకాడేవారు కాదు. విజయవాడ నగరంలో మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర



విద్యాలయం వుండేది. కాబట్టి ముఖ్యనాయకులంతా అక్కడే ఉండేవారు. వారికి ఎప్పుడు ఏ అవసరమొచ్చినా అందుబాటులో ఉంటూ తన సేవలందించేవారు. పాత తరానికి బుచ్చియ్య చిరపరిచితులు. చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, పిసి జోషి లాంటి అగ్రనాయకులకు కొరియర్‌గా, కార్యకర్తగా పనిచేశారు. పార్టీ చీలిన సందర్భంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుని నిలిచారు. పెద్దగా చదువుకోకపోయినా పార్టీ విషయాలను ఆకళింపు చేసుకునేవారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారు.

ప్రజాశక్తి

30

వసంతాల ప్రత్యేక సంచిక

పి.చంద్రయ్య

సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కె.వి.పి.ఎస్

కెవిపిఎస్ పోరాడి పున్నయ్య కమిషన్‌ను వేయించగలిగింది. అంటరాని తనం కులనిర్మూలనకు ప్రతి వారంలో ఒకరోజు ఎమ్మార్వో, ఎస్.ఐ తదితర అధికారులు కృషి చేయాలని జిఓ నెంబర్ 105ను సాధించుకున్నది. ప్రతి నెల చివరి రోజు రాష్ట్ర వ్యాప్తంగా పౌరహక్కుల దినాన్ని పాటించాలని జిఓ నెంబర్ 128 వచ్చేలా కృషి చేసింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయించింది. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీ ఉండేలా చూసింది. మొత్తం దళితుల కోసం 17 జిఓలు సాధించింది. అసెంబ్లీలో దళితుల సమస్యలను చర్చ జరిగేలా చేసింది. రాష్ట్రంలో వివక్ష అంతం చేయడం అందరి బాధ్యత అనేది గుర్తించేలా చేయగలిగింది. దళితులను , దళితేతరులను చైతన్య పరచగలిగింది. కాని పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు.



కె.వి.పి.ఎస్. సామాజిక చైతన్య యాత్రలో రాఘవులు, జాన్ వెస్లీ తదితరులు

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంతో 1998 అక్టోబర్ రెండున ఏర్పడింది. కుల వివక్ష రూపాలు , సమస్యలను గుర్తించి వాటి నిర్మూలనకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అనేక పోరాటాలు నిర్వహించింది. అదే సమయంలో దళితులను, అభ్యుదయ వాదులందరినీ సమీకరించి ప్రతిఘటనోద్యమాలను నిర్వహిస్తోంది. దళితులతోపాటు ఇతర కులాల వారిపై సాగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతోంది. ఏకులంలో పుట్టినా ఏరాజకీయ పార్టీలో వున్నా కులవివక్షను కులవ్యవస్థను నిర్మూలించాలని భావించేవారిని సంఘంలో చేర్చుకుంటోంది. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తోంది. భూమి, బడ్జెట్, దేశసంపదలో వాటాకోసం ప్రభుత్వ ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు మతంతో నిమిత్తం లేకుండా దళితులందరికీ అమలు చేయాలని పోరాడుతోంది. దళితుల ఐక్యతకు కృషి చేస్తున్నది. సామాజిక , ఆర్థిక సమానత్వ సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తోంది. అంతే కాకుండా ఏడున్నర వేల మంది కెవిపిఎస్ కార్యకర్తలతో 11 వేల గ్రామాల్లో సర్వేలు నిర్వహించింది. వివక్ష రూపాలను బహిర్గతం చేసింది. వివక్ష లేదని, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారనే వారు ఆత్మవిమర్శ చేసుకునేలా మీడియా ద్వారా ప్రచారం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారుల దృష్టికి దళితుల సమస్యలను తీసుకెళ్లింది. సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు నిర్వహించింది. బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే తదితర సామాజికోద్యమ నాయకుల జయంతి, వర్ధంతుల సందర్భంగా దళితుల సామాజిక ఆర్థిక సమస్యలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు , రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తోంది. అంబేద్కర్ నిర్వహించిన నాసిక్ దేవాలయ ప్రవేశ ఉద్యమాల స్ఫూర్తితో సంఘం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ప్రతిఘటనోద్యమాలు నిర్వహిస్తున్నది. 2007 అంబేద్కర్ జయంతి సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి రాఘవులు నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలోని 20 మండలాలు 152 గ్రామాలు, 1000 కిలోమీటర్లు 14 రోజుల పాటు సామాజిక చైతన్య యాత్రలు నిర్వహించింది. 69 గ్రామాల్లో వివక్షకు వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాలు చేసింది. హోటళ్లలో రెండు గ్లాసులను ధ్వంసం చేసింది. దళితులను దగ్గరకు రానివ్వని బావుల్లో నీళ్లు తోడారు. అందరితో సమానంగా క్షవరం చేయించారు. స్మశానాల కోసం భూమిని స్వాధీనం చేసుకుని దళితులకు అప్పగించారు. ప్రతి ఏడాది జగ్జీవన్‌రామ్ జయంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నారు.

2008లో రాష్ట్రస్థాయిలో దళిత , గిరిజన , బలహీన వర్గాలు, విద్యార్థి, యువజన, కార్మిక, ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, అభ్యుదయ భావాలు



రెండు గ్లాసుల పద్ధతిని నిలదీస్తున్న దళితులు

గల వ్యక్తులతో కూడిన 75 సంఘాలు రాష్ట్ర స్థాయిలో కెవిపిఎస్ సామాజిక సైకిల్ యాత్ర కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. అదే తరహాలో జిల్లాల్లో 813 సంఘాలు భాగస్వాములయ్యాయి. ఇంకా కులవివక్షకు వ్యతిరేకంగా జన్మభూమి, ప్రజాపథం, దళిత గోవిందం గుట్టురట్టు, శవపేటికలతో ఛలో అసెంబ్లీ, కలెక్టరేట్ ముట్టడి, బడ్జెట్‌లో వాటాకోసం నిరాహార దీక్షలు వంటి అనేక ఆందోళన కార్యక్రమాలు కెవిపిఎస్ నిర్వహించింది.

పోరాటాలతో సాధించిన ఫలితాలు

కెవిపిఎస్ పోరాడి పున్నయ్య కమిషన్‌ను వేయించగలిగింది. అంటరాని తనం కులనిర్మూలనకు ప్రతి వారంలో ఒకరోజు ఎమ్మార్వో, ఎస్,ఐ తదితర అధికారులు కృషి చేయాలని జిఓ నెంబర్ 105ను సాధించుకున్నది. ప్రతి నెల చివరి రోజు రాష్ట్ర వ్యాప్తంగా పౌరహక్కుల దినాన్ని పాటించాలని జిఓ నెంబర్ 128 వచ్చేలా కృషి చేసింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయించింది. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీ ఉండేలా చూసింది. మొత్తం దళితుల కోసం 17 జిఓలు సాధించింది. అసెంబ్లీలో దళితుల సమస్యలను చర్చ జరిగేలా చేసింది. రాష్ట్రంలో వివక్ష అంతం చేయడం అందరి బాధ్యత అనేది గుర్తించేలా చేయగలిగింది. దళితులను , దళితేతరులను చైతన్య పరచగలిగింది. కాని పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అవి అమలయ్యే వరకు పోరాటాలు ఇంకా కొనసాగిస్తామని కెవిపిఎస్ ముందుకు సాగుతోంది. దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలను ప్రతిఘటిస్తోంది. ఎస్సీఎస్టీ కమిషన్ దృష్టికి తెచ్చి పోరాడి ఒత్తిడి తెచ్చే వరకే కాకుండా ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా పోరాటాలు కూడా చేస్తోంది. రాజ్యాంగం పీఠికలో మూడు అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు చట్టసభలలో చేసిన శాసనాలను అమలు చేయడం. అధికార యంత్రాంగం సరిగా అమలు చేయక పోతే ప్రశ్నించి న్యాయం చేయాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉంది. ఈ మూడు ప్రధాన అంశాలలో కూడా దళితులకు అన్యాయం జరుగుతుందని కెవిపిఎస్ గుర్తించింది.

ఇంకా సాధించుకోవల్సినవి

రాజ్యాంగం అమలులోకి వచ్చి 60 సంవత్సరాలు గడుస్తున్నా దళితలు సామాజిక, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు. దళితులపై అమానుషమైన అంటరాని తనం, కుల వివక్ష, అణచివేత, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు కొనసాగుతున్నాయి. చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు, పోలీసులు, అగ్రకుల పెత్తందార్లు ధనిక వర్గాల కొమ్ముకాస్తున్నారు. నిందితులను శిక్షించాల్సిన కోర్టులే అరెస్టు చేయకుండా స్టేలు ఇస్తూ అండగా నిలుస్తున్నాయి. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే చట్టాల అమలుకు ఆటంకంగా మారారు. ప్రధానంగా ఆర్థిక అసమానతలు పోవాలి. సామాజిక అణచివేతకు, ఆర్థిక దోపిడీకి గురవుతున్న వారికి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చూడాలి. 16.2 శాతం ఉన్న దళితులకు జనాభాప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. మొత్తం కేటాయించిన బడ్జెట్‌లో నాలుగు శాతం కూడా ఖర్చు చేయడం లేదు. ఐదు సంవత్సరాల లెక్కలు తీస్తే 10, 208 కోట్ల రూపాయలు దళితేతరులకు ఖర్చు చేశారు. అదే విధంగా భూమి సమస్య పరిష్కారం కాలేదు. దళితులకు ఇచ్చిన భూములను పెత్తందారులు కబ్జా చేసి అనుభవిస్తున్నారు. అమ్ముకుంటున్నారు. అసైన్డ్ భూములను అమ్మకూడదు కొనకూడదన్న చట్టాన్ని సవరించి ఆక్రమిస్తున్నారు. దళితుల సామాజిక ఆర్థిక , సమానత్వ సాధన కోసం "బోధించు , సమీకరించు, పోరాడండని " అడుక్కుంటే వచ్చే బిక్ష పోరాడి సాధించుకుంటే వచ్చేది హక్కు" అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బోధించారు. అంటరాని తనం, కుల వివక్ష, కుల నిర్మూలన, భూమి, బడ్జెట్, సంపద, అభివృద్ధిలో వాటా కోసం , హక్కుల అమలుకు దళితులను, కలిసి వచ్చే శక్తుల్ని కలుపుకుని ఐక్యంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచి సాధించుకోవాలని కెవిపిఎస్ నినాదంగా పెట్టుకుంది.

వివక్ష రూపాలు

కెవిపిఎస్ నిర్వహించిన సర్వేలో కులవివక్ష రూపాలు దాదాపు 86 బహిర్గతమయ్యాయి. అందులో ప్రధానమైనవి రెండు గ్లాసుల పద్ధతి. తెలంగాణా, రాయలసీమ ఉత్తరాంధ్రలో ఇది ఎక్కువగా ఉంది. కోస్తాజిల్లాల్లో కొద్దిగా తక్కుగా ఉంది. కొన్ని చోట్ల దళితులకు క్షురకులు క్షవరం చేయరు. రజకులు బట్టలు ఉతకరు. కొన్ని గ్రామాల్లో రచ్చబండల మీద దళితులను కూర్చోనివ్వరు, హోటళ్లలో సమానంగా కూర్చోనివ్వరు. పండుగల సందర్భగా వివక్ష చూపుతున్నారు. దసరా పండుగ సందర్భంగా జమ్మాకు తీసుకోనివ్వరు. దళితులు ముందుగా తీసుకున్నారని దాడులు చేస్తున్నారు. బస్టాండ్ల దగ్గర కింద కూర్చోవాలి. చాలా చోట్ల దేవాలయ ప్రవేశం లేదు. బలవంతంగా వస్తే శుభ్రం చేసుకోవడం, లేదా దేవాలయాన్నే వెలేస్తున్న సంఘటనలున్నాయి. వినాయక చవితి రోజు అన్ని కులాలు ఏర్పాటు చేసుకున్న చోట దళితులను రానివ్వరు. అగ్రకులాల వీధుల్లో ప్రదర్శన చేయనివ్వరు. విందు భోజనాల సందర్భంగా దళితులకు చివరికి పెట్టడం లేదా విడిగా ఏర్పాటు చేస్తున్నారు. ఇతర కులాలను ఇంట్లో కూర్చోనిచ్చి దళితులను బయట కూర్చోబెట్టి భోజనాలు పెడుతారు. ఇలా అనేక రకాల వివక్షకు దళితులు గురవుతున్నారని కెవిపిఎస్ గుర్తించింది. వాటిని రూపు మాపేందుకు పోరాడుతోంది.

బడ్జెట్‌లో వాటా

రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో (ఎస్సి) లకు 16.2 శాతం (ఎస్టి) లకు 7శాతం నిదులు కేటాయించి ఖర్చు చేయాలని (ఎస్సి,ఎస్టి) నోడల్ ఏజేన్సీలు ఏర్పాటు చేయాలని (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులతో పాటు 25 మంది నిరవధిక నిరహర దీక్షలు ఛలో అసెంబ్లీ నిర్వహించి శాసనసభల అన్ని పార్టీలు మద్దతు సాదించి (ఎస్సి,ఎస్టి) నోడల్ ఏజెన్సీని సాధించింది. స్మశాన స్థలాల కోసం దళితులతో పాటు అన్ని కులాల,మతాల వారికి స్మశాన స్థలాలు కేటాయించాలని శవపేటికలతో కలెక్టరేట్ ముట్టడి ఛలో అసెంబ్లీ నిర్వహించి జి.నెం 1245 సాధించింది అమలుకోసం పోరాడుతున్నది సంక్షేమహస్టళ్ల సమస్యలపై ఉద్యమిస్తున్నది.



హైదరాబాద్‌లో కె.వి.పి.ఎస్. కార్యకర్తలను అరెస్టు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి

30 వసంతాల ప్రత్యేక సంచిక

ఎ.వి.నాగేశ్వరరావు



సమస్యల వలయంలో

ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులు

ప్రపంచీకరణ ముప్పేట దాడిలో ప్రయివేటీకరణ కోరలు చాస్తోంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు ఉద్యోగుల శాతం ఊహించని రీతిలో పెరిగిపోతుంది. వీరు చాలీ చాలని వేతనాలు, సౌకర్యాలతో ఉద్యోగ భద్రత లేక నానా అగచాట్లుపడుతున్నారు. ప్రభుత్వశాఖల్లో వీరి శాతం ఇటీవల బాగా పెరిగింది. ఓ పక్క పెరిగిన ధరలు, ఫీజులు కాంట్రాక్టు ఉద్యోగుల నడ్డి విరిచేయడంతో వారి జీవితాలు అగమ్యగోచరంగా తయారవుతున్నాయి. కొందరు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ పరిస్థితుల్లోనూ కాంట్రాక్టు ఉద్యోగులు ఐక్య పోరాటాలతో కొన్నిచోట్ల విజయాలు సాధించారు.

అంజయ్య సంక్షేమ భవన్ వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళన

ప్రపంచీకరణ విధానాల వలన మన రాష్ట్ర ప్రభుత్వశాఖలలో కాంట్రాక్టీకరణ పెద్దఎత్తున పెరిగింది. రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో నేడు డైరెక్టు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, కంటింజెంట్ పేరిట 5,47,000 మంది పనిచేస్తున్నారు. చాలీచాలని వేతనాలు, ఆ వేతనాలూ ఎప్పుడు చెల్లిస్తారో తెలియని స్థితిలో కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిచేత 10-12 గంటలు పని చేయించుకోవడమే తప్ప, జీతాల బాధ్యత తమకు లేదని అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు నూతన పిఆర్‌సి, గత ఐదేళ్లలో పదిసార్లు డి.ఎ. పెంచిన ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ తదితర ఉద్యోగులకు వేతనాలు పెంచలేదు. కాంట్రాక్టు ఉద్యోగులు విధి నిర్వహణలో మరణించినా పట్టించుకోవడం లేదు. కనీస సౌకర్యాలైన పిఎఫ్, ఇఎస్ఐ అనేక శాఖలలో అమలుకావడం లేదు.

ప్రభుత్వ శాఖల్లో పెరుగుదల

1991 నాటికి రాష్ట్రంలో ఎన్ఎంఆర్, డైలీవేజ్, పార్ట్‌టైం మరి ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులు మాత్రమే ప్రభుత్వ శాఖల్లో, కార్పొరేషన్లలో పనిచేసేవారు. 1995 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా పర్మినెంట్ ఉద్యోగుల కుదింపు, ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం సర్వసాధారణమైంది. వీరి స్థానంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సేవలు చేయించుకొంటున్నారు. 1994లో యాక్ట్-2 ఆఫ్ 94 పేరిట ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వశాఖలు, స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, యూనివర్సిటీల్లో తాత్కాలిక ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌ను నిషేధించింది. 1999 ఫిబ్రవరి 4న ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకొన్న ఒప్పందంలో "కొత్త పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం కావాలి. అనుమతించబడినప్పుడే రిక్రూట్‌మెంట్ జరపబడుతుంది" అని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వశాఖల్లో చేసే పనులను ప్రైవేటుపరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ కన్సార్టియంతో ఒప్పందం చేసుకొంది. ఎపి వ్యాన్ (వాల్యూయాడెడ్ నెట్‌వర్క్) అనే జాయింట్ వెంచర్ సంస్థను ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు ఎసరు తెస్తే, దానిని సిఐటియు బట్టబయలు చేయడంతో ఉద్యోగులు ప్రతిఘటించారు. 2002లో ప్రభుత్వం పూర్తిగా కాంట్రాక్టు ఉద్యోగులతో ఈ-సేవా కేంద్రాలను ప్రారంభించింది. 40 ప్రభుత్వశాఖలు చేసే 270 రకాల పనులను ఈ-సేవా కేంద్రాల ద్వారా చేస్తున్నారు. నాటి నుండి కాంట్రాక్టు నియామకాలు పెరిగాయి. ఈరోజు కాంట్రాక్టు ఉద్యోగిలేని ప్రభుత్వ శాఖ / కార్పొరేషన్ లేదంటే అతిశయోక్తి కాదు. 2004లో 3.45 లక్షలుగా ఉన్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 2009

శుభాకాంక్షలతో...

ఎం. ధనలక్ష్మి

వ్యవసాయాధికారి, ముప్పాళ్ళ

పి. వెంకటేశ్వర్లు

వ్యవసాయవిస్తరణ అధికారి, ముప్పాళ్ళ

శుభాకాంక్షలతో...

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సదా మీ సేవలో

డా॥ కె. జయమ్మ

చిలకలూరి పేట

హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజా సమస్యలను వెలికితీసి
ప్రజలను చైతన్య వంతులను చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 30 వసంతంలోకి
అడుగిడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు

ఉగ్గం శ్రీనివాసయాదవ్

ఎం.పి.టి.సి. పెద్ద మక్కెన, సత్తెనపల్లి మండలం

శుభాకాంక్షలతో...

యేరువ రాయపరెడ్డి

పశువైద్యాధికారి

మరియు

గ్రామీణ పశు వైద్యశాల

సిబ్బంది, తాడికొండ మండలం

HP GAS

RAJASRI GAS AGENCY

D.No. 20-2-85/6, N.R.T. Road, SATTENAPALLI - 522 403,
Guntur Dt, A.P., Ph : 08641, 42
Website : www.hindpetro.com

హైనండి!

HP GAS

Your friendly gas

85a

నాటికి 5,47,000 కు పెరిగారు.

అమలుకు నోచుకోని హామీలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తానని, కాంట్రాక్టు తదితర తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని 2004లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో చేర్చింది. కానీ నేటికీ ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోగా, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు నియామకాలు పెద్దఎత్తున చేపట్టింది. చంద్రబాబునాయుడు ప్రపంచబ్యాంకు జీతగాడన్న కాంగ్రెస్, అవే విధానాలను అమలు చేస్తోంది. తాత్కాలిక, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకపోవడం, పోస్టుల రద్దు, సెల్ఫ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం, ప్రభుత్వశాఖల విభజన వంటి విధానాలను అమలు చేస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి జిఓ నెం. 5ను జారీ చేసింది. ఆందోళన చేయడంతో దాన్ని రద్దు చేసింది.

అమలుకాని జి.ఓ.లు

శాశ్వతమైన పనులలో కాంట్రాక్టు కార్మికులను నియమించకూడదని కాంట్రాక్టు లేబర్ (రెగ్యులరైజేషన్ & ఎబాలిషన్) చట్టం 1970 చెప్తోంది. వేతనాలను 7వ తేదీలోగా చెల్లించాలి. ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు కల్పించాల్సిన సౌకర్యాలు కల్పించకపోతే, ప్రధాన యజమాని (ప్రిన్సిపాల్ ఎంప్లాయర్) ఆ సౌకర్యాలు కల్పించి, కాంట్రాక్టర్ నుండి వసూలు చేసుకోవాలి.

జి.ఓ. 4271 ప్రకారం ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల మినిమమ్ స్కేల్‌లోని కనీస బేసిక్‌ను వేతనంగా చెల్లించాలి. వేతనాలను నెలలో మొదటి తేదీనే చెల్లించాలి. జి.ఓ. 4459 ప్రకారం పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు, 15 క్యాజువల్ లీవులు, మహిళలకు 120 రోజుల మెటర్నరీ లీవును అమలుచేయాలి. జి.ఓ. 90 ప్రకారం వేతనాలను చెక్కులు లేదా బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించాలి. ఈ జి.ఓ.లు అత్యధికమంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అమలు కావడం లేదు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను కాంట్రాక్టర్లు వేతనం నుండి కట్ చేస్తూ, సంబంధిత శాఖలకు చెల్లించడం లేదు. వీరిపై ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోవడం లేదు. అనేక శాఖలలో వేతనాలను 3 నుండి 18 నెలలు ఆలస్యంగా చెల్లిస్తున్నారు.



గనిలో కాంట్రాక్ట్ ఉద్యోగులు

సమస్యల సుడిగుండంలో..

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, చాలీచాలని వేతనాలతో, ఆ వేతనాలూ నెలనెలా రాక ఇబ్బందులు పడుతున్నారు. దీనితోపాటు ప్రభుత్వవిధానాల వలన పెరిగిన ధరలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నెల నెలా వేతనాలు రాకపోవడంతో కుటుంబపోషణ చేయలేక మానసిక క్షోభతో బాధపడుతున్నారు. ప్రైవేటీకరణ విధానాలతో పెరిగిన చదువుల ఖర్చును భరించలేని స్థితిలో ఉన్నారు. అనారోగ్యం పాలైతే వైద్యం చేయించుకొనే స్థితిలేదు.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో గుంటూరు జిల్లాలో 16 నెలలపాటు వేతనాలు చెల్లించలేదు. బడ్జెట్ లేదని, వేతనాలు బకాయిలు చెల్లించలేమని అధికారులు తెలుపుతున్నారు. సక్సెస్ పాఠశాలల్లో పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్లకు నాలుగు లేదా ఐదునెలలకోసారి వేతనాలు చెల్లిస్తున్నారు. మున్సిపల్, పంచాయతీలలో ఎప్పుడు వేతనాలు చెల్లిస్తారో తెలియనిస్థితి నెలకొంది. పాలిటెక్నిక్ కాలేజీలలో కాంట్రాక్టు సిబ్బందికి నాలుగు నెలల వేతన బకాయిలున్నాయి. సాంఘిక సంక్షేమశాఖలో ఏడాదిగా వేతనాలు చెల్లించడం లేదు. మహిళలు, శిశుసంక్షేమ శాఖలో సూపర్‌వైజర్లకు ఆరునెలలకు ఒకసారి వేతనాలు చెల్లిస్తున్నారు. నెలనెలా ఒకటవ తేదీనే కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలను చెల్లిస్తామని 2006 నుండి చెప్తున్న ప్రభుత్వం నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ నిర్దిష్టంగా చర్యలు చేపట్టలేదు. నెలనెలా వేతనాలు రాకుంటే కుటుంబాన్ని పోషించలేమని, కాంట్రాక్టు ఉద్యోగులు వివాహాలను వాయిదా వేసుకొంటున్నారు.

వేతనాలలో ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ నిమిత్తం జీతంలో కోత విధిస్తున్నా ఆ సొమ్ము జమ అవుతుందో, లేదో తెలియని కాంట్రాక్టర్లు పిఎఫ్ స్లిప్పులు, ఇఎస్ఐ కార్డులు ఇవ్వరు. వీటిని అమలు చేయించాల్సిన ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం లేదు. అనారోగ్యం పాలైతే ఇఎస్ఐ ద్వారా వైద్యం చేయించుకునే పరిస్థితి లేదు.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 15 క్యాజువల్ లీవులను అమలుచేయడం లేదు. చట్టాలను చేస్తున్న అసెంబ్లీలోనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు క్యాజువల్ లీవులు అమలుకావడం లేదు. ఉన్నతవిద్యలోని కాంట్రాక్టు లెక్చరర్లతో సహా అనేక శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగినులకు 120 రోజుల ప్రసూతి సెలవు సౌకర్యం అమలవడం లేదు. ఈ సెలవుకు ప్రభుత్వం వేతనాలను చెల్లించడం లేదు. ప్రసూతి సెలవులు అమలు కాకపోవడం వల్ల, ఉన్న ఉద్యోగమూ పోతుందేమోనని పిల్లల్ని కనలేని దుస్థితిలో కాంట్రాక్టు ఉద్యోగినులున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రమాదాలకు లోనైనప్పుడు ప్రభుత్వం పట్టించుకోకుండా కిరాతకంగా వ్యవహరిస్తోంది. విద్యుత్, కోల్, ఉపాధి హామీ, మెడికల్, హెల్త్ ఫారెస్టు, మార్కెటింగ్ తదితర శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగులు మరణిస్తే ఆ కుటుంబాలను ఆదుకోవడం లేదు. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కానీ వారి ప్రాణాలకు ప్రభుత్వం విలువివ్వడం లేదు.

కాంట్రాక్టు ఉద్యోగులు ఇన్ని సమస్యల నెదుర్కొంటుంటే, ఇటీవల అసెంబ్లీలో వీరిపై ప్రతిపక్షాలు లేవనెత్తిన చర్చలో ప్రభుత్వం తరపున చర్చలలో పాల్గొన్న దేవాదాయ శాఖామాత్యులు 'కాంట్రాక్టు ఉద్యోగులకు సమస్యలే లేవని' సమాధానమివ్వడం శోచనీయం. నేడు రాష్ట్రంలో సమస్య లేని ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగి లేడు.

పోరాటాలతోనే విజయాలు

ఈ కాలంలో 'ఏపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు ఉద్యోగుల ఫెడరేషన్' ఆధ్వర్యంలో వివిధ శాఖలు, కార్పొరేషన్లు, పథకాలు, యూనివర్శిటీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఐక్య పోరాటాలతోనే విజయాలు సాధించారు. ఐక్య ఆందోళనలతో ప్రభుత్వం కొన్ని సమస్యలనైనా పరిష్కరించక తప్పలేదు.

వైద్య, ఆరోగ్య రంగాల్లో నర్సులు, ఎ.ఎన్.ఎంలు రెగ్యులర్ పోస్టులు సాధించుకొన్నారు. స్పెషల్ విద్యావాలంటీర్లు (ఎస్‌సి/ఎస్‌టి), నిమ్స్‌లో నర్సులు రెగ్యులరైజ్ అయ్యారు. ద్రవిడ యూనివర్సిటీలో రెగ్యులరైజ్ అయ్యారు. ఆర్టీసీలో రెగ్యులరైజేషన్ సాధించుకొన్నారు. ఇందిరా క్రాంతిపథకం, ఉపాధి హామీలలో హెచ్.ఆర్. పాలసీ సాధించుకొన్నారు. యూనివర్శిటీలు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, టూరిజంలో మినిమమ్ స్కేల్ సాధించుకొన్నారు. మెడికల్ హెల్త్‌లో 2005 పిఆర్‌సి సాధించుకొన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, విద్యావాలంటీర్లు, కాంట్రాక్టు లెక్చరర్లు, ఐటిఐ ఏటీఓలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, యూనివర్శిటీలు, గ్రామీణ నీటి సరఫరా, మార్కెట్‌యార్డ్ సెక్యూరిటీ గార్డులు, ఈ-సేవా తదితర శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పోరాటాలతోనే వేతనాలు పెంచుకొన్నారు. జి.ఓ.లు అమలు చేయించుకొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించి, ఆందోళనలు చేపట్టడం ద్వారానే కొన్ని విజయాలైనా సాధించగలిగారని పై అనుభవాలు తెలియజేస్తున్నాయి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్, ఈలోగా రెగ్యులర్ ఉద్యోగుల మినిమమ్ స్కేల్ వర్తింపజేయడం, కరువుభత్యం, నెల మొదటి తేదీన వేతనాల చెల్లింపు, పిఎఫ్ & ఇఎస్ఐ సౌకర్యాలు అమలుకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలి. ప్రభుత్వంపై ఐక్య ఒత్తిడితో సమస్యలను పరిష్కరించుకోవాలి.

(రచయిత సి.ఐ.టి.యు. రాష్ట్ర నాయకులు)

ప్రజాశక్తి దినపత్రిక 30 సంవత్సరంలోకి
అడుగిడుతున్న శుభసందర్భంలో శుభాకాంక్షలతో...

మహబూబ్ షామియానా

స్టేషన్ రోడ్డు, సత్తెనపల్లి

ప్రొ॥ ఎస్‌కె.మహబూబ్‌వలి

ప్రజాశక్తి 30 వార్షికోత్సవ
శుభాకాంక్షలతో

పాటిబండ్ల వెంకటరత్నమ్మ

ఎం.పి.టి.సి సభ్యురాలు, గుండిమెడ - తాడేపల్లి (మం)

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ సందర్భంగా అభినందనలు

మండల వ్యవసాయ శాఖ కార్యాలయం

కాసరగడ్డ లక్ష్మి ఎ.ఓ.

తాడేపల్లి మండలం

ప్రజాశక్తి మరింత అభివృద్ధి
చెందాలని కోరుకుంటూ...

రాగం దుర్గారావు

ఉండవల్లి సెంటర్, తాడేపల్లి

ఇల్లు, అపార్ట్‌మెంట్ నిర్మాణాలు నాణ్యతగా, సరసమైన ధరలకు చేయబడును

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్

అసిస్టెంట్ ఇంజనీర్, తాడేపల్లి

సయ్యద్ జిలానీ భాషా



శుభాకాంక్షలతో

63 వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

ధరణి కోట శివయ్య ఎ.ఇ.

ఆర్.డబ్లు.ఎస్, ముప్పాళ్ళ

30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

MD ఫ్యాషన్

బ్రాడిపేట, గుంటూరు

శుభాకాంక్షలతో...

సిహెచ్. శేఖర్

కొల్లూరు

ప్రజాశక్తి 30 వసంతాల శుభాకాంక్షలతో...

శ్రీ వెంకట సాయి సీడ్స్

శ్రీ వెంకటసాయి నర్సరీ ఫామ్స్

ధూళిపాళ్ళ

08641235525, 944048043

---

63 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..

గ్రామ పంచాయితీ పరిధిలోని
ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు

మీ గోకరాజు శ్రీనివాసరాజు

సర్పంచ్, పిట్టలవానిపాలెం

గుడిపూడి విజయరావు

ఐదున్నర దశాబ్దాలలో

అభివృద్ధి - ఆచరణ

రాష్ట్రాలు కాని, ప్రాంతాలు కాని వేగంగా అభివృద్ధి చెందటానికి, లేదా వెనకబడటానికి మూల కారణం పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా స్వభావంలోనే ఉందన్న సంగతిని ప్రాంతీయ వేర్పాటువాదులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ లాభం ఆధారంగా నడుస్తుంది. ప్రైవేటు పెట్టుబడిదారుడు ఎక్కడ అధికంగా లాభం వస్తుందనుకుంటే అక్కడే పెట్టుబడులు పెడతాడు. ఆ పెట్టుబడుల వల్ల అక్కడ ప్రజలకు ఉపాధి కలగడం, తద్వారా వారి ఆదాయాలు అధికం కావడం, వారి జీవన ప్రమాణాలు మెరుగవడం జరుగుతుంది.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించి ఐదున్నర దశాబ్దాలు కావస్తున్నది. ఆనాడు ముక్కలుచెక్కలుగా ఉన్న తెలుగుభాష మాట్లాడే ప్రజలంతా ఒక సమైక్య రాష్ట్రంగా ఏర్పడితే సంపూర్ణమైన, సమగ్రమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశించారు. కాని అది జరిగిందా అంటే సమాధానం ప్రతికూలమే. సమైక్య రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు సమసి పోతాయని కూడ భావించారు. కాని అదీ జరగలేదు. ఈ అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. దాని ఫలితంగానే ప్రాంతీయ వేర్పాటు వాద ఉద్యమాలు పెద్ద ఎత్తున చెలరేగాయి. అధికారాన్ని చేపట్టిన పాలకులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించక పోవడంతో అవి మరింత తీవ్రమైన వేర్పాటు వాద ఉద్యమాలకు కారణమయ్యాయి. అభివృద్ధిలో అసమానతలను అధిగమించి అన్ని ప్రాంతాలు వేగంగా ముందుకు పోవడం సంగతి వదిలేసి, అవకాశవాద, స్వార్థపూరిత వేర్పాటువాదులు రాష్ట్రాన్ని ముక్కలు చేయడం ఒక్కటే మార్గం అన్నట్లు రెచ్చగొడుతున్నారు. ఈ పరిస్థితికి కారణం గత ఐదున్నర దశాబ్దాల కాలంలో రాష్ట్రం అవకాశం ఉన్న మేరకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందక పోవడం. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి పాలకులు శ్రద్ధ పెట్టకపోవడంతో ఈ కాస్త అభివృద్ధి సైతం కొన్ని ప్రాంతాలకే పరిమితమయిపోయింది. కొత్తగా కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయనుకుంటే మరికొన్ని ప్రాంతాలు మరీ వెనకబడ్డాయి. అలాగే ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనారిటీలు లాంటి కొన్ని తరగతుల ప్రజల స్థితిగతులు మిగతా వారితో పోల్చుకున్నపుడు మరింత దిగజారాయి. ఇలాంటి అభివృద్ధి తీరుతెన్నులను స్థూలంగా పరిశీలించడమే ఈ వ్యాసం ఉద్దేశం.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలి సంవత్సరాలలో ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక రంగం అంటే ప్రధానంగా వ్యవసాయానిదే ప్రధాన పాత్ర. ద్వితీయ రంగం అయిన ప్రధానంగా పరిశ్రమలు, మాన్యుఫాక్చరింగ్ వాటా, తృతీయ రంగం అయిన ప్రధానంగా సర్వీసుల వాటా స్వల్పంగా ఉండేది. 1960-61లో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ప్రాథమిక రంగం వాటా 63.49 శాతం కాగా, ద్వితీయ రంగం కేవలం 11.49 శాతమే. తృతీయ రంగం 25.02 శాతంగా ఉండేది. ఏ ఆర్థిక వ్యవస్థ అయినా అభివృద్ధి చెందిందని చెప్పడానికి ప్రధానంగా చూసేది పారిశ్రామిక రంగం వాటా ఎంత పెరిగిందన్న అంశాన్నే. 1982-83 నాటికి ద్వితీయ రంగం వాటా 17.5 శాతానికి, 2004-05 నాటికి 23.3 శాతానికి పెరిగింది. తాజాగా 2008-09 నాటికి 24.82 శాతానికి పెరిగింది. 55 ఏళ్లలో ఈ పెరుగుదల పెద్ద చెప్పుకోదగిందేమీ కాదు. మరో వైపున ప్రాథమిక రంగం వాటా ఈ కాలంలో బాగానే తగ్గింది. 1982-83 నాటికి 47.4 శాతానికి, 2004-05 నాటికి 26.9 శాతానికి తగ్గింది. తాజా లెక్కల ప్రకారం 2008-09 నాటికి 24.13 శాతానికి తగ్గింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా తగ్గడం బాగానే ఉంది,

కాని ఇదే స్థాయిలో పారిశ్రామికరంగం వాటా మాత్రం పెరగలేదు. పెరుగుదల ప్రధానంగా సర్వీసుల రంగంలోనే జరిగింది. ఈ తృతీయ రంగం వాటా 1960-61లో 25 శాతం నుండి, 1982-83 నాటికి 35.1 శాతానికి, 2004-05 నాటికి 49.8 శాతానికి పెరిగింది. 2008-09 నాటికి ఇది మరింత ఎక్కువగా 50.95 శాతానికి పెరిగింది.

ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక, ద్వితీయ రంగాలే ఉత్పాదక రంగాలు. ఆ రంగాలు అభివృద్ధి చెందితేనే ఉపాధి కల్పన కూడ బాగా మెరుగవుతుంది. సర్వీసుల రంగం అభివృద్ధి చెందినా దానిలో ఉపాధి కల్పన అంతగా ఉండదు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో మొత్తం పనిచేసే వారిలో వ్యవసాయరంగంపై ఆధారపడే వారిశాతం 1961లో 69 శాతం కాగా, ఇది 2001 నాటికి 59 శాతంగా ఉంది. అంటే సుమారు 27 శాతం స్థూల ఉత్పత్తి జరుగుతున్న వ్యవసాయ తదితర ప్రాథమిక రంగం 59 శాతానికి జీవనాధారంగా ఉంది. జనాభాలో అత్యధికులు వ్యవసాయ రంగంపై ఆధారపడటమే కాకుండా, వీరిలో రైతుల శాతం బాగా తగ్గిపోయింది. వీరు 40 శాతం నుండి 25 శాతానికి పడిపోయింది. అంటే 15 శాతం తగ్గింది. ఇదే సమయంలో వ్యవసాయ కార్మికుల శాతం 29 నుండి 34 కు పెరిగింది. ఓ వైపున ఇలా వ్యవసాయంపై ఆధారపడిన వారు జనాభాలో అత్యధికంగా ఉండటమే కాకుండటమే కాకుండా, వారి స్థితి మరింత దిగజారింది. మరోవైపున మూడింట రెండు వంతుల స్థూల ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమలు, సర్వీసుల రంగాలు అతి తక్కువ జనాభాకు మాత్రమే ఉపాధి చూపకలుగుతున్నాయి. అందులోనూ పెట్టిన పెట్టుబడితో పోల్చుకున్నపుడు ఉపాధి మరీ తక్కువగా ఉండే సర్వీసుల రంగం వాటయే స్థూల ఉత్పత్తిలో సగానికి పైగా ఉంది.

ఇదే సమయంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిలో సైతం ప్రాంతాలకు ప్రాంతాలకు మధ్య, వివిధ తరగతులకు మధ్య అసమానతలు తీవ్రంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను సాధారణంగా కోస్తా, రాయలసీయ, తెలంగాణా అని మూడు ప్రాంతాలుగా చూస్తాము. కోస్తా అంటే అభివృద్ధి చెందిన ప్రాంతమని, రాయలసీమ, తెలంగాణాలు వెనకబడిన ప్రాంతాలు అని భావిస్తాము. కాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఈ కాలంలో అభివృద్ధిలో ముందుంది అనుకునే కోస్తాలో కొన్ని ప్రాంతాలు రాష్ట్రంలోనే అత్యంత వెనకబడిన ప్రాంతాలలో కొన్నింటిగా మారాయి. అలాగే వెనకబడిందనుకున్న తెలంగాణాలో కొన్ని ప్రాంతాలలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలన్నింటికన్నా ముందుండే స్థాయికి ఎదిగాయి. అందుచేత ప్రాంతీయ అసమానతల గురించి రాష్ట్రాన్ని సంప్రదాయంగా చూసే విధంగా కోస్తా, రాయలసీమ, తెలంగాణా- అని మూడు ప్రాంతాలుగా కాకుండా ఐదు ప్రాంతాలుగా చూడాలని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రకారం దక్షిణ కోస్తా, ఉత్తర కోస్తా, రాయలసీమ, ఉత్తర తెలంగాణా, దక్షిణ తెలంగాణా అని చూడాలి. 1995-2000 కాలానికి సంబంధించి రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలపై సెస్‌కు చెందిన ప్రొఫెసర్ సుబ్రమణ్యం అధ్యయనం చేశారు. దాని ప్రకారం తలసరి స్థూల ఉత్పత్తి రీత్యా హైదరాబాదు (రంగారెడ్డితో సహా) ప్రధమస్థానంలో ఉంది. మొత్తం ఐదు ప్రాంతాలలో దక్షిణ కోస్తా అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత వరుసగా దక్షిణ తెలంగాణా, ఉత్తర తెలంగాణా, ఉత్తర కోస్తా, రాయలసీమలు ఉన్నాయి. ఇతర సూచికలను తీసుకున్నా కొన్ని తరతమ భేదాలతో కోస్తా, రాయలసీమ, తెలంగాణా- ఈ మూడు ప్రాంతాలలో ఏ ఒక్క ప్రాంతమూ మొత్తంగా ఒకే విధంగా లేదని అర్థమవుతుంది. 1956 నుండి చూసుకుంటే తెలంగాణా జిల్లాలలో కొన్ని, కోస్తా ప్రాంతం లోని కొన్ని జిల్లాల కన్నా అధిక అభివృద్ధి స్థాయికి చేరుకున్నాయి. తెలంగాణా జిల్లాలు మొత్తంగా తక్కువ అభిస్థాయి నుండి, ఓ మోస్తరు అభివృద్ధి స్థాయికి చేరుకున్నాయి.

రాష్ట్రాలు కాని, ప్రాంతాలు కాని వేగంగా అభివృద్ధి చెందటానికి, లేదా వెనకబడటానికి మూల కారణం పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా స్వభావంలోనే ఉందన్న సంగతిని ప్రాంతీయ వేర్పాటువాదులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ లాభం ఆధారంగా నడుస్తుంది. ప్రైవేటు పెట్టుబడిదారుడు ఎక్కడ అధికంగా లాభం వస్తుందనుకుంటే అక్కడే పెట్టుబడులు పెడతాడు. ఆ పెట్టుబడుల వల్ల అక్కడ ప్రజలకు ఉపాధి కలగడం, తద్వారా వారి ఆదాయాలు అధికం కావడం, వారి జీవన ప్రమాణాలు మెరుగవడం జరుగుతుంది. లాభాలు అధికంగా వస్తాయని పెట్టుబడిదారుడు నమ్మాలంటే అక్కడ పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉండాలి. మౌలిక సదుపాయాలు, సహజ వనరులు, నైపుణ్యంతో కూడిన శ్రమశక్తి- మొదలైనవి అందుబాటులో ఉండాలి. ఇవన్నీ అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనే ఉంటాయి. అందుకే అభివృద్ధి చెందిన ప్రాంతాలకే పెట్టుబడులు అంతకంతకూ అధికంగా తరలి వెళుతుంటాయి. వెనకబడిన ప్రాంతాలు అలాగే ఉండి పోతాయి. ఫలితంగా ప్రాంతాల మధ్య అసమానతలు మరింత తీవ్రమవుతాయి.

ఈ విషయాన్ని సాక్షాత్తు ప్రణాళిక సంఘమే అంగీకరించింది. 11వ పంచ వర్ష ప్రణాళికా పత్రం 'అభివృద్ధి, ప్రాంతీయ అసమానతలు' అన్న అధ్యాయంలో ఇలా చెప్పింది: "11వ పంచవర్షప్రణాళిక ముంగిట్లో ఉన్న మనం దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలలో ప్రాంతాల మధ్య, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య, సమాజంలోని భిన్న సెక్షన్ల మధ్య అసమానతలు గత కొద్ది సంవత్సరాలలో మరింత పెరుగుతున్నాయి. ఈ కాలంలో సాధించిన వేగవంతమైన అభివృద్ధి ప్రయోజనాలు దేశంలోని అన్ని ప్రాంతాలకు, సమాజంలోని అన్ని సెక్షన్లకు సమానంగా అందటం లేదు." దేశంలో కనీస, గరిష్ట తలసరి ఆదాయంలో వ్యత్యాసం 2001-02లో 21.56 శాతం నుండి 2003-04లో 22.71 శాతానికి పెరిగింది. రాష్ట్రాల మధ్య ఆదాయ వ్యత్యాసాలకు సంబంధించి గిని కోఎఫిసియంట్ 2001-02లో 0.2078 నుండి 2004-05లో 0.2409కి పెరిగింది.

ఇలాంటి పరిస్థితిలో పారిశ్రామిక రంగం మరింతగా అభివృద్ధి చెంది ఉపాధి కల్పనను అధికం చేయడం ద్వారా ప్రాంతీయ అసమానతలను, తరగతుల మధ్య అసమానతలను తగ్గించాల్సి ఉంది. కాని వాస్తవ ఆచరణ ఈ దిశగా ఎంత మాత్రం లేదు. గత రెండు దశాబ్దాలలో రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ రంగ భారీ పరిశ్రమ కూడ స్థాపించబడ లేదు. పైగా ఈ కాలంలోనే బిహెచ్‌పివి, ఐడిపిఎల్, రామగుండం, ఎఫ్‌సిఐ, అజాంజాహి, ఆల్విన్స్ లాంటి సంస్థలు మూతబడ్డాయి. చివరికి భెల్-ఎన్‌టిపిసి సంయుక్తంగా స్థాపించతలపెట్టిన విద్యుత్ ఉపకరణాల ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కష్టపడాల్సి వచ్చింది. ఇంతకు ముందే చెప్పుకున్నట్లు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన నూతన పారిశ్రామికవిధానం పెద్దగా ఫలితాలను సాధించలేదు. ప్రైవేటు రంగంలో ఈ కాలంలో స్థాపించిన భారీ పరిశ్రమల సంఖ్య అతి స్వల్పమే. ప్రాజెక్టులు ప్రతిపాదించిన దేశ విదేశీ సంస్థల ప్రతిఒక్క దానికి హడావిడిగా ఆమోదం తెల్పినా, వాస్తవంగా రూపుదాల్చినవి అతి కొద్ది మాత్రమే. గత అయిదేళ్ల కాలంలో ప్రభుత్వం 60కి పైగా సంస్థలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నది. కడప జిల్లాలో బ్రాహ్మణి స్టీల్స్‌తో సహా 17 భారీ పరిశ్రమలు అనుమతులు పొందాయి. వీటిలో నెల్లూరు జిల్లాలో అపాచి, విశాఖలో బ్రాండిక్స్, రంగారెడ్డి జిల్లాలో వజ్రాలు, రత్నాల పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తి ప్రారంభించాయి. ఈ కాలంలోనే అప్రతిష్టాకరమైన వోక్స్ వాగన్ వ్యవహారం జరిగింది. ఈ అవినీతి చర్యల ఫలితంగా అసలువోక్స్‌వ్యాగన్ మహరాష్ట్రకు తరలి వెళ్లింది. సెల్ ఫోన్ల తయారీ సంస్థ నోకియా, హిందూజాలకు చెందిన అశోక్ లేలాండ్, ఇన్‌టెల్ చిప్‌తయారీ సంస్థ, ఫ్రాన్స్‌కంపెనీ ఆల్కటెల్, హొండై కంపెనీలు కూడ తమ ప్రతిపాదనలను విరమించుకొని తమిళనాడుకు వెళ్లిపోయాయి. లక్ష కోట్లతో సైన్స్‌సిటీ, రాజీవ్ నానో టెక్ పార్క్, యూరోపియన్ బేరింగ్స్ కంపెనీ, రెండు వేల కోట్లతో ఎలక్ట్రానిక్ సిటీ లాంటివి ఏమయ్యాయో తెలియవు. కాకినాడ, విశాఖల మధ్య ఓఎన్‌జిసి రిఫైనరీ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఫ్యాబ్ సిటీ నామమాత్రంగా మిగిలింది. టాటాల నానో కార్ల ఫ్యాక్టరీ బెంగాల్ నుండి తరలి పోతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహ్వానించినా పట్టించుకోక పోవడం మన పరిస్థితిని అద్దం పడుతున్నది.

భారీ పరిశ్రమల స్థాపన సంగతి ఇది కాగా, అత్యధిక సంఖ్యలో ఉపాధి కల్పించే, ఎగుమతుల్లో గరిష్ట వాటా కలిగిన చిన్న మధ్య తరహా పరిశ్రమలు పెద్ద సంఖ్యలో దివాళా తీస్తూ ఉండటం మరింత ఆందోళన కలిగిస్తుంది. మన రాష్ట్రంలో 1.53 చిన్న, మధ్య తరహా యూనిట్లు ఉన్నాయి. దాదాపు రు.77,900 కోట్ల పెట్టుబడులు కలిగిన ఈ రంగం 14.40 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నది. రాష్ట్ర పారిశ్రామిక ఉపాధిలో 60 శాతానికి, ఎగుమతుల్లో 40 శాతానికి ఈ రంగమే బాధ్యత వహిస్తున్నది. కాని అవి తగిన రుణ సదుపాయాలు, ముడిసరుకుల సరఫరా, మార్కెటింగ్ తదితర ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. ఆర్థిక మాంద్యం తర్వాత వాటి పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఇలాంటి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మన రాష్ట్రంలో ఏడాదికి రెండు నుండి మూడు వేల చొప్పున మూత పడుతున్నాయి.

రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందాలన్నా, వివిధ ప్రాంతాల మధ్య అసమానతలు తగ్గాలన్నా వివిధ తరగతుల ప్రజల తలసరి ఆదాయం మధ్య అసమానతలు తగ్గాలన్నా పై అంశాలను గమనంలోకి తీసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలి. కాని ప్రస్తుత పాలకులు ఈ దిశలో పయనిస్తాన్నరన్న ఆశలు మాత్రం కనిపించడం లేదు. ప్రజలే దీనికోసం ప్రభుత్వంపై వత్తిడి చేయాల్సి ఉంది.

ప్రజాశక్తి
30 వసంతాల ప్రత్యేక సంచిక

ఎం.కోటేశ్వరరావు

'ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్'

రోజుకు ఆరు వేల మంది చిన్నారులు మరణించడం.. వీరిలో సగం మంది పౌష్టికాహార లేమితో చనిపోవడం.. నేటికీ రోడ్డుపైనే అభాగినులు ప్రసవించడం.. ఏ 'ఆహార భద్రత' కు కొలమానం? ఒకవైపు 'ఆహార సబ్సిడీ' ఎత్తివేస్తూ మరోవైపు 'ఆహార భద్రత' చట్టం అంటున్న పాలకుల మాటల్లో నిజం 'నేతి బీర'లో నెయ్యి చందమే. 'ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్' అని ఆనాడే మన గురజాడ ప్రశ్నించారు. ఆ ప్రశ్నను మన ప్రభుత్వాలు ఒక్కసారన్నా అవలోకనం చేసుకుంటున్నాయో లేదో కానీ ప్రజల్ని మభ్య పెట్టి పబ్బం గడుపుకుంటున్నాయన్నది వాస్తవం. ప్రభుత్వ ఆసుపత్రులను మూలపడేసి 'కార్పొరేట్'లకు పట్టం గట్టే ప్రభుత్వ విధానాల్లో మార్పు రానంతవరకూ 'ఆహార భద్రత' సామాన్యుడికి అందనంత దూరంలోనే ఉంటుంది.

మన దేశంలో రోజుకు ఆరువేల మంది పిల్లలు మరణిస్తున్నారు. వారిలో సగం మంది పౌష్టికాహారం లేక మరణిస్తున్నవారే. మొత్తం రోగుల్లో 22 శాతం మందికి ఈ కారణంగానే జబ్బులు వస్తున్నాయి. దీనివలన ఏడాదికి లక్షా పదిహేను వేల కోట్ల రూపాయలు ఖర్చవుతోంది. ఇలాంటి స్థితిలో అమెరికా మాజీ అధ్యక్షుడు జూనియర్ బుష్ భారతీయులు ఎక్కువగా తింటున్నందునే ధరలు పెరుగుతున్నాయని నోరు పారేసుకున్నాడు. దాన్ని ఖండించటానికీ మన ఘనమైన ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నోటమాట రాలేదు. 'దేశమంటే మట్టికాదోయ్.. మనుషులోయ్' అని తన ప్రఖ్యాత గేయం 'దేశమును ప్రేమించుమన్నా' లో మహాకవి గురజాడ అప్పారావు వందేళ్ల క్రితమే చెప్పారు. అంటే మనుషులు సమగ్రంగా అభివృద్ధి చెందటమే నిజమైన సమగ్రాభివృద్ధికి సూచిక. తాజా సమాచారం ప్రకారం మన దేశంలో కేవలం 54.16 శాతం మంది పిల్లలే వయసుకు తగిన పెరుగుదలతో ఉన్నారు. ఏటా 20 లక్షల మంది పిల్లలు తమ ఆరో పుట్టినరోజు జరుపుకోకుండానే మరణిస్తున్నారు. అలాంటి మానవాభివృద్ధి సూచికల్లో ఆరు దశాబ్దాల స్వాతంత్ర్యం తరువాతా మన రాష్ట్రం చాలా వెనుకబడే ఉంది. తమ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే కాదు తమ పాలనలోనే అని కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అసెంబ్లీలోనూ వెలుపలా సమయం, సందర్భం వచ్చినపుడు చెప్పుకోవటం తెలిసిందే.

వినియోగదారుల కారణంగా రైతాంగం పండించే ధాన్యానికి తగినంత ధర ఇవ్వలేకపోతున్నామని ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఒక సందర్భంలో చెప్పారు. రైతాంగానికి కనీస మద్దతు ధరలు పెరిగిన కారణంగానే వినియోగ ధరలు పెరుగుతున్నాయని కేంద్రమంత్రులు చెబుతున్నారు. ధరలు తాము భరించలేని స్థితిలో ఉన్నాయని ఏ వినియోగదారుడిని కదిలించినా చెబుతాడు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అంటే ఇదే. ఇదే సమయంలో కేంద్రప్రభుత్వం 'ఆహార భద్రత' చట్టం గురించి చెబుతోంది. 'గరీబీ హఠావో' పేరుతో 1970 దశకంలో ఇచ్చిన నినాదం, అప్పటి నుంచి అమలు జరిపిన పథకాలు దారిద్ర్యాన్ని తగ్గించలేకపోయాయి. గత రెండు ద[illegible] ప్రపంచబ్యాంకు రంగంమీదకు వచ్చి, తాను చెప్పిన విధంగా విధా[illegible]ందిస్తే దారిద్ర్యాన్ని హాం ఫట్ అన్నట్లుగా మాయం చేయవచ్చు[illegible] [illegible]దీ అయిపోయింది. ఇప్పుడు దేశంలో దారిద్ర్యాన్ని కొలిచేం[illegible] అనుసరించిన విధానాన్ని అనుసరించాలా లేక పౌరు[illegible] [illegible] కాలరీల (శక్తి) ఆధారంగా

నిర్ణయించాలా అని చర్చోపచర్చలు చేస్తున్నారు. ఈ పూర్వరంగంలోనే 'ఆహార భద్రత' చట్టాన్ని తేవటం అంటే దేశాన్ని ఎవరు పాలించినా ఆరు దశాబ్దాల తరువాతా పేదలకు 'ఆహార భద్రత' కల్పించటంలో విఫలమయ్యామని అంగీకరించటమే. కిలో మూడు రూపాయల ధరకు పేద కుటుంబాలకు నెలకు 25 కిలోల ఆహారధాన్యాలు అందించాలన్నది 'ఆహార భద్రత' చట్టం చెబుతుంది. అంటే మన రాష్ట్రంలో కిలో రెండు రూపాయల బియ్యం పథకం ఎప్పటి నుంచో అమలు జరుగుతున్నందున ఇక్కడి పేదలకు దీనివలన అదనంగా లభించేదేమీ ఉండదు. కేంద్రప్రభుత్వం రూపొందించిన దాని ప్రకారం 1971లో ఒక నెలకు తల ఒక్కింటికి 15.35 కిలోల ఆహారధాన్యాలు వినియోగమవుతున్నట్లు సమాచారం. అదే 1997కు వచ్చేసరికి 12.5 కిలోలకు తగ్గింది. ఈ పదేళ్లలో ఇంకా తగ్గింది. అయినప్పటికీ కేంద్రప్రభుత్వం 'ఆహార భద్రత' చట్టం కింద తలకు ఆరు కిలోలకు మించి ఇచ్చేందుకు ముందుకు రావటం లేదు. అంటే అర్థాకలితో బతకమని చెబుతున్నట్లా? ఒకవైపు ప్రపంచబ్యాంకు 'ఆహార భద్రత' గురించి చెబుతూనే మరోవైపు 'ఆహార సబ్సిడీ' మొత్తాన్ని తగ్గించాలని అప్పులు ఇచ్చేటపుడు షరతులు విధిస్తోంది. వాటిని తు.చ తప్పకుండా అమలు జరుపుతామని అంగీకరించినవారు ఎన్నికల ముందు ఓట్ల కోసం ఎడాపెడా రేషన్‌కార్డులు ఇచ్చారు. అవసరం తీరింది. కొత్త రుణం పుట్టాలంటే ప్రపంచబ్యాంకును సంతృప్తి పరచాలి కనుక ఇప్పుడు కార్డులన్నీ 'బోగస్' అని స్వయంగా ప్రభుత్వమే చెబుతోంది. అర్హులకు కార్డులు ఇమ్మంటే ముందు పాతవాటిలో బోగస్‌వి తొలగించేందుకు వాటిని తనిఖీ చేసే పేరుతో ఏడాది గడిపింది. అయినా బోగస్ కార్డులెన్నో తేల్చలేదు. ఆ పేరుతో కొత్త కార్డులు ఇవ్వటం లేదు. ఇదంతా బియ్యం సబ్సిడీని తగ్గించుకోవటం కోసం అని వేరే చెప్పనవసరం లేదు.

అర్థాకలితో మాడుతూ ఉంటే మనుషుల ఆరోగ్యం సజావుగా ఎలా ఉంటుంది ? ప్రపంచంలో కొత్త రోగం ఏది వచ్చినా మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని తాకకుండా ఉండటం లేదు. మన ప్రభుత్వాలు ప్రపంచబ్యాంకు మొదలు ఎక్కడ దొరికితే అక్కడ అప్పులు తెచ్చి, రోడ్లు నిర్మిస్తున్నాయి. వాటిపై టోల్‌టాక్సును తోలు వలిచి వసూలు చేస్తున్నారు తప్ప మనుషులు ఆరోగ్యంగా ఉన్నారా లేదా అని పట్టించుకోవటం లేదు. ప్రపంచబ్యాంకు నుంచి తెచ్చిన అప్పుతో కొన్నిచోట్ల ఆసుపత్రుల భవనాలు కట్టించింది తప్ప అందులో పనిచేసేందుకు వైద్యులని, ఇతర సహాయక సిబ్బందిని నియమించటం లేదు. ఎక్కడైనా పాత సిబ్బంది ఉన్నా వారు పనిచేసేందుకు అవసరమైన కనీస పరికరాలు లేవు. ఉన్నా అవి పనిచేయవు. అయినా అక్కడకు వచ్చే రోగులకు ఇవ్వటానికి మందులు ఉండవు. పది సంవత్సరాల క్రితం కేంద్రప్రభుత్వం నిర్వహించిన జాతీయ నమూనా సర్వే ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వం తలొక్కింటికి 149 రూపాయలు ఖర్చు చేస్తుంటే, పౌరులు 363 రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఖర్చులో పెద్ద మార్పులేదుగానీ ప్రైవేటు ఖర్చు విపరీతంగా పెరిగింది. ఢిల్లీకి చెందిన 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్ గ్రోత్' సంస్థ నిపుణుల బృందం గతేడాది మే నెల 12న కేంద్ర ప్రణాళికా శాఖ పరిశీలన నిమిత్తం సమర్పించిన ఒక పత్రంలో దారిద్ర్యంలోకి కూరుకుపోతున్న కారణాలుగా వైద్య, ఆరోగ్య ఖర్చు, ప్రైవేటు అప్పులు, వివాహాలు, పండుగలు పబ్బాలు వంటి ఆచార వ్యవహారాలకు చేసే ఖర్చులున్నాయని పేర్కొన్నారు. పరిశీలన జరిపిన కుటుంబాలలో సగం మంది ఆరోగ్యం కోసం అప్పులపాలై, దారిద్ర్యంలోకి వెళ్లిన వారేనని పేర్కొన్నారు. ప్రైవేటు వైద్యంపై ఆధారపడటం ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. ఇటీవల రాష్ట్రంలో విస్తరించిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేద, మధ్యతరగతి చికిత్స కోసం వెళితే ఇంక అంతే సంగతులు, ఉన్న కొద్దోగొప్పో పొలం, ఇల్లూ అమ్ముకోవాల్సిందే. లేకుంటే చివరకు రోగి చచ్చినా తమ డబ్బు చెల్లించకపోతే శవాన్నీ ఇవ్వని సదరు ఆసుపత్రుల ఉదంతాలు ఎన్నో. అన్ని తరగతుల వారికీ అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేసి, కార్పొరేట్ ఆసుపత్రులకు వందల కోట్ల రూపాయలను కట్టబెట్టే పథకాలను ప్రభుత్వం రూపొందించి, అమలు జరుపుతోంది. ఏజన్సీ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు మరీ ఘోరం. ఆరోగ్య సంరక్షణకు నిరోధ చర్యలూ లేవు, నివారణా చర్యలూ లేవు. మరోవైపు ఆరోగ్యాన్ని హరించి, రోగాలపాల్జేసే మద్యం ఏరులై పారించేందుకు లక్ష్యాలను నిర్ణయించి మరీ తాగించేందుకు పూనుకుంది.

ఇటువంటి స్థితిలో రాష్ట్రంలో పౌరుల ఆరోగ్యం, శక్తి అంతంతమాత్రంగా ఉండటంలో ఆశ్చర్యం లేదు. దీనివలన కుటుంబాదాయంతో పాటు రాష్ట్ర సంపద పెరగటానికీ ఆటంకం కలుగుతోంది.

'ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్' అన్న గురజాడ మాటలు మనకు అక్షరాలా వర్తిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2005-06వ సంవత్సరంలో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో ఎదుగుదల సరిగా లేని, వయస్సుకు తగ్గ బరువులేని పిల్లల సంఖ్య, పెద్దల సంఖ్య నానాటికీ పెరుగుతోందని వెల్లడైంది. రక్తహీనత ఉన్న మూడేళ్లలోపు పిల్లలు 1998-99లో 72.3 శాతం ఉంటే 2005-06 నాటికి 79 శాతానికి పెరిగారు. ఇదే తీరు 15-49 సంవత్సరాల స్త్రీ, పురుషులలోను కనిపించింది. గర్భిణుల సంక్షేమానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని చెప్పినప్పటికీ ఆ సమయంలో రక్తహీనత ఉన్నవారి శాతం 41.8 నుంచి 56.4 శాతానికి పెరిగింది. తల్లీ పిల్లలకు ప్రాణహాని లేకుండా చూసేందుకు ప్రతి ప్రసవం నిపుణుల పర్యవేక్షణలో జరగాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. దానిని మన ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించినప్పటికీ ఆచరణలో అందుకు అవసరమైన వసతులు, సిబ్బందిని ఏర్పాటు చేయటంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. బాలింతలను గెంటేసిన ప్రభుత్వ ఆసుపత్రులు, రోడ్డు మీద ప్రసవించిన అభాగినుల వంటి ఉదంతాలు రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉండటానికి ఇదే కారణం.

ప్రధాన రాష్ట్రాల్లో ఆహారంపై ఖర్చు వివరాలు

రూరల్, అర్బన్ ఏరియాల్లో

రాష్ట్రాలు	తృణధాన్యాలపై నెల తలసరి ఖర్చు		ఆహారంపై తలసరి నెల ఖర్చు		మొత్తం ఖర్చులో తృణధాన్యాల ఖర్చు శాతం		మొత్తం ఖర్చుతో ఆహారంపై శాతం	
	రూరల్	అర్బన్	రూరల్	అర్బన్	రూరల్	అర్బన్	రూరల్	అర్బన్
ఆంధ్రప్రదేశ్	118	132	381	508	16	10	52	37
అస్సాం	155	176	409	633	22	13	57	46
బీహార్	139	153	323	436	26	18	60	50
చత్తీస్‌ఘడ్	122	142	272	415	23	14	51	40
గుజరాత్	96	101	432	564	12	7	54	40
హర్యానా	86	95	480	526	9	7	47	39
జార్ఖండ్	133	159	322	519	24	14	58	46
కర్నాటక	90	120	327	468	14	10	52	40
కేరళ	113	112	506	579	9	7	40	34
మధ్యప్రదేశ్	87	104	264	409	17	10	51	41
మహారాష్ట్ర	100	119	372	588	13	7	48	35
ఒరిస్సా	116	132	265	452	25	12	58	42
పంజాబ్	92	101	511	596	8	6	43	37
రాజస్థాన్	113	117	405	508	15	10	53	43
తమిళనాడు	84	97	368	486	12	8	50	40
ఉత్తరప్రదేశ్	112	116	405	437	15	12	53	44
వెస్ట్‌బెంగాల్	142	139	371	551	23	10	59	40
భారతదేశం	115	119	363	517	17	9	52	39

కె.ఎస్.వి. ప్రసాద్

నిలకడలేని వ్యవసాయం

రాష్ట్రంలో వ్యవసాయం ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. సాగు విస్తీర్ణం, దిగుబడులు, ఉత్పాదకత ఇలా ఏ విషయంలో చూసినా హెచ్చు తగ్గులు కొనసాగుతున్నాయి. వ్యవసాయ వృద్ధిలో అస్థిరత్వం తిష్ట వేసింది. ఎగుడు దిగుడు ప్రయాణంతో కునారిల్లుతున్నది. వర్షపాతం గురించి చెప్పనే అవసరం లేదు. తీవ్ర వర్షాభావం, భారీ వర్షాలు, వరదలు సేద్యం సజావుగా జరగడానికి ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రభుత్వ విధానాల వల్ల కాల్వల కింద సాగు విస్తీర్ణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. వ్యవసాయదారుల్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని, రైతురాజ్యం నడుస్తోందని ఆరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఊదరగొడుతున్నా వాస్తవంలో ఆ జాడ కానరావడంలేదు.



వాతావరణం అనుకూలించి మంచి వర్షాలు పడి పంటలు పండి దిగుబడులొస్తే ఆ సానుకూలతను ప్రభుత్వం తన ఘనతగా చెప్పుకుంటోంది. అదే ప్రకృతి ప్రకోపించి సేద్యం బాగా జరగకపోతే మాత్రం ఆ తప్పంతా ప్రకృతిపై నెట్టివేస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాక మునుపు వరుస కరువుల వల్ల వ్యవసాయం. కుదేలవగా కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన తర్వాత మంచి వర్షాలు కురిస్తే వరుణుడు తమ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ నేతలు పిట్టలదొర ప్రగల్భాలు పలికారు. గత సంవత్సరం తీవ్ర కరువొచ్చింది. మరి అప్పటి దాకా కాంగ్రెస్‌లో ఉన్న వరుణుడు పార్టీ మారినట్లా? వందేళ్లలో చూడని వరదలు గత ఏడాది వచ్చాయంటే ఏ విధ్వంసక శక్తి కాంగ్రెస్‌లో చేరినట్లు? ముఖ్యమంత్రులు, మంత్రుల వాదనలు ప్రతిపక్షాలను గేలి చేయడానికి సమస్య నుండి తప్పించుకోడానికి ఉపయోగపడతాయి మినహా ఎదురైన సమస్యలకు పరిష్కారం చూపబోవు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రం. వ్యవసాయం బాగుంటేనే అభివృద్ధి. కాని అంత ముఖ్యమైన సేద్యపురంగం ప్రభుత్వాల నిరాదరణకు గురవుతున్నది. వ్యవసాయ వృద్ధి రేటు పెంచడానికి సరైన విధానాలు అవలంబించని కారణంగా ఆ రంగ వృద్ధిరేటుకాని, రైతుల స్థితిగతులుకాని మెరుగు పడకపోగా అంతకంతకు దిగజారుతున్నాయి. వ్యవసాయం గిట్టుబాటుకాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకుంటున్నా వాస్తవంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు తాత్కాలిక ఉపశమనానికి తప్ప వ్యవసాయోత్పత్తులను పెంచడానికి, ఆ రంగంపై ఆధారపడ్డ వారి జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి ఉద్దేశించినవి ఎంతమాత్రం కావు. అందుకే వ్యవసాయాభివృద్ధి, దిగుబడులు స్థిరంగా ఉండటమో లేక స్థిరమైన పెరుగుదల లేకుండా ఎగుడుదిగుడులకు గురికావడమో జరుగుతున్నది. వ్యవసాయరంగంలో నాలుగు శాతం వృద్ధిరేటు సాధిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నినాదం ఎత్తుకున్నా అమలుపై చిత్తశుద్ధి కొరవడింది. వ్యవసాయంపై అత్యధిక ప్రజలు ఆధారపడ్డారు కనుక సహజంగానే రాష్ట్ర అభివృద్ధి వ్యవసాయంతో ముడిపడి ఉంటుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో ఈ రంగం వాటా ఎక్కువ ఉండటం సహజం. రాష్ట్ర నికర స్థూలోత్పత్తి 2008-09లో రూ.2.26 లక్షల కోట్లుగా అంచనా వేయగా వ్యవసాయరంగం వాటా రూ.56.90 వేల కోట్లు. వ్యవసాయం, పశు గణాభివృద్ధి, మత్స్యశాఖ, అడవులు కలుపుకొని వ్యవసాయరంగంగా పేర్కొంటున్నారు. జిఎస్‌డిపిలో సేవా రంగం వాటా రూ.1.19 లక్షల కోట్లు,

అపూర్వ పుస్తక సేకరణ
స్వామి డా॥ వెలగా వెంకటప్పయ్య
అమ్మోరి విక్రమ్, సజ్జా
రేపల్లె. Cell : 9392055...

ప్రజాశక్తి 30 వసంతాల
శుభాకాంక్షలతో...

శ్రీతల తోటి రామకోటయ్య

టెలికం మెకానిక్, బి.ఎస్.ఎన్.ఎల్ సత్తెనపల్లి

ప్రజాశక్తి మరింత
అభివృద్ధి చెందాలని కోరుకుంటూ

ప్రొ॥ శ్రీనివాసరెడ్డి

ప్రకాష్ వైన్స్

కృష్ణనగర్ - తాడేపల్లి

శుభాకాంక్షలతో...

విద్యార్థినీ, విద్యార్థులకు, అధికారులకు, సిబ్బందికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, 30 సంవత్సరాల
ప్రజాశక్తి దిన పత్రికకు అభినందనలు తెలుపుతూ..

వి. వెంకటేశ్వరరావు

హాస్టల్ వార్డెన్
సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం
మురికిపూడి చిలకలూరిపేట (మం)

Dr. M. RAMESH BABU, M.D., D.G.O.,

Happy
Indipendence day

JAYA NURSING HOME

Kalamandir Centre, Chilakaluripet,

Tel - Nos. 254322 (H) 255222 (R)

ప్రజాశక్తి దినపత్రిక 30 వసంతాలు
పూర్తి చేసుకొన్న సందర్భంగా
& స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..



మండల ప్రజానికానికి మరియు
అధికారులకు విద్యర్థినీ విద్యార్థులకు
మీరు అభిమానించే

అమృతపూడి కోటయ్య

ఎం.పి.పి. శావల్యపురం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కె.వి. బాస్కరరావు
బాపూజీ థియేటర్ - చిలకలూరిపేట

అనిల్ ఎయిర్ స్టైల్స్ జంట్స్ బ్యూటీ పార్లర్

ఇనగంటి జగదీష్ టి.డి.పి కౌన్సిలర్
జిల్లా ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షులు - చిలకలూరిపేట

(సన్నపురెడ్డి) శ్రీ సాయిరాం క్లినిక్
డా॥ ఆర్. శివప్రసాద్

రాధిక స్వీట్స్ చౌత్రాసెంటర్ &
కళామందిర్ సెంటర్ - చిలకలూరిపేట

హోటల్ శాంతి
మార్కెట్ సెంటర్ - చిలకలూరిపేట

శ్రీ శ్రీనివాస మల్ల హాస్పటల్
ఎన్.టి.ఆర్ సెంటర్ - చిలకలూరిపేట

దార్ల ఎలియా
7వ వార్డు రేషన్ డీలర్ - చిలకలూరిపేట

డా॥ ఆర్. శ్రీనివాసరావు
పసుమర్రు

పారిశ్రామిక రంగం వాటా రూ.50.15 వేల కోట్లు. ఏటా పెరుగుతున్న జిఎస్‌డిపి వృద్ధిరేటులో సేవారంగం, శ్రామిక రంగం వృద్ధిరేటు స్థాయిలోనైనా వ్యవసాయవృద్ధిరేటు పెరగడంలేదు. 2008-09 జిఎస్‌డిపిలో సేవారంగం వృద్ధిరేటు 9.54 శాతం, పారిశ్రామిక రంగం వృద్ధిరేటు 1.20 శాతం కాగా వ్యవసాయరంగ వృద్ధిరేటు 0.89 శాతం. వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా వృద్ధిరేటు రెండు, మూడు శాతం వద్దనే కొట్టుమిట్టాడుతున్నది.

రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన భూమిని వ్యవసాయేతర అవసరాలకు వాడటం పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 1956లో 15.24 లక్షల హెక్టార్లు ఆ విధంగా వినియోగమవుతుండగా పదేళ్ల క్రితం అంటే 2000-01లో వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించే భూమి 25.19 లక్షల హెక్టార్లకు, 2008-2009కి వచ్చేసరికి 26.52 లక్షల హెక్టార్లకు చేరుకుంది. నికరంగా సాగు చేస్తున్న భూమి 1956లో 112.91 లక్షల హెక్టార్లు, 2000లో 112.21 లక్షల హెక్టార్లు. 2009కి వచ్చేసరికి 109.58 లక్షల హెక్టార్లకు తగ్గింది. అంటే ఐదున్నర దశాబ్దాలకాలంలో సాగు తగ్గుతున్నట్లు ప్రమాద సంకేతాలందుతున్నాయి. సాగునీటి వసతి విషయానికొస్తే పరిస్థితి దయనీయంగా ఉంది. నికరంగా కాల్వల కింద 2000లో 16.49 లక్షల ఎకరాలు సాగుకాగా 2009లో 16.7 లక్షల హెక్టార్లు సాగవుతున్నాయి. ఆరేళ్లుగా రూ.50 వేల కోట్ల ఖర్చుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా జలయజ్ఞం నిర్వహించినా నికర సాగు ఏ మాత్రం పెరగలేదు. చెరువుల కింద సాగు 7.27 లక్షల హెక్టార్ల నుండి 6.48 లక్షల హెక్టార్లకు తగ్గింది. ఇందిరమ్మ చెరువులకు వందలాది కోట్ల ప్రపంచబ్యాంక్ నిధులు వెచ్చించినా పరిస్థితిలో మార్పు రాలేదు. విద్యుత్‌తో నడిచే

బోరుబావుల కింద సాగు మాత్రం గణనీయంగా పదేళ్లలో 19.54 లక్షల హెక్టార్ల నుండి 23.23 లక్షల హెక్టార్లకు పెరిగింది.

పంటల సాగు విస్తీర్ణంలో, దిగుబడుల్లో, ఉత్పాదకతలో హెచ్చు తగ్గులు కొనసాగుతున్నాయి. ఎప్పుడు ఏ విధంగా ఉంటుందో గ్యారంటీ లేదు. ఆహార ధాన్యాలు తీసుకుంటే 2000-01లో 76.73 లక్షల హెక్టార్లలో, 2008-09లో 74.42 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. కరువు, వరదలు రావడంతో 2009-10లో సీన్ మారిపోయింది. 65.90 లక్షల హెక్టార్లలోనే ఆహార పంటలు సాగయ్యాయి. వరి 2000-01లో ఖరీఫ్, రబీ కలుపుకొని 42.43 లక్షల హెక్టార్లలో సాగయింది. పదేళ్లలో సాగు తగ్గుతూ పెరుగుతూ ఉంది. 2009-10లో 33.52 లక్షల హెక్టార్లకు తగ్గింది. కొన్ని సంవత్సరంలో 28 లక్షల హెక్టార్లకు పడిపోయింది. జొన్న సాగు 6.77 లక్షల హెక్టార్ల నుండి 3.79 లక్షల హెక్టార్లకు తగ్గింది. వాతావరణం అనుకూలించిన 2008లో సైతం జొన్నసాగు 2.79 లక్షల హెక్టార్లకు పడిపోయింది. మొక్కజొన్న 5.28 లక్షల హక్టార్ల నుండి 7.88 లక్షల హెక్టార్లకు పెరిగింది. పప్పుధాన్యాలు 19.02 లక్షల హెక్టార్ల నుండి 19.45 లక్షల హెక్టార్లయింది. వర్షాలున్నా 2008లో 17.71 లక్షల హెక్టార్లలోనే పప్పుధాన్యాలు సాగయ్యాయి. వేరుశనగ 18.74 లక్షల హెక్టార్ల నుండి 12.94 లక్షల హెక్టార్లకు తగ్గింది. 2008లో 17.66 లక్షల హెక్టార్లలో సాగైంది.

2000-01లో 160.27 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడులు లభించాయి. 2009-10లో 152.9 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడులొచ్చాయి. వాతావరణం అనుకూలించడంతో 2008-09లో రికార్డుస్థాయిలో 204.21 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు లభించాయి. దీనిలో ప్రభుత్వ ఘనత ఏమీ లేదు. వాతావరణ అనుకూలించడమే కారణం. వాతావరణ అననుకూల పరిస్థితులతో మరుసటి ఏడాదిలో దిగుబడులు పడిపోయాయి. ఈ ధోరణి ఆ ఒక్క సంవత్సరానికే పరిమితం కాలేదు. అంతకు ముందు సంవత్సరాల్లో వర్షాలు బాగా కురిసినప్పుడు కూడా దిగుబడుల్లో ఒక్కోసారి తగ్గుదల కనబడుతోంది. అన్ని సంవత్సరాల్లో ఒకే విధంగా దిగుబడులు రావట్లేదు. బియ్యం 2000-01లో 124.58 లక్షల టన్నులు లభించగా 2008-09లో 142.41 లక్షల టన్నులు, 2009-10లో 106.5 లక్షల టన్నులు లభించాయి. ఈ దశాబ్దంలో 80-90 లక్షల టన్నుల వద్ద ఊగిసలాడిన సంవత్సరాలూ ఉన్నాయి. ఉత్పాదకత విషయంలోనూ అంతరాలున్నాయి. బియ్యం ఒక హెక్టారుకు 2000-01లో 2,936 కిలోలు లభించగా 2008-09లో 3,700 కిలోలు, 2009-10లో 3,177 కిలోలు లభించాయి. అత్యధిక సంవత్సరాలు 2,500 కిలోల నుండి 2,900 కిలోల మధ్య ఉత్పాదకత కొట్టుమిట్టాడింది. జొన్నలు, పప్పుధాన్యాలు, వేరుశనగ తదితర పంటల ఉత్పాదకతలో పెరుగుదల మాటెలా ఉన్నా కనీసం స్థిరత్వం సాధించలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి ధ్యేయంగా అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినా ఫలితం లేదు.

ఆహార ధాన్యాల దిగుబడులు

సంవత్సరం	సాగైన విస్తీర్ణం లక్షల హెక్టార్లు	దిగుబడులు లక్షల టన్నులు
2000-01	76.73	160.27
2001-02	70.56	148.36
2002-03	62.89	106.55
2003-04	68.07	136.97
2004-05	62.66	133.94
2005-06	71.68	169.50
2006-07	72.74	162.29
2007-08	73.87	198.17
2008-09	74.42	204.21
2009-10	65.90	152.90

గ్రామపంచాయితీ నందివెలుగు

తెనాలి మండలం, గుంటూరుజిల్లా

పాలకవర్గం

నవనీతం శ్రీనివాసరావు	షేక్ ఆరిఫ్ వున్నీసా
మురికి పూడి రోజారాణి	యక్కటి సుబ్రహ్మణ్యం
కళ్యాణం పుట్లమ్మ	షేక్ బాషీద్
పేరం శ్యామ్ ప్రసాద్	బెజ్జం పాములు
కటికి కోటేశ్వరరావు	శ్రీపతి రామమోహన్‌రావు
పేరం నరేష్‌కుమార్	మన్నవ అన్నమ్మ

మంగా కోటేశ్వరరావు
సర్పంచ్

తిన్నలూర శ్రీనివాసరావు
ఉపసర్పంచ్

యర్రంశెట్టి వెంకటేశ్వర్లు
పంచాయితీ కార్యదర్శి

శుభాకాంక్షలతో...

ప్రజాశక్తి 29 వసంతాలు పూర్తి చేసుకుని
30 వసంతంలోకి అడుగిడుతున్న
సందర్భంగా శుభాకాంక్షలతో...

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్

సత్తెనపల్లి

సిహెచ్. మహేష్ కుమార్, సి.ఐ.
డి.హనుమానాయక్, ఎస్.ఐ.
కె.ప్రభాకర్, ఎస్.ఐ.
మరియు సిబ్బంది

అభివృద్ధి పథంలో

గోరంట్ల గ్రామపంచాయితీ

గుంటూరు రూరల్ మండలం, గుంటూరు

శ్రీ కందుల సుబ్బారావు
సర్పంచ్

జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు

* గుంటూరు అమరావతి రోడ్డును 4 కోట్లతో విస్తరణ * 90 లక్షలతో 2. 0 హెచ్.ఎస్.ఆర్.లు నిర్మాణం * గ్రామపంచాయితీ నిధులు 95.00 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం * గ్రామ పంచాయితీ నిధులు + 12వ ఆర్థిక సంఘం నిధులు 20.00 లక్షలతో పైపు లైను విస్తరణ * గ్రామపంచాయితీ నిధులు మరియు ఎస్.ఎఫ్.సి. గ్రాంటుతో శ్మశానాలు 15.00 లక్షలతో అభివృద్ధి * రూ.60.00 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు ఉడా మరియు పంచాయితీ నిధులతో

శ్రీ కందుల సుబ్బారావు సర్పంచ్	శ్రీమోపర్తి ప్రసాద్ కార్యదర్శి	శ్రీ నల్లిబోయిన గంగయ్య 1వ వార్డు	శ్రీ ఆవుల సాంబశివరావు 2వ వార్డు	శ్రీ అరిగెల మల్లయ్య 3వ వార్డు
శ్రీ దాది శ్రీనివాసరావు 4వ వార్డు	శ్రీమతి బోడపాటి జయమ్మ 5వ వార్డు	శ్రీమతి గౌరా కత్రేణమ్మ 6వ వార్డు	శ్రీమతి చదర్ల నాగజ్యోతి 7వ వార్డు	శ్రీ అల్లడి సుబ్బారావు 8వ వార్డు
శ్రీమతి డొక్కు సుధారాణి 9వ వార్డు	శ్రీమతి చలువాది శౌరాలు 10వ వార్డు	శ్రీ రావెల శంకర్ 11వ వార్డు	శ్రీమతి డొక్కు వెంకట లక్ష్మి 12వ వార్డు	శ్రీ మండెపూడి పురుషోత్తం 13వ వార్డు
శ్రీమతి రాచకొండ సమతాప్రియాంక 14వ వార్డు	శ్రీ అరిగెల రవి 15వ వార్డు	శ్రీయర్రంశెట్టి వేణుగోపాల్ 16వ వార్డు	శ్రీమతి బోనబోయిన తిరుపతమ్మ 17వ వార్డు	శ్రీమతి లక్కాకుల బాలశౌరాలు 18వ వార్డు

92a


శుభాకాంక్షలతో...
ట్రాన్స్కో సబ్ డివిజన్ టౌన్
తెనాలి
జె. హరిబాబు
ఎ.డి.ఇ. తెనాలి టౌన్
ముస్తాక్ అహ్మద్
ఎ.ఇ. డి-1, తెనాలి
ఎ. రమేష్‌బాబు
ఎ.ఇ. డి-2, తెనాలి
పి.కృష్ణారావు
ఎ.ఇ. తెనాలి రూరల్
కె.ఎన్. సురేంద్ర కుమార్
ఎ.ఇ. డి-3, తెనాలి

శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి దినపత్రిక
30 వసంతాలు పూర్తి చేసుకున్న
సందర్భంగా మరియు
స్వాతంత్ర్య దినోత్సవము సందర్భముగా
పాత్రికేయులకు, పాఠకులకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, కాంట్రాక్టర్లకు
శుభాకాంక్షలు
వి.సి. నరసింహారెడ్డి, కాంట్రాక్టర్,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
వినుకొండ - నియోజకవర్గం

బాపట్ల నియోజకవర్గంలోని
ప్రజారాజ్యం పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, ప్రజలందరికీ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
జి. కె. నాయుడు
ప్రజారాజ్యం పార్టీ నాయకులు, బాపట్ల, గుంటూరుజిల్లా

అభివృద్ధి పథంలో

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

పెనుమాక గ్రామ పంచాయతీ

తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

కళ్ళం పానకాలరెడ్డి
సర్పంచ్

పాలకవర్గం:

కళ్ళం పానకాలరెడ్డి, సర్పంచ్

మేకా శివారెడ్డి, ఉపసర్పంచ్

కోటిపల్లి మాణిక్యాల రావు, గోపిదేవి శ్రీనివాసరావు
వుయ్యూరు వెంకటేశ్వరరావు, శ్రీమతి మేకా వెంకటేశ్వరమ్మ
షేక్ సుభానీ, వాసుమళ్ళ మరియదాసు, రాయపూడి నిర్మలాదేవి,
తురకా నరేష్, గరికె అనంతయ్య, మల్లవరపు కోటేశ్వరి,
కట్టెపోగు సాంబశివరావు, బోయిన మద్దెమ్మ వల్లబాపురం సుబ్బారావు

ఎంపిటిసిలు: మేకా సుధాకరరెడ్డి, పచ్చల విజయకుమార్

పంచాయతీ సెక్రటరీ : **అన్నపరెడ్డి రాధాకృష్ణకుమారి**

ఎం. రాజారావు, జూ॥ అసిస్టెంట్ **ఎం. సురేంద్రనాథ్**, బిల్లు కలెక్టరు

సిబ్బంది : ఎం. శ్రీనివాసరావు, బొక్కా శోభన్‌బాబు, కన్నయ్య,
పాయల సాంబశివరావు, ఇ.రమేష్, ఇ. సాంబయ్య, బి.బాబురావు, డి.రాజా.

అభివృద్ధి పనులు :

గ్రామ పంచాయితీ నిధుల నుండి 15 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణం,
మండల పరిషత్ నిధుల నుండి 20 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణం
గ్రామంలో వివిధ ప్రాంతాల్లో రూ 30 లక్షలతో డ్రైన్ల నిర్మాణం
పేదలు నివశించే ప్రాంతంలో 25 లక్షలతో వాటర్ ట్యాంకు నిర్మాణం
గ్రామం లో పైలెట్ ప్రాజెక్టు 18 లక్షలతో నిర్మాణం
గ్రామంలో హైస్కూల్, ఎలిమెంటరీ పాఠశాలలు జిల్లా పరిషత్ నిధులతో, రాజీవ్ విద్యామిషన్ నిధులతో
రూ. 42 లలక్షలతో నిర్మాణం. నెల నెల వివిధ పెన్షన్లు 330 మందికి రూ.81, 600/-
ప్రతి సంవత్సరం దాతల సహకారంతో ఎలిమెంటరీ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

అభివృద్ధి పథంలో

కొలనుకొండ గ్రామపంచాయితీ

తాడేపల్లి మండలం

శ్రీమతి కాట్రగడ్డ నాగేశ్వరమ్మ, శివరామకృష్ణయ్య సర్పంచ్

కంచర్ల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్

మేఘవత్ వెంకటేశ్వరరావు, ఎం.పి.టి.సి. మెంబరు

వార్డు మెంబర్లు

శ్రీమతి కాట్రగడ్డ సామ్రాజ్యం 1వ వార్డు
శ్రీమతి బాగావత్ సుమతి 2వ వార్డు
కాట్రగడ్డ శివరామ కృష్ణయ్య 4వ వార్డు
తిన్నలూరి సాంబయ్య 5వ వార్డు
కాకి బాబురావు 6వ వార్డు
బాణావత్ కోటానాయక్ 7వ వార్డు
శ్రీమతి కంచర్ల సుబ్బాయమ్మ 8వ వార్డు
కాలగడ్డ బిక్షాలు 9వ వార్డు
శ్రీమతి గుమ్మలంపాటి బిక్షాలు 10వ వార్డు

అభివృద్ధి పనులు :-

	సి.సి రోడ్లు	సి.సి సైదు డ్రైన్లు	నీటి సరఫరా పథకలు
★ గ్రామ పంచాయితీ నిధులతో చేపట్ట బడిన పనులు	11,25,000	9,00,000	2,60,000
★ మండల పరిషత్ మరియు ఇందిరమ్మ గ్రాంటు క్రింద	11,00,000	4,00,000	1,10,000
★ స్వజల ధార క్రింద మంచినీటి పథకము క్రింద వాటర్ ట్యాంక్ మరియు పైపులైన్‌ల నిర్మాణము	-----	-----	8,00,000
	22,25,000	13,00,000	11,60,000

మొత్తం 46, 85,000/- లలో అభివృద్ధి పథకములు చేపట్టడమైనది.
- ఇందిరమ్మ పథకము క్రింద 60 మంది నిరు పేదలకు ఇళ్ళ పట్టాలు
- ఇందిరమ్మ పథకము క్రింద 165 మందికి పక్కా గృహాలు నిర్మాణము
- ఇందిరమ్మ పథకము క్రింద 124 మందికి వృధాప్య, వితంతు, వికలాంగ ఫించనులు మంజూరు చేయడమైనది. - దేవభక్తుని ప్రసాదు రూ. 6 లక్షలతో స్మశానం కాంపౌండ్ గోడ నిర్మాణం - దాతల సహకారంతో 30 లక్షలతో ఆర్‌ఓ. సిస్టమ్, మంచినీటి ప్లాంట్ నిర్మాణం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం

బాపట్ల, గుంటూరు జిల్లా

ఎస్. నరేష్
ఎక్సైజ్ సి.ఐ. బాపట్ల

సి.హెచ్. విలియంబాబు
ఎక్సైజ్ఎస్.ఐ. బాపట్ల

బి. శ్రీహరి
ఎక్సైజ్ ఎస్.ఐ. బాపట్ల

మరియు సిబ్బంది

శుభాకాంక్షలతో...

బాపట్ల వైన్ డీలర్స్ అసోసియేషన్

992C

శుభాకాంక్షలు

శ్రీ నక్కా ఆనందబాబు
ఎమ్మెల్యే, వేమూరు

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్
మాజీ మంత్రి, తెనాలి

" ప్రతి అక్షరం - ప్రజల పక్షం "

అనే నినాదంతో పురోభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి

30 వసంతాల ఉత్సవాల ప్రత్యేక అభినందనలు...

తమ్మా శివారెడ్డి

జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు
తెలుగుదేశంపార్టీ
వలివేరు చుండూరు మండలం

అభివృద్ధిపథంలో

వడ్డేశ్వరం గ్రామపంచాయితీ

ఈపూరి కోటయ్య (బాబు)
సర్పంచ్

- 2006-07లో 6,23,000/- గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు
- 2007-08లో 6,74,000 /- గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు
- 2008-09లో 5,11,000 /- గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు
- 2009-10లో 5,11,000 /- గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు

శ్రీమతి ఎస్.కె.జానీబీ, ఉపసర్పంచ్
శ్రీ గుంపెన నాగేశ్వరరావు
శ్రీ వడ్డేశ్వరం కోటేశ్వరరావు
శ్రీమతి జాదుం రమాదేవి
శ్రీ మునిపల్లి వెంకటేశ్వర్లు
శ్రీ చిలువూరి సాంబయ్య
శ్రీ మద్దాల రామయ్య
శ్రీ వడ్డేశ్వరం కోటేశ్వరరావు
శ్రీమతి వడ్డేశ్వరం లక్ష్మీ
శ్రీ ఎస్.కె.బడేమియా
కత్తిక మల్లిఖార్జునరావు
శ్రీమతి అన్నపరెడ్డి దుర్గాభవానీ

భీమిరెడ్డి సుబ్బారెడ్డి
పంచాయితీ కార్యదర్శి

ఎంపిటిసి సభ్యులు శ్రీ కత్తిక రాఘవరావు,
శ్రీ షేక్ చినరంగాషరిప్ మండల కోఆప్షన్ సభ్యులు
శ్రీమతి కత్తిక రాజ్యలక్ష్మి జడ్‌పిటిసి సభ్యురాలు

50 Golden Years

కెసిపి సిమెంట్

1958

తరాలు మారినా ... తరగని విలువలు

Cement Marketing Division: Plot No. 116 A/A, Road No.12, MLA's Colony, Banjara Hills, Hyderabad - 500 034
Mail: ramakrishna.kgkcp.co.in, Tel: 040 - 23305945, 23310799, Fax: 23313922; Cell: 98663 05145, 98496 97835;
Rajahmundry - 98496 97822; Eluru - 98496 97823; Vijayawada - 98496 97824; Guntur - 98496 97831, 98496 97828;
Ongole • 98496 97832; Nell ore • 98496 97833; Nalgonda 98496 97834 Chennai - 044 - 66772667, 098409 12539
Cement Production Unit: MACHERLA - 522 426, Guntur District, Tel: 08642 - 222302 to 305, Fax - 222350,
Mall: cement mac herla@fccp.co.ln; sales.macherla@fccp.co.ln; customercare@fccp.co. In

92d

శుభాకాంక్షలతో...

ప్రతి అడుగు.. ప్రజల పక్షం.. అంటూ అనునిత్యం పేద ప్రజల సమస్యలు గురించి వ్రాసే ప్రజాశక్తి 30వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...

అభివృద్ధిపథంలో

కుంచలవారిపాలెం

గ్రామపంచాయితీ, చెరుకుపల్లి (మండలం)

చీరాల ప్రసాద్‌రెడ్డి
ఉపాధ్యక్షులు
మండల పరిషత్, చెరుకుపల్లి

కుంచల సోమిరెడ్డి
సర్పంచ్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

బి.విజయానంద్

పంచాయితీ కార్యదర్శి

వార్డు సభ్యులు మరియు సిబ్బంది

శుభాకాంక్షలతో...

పంచాయితీ రాజ్ సబ్ డివిజన్,

తెనాలి

ఎ. రాజేంద్రప్రసాద్ ఆచారి

డి.ఇ.ఇ.

కె.రమేష్‌బాబు, ఎ.ఇ. (జెడ్‌పి) తెనాలి

ఎం.వి.కోటేశ్వరరావు, ఎ.ఇ., మండల పరిషత్, తెనాలి

టి.సుదర్శన రెడ్డి, ఎ.ఇ., మండల పరిషత్, కొల్లిపర

ఎం.జయరాజ్, ఎ.ఇ.ఇ., తెనాలి

Best Compliments from

COSMOS COTTON INDIA PRIVATE LIMITED

Beside Nambur Railway Station, Pedakakani,
Pedakakani (Mandal)
Guntur (District), Andhra Pradesh
Off : 0863 - 2218998, 0863 - 2231915, Fax: 0863 - 2218989

అభివృద్ధిపథంలో

అడవి తక్కెళ్ళపాడు గ్రామపంచాయితీ

వార్డు మెంబర్స్

1. పసుపులేటి వెంకాయమ్మ
2. చికిలే సందీప్ కుమార్
3. చిరుగూరి ఏసుదాసు
4. రాచపూడి శ్రీను
5. కర్నాటి సైదారావు
6. పుట్ట వెంకటరమణ
7. చింతల శివపార్వతి
8. వేలం రామచంద్రరావు
9. బాణవత్ రెడ్యానాయక్
10. బొమ్మతొట్టి నాగేంద్రమ్మ

మట్ల వెంకటరామయ్య
ఎంపిటిసి

పగడాల రమణ
ఎంపిటిసి

బండారు ఎస్తేరమ్మ
ఉపసర్పంచ్

ముద్రబోయిన రాఘవమ్మ
సర్పంచ్

ఎం.శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి

డ్రైనేజ్ సబ్ డివిజన్, తెనాలి

వై. రాజేశ్వరి ఎ.ఇ.ఇ., సెక్షన్ - 1

జె.శివాజీ ఎ.ఇ.ఇ., సెక్షన్ - 2

బి.నారాయణమూర్తి ఎ.ఇ., సెక్షన్ - 3

ఎం.నాగవల్లి ఎ.ఇ.ఇ., సెక్షన్ - 4

ఎస్.రాజగోపాల్ ఎ.ఇ., సెక్షన్ - 5

బి.పద్మ
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

శుభాకాంక్షలతో...

30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI

బలహీనవర్గాల ప్రజల వేదికగా ప్రజాశక్తి...
ఒక సమగ్ర దినపత్రికగా ప్రజలముందుకు వచ్చి29 వసంతాలు పూర్తి చేసికొని
30వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా శుభాకాంక్షలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

పొన్నూరు, గుంటూరు జిల్లా

సబ్ రిజిస్ట్రార్ & కార్యాలయ సిబ్బంది

With Best
Complimets From...
శ్రీ ఉండవల్లి బసవయ్య

30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో... &
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్ మరియు
కార్యాలయు సిబ్బంది
వినుకొండ

శుభాకాంక్షలతో...
ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయం, బాపట్ల
చీరాల సబ్ డివిజన్
30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI
ఒక సమగ్ర దినపత్రికగా
ప్రజాశక్తి అన్ని
వర్గాల ప్రజలను ఆకట్టుకునే
విధంగా ప్రజల
ముందుకు వస్తూ...
30వ వసంతంలోకి
అడుగిడిన సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...
కాకాని వెంకటేశ్వరరావు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఇరిగేషన్ సబ్ - డివిజన్, ఒంగోలు
కె.ఎల్.ఎన్.శర్మ
అసిస్టెంట్ ఇంజనీరు,
ఇరిగేషన్ సెక్షన్, బాపట్ల
నక్కల వెంకటేశ్వర్లు
ఛైర్మన్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ
నెం.59, బాపట్ల
పి.వెంకటేశ్వరరావు
ప్రెసిడెంట్, సాగునీటి వినియోగదారుల
సంఘం, నెం.345, జమ్ములపాలెం
యం.ఏలియా
సాగునీటి వినియోగదారుల సంఘం
నెం.346, మూలపాలెం
యం.విజయచంద్ర
సాగునీటి వినియోగదారుల సంఘం
నెం.347, నరసాయపాలెం
పి.ప్రతాప్
సాగునీటి వినియోగదారుల సంఘం
నెం.348, వెంకటపాలెం-1
కె.జాలిరెడ్డి
సాగునీటి వినియోగదారుల సంఘం
నెం.351, మరుబ్రోలువారిపాలెం-2
ఐ.మధుసూధనరావు
సాగునీటి వినియోగదారుల సంఘం
నెం.350, మరుబ్రోలువారిపాలెం-1
పి.రాఘువరెడ్డి
సాగునీటి వినియోగదారుల సంఘం
నెం.352, రమణాయపాలెం

30వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి శుభాకాంక్షలు

వ్యవసాయ ఉపసంచాలకుల వారి కార్యాలయం - బాపట్ల

గుంటూరుజిల్లా.

డా॥ ఎస్.రామ్మోహన్, ఎం.ఎస్సి.,(ఎజి)
బాపట్ల వ్యవసాయ ఉపసంచాలకులు

పి.రఘు
బాపట్ల మండల వ్యవసాయాధికారి

ఎన్.ప్రసన్న
కర్లపాలెం మండల వ్యవసాయాధికారి

సిహెచ్.సునీత
కాకుమాను మండల వ్యవసాయాధికారి

కె.వెంకట్రావు
పి.వి.పాలెం మండల వ్యవసాయాధికారి మరియు సిబ్బంది

కార్మిక పక్షపాతి ప్రజాశక్తి దిన పత్రిక 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా...

శ్రీ జి.వి. ఆంజనేయులు ఎం.ఎల్.ఎ

వినుకొండ నియోజకవర్గ
ప్రియతమ శాసన సభ్యులు
శ్రీ జి.వి.ఆంజనేయులు గార్కి
శుభాకాంక్షలు

మాస్టర్ స్లేట్ స్టోన్ ఎంటర్‌ప్రైజెస్

ఎర్రజాలు క్వారి, బండ్లమోటు ఫారెస్ట్, బొల్లాపల్లి మండలం
వినుకొండ నియోజకవర్గం

ప్రొ॥ తోట శివ మల్లిఖార్జున రావు
పార్ట్‌నర్ : పోతురాజు చంద్రశేఖర్‌రావు

"Success is like your own shadow. If you try to catch it, you will never succeed. So ignore it and walk in your own way. It will follow you."

శుభమ్ కలుగుగాక

సంస్కారవంతమైన
సోప్

TARA

BHARATHI SOAP WORKS,
1st Line, Indira Gandhi Nagar, GUNTUR. Ph : 0863-2225833, 2223154

92h

ప్రతి అక్షరం...ప్రజల పక్షంగా...అనునిత్యం
సేవ ప్రజలకోసం కృషి చేస్తున్న ప్రజాశక్తి
దినపత్రిక 30 వసంతాలు పూర్తి చేసుకొన్న
శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ

30 వసంతాలు విద్యసేవలో పునీతమైన

క్రాంతి స్కూల్

చందోలు, పి.వి.పాలెం (మండలం)

వక్కలగడ్డ గాంధి ప్రిన్సిపాల్

అర్వపల్లి వెంకటేశ్వరరావు మెమోరియల్

లక్ష్మి పిల్లల ఆసుపత్రి

రాయుడు కంటి ఆసుపత్రి రోడ్, సుబ్బయ్య తోట,

చిలకలూరిపేట - 522 616

కార్మిక, కర్షక జనావళికి
మార్గదర్శకంగా నిలుస్తున్న 'ప్రజాశక్తి'
దినపత్రిక 30వ వార్షికోత్సవం
సందర్భముగా శుభాకాంక్షలు
తెలుపుతూ...

డాక్టర్ ఎ.వి.ఎస్. సురేష్ కుమార్
పిల్లల వైద్య నిపుణులు
రిజిష్టర్ నెం : 38192

సంప్రదించు వేళలు :
ఉదయం 10 గం॥ నుండి 2 గం॥ వరకు
సాయంత్ర 6 గం॥ నుండి 9 గం॥ వరకు
ఆదివారం ఉదయం 11 గం॥ నుండి
1 గం॥ వరకు

---

30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...

సయ్యద్ ఖాసిం

3వ వార్డు, సత్తెనపల్లి

శుభాకాంక్షలతో..

ఈవూరి బూసిరెడ్డి

ఎంపిడిఓ ముప్పాళ్ళ

డి.వెంకటేశ్వరరావు

ఇఓపిఆర్&ఆర్‌డి ముప్పాళ్ళ

వ్యవసాయ ఉపసంచాలకుల వారి కార్యాలయం

పొన్నూరు - గుంటూరు జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

టి. మోహనరావు ఎ.డి.ఎ., **కె.శ్రీరంజని** ఎ.ఓ.,

స్పేస్ డొనేటెడ్ బై :
సుభాషిణి ఎంటర్ ప్రైజెస్, పొన్నూరు
బాబు ఫెర్టిలైజర్స్, పొన్నూరు
వెంకటేశ్వర మెన్యూర్ డిపో, పొన్నూరు

శుభాకాంక్షలు

గృహ నిర్మాణశాఖ సబ్ డివిజన్ కార్యాలయం

పొన్నూరు

పి. గణపతిరావు డి.ఇ
ఎం.ఏడుకొండలు ఎ.ఇ
పి.వి. వెంకటేశ్వరరావు ఎ.ఇ. అర్బన్

ప్రేమకు ప్రతిరూపం నర్సింగ్ విద్యార్థినులు

అందరి ప్రశంసలందుకుంటున్న కావూరి సుబ్బారావు స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సేవకు ప్రతిరూపంగా నిలిచే నర్సులకు సమాజంలో సముచిత స్థానం ఉంది. వైద్య విద్యా కోర్సుల్లో డాక్టర్ కోర్సు తర్వాత అంతటి సముచితస్థానం ఉన్న కోర్సు నర్సింగ్ వైద్య రంగం సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో నర్సింగ్ కోర్సుచేసిన విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. అయితే కావూరి సుబ్బారావు స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అందరిలో ప్రత్యేకమైన విశిష్టతను సంతరించుకుని అందరి ప్రశంసలు అందుకుంటున్నది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ అనుభవం కలిగి రాష్ట్ర స్థాయిలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలను సాధించుచూ పేద, గ్రామీణ విద్యార్థినులకు బాసటగా ఉంటూ నగరంలో ప్రముఖ నర్సింగ్ విద్యాసంస్థగా గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుత విద్యా విధానంలో అత్యధిక కళాశాలలు కేవలం సాంకేతిక నైపుణ్యాలపైనే అత్యధిక శ్రద్ధ కనబరుస్తూ, విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్‌ను నిర్లక్ష్యం చేయడం జరిగుతుంది.

అందులోనూ నర్సింగ్ రంగంలోని విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యంతోపాటు మంచి కమ్యూనికేషన్ అవసరం ఎంతోఉంది. దానిని దృష్టిలో ఉంచుకుని కావూరి సుబ్బారావు స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంస్థవారు మొదటి నుండి సాంకేతిక నైపుణ్యంతో పాటు గ్రూప్ డిస్కషన్స్, ప్రజెంటేషన్స్, సెమినార్లు,స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు మొదలగు కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించి వారి ఉద్యోగసాధన ప్రయత్నంలో తోడ్పడడం జరుగుతుంది. దీని ఫలితంగానే ప్రతి సంవత్సరం క్యాంపస్ ఇంటర్వ్యూలలో వంద శాతం విద్యార్థులు సెలక్ట్ అవ్వడం జరుగుతోంది. వందేళ్లకు పైగా జిల్లావాసులకు వైద్య సేవ అందిస్తూ వైద్య సేవలతోపాటు ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన వైద్యులను తయారుచేసిన గుంటూరు మెడికల్ కళాశాల, గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో తమ విద్యార్థులకు శిక్షణనిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఉన్నత ప్రమాణాలతో విలువలతో ఎక్కడా రాజీపడకుండా విద్యార్థులను తీర్చిదిద్దడం వల్ల మన రాష్ట్రం నుండే కాకుండా కేరళ, తమిళనాడు, అస్సాం, మిజోరాం, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ మొదలగు రాష్ట్రాల నుండి కూడా విద్యార్థినులు ఇక్కడకు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు.ప్రతి సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యాసంస్థ.

బాలాజి క్యాన్సర్ కేర్ సెంటర్ డాక్టర్ యండి నాగకిషోర్ ఎంఎస్ (ఆర్థోపెడిక్), పిజిఐ (చండీగర్)

1. ప్రపంచంలో కంటే మనదేశంలోక్యాన్సర్ వ్యాధి ఏ వయస్సు వారికి ఎక్కువగా వస్తోంది?

మనదేశంలో మగవారిలో క్యాన్సర్ 50 నుండి 69 వయస్సుగల వారిలో ఆడవారిలో 45-54 సంవత్సరాల వయస్సు గలవారిలో ఎక్కువగా వస్తున్నాయి.

2. మనదేశంలో క్యాన్సర్ ఎలా ఉంది?

ప్రతి సంవత్సరం మనదేశంలో ఎనిమిది లక్షలమందికి క్యాన్సర్ వస్తోంది. అలాగే ప్రతి సంవత్సరం 5,50,000 మంది క్యాన్సర్‌తో చనిపోతున్నారు.

3. క్యాన్సర్ మనదేశంలో ఏ భాగంలో ఎక్కువగా వస్తుంది?

నోటి క్యాన్సర్, ఊపిరితిత్తులు, జీర్ణాశయం క్యాన్సర్ మగవారిలో సర్విక్స్, రొమ్ము, నోరు క్యాన్సర్ ఆడవారిలో ఎక్కువగా వస్తున్నాయి.

4. క్యాన్సర్ ఎక్కువగా ఎవరికి వస్తుంటాయి?

పొగాకు అలవాటు వివిధ పద్ధతులో ఉండేవారికి, ఆల్కాహాల్ తీసుకునేవారిలో సరైన ఆహారం తీసుకోని వారిలో శరీగానికి ఎక్కువ శ్రమలేకపోవడాడం, లావుగా ఉండేవారిలో క్యాన్సర్ ఎక్కువగా వస్తున్నాయి.

5. రాపిడి ఆర్క్ రేడియో థెరఫి ట్రీట్‌మెంట్ అంటే ఏమిటి?

ఈ పద్ధతి ద్వారా రేడియేషన్ ట్రీట్‌మెంట్ తక్కువ టైంలో సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఇవ్వడానికి వీలు అవుతుంది. అలాగే చుట్టుపక్కల ఉన్న ఊపిరితిత్తులు, గుండె, ప్రేగులకు తగలకుండా క్యాన్సర్ రేడియేషన్ ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి వీలు అవుతుంది.

6. స్టీరియోటాక్టిక్ రేడియోథెరఫి లేదా రేడియో సర్జరీ అంటే ఏమిటి?

దేహంలో కొన్ని అవయవాల్లో క్యాన్సర్ ఆపరేషన్ చేయాలంటే నూరు శాతం రిస్క్ ఉంటుంది. ఉదా: మెదడులో వచ్చే కొన్నింటిని ఈ రేడియోథెరపి పద్ధతి ద్వారా ఆపరేషన్‌లేకుండా, ప్రాణానికి ప్రమాదకరంగా చికిత్స ఇవ్వవచ్చు.

7. పిఈటీ స్కాన్ అంటే ఏమిటి?

ఈ స్కాన్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణకు అవకాశం ఉంటుంది. దేహంలో క్యాన్సర్ ఇంకెక్కడైనా పాకిందా లేదా ట్రిట్‌మెంట్ అయిన తర్వాత శరీరంలో క్యాన్సర్ ఇంకా ఉందా? లేదా? అని తెలుసుకోవడానికి కొన్ని రకాలైన క్యాన్సర్‌లో ఈ పద్ధతి ఉపయోగిస్తారు. ఈ పద్ధతి ద్వారా శరీరం మొత్తం స్కానింగ్ చేస్తారు.

8. క్యాన్సర్ ఆపరేషన్స్‌లో మార్పులు వచ్చాయా?

క్యాన్సర్ ఆపరేషన్స్‌లో మార్పులు ముఖ్యంగా మూడు రకాలుగా విభజించవచ్చు.

1. కొత్తరకం పద్ధతులు అనగా రొమ్ము క్యాన్సర్‌కు సెంటివల్‌నోడ్ బిమాప్సి దీనిద్వారా రొమ్ముక్యాన్సర్ పేషంట్స్ చంకలో పూర్తిగా ఆపరేషన్ చేయకుండా కాపాడొచ్చు. దీనివల్ల చెయ్యివాపులు రాకుండా ఉంటాయి. అలాగే కొన్నిరకలు కండకు, ఎముకకు వచ్చే క్యాన్సర్‌తో కాలుతీయకుండా క్యాన్సర్‌కి ఆపరేషన్ చేయవచ్చు.
2. కొత్తగా వస్తున్న పరికరాల ద్వారా లిగాషూర్ ఎంతటిక్లిష్టమైన గడ్డ అతి తక్కువ రక్తస్రావంతో తీయడానికి వీలు అవుతుంది.
3. క్యాన్సర్ సర్జరీ స్పెషాల్టీ చేసిన డాక్టర్ల ద్వారా వైద్యం జరిగిన మోడల్ క్యాన్సర్ సర్జరీ సక్సెస్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఉదా: ప్రపంచంలో జరిగిన పరిశోధనలలో అండాశయ క్యాన్సర్‌కు జనరల్ సర్జరీ, గైనకాలజిస్ట్ అండ్ క్యాన్సర్ సర్జన్స్ 50 శాతం దాక బాగా చేయగలరని తెలిపింది.

9. క్యాన్సర్ ట్రీట్‌మెంట్‌లో కొత్తమందులు వస్తున్నాయా?

ప్రతి సంవత్సరం కొత్తకొత్త మందులు క్యాన్సర్‌కు ప్రపంచవ్యాప్తంగా కనుగొంటున్నారు. ఉదా: మెనోక్లోనల్ ఎంటి బాడీల్స్. దీనిద్వారా రక్తంలోకి ఇచ్చిన మందు అచ్చంగా క్యాన్సర్ కణాలమీద పనిచేసి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ఉండటానికి వీలు అవుతుంది.

10. క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ఎలాంటి చికిత్సలు ఉన్నాయి.

క్యాన్సర్ వ్యాధికి చికిత్సకు మూడు రకాలుగా ఉంటాయి. సర్జరీ, కీమోథెరఫి, రేడియోథెరపి మొదలైనవి.

సృష్టికే అందాలు... దుర్గి శిల్పాలు

శిలలపై శిల్పాలు చెక్కినారు... మనవాళ్ళు సృష్టికే అందాలు తెచ్చినారు అన్నాడు సినీకవి. పల్నాడులోని మారుమూల గ్రామంగా ఉన్న దుర్గిలో సుద్దరాయికి సుందరరూపం తెచ్చిన శిల్పులు అనేకమంది ఉన్నారు. ఇక్కడ అనేక ప్రాచీన దేవాలయాలు, చారిత్రక విశేషాలు దర్శనమిస్తూ ఉంటాయి. అన్నిటికి మించి దుర్గి దేశంలో శిల్పకళకు ప్రత్యేక గుర్తింపు పొందింది. అడుగు రాయినుండి ఆరడుగుల రాయిని పలు సైజుల్లో అనేక భంగిమలతో తీర్చిదిద్దడంలో దుర్గి శిల్పులు సిద్ధహస్తులు.

దుర్గి చరిత్ర

దుర్గిలో 15వశతాబ్దంలో 300మంది కళాకారులు ఉన్నారు. క్రీ.శ.1127లో ఇక్కడ శిల్పులు ఓంకారేశ్వర, నగరేశ్వరాలయాలను నిర్మించారు. 1160లో వేణుగోపాలస్వామి ఆలయం, క్రీ.శ.1140లో వీరభద్ర ఆలయాన్ని దుర్గి శిల్పులే నిర్మించారు. మాచర్లలోని చెన్నకేశవ, వీరభద్రా ఆలయాలు, అమరావతి, నాగార్జునకొండలోని బౌద్ధస్థూపాల నిర్మాణంలో దుర్గి శిల్పుల పాత్ర ఉంది. క్రీ.శ.మూడో శతాబ్దంలో గణపతి దేవరాజుల కాలంలో సంగీత కళాకారుడైన విశ్వబ్రాహ్మణుడు సంసారాన్ని వదలి దేశసంచారం చేస్తూ ఒకచోట కూర్చున్నాడు. వేణువు ఊదుతూ సంగీతం ఆలపించుచుండగా అప్పటిరాజు ఆసంగీతానికి ముగ్ధుడై అతనిని పిలుచుకు రమ్మని భటులను పంపడం జరిగింది. ఈఆస్థానంలోనే ఉంటూ సంగీత సాధన చేయమని అతనిని రాజు ఆజ్ఞాపించాడని నానుడి.కొంతకాలం తరువాత విశ్వబ్రహ్మణుడి సంగీతానికి ఈర్షపడిన నాట్యమణులు అతనిపై కోపం వహించారు. విశ్వబ్రహ్మణుని ఎలాగైనా చంపాలని వారు అతనిని సంగీతం నేర్పమని కోరారు. అందుకు ఒప్పుకోక నారీమణులు ఒకరోజు పెద్దగోయ్యి తవ్వి దానిపై ఆసనం వేశారు. దానిపై అతను కూర్చోగానే గోతిలో పడిపోయాడు. వెంటనేవారు అందులోనే సజీవదహనం చేశారు. అది తెలుసుకున్న అతని బంధువులు న్యాయం చేయమని కోరగా దుర్గిలోని కొన్ని వేలె ఎకరాల భూమిని ఇచ్చి నాతప్పిదానికి నన్ను క్షమించి ఇక్కడే మీరు శిల్పకళలు ప్రారంభించమని రాజు చెప్పాడు. గతంలో ద్వారాకాపురి అను పేరుగాంచిన దుర్గిలో దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి దుర్గి అను నామకరణం చేసి ఆదేవతకు నిత్యం పూజలు చేసేవారు.

ఉన్నత స్థానాలు పొందిన శిల్పులు

1962లో బుగ్గవాగు రిజర్వాయర్ ప్రారంభానికి శంకుస్థాపన రాయిని తయారుచేసి ఇవ్వగా అప్పటి అధికారులు రాయిని ఎక్కడనుంచి తెచ్చారుఅని ప్రశ్నించారు.దుర్గి శిల్పకళాకారులు వీటిని తయారుచేశారు అని చెప్పగా వెంటనే దుర్గిలో శిల్పకళాకేంద్రంను ఏర్పాటుచేయాలని స్థానిక అధికారులకు ఆదేశాలను జారీచేశారు. 1962 నుండి శిల్పకాళ్యాకారుల దశ తిరిగింది.

ఉచిత శిక్షణ కేంద్రం

1963లో రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ శిల్పకళాకారులకు బాసటగా నిలిచి శిల్పులు మేదస్సుకు మరింత పదునుపెట్టి శిల్పాల తయారీలో సూచనలు, సలహాలు ఇచ్చేందుకు నాగార్జున స్టోన్ కార్వింగ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రీయల్ సొసైటి ఇక్కడ ఆవిర్భవించింది. 2004లో ఆలిండియా హ్యాండీక్రాఫ్ట్ ఆధ్వర్యంలో కేరళ,కర్నాటక, తమిళనాడు నుండి వచ్చి 30మంది విద్యార్థులకు శిక్షణనిచ్చారు.

సుద్దరాయి దిగుమతి...

దుర్గిలో ప్రాణం పోసుకుంటున్న శిల్పాలకు కావలసిన రాయి దుర్గి ఊరిబయట ఉన్న 'ఊరగుంట' దగ్గర నుంచి లభిస్తుంది. ఈరాయిపైన ఉండే మట్టిని 'బాడవా' అంటారు. దీనిని పూర్తిగా తొలగించి మెత్తటి సుద్దరాయిని పక్కనపెట్టి గట్టిరాయిని పెలికించి తీస్తారు.అయితే ఈరాయిని తీయడంలో క్వారీ కార్మికులు చాలా శ్రమించాల్సి ఉంటుంది. ఎందుకంటే రాయిని తీసే సమయంలో బ్లాస్టింగ్ కానీ, యంత్రాల సహాయంతో కాని రాయితీయడానికి పనికిరాదు. అందుకే కార్మికులు పెద్దపెద్ద ఉలులతో రాళ్ళను గాతాల ద్వారా పగులు కొడతారు. కావలసిన సైజును పగులకొట్టి జాకీల ద్వారా బయటకు తీస్తారు. ఇంత కష్టమైన పనికి కారణం చెన్నై, ఒరిస్సా, హైదరాబాద్, బెంగుళూర్, నేపాల్, మహారాష్ట్రాలకు ఎగుమతి అయ్యే శిల్పాలు నాణ్యతలోపం రాకూడదని కార్మికులు ఎంతో శ్రమించడం జరుగుతుంది. దుర్గి శిల్పాలకు ఇంత ప్రాముఖ్యం ఉన్నా ప్రభుత్వం మాత్రం శిల్ప కళాకారులపై సీతకన్ను వేసిందని శిల్పకళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శిల్పకళాకారులకు వృద్ధాప్య, వికలాంగ పెన్షన్స్ అందజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

- శర్మ, దుర్గి







30 శిథిలావస్థలో చారిత్రక కట్టడాలు

వసంతాల ప్రత్యేక సంచిక

ప్రభుత్వం విస్మరించిన చారిత్రిక ప్రదేశాలలో జిల్లాలోని చేబ్రోలు ఒకటి ఇక్కడ వున్న ఆలయాలు, శాసనాలు లభ్యమైన పురాతన వస్తు సామాగ్రి, రాజ శాసనాలను పరిశీలిస్తే చేబ్రోలుకు కొన్ని వేల సంవత్సరాల చరిత్ర వున్నట్లు తెలుస్తుంది. పురాతన సాంప్రదాయలకు ప్రాచీన కళలకు పుట్టినిల్లు. భారత దేశంలో అనేక మంది రాజులు, చక్రవర్తులు దశాబ్ధాలుగా దేశంలోని వివిద ప్రాంతాలను రాజధానులుగా చేసుకొని రాజ్యాలు ఏలారు. రాజులు, రాజ్యాలు కాలగర్భంలో కలిసిపోయాయి. అప్పటి కట్టడాలు గత వైభవానికి చిహ్నాలుగా ఇప్పటికి మనలను అకట్టుకుంటున్నాయి. దేశంలోని పలు ప్రాంతాలలో వున్న పురాతన కట్టడాలను చారిత్రాత్మకమ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించింది. ఇటువంటి ప్రదేశాలలో ఉన్న ఏ కట్టడాలను పరిశీలించిన అవి మనకు కథలు చెబుతాయి. ప్రభుత్వం పురాతన వస్తు పరిశోధన శాఖ చేపట్టిన పరిశోధనలలో అనేక నిజాలు వెలుగులోకి రావటం వివిద ప్రాంతాలు ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా బాసిల్లుతున్నాయి. చేబ్రోలులో వున్న ఆలయాలు, శాసనాలు లభ్యమైన పురాతన వస్తు సామాగ్రి రాజ శాసనాలను పరిశీలిస్తే కొన్ని వేల సంవత్సరాల చరిత్ర వున్నట్లు తెలుస్తుంది. చేబ్రోలు పల్లవుల కాలంలో తాంబ్రవ, తాంబ్రపురి అని ఆ తరువాత చాళుక్యల కాలంలో జయవోలు, జయబ్రోలు అని పిలువబడేది. కాల క్రమేణ చేబ్రోలుగా మారిందని చరిత్ర చెబుతుంది. అక్కడ గతంలో శాతవాహన , రోమన్ చక్రవర్తి, కాన్‌సైన్, ఇక్ష్వాక నాణాలు లభ్యమైనాయి. క్రీస్తుపూర్వం 200సంవత్సరాల క్రితమే ఆంధ్రులు సముద్రయానంలో ఆరితేరినట్లు నిరూపించగత నాణేలు ఇక్కడ లభ్యమైనాయి. చేబ్రోలు ప్రాంతం ప్రముఖ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లింది.

జయవోలు ఒకనాటి శైవక్షేత్రం

ఇక్కడ లబించిన నాణేలను బట్టి చూస్తే ఈ ప్రాంతంలో కొంత కాలం శాతవాహన పాలనలో వున్నట్లు తెలుస్తుంది. ఆ తరువాత జైనులు కొంత కాలం చేబ్రోలును పాలించారు. విష్ణుకుండినుల కాలంలో బౌద్ధ జైన దర్మాలపై దాడి జరిగింది. ఒకటవ మాదవవర్మ , అమరావతి స్థూపాన్ని ద్వంసం చేసి శైవ మత వ్యాప్తికి కృషి చేశారు. అదే కాలంలో చేబ్రోలులో శైవ మతం వ్యాప్తి చెందింది. తూర్పు చాళ్యుక రాజైన యుద్ధమల్లుడు చేబ్రోలును రాజధానిగా చేసుకొని పాలించినట్లు తెలుస్తుంది. ఈ కాలంలో చేబ్రోలు నుండి బెజవాడ వరకు ఊరేగింపు జరిగినట్లు యుద్ధమల్లుని బెజవాడ శాసనాన్ని బట్టి తెలుస్తుంది. కొంత కాలం పశ్చిమ చాణక్య నరేంద్రుడైన ప్రత్యాశయుని విడిది. నగరంగా చేబ్రోలు వర్ధిలింది. కాకతీయ గణపతి సైన్యాధ్యక్షుడైన జాయపసేనాని చేబ్రోలును ప్రధాన కేంద్రంగా చేసుకున్నాడు. అయన తోబుట్టువులైన నారాంబ, పేరాంబలను గణపతి దేవుడు వివాహమాడాడు. వెలమనాటి చోళులకు సైనక కేంద్రంగా కూడా బాసిల్లింది. క్రీ.శ 1570లో గోల్కొండ ఇబ్రహీం కులీ కుతుబ్‌షా కొండవీటిని జయంచిన పిదప చివరగా తూర్పు ఇండియా వర్తక సంఘం వారు ఆంగ్లేయులు చేబ్రోలుపై ఆధిపత్యం చెలాయించారు.

కాశీలో తప్ప మరెక్కడా లేనన్ని ఆలయాలు

చేబ్రోలు గుంటూరుకు 14కి.మీ దూరంలో గుంటూరు పొన్నూరు రహదారిపై వుంది. ఇక్కడ నూటొక్క దేవాలయాలు నూటొక్క బావులు వుండేవని ప్రతీతి. కాలగర్బంలో కొన్ని శిథిలం కాగా మరికొన్ని దేవదయ శాఖ ఆదీనంలో వున్నాయి. ఇక్కడ వున్న అన్ని దేవాలయాలు భారత దేశంలో కాశీలో తప్ప మరెక్కడా లేవు. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా బ్రహ్మ దేవాలయం చేబ్రోలులో మాత్రమే వుంది.

ముచ్చటైన విమాన గోపరం, ఆదికేశవాలయం చేబ్రోలులోని అతి పురాతనమై ఆదికేశావలయం ఒకే ప్రాంగణంలో ఆదికేశవ, రాజ్యలక్ష్మి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయాలు నిర్మాణం జరిగింది. వీటిని పల్లవ రాజు నిర్మించారు. 9వ శతాబ్ధంలో ఈ ఆలయాలను నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ ఆలయానికి మిగతా ఆలయాల నిర్మాణానికి వ్యత్యాసం వుంది. ఆదికేశావాలయం పైన నిర్మించిన నిర్మాణ గోపరం చూడ ముచ్చటగా వుంటుంది. ఈ ఆలయాల ప్రదాన దారిలో పెద్ద గాలిగోపరం నిర్మాణానికి శ్రీకారం చుట్టి పల్లవులు మధ్యలోనే నిలిపినట్లు తెలుస్తుంది. పెద్ద బండ రాళ్లతో అసంపూర్తిగా వున్న గోపరద్వారం ఇప్పటికి వుంది. ముక్కోటి ఏకాదశి నాడు ఈ ద్వారాన్ని తెరుస్తారు.

అరుదైన బ్రహ్మ దేవాలయం

బ్రహ్మదేవునికి శాపం కారణంగా భూలోకంలో పూజలు జరగవు. ప్రపంచంలో ఎక్కడకూడా బ్రహ్మదేవాలయంలేదు. అయితే చేబ్రోలులో బ్రహ్మదేవునిని లింగాకారంలో మలిచి ప్రతిష్టించారు. దీనిని 18వ శతాబ్ధంలో రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు నిర్మించాడు. నాలుగు వైపుల నాలుగు ముఖాలతో బ్రహ్మదేవుడు వున్నాడు. కనుక చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వరుడు అని అంటారు. బ్రహ్మ దేవునిని ఇక్కడ అష్ట(8)దిక్కులు దిగ్బంధనం చేశారు. వున్న బ్రహ్మ ఆలయానికి ముందు , వెనుక శైవ , ఇరుప్రక్కల వైష్ణవ ఆలయాలు నిర్మించారు. అదే విధంగా నాలుగు మూలల నాలుగు దేవతా మూర్తుల ఆలయాలను నిర్మించారు. ఈ ఆలయంపర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

ఎత్తుయిన గాలిగోపరం, నాగేశ్వరాలయం

క్రీ.శ 14వ శతాబ్ధంలో చేబ్రోలుకు గ్రామాధికారులుగా వున్న కంతెన్న , మూర్తన్నలు అనే ఇరువురు సోదరులు నాగేశ్వరాలయాన్ని నిర్మించారు. ఆలయానికి ముందువున్న అతి పెద్ద గాలిగోపరం కనుల విందుగా వీస్తోంది. ఈ ప్రాంతంలోగల అతి ఎత్తయిన కట్టడంగా చుట్టు ప్రక్కల గ్రామాలకు సైతం కనిపిస్తుంది. ఆలయంలో దసరా, శివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రికి స్వామి వారి కల్యాణం అనంతరం రథోత్సవం జరుగుతుంది. చేబ్రోలులో గల రథం జిల్లాలో కెల్ల అతి పెద్దది. నాగేశ్వరాలయం ముందు నవగ్రహాలను ప్రతిష్టించారు. ప్రక్కనే వున్న ఏక శిలా నంది విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ పరిసర ప్రాంతాలలో లేనంత సైజులో ఒకే ఎర్రరాతితో నందిని మలచి ప్రతిష్టించారు. చేబ్రోలులో గల ఆలయాలలో బీమేశ్వరాలయానికి ఓ విశిష్టత వుంది. ఈ ఆలయాన్ని ఎవరు నిర్మించారనే విషయంలో పలు బిన్నబిప్రాయాలు వ్యక్తం చేస్తుంటారు. ఒకటవ చాళుక్య బీముడు బౌద్ధ చైతన్యమును ద్వంసం చేసి బీమేశ్వరాలయాన్ని నిర్మించాడని ఆ తరువాత కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడు జాయపసేనాని పునర్నిరాణం జరిపాడని అంటుంటారు. అయితే ఈ ఆలయం రధాన్ని పోలి వుంటుంది. 1957లో జరిగిన త్రవ్వకాలలో క్రింది అంతస్థు రహస్య ద్వారాలు, తలుపులు బయట పడ్డాయి. ఆలయం కొంత ప్రక్కగా ఇరువైపుల రెండు ద్వారాలు వున్నాయి. లోపలికి ప్రవేశిస్తే అంతా చీకటిగా వుంటుంది. ఈ ద్వారం నుండి కాశీకి మార్గం వుందని విశ్వసిస్తుంటారు. ఇటీవలే ఈ ద్వారాన్ని మూసివేశారు. 1957వ సంవత్సరంలో బీమేశ్వరాలయం వద్ద పురావస్తు శాఖ జరిపిన త్రవ్వకాలలో ధక్షిణాన టెర్రకోట(జిగురుమట్టి) బొమ్మలు, పూసలు, కూజాలు, తిరత్నాలు, శాతవాహనుల సీసపు నాణేలు, సైనికుల బొమ్మలు, ఏనుగుల కళేబరాలు, గుర్రపు డాంకాలు, శిల్పకళాఖండాలు, పూర్ణఘటము, రాతి ఫలకాలు, బంగారు నాణేలు, బౌద్ధ శిల్ప శిలాఖండాలు, రాతి గొడ్డళ్లు లభ్యమైనాయి. ప్రస్తుతం ఈ సంపద అంతా విజయవాడలోని మ్యూజియంలో భద్రపరిచినట్లు తెలుస్తున్నది.

అభివృద్ధిబాటలో సంగం డెయిరీ

దక్షిణ భారత దేశంలో ఖ్యాతి గాంచిన సంగం డెయిరీ అనతి కాలంలో అభివృద్ధిబాటలో పయనించింది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని సంగం డెయిరీ ప్రతి ఏటా లాబాల బాటలో పయనిస్తుంది. పాల ఉత్పత్తిదారులందరిని సహకారరంగంలో సంఘటిత పరుస్తుంది. నాణ్యమైన పాలను అధికంగా ఉత్పత్తి చేయటానికి కావలసిన సాంకేతిక వనరులను సమకూర్చుతుంది. పాలకు సరసమైన ధరను చెల్లిస్తూ రైతుల సాంఘిక, ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతుంది. నాణ్యమైనపాలు, పాల ఉత్పత్తులను సకాలంలో సరఫరా చేస్తు వినియోగదారుల మన్ననలను పొందుతూ అత్యున్నత స్థానాన్ని సాధించే లక్ష్య దిశగా పయనిస్తుంది. రాష్ట్రంలోనే మొదటిసారిగా సహకార రంగంలో డెయిరీ స్థాపనకు గుంటూరు జిల్లాను ఎంపిక చేశారు. డెయిరీ నిర్మాణానికి 1973 -74 సంవత్సరంలో పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లా పాల ఉత్పత్తిదారులు రూ.1.5లక్షలు విరాళంగా ఇచ్చారు. గుంటూరుకు 16కి.మీ దూరంలో చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద 34.46 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. తదుపరి 53ఎకరాల భూమిని సాంకేతిక వనరుల విబాగానికి , సిబ్బంది గృహనిర్మాణానికి కొనుగోలు చేశారు. జాతీయ పాడిపరిశ్రమ సంస్థ ఈ డెయిరీ నిర్మాణానికి పాడివెల్లువ పథకం 1,2,3 ద్వారా ఋణ సాంకేతిక సహాయాన్ని అందచేశారు. గ్రామస్థాయిలో పాలుఉత్పత్తిదారులచే ఎన్నికకాబడిన ప్రతినిధులచే నిర్వహించబడు పాలుఉత్పత్తిదారుల సహకార సంఘాలు , పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల నుండి ఎన్నికకాబడిన ప్రతినిదుల చే నడపబడు జిల్లా స్థాయి సహకార సమితి , రాష్ట్రస్థాయిలో అనుబంద సహకార సమాఖ్యగా డెయిరీ అమూల్ డెయిరీ తరహ పద్దతిలో మూడంచెల వ్యవస్థగా ప్రారంబించబడింది. బారత దేశంలో గత 170జిల్లా స్థాయి డెయిరీలలో 1995సహకార చట్టం క్రింద అనువర్తన పొందిన మొదటి సంస్థ సంగం డెయిరీ రాష్ట్రప్రభుత్వ వాటా ధనం మొత్తం ఉపసంహరించబడింది. సంస్థకు పూర్తి స్వేచ్ఛ కల్పించబడింది. ప్రస్తుతం డెయిరీ మూల ధనం 6.82కోట్లు ఈ నూతన చట్టం క్రింద సహకార సంఘాలు డెయిరీలపై సహకార సంఘాల రిజిస్ట్రార్ అజమాయిషి పరిమితంగా ఉంది ముఖ్య నిర్ణయాధికారాలు పాలకవర్గాలకు సంక్రమించబడినవి, దేశంలో నేరుగా పాలు, పాలపదార్థాలు మార్కెట్టు చేసుకొనే వీలు ఏర్పడింది. పెడరేషన్ వారికి కమీషన్ చెల్లించవలసిన అవసరం తప్పింది. ప్రారంభంలో 81అనుబంధ పాల సంఘాలతో పాలసేకరణ ప్రారంబించబడింది. ప్రస్తుతం 491సంఘాల నుంచి పాలసేకరణ చేస్తున్నారు. పాల సేకరణ సంగం కేంద్రాలనుంచి 89శాతం , వెండర్ల వద్ద నుండి 11శాతం పాలను సేకరిస్తున్నారు. జిల్లాలో 1.4లక్షల పైనా పాల ఉత్పత్తిదారులు పూర్తి గా సంగం డెయిరీని నమ్ముకున్నారు. ఎన్నో ప్రైవేటు డెయిరీలు వున్నప్పటికి వాటి ప్రలోబాలకు లొంగక సంగండెయిరీని ఆదర్శవంతంగా తీసుకున్నారని డెయిరీ పాలకవర్గ



చైర్మన్ కిలారి రాజన్‌బాబు ప్రజాశక్తి ఇంటర్వ్యూలో తెలిపారు. పాల సేకరణలో నిర్థిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటించటమే కాక సేకరించిన పాలను 98శాతం గేదెపాలు ఉండటం విశేషం అన్నారు. సంఘాలలో పాలు లీటర్లలో సేకరించగా డెయిరీవారు కిలోల లెక్కన పాల విలువను చెల్లిస్తున్నట్లు తెలిపారు. గెదె పాలు వెన్న శాతం ఆదారంగా ఆవు పాలు మొత్తం ఘన పదార్థాల శాతం ఆదారంగా ప్రతి పది రోజులకు ఒక సారి బ్యాంకుల ద్వారా సంఘాలకు చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. సేకరించిన పాలను పాలుగా 65శాతం అమ్మగా మిగిలిన పాలను పాల పదార్థాలుగా ఉప పదార్థాలుగా తయారుచేసి మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలో సేకరించు పాలలో ప్రదాన డెయిరీ వడ్లమూడి 45శాతం, నర్సరావుపేట 20శాతం, వినుకొండ13శాతం, భట్టిప్రోలు 13శాతం గురజాల 9శాతం పాలశీతలీకరణ కేంద్రాల ద్వారా సేకరణ చేస్తున్నామన్నారు. 1995-96సంవత్సరంలో 4.08, 1996-97లో 2.47లక్షలు, 1997-98లో 25.21లక్షలు ,1998-99లో 92.5లక్షలు,1999-2000లో 11.25లక్షలు, 2000-01లో 5.47లక్షలు,2001-02లో 3.89లక్షలు, 200203లో 3.91లక్షలు, 2003-04లో 25.41లక్షలు, 2004-05లో 4.38,2005-06లో 5.10లక్షలు చొప్పన ప్రతి ఏటా డెయిరీ లాబాల బాటలోనే పయనిస్తుందని వివరించారు. సొసైటీలనుండి 2004-05లో 65.17కోట్ల విలువ కలిగిన పాలను కొనుగోలు చేయగా 2005-06లో 59.48కోట్ల గల పాలను కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రంలో పలు డెయిరీలు మూత పడినప్పటికి అప్రతిహాసంగా గుంటూరు జిల్లా సంగం డెయిరీ పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఈ అభివృద్ధిలో జిల్లాలోని రైతుల సహకారం ప్రదానంగా వుందని తెలిపారు. సంస్థలో పని చేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగుల సహకారం కూడా అభివృద్ధికి బాగా తోడ్పడుతుందని తెలిపారు. నాడు ఆర్థిక సంక్షోభం పుట్టగొడుగుల్లా వచ్చిన ప్రైవేటు డెయిరీలు వెలసి సంగం డెయిరీ మనుగడకే ప్రశ్నార్థకంగా మారిన దశలో తాను డెయిరీకి చైర్మన్‌గా ఎన్నికఅయినట్లు తెలిపారు. అప్పటినుండి పార్టీలకు అతీతంగా ఓ పెద్ద కార్పొరేట్ సెక్టార్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా డెయిరీ పని చేస్తుందని అన్నారు. నాడు ఆరు కోట్ల డెయిరీలలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు చెల్లించగా నేడు 16కోట్లు చెల్లిస్తున్నామన్నారు. పాలకవర్గాన్ని సైతం డెయిరీలో బాగస్వామ్యం చేస్తూ ధక్షిణ బారతదేశంలోనే మోడల్ డెయిరీగా రూపుదిద్దేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అందుకు జిల్లాలోని అన్ని వర్గాలకు చెందిన రైతులు పాల ఉత్పత్తిదారులు, పాల సొసైటీల పాలకవర్గాలు, పూర్తి సహకారాన్ని అందించాలని చైర్మన్ కిలారి రాజన్‌బాబు కోరారు.

- సురేష్, చేబ్రోలు

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

కోస్తాకు మణిమకుటం మణిపాల్ హాస్పిటల్

విజయవాడకు కూతవేటు దూరంలో కనకదుర్గమ్మ వారధి వద్ద గుంటూరు జిల్లా ముఖద్వారమైన తాడేపల్లి సుందరయ్య నగర్ లో మణిపాల్ హాస్పిటల్ సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందిస్తోంది. తాడేపల్లి ఈశాన్యదిశలో ఉన్న ఈ హాస్పిటల్ గ్రామాన్ని మొత్తం తన కొప్పులో ఇముడ్చుకున్నట్లు హైలెట్‌గా నిలుస్తుంది. ప్రయివేటు సంస్థలతో పోటీ పడుతూ మంచి వైద్యాన్ని ప్రజలందరికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు ప్రజాశక్తి కి తెలపారు. వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అత్యాధునిక పరికరాలతో రోగులకు పరీక్షలు చేసి, ముఖ్యంగా కోస్తా జిల్లాల ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మణిపాల్ హాస్పిటల్ వైద్య సేవలు ప్రారంభించిన వెంటనే ప్రజలకు విలువైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మణిపాల్ సంస్థ దేశవ్యాప్తంగా విద్యా, వైద్యరంగాల్లో తమ విలువైన సేవలు కొనసాగిస్తుందన్నారు. ఆసియాలోనే అతి ప్రాచీనమైన మణిపాల్ గ్రూప్ సంస్థలు 11 చోట్ల నుంచి సేవలు అందిస్తున్నాయని చెప్పారు. 1,250 మంది డాక్టర్లతో, 4వేల బెడ్స్‌తో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఏడు హాస్పిటల్స్ ఇప్పటికే ప్రభుత్వం గుర్తింపు పొందాయన్నారు. 7రూరల్ హెల్త్ సెంటర్లు, 9వేల మంది వైద్య విద్యార్థులు నిరంతరం రోగుల సేవలో ఉంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రోగులకు సేవలు అందిస్తున్నామన్నారు. ఆత్యాధునికమైన పరికరాలతో అన్నిరకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిష్ణాతులైన డాక్టర్లు రోగులకు అన్ని రకాల వైద్యం అందించడానికి 24గం॥ అందుబాటులో ఉంటారని చెప్పారు.

మణిపాల్ లో అందుతున్న సేవలు ...

కదుర్గమ్మ వారధి పక్కన 6 ఎకరాల సువిశాల స్థలంలో తాడేపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్యనగర్ నుంచి మణిపాల్ హాస్పిటల్ తన సేవలను అందిస్తోంది. కోస్తా ప్రాంత ప్రజలకు వరప్రసాదంలా హాస్పిటల్ నిలుస్తుందనడంలో అతిశయోక్తి కాదు. ఆహ్లాదకరమైన ఈ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో 350 బెడ్స్ తో అన్ని రకాల సేవలూ అందుతున్నాయి. మెడిసెన్, సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, డెర్మటాలజీ, రెడియోలజీ, లేబరేటరీ, బ్లడ్‌బ్యాంక్ ద్వారా సేవలు అందిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ రంగంలో కార్డియాలజీ, కార్డియోథెరపిక్ సర్జరీ, న్యూరాలజీ, న్యూరోసర్జన్, గ్యాస్ట్రో ఎన్‌లాటజీ, యురాలజీ, ప్లాస్టిక్‌సర్జరీ, న్యూక్లియర్ మెడిసెన్స్ వంటి అధునాతనమైన వైద్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచిన ఘనత మణివపాల్ హాస్పిటల్ కే దక్కుతుంది.

మహిళల కోసం..

స్త్రీ ఆరోగ్యం ఇంటికి ఆరోగ్యం అంటూ జనవరి 25వ తేదీ వరకూ మహిళా వైద్యవారంగా ప్రకటించి తక్కువ ధరకలు వైద్యసేవలను అందిస్తున్నట్లు డాక్టర్ సునీల్ దేశ్‌పాండే తెలిపారు. గర్భిణీలకు అల్ట్రాసౌండ్ స్కానింగ్, హెచ్‌బి% బ్లడ్‌గ్రూప్, బ్లడ్‌షుగర్, విడిఆర్‌ఎల్, థైరాయిడ్, యూరిన్ పరీక్షలు 500 రూపాయలకే అందిస్తున్నట్లు చెప్పారు. గైనిక్ చెకప్ కోసం క్యాన్సర్ స్క్రీనింగ్, పాప్ స్మియర్ (సెర్విక్స్ క్యాన్సర్), మమ్మోగ్రామ్ (రొమ్ము క్యాన్సర్), అల్ట్రాసౌండ్ స్కానింగ్, కొలెస్ట్రాల్ లెవల్, థైరాయిడ్ పరీక్ష, బ్లడ్ షుగర్ హిమోగ్లోబిన్ టెస్ట్ 700 రుపాయలకే అందిస్తున్నట్లు చెప్పారు.

అందరికీ ఆరోగ్యం...

అందరికీ ఆరోగ్యం పేరుతో మణిపాల్ హాస్పిటల్ కుటుంబ సభ్యులందరికీ ఫ్యామిలీ హెల్త్‌కార్డు ప్రవేశపెట్టింది. 225 రుపాయలు చెల్లించి కుటుంబ సభ్యులందరినీ హాస్పిటల్ మెంబర్లుగా నమోదు చేసుకోవచ్చు. దీనివల్ల ఓపి కన్సల్టేషన్ మొదట మూడు నెలలు ఉచితంగా చేయించుకోవచ్చు. మూడు నెలలు అనంతరం కన్సల్టేషన్ లో 50శాతం రాయితీ, ఓపి ల్యాబ్‌సర్వీసెస్‌లో 15 శాతం రాయితీ, ఓపి రేడియోలజీ సరీవసెస్ లో 15 శాతం రాయితీ , హెల్త్ చెకప్ ఫ్యాకేజి పై 10 శాతం తగ్గింపుతో పాటు సంవత్సరాల కాలం పాటు వైద్యసేవలు అందుకోవచ్చన్నారు.

ప్రారంభం కానున్న విభాగాలు ...

ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు గాను త్వరలో మరిన్ని విభాగాలు ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ రాజారామ్ తెలిపారు. న్యూరాలజీ, న్యూరోసర్జరీ, మెడికల్ గ్యాస్ట్రోఎంటాలజీ, సుప్రాలజీ-యురాలజీ, అంకాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, సైకియాట్రి-ఫిజియోథెరపి, డెంటస్ట్రీ విభాగాలు ప్రజల ముందుకు రానున్నాయని అన్నారు.

- సుబ్బారెడ్డి, తాడేపల్లి

మండలాభివృద్ధికి జెడ్‌పిటిసి బొలగాని ప్రసాద్ కృషి

ప్రజాశక్తి- పిట్టలవానిపాలెం

జిల్లాపరిషత్ ఛైర్మన్ కూచిపూడి విజయమ్మ సహకారంతో పిట్టలవానిపాలెం మండలాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు జెడ్‌పిటిసి, జిల్లా ప్రణాళిక సంఘ సభ్యులు బొలగాని ప్రసాద్ తెలిపారు. ఎన్‌జిఆర్‌ఎస్ కింద 55లక్షలతో సంగుపాలెం నుండి జడవల్లి రోడ్డును పివిపాలెం ఎస్‌వి కాలనీకి గ్రావెల్, మెటల్ రోడ్డును నిర్మిస్తున్నానని జిల్లా పరిషత్ నిదులు 59లక్షలతో సిసిరోడ్లను ఏర్పాటు చేసానని, ఆర్‌డబ్ల్యుఎస్ నిధులు 23లక్షలతో బావులు, పంపులు, సైడు కాల్వలు, వాటర్‌పైపులైన్లు వేయటం జరిగిందని బొలగాని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సమాన అవకాశాలు కల్పించి పనులను చేయించామన్నారు. ఇవీ కాక మంత్రి సహకారంతో కమ్యూనిటీ హాలు, అంగన్‌వాడీ భవనాలు కట్టించటం జరిగింది. బిసి కల్యాణమండపం, రామమందిరనిర్మాణానికి మంత్రి 8లక్షలు మంజూరు చేయించారు. నాకున్న సంవత్సరం కాలంలో పూర్తి కాని సిసి రోడ్లు, మెటల్ రోడ్లులను మంత్రి గాదెవెంకటరెడ్డి సహకారంతో చేస్తానని జెడ్‌పిటిసి బొలగాని ప్రసాద్ తెలియచేసారు.

టేల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు

ప్రజాశక్తి-రెంటచింతల

రెంటచింతల మండలం సత్రశాలవద్ద కృష్ణానదిపై నిర్మిస్తున్న టేల్‌పాండ్ ప్రాజెక్టు 2009 నాటికి పూర్తికావలసి ఉన్నా కృష్ణానదికి వరదలు రావటంతో పనులు ఆలస్యమై 2011 డిసెంబరు నాటికి పూర్తవుతుందని ప్రాజెక్టు ఎస్ఈ పిడివిఎల్ కుమార్ తెలిపారు. ఈ విద్యుత్ ప్రాజెక్టు గుంటూరు, నల్గొండ జిల్లాల సరిహద్దులో కృష్ణానదిపై నిర్మిస్తున్నారు. 457 కోట్ల రూపాయల వ్యయంతో 2006లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు పనులు 60 శాతం పూర్తయ్యాయి. ఈ టేల్‌పాండ్ డ్యామ్ రిజర్వాయర్ నీటిసామర్థ్యం 8 టిఎంసీలు ఉంటుంది. ఇందులో ఒక టీఎంసీ నీటిని పీక్‌లోడ్ సమయంలో సాగర్‌వైపు పంపుచేయటం జరుగుతుంది. దీంతో నాగార్జునసాగర్ డ్యామ్‌లోని 7 టర్బైన్‌లు రివర్స్‌లో పనిచేయటంద్వారా టేల్‌పాండ్ ప్రాజెక్టులో 50 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఈ ప్రాజెక్టు కుడివైపు ఖానాలు 30 నుండి 35 అడుగుల ఎత్తున నిర్మించారు. ఈ ప్రాజెక్టుకు 20 రేడియల్ క్రస్ట్ గేట్లను ఏర్పాటుచేస్తున్నారు. ఒక్కొక్క క్రస్ట్‌గేటు 56 నుండి 60 అడుగులవరకు ఉంటుందని ఎస్ఈ కుమార్ తెలిపారు.

1976లోనే కేంద్రం అనుమతి...

నాగార్జునసాగర్‌కు దిగువన కృష్ణానదివద్ద 21 కిలోమీటర్ల దూరంలో సత్రశాలవద్ద టేల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టటంతో 1976లోనే కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి లభించింది. 1984లో పర్యావరణ అనుమతి లభించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల 801 ఎకరాలు నీటిముంపుకు గురౌతుందని, దీనికి సంబంధించి రూ.5 కోట్లు నష్టపరిహారం రూపేణా రైతులకు అందజేశారు. అటవీశాఖకు 113 హెక్టార్లకు నష్టపరిహారంగా రూ.1.63 కోట్లు చెల్లించారు.

టేల్‌పాండ్ ప్రాజెక్టునుండి నీరుఆదా...

సత్రశాల టేల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టువల్ల కొన్నివేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్లే అవసరం లేకుండా ఆదాచేస్తుంది. విద్యుత్ ఉత్పత్తిని తయారు చేసుకోవచ్చు. నాగార్జునసాగర్‌లోని నీటిని పీక్‌లోడు సమయంలో విద్యుత్ ఉత్పత్తికి వాడుకొని అక్కడ నిల్వచేసి మిగతా సమయాలలో జనరేటర్లను పంపులుగా వాడి టేల్‌పాండ్ రిజర్వాయర్‌నుండి సాగర్ రిజర్వాయర్‌కు నీటిని పంపటంవలన వేలక్యూసెక్కుల నీరు ఆదా అవుతుంది.

వరదలవల్లే జాప్యం...

గత నాలుగైదు సంవత్సరాలనుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు భారీ వరద రావటం దీనితో నీటిమట్టం పెరగటంతో టేల్‌పాండ్ ప్రాజెక్టు పనులకు అంతరాయం ఏర్పడుతుంది. ఈకారణంగా నాలుగు నెలలపాటు పనులు నిలిచిపోతున్నట్లు ఎస్ఈ కుమార్ తెలిపారు.

విద్యారంగంలో విరాజిల్లుతున్న రెంటచింతల శ్రీవివేక పబ్లిక్ స్కూలు

రెంటచింతల : గుంటూరు జిల్లా పల్నాటి ప్రాంతంలో గ్రామీణ విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి వారిని నిష్ణాతులుగా తయారుచేస్తూ ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న రెంటచింతల శ్రీ వివేక పబ్లిక్‌స్కూలు పల్నాడు స్థాయిలో అగ్రగామిగా వెలుగొందుతోంది. శ్రీవివేక పబ్లిక్‌స్కూలు 2000 సంవత్సరంలో స్థాపించి వరుసగా 9 సార్లు రెంటచింతల మండలంలో 10వ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానం సాధించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యాప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. 2010-11 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో ఈ సంస్థకు చెందిన అంబటి అమర్‌నాథ్‌రెడ్డికి 582 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించింది. విద్యా విజ్ఞాన సంపదకు పుట్టినిల్లు, మరియు ఎందరో ఇంజనీర్లను, డాక్టర్లను తయారు చేసే సత్తా పల్నాడుప్రాంతంలో విద్యామణిహారంగా శ్రీవివేక పబ్లిక్‌స్కూల్ వెలుగొందు తోంది. అంతేకాకుండా శ్రీవివేక పబ్లిక్‌స్కూలులో పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి ఎంట్రన్స్‌లలో ఎన్నో స్టేట్‌ర్యాంకులు సాధించిన ఘనత ఈసంస్థది. సిహెచ్ కోటిరెడ్డి పాలిటెక్నిక్‌లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు, జిల్లాస్థాయిలో ప్రథమర్యాంకును, జి రవీంద్రారెడ్డి పాలిటెక్నిక్‌లో రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు. ఎపిఆర్‌జెసిలో రెండుసార్లు రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకును, నాలుగుసార్లు రెండోర్యాంకును సాధించిన సంస్థ రెంటచింతల శ్రీవివేక పబ్లిక్‌స్కూల్. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది గత 9 సంవత్సరాలనుండి నిరుపమాన సేవలందిస్తూ ప్రజల ప్రశంసలను అందుకుంటున్నారు. వరుస ఘనవిజయా లు శ్రీవివేకలో సంప్రదాయం అయ్యాయంటే అతిశయోక్తికాదు. విద్యలో విలువలకు అధికప్రాధాన్యాన్నిచ్చే శ్రీవివేక పబ్లిక్‌స్కూలు సంస్థకు గర్వకారణం.

ఎ.ఎస్.ఎన్.ఫార్మశీ కళాశాల

2004 విద్యా సంవత్సరములో ఎ.ఎస్.ఎస్.ఫార్మశీ కళాశాల స్థాపన మరొక నూతన శకానికి నాంది పలికింది. విశాలమైన తరగతి గదులు, ఆధునికమైన అన్ని హంగులతో కూడిన ప్రయోగశాలలు, నిరంతర ఇంటర్నెట్ సౌకర్యం వంటి హైటెక్ వసతులతోను, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై నిర్దిష్ట ప్రణాళికతోను, క్రమశిక్షణా కేంద్రంగా తల్లిదండ్రుల ప్రశంసలు అందుకొని, ఇతరులకు మార్గదర్శకంగా నిలచి దృఢ సంకల్పంతో ఈ డిగ్రీ కళాశాల ప్రథమస్థానంలో ముందుకు సాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో, నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధంగా 1988-89 విద్యా సంవత్సరంలో ఈ కళాశాల స్థాపన జరిగింది. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే విద్య యొక్క ఆవశ్యకత గుర్తించిన విద్యాలయంగా ఈ కళాశాల రూపుదిద్దుకున్నది. ఆధునిక వైజ్ఞానిక యుగంలో అత్యంత ఆవశ్యకత, ప్రాముఖ్యత సంతరించుకున్న కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ కోర్సులను ఈ ప్రాంతంలో తొలిసారిగా ప్రారంభించిన ఘనత కూడా పొందినది. ప్రాంతీయ ప్రజల అపూర్వ ఆదరణ, విద్యార్థుల క్రమశిక్షణ-ప్రతిభ, అధ్యాపకుల అంకితభావంతో కూడిన సేవాతత్పరతలతో, అన్నాబత్తుని సత్యనారాయణగారి నేతృత్వంలో అచిరకాలంలోనే కళాశాల గణనీయమైన ప్రగతి సాధించి అగ్రగామిగా నిలిచింది. వారి దివ్యస్ఫూర్తితో ప్రస్తుత కరస్పాండెంట్ శ్రీ అన్నాబత్తుని శివకుమార్ గారి అవిరళ కృషి ఫలితంగా ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నది. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా కొత్త [illegible]ను ప్రారంభిస్తూ, తెనాలి విద్యా చరిత్రలోనే మొదటిసారిగా 1997-98లో ఈ కళాశాలలో ఎం.సి.ఎ కోర్సును ప్రారంభించడం జరిగింది. నాటి నుండి కాలానుగుణమైన కొత్త యుజి, పిజి కోర్సులతో కళాశాల అభివృద్ధి పథంలో పయనిస్తున్నది.ఒక దేశ భవిష్యత్తు, ఉన్నతి ఆ దేశ విద్యావంతులైన యువత నడవడి, మేధస్సులపై ఆధారపడి ఉంటుంది. సమాజ ప్రగతికి కేవలం పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విద్య మాత్రమే కాక, విద్యార్థి మానసిక వికాసాన్ని ఇనుమడింప చేసే ధీశక్తి ఎంతో అవసరం. ఉజ్వల భవిష్యత్తు ఆశించే యువత ఆకాంక్షలకు ప్రతీకగా, క్రమశిక్షణ, ఉన్నత విలువలతో కూడిన విద్య అందజేయడం మా లక్ష్యం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వివిధ సబ్జెక్టులలో అధిక మార్కుల శాతమేకాక, విద్యార్థుల మానసిక పటుత్వం, విషయ అవగాహన, నడవడిక తీరు, భావ వ్యక్తీకరణ సామర్థ్యం వంటివి వారి విజయానికి కొలమానాలుగా పరిగణింపబడుతున్నాయి. కనుక యూనివర్సిటీ పరీక్షలకే కాకుండా, జీవితంలో ఎదురయ్యే పరీక్షలెన్నింటినో సాహసంతోనూ, ధీశక్తితోనూ ఎదుర్కొనటానికి కావల్సిన విజ్ఞాన దీప్తిని, వివేచనా శక్తిని, విశ్లేషణా సామర్థ్యాన్ని ఎఎస్ఎన్ కళాశాలలు అందిస్తున్నాయని కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు.

వెలకట్టలేనివి ఆ వీరుల త్యాగాలు

అవి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులు. అనాటి పరిస్థితులన్ని భూస్వాములకూ, స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా వుండేవి. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఫ్యూడల్ సంకెళ్లతో బంధింపబడి బానిసలుగా జీవించాల్సిన పరిస్థితి వుండేది. పేద వర్గాల హక్కులను కొల్లగొట్టే కొన్ని శక్తులకు వ్యతిరేకంగా దేశమంతటా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో విముక్తి పోరాటాలు సాగుతున్నాయి. ప్రభుత్వం భూస్వాములకు కొమ్ముకాస్తూ ఆందోళనకారులపై ఉక్కుపాదం మోపుతున్న సమయంలో ఆ దమనకాండకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో వేలాదిమంది వీరులు నేలకొరిగారు. వారిని రక్షించుకునే ప్రయత్నంలో మరెంతోమంది అమరులయ్యారు. అందులో భాగంగా రేపల్లె ప్రాంతానికి చెందిన ఎందరోవీరుల తెలంగాణా సాయుధ పోరాటంలో కొరియర్లుగా, కార్యకర్తలుగా పనిచేస్తూ యూనియన్ సైన్యాలు తుపాకీ గుండ్లకు బలయ్యారు. ఆ వీరుల స్ఫూర్తిని భావితరాలకు అందించి వారి ఆశయాలను సాధించే దిశగా నేటి తరాన్ని కర్తవ్యోన్ముఖులను చేసేందుకు1994 నుండి సిపిఎం పెద్దఎత్తున అమరవీరుల సంస్మరణ సభలను నిర్వహిస్తోంది. పేదప్రజలకోసం ప్రాణాలు అర్పించిన ఆ వీరుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది.

ముత్తిరెడ్డి వెంకటాచలం...

ముత్తిరెడ్డి వెంకటాచలం గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాకు చెందిన ఒక సామాన్యరైతు. స్వాతంత్ర్య పోరాటం తీవ్రంగా సాగుతున్న రోజుల్లోనే ఆయన కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. స్వాతంత్ర్యానంతరం 1948-49లో కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీపై తీవ్ర నిర్బంధాన్ని విధించింది. ఆసమయంలో కృష్ణానదిని దాటి అవతలవైపు ఉన్న గెరిల్లా దళాన్ని కలుసుకుని వారిని సురక్షితంగా తెలంగాణాకు చేర్చే బాధ్యత వెంకటాచలానికి అప్పగించబడింది. ఆయనకు సహాయపడేందుకు ఈదళంలో నిపుణులైన మరో ఇద్దరు యువకులను కూడా నియమించారు. దురదృష్టవశాత్తు వారు నందిని దాటవలసిన రోజు తుఫాను రావడంతో ఆప్రాంతమంతా వరదలతో హోరెత్తి పోతోంది. అటువంటి ప్రమాదకర పరిస్థితులలోనూ కర్తవ్యాన్ని విస్మరించకుండా వెంకటాచలం నదిలో దూకారు. మిగిలిన ఇద్దరుకూడా దుంగలు చేత పట్టుకొని వెంకటాచలం మార్గాన్నే అనుసరించారు. వరద తాకిడికి కొద్ది సమయంలోనే ఇరువురు యువకులు ఒడ్డుకు కొట్టుకువచ్చి స్పృహకోల్పోయారు. తరువాత ఎంతగా వెదికినా వారికి వెంకటాచలం కనిపించలేదు. ఆయన మరిణించినట్లు ధృవీకరించుకొని ఆవిషాద వార్తను మిగిలన కామ్రేడ్స్‌కు చెప్పేందుకు ఆ యువకులిద్దరు తిరిగి వచ్చేశారు. ఇది జరిగిన వారంరోజుల తరువాత గెరిల్లా దళాన్ని వెంటపెట్టుకొని వెంకటాచలంపార్టీ సభ్యులను చేరుకున్నారు. పార్టీ నిర్ణయం పట్ల ఆయనకున్న నిబద్ధతకు, ఆయన ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలకు ఇదొక మచ్చుతనక. తెలంగాణా సాయుధ పోరాటం ముగిసిన తరువాత జరిగిన ఎన్నికలలో మెంకటాచలం కమ్యూనిస్టు పార్టీ తరపున గ్రామగ్రామాన ప్రచారం చేశారు. అందులో భాగంగా ఒక గ్రామంలో సభ జరుగుతుండగా పోలీసులు అకస్మికంగా సభవేదికను చుట్టిముట్టి విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. తుదిశ్వాస విడిచే వరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వెంకటాచలం ఆ కాల్పుల్లో అమరుయ్యారు.

దాసరి సుబ్బయ్య...

రేపల్లె డివిజన్ ఇసుకపల్లి గ్రామనికి చెందిన దాసరి సుబ్బయ్య యువజన రైతు, కర్మిక సంఘాలను నిర్మించి భూస్వాములకు సింహస్వప్నంగా నిలిచారు. పరిసర ప్రాంతాలలోని అన్ని గ్రామాల కార్మికులను సంఘటితపరచి ఉధృతమైన అందోళనలను నిర్వహించారు. ఆయన ధాటికి తుట్టుకోలేని భూస్వాములు పోలీసులతో కుమ్మకై సుబ్బయ్యను హత్యచేసేందుకు ఎన్నో కుట్రలు పన్నారు. గొరికపూడి గ్రామంలో సుబ్బయ్యను పోలీసులు బంధించి ఇసుకపల్లిలోని ఒక ఇంటికి తెచ్చి చిత్రహింసలకు గురిచేసి గొంతునులిమి అతి దారుణంగా హత్య చేశారు. అనంతరం ఆయన శవాన్ని తుపాకీతోకాల్చి పారిపోతుండగా కాల్పులు జరిపామని అసత్యప్రచారం చేశారు.

కంఠంనేని వెంకటరత్నం...

అతిపిన్న వయస్సులోనే పార్టీలో నాయకత్వస్థానానికి వచ్చి అనేక వ్యవసాయ కార్మిక ఉద్యమాలను నిర్మించిన కంఠంనేని వెంకటరత్నం భట్టిప్రోలు మండలం పల్లెకోన సర్పంచ్‌గా పనిచేశారు. వెంకటరత్నం అప్పట్లో పార్టీ తెనాలి ప్రాంతీయ కమిటీకి చెందిన ఒక రహస్య కేంద్రాన్ని నడుపుతున్న మోటూర వెంకటరత్నం కుటుంబంతో కలిసి గడిపారు. ఆ ఇంటిలోనే మోటూరు వెంకటరత్నం, భార్య, కుమార్తె కూడా ఉండేవారు. ఒకనాటి రాత్రి పోలీసులు వారుండే ఇంటిని చుట్టుముట్టారు. పోలీసులతో పోరాడి తాను వెనుక వస్తానని, ఈలోగా తప్పించుకొని సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలని కంఠంనేని వెంకటరత్నం, మోటూరు కుటుంబానికి నచ్చచెప్పారు. అయినా వారు అందుకు నిరాకరించి చావో, బ్రతుకో కలికసే తేల్చుకోవాలని పోరాటానికి దిగారు. ఒక పోలీసు అధికారిని నేలకూల్చారు. వారి సాహసానికి భయభ్రాంతులైన పోలీసులు వారుండే ఇంటికి నిప్పుపెట్టారు. ప్రత్యామ్నాయం లేక బయటకు వచ్చిన కంఠంనేని, మోటూరును ఆయన భార్యను, మూడు సంవత్సరాల బిడ్డను పాశవికంగా కాల్చి చంపారు.

కస్తూరి కుటుంబరావు...

ఉపాధ్యాయ వృత్తిలో వుంటూనే కస్తూరి కుటుంబరావు ఆరోజుల్లోనే చేనేత కార్మికుల సమస్యలపై ఉద్యమాన్ని నిర్మించారు. అదే విధంగా నేటి రేపల్లె మండలం గుడ్డికాయలంక గ్రామానికి చెందిన కామ్రేడ్ గుమ్మడి సీతారామయ్య మొదలైన వారెందరో ఈప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి జీవం పోశారు. అటువంటి అమర వీరుల విప్లవవారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సిపియం పీడిత తాడిత వర్గాల విముక్తి అనేక పోరాటాలను నిర్వహిస్తున్నది. ఇవే విధమైన విప్లవ ఆశయాలను కొనసాగిస్తూ అనాటి వీరులు చూపిన వెలుగు బాలో పయనించటం మనందరి కర్తవ్యం

-జి.ప్రభాకరరావు
తెనాలి

ప్రజాశక్తి 30 వసంతాల శుభాకాంక్షలతో...

సునీల రెస్టారెంట్ & బార్

మెయిన్‌రోడ్ - సత్తెనపల్లి

ప్రజాశక్తి 30 వార్షికోత్సవాలు
సందర్భముగా అభినందనలు

మేకపోతుల పార్ధసారధి

మండల సర్వేయర్, తాడేపల్లి - గుంటూరు జిల్లా

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు
గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
30 సం॥రాల ప్రజాశక్తి దినపత్రిక
శుభాకాంక్షలు

తాడిబోయిన శ్రీదేవి

గ్రామ సర్పంచ్, పసుపర్రు

తాడిబోయిన శంకరరావు

గ్రామ పంచాయితీ సలహాదారు

మరియు

వార్డు సభ్యులు, & పాలవర్గం (కార్యదర్శి)

పసుపర్రు గ్రామ పంచాయితీ

చిలకలూరిపేట (మం)

అభినందనలు

ప్రజాశక్తి' దినపత్రిక
30వ వార్షికోత్సవం సందర్భంగా
ఇవే మా శుభాభివందనాలు

పి. శ్రీనివాసరావు

సబ్ రిజిస్ట్రార్
మరియు కార్యాలయ సిబ్బంది
తాడికొండ



మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఇందిరా క్రాంతిపథకం స్వయం,
సహాయక బృంద సభ్యులకు,
అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఎ.లక్ష్మణాచారి, ఎపిఎం	ఇ.సుబ్బారావు, ఎన్‌పిఎంసిఎ
ఆర్.శివప్రభ, సిసి	డి.నల్లయ్య, ఎన్‌పిఎంసిఎ
ఎం.సుమలత, ఎంటిసి	ఎన్.ఎస్తేరురాణి, ఎన్‌పిఎంసిఎ
వి.సుబ్బారావు, ఎంబికె	డి.అమ్మయ్యచౌదరి, సిఎఫ్
కె.శివకోటేశ్వరరావు, ఎంబికె	ఎస్.వసుధ, ఎంఎస్ఎం
ఎం.లక్ష్మి, ఎంబికె	కె.ప్రకాశరావు, పిఎల్

పి.శౌరమ్మ, మండల సమైఖ్య ప్రెసిడెంట్

**కాకుమాను ఇందిరా క్రాంతిపథకం కార్యాలయం
మరియు సిబ్బంది, స్వయం గ్రూపు సంఘాలు**

శుభాకాంక్షలతో...

ఉద్యోగ, కార్మిక, కర్షక జనావళికి
మార్గదర్శకంగా నిలుస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక
30వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

లేబరు ఆఫీసు సిబ్బంది

మంగళగిరి

పురోగమనంలో వేమూరు జూనియర్ కళాశాల

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 1979-80 విద్యాసంవత్సరంలో అప్పటి ఆర్అండ్‌బి మంత్రిగారైన కొణిజేటి రోశయ్య కృషి ఫలితంగా అవిర్భవించింది. కార్పస్ ఫండ్ సమకూర్చిన దాతల పేరిట ధారా వెంకటరమణయ్య అండ్ ముక్కామల కృష్ణవేణమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలగా అవిర్భవించింది. అప్పటి నుంచి ఎంపిసి, బైపిసి, సిఇసి,హెచ్ఇసి నాలుగు జనరల్ గ్రూపులను ఓఎఎస్, ఈఈటి రెండు ఒకేషనల్ గ్రూపులతోనూ నిర్వహించబడుతోంది. 2000 సంవత్సరం దాక సుమారు 300 నుంచి 400 మంది విద్యార్థినీ విద్యార్థులతో రాణించింది. తర్వాత అన్ ఎయిడెడ్ ప్రైవేటు కళాశాలల ఒత్తిడి వల్ల కొద్దిగా వెనుకబడిన మాట వాస్తవం. ఆమధ్యకాలంలో 100,150 మంది పిల్లలకే పరిమితమైంది. గత 2,3 సంవత్సరాలనుండి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల అవిరళ కృషి ఫలితంగా సమారు 200, 225 మంది పిల్లలకు పైగా చదువుకుంటున్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులెందరో గత 30 ఏళ్లనుండి ఉన్నతమైన చదువులు చదివి మంచి మంచి ఉద్యోగాలలో చేరి ఎంతగానో రాణిస్తున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, లెక్చరర్లు, టీచర్లు, చార్టెడ్ అకౌంటెంట్లు, బిజినెస్ మేనేజర్లు, స్టెనో గ్రాఫర్లుగా దేశ, విదేశలల్లో విజయ కేతనం ఎగువేస్తున్నరని కాలేజీ యాజమాన్యం సగర్వంగా చెపుతున్నారు. పార్థసారథి, సుబ్రహ్మణ్యం, మార్కండేయులు మొదలైన ప్రిన్సిపాల్స్ అనుపమ కృషి ఫలితంగా ఇంతకాలం ఈ కళాశాలల అభివృద్ధి పథంలో పయనించిందని చెప్పవచ్చు. మూడు సంవత్సరాల నాడు 93శాతం ఉత్తీర్ణత శాతంతో జిల్లాలో ప్రథమంగా, రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కూడా 75శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో మంచి గుర్తింపు పొందిది. యశ్వంత్ కింగ్స్ అనే మొదటి ఎంపిసి విద్యార్థి 470 మార్కులకు గాను 449 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి స్థానంలో నిలిచాడు. ఇల్లే వివన్నారాయణ రెండవ సంవత్సరం బైపిసి విద్యార్థి 1000 మార్కులకు గాను 839 మార్కులు సాధించి జిల్లాలో 3వ స్థానంలో నిలిచాడు. లెక్కలు, జంతు శాస్త్రం, వృక్షశాస్త్రం అధ్యాపకులు నూరు శాతం ఉత్తీర్ణత సంపాదించి జిల్లాలో ప్రథమ స్థానాన్ని దక్కించుకొని ప్రభుత్వ సత్కారాన్ని పొందారు. విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచడానికి అమిరినేని కృష్ణయ్య అండ్ నాగమ్మ మెరిట్ అవార్డు, జొన్నలగడ్డ విజయబాబు, మెరిట్ స్కాలర్ షిప్పులు ఎంతగానో తోడ్పడుతున్నాయి. దాతల సహాయంతో కళాశాలకు కంప్యూటర్లు, మంచినీళ్ల పథకం, ఫ్యాక్స్ మిషన్ ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాల నుండి దాతల సహాయంతో ఉచితంగా నోట్ పుస్తకాలు ఇవ్వడం బీద విద్యార్థులకు ఫీజులు కట్టడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. ఎలమంచి మనోరమ భర్త ఎలమంచి కుమారస్వామి మెమోరియల్ ట్రస్ట్ తరపున మరియు తురిమెళ్ల శకుంతలాదేవి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆమె భర్త చెన్న కేశవరావు పుస్తకాలు, కాలాలు ప్రదానం చేశారు. పరిసర పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. విజేతలకు సుమారు రూ. 2 వేల నగదు బహుమతులు అందజేస్తున్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలన్ని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది చేయూతతో నిర్వహించడం జరుగుతున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సి. హెచ్ బాబావలిరావు చెప్పారు.

స్ఫూర్తి దాయకం తుమ్మలపాలెం అమర వీరుల త్యాగం

కమ్యూనిస్టు అమరవీరుల విప్లవ చరిత్రలో తుమ్మలపాలెం మృతవీరుల చరిత్ర తలమానికలాంటిది. స్ఫూర్తిదాయకం ఆ అమరవీరుల త్యాగాలు , ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరమూ ఏప్రిల్ 13వ తేదీన సంస్మరణ సభ జరగనుంది ఆనాటి ఉద్యమాలకు ప్రతీకగా నేటి వామపక్ష రాజకీయాలకు ఈ ప్రాంత లెఫ్ట్ పార్టీల కార్యకర్తలకు విప్లవ ఉత్తేజాన్ని కలిగిస్తున్న అమరుల చరిత్ర కీర్తిదాయకమైనది .భూమికోసం ,వెట్టి చాకిరీ నిర్మూలన కోసం 1950 ప్రాంతంలో తెలంగాణాలో జరిగిన చారిత్రాత్మక రైతాంగ పోరాటానికి మద్దతుగా పాతగుంటూరు జిల్లాలో రైతుకూలీ ఉద్యమాలు నిర్మించి కసాయి పాలకులు తుపాకీ గుళ్ళకు బలైన 17 మంది కమ్యూనిస్టుల స్మారక చిహ్నంగా తుమ్మలపాలెం వద్ద అమర్‌నగర్‌లో సమాధులు నిర్మించారు. ఐదో నంబర్ జాతీయ రహదారి పక్కన గుంటూరు- చిలకలూరిపేట మధ్య యడ్లపాడు మండల పరిధిలోని మద్రిపాలెం వద్ద ఈ సమాధులున్నాయి.

కమ్యూనిస్టు ఉద్యమ మహారథులు కీ.శే పుచ్చలపల్లి సుందరయ్య ,మాకినేని బసవపున్నయ్య, చంద్రరాజేశ్వరరావు , కొల్లావెంకయ్య, కరణం రంగారావు, ఎం.బి సుబ్రహ్మణ్యం అమరవీరుల స్థూపాలను ఆవిష్కరించారు. 1951 ఏప్రిల్ 13వ తేదీన తొలి స్మారకసభ జరిగింది. 1919 జలియన్‌వాలా బాగ్ దురంతం ఏప్రిల్ 13నే జరిగింది. ఆ రోజున దేశ స్వాతంత్ర్యం కోసం ప్రదర్శన జరిపి బహిరంగ సభలో పాల్గొన్న దేశభక్తులను బ్రిటీష్ డయ్యర్ సైన్యం కాల్చి చంపింది. అప్పటి నుండి ఏప్రిల్ 13వ తేదీన జాతీయ మృతవీరుల దినోత్సవంగా ప్రకటించారు. స్వాతంత్ర్యానంతరం ప్రజల కోసం ప్రాణాలర్పించిన యువ కమ్యూనిస్టులను కూడా ఏప్రిల్ 13నే స్మరించుకోవడం జరుగుతోంది. చిలకలూరిపేట మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన కట్టా దామోదరం,దండాఅంకమ్మ ఆళ్ల వెంకయ్య,పెదనందిపాడు మడల పరిధిలోని పాలపర్రుకు చెందిన బండారు వెంకటప్పయ్య , ప్రకాశం జిల్లా మండల కేంద్రమైన యద్దనపూడికి చెందిన దమ్ము పోతురాజు , పురుషోత్తమ పట్నానికి చెందిన మూకిరి మోషేలను 1990 ఏప్రిల్‌లో మద్రిపాలెం, తుమ్మలపాలెం గ్రామాలలో పోలీసులు చిత్రహింసలు పెట్టి చెట్లుకు కట్టేసి కాల్చిచంపారు. మృతదేహాలను చూసిన గొర్రెల కాపరులు సమాచారం అందించడంతో మరణించిన వారి ఆచూకీ ప్రజలకు తెలిసింది. స్పందించిన కమ్యూనిస్టులు అక్కడే సమాధి చేశారు.

అదే సమయంలో జిల్లాలో పలుచోట్ల 11 మందిని వివిధ రకాలుగా కాల్చిచంపారు. గోరంట్లపాలెముకు చెందిన రైతునాయకుడు దండానారాయణస్వామి, చిలకలూరిపేటకు చెందిన కార్మిక నాయకుడు పిల్లి అంకమ్మ ,వేలూరుకు చెందిన మామిడాల సుబ్బారావు , వినుకొండ సమీపంలోని ఏనుగుపాలెంకు చెందిన రైతుకూలీ ఏనుగుపాలెం కోటయ్య ,దొండపాడుకు చెందిన నెలకుదిటి కోనేటి బ్రహ్మయ్య ఉన్నారు. వారందరి స్మృత్యర్థం తుమ్మలపాలెంలోనే సమాధులు నిర్మించారు.

పేరెన్నికగన్న మృతవీరుల స్థూపాల పునఃనిర్మాణ కార్యక్రమాన్ని కమ్యూనిస్టు శ్రేయోభిలాషులు పూర్తి చేశారు. మరమ్మతులు కార్యక్రమానికి సమాధులు ప్రదేశం పరిరక్షణకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పోపూరి రామారావు సంధానకర్తగా వ్యవహరించారు గత పది సంవత్సరాలుగా ఐదు వామపక్ష పార్టీలు సంయుక్తంగా మృతవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని జరుపుతున్నాయి. నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణా రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం , సాగిన నేపథ్యంలో ఆంధ్ర ప్రాంతంలోకమ్యూనిస్టు పార్టీ అనేక రూపాలలో ప్రజల కోసం ఆందోళన చేపట్టింది.భూస్వాముల ఆరాచకాలకు వ్యతిరేకంగా స్థానికంగా జీతగాళ్ల సమస్యలపైనా, కూలీలకు గింజలు కొలిచే తక్కువ మానికల కొలతలపైనా ఉద్యమం చేసింది.ఈ ఆందోళనలో క్రియాశీలకంగా పనిచేసి ఆశువులు బాసిన కమ్యూనిస్టుల చరిత్ర వామపక్ష ఉద్యమాలకు ఊపిరిలాంటిది, 66 సంవత్సరాలుగా తుమ్మలపాలెం అమర్‌నగర్ వద్ద మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు.

ఎం రామారావు, యడ్లపాడు

సిహెచ్.బాబూరావు

పట్టణ సంస్కరణలు.. పేను భారాలు

ఒకవైపు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి, ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తాను చేయాలనుకున్న పనులను చక్కబెడుతున్నది. ప్రజల కళ్లు గప్పి ప్రపంచబ్యాంకు నిధులతో పట్టణాభివృద్ధి పథకం (ఎ.పి.ఎం.డి.పి) అమలుకు సన్నద్ధమైంది. పౌర సదుపాయాలన్నీ వ్యాపార సరుకులుగా మార్చేస్తోంది. మరోవైపు మున్సిపాల్టీలు, కార్పొరేషన్ ఎన్నికలు త్వరలో జరగనున్నందున తమ రాజకీయ ప్రయోజనాల కోసం చాపకింద నీరులా ప్రజలను మభ్యపెట్టే రీతిలో ఈ సంస్కరణలు అమలు చేస్తోంది. సంస్కరణల విశ్వరూపం బట్టబయలు కావడానికి సమయం పట్టొచ్చు. భవిష్యత్‌లో వాటి దుష్పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పట్టణ సంస్కరణల లోతులను సక్రమంగా అర్థంచేసుకుని, వాటి దుష్పరిణామాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలి.



ఇంతేలే.. పేదలబతుకులు!

పట్టణాలలో ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్....., పేదలకు 200 రూపాయలకే నీటి కుళాయి కనెక్షన్...., చెత్త కుండీల తొలగింపు..., ప్రతి ఇంటి నుండి చెత్తసేకరణ..., మురికివాడల అభివృద్ధికి కోట్లాది నిధులు..., పట్టణాలలో భూగర్భ డ్రైనేజీ సౌకర్యాలు.. అంటూ ప్రభుత్వాధినేతలు ఊదరగొడుతున్నారు. పేదలపై అకస్మాత్తుగా పాలకులకు ఇంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చింది? పట్టణాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నేతల్లో ఇంత ఆదుర్దా ఎందుకు? వీరి మాటల్లోని అంతరార్థమేమిటి? దీని వెనుక పెద్ద కథే ఉంది. పెద్ద కుట్రే దాగి ఉంది. వాటి లోతుల్ని పరిశీలిద్దాం!

పట్టణాలపై ప్రేమ ఎందుకు?

రాష్ట్రంలో పట్టణ జనాభా 27 శాతంగా ఉంది. మరింత పెరుగుతోంది. పారిశ్రామిక, సర్వీసు రంగాలకు ప్రధాన కేంద్రాలు పట్టణాలే. అందుకే పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీల ప్రయోజనాలకు అనుగుణంగా పట్టణాలను సంస్కరించాలని పాలకులు భావించారు. వారికి అవసరమైన రీతిలో పట్టణాలలో మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక సదుపాయలు కల్పించడానికి నడుం బిగించారు. అంతేకాదు పౌర సదుపాయాలుగా ఉన్న పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ తదితర వ్యవస్థలను వ్యాపార సరుకుగా మార్చేందుకు సంసిద్ధమవుతున్నారు. ప్రయివేటీకరణ మంత్రం జపిస్తున్నారు. పట్టణ పౌరసదుపాయాల రంగంలో పెట్టబడులు పెట్టి, తమ దోపిడీ సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోజూస్తున్నారు.

ఈ దోపిడీని ప్రజలు అంగీకరించబోరని పాలకులకు తెలుసు. అందుకే నిధులు ఎరచూపి కొంగొత్త పథకాలతో ప్రజలను నమ్మించేందుకు యత్నిస్తున్నారు. చంద్రబాబు పాలనలో విజన్ 2020, డి.ఎఫ్.ఐ.డి. పథకం, తదనంతరం కాంగ్రెస్ పాలనలో ప్రపంచబ్యాంకు సహకారంతో మున్సిపల్ సేవల పథకం (ఎ.పి.యు.ఆర్.ఎం.ఎస్.పి) పట్టణ సంస్కరణల్లో భాగమే. తాజాగా ప్రపంచబ్యాంకు నిధులతో మున్సిపల్ అభివృద్ధి పథకం (ఎ.పి.ఎం.డి.పి) అమలుకు రోశయ్య ప్రభుత్వం సర్వసన్నద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్ళుగా అమలుచేస్తున్న జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ పునర్నవీకరణ పథకం (జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం) లక్ష్యమూ సంస్కరణలే. అన్ని పథకాలలోనూ నిధుల విడుదలకు షరతుల అమలు తప్పనిసరి. ఆ షరతులే నేడు పట్టణ ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారాయి.

పౌర సదుపాయలు కాదు.. వ్యాపార సరుకులు ..!

మంచినీటిని వ్యాపార సరకుగా మార్చడం వారి లక్ష్యం. ఇందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. ప్రయివేట్ టెలిఫోన్ కంపెనీలు సిమ్ కార్డు రూపాయికి తగ్గించినట్లే ప్రభుత్వం మంచినీటి కనెక్షన్ కోసం కట్టాల్సిన డొనేషన్‌ను



చెత్త సేకరణలో పారిశుద్ధ్య కార్మికుడు

పేదవారికి 200 రూపాయలకు తగ్గించారు. కానీ నెలవారీ ఫీజులు కట్టాల్సిందే. ఈ పేరుతో ప్రతి ఇంటికీ కనెక్షన్ ఇవ్వడం, వీధి కుళాయిలు తొలగించడం వంటి చర్యలతో నీటిని ప్రజలు కొని తాగే అలవాటు (నెలవారీ ఫీజులు) చేయించడం ప్రభుత్వ ఉద్దేశం. అందరికీ కనెక్షన్లు ఇచ్చిన తరువాత 24×7 నీటి పథకం పేరుతో ఇళ్ళకు 'నీటి మీటర్లు' బిగించడం తదుపరి చర్య. నీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను క్రమంగా ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం పాలకుల అంతిమ లక్ష్యం. ఇప్పటికే మినరల్‌వాటర్ ప్లాంట్ల పేరుతో స్వచ్ఛంద సంస్థల ద్వారా తక్కువ రేటుకు నీటిని అందించి, ప్రజలను నెమ్మదిగా నీటి వ్యాపార వలయంలోకి దింపుతున్నారు. అలవాటుపడిన తరువాత రేట్లు పెరిగినా కొనుగోలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. నెలసరి కుటుంబ ఖర్చులో కరెంటు ఛార్జీలు, పాల ఖర్చుతో పాటు నీటి ఖర్చూ తోడై తడిసి మోపెడవుతుంది. మంచినీటి సరఫరా బాధ్యతల నుండి ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు క్రమంగా తప్పుకుని ఆ భారాన్ని ప్రజలపైకి నెడతాయి.

'అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ కాదేదీ కవితకనర్హం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. నేడు మంచినీరు, డ్రైనేజీ, చెత్తాచెదారం (వ్యర్థపదార్థాలు) ఏదైనా వ్యాపారానికి అనర్హమైనవి కావంటున్నారు పాలకులు. ప్రతి వీధిలోని చెత్తకుండీలను తొలగించి, ప్రతి ఇంటి నుండీ బుట్టలతో, రిక్షాలతో చెత్తను సేకరించే పథకాలు వేగంగా అమలు చేస్తున్నారు. సేకరించిన చెత్తను పర్యావరణానికి ఇబ్బంది లేకుండా చేసే మున్సిపల్ వ్యర్థపదార్థాల నిర్వహణా పద్ధతులు విస్తృతంగా ముందుకొచ్చాయి. ఇదంతా బాగున్నట్లే పైకి అనిపించినా చెత్తను కూడా వదలకుండా వ్యాపారం చేయడం అంతిమ లక్ష్యం. చెత్త సేకరించినందుకు ప్రతి ఇంటి నుండీ నెలకు ఎంతో కొంత వసూలు ప్రారంభ చర్య మాత్రమే. ఇది ఇంతటితో ఆగదు. చెత్త పన్నుకు చట్టబద్ధత కల్పించే ప్రయత్నాలు సాగుతున్నాయి. చెత్త సేకరణకు, పారిశుద్ధ్య నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తం ప్రజల నుండి రాబట్టే విధానమే కాస్ట్‌రికవరీ (నిర్వహణ వ్యయం రాబట్టడం). 'పనికిరాని చెత్త' ఒకనాటి మాట. 'కోట్ల రూపాయలు ఆర్జించే చెత్త' ఇది నేటి మాట. హైదరాబాద్‌లో చెత్త సేకరణ, నిర్వహణ బాధ్యత బడా కంపెనీ 'రాంకీ'కి అప్పగించడం, తాజాగా విశాఖలో వెయ్యికోట్ల చెత్త కుంభకోణం దీనికి పరాకాష్ఠ.

మంచినీరు, వ్యర్థపదార్థాలే కాదు, భూగర్భ డ్రైనేజీ నిర్వహణతో సహా ప్రతిపనికీ అయ్యే ఖర్చు మొత్తాన్నీ ప్రజల నుండి రాబట్టడానికి కసరత్తు చేస్తున్నారు. అందుకే భూగర్భ డ్రైనేజీ నేడు సదుపాయంగా కాకుండా ఆర్థిక వనరుల సేకరణకు సాధనంగా మారింది. డ్రైనేజీ కనెక్షన్‌కు డొనేషన్లు వేలల్లో వసూలు చేస్తున్నారు. నెలవారీ ఛార్జీలు భరించలేనంత భారంగా మారనున్నాయి.

స్థానిక సంస్థలు తమ సొంత కాళ్ళపై నిలబడాలని ధర్మోపదేశాలు ఇస్తూ ప్రభుత్వం చట్టబద్ధంగా ఇవ్వాల్సిన గ్రాంట్లకు ఎసరు పెడుతోంది. పట్టణ ప్రజలపై భారాలు మోపుతోంది. ఉన్న పన్నులు పెంచడంతో పాటు కొత్తరకాల పన్నులు, ఛార్జీలు ప్రవేశపెట్టడం రివాజుగా మారింది. ఆస్తి పన్ను పెంచడం, ఖాళీస్థలాలపై ఫీజులు నిర్ణయించడం, ఆఖరికి వ్యాయామశాలల్లోనూ, క్రీడా ప్రాంగణాల్లోనూ ప్రవేశించడానికి వీలులేనంత రేట్లు నిర్ణయించి, వసూలు చేయడం సర్వసాధారణంగా మారింది.

పౌరసదుపాయాల 'ప్రై'వేటు

మరోవైపు ప్రయివేటీకరణ, ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యం (పి.పి.పి.ల) పేరుతో బాధ్యతల నిర్వహణ నుండి స్థానికసంస్థలు తప్పుకుంటున్నాయి. పట్టణాలలో, నగరాలలో అన్ని విభాగాలలోనూ ప్రైవేటు సంస్థలే రాజ్యమేలుతున్నాయి. దీనితో పౌరసేవలు మృగ్యమవుతున్నాయి. అవినీతి పెచ్చరిల్లుతోంది. వరంగల్‌లో వీధిదీపాల నిర్వహణ ప్రయివేటీకరణవల్ల విద్యుత్‌దీపాలు మరమ్మతుకు నోచుకోవడం లేదు. విజయవాడలో విద్యుత్ ఆదా పేరుతో ప్రయివేటుసంస్థ లైట్లు వెలిగించకుండా ఆదా చూపుతూ దోపిడీకి పాల్పడుతోంది. అన్ని పట్టణాలలోనూ శానిటేషన్ మస్తర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల వినియోగాలలో అవినీతికి అంతులేకుండా పోయింది. చాలా పట్టణాలలో ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ నేతలే కాంట్రాక్టర్ల అవతారమెత్తి దోచుకుంటున్నారు. విలువైన స్థలాలను పెద్దలకు కట్టబెడుతున్నారు. కడపలో మల్టీప్లెక్స్ కోసం ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలం కట్టబెట్టే ప్రయత్నాలను ప్రజలు అడ్డుకున్నారు. విజయవాడలో మున్సిపల్ మార్కెట్ స్థలాన్ని రిలయన్స్‌కు కట్టబెట్టేందుకు చేసిన ప్రయత్నం చిరు వ్యాపారులు, మత్స్యకారులు ప్రతిఘటించడంతో నిలిచిపోయింది. అయినా నగరాలలో భూముల పందారం విచ్చలవిడిగా సాగిపోతోంది. కొన్నిచోట్ల స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు పౌర సదుపాయల నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తూ పరోక్ష ప్రయివేటీకరణకు మార్గం సుగమం చేస్తున్నారు.

ప్రజావ్యతిరేక సంస్కరణల దుష్ప్రభావంతో పేదలలో అసంతృప్తి పెరుగుతుందని పాలకులు, ప్రపంచబ్యాంకు ముందుగానే ఊహిస్తున్నాయి. అందుకే పేదల కళ్ళుగప్పడానికి మురికివాడల అభివృద్ధికి కొంత నిధులు కేటాయించి సంతృప్తిపర్చే ప్రయత్నాలు చేస్తున్నారు. వాస్తవంగా మురికివాడలను నిర్మూలించడం పేరుతో పేదలపై భారాలు మరింత అధికం చేస్తున్నారు. పౌరసేవలు డబ్బు చెల్లించేవారికే పరిమితమవుతున్నాయి.

చట్టాలకు ప్రపంచబ్యాంకు ముద్ర

ప్రపంచబ్యాంకు విధానాల అమలుకు ప్రస్తుత చట్టాలు, నిబంధనలు అడ్డుగా ఉన్నందున షరతులు నెరవేర్చుకునేందుకు చట్టాలలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రపంచ బ్యాంకును సంతృప్తిపర్చేందుకు పట్టణ భూగరిష్ట పరిమితి చట్టాన్ని రద్దు చేసి, బడా కంపెనీల రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి తలుపులు తెరిచింది. మున్సిపల్, కార్పొరేషన్ చట్టాలలో ప్రజావ్యతిరేక మార్పులకు కసరత్తులు చేస్తోంది. టౌన్‌ప్లానింగ్ నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. అద్దె నియంత్రణా చట్టాన్ని సవరించనున్నారు. మంచినీటి ఛార్జీలను నిర్ణయించే అధికారాన్ని స్థానిక సంస్థల నుండి తప్పించి రాష్ట్రస్థాయి రెగ్యులేటరీ కమిషన్‌కు అప్పగించే చట్టం చేయబడింది. మున్సిపల్ సర్వీసులన్నింటికీ ఖర్చు ఆధారంగా ఫీజులు నిర్ణయించే మున్సిపల్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

ప్రజల కళ్ళుగప్పి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజావ్యతిరేక సంస్కరణలు పట్టణ పౌరసదుపాయాల రంగంలో అతివేగంగా అమలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిల్లోనే నిర్ణయాలు గైకొంటూ, చట్టాలలో మార్పులు తెస్తున్నారు. స్థానిక సంస్థల స్థాయిల్లో పెద్ద నగరాల్లో, పట్టణాలలో వాటి ప్రమాదం తక్షణం ముందుకొస్తుంది. చిన్న పట్టణాలలో వచ్చే లాభాలు తక్కువ కావడంతో సంస్కరణల అమలు వేగం తక్కువగా ఉన్నా, అవి అతీతంగా ఉండవు. అందుకే లోతుగా పరిశీలించకపోతే వాటి ప్రమాదాన్ని, అమలుతీరును అర్థం చేసుకోవడం కష్టం.

ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి, ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతూ కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం తాను చేయాలనుకున్న పనులను చక్కబెడుతున్నది. ప్రజల కళ్ళుగప్పి ప్రపంచబ్యాంకు నిధులతో పట్టణాభివృద్ధి పథకం (ఎ.పి.ఎం.డి.పి) అమలుకు సన్నద్ధమైంది. మరోవైపు మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికలు త్వరలో జరగనున్నందున తమ రాజకీయ ప్రయోజనాల కోసం చాపకింద నీరులా ప్రజలను మభ్యపరిచే రీతిలో ఈ సంస్కరణలు అమలు చేస్తోంది. సంస్కరణల విశ్వరూపం బట్టబయలు కావడానికి సమయం పట్టొచ్చు. భవిష్యత్‌లో వాటి దుష్పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పట్టణ సంస్కరణల లోతులను సక్రమంగా అర్థంచేసుకుని, వాటి దుష్పరిణామాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలి.

(రచయిత సి.పి.ఎం. రాష్ట్ర కమిటీ సభ్యులు)

వి.వెంకటేశ్వర్లు



ఉపాధి హామీ అమలులో ఉదాసీనత

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో పేదలకోసం వచ్చిన చట్టాల్లో గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం తీసుకురావడంలో సిపిఎం కీలకపాత్ర పోషించింది. నాడు యుపిఎ-1 ప్రభుత్వం అధికారంలో మనగలగడానికి వామపక్షాల మద్దతు అనివార్యమైంది. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా 2005 ఆగష్టు 23న ఈ చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. దీని అమలుకోసం కూడా సిపిఎం విశేష కృషి జరిపింది. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 1000 మండలాల్లో సదస్సులు జరిపి ప్రతి పేదోడికి చట్టం ఉద్దేశం తెలియజెప్పింది. గ్రామీణ పేదల్లో కొనుగోలు శక్తి పెంచడం, ఆస్తులను వృద్ధి చేయడం, మౌలిక వసతులు కల్పించడం లాంటిఉన్నతలక్ష్యాలతోఅమలు చేస్తున్న ఈ పథకం ప్రారంభంలో కొంత సానుకూల ప్రభావం చూపింది.


ఉపాధి హామీ పనుల్లో గ్రామీణులు

చేతివృత్తుల వారికి, చిన్న, పేద రైతులకు జాతీయ ఉపాధి హామీ పథకం ఎంతగానో ఉపయోగపడుతోంది. చివరకు ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మిక వేతనాల పెంపుకు ఈ పథకం తోడ్పడింది. ఇంతటి బహుళ ప్రయోజనం కలిగిన ఈ పథకం కొంత కాలంగా పక్కదారి పడుతుంది. పాలక పార్టీలకు చెందిన నాయకులు, కోట్లాది రూపాయలను కాజేస్తున్నారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన మంత్రులే చట్టవిరుద్ధ ప్రకటనలు చేస్తూ రాజ్యాంగాన్నే ధిక్కరించే స్థాయికి వెళ్లారు. ఉపాధి వల్ల వ్యవసాయ రంగం దివాళాతీస్తుందనే నెపంతో పనులు ఆపేయడానికి, వేతనాలు తగ్గించడానికి ప్రభుత్వంలోవున్న కీలకమైన మంత్రులే తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చట్టం అమలు చేసి పేదలకు అండగా వుండాల్సిన వీరే ఈ రకంగా వ్యవహరించడం బాధాకరం. వ్యవసాయ పనుల నెపంతో భూస్వాములకు అందగా వుండడంకోసమే ఉపాధి హామీని వాయిదా వేయడానికి ప్రయత్నిస్తున్నారు. చేసిన పనికి వేతనం సక్రమంగా చెల్లించకపోవడం పేదలు అనేక అవస్థలు పడుతున్నారు. పనిముట్లు ఇవ్వడంలేదు. పనిచేసే చోట కనీస సౌకర్యాలు లేవు, అవినీతి తీవ్రస్థాయికి చేరింది. పేదలకు చెందాల్సిన పథకాన్ని అనర్హులపాలు చేస్తున్నారు.

సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 100రోజులు పని కల్పించాలని చెప్పిన మాట, చట్ట స్ఫూర్తి నేటికీ నెరవేరలేదు. 100రోజులు పనిచేసినకుటుంబాలు 20% మించి లేవు. ప్రతి సంవత్సరం సరాసరి కుటుంబానికి 40రోజులకు మించి పని చూపడం లేదు. గత 5 సంవత్సరాలుగా కల్పించిన పనిదినాలు సంవత్సరానికి సరాసరి పరిశీలిస్తే20కోట్లు మాత్రమే. ఉపాధిపథకం అమల్లో దేశంలోనే ఆంధ్రరాష్ట్రం ఆదర్శంగా అమలు జరిపుతుందని చెప్పారు. కాని ఆచరణలో ఈ పథకం నిజమైన పేదలకు దక్కకుండా కాంట్రక్టార్లుకు, ప్రజా ప్రతినిధులకు అప్పచెపుతున్నారు. ఉపాధి నిధులను పక్కదారులకు మళ్ళిస్తున్నారు. పంచాయతీరాజ్‌కు - రూ. 1200కోట్లు, విఎస్‌ఎస్‌లకు, ఐకెపిలకు రూ. 1000కోట్లు మళ్ళించి చట్టస్ఫూర్తికి తూట్లు పొడిచారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధి పథకాన్ని అమలుకాకుండా చూడడానికి మంత్రుల నుండి గ్రామ స్థాయి పెత్తందార్ల వరకు పథకం ప్రకారం ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం వత్తాసు పలుకుతుంది.

రోజు కనీస పనికి కనీసం రూ. 130లు ఇవ్వాలని జి.ఓ 93 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కాని ఉపాధిలోరూ. 100కు మించి ఇవ్వకూడదని ఇదే ప్రభుత్వం చెపుతుంది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల వల్ల వచ్చే వేతనం ఏమూలకు చాలటం లేదు. ఇచ్చే రూ. 100లు కూడా సక్రమంగా రావడంలేదు. ఉదా: చిత్తూరు జిల్లాలో సత్తివీడు

ప్రాంతంలో 2వారాలు పనిచేస్తేరోజు కూలి రూ. 14లు ఇచ్చారు. కర్నూలు జిల్లా ఆదోని మండలంలో రూ. 30లు ఇచ్చారు. గుంటూరు జిల్లాలో రూ. 20లు ఇచ్చారు. ఈ లెక్కన కూలి వస్తే పేదలు ఏం తినాలి? ఎలా బతకాలి? చేసిన పనికి వేతనాలు వారం వారం చెల్లించాలని చట్టం చెబితే నెలలు గడిచినా వేతనాలు ఇవ్వడంలేదు. గత రెండు నెలల నుండి రాష్ట్రంలో చేసిన పనికి వేతనాలు ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిధులు ఆపేసింది. ఈ బడ్జెట్‌లో రాష్ట్రానికి రూ. 6800కోట్లు కేటాయిస్తే, మొదటి దఫాలో రూ. 3000కోట్లు విడుదల చేసింది. 2వ దఫా విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఆపింది. గత 5 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏదొక రూపంలో ఉపాధి నిధులను దారి మళ్ళిస్తుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్ళకు రూ. 600కోట్లు , ఇందిరమ్మ చెరువులకు 680 కోట్లు ఇచ్చింది. ఈ సంవత్సరం పంచాయతీరాజ్ రోడ్లకు, డ్రైనేజీలకు రూ.1200 కోట్లు, గ్రామపంచాయతీ భవనాలకు రూ. 300కోట్లు కేటాయించింది. ఇందిరాక్రాంతి పథకానికి మరో రూ. 1000కోట్లు మళ్ళించింది. ఇవన్నీ గమనించిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిధులను ఇతర అవసరాలకు మళ్ళించినందుకే ప్రస్తుతం నిధులు ఆపేసింది. ఈకారణంగా పేదలు గత 2 నెలల నుండి చేసిన పనికి వేతనాలు లేక బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలంలోనే రూ. కోటి 20 లక్షలు బకాయి వుంది. గుంటూరు జిల్లా బల్లావల్లి మండలంలో కోటి రూపాయలు ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరు గ్రామంలోనే 8 లక్షలు పెండింగ్ వున్నాయంటే రాష్ట్ర వ్యాపితంగా ఎంత తీవ్రంగా ఉందో అర్థమౌతుంది. పొద్దున పనికిపోతే సాయంత్రానికి కూలివస్తే పూటగడిచే పేదలు రెండు నెలల నుండి వేతనాలు అందకపోతే ఎలా బతకాలి. దీనిని బట్టి చూస్తే ఉపాధి పథకం పట్ల పేదలకు విరక్తి కలిగించి తద్వారా నిధులను కైంకర్యం చేయడానికి ప్రభుత్వం ఆడుతున్న నాటకం.

ఉపాధి పథకం వల్ల వ్యవసాయ పనులకు కూలీలు దొరకక రానున్న కాలంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడుతుందనే ప్రచారం సాక్షాత్తూ రాష్ట్ర మంత్రులే చేస్తున్నారు. మరి ఇదే నిజమైతే భారతదేశంలోనే ఆదర్శంగా ఉపాధి పథకం అమలు జరుగుతున్న త్రిపుర, బెంగాల్ రాష్ట్రాలు పూర్తిగా దివాళా తీయాలి. కాని అక్కడ వ్యవసాయ రంగం అభివృద్ధి అయింది. మన రాష్ట్రంలో ఉపాధి పనులు 100 రోజులు చేసిన కుటుంబాలు 20 శాతం వుంటే, త్రిపురలో 93 శాతం, బెంగాల్‌లో 70 శాతం 100 రోజులు చేసిన కుటుంబాలు వున్నాయి. మరి అక్కడ వ్యవసాయ రంగం అభివృద్ధే కాని దివాళా లేదు కదా? ఉపాధి ద్వారా భూములు అభివృద్ధి చేశారు, వేలాది చెరువులు తవ్వారు. చిన్న నీటి పారుదల రంగం గణనీయమైన అభివృద్ధి సాధించి తద్వారా వేలాది ఎకరాలకు



ఉపాధి హామీలోనూ శ్రమదోపిడి

సాగునీటి సౌకర్యం అంది చిన్న, పేద రైతులు అభివృద్ధిచెందారు. త్రిపుర మొత్తం జనాభా 38 లక్షల లోపే. ఈ సంవత్సరం 962 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తే ఇప్పటికే రూ. 724 కోట్లు ఖర్చు చేసి భారతదేశంలోనే ఉపాధి పథకం అమల్లో అగ్రభాగాన నిలిచింది. అదే మన రాష్ట్రంలో ఈ పథకం వచ్చినప్పటి నుండి నేటి వరకు 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలుకేవలం 18 శాతం మాత్రమే. దీనిని బట్టి వామ పక్ష ప్రభుత్వాలకు , ఇతర ప్రభుత్వాలకు గల తేడా అర్థమౌతుంది.

ఉపాధి పథకంలో అవినీతి జరగకుండా వుండడానికి అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా పథకాన్ని అమలుచేసే ప్రక్రియను చట్టంలో పొందుపర్చారు.మస్టర్ రోల్స్, బ్యాంక్ అకౌంట్ సిస్టమ్స్‌తో నిరంతరం సామాజిక తనిఖీలు నిర్వహించాలన్నది అందులో ముఖ్య నిబంధన . ఇన్ని వున్నా మన రాష్ట్రంలో వీటన్నింటినీ కళ్ళు కప్పి కొందరు రాబందులు పెద్దఎత్తున అవినీతికి పాల్పడి పేదల సొమ్ముకు గండి కొడుతున్నారు. ఉదాహరణకు గుంటూరుజిల్లా రాజుపాలెం మండలంలో రూ. 2కోట్లు పేదల పేరుతో మస్టర్స్ తయారుచేసి పెద్దలు బొక్కారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, సి.బెళగల్ మండలాల్లో కోటి రూపాయల చొప్పున కాజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ మండలంలో రూ. 32 లక్షలు, ఆదిలాబాద్ జిల్లాలో కోట్లాది రూపాయలు అక్రమాలుజరిగినట్లు సామాజిక తనిఖీలో బయటపడింది. ఇలాంటివి కోకొల్లలు. గ్రామీణ పేదలకు ఒక వరంలా వచ్చిన ఉపాధి పథకం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అసమర్థత, అవినీతి, అక్రమాల కారణంగా చీడపురుగులు భక్షిస్తూ, పేదల కడుపు కొడుతున్నాయని "కాగ్ నివేదిక" తీవ్రంగా హెచ్చరించింది. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సాధికారత లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకాన్ని అక్రమార్కులు నీరుగారుస్తున్నారని, అవినీతికి పాల్పడుతున్నారని, ఇంత జరిగినా జిల్లా కలెక్టర్లు ఎందుకు ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారని లోకాయుక్త ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని జస్టిస్ ఆనందరెడ్డి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఆదేశించారంటే పథకం ఎంత అవినీతి కంపు కొడుతోందో విదితమౌతుంది.

ఉపాధి పథకం సక్రమంగా అమలుజరగడం భూస్వాములకు ఇష్టంలేదు. పథకం బాగా అమలుజరిగితే కూలీలు తమ మాట వినరని, తమ పెత్తనం జారి పోతుందని, తమ పొలాల్లో రూ. 20,30లకు చేసేవారు దొరకరనే కక్షతోనే ఈ పథకం అమలు జరగకుండా అడ్డుపడుతున్నారు. ఈ నేపథ్యంలో అనేక పోరాటాలు చేసిన సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాలు నిజమైన పేదలకు అందాలి. ప్రతి కుటుంబమూ 100రోజుల పని పొందాలి. రోజు వేతనం రూ. 150కి తగ్గకుండా రావాలి. వీటి సాధనకోసం మరొక పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

(రచయిత ఆం.ప్ర.వ్య.కా.స. రాష్ట్ర కార్యదర్శి)

ప్రజాశక్తి **30** వసంతాల ప్రత్యేక సంచిక

కె.గడ్డెన్న

పర్యావరణానికి సంపన్న దేశాల నుంచే ముప్పు

పర్యావరణం నేడు తీవ్ర ప్రమాదంలో పడింది. భూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో సునామీలు, కత్రినా, లైలా వంటి ఉత్పాతాలు సంభవిస్తున్నాయి. సముద్ర మట్టాలు పెరగడం, మంచు కరగడం, రుతువులు గతి తప్పడం వంటివి మానవాళికి పెను సవాళ్లుగా పరిణమించాయి. భూగోళం కొంచెం వేడెక్కితేనే ఇన్ని దుష్పరిణామాలు సంభవించాయి. భూ ఉష్ణోగ్రత రెండు డిగ్రీల సెల్సియస్ దాటితే పరిస్థితి ఇంకెంత భయంకరంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. వాతావరణంలోకి విషవాయువుల విడుదల ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దాంతానికి భూగోళ ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల సెల్సియస్ పెరగవచ్చని అంచనా.



దీనిని దృష్టిలో ఉంచుకునే వాతావరణ మార్పులపై అంతర్జాతీయ సంస్థ (ఐపిసిసి) భూగోళ ఉష్ణోగ్రతను మూడు డిగ్రీలు తగ్గించాల్సిన అవసరం వున్నా రెండు డిగ్రీలు తగ్గించాలని లక్ష్యంగా నిర్దేశించింది. అమెరికా, ఐరోపా ఆర్థిక సమాజా(ఇయు)ల బాధ్యతారహిత వైఖరివల్ల ఇది కూడా నెరవేరేలా కనిపించడంలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎక్కువగా నష్టపోయేది ప్రపంచంలోని 270 కోట్ల పేదలే. వాతావరణంలోకి పెద్ద ఎత్తున కాలుష్యాన్ని వెదజల్లుతూ భూగోళం వేడెక్కడానికి కారణమవుతున్న అమెరికా, ఇయులు పర్యావరణ పరిరక్షణకు ఏం చేస్తాయి అని ప్రపంచం ఈ రోజు వేచి చూస్తోంది. కానీ, అమెరికా చేస్తున్నదేమిటి? ఈ ఏడాది డిసెంబరులో మెక్సికోలోని కాంకున్‌లో జరిగే సిఒపి-16వ సదస్సులో తనకనుకూలమైన ఒప్పందాన్ని సాధించేందుకు అమెరికా ఎత్తులు వేస్తోంది. కోపెన్‌హాగెన్ సమావేశాలు ముగిసిన నాలుగు నెలలకే ఐరాస పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జర్మనీలోని బాన్‌లో ఏప్రిల్ 10 నుంచి మూడురోజుల పాటు సదస్సు ఏర్పాటు చేయించింది. కాంకున్ సదస్సుకు ముందు మరో నాలుగు సమావేశాలను నిర్వహించాలని అమెరికా చూస్తోంది. ఈ సమావేశాల సారాంశమేమిటంటే కోపెన్‌హాగెన్‌లో బద్దలైన తన అద్దం ముక్కలను అతికించాలని చూస్తోంది. అయితే, అమెరికా, ఇయు దేశాలు అప్రజాస్వామికంగా, పారదర్శకత పాటించకుండా కోపెన్‌హాగెన్‌లో మాదిరే ఏకపక్షంగా ఒప్పందాన్ని రుద్దాలని చూస్తే సహించేదిలేదని వర్ధమానదేశాలు బాన్ సమావేశంలో ఘాటుగానే హెచ్చరించాయి. ఇటువంటి స్థితిలో కాంకున్ సదస్సులో ఒప్పందం కాకున్నా అన్ని దేశాలూ ఒక ఒప్పందానికి రావడానికి అంగీకరిస్తే చాలు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరిగే సిఒపి-17 సదస్సులో ఒప్పందం ఖరారు చేసుకోవచ్చునేది అమెరికా వ్యూహం. ప్రమాదకర వ్యర్థాల రవాణా నియంత్రణకు సంబంధించిన బేసెల్ తీర్మానాన్ని అమెరికా లెక్కచేయలేదు. ఓజోన్ పొర కాపాడేందుకు, జీవరాశుల అంతర్జాతీయ వర్తకానికి సంబంధించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌ను ఖాతరు చేయలేదు. చివరికి కార్బన్ ఉద్గారాల తగ్గింపునకుద్దేశించిన క్యోటో ప్రొటోకాల్ ఒప్పందంపై అసలు సంతకమే చేయను పొమ్మంది. అంతేకాదు, ఆ క్యోటో ప్రొటోకాల్ పీక నులిమేసి, దాని స్థానే తనకు అనువైన రీతిలో కొత్త ఒప్పందాన్ని తీసుకురావాలని అమెరికా కుతంత్రాలు పన్నుతోంది.

సంపన్న దేశాలది మొదటి నుండి ఇదే వైఖరి. తమ సంపదలను పెంచుకోవడానికి ఒకవైపు వర్ధమాన దేశాలపై దోపిడీని తీవ్రతరం చేస్తూ, మరోవైపు నుంచి పర్యావరణపరంగా వాటికి తీవ్ర నష్టం కలుగజేస్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఏడు శాతంగా ఉన్న (50 కోట్ల మంది) ధనికులు 50 శాతం కాలుష్యానికి కారణమవుతున్నారు. ప్రపంచ జనాభాలో 50 శాతంగా ఉన్న పేదలు ఏడు శాతం కాలుష్యం మాత్రమే విడుదల జేస్తున్నారు. పెట్టుబడిదారీవ్యవస్థలో అసమానతలు ఆర్థికరంగంలోనే కాదు, వాతావరణ కాలుష్యంలోనూ స్పష్టంగా

కనబడుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకునే వెనిజులా అధ్యక్షుడు హ్యూగో ఛావెజ్ కోపెన్‌హాగెన్ సదస్సులో మాట్లాడుతూ "ఇప్పుడు మన మధ్య ఓ పెద్ద భూతం తిరుగుతోంది. అదే పెట్టుబడిదారీ భూతం. ఇప్పుడు మార్చాల్సింది వాతావరణాన్ని కాదు, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను" అని చెప్పారు. కొల్లగొట్టే స్వభావం గల పెట్టుబడిదారీవ్యవస్థ ప్రకృతి వనరుల దోపిడీపై చూపిన ఆసక్తి, పర్యావరణ పరిరక్షణపై చూపదు.

మన రాష్ట్రంలోనూ, పొరుగున ఉన్న కర్ణాటకలోనూ అడవులను నాశనం చేస్తూ ప్రకృతి సంపద అయిన ముడి ఇనుప ఖనిజాన్ని కొల్లగొడుతూ వందల వేల కోట్లకు పడగలెత్తుతుంటే ఇంకోవైపు ఆ ప్రాంత ప్రజలు ఈ గనుల వల్ల రేగిన దుమ్మూ ధూళితో కూడిన గాలిని, కలుషితమైన నీటిని తాగి రోగాల పాలవుతున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేటలో పచ్చని తమ పొలాలను, నిర్మలమైన వాతావరణాన్ని దెబ్బతీసే ప్రయివేటు థర్మల్ మర్చంట్ విద్యుత్‌కేంద్రాన్ని పెట్టడానికి ప్రయత్నిస్తే అక్కడి ప్రజలు ఎలా తిరగబడిందీ చూశాం. ఒకవైపు అడవుల్లో ఖనిజ సంపదను కొల్లగొట్టుకునేందుకు కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు స్వాగతం పలుకుతూ మరోవైపు చెట్లు నాటండని మన ముఖ్యమంత్రి ప్రజలకు పిలుపునిస్తుంటారు. విదేశీ పెట్టుబడిదారులు మన దేశంలోకొచ్చి విష వాయువులను చిమ్మి, పాతిక వేల మంది ప్రాణాలను హరించి, మరో ఐదు లక్షల మందిని రోగాల పాల్జేస్తే ఈ దేశంలోని ప్రభుత్వాలు, చట్టాలు, న్యాయవ్యవస్థ, సమస్త రాజ్యాంగ యంత్రమూ ఎంత నిస్సిగ్గుగా దోపిడీదారుల పక్షం వహించిందీ 'భోపాల్ గ్యాస్' ఉదంతం తెలియజేస్తోంది. యూనియన్ కార్బయిడ్ ఛైర్మన్ అండర్సన్ భోపాల్‌లో పట్టుబడితే ప్రాసిక్యూట్ చేయకుండా సకల రాచమర్యాదలతో అతని స్వదేశమైన అమెరికాకు సాగనంపింది. ఇప్పటికీ భోపాల్‌లోని యూనియన్ కార్బయిడ్ ఫ్యాక్టరీలో 300 టన్నుల విషపూరిత రసాయనాలతో కూడిన చెత్త పేరుకుపోయి వుంటే దానిని తొలగించడానికి ఆ ఫ్యాక్టరీని కొనుగోలు చేసిన డౌ సంస్థ ముందుకు రావడంలేదు. ప్రభుత్వమూ గట్టిగా ఒత్తిడి చేయడం లేదు. భోపాల్ గ్యాస్ దుర్ఘటనపై కోర్టు ఇచ్చిన అన్యాయమైన తీర్పును అమెరికా ప్రభుత్వం వెంటనే స్వాగతిస్తూ, 'ఇక చాలు ఈ కేసును ఇంతటితో మూసేయండి' అని సలహా ఇచ్చింది. ఇదే అమెరికా గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో చమురు లీకేజీకి కారణమైన బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ నుంచి రెండు వేల కోట్ల డాలర్ల పరిహారాన్ని చెల్లించకపోతే ఖబడ్దార్ అని హెచ్చరించింది. అమెరికా చట్టాలలో విధించిన పరిమితి ప్రకారమైతే బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ 750 కోట్ల డాలర్లను పరిహారంగా చెల్లిస్తే చాలు. కానీ, అమెరికా ఈ విషయంలో తన చట్టాలను తీసి పక్కన పెట్టి, భారీ పరిహారాన్ని డిమాండ్ చేసింది. ఇదే సూత్రాన్ని భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు అది ఎందుకు వర్తింపజేయదు? అని అడిగితే సమాధానం లేదు. అమెరికా ద్వంద్వ ప్రమాణాలకు ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి. మొన్న కోపెన్‌హాగెన్‌లో కూడా కర్బన ఉద్గారాలను తగ్గించుకోవడానికి ముందుకు రాకుండా పర్యావరణ పరిరక్షణా బాధ్యత ఇతర దేశాలదే అన్నట్టుగా వ్యవహరించింది. అమెరికా అనుసరించిన ఈ అసంబద్ధ వైఖరివల్లే 14 రోజుల పాటు 179 దేశాలకు చెందిన 45 వేల మంది సాగించిన చర్చలు విఫలమయ్యాయి.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల మాటున వర్థమానదేశాల పాలకులకు లంచాలు ముట్టజెప్పి తమ దేశాల్లోని తుప్పుపట్టిన నౌకలు, పాడైపోయిన కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, తదితర ఎలక్ట్రానిక్ చెత్త (ఇ వేస్ట్)ను ఎగుమతి చేస్తున్నాయి. భారత్-యూరోపియన్ యూనియన్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కింద ఖరారు కానున్న 30 డీల్స్‌లో 'ఇ-వేస్ట్ డంపింగ్' కూడా ఒకటి. మీడియాకు లీకైన ఈ ఎఫ్‌టిఏ ముసాయిదాను జాగ్రత్తగా పరిశీలిస్తే 'ఇ-వేస్టు, వ్యర్థ పదార్థాలు' అన్న పదాలకు "నాన్ న్యూ గూడ్స్" అని కొత్త పేరు పెట్టారు. అంటే పాత వస్తువులు అని అర్థం. ఈ వ్యర్థాల ఎగుమతి, దిగుమతులపై ఎలాంటి సుంకాలూ ఉండకూడదని అందులో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఇంచుమించు ఇదే తరహాలో థాయిలాండ్‌తో జపాన్ కూడా ఒక ఎఫ్‌టిఏ కుదుర్చుకోబోతోంది.

స్వేచ్ఛా వాణిజ్యం గురించి మాట్లాడే అమెరికాగానీ, యూరోపియన్ యూనియన్ దేశాలుగానీ మనలాంటి వర్థమానదేశాల నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయోత్పత్తులపై పురుగుమందులు ఎక్కువ వాడారనో, మరొకటనో కారణంగా చూపి తమ మార్కెట్‌లోకి రానీయకుండా అడ్డుకుంటున్నాయి. భారత్ నుంచి ఎగుమతి చేసే ద్రాక్ష పండ్లను యూరోపియన్ యూనియన్ ఇటీవల అడ్డుకోవడం ఇందుకొక తాజా ఉదాహరణ. పురుగుమందులు ఎక్కువగా వాడారు కాబట్టి వీటిని తిరస్కరించామని యూరోపియన్ యూనియన్ చెబుతోంది. మరి అలాంటప్పుడు ఇయు ఎగుమతి చేసే కాలుష్యకారక వ్యర్థాలు భారత్‌లో వెదజల్లే కాలుష్యం మాటేమిటి? వారు ఏ చెత్త ఎగుమతి చేసినా మనం అనుమతించాలి, వాటివల్ల ఈ దేశ ప్రజల ఆరోగ్యం ఏమైపోయినా ఫర్వాలేదు. ఇదీ ధనికదేశాల వరస. కాలుష్యానికి సంబంధించి ఏ దేశానికైనా ఒకటే ప్రమాణం వుండాలి. కానీ, సంపన్నదేశాలు ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలోనూ అవి ఇదే ధోరణతో వ్యవహరిస్తున్నాయి. కాలుష్య నివారణకు సంబంధించిన అధునాతన సాంకేతికాన్ని వర్థమానదేశాలకు సరఫరా చేయడానికి మొండిగా తిరస్కరిస్తున్నాయి. ఇంకోవైపు కాలుష్యాన్ని సాకుగా చూపి, మన పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులను అడ్డుకుంటున్నాయి. వీటిపై సంపన్నదేశాలను నిలదీసే దమ్ము ఇక్కడి పాలకవర్గాలకుగానీ, ప్రభుత్వాలకుగానీ లేదు. అందుకే వాటి ఆటలు సాగుతున్నాయి. అభివృద్ధిలో కాలుష్య తగ్గింపు ఓ అంతర్భాగంగా ఉండాలి అన్న దాంట్లో మరో అభిప్రాయానికి తావులేదు. అదే సమయంలో సంపన్నదేశాల ఇన్‌స్పెక్టర్ పాత్రను ఎట్టి పరిస్థితుల్లోనూ మనం అనుమతించరాదు. సంపన్నదేశాలు ఇతర దేశాల్లో కాలుష్యం గురించి వేలెత్తి చూపే ముందు తమ రికార్డు ఏమిటో పరిశీలించుకోవాలి.

ప్రపంచ జనాభాలో నాలుగు శాతం కన్నా తక్కువ (50 కోట్లు)గా ఉన్న అమెరికా ప్రపంచ కాలుష్యంలో 16 శాతానికి కారణమవుతుంది. అమెరికా కన్నా ఐదు రెట్లు ఎక్కువ జనాభా కలిగిన చైనా రోజుకు కేవలం 50 లక్షల బ్యారెళ్ల చమురు వినియోగిస్తే అమెరికా రోజుకు రెండు కోట్ల బ్యారెళ్లు వినియోగిస్తోంది. ప్రపంచ దేశాలన్నీ రోజుకు 8 కోట్ల 50 లక్షల 85 వేల 664 బ్యారెళ్ల చమురు వినియోగిస్తుంటే అమెరికా ఒక్కటే అందులో నాలుగోవంతుకు పైగా వాడుకుంటోంది. జనాభా పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన చైనా ఏడాదికి 6,200 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను విడుదలజేస్తే, నామమాత్రపు జనాభా కలిగిన అమెరికా 5,800 మిలియన్ టన్నుల ఉద్గారాలను విడుదల జేస్తోంది. దురాక్రమణ పూరిత యుద్ధాలకు, మానవ వినాశనానికి, పర్యావరణ ధ్వంసానికి తప్ప మరి దేనికీ అంతగా ఉపయోగపడని మిలిటరీ ఆయుధాల కోసం అమెరికా గత తొమ్మిదేళ్లలో 49 శాతం అధికంగా కేటాయింపులు పెంచింది. 2001లో అమెరికా రక్షణ రంగానికి 31,600 కోట్ల డాలర్లు కేటాయించగా, 2009 నాటికి దీనిని 56,500 కోట్ల డాలర్లకు పెంచేసింది. వీటితో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిలపై ప్రయోగించిన అణు బాంబుల కన్నా కొన్ని వందల రెట్లు శక్తివంతమైన బాంబులను గుట్టలు గుట్టలుగా పేర్చింది. దీన్నిబట్టే పర్యావరణానికి అతి పెద్ద ప్రమాదం ఎవరి నుంచి పొంచి ఉందో గ్రహించవచ్చు. క్యోటో ప్రొటోకాల్ ప్రకారం కాలుష్యాన్ని ఎక్కువగా వెదజల్లే దేశాలే కాలుష్య నివారణకు ఎక్కువ బాధ్యత వహించాలి. కోపెన్‌హాగెన్‌లో అమెరికా తయారుచేసిన ముసాయిదా ఒప్పందం గనుక ఆమోదం పొంది ఉంటే పేద, వర్థమాన దేశాలకు తీవ్ర నష్టం జరిగేది. కాలుష్యం తగ్గింపునకు సంబంధించిన టార్గెట్స్ విషయంలో సంపన్న దేశాలు దేనికీ కట్టుబడకుండా తమకు నచ్చిన రీతిలో వ్యవహరించేందుకు లైసెన్సు ఇచ్చినట్టయ్యేది. కాలుష్య విడుదల సంపన్న దేశాల హక్కు, కాలుష్య నివారణ వర్థమాన దేశాల బాధ్యత అన్న సూత్రానికి చట్టబద్ధత కల్పించినట్టయ్యేది. అందుకే ఈ వినాశకర ఒప్పందాన్ని బడుగు దేశాలన్నీ కలిసికట్టుగా అడ్డుకున్నాయి. అమెరికా మెప్పుకోసం భారత్ 2020 నాటికి 2005 స్థాయికన్నా 20-25 శాతం మేర కాలుష్య విడుదలను తగ్గించుకుంటానని తనంతట తానుగా ప్రకటించింది. అమెరికా మాత్రం 1990 స్థాయికన్నా కేవలం మూడు శాతం మాత్రమే తగ్గిస్తామని చెప్పింది. యూరోపియన్ యూనియన్ 1990 స్థాయికి 20 శాతం తగ్గించుకుంటానని అంటూనే ఇతర దేశాలు 30 శాతం మేర తగ్గించుకున్నప్పుడే ఇది సాధ్యమని మెలిక పెట్టింది. నార్వే కూడా ఇదే తరహా షరతుతో 30-40 శాతం మేర తగ్గించుకుంటానని చెప్పింది. చైనా ఎలాంటి షరతులూ పెట్టకుండా 2005 స్థాయికన్నా 40-45 శాతం తగ్గించుకుంటానని ప్రకటించింది. బ్రెజిల్ కూడా 36.1 -38.9 శాతం వరకు తగ్గించుకుంటానని హామీ ఇచ్చింది. ఆస్ట్రేలియా 3 శాతం మాత్రమే తగ్గిస్తానని చెప్పింది. భూగోళం ఉష్ణోగ్రత 2 డిగ్రీల సెల్సియస్ తగ్గించాలన్న అంతర్జాతీయ పర్యావరణ సంస్థ లక్ష్యం ప్రకారం అతి పెద్ద కాలుష్యకారి అయిన అమెరికా 40 శాతం దాకా కాలుష్య విడుదలను తగ్గించుకోవాల్సి వుంది. అయినా మూడు శాతం మాత్రమే ప్రకటించి వర్థమాన దేశాలు 40 శాతం దాకా తగ్గించుకోవాలని సుద్దులు చెబుతోంది. ఈ విధంగా కాంకున్ సమావేశానికి ముందే సంపన్నదేశాలు వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. కోపెన్‌హాగెన్‌లో అమెరికా స్పాన్సర్డు ఒప్పందానికి మద్దతు పలికి, తప్పుచేసిన భారత్ కాంకున్‌లో దీనిని పునరావృతం చేస్తుందా? లేక ఆ తప్పును సరిదిద్దుకుంటుందా? అన్నది వేచి చూడాలి.

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవాలు
సందర్భంగా అభినందనలు

ఎం.డి. గోరెబాబు

రియల్ ఎస్టేట్
తాడేపల్లి, గుంటూరుజిల్లా

ఇండ్లు, ఇళ్ళ స్థలములు, పొలాలు
కొనదలచిన అమ్మదలచిన
సంప్రదించండి

V.Rama Rao,
0863-2222244

DURGA TRADERS

Dealers for : Car Accessories
Opp. Kothapet Police Station, Kotheapet, Guntur-522001

HARISH TRADERS

A COMPLETE HOUSE OF CAR ACCESSORIES
Near Padmaja Petrol Bunk, Mangalagiri Road, Guntur-1
Ph : 0863 - 2323744, 6533744, 9246483744

---

30 YEARS CELEBRATIONS 30 Years PRAJASAKTI

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవం
సందర్భంగా శుభాకాంక్షలతో

లావణ్యరాజ్ గొట్టిపాటి

సిడిపిఒ, ఫిరంగిపురం
మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు, టీచర్లు, సూపర్‌వైజర్లు

అభినందనలతో....

వాసవి ట్రేడర్స్

ఎరువులు, పురుగు మందుల వ్యాపారం
కొమెర పూడి - సత్తెనపల్లి మండలం

ప్రొ॥ తడపర్తి సత్యనారాయణ

అధ్యక్షులు - సత్తెనపల్లి, పెదకూరపాడు
నియోజకవర్గాల ధాన్యం కమీషన్ దారుల
అసోసియేషన్, సెల్ : 9866131300

ప్రతి అక్షరం ప్రజల పక్షం
వహిస్తూ పురోగమిస్తున్న
ప్రజాశక్తి 30వ
వసంతంలోకి అడుగిడిన
సందర్భముగా అభినందనలు

నారం శెట్టి
నాగమల్లేశ్వరరావు

విద్యుత్ ఎ.ఇ. తాడేపల్లి మండలం
గుంటూరు జిల్లా

ప్రజాశక్తి
30 వార్షికోత్సవాలు
జయప్రదం కావాలని
ఆకాంక్షిస్తూ....

పి.పి. లలిత్ కుమార్

పశువైద్యాధికారి
తాడేపల్లి మండలం, గుంటూరు (జిల్లా)

అభినందనలతో...

ప్రజాశక్తి 30 వార్షికోత్సవాలు
జయప్రథం కావాలని కోరుకుంటూ...

ప్రొ॥ జె. నరసింహరావు

కల్యాణి ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ

సాయిబాబా గుడివద్ద - తాడేపల్లి

ప్రజాశక్తి దినపత్రిక 30 వసంతాలు
పూర్తి చేసుకొన్న సందర్భంగా
శుభాకాంక్షలతో..

అశోక్ ఎలక్ట్రికల్ వర్క్స్ &
అశోక్ గ్రిల్ వర్క్స్

ఉండవల్లి సెంటర్ - తాడేపల్లి మండలం
ఫోన్ : 9440373215, 9391111234

ప్రొప్రయిటర్
ఒలేటి నాగేశ్వరరావు
(నాగేష్)

కిటికీలు, గేట్లు వివిధ రకాల మోడల్స్‌లో అందంగా తయారు చేసి ఇవ్వబడును

106 a

ఎం.వేణుగోపాలరావు

విద్యుత్ భారాలు - ప్రత్యామ్నాయ మార్గాలు

అదనపు భారాలను నివారించేందుకు, తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎపిజెన్‌కోకు ఈక్విటీకి అవసరమైన నిధులతో సహా పూర్తి మద్దతిచ్చి, ప్రాజెక్టులను సకాలంలో అమలు చేయించాలి. ఆ ప్రాజెక్టులకు అవసరమైన ఇంధనాలను సాధ్యమైనంత సమీప ప్రాంతం నుండి కేటాయింప జేయాలి. విద్యుత్ ప్రాజెక్టులకు అవసరమైన ఇంధనాల ఉత్పత్తికి, వాటి ధరల, రవాణాఛార్జీల హేతుబద్ధ నియంత్రణకు అవసరమైన విధానాలను అవలంబించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కొత్తగా వచ్చే కేంద్ర విద్యుత్ ప్రాజెక్టులలో సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్రానికి వాటా పొందేందుకు ప్రయత్నించాలి.



ఎనిమిదేళ్ళ తరువాత రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు మళ్ళీ భారీగా పెరిగాయి. ఆగస్టు మొదటి తేదీ నుండి అమలులలోకి వచ్చే ఛార్జీల పెంపుదల వల్ల వేయి కోట్ల రూపాయల మేరకు అదనపు భారం పడుతుందని అంచనా. నాలుగు విద్యుత్ పంపిణీ కంపెనీలు 2010-11 సంవత్సరానికి రూ.28,366.87 కోట్ల మేరకు ఆదాయ అవసరాల అంచనాలను చూపగా, కమిషన్ దానిని రూ.22,205.24 కోట్లకు తగ్గించింది. ప్రభుత్వం రూ.3,644 కోట్ల మేరకు సబ్సిడీని సమకూర్చేందుకు అంగీకరించాక మిగిలిన రెవెన్యూ లోటును సర్దుబాటు చేసేందుకు కమిషన్ ఛార్జీల పెంపుదలకు అనుమతించింది. 2008-09 సంవత్సరానికి రూ.1,649 కోట్ల మొత్తాన్ని వ్యవసాయేతర విద్యుత్ వినియోగదారుల నుండి ఇంధన సర్‌ఛార్జి సర్దుబాటు (ఎఫ్ఎస్ఎ) కింద వసూలు చేసుకునేందుకు పంపిణీ కంపెనీలకు అనుమతి ఇస్తూ కమిషన్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 2009-10 సంవత్సరానికి ఎఫ్ఎస్ఎ కింద రూ.1,481 కోట్ల మొత్తాన్ని అదేవిధంగా వసూలు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ పంపిణీ కంపెనీలు కమిషన్‌లో క్లెయిములు దాఖలు చేశాయి. 2010-11లో ప్రతి మూడు మాసాలకూ ఒకసారి పంపిణీ కంపెనీలు ఇలా ఎఫ్ఎస్ఎ క్లెయిములను దాఖలు చేయనున్నాయి. ఇవిగాక 2009-10 సంవత్సరానికి నాలుగు విద్యుత్ పంపిణీ కంపెనీలు రూ.8,896.94 కోట్ల లోటు తేలినట్లు కమిషన్‌కు నివేదించాయి. ఎపి జెన్‌కో తాను పంపిణీ కంపెనీలకు 2009 మార్చి నాటికి ముగిసిన నాలుగేళ్ళ కాలానికి విక్రయించిన విద్యుత్‌పై తనకు ఇంకా రూ.2,819.15 కోట్ల మేరకు రావాలని కమిషన్‌లో దాఖలు చేసిన పిటిషన్లు పెండింగులో ఉన్నాయి. అదేవిధంగా, ఎపిట్రాన్స్‌కో కూడా 2008 మార్చి నాటికి ముగిసిన నాలుగేళ్ళ కాలానికి తనకు ఇంకా రూ.386.07 కోట్ల మొత్తం పంపిణీ కంపెనీల నుండి రావాల్సి ఉందని కమిషన్‌లో క్లెయిమ్ చేసింది. వీటన్నింటిపై కమిషన్ ఇంకా ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. కమిషన్ అనుమతించినంత మేరకు ఈ మొత్తాల భారాలన్నీ అంతిమంగా వినియోగదారులపై పడతాయి.

ఏటేటా ప్రభుత్వాలు గణనీయంగా విద్యుత్ సబ్సిడీని సమకూర్చుతున్నా భారాలు ఇంతగా పెరిగిపోవటానికి కారణాలేమిటి? ఎనిమిదేళ్ళుగా విద్యుత్ ఛార్జీలను పెంచకపోవటం భారాల పెరుగుదలకు కారణం కాజాలదు. ఛార్జీల పెంపుదల భారాల సర్దుబాటుకు ఒక మార్గం తప్ప కారణం కాదు. ఛార్జీల పెంపుదలనే, ప్రభుత్వ సబ్సిడీనే ఈ భారాల నివారణకు మార్గంగా చూడటమంటే, ఈ భారాల పెరుగుదలకు మూల కారణాలను, వాటికి సరైన

ప్రత్యామ్నాయాలను విస్మరించటమే అవుతుంది. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పెట్టుబడిదారీ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలు ఈ భారాల పెరుగుదలకు కారణమవుతున్నాయి.

1. విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పి, ఉత్పత్తిని ప్రారంభించాక ఆ విద్యుత్ కొనుగోలుకు అయ్యే వ్యయంలో ఉత్పత్తికి అవసరమైన ఇంధన వ్యయంగాక, లాభాలతో సహా మిగిలిన వ్యయం అంతా స్థిరఛార్జీల కింద సర్దుబాటవుతుంది. ఏటేటా అరుగుదల ఛార్జీల చెల్లింపుతో స్థిరఛార్జీలు తగ్గుతూ ఉంటాయి. అందువల్ల, ఒకసారి ప్రాజెక్టులు వాణిజ్యపరంగా ఉత్పతిని ప్రారంభించి, పంపిణీ కంపెనీలకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పిపిఎ) కింద సరఫరా చేయటం ప్రారంభించాక స్థిరఛార్జీల పెరుగుదలకు సాధారణంగా అవకాశం ఉండదు. అయితే, అనేక ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులు పెట్టుబడి వ్యయాన్ని చాలా అధికంగా చూపటం వల్ల మొదటి నుంచే స్థిరఛార్జీలు అధికంగా ఉంటున్నాయి. పిపిఎలలో పొందుపర్చిన మోసపూరిత, లోపభూయిష్ట నిబంధనల వల్ల కూడా వాటి నుండి కొనుగోలు చేసే విద్యుత్‌కు పంపిణీ కంపెనీలు అధిక ఛార్జీలను చెల్లించాల్సి వస్తుంది. జివికె, స్పెక్ట్రం, ల్యాంకో ప్రాజెక్టులకే ఇంతవరకు రూ.1,500 కోట్లకు పైగా అధిక చెల్లింపులు చేసినట్లు అంచనా. ఈ లోపాలను సరిదిద్దేందుకు ఎపిట్రాన్స్‌కో, పంపిణీ కంపెనీలు చేపట్టిన చర్యలు న్యాయపరమైన వివాదాలలో ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా కొనసాగుతున్నాయి. సకాలంలో న్యాయం జరగక ఏటేటా అధిక చెల్లింపులు కొనసాగుతున్నాయి.


మహబూబ్‌నగర్ సబ్ స్టేషన్

2. విద్యుత్ ప్రాజెక్టులకు ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, గ్యాస్ వంటి ఇంధనాలను కేటాయించిన మేరకు సకాలంలో సరఫరా చేయించటంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు నివారించదగిన అదనపు భారాలకు కారణమవు తున్నాయి. పిపిఎల ప్రకారం ప్రాజెక్టులకు నిర్ణీత ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్ఎఫ్ - ఉత్పత్తి సామర్థ్యం వినియోగం స్థాయి) స్థాయిలో పూర్తి స్థిర ఛార్జీలను సర్దుబాటు చేస్తున్నారు. ఉదాహరణకు, పిఎల్ఎఫ్ 80 శాతం, ఆ స్థాయిలో జరిగే ఉత్పత్తి 100 యూనిట్లు, మొత్తం స్థిరఛార్జీలు రూ.100 అనుకుంటే, యూనిట్‌కు స్థిరఛార్జీ ఒక రూపాయి అవుతుంది. అయితే, 60 శాతం పిఎల్ఎఫ్‌కు సరిపడా ఇంధనం మాత్రమే లభ్యమైతే, ఉత్పత్తి 25 శాతం తగ్గి 75 యూనిట్లకు పడిపోతుంది. పిపిఎ నిబంధనల ప్రకారం 75 యూనిట్లకే రూ.100 స్థిరఛార్జీలను సర్దుబాటు చేయాల్సి వస్తుంది. అంటే, యూనిట్‌కు రూపాయి బదులు రూ.1.33 చొప్పున స్థిరఛార్జీలను అధికంగా చెల్లించాల్సి వస్తుంది. రెండవది, ఉత్పత్తి తగ్గినమేరకు ఇతర వనరుల నుండి అధికధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సివస్తే, అదనపు భారాలు పడతాయి. లేదా చాలా ఖరీదైన నాఫ్తా లేదా తిరిగి గ్యాస్‌గా మార్చిన ధృవీకృత గ్యాస్ (ఆర్ఎల్ఎన్‌జి), తదితర ప్రత్యామ్నాయ ఇంధనాలతో అదే ప్రాజెక్టుతో ఉత్పత్తి చేయిస్తే, ఆ విద్యుత్ అస్థిరఛార్జీలు పెరిగిన మేరకు అదనపు భారాలు పడతాయి.

3. కేంద్ర ప్రభుత్వం నిర్హేతుకంగా ఇంధన ఛార్జీలను పెంచటం, వాటికి కృత్రిమ కొరత సృష్టించే విధానాలను అవలంబించటం వల్ల అదనపు భారాలు పడుతున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కృష్ణా-గోదావరి బేసిన్‌లో డి-6 క్షేత్రం నుండి సరఫరా చేస్తున్న గ్యాస్‌కు కేంద్రప్రభుత్వం ఆ గుత్తపెట్టుబడిదారీ సంస్థకు స్వల్పకాలంలో విపరీత లాభాలు కల్పించేందుకు ఛార్జీలను చాలా అధికంగా నిర్ణయించింది. ఎంఎంబిటియు గ్యాస్‌కు 4.20 డాలర్లు, మార్కెట్ మార్జిన్ పేరుతో మరో 13 సెంట్ల చొప్పున రిలయన్స్ ఛార్జీలను వసూలు చేస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులకు రిలయన్స్ ప్రస్తుతం సరఫరా చేస్తున్న గ్యాస్‌కు అన్యాయంగా వసూలు చేస్తున్న ఈ అధికధరల వల్ల విద్యుత్ కొనుగోలు వ్యయం పెరిగి, ఏటా రూ.1,400 కోట్లకు పైగా అదనపు భారం పడుతుంది. ముమ్ముందు ఈ ఛార్జీలు, వాటితో పాటు విద్యుత్ భారాలు ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. నియంత్రిత ఛార్జీల విధానం (ఎపిఎం) కింద సరఫరా చేస్తున్న గ్యాస్ ధరలను జులై మొదటి తేదీ నుండి అమలులోకి వచ్చే విధంగా రిలయన్స్ గ్యాస్ ధరలతో సమానంగా కేంద్రం అన్యాయంగా దాదాపు నూరు శాతం పెంచింది. దీనివల్ల, రాష్ట్రంలో ఇంతవరకు ఎపిఎం గ్యాస్‌ను వాడుతున్న విద్యుత్ ప్రాజెక్టుల ఉత్పత్తి వ్యయం పెరిగి, ఏటా దాదాపు రూ.650 కోట్ల మేరకు అదనపు భారాలు పడుతున్నాయి.

4. దేశంలో బొగ్గు నిక్షేపాలు నాలుగైదు వందల సంవత్సరాలకు సరిపడా ఉన్నాయి. అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలతో దేశంలో అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తిని, సరఫరాను పెంచేందుకు కావాలనే ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకొనటం లేదు. బొగ్గు బ్లాకుల కేటాయింపు పేరుతో పరోక్షంగా ప్రైవేటీకరణకు పూనుకొంటుంది. థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు కేటాయించిన మేరకు బొగ్గు సరఫరా జరగటం లేదు. అవి విదేశీ బొగ్గును కొనుగోలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తూ, అలా చేయక తప్పని పరిస్థితిని సృష్టిస్తోంది. అదేవిధంగా, కేటాయించిన బొగ్గు ధరల కన్నా దాదాపు నూరు శాతం అధికధరలకు దేశంలో ఇ-వేలంలో బొగ్గును కొనాల్సిన పరిస్థితిని సృష్టిస్తోంది. ఇలా చాలా ఖరీదైన విదేశీ బొగ్గును, ఇ-వేలంలో బొగ్గును థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు కొనుగోలు చేయాల్సి వచ్చిన మేరకు వాటి విద్యుత్ ఉత్పత్తి వ్యయం, పంపిణీ కంపెనీలు ఆ విద్యుత్ కొనుగోలుకు చెల్లించాల్సిన అస్థిరఛార్జీలు పెరిగి, అదనపు భారాలు పడుతున్నాయి. 2008-09లో ఎఫ్ఎస్ఎ కింద వినియోగదారుల నుండి వసూలు చేసేందుకు కమిషన్ అనుమతించిన రూ.1,649 కోట్ల మొత్తం ఇలా బొగ్గు దిగుమతి, ఇ-వేలం బొగ్గు కొనుగోలు వల్ల ఎపిజెన్‌కో, ఎన్‌టిపిసి విద్యుత్‌ఛార్జీల పెరుగుదల మూలంగా పడిన అదనపు భారమే. బొగ్గు ఛార్జీల పెరుగుదల కూడా ఈ భారాల పెరుగుదలకు దారి తీస్తుంది.

5. ఎపిజెన్‌కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు పూర్తిగా సింగరేణి బొగ్గును కాకుండా, ఒరిస్సాలోని మహానది బొగ్గు క్షేత్రాల నుండి కేటాయించటం వల్ల రవాణాఛార్జీలు చాలా అధికంగా ఉండి అదనపు భారాలు పడుతున్నాయి. కెజి బేసిన్ నుండి రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులకు పైపులైను ద్వారా సరఫరా చేస్తున్న గ్యాస్‌కు ఎంఎంబిటియుకు గెయిల్ (ఇండియా) లిమిటెడ్ వసూలు చేస్తున్న ఛార్జీలు రూ.10.89. కాగా, ఇదే కెజి బేసిన్ నుండి రిలయన్స్ గ్యాస్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఆర్‌జిటిఐఎల్) రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులకు సరఫరా చేసే గ్యాస్‌కు రవాణా ఛార్జీలను ఎంఎంబిటియుకు రూ.15 గా పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు గత జూన్ 9న ఇచ్చిన ఉత్తర్వులో నిర్ణయించింది. రిలయన్స్‌కు ఈ అధికధరను నిర్ణయించటం వల్ల జివికె విస్తరణ, గౌతమి, వేమగిరి, కోనసీమ ప్రాజెక్టులకు రిలయన్స్ సరఫరా చేస్తున్న గ్యాస్‌కు రవాణాఛార్జీల కింద గెయిల్ ఛార్జీల కన్నా నెలకు రూ.2,4215 కోట్ల మేరకు ఎక్కువగా చెల్లించాల్సి వస్తుంది. అస్థిరఛార్జీలలో భాగంగా ఈ అదనపు భారాలను పంపిణీ కంపెనీలు చెల్లించాల్సి వస్తుంది.

6. ప్రాజెక్టులకు చేసిన కేటాయింపు ప్రకారం గ్యాస్ సరఫరా చేయించటంలో కేంద్రం వైఫల్యం వల్ల నాలుగు ప్రైవేటు ప్రాజెక్టులు సకాలంలో ప్రారంభం కాకుండా ఏళ్ళ తరబడి ఆలస్యం జరిగింది. దీనివల్ల ఇతర వనరుల నుండి చాలా అధిక ఛార్జీలకు విద్యుత్ కొనుగోలు చేయాల్సి రావటంతో భారీగా అదనపుభారాలు పడ్డాయి. 2008-09 లోనే ఇలా అదనపు విద్యుత్‌కు సగటున రూ.8.10 చొప్పున చెల్లించాల్సి వచ్చింది.

7. ఎపిజెన్‌కో ప్రతిపాదిత ప్రాజెక్టులకు బొగ్గు, గ్యాస్ కేటాయించటంలో

కేంద్రం వైఫల్యం వల్ల వాటి అమలు ఆలస్యం అవుతుంది. కరీంనగర్‌లో జెన్‌కో చేపట్టే 2100 మె.వా. ప్రాజెక్టుకు కేంద్రం మూడేళ్ళుగా గ్యాస్ కేటాయింపు చేయక పోవటంతో దాని అమలు ఆలస్యం అవుతోంది. అదేవిధంగా బొగ్గు కేటాయించకుండా జెన్‌కో భూపాలపల్లి ప్రాజెక్టుకు చాలా అధిక వ్యయమయ్యే తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను కేంద్రం అంటగట్టింది. ఇంకా అనేక జెన్‌కో ప్రాజెక్టులకు బొగ్గు కేటాయింపు జరగాల్సి ఉంది. దీనికి విరుద్ధంగా, 16 ఏళ్ళుగా అమలు జరగని రామగుండంలోని బిపిఎల్ ప్రాజెక్టుకు పిపిఎ రద్దయ్యాక కూడా, బొగ్గు కేటాయింపు రద్దు చేయకుండా రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వు ఇచ్చింది. ఆ ఉత్తర్వును తొలగింపజేసి, బొగ్గు కేటాయింపును రద్దు చేయడానికి పూనుకునే బదులు ఆ ప్రాజెక్టుకు మరో 80 మె.వా.కు అవసరమైన బొగ్గును కేంద్రం అదనంగా కేటాయించింది. ఈ విధంగా జెన్‌కో పట్ల చూపుతున్న వివక్షను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవటంలో విఫలమవుతోంది. తాను కూడా జెన్‌కోకు అవసరమైన ఈక్విటీ, ఇతర మద్దతు ఇవ్వకుండా వివక్ష చూపుతోంది. దీనివల్ల జెన్‌కో ప్రాజెక్టుల అమలు ఆలస్యమై ప్రయివేటు విద్యుత్‌పై ఆధారపడి, అదనపు భారాలను భరించాల్సి వస్తుంది.

8. సంప్రదాయేతర ఇంధన వనరుల విద్యుత్ యూనిట్ల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌కు పంపిణీ కంపెనీలు చెల్లించాల్సిన ఛార్జీలను నిర్ణయించటంలో ఆంధ్రప్రదేశ విద్యుత్ నియంత్రణ కమిషన్ తీసుకుంటున్న నిర్ణయాలు కొన్ని నివారించదగిన అదనపు భారాలను మోపుతున్నాయి. కొత్తగా సౌర విద్యుత్‌ను యూనిట్‌కు రూ.5.50 చొప్పున (ఏటా 3 శాతం పెరుగుదలతో) చెల్లించే విధంగా తీసుకున్న నిర్ణయాలు కూడా అదనపు భారాలను మోపుతాయి.

9. సంస్కరణలలో భాగంగా అనుమతించిన విద్యుత్ ఎక్స్ఛేంజీల ద్వారా, విద్యుత్ వ్యాపారుల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌కు సంబంధించి కొరత పరిస్థితులలో నిజమైన పోటీ లేకుండా, ధరలపై నియంత్రణ లేకుండా పోవటంతో చాలా అధిక ఛార్జీలతో అదనపు భారాలను భరించాల్సి వస్తోంది.

అదనపు భారాలను నివారించేందుకు, తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎపిజెన్‌కోకు ఈక్విటీకి అవసరమైన నిధులతో సహా పూర్తి మద్దతిచ్చి, ప్రాజెక్టులను సకాలంలో అమలు చేయించాలి. ఆ ప్రాజెక్టులకు అవసరమైన ఇంధనాలను సాధ్యమైనంత సమీప ప్రాంతం నుండి కేటాయింపజేయాలి. విద్యుత్ ప్రాజెక్టులకు అవసరమైన ఇంధనాల ఉత్పత్తికి, వాటి ధరల, రవాణాఛార్జీల హేతుబద్ధ నియంత్రణకు అవసరమైన విధానాలను అవలంబించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కొత్తగా వచ్చే కేంద్ర విద్యుత్ ప్రాజెక్టులలో సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్రానికి వాటా పొందేందుకు ప్రయత్నించాలి. అల్ట్రా మెగా విద్యుత్ ప్రాజెక్టులలో కూడా రాష్ట్రానికి సాధ్యమైనంత ఎక్కువ వాటా పొందేందుకు ప్రయత్నించాలి. గణనీయంగా పన్నుల రాయితీ, అధిక సామర్థ్యం, పోటీ బిడ్డింగు వల్ల ఈ ప్రాజెక్టులకు మె.వా.కు సగటు పెట్టుబడి వ్యయం, ఛార్జీలు తక్కువగా ఉంటాయి. వ్యయం-ప్రయోజనం అంచనాల ఆధారంగా విద్యుత్ వినియోగంలో పొదుపుకు సాధ్యమైన చర్యలన్నీ తీసుకోవాలి. ప్రసార, పంపిణీ వ్యవస్థలకు సంబంధించి, వాటి పటిష్టతకు, విస్తరణకు పథకాల అమలు వివేకవంతంగా ఉండేటట్లు చూడాలి. విద్యుత్ చౌర్యం, అక్రమ వినియోగాలను తగ్గించేందుకు ఉన్న అవకాశాలను ఉధృతంగా వినియోగించాలి. పిపిఎలలో జరిగిన లోటుపాట్లను సరిదిద్దేందుకు ఉద్దేశించిన పిటిషన్లపై విద్యుత్ నియంత్రణ కమిషన్ సత్వరం విచారణలు జరిపి ఉత్తర్వులనీయాలి. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించే దిశలో ప్రభుత్వ, కమిషన్ వైఖరులు ఉండాలి.

◆

ఆంధ్రప్రదేశ్‌లో సబ్ స్టేషన్ల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరియు విద్యుత్ పంపిణీ వివరాలు

వ.సం.	ట్రాన్స్‌ఫార్మర్ ఓల్టేజీ సామర్థ్యం	2006-07		2007-08		2008-09	
		నెంబరు	మొత్తం సామర్థ్యం (మె.వా.లో)	నెంబరు	మొత్తం సామర్థ్యం (మె.వా.లో)	నెంబరు	మొత్తం సామర్థ్యం (మె.వా.లలో)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	400 KV	12	3,780	14	4,410	18	5,455
2.	220 KV	277	18,517	295	20,125	309	21,482
3.	132 KV	518	12,809	542	13,665	565	14,557
4.	33 KV	4,089	20,704	4,313	22,210	4,754	24,768
	మొత్తం (1 to 4)	4,896	55,810	5,164	60,410	5,646	66,262
5.	ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ	5,19,365	26,025	5,80,721	28,156	6,72,426	30,574

Source: A.P. Transco Ltd., Hyderabad.

MVA : Million Volts Ampere

110 to 111

Page missing

I

వి.వెంకటేశ్వర్లు

లక్ష్యం వదిలి లక్షల కోసం...

జర్నలిస్టుల తీరుతెన్నులు

ఒకప్పుడు పత్రికలు లక్ష్యం కోసం చెరసాలలూ ఉరికొయ్యలకు ఎదురొడ్డి నిలిచాయి. నేడు లక్షల కోసం ఏ దొడ్డిదారులనైనా తొక్కడానికి వెనుకాడటం లేదు. బలిదానాలకు వెరవని నాటి సమోన్నత పాత్రికేయం నేడు కోట్ల సముపార్జనకు ఏ ప్రమాణాన్నైనా బలివ్వడానికి సంకోచించడం లేదు. వ్యాపార పోటీలో 'లాభం' పరమార్థమైంది. 'లక్ష్యం' శిలువపైకి ఎక్కింది. పాత్రికేయం మకిలిమయమైంది. 'బురద గుంట' పాత్రికేయంగా ఈసడింపులున్నా వాటి మధ్య నుంచే 'కలువ పూల' వికాసంలా ఉద్యమ పత్రికలు ప్రకాశిస్తున్నాయి. విలువల కోసం నిలుస్తున్నాయి. లక్ష్యం కోసం పురోగమిస్తున్నాయి. 'బలవంతుల దౌర్జన్యాలూ ధనవంతుల పన్నాగాలూ ఇంకానా, ఇకపై చెల్లవు' అంటూ నేటి సమాజ గమనంపై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నాయి. ఈ వైవిధ్యాన్నీ వైరుధ్యాన్నీ అర్థం చేసుకోగలిగితేనే సమాజ ఉజ్వల భవిష్యత్తుకు ఏది మార్గమో ఎంపిక చేసుకోవడం తేలికవుతుంది.



తెలుగు పత్రికల ప్రారంభ రోజుల్ని మననం చేసుకుంటే పత్రికల నడక ఎలా మొదలై ఎక్కడ తేలిందో అర్థం కావడం తేలికవుతుంది. 1832-35 మధ్యలో తెలుగుపత్రికలు ప్రారంభమైన ఆధారాలున్నాయి. 1835-1860 మధ్య ప్రారంభమైన పత్రికలు వార్తలతో పాటు మత ప్రచారానికే పరిమితమైనా 1870 నాటికవి సాహిత్యాభిలాషుల అవతారమెత్తాయి. సంఘ సంస్కరణలకు నడుం కట్టాయి. తెలుగునాట పత్రికలు విత్తిన ఈ భావజాలం సంఘ సంస్కరణోద్యమాలకు నడిపించింది. వీరేశలింగం పంతులు స్థాపించిన 'వివేక వర్ధని'తో పాటు అనేక పత్రికలు ఈ ఉద్యమ కేంద్రాలుగా విలసిల్లాయి. గురజాడ అప్పారావు ప్రారంభించిన 'ప్రకాశిక' మరో అడుగు ముందుకేసింది. ఈ క్రమంలో 1885లో వెలువడిన 'ఆంధ్ర ప్రకాశిక' తొలి రాజకీయ పత్రికగా సరికొత్త తోవలో అడుగేసింది. బ్రిటీషు పాలనా విధానాల పొట్ట విప్పింది. సంపదను కొల్లగొట్టే బ్రిటీషు సామ్రాజ్యవాదుల దోపిడీ లక్షణాన్ని చీల్చి చెండాడింది. జాతీయోద్యమంపై సాగించిన నిరంకుశ దాడినీ, ఉద్యమకారులపై నిర్బంధాన్నీ ఎలుగెత్తి చాటింది. 'తెలుగోడా చెయ్యెత్తు, తెల్లోడిని తరిమికొట్టు' అంటూ కాశీనాథుని నాగేశ్వరరావు సారథ్యంలో 1908లో ప్రారంభమైన 'ఆంధ్ర పత్రిక' చేసిన గర్జనతో తెలుగు జర్నలిజం స్వాతంత్ర్య 'ఉద్యమ జర్నలిజానికి' హారతులు పట్టింది. నాడు ఈ లక్ష్యం దిశగా పత్రికలు ప్రారంభించిన 'అక్షర సాగు'పై బ్రిటీషు పాలకులు విషంగక్కారు. పత్రికా కేంద్రాలను ధ్వంసం చేశారు. సంపాదకులను చెరసాలల్లో నిర్బంధించారు. 'స్వరాజ్య' పత్రికలో గాడిచర్ల హరి సర్వోత్తమరావు రాసిన వ్యాసాలకు కృష్ణా జిల్లా సెషన్స్ జడ్జి ఆరు నెలల శిక్ష విధిస్తే హైకోర్టు దానిని మూడు సంవత్సరాలకు పెంచింది. వందేమాతర ఉద్యమకాలంలో కృష్ణా పత్రిక నేటి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దేశభక్తి ప్రపూరితంగా కదం తొక్కింది. స్వాతంత్ర్య కదనానికి అశేష ప్రజానీకాన్ని ఉత్తేజితం చేసింది. ఇలాగే 'కాంగ్రెస్' పత్రిక ద్వారా గళంవిప్పిన మద్దూరి అన్నపూర్ణయ్యను బ్రిటీషు పాలకులు రెండేళ్ళు జైళ్ళలో నిర్బంధించారు. గాడిచర్లతో మాట్లాడేందుకే భయపడే ఆ రోజుల్లో ఆయననే తన ఆంధ్రపత్రిక సంపాదకునిగా నియమించి కాశీనాథుల వారు సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఇలా గాడిచర్ల హరి సర్వోత్తమరావు నిర్వహించిన 'స్వరాజ్య', అన్నపూర్ణయ్య, కొవ్విడి లింగరాజుల 'కాంగ్రెస్', భోగరాజు సీతారామయ్య 'జన్మభూమి' తదితర పత్రికలేవీ వ్యాపారాన్నో, లాభాలనో చూసుకోలేదు. పైగా వాటి స్థాపకులు బ్రిటీష్ పాలకుల పదఘట్టనల కింద నలిగి ఆస్తులను పోగొట్టుకున్నారు. నిర్బంధాలనెదిరించి భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి కంకణబద్ధులయ్యారు. తదుపరి దశలో 1937లో వచ్చిన 'నవశక్తి' తన తొలి సంచికలో కారల్ మార్క్స్ చిత్రాన్ని ప్రచురించి పీడిత ప్రజల పక్షాన తొలిసారిగా గళం విప్పింది. స్వరాజ్యంలో 'ప్రజారాజ్యం' రావాలంటూ గర్జించింది. అధికారికంగా అది కాంగ్రెస్ సోషలిస్టు

పత్రికగా ఉన్నా దాని సంపాదకత్వ బాధ్యతల్లో ఉన్న మద్దూరి అన్నపూర్ణయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి సీనియర్లు జమీందారీ పీడనను వదిలించుకోవడానికి పీడిత ప్రజల లక్ష్యాలను గుర్తుచేస్తూ వ్యాసాలు రాశారు. మార్క్సిస్టు భావాలను విత్తారు. బ్రిటీషు పాలకులు దీన్ని నిషేధించాక మద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా 'ప్రజాశక్తి' తదుపరి 'విశాలాంధ్ర' ఇదే లక్ష్యాలతో సాగాయి. ఈ పత్రికలు మాత్రమే స్వరాజ్యం వచ్చినా ఇంకా 'ప్రజారాజ్యం' రాలేదంటూ ఇప్పటికీ ప్రజల పక్షాన గళం విప్పుతున్నాయి. ప్రజా ఉద్యమాల అవశ్యకతను చాటుతున్నాయి. ఉద్యమాల సవ్వడిని ఊరూరా చాటుతున్నాయి.

స్వరాజ్యం వచ్చాక చాలా పత్రికల స్వరం మారింది. పీడిత ప్రజల ఉద్యమాలను గుర్తించ నిరాకరించాయి. జాతి పునర్నిర్మాణం పేరిట ఈ వ్యవస్థ(పెట్టుబడిదారీ విధానం)కు గొడుగు పట్టసాగాయి. అందరూ కలిసి సృష్టించిన సంపదను కొందరే బొక్కుతున్నా అవి పట్టించుకోలేదు. పైగా వారి ఉత్పత్తులకూ, లాభాలకూ, వాటిని కాపాడే పాలనా విధానాలకూ బాకా ఊదాయి. అందుకు ప్రతిఫలంగా వారిచ్చే వ్యాపార ప్రకటనలతో లబ్ది పొందసాగాయి. తరువాత అది వ్యాపార ప్రకటనలు రాబట్టే విధానంగా మారింది. సంస్కరణలు ప్రారంభమయ్యాక చివరకు 'మీడియా'యే లాభాలార్జించే పెట్టుబడిగా మారింది. ఎలక్ట్రానిక్ మీడియా విస్తరణతో ఇది మరింత ఊపందుకుంది. మీడియాలోకి ప్రవేశించిన పెట్టుబడిదారులు ఒకవైపు దీని ద్వారా లాభాలు పిండుకోవడానికీ, రెండోవైపు తమ వ్యాపార సామ్రాజ్యానికి ప్రచారం ఇచ్చుకోవడానికీ వేదికగా మార్చుతున్నారు. చివరికిలా అది పత్రికైనా, ఛానలైనా తన(వ్యాపార) 'లక్ష్యం' కోసం అవసరమైన అజెండా చేపట్టేదిగా మారింది. ఈ స్థితిలోనే అవి ప్రజల ప్రయోజనాలను పట్టించుకోవడం మానేశాయి. ప్రజల్లో 'రేటింగ్' పెంచుకునే చౌకబారు సెన్సేషనలిజానికి గొడుగు పట్టాయి. పాత్రికేయ ప్రమాణాలను ఖాతరు చేయడంలేదు. సామాజిక విలువలకు పాతరేస్తున్నాయి. పర్యవసానం ఏదైతేనేం అంటూ లాభం చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.



హైదరాబాద్‌లోని ఎంహెచ్ భవన్‌లో సంపాదక విభాగం

అమెరికన్ కంపెనీ ఒకటి గర్భాశయ క్యాన్సర్ నిరోధక మందును ఖమ్మంజిల్లాలోని గిరిజన యువతులపై నేరుగా ప్రయోగించి కొందరిని బలిగొన్న ఘాతుకాన్ని ప్రజాశక్తితోపాటు ఇతర పత్రికలు కొన్ని బట్టబయలుచేశాయి. ఆ మందును ఉపయోగించడంలో ఎలాంటి ముప్పులేదంటూ ఒక అగ్రశ్రేణి తెలుగు దినపత్రిక అమెరికా కంపెనీకి గొడుగు పట్టింది. ఇలాగే ముందు చికెన్‌గున్యా గురించీ, తరువాత స్వైన్ ఫ్లూ గురించీ భయానక ప్రచారం చేశారు. ఈ ప్రచారం సాగించడానికి వెనుకనున్న ఔషధ కంపెనీలు అసలు విషయం ప్రజల్లోకి చేరేలోపు కోట్ల డాలర్లను కొల్లగొట్టేశాయి. ఉపగ్రహం ప్రయోగం ముందు శ్రీహరికోటలోని ఒక ప్రముఖ శాస్త్రవేత్త పూజలు నిర్వహిస్తే, దానికీ ప్రచారం ఇచ్చి మహిమలకూ, బాబాలకూ అసాధారణ శక్తులున్నాయనే నమ్మకం కలిగిస్తున్నాయి. అలా ఖ్యాతి పొందినవారిలో ఒక బాబా గుట్టును ఒక పత్రిక చేజిక్కించుకుంది. ఆ వార్త వెలుగులోకి రాకుండా ఉండాలంటే అర కోటి నుంచి కోటి రూపాయలు ఇవ్వాలంటూ ఒక పత్రిక బ్లాక్ మెయిలింగ్‌కు దిగితే మరో పత్రిక దాని గుట్టును బట్టబయలు చేసింది. మరో ఛానల్ ఇంకో స్వామి గుట్టును ఇలాగే కెమెరాకెక్కించి అరకోటికి గాలం వేసింది. ఆ స్వామి ఒక పత్రిక సాయంతో ఆ ఛానల్ కక్కుర్తిని బాహ్య ప్రపంచం దృష్టికి తెచ్చారు. ఈ స్వాములకూ బాబాలకూ మహిమలే ఉంటే మీడియా అక్రమాలను అరచేతిలో భక్త కోటికి చూపించొచ్చు. అందుకు భిన్నంగా జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సిన పనిలేదు. మహిమలున్నవారే మోసగాళ్ళని తెలిసినా మంత్రులు మొదలు ప్రధాని వరకూ, కెమిస్టుల మొదలు శాస్త్రవేత్తల వరకూ పాదాభివందనాలు చేస్తూ మోసగాళ్ళకు విశ్వసనీయతను కల్పిస్తున్నారు. పాలించే నేతలూ, వారిని శాసించే పెట్టుబడిదారులూ, వీరందరికీ ప్రచారాన్నిచ్చే మీడియా కలిసి ఇలా లాభం కోసం నీతిబాహ్యంగా మారుతున్నాయి. చివరికి చిన్న పిల్లలను రియాలిటీ షోలకు ఆకర్షించి వారి భవిష్యత్తును 'లాభాల రేటింగ్'కు బలి చేస్తున్నాయి. అర్థాలేమిటో తెలీని అసభ్య నృత్యాలను వారితో చేయిస్తూ ప్రముఖులతో పొగిడిస్తూ అశ్లీలానికి చట్టబద్ధతనిస్తున్నాయి. ఇలాంటి చేష్టలతో మీడియా సామాన్యుల మస్తిష్కాలను తొలిచేస్తూ సామాజిక ఆలోచనా పరిధిని సంకుచితంగా మార్చేస్తోంది.

ఇంకోవైపు స్వరాజ్య భారతంలో ప్రజారాజ్యం ఏర్పడితేనే బడుగు బతుకులు బాగుపడతాయంటూ సాగుతున్న పోరాటాల్లో పీడితుల, పీడకుల అసలైన పాత్రను చూపడానికి చాలా సందర్భాల్లో మీడియాలోని ఒక భాగం నిరాకరిస్తోంది. సోంపేటలో పచ్చటి పొలాలపై బూడిద చల్లే నాగార్జున పవర్ కంపెనీ నిర్మించతలపెట్టిన థర్మల్ ప్రాజెక్టును 24 గ్రామాల ప్రజలు ప్రతిఘటించారు. ఆ కంపెనీ ప్రయివేటు గూండాలతో వెళ్ళినా పోలీసులు వారికే వత్తాసునిచ్చారు. ప్రతిఘటించే ప్రజలపైకి ప్రయివేటు మనుషుల్ని ఉపయోగించడం శాంతిభద్రతల సమస్యగా పోలీసులకు కనిపించలేదు. తమ బతుకులను నాశనం చేసే థర్మల్ ప్రాజెక్టును వ్యతిరేకించడమే వారి దృష్టిలో శాంతిభద్రతల సమస్య అయింది. వారినణచడానికి ప్రయివేటు(మనుషులు) గూండాలతో కలిసి పోలీసులు కాల్పులకు తెగబడుతున్న రాజ్య స్వభావాన్ని చూపాలన్న స్పృహే వారికిలేదు. వీలైన సందర్భాల్లో ప్రజా పోరాటాల తీవ్రతను అవి సాధ్యమైనంత తక్కువచేసి చూపడానికి ప్రయత్నిస్తున్నాయి. 2010 జూన్‌లో నిత్యం కలవరపెడుతున్న అధికధరలపై 25 లక్షలమంది జైళ్ళకు వెళ్ళి తమ నిరసనను తెలిపారు. అదేరోజు • పబ్ గర్ల్సతో పాకిస్తాన్ క్రీడాకారుడు షోయబ్ మాలిక్ ఉన్న వార్త వెలువడింది. ఒక పత్రిక ఈ రెండింటికీ ఒకే ప్రాధాన్యతనిచ్చి నేటి జర్నలిస్టు విలువల నిజ స్వరూపాన్ని చాటింది. మరోరోజు ఒక ప్రతిపక్ష నాయకుని జన్మదినం వార్త ఫొటోతో మొదటి పేజీలో చోటుచేసుకుంది. అదేరోజు విద్యుత్ కోతతో ఎండిన పొలాన్ని చూసి గుండెపగిలి మృతి చెందిన ఒక రైతు వార్తను అతి సాధారణంగా లోపలి పేజీల్లో పెట్టారు. అంతేకాదు. ప్రజావాణిని వినిపించే రాజకీయ పార్టీల అజెండాను మార్చి మీడియాయే కొత్త అజెండాను చూపిస్తోంది. శ్రీకృష్ణ కమిటీ పర్యటన సందర్భంగా సిపిఎం వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని ఒక పత్రిక ప్రచురించిన తీరే ఇందుకు మంచి ఉదాహరణ. 'విభజన పరిష్కారం కాదు' అని ఆ పార్టీ చెప్పిన అభిప్రాయాన్ని పక్కనపెట్టి 'తెలంగాణా ఏర్పడితే మత కల్లోలాలు' అనే అజెండాను ఆ పార్టీ నోట్లో పెట్టింది. అంతటితోనూ ఆగకుండా టిఆర్ఎస్ స్పందన ద్వారా దాన్ని 'మూర్ఖుల' పార్టీగా తేల్చడంతో ఆ పత్రిక తన ధారావాహిక కథనాన్ని ఆపింది. గత శతాబ్దంలో 26గా ఉన్న శత కోటీశ్వరులు 54కు పెరగడం భారతదేశ ఘనతగా అవి చూపుతాయి. అదే సమయంలో సామాన్యుల ప్రమాణాలను పెంచడంలో 106గా ఉన్న స్థాయి నుంచి 138వ స్థానానికి భారత్ పడిపోయిన వైనాన్ని మాత్రం చూపవు. అలా చూపితే సామాన్యుల కష్ట ఫలితం సంపన్నుల బొక్కసాలకు చేరుతోందన్న వాస్తవాన్ని ప్రజలెక్కడ గుర్తిస్తారోనని వాటి భయం. వైద్య, మున్సిపల్ సేవలకు ఖరీదు కట్టే యూజర్ ఛార్జీలను ప్రవేశపెట్టినా, సాగు, తాగునీటికి మీటర్లు పెట్టి బొట్టు బొట్టుకూ రేటు కట్టే ప్రయత్నాలు సాగుతున్నా, మొత్తంగా ప్రభుత్వ ఉద్యోగ రంగానికీ, కార్మిక హక్కులకూ ఎసరుపెట్టే విధానాలు అవలంబిస్తున్నా, ఆ మేరకు చట్టాలు సవరిస్తున్నా వాటిని ప్రముఖమైన వార్తలుగా ఈ పత్రికలు పట్టించుకోవు. అవి ఏ ముదిగొండ లేదా సోంపేట కాల్పుల రూపం తీసుకుంటేనో, లేక విద్యుత్ ఉద్యమ రూపం దాల్చితేనో అనివార్యమై వార్తలుగా ఇస్తాయి. అదీ రేటింగ్ కోసం తప్ప పీడిత ప్రజలను లక్ష్యాలవైపు నడిపించడం కోసం కాదు. ఈ ధోరణులకు ప్రత్యామ్నాయమే ఈరోజు మీడియాలో రావాలి. నాడు స్వరాజ్యం కోసం ప్రజల్ని నడిపించినట్టుగానే నేడు ప్రజా రాజ్యం కోసం శ్రామిక శ్రేణుల్ని కదిలించే మీడియా ప్రజలకు కావాలి. ఆ మీడియా అవసరం గుర్తింపుకొస్తేనే ప్రజల ప్రయోజనాలు నెరవేరుతాయి.

◆

ప్రజాశక్తి
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...

ఎ. లక్ష్మీనారాయణ

హౌసింగ్ ఎ.ఇ.
మరియు సిబ్బంది, ఫిరంగిపురం

శుభాకాంక్షలతో...

హిందూ ముస్లిం క్రైస్తవులు
ఎవరైతేనేం మానవులం
మతసామరస్యాన్ని, లౌకికవాదాన్ని కాపాడుదాం.
మహనీయుల త్యాగనిరతికై కలిసి నడుద్దాం

మీ
ఎస్.ఎం. నియాజ్

రైల్వేబోర్డు మెంబర్, చందోలు
పిట్టలవానిపాలెం మండలం

ప్రజాశక్తి
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...

గోగినేని కోటేశ్వరరావు

టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి, ముప్పాళ్ళ

30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
& స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో

పి. నాగేశ్వరరావు

ఆర్.డబ్ల్యు.ఎస్. ఎ.ఇ. శావల్యపురం మండలం
& సిబ్బంది

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

ఎందరో మహాత్ములు
మరెందరో మహనీయులు
త్యాగ ఫలాలకు ప్రతిఫలమే
ఈ స్వాతంత్ర్య దినోత్సవం

కె. వెంకట్రావు

అగ్రికల్చర్ ఆఫీసర్, పిట్టలవానిపాలెం

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు
గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ
అభినందనలతో...

డాక్టర్. అల్లాడి రాజేష్

మండల వైద్య ఆరోగ్య అధికారి
పెదనందిపాడు

కర్నాటి శ్రీనివాసరావు

ప్రెసిడెంట్

రైతు సంక్షేమ సంఘం

(పెదకూరపాడు నియోజకవర్గం)

ఇంటి నెం. 398, లింగాపురం, రామాలయం వీధి,
అమరావతి మండలం, గుంటూరుజిల్లా- 522 402
సెల్ : 99489 27963

మెరుగైన విద్యకు వివేకా విద్యాసంస్థలు

30 వసంతాల ప్రత్యేక సంచిక

రావిపాటి వీరనారాయణ

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కూడిన విద్యను నేర్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సుదుద్దేశ్యంతో స్థాపించబడినవి వివేకా విద్యాసంస్థలు. గ్రామీణ ప్రజలు పెద్ద నగరాలకు వెళ్ళే అవసరాలు లేకుండా పటిష్టమైన పునాదితో, నాణ్యమైన విద్యను అందిస్తూ బాలబాలికల సమగ్రాభివృద్ధికి తమ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని ఆ సంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ చెప్పారు. ప్రజాశక్తి విద్యారంగ ప్రత్యేక సంచికకు ఇంటర్వ్యూ ఇస్తూ తమ విద్యా సంస్థ 1988 ఎంసెట్, ఇంజనీరింగ్, పాల్‌టెక్నిక్, మెడికల్ ఎంట్రన్స్‌లకు శిక్షణ ఇస్తోంది. దీనిలో భాగంగానే వివేకా కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన తెనాలి విద్యావనంలో ప్రవేశించిందన్నారు. అదే విద్యాసంవత్సరం ప్రత్యేక చిత్రకారుడు సంజీవ్‌దేవ్, పట్టణ ప్రముఖులచే వివేకా రెసిడెన్షియల్ కళాశాలను ప్రారంభించామని చెప్పారు. నాటి నుండి నేటి వరకు వెనుతిరగక రామబాణంలా వివేకా విద్యాసంస్థ ప్రజల్లోకి దూసుకునిపోతుందన్నారు. రాష్ట్రస్థాయిలోనే ప్రతిఏటా తమ సంస్థలు ఖ్యాతినార్జిస్తున్నాయని చెప్పారు. ఇక్కడకు ఇంటర్‌మీడియట్ చదవడానికి నేపాల్ నుండి విద్యార్థులు ప్రతి యేటా వస్తుంటారని తెలిపారు. దీంతో అనేక విద్యాసంస్థల ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి చేరుకుందన్నారు.

పలు క్యాంపస్‌ల్లో వివేకా విద్యాసంస్థ.....

ప్రభుత్వ గుర్తింపుతో వివేకా విద్యాసంస్థలు ప్రజల ప్రసంశలను అందుకుంటూ విజయపథంలో నడుస్తున్నాయన్నారు. ఎల్‌కెజి నుంచి ఐదవ తరగతి వరకు వివేకా ఫాస్టర్ స్కూల్స్ పేరుతో పట్టణంలోని నాజరుపేటలో నిర్మించామని చెప్పారు. ఈ పాఠశాలలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ మరియామాంటిస్సోరి రూపొందించిన విద్యావిధానంలో చిన్నారులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మాంటిస్సోరి విద్యావిధానంలో సుశిక్షితులైన టీచర్ల నేతృత్వంలో ఫాస్టర్ స్కూల్‌లో విద్యాభోధన జరుగుతుందన్నారు. నాజరుపేటలోనే ఆరు నుండి పదవ తరగతి వారి కోసం 1997లో వివేకా పబ్లిక్ స్కూల్‌ను స్థాపించామన్నారు. 1991-92 నుండి వివేకా జూనియర్ కళాశాలను ప్రారంభించామని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఈ సంస్థ వివేకానంద జూనియర్ కళాశాలను సొంత భవనంలో స్థాపించామని తెలిపారు. జూనియర్ కళాశాలలో బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. 2004లో ఎంవిఆర్ఎస్ వివేకా డిగ్రీ కళాశాలలను ప్రారంభించామన్నారు. ఈ కళాశాలలో డిఎస్సీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ వంటి హైటెక్ కోర్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. నేపాల్ నుండి ఇంటర్ విద్యాభ్యాసం చేయడానికి వివేకాకు వస్తున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మరో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ విధంగా సంస్థల విస్తరణ దిశలో తమ సంస్థలు అనేకమైన రాష్ట్రస్థాయి ఫలితాలను సాధించడం ఆంధ్రాప్యారిస్‌కే గర్వకారణమని పేర్కొన్నారు. **మూడుసార్లు ఇంటర్‌లో వివేకా స్టేట్ ఫస్ట్.....**

తమ సంస్థల విద్యార్థులు 1991, 2001, 2002 సంవత్సరాల ఇంటర్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించారని చెప్పారు. 2007లో వివేకా విద్యార్థిని కె.ప్రతిమ ఇంటర్‌లో వెయ్యికి 984 మార్కులు సాధించి తెనాలిలో రికార్డు నెలకొల్పిందని చెప్పారు. ఈ రికార్డును ఇప్పటి వరకు తెనాలిలోని ఏ విద్యాసంస్థ కూడా అధిగమించకపోవడం విశేషం. అంతేగాక ఎంసెట్, ఇంజనీరింగ్‌లో రాష్ట్రస్థాయిలో 3,4,10వ ర్యాంకులతో పాటు, ఇంకా ఎన్నెన్నో అద్భుత ఫలితాలు సాధించి విద్యావ్యవస్థలో ఓ నూతన చరిత్రకు శ్రీకారం చుట్టిన సంస్థ వివేకా ఒక్కటేనని డైరెక్టర్ స్పష్టం చేశారు. 2007 ఎంసెట్‌లో 13వ ర్యాంకు, 2008 ఎంసెట్‌లో 10వ ర్యాంకు వివేకా విద్యార్థులు సాధించారు. ఎల్‌కెజి నుంచి డిగ్రీ వరకు అన్ని తరగతులను ఐదు సొంత భవనాలలో నిర్వహించడం వివేకా విద్యాసంస్థల ప్రత్యేకత అన్నారు. ఇదిలా ఉండగా క్రీడల్లో కూడా తమ సంస్థల విద్యార్థులు రాణిస్తున్నారని చెప్పారు. ప్రతిరోజూ క్రీడల కోసం సమయం కేటాయించి సొంతక్రీడా మైదానంలో పిల్లలకు పలు క్రీడల్లో శిక్షణ ఇస్తామని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయుడైన శివాజీ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్‌లోను, రాష్ట్ర స్థాయి పరుగుపోటీల్లోను దక్షిణభారత స్థాయిల్లో కూడా తమ సంస్థల విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని తెలిపారు. నేపాల్‌కు చెందిన తమ సంస్థల విద్యార్థులు సైతం అంతర్ కళాశాలల క్రీడలనందు ఫుడ్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్ వంటి అనేక క్రీడల్లో ఛాంపియన్స్‌గా నిలవడం విశేషం అన్నారు. తాను సంస్థల డైరెక్టర్‌గా పనిచేస్తున్నప్పటికీ ఇంకో వైపు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చిల్డ్రన్స్ ఫిల్మ్‌సొసైటీ అధ్యక్షునిగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈనేపథ్యంలో ప్రతి ఏటా హైదరాబాదులో జరిగే అంతర్జాతీయ చిల్డ్రన్స్ ఫిల్మ్స్ ఫెస్టివల్‌కు తమ సంస్థల విద్యార్థులను పంపడమేకాక, ఆ ఫెస్టివల్‌లో వివేకా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన చిత్రాలను తిలకించే ఏర్పాటు చేయడం మరో విశేషం అన్నారు. ఈ విధంగా పిల్లలు, అంతర్జాతీయ సంస్కృతి సంప్రదాయాలను అవగాహన చేసుకునేలా కృషి చేస్తున్నామని చెప్పారు. మరో వైపు తమ పాఠశాలలో విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తూ విజ్ఞాన విహార యాత్రలకు ఫీల్డ్ ట్రిప్ పేరుతో సమాజానికి చేరువగా తీసుకువెళ్ళడం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, రుజువర్తన, పెద్దల ఎడల గౌరవం, పనిలో అంకితభావం, తదితర సద్గుణాలను నేర్పి వారి సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడంలో తమ సంస్థల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాటుపడుతున్నారు. ఇప్పటికే తమ సంస్థల్లో విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థుల్లో అనేక మంది డాక్టర్లు, ఇంజనీర్లు, ఆడిటర్లు, బ్యాంకు ఆఫీసర్లు, తదితర ఉన్నత పదవుల్లో పనిచేస్తున్నారని తెలిపారు. వారు చేస్తున్న రంగాలలో మరింతగా రాణిస్తూ అత్యున్నత స్థాయిల్లో ఉన్నారన్నారు. వందలాది వివేకా విద్యార్థులు విదేశాల్లో ఆయా రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు.

2008-09 విద్యాసంవత్సరం వివేకాలో ర్యాంకుల పంట.......

ఈ విద్యా సంవత్సరం వివేకాలో అన్ని పరీక్షా ఫలితాలు అదరహో...వివేకా విద్యార్థులకు జయహో అన్నట్లుగా ఉన్నవి. ప్రతి ఏడాదిలా ఈ విద్యాసంవత్సరం సైతం వివేకా విద్యాసంస్థల్లో ర్యాంకుల పంట పండింది. వివేకా సీనియర్ ఇంటర్ విద్యార్థిని కె.చంద్రహారిక 979/1000 మార్కులు సాధించి తెనాలి టౌన్ ఫస్ట్‌ను కైవశం చేసుకుంది. ఇదే రీతిలో వివేకా ఇంగ్లీషు మీడియం టెన్త్‌క్లాస్ విద్యార్థి కె.శ్రావ్య 580/600 మార్కులతో జిల్లా ఫస్ట్ సాధించింది. ఈ విద్యా సంవత్సరం 270 మంది టెన్త్ పరీక్షకు హాజరుకాగా 120 మందికి పైగా 500 మార్కులు సాధించడం విశేషం. వివేకాలో ఇంటర్ చదివిన జాలాది కావ్య అనే విద్యార్థిని ఈ విద్యాసంవత్సరం ఎఐఇఇఇ రాష్ట్రస్థాయిలో 136వ ర్యాంకు, ఎంసెట్ విద్యార్థి సాకేత్ 122 మార్కులు సాధించి తెనాలికే గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ బాలబాలికల సర్వతోముఖాభివృద్ధికి వివేకా విద్యాసంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు.

- ప్రజాశక్తి, తెనాలి

ఆంధ్రా పారిస్ అందాల్లో లోహాయుగపు గుబాళింపులు

30 వసంతాల ప్రత్యేక సంచిక

తెనాలి ఉనికి ఈనాడిది కాదు. జనాల, జినాలి, తేరాలి, తెరవలి వంటి పలు రూపాల నుంచి 11వ శతాబ్దంలో దావులూరి శాసనంలో తెనాలి పేరు స్థిరపడింది. అయితే తెనాలి ఉనికి, నాగరికత, సంస్కృతి క్రీస్తుపూర్వం 10వేల సంవత్సరాల నాటి సుమేరియన్ల ప్రభావం కలిగి ఉందని భారత పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ (రిటైర్డ్) డాక్టర్ పురాణం రాధాకృష్ణప్రసాద్ తన పరిశోధనలో రుజువు చేశారు. ఈ పరిశోధన ఆధారంగా ఆసక్తికరమైన తెనాలి చరిత్ర ఈ విధంగా వుంది.

సంచార జీవనం నుండి మానవుడు సంస్కృతిని సంతరించుకుంటున్న తరుణంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో అనేక మానవ అవాసాలు ఏర్పడ్డాయి. అవి పల్లెలుగా రూపుదిద్దుకుని నాగరిక కేంద్రాలుగా ఆవిర్భవించాయి. లోహయుగపు సంస్కృతి శీఘ్రగతిన దేశప్రగతిని మార్చివేయటమే ఇందుకు మూలం. ఇలాంటి స్థితిలో తీరాంధ్రంలో ఆంధ్ర జనపథకం ఒకటి. ఏర్పడి అభివృద్ధి చెందింది. అనేక నాగరిక కేంద్రాలు, పట్టణాలు విలసిల్లాయి. ఆ క్రమంలో ప్రస్తుతం గుంటూరు జిల్లాలో ధాన్యకటకం, చేబ్రోలు, భట్టిప్రోలు, ధనదపురంగా పిలిచిన నేటి చందోలు ఇప్పటి నాగకరిక కేంద్రాలు కాగా, వీటి మధ్యస్తంలో తెనాలి ఉంది. ప్రాచీన తెనాలి గ్రామానికి పశ్చిమ పొద్దు నేటిరామలింగేశ్వరాలయం. తూర్పున నేడున్న గ్రామకచేరి చావడి ప్రాంతం. దక్షిణాన మెయిన్‌రోడ్డు, ఉత్తరాధి ఐతానగర్ వెళ్ళేదారిలోని చెరువు హద్దులుగా వున్నాయి. ఇవే గ్రామకంఠం హద్దులు కూడా. ఈ హద్దుల లోపలి ప్రాచీన గ్రామమే ఒకనాటి తెనాలి. గ్రామానికి తూర్పు ఈశాన్య ప్రాంతంలో శివారాధకులు, జంగాలు ఉపయోగించే శ్మశాన భూమి, పశ్చిమంగా నేడున్న ఏరియా ఆస్పత్రి స్థలంలో అప్పట్లో గొల్లపాలెంగా పిలుచుకునే ప్రాంతం ఉండేవి. మిగతా పట్టణమంతా 20వ శతాబ్దంలో వచ్చిన అభివృద్ధి మాత్రమే. ప్రాచీన తెనాలికి సంబంధించి నేడు మిగిలి ఉన్న దిబ్బమీదనే గోవర్ధనస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. జన దేవాలయం నుండి తూర్పుగా వెళ్ళే వీధి ఇళ్ళు కూడా ప్రాచీన శిథిలాలపైనే ఉన్నాయి. గోవర్ధనస్వామి ఆలయ ప్రాంతం ప్రాచీన తెనాలి గ్రామ నడిబొడ్డు. ఈ ఆలయానికి వాయువ్యంగా గోపాలస్వామి ఆలయం 17వ శతాబ్దంలో నిర్మించారు. గ్రామదేవత అక్కడ ఉన్న పోతరాజై ఉంటాడనే అభిప్రాయం ఉంది. ఐతానగర్ నుండి నేటి గాంధీచౌక్‌కు వచ్చే మార్గమే ఆనాలి గ్రామ మధ్యలోని ప్రాచీన స్థల చరిత్ర అనుసరించి రామలింగేశ్వరాలయం. ప్రాచీన, పరుశురామ ప్రతిష్ఠితం అని చెబుతారు. తెనాలికి సంబంధించిన స్థల చరిత్రలేక కైఫీయతు వల్ల కొన్ని విషయాలు తెలుస్తాయి. తెనాలి చరిత్ర 19వ శతాబ్ది ప్రారంభంలో క్రోడీకరించి లిఖితమైంది. అమరావతి ప్రభుత్వాన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుని కాలంలో కల్నల్ మెకంజీ ద్వారా సేకరించి భద్రపరిచారు. తెనాలి పేరుతో ప్ర[illegible]ెందిన గ్రామం దావులూరు. వెలనాటి మొదటి రాజేంద్రచోళుని కాల[illegible] శక సంవత్సరం 1065 నాటి దావులూరులోని గోకేశ్వర దేవరికి[illegible]సనంలో నాటి గ్రామానికి ఎలాంటి మార్పులు, చేర్పులు లేక ఆనాటి [illegible]గా నేటికీ తెలుస్తుంది. మొకంజి కైఫీయతు ప్రకారం తొలుత ఈ గ్రామ[illegible]హుల పాలనలో ఉండి వారి తర్వాత ముక్కంటి (పల్లవుడు) పాలనలో, తర్వాత చోళ దేశాధిపతుల రాజ్యంలోను ఉంది. అనంతరం గణపతిరాజుల పాలనలో వారి ప్రధానులైన గోవరాజు రామన్న నియోగులకు గ్రామకరణీకరి మీరాశీలు నిర్ణయించే సందర్భంలో తెనాలికి యజశ్మాఖాద్యయి, ఆవస్తంభ సూత్రాలు, భారద్వాజసగోత్రులు అయిన తురకా వెంకన్న అనే ఆరువేల నియోగికి మిరాశీ నిర్ణయించారు. తదుపరి కాకతీయ ప్రతాపరుద్ర మహారాజు కాలంలో (క్రీ.1295–1325) తమ గురువులైన ముదిగొండ శివయోగీశ్వర అయ్యవార్లను రప్పించి వారికి మందిగొండ పరిగణనలో జాగీరుగా ఇప్పించారని కైఫీయతు ప్రకారం తెలుస్తుంది. వరంగల్ జిల్లాలో చాణుక్యుల పాలనలో ఉన్న ముదిగొండ వరగణాలో కాలాంతరంలో కష్టాలు ఎదురుకావడం తెలుసుకుని చక్రవర్తి ఆయనను వెంటబెట్టుకుని తాము తెనాలి ప్రాంతానికి వచ్చేటప్పుడు తీసుకుని వచ్చారు. తెనాలిలోని శ్రీరామలింగేశ్వరస్వామివారికి స్థానాచార్యులుగా నియమించి గృహాలు కట్టించి తెనాలిలో స్థిరనివాసం కల్పించారు. కీ.శ.14వ శతాబ్దం ప్రారంభంలో ఇది జరిగే ఉంటుందని అంచనా. రామలింగేశ్వరస్వామి ఆలయానికి నైరుతి దిశలో నేడున్న ఆరాధ్యుల బజారే ఆనాడు శివయోగీశ్వర అయ్యవారికి కేటాయించిన ఇండ్ల వీధి అయివుంటుందనే భావన ఉంది. ముదిగొండ వారి సంతతి, శ్రీపతి పండితారాధ్యదేశిక సంప్రదాయానికి చెందిన శియోగీశ్వరులు గురువులుగా ఈనాటికి వున్నారు. అటు తర్వాత వచ్చిన రెడ్డి రాజుల పాలనలో తెనాలి గ్రామం తాలూకు కొంత పొలాన్ని సంపాదించారు. ఆనాడు మజతూరి కులకరణి, తురకా నర్సరాజు, నేటి తురగా వారు వారి వంశీయులే అయిఉండవచ్చు. ఇదిలా ఉంటే శాలివాహన శకం 1411 క్రీ.శ.1489లో సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశినాడు జగన్నాథ వల్లభుడనే పద్మశాలీయునికి గోవర్ధనస్వామి, కలలో కనిపించి గ్రామానికి ఉత్తర దిశగా పాలచెట్టు కింద తాను ఉన్నాని, అది గుర్తించి ఒక ఆలయాన్ని నిర్మించి ఉత్సవాలు జరిపించమని ఆనతివచ్చినట్లు శాసనం ద్వారా తెలుస్తుంది. వల్లభుడు గ్రామానికి ఉత్తర భాగంలో పాలచెట్టు దగ్గర ఆలయం కట్టించి స్వామి ప్రతిష్టించి ఉత్సవాలు జరిపించారు. ఆనాటి కాదణాలు తూరమంత్రి కులజులు శింగనార్యుడు భావించి ఆధారపడే వారు. రెడ్డిరాజ పాలన అనంతరం ఈ ప్రాంతం విజయనగర పాలకుల కిందకు వచ్చింది. వీరిలో శ్రీకృష్ణదేవరాయులు ప్రసిద్ధుడైన విషయం తెలిసిందే. కవి, గ్రంథకర్త, ఈ ప్రభువు ఆస్థానంలో ఉన్న తెనాలి రామకృష్ణ కవి తెనాలి వాసి కావడం విశేషం. సత్తెనపల్లి తాలూకాలోని గార్లెపాడు గ్రామం రామకృష్ణుని స్వస్థలం. తొలుత రామలింగంగా పిలువడినా తర్వాత లింగాధారి ఆరాధ్యుడై రాయల ఆస్థానంలో చేరాక వైష్ణవమత ప్రభావితుడై రామకృష్ణకవిగా పేరొందినట్లు పండితుల అభిప్రాయం. తెనాలి గ్రామాన్ని విజయనగర ప్రభువుల నుండి అగ్రహారంగా పొందారాయన. జగన్నాథ పండిత రాయలు కూడా తెనాలి వాసే అన్నది మరో అభిప్రాయం. విజయనగర పతనానంతరం గోల్కొండ నవాబుల పరిపాలనలో కొండవీడుకు ముర్తుజాఖాన్‌ను రాజప్రతినిధిగా నియమించారు. ముర్తుజాఖాన్ కొండవీటి సీమను ముర్తుజానగర్‌గా పేరుమార్చి 14 సమితులుగా విభజించి పాలించారు. వీటిలో కూచిపూడి సమితిలో ఉంది. అప్పట్లో తెనాలి ప్రాంత గ్రామాలకు ముస్లింలను కరణాలుగా నియమించారు. అదే సమయంలో హయత్‌నగర్ (నేటి ఐతానగర్

అని అభిప్రాయం) ప్రతినిధిగా నియమితులైన హయత్‌ఖాన్ తెనాలి ప్రాంతంలో ఇస్లాం మతవ్యాప్తికి దోహదపడినట్లు చెప్పుకుంటారు. 1578నాటికే ముస్లింలున్న తెనాలి ప్రాంతంలో ఇస్లాం మతాన్ని అధిక సంఖ్యాకులు స్వీకరించారు. నేటి గుంటూరు జిల్లా ఏరియాను 1752-58 వరకు ఫ్రెంచివారు. బసాలత్‌జంగ్‌లు పాలించారు. నిజాం నవాబులు ఏలుబడిలో జమీందారులకు కప్పం వసూలు చేసే అధికారాన్ని కల్పించారు. తెనాలి అప్పట్లో వాసిరెడ్డి జమీందారు కింద ఉండేది. 1782 నుండి బ్రిటీష్ పాలకుల రాజ్యం ఏర్పడింది. 1788 సెప్టెంబర్‌లో గవర్నర్ జనరల్ లార్డ్‌కారన్‌వాలీస్ హయాంలో ఈస్ట్ ఇండియా కంపెనీ దరిమిలా బ్రిటీష్ ప్రభుత్వపరమైన కొండవీడు, చిలకలూరిపేట జమిందారుల పరంకాగా, తెనాలి ప్రాంతం వాసిరెడ్డి వారికి దక్కినట్లు కైఫీయతులో ఉంది. బ్రిటీష్ పాలన ఉన్న కాలంలోనే తెనాలిలో పిల్లలమర్రి, మతుకుమల్లి పండిత వంశాలు తెనాలి ప్రతిష్టను ఇనుమడింపచేశాయి. వేదాధ్యయనంలో పేరెన్నికగన్న పిల్లలమర్రి వంశానికి చెందిన పాపన్న సోమయాజులు వాసిరెడ్డి పెదరామలింగన్న నుండి అగ్రహాన్ని పొందారు. పిల్లలమర్రి పూర్ణయ్య సిద్ధాంతి జ్యోతిష్య శాస్త్రాల్లో దిట్ట. ప్రామాణికుడు కూడా. ఖగోళ శాస్త్రాల్లో కూడా పండితుడే.

ఈ రెండు సిద్ధాంతాలను సమన్వయపరిచి నూతన గణిత విధానాన్ని వివరిస్తూ జ్యోతిస్సిద్ధాస్త సంగ్రహం అనే ప్రామాణిక గ్రంథాన్ని 1889లో రచించారు. పిల్లలమర్రి ఆంజనేయులు ప్రముఖ న్యాయవాది. మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తెనాలి తాలూకా నుండి స్వరాజ్యవాదుల తరపున ఎన్నికైన ప్రతినిధి తెనాలి మునిసిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. రెండవదైన మతుకుమల్లి కుటుంబంలో ప్రసిద్ధికెక్కిన కవులు, వేదాంతులు, తాపసులు, అమాత్యులు ఉన్నారు. ఇలా తెనాలి అతిప్రాచీన కాలం నుండి అదేపేరుతో కొనసాగింది. కృష్ణా పరివాహక ప్రాంతంలో కృష్ణానది పాయపై ఉన్నందున బహు ప్రాచీన కాలం నుండి జనావాసమైంది. అత్యంత ప్రాచీనమైన సుమేరియన్ సంస్కృతీ ప్రభావం కలిగిన గ్రామ నామంతోనే కొనసాగుతూ నేటి రూపాన్ని సంతరించుకుంది. నాటి ప్రాచీన శిథిలాలపైనే నేటి తెనాలి అభివృద్ధి చెందినందున భూగర్భంలోని సంస్కృతీ సంపద తెలియదు. క్రీ.పూ.5వ శతాబ్ధిలో ప్రారంభమైతే తెనాలి అంతకు ముందు పూర్వమే జన్మించింది. తెనాలి పక్కనున్న నేటి ఐతానగర్‌లో ప్రాచీన సంస్కృతి సంపద వెలుగులోకి వచ్చిన దాఖలాలు లేవు. నేటి నాగరిక గ్రామాలు అక్కడ వున్నందున భవిష్యత్తులో లభించే అవకాశాలు కూడా లేవంటారు. ఇకపోతే తెనాలి అభివృద్ధి 20వ శతాబ్ధంలోనే వేగంగా జరిగింది. 1794లో గుంటూరు కేంద్రంగా జిల్లా ఏర్పడింది. 1859లో గుంటూరు జిల్లాను కృష్ణా జిల్లాలో చేర్చటంలో తెనాలి కూడా ఆ జిల్లాలో భాగమైంది. 1904లో మళ్ళీ గుంటూరు జిల్లానే రేపల్లె తాలూకాలో ఉంది. 1901లో తెనాలి కేంద్రం చేసి రేపల్లెను కలిపారు. 1909లో రేపల్లెను ప్రత్యేక తాలూకా చేశారు. 1909 అక్టోబర్ ఒకటిన తెనాలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటైంది. 1933లో బాపట్ల తాలూకాలో ఉన్న ఏడు గ్రామాలు వడ్లమూడి, పెనుగుదురుపాడు, చేబ్రోలు, పాతరెడ్డిపాలెం, కొత్తపల్లి నారికేళపల్లి, మంచాల అగ్రహారం, శ్రీరంగపురం అగ్రహారాను తెనాలి తాలూకాలోని మార్చారు. జిల్లాలో తొలి వంతెనను 1865లో గుంటూరు-రేపల్లె మార్గంలో 16 కి.మీ. వద్ద కొమ్మమూరు కెనాల్ పై నిర్మించారు. జలమార్గం అప్పటికే ఉండగా, తెనాలిని కలుపుతూ మద్రాసు-విజయవాడ రైలు మార్గాన్ని 1898లో ఏర్పాటు చేశారు. తెనాలిని కలుపుతూ గుంటూరు-రేపల్లె రైలు మార్గం 1916లో ప్రారంభమైంది. 1989లో లోకల్‌బాడీస్ కింద తెనాలిలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభించారు. 1928లో ప్రభుత్వ స్వాధీనంలోకి వచ్చింది. 1911 వరకు గుంటూరు జిల్లాలో స్థాపించిన 13 సెకండరీ పాఠశాలల్లో మూడు పాఠశాలలు కొల్లూరు-1888, తెనాలి 1903, తురుమెళ్ళ 1911లో, తెనాలిలో జిల్లా అర్బన్‌బ్యాంకు లిమిటెడ్ ఏర్పాటైన 1933లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుగా మారింది. 1928లో ఇక్కడ ఆయుర్వేదిక్ వెటర్నరీ కాలేజీ ఉంది.

జైనమతానికి ఆదరణ........

ఆనాడు ధాన్యకటకం కేంద్రంగా చేసుకుని బౌద్ధ మతం వ్యాపించగా, మల్లెపాడుకు కూడా బౌద్ధతో సంబంధం ఉన్నట్లు అక్కడ దొరికిన ఆధారాల ప్రకారం తెలుస్తుంది. తర్వాతి కాలంలో జైనమతం విస్తృమైంది. తీరాంధ్రలో జైన కేంద్రాలు విస్తరిల్లాయి. క్రీస్తు పూర్వ శతాబ్ధాల్లో ఆంధ్రదేశంలోని జైనులకు కేంద్రస్థానం బౌద్ధక్షేత్రమైన రాస్య కటకానికి సమీపంలోని వర్ధమాన పురమే. తూర్పు చాళక్యుల కాలంలో మహారాణుల ఆదరణతో జైనం వాడవాడలా విస్తరించింది. జైన విహార కేంద్రాలు ఏర్పడ్డాయి. ఇప్పటికి ఆంధ్రదేశంలో 80 జైనాలయ క్షేత్రాల అవశేషాలు ఉన్నాయంటే ఉచ్ఛదశలో ఎన్నిక్షేత్రాలుండేవో అర్థం చేసుకోవచ్చు. అలాంటి స్థితిలో క్రీస్తు 7,8 శతాబ్ధాల్లో బహుజన క్షేత్రాలకు మధ్యవర్తి అయిన తెనాలి గ్రామం కూడా జైన ప్రభావానికి లోనైంది. తత్ఫలితంగానే ఇక్కడి జైనాలయం, జైనబసది ఏర్పడినట్లు తెలుస్తుంది. మల్లెపాడు గ్రామానికి ఈశాన్యంగా బహుజన క్షేత్రాలకు మధ్యవర్తి అయిన తెనాలి పట్టణంలోని పాత శివాలయం(శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం) సమీపంలో ఆ జైన క్షేత్రం ఉన్నట్లు ఆధారాలు లభించాయి. అయితే ఈ ప్రాచీన ఆవాస ప్రాంతం అలాగే నేటికి కూడా కొత్త కట్టడాలతో ఉన్నందున ప్రాచీన శిథిల అవశేషాలు లభించే అవకాశాలు లేవు. అయినా నేటి శివాలయానికి దక్షిణ దిశన ఒక జైన శిలా విగ్రహం అయిదు అడుగుల ఎత్తున ధ్యానముద్రలో ఆశీనుడై ఉన్న తీర్థంకరుని విగ్రహం లభించింది. నేటికీ అది శివాలయం వాయువ్య దిశన మండపంలో భద్రపరచి ఉంది. దీనిని గమనిస్తే క్రీస్తు 6,7 శతాబ్ధాలలోనే ఇక్కడ జైనం కాలూనిందని, ఒక జైనాలయం, జైన బసది ఉన్నట్లు రూఢిగా తెలుస్తుంది. ఆ బసది పేరేమిటో, ఎవరికాలంలో ఎలా ఏర్పడిందో తెలిస్తే అవకాశం లేదు. ఆనాటి నుండి నిరాటంకంగా జైనం పోషించబడి ప్రజాదారణ పొందింది. తొలి కాకతీయుల పాలనా కాలం వరకు ఇక్కడ జైనాలయం, బసది ఉన్నాయని చెప్పొచ్చు. జైనులు బసదులు నిర్మించుకునే నాటికే అక్కడ ఒక గ్రామం ఉండేది. గ్రామాలకు బాహ్యంగా బసదులు నిర్మించుకుంటారని భావిస్తే నేడున్న రామలింగేశ్వరాలయానికి దక్షిణ ప్రాంతంలో బసది ఉండవచ్చు. ఇక్కడే జైన తీర్థంకరుని విగ్రహం లభించింది. అందుచేత ఈ శివాలయం ప్రస్తుతమున్న నూతన జైన శ్వేతాలంబరాలయానికి తూర్పున ప్రాచీన గ్రామం ఉన్నట్లు తెలుస్తుంది.

తెనాలికి ముందే నాగరిక కేంద్రం 'మల్లెపాడు'.......

తెనాలికి మూడు కిలోమీటర్ల దూరంలో నైరుతి దిశలో ఉన్న మల్లెపాడు ఆనాటి నాగరిక కేంద్రం. ఈ ప్రాంతంలోని పురాతన శిథిలాలను రాష్ట్ర పురావస్తు శాఖ వారు తవ్వితీసి ఆ ప్రాంతం క్రీస్తు పూర్వం ఐదో శతాబ్ధి నుండి క్రీ.శ.3వ శతాబ్ధి వరకు అంటే రమారమి ఎనిమిది శతాబ్ధాల పాటు జీవించిన నాగరిక కేంద్రంగా గుర్తించారు. సారవంతమైన ఒండ్రుతో కూడిన డెల్టాలో ఉన్నందున మల్లెపాడులో చక్కని సంస్కృతి వృద్ధి చెందింది. ఆనాడు ఈ కేంద్రం పేరేమిటో తెలియదుగాని ప్రతీపాలపురం లేదా ఫిధుండనగరం అయి ఉండవచ్చునే అభిప్రాయం ఉంది. దీనికి ధాన్యకటక జనపదం, భట్టిప్రోలు నగరంతోను సంబంధాలున్నట్లు తెలుస్తోంది. అక్కడ లభించిన ఇటుకల పరిమాణం, భిక్షాపాత్రలు, రోమను మట్టిపాత్ర నమూనాలు, ధాన్యకటకంలో లభించిన అలాంటి వస్తు సామాగ్రితో కలిగిన పోలికల ఆధారంగా ఈ ప్రాంతం బౌద్ధ క్షేత్రమైన ధాన్యకటకంతో సంబంధం కలిగి తద్వారా విదేశీ వ్యాపార సంబంధాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇలాంటి నగరం ఎలా అంతమైందో తెలియదు. క్షామబాధలు, అగ్నిప్రమాదాలు, అంటువ్యాధులు కారణంగా అప్పట్లో ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళడం తెలిసిందే. ఇక్కడ కూడా అలాంటి పరిస్థితే ఏర్పడి ఉండవచ్చున్న భావన ఉంది. అపత్కాలంలో కొన్ని కుటుంబాలు ఊరు వెలువల దూరంగా చిన్న జనావాసాన్ని ఏర్పరచుకుని పినపాడుగా (అంటే చిన్నపాడు అనే అర్థం) పిలుస్తూ ఉండి ఉంటారు. మల్లెపాడుకు కిలోమీటరు పశ్చిమ వాయువ్యంగా తెనాలిలో భాగమైన నేటి పినపాడు అదే కావచ్చు. అలాగే ఈ గ్రామస్తులు కూడా మల్లెపాడులోని మల్లేశ్వరుని వెంటతెచ్చుకుని ఇక్కడ [illegible] ఉంటారు. నేడు పినపాడులోని స్వామికి మల్లేశ్వరుడనే పేరు ఈ [illegible] వచ్చి ఉంటుందని చెబుతారు. మల్లెపాడులో నాలుగు ఎకరాల్లో [illegible] పాడు దిబ్బ ప్రస్తుతం ప్రభుత్వం సంరక్షణలో ఉంది. 1987-88, [illegible]లో రెండుసార్లు ఇక్కడ తవ్వకాలు జరిపారు. వీటిల్లో తొమ్మిది [illegible] సహ హారలను కనుగొన్నారు.

ఉత్తమ ఫలితాలకు చిరునామా శ్రీరామా రూరల్ విద్యాసంస్థలు

డైరెక్టరు కొలసాని తులసీవిష్ణు ప్రసాద్

తరాలు మారిన, ఆరుపదులు దాటిన, గ్రామీణ విద్యలో తనకంటూ ఏ ప్రత్యేకతను చాటుకుంటున్న సంస్థ శ్రీరామా రూరల్ విద్యాసంస్థలు. కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఏటా ఉత్తమ ఫలితాలను సాధిస్తూ వందలాది మంది నూతన విద్యార్థులను ఆకర్షిస్తున్న ఏకైక గ్రామీణ విద్యాసంస్థ శ్రీరామా.ఆ శ్రీరామా నేడు దినదినాభివృద్ధి చెందుతూ పేద, మధ్య తరగతి, విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నది. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థుల సంపూర్ణ వికాసం కోసం నూతన ప్రక్రియలను ఆచరిస్తూ అత్యున్నత విలువలు, ప్రమాణాలు, ఫలితాల ప్రస్తానంలో నేడు 60వ విద్యాసంవత్సరాన్ని శ్రీరామా రూరల్ విద్యాసంస్థలు పూర్తి చేసుకున్నాయి. నిరంతర ప్రేరణతో విద్యార్థికి లక్ష్యం పట్ల విశ్వాసాన్ని కలిగిస్తున్న సంస్థ. గురుకుల విద్య గ్రామీణకులకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతో కొలసాని వెంకటసుబ్బయ్యచౌదరి 1949జూన్ ఆరవ తేదిన కొల్లూరు మండలం చిలుమూరు గ్రామంలో శ్రీరామా విద్యాసంస్థలకు సాకారం చేశారు. గాదెరాజు కోటేశ్వరశర్మ, తూములూరి వెంకట సుబ్బారావుల సహకారంతో నాడు కళాశాలను స్థాపించారు. నాడు చిలుమూరు గ్రామానికి రావాలంటే వేమూరుకు రైలు ప్రయాణంతో చేరుకుని అక్కడ నుండి కొల్లూరు గ్రామ సమీపాన రేపల్లె బ్యాంక్ కెనాల్‌లో పడవ ప్రయాణం చేయాలి. 1961 నాటికి కూడా చిలుమూరుకు తెనాలి నుండి రవాణా సౌకర్యం ఏర్పడలేదు. 1953 నాటికి దూరప్రాంత విద్యార్థుల కోసం గ్రామంలోనే నెహ్రూ హాస్టల్ స్థాపించబడింది. 1961వ సంవత్సరంలో కొలసాని మేజర్ మధుసూధనరావు తన తండ్రి వెంకటసుబ్బయ్యతో కలిసి సోదరులైన శ్రీనివాసరావు, శ్రీరాములు సహకారంతో శ్రీరామాను అంచెలంచెలుగా వృద్ధి చేశారు. ఆంధ్రరాష్ట్రంలో ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దడంతో వారు చేసిన కృషి మరువరానిది. నిర్దిష్ట ప్రణాళికలతో నిర్దేశిత ప్రమాణాలతో విద్యావిధానాలు అమలు చేస్తూ మన రాష్ట్రం వారినే కాక పొరుగు రాష్ట్రాల వారిని కూడా శ్రీరామా ఆకర్షిస్తుంది. ఎందరో శ్రీరామా పూర్వవిద్యార్థులు దేశ, విదేశాలలో, విద్య, విజ్ఞాన, పారిశ్రామిక, రాజకీయ, క్రీడారంగాలలో ఉన్నతులుగా, అత్యున్నతులుగా, నిష్ణాతులుగా పేరుపొందుతున్నారు. ఆ క్రమంలోనే సంస్థల మూడవ తరం ప్రతినిధులైన కొలసాని తులసీ విష్ణుప్రసాద్, వెంకటరమణ, రాజశేఖర్ల సారధ్యంలో శ్రీరామా నేడు 60వ విద్యాసంవత్సరాన్ని పూర్తి చేసుకుంది. ఈనేపథ్యంలోనే తాము అందించిన విలువైన విజ్ఞానంతోనే వివిధ రంగాలలో అత్యున్నత ఉన్నత స్థితులలో ఉన్నామంటూ ఇటీవల గుంటూరులో శ్రీరామా పూర్వ విద్యార్థుల సమైక్యమై కన్నుల పండుగగా వజ్రోత్సవ ప్రారంభవేడుకలను జరుపుకోవడం జరిగింది. ఆ వేడుకలలో ఆనాటి శ్రీరామాలో చదువుకుంటూ మెలిగిన అనుభూతులు, అనుభవాలను నెమరువేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్న సందర్భం మరువరానిది. 1949లో శ్రీరామారూరల్ కళాశాలగా(గురుకులం), 1953లో శ్రీనెహ్రూ హాస్టల్, 1979లో కెవిఎస్‌సి ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల, 1976లో సరస్వతి విగ్రహావిష్కరణ, 1982లో కొలసాని శ్రీరాములు, అంకమ్మ దంపతులు మెమోరియల్ భవనం, 1983లో కొలసాని వెంకట సుబ్బయ్య విగ్రహావిష్కరణ, ఇదే సంవత్సరంలో ల్యాబ్స్ ఫస్ట్ ఫ్లోర్స్ ప్రారంభోత్సవం, 1984లో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విభాగం, 1986లో కొలసాని వెంకట సుబ్బయ్య, రామతులసమ్మ మెమోరియల్ భవనం, 1988లో కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు, 1990లో అక్కినేని నాగేశ్వరరావు కళావేదిక, 1990లో హాస్టల్ భవనం, 1991లో గోగినేని భారతిదేవి రంగస్మారక భవనం, అదే సంవత్సరంలో ఎలిమెంటరీ బ్లాక్, ప్రిన్సిపల్ నూతన కార్యాలయం, బిఇడి భవనాలు ప్రారంభించడం జరిగింది. 1992లో కవిరాజు గ్రంథాలయ పఠనమందిరం, 1993లో శ్రీరామా రూరల్ అకాడమీ ఏర్పాటు, 1995లో తుమ్మల వెంకట్రామయ్య ట్రస్టు ఏర్పాటు చేశారు. 1997లో సీతారామ మందిరాన్ని ఆవిష్కరించారు. 1998లో కొలసాని–చక్రపాణి ఫౌండేషన్‌ను స్థాపించారు. 1999లో బుద్ధవిగ్రహాన్ని ఆవిష్కరించి, 2003లో ఆచార్య ఎన్‌జి.రంగ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను స్థాపించారు. 2004లో కొలసాని మధుసూధనరావు విగ్రహావిష్కరణగావించారు. 2006లో డాక్టర్ వెలగా వెంకటప్పయ్య, విద్యాశిక్షణ గ్రంథాలయం, 2007లో మధర్‌థెరిస్సా విగ్రహాన్ని ఆవిష్కరించారు. 2008లో రాష్ట్రస్థాయిలో కోకో టోర్నమెంట్‌ను గ్రామీణ వాతావరణంలో తొలిసారిగా వందలాది మంది విద్యార్థుల భాగస్వామ్యంతో కన్నుల పండుగగా నిర్వహించారు. అదే సంవత్సరంలోనే ఐన్‌స్టీన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీరామా ప్రస్థానంలో భాగంగా ఏ కొందరినో కాదు, అందరిని అక్కున చేర్చుకుంటాం, సాధారణ విద్యార్థిని వెయ్యికళ్ళతో కనిపెట్టుకుని ఉంటాం, అందరూ అనుకునే వెనుకబడిన విద్యార్థిలోని శక్తియుక్తులను బయటికి తీయడమే మా బలం. సాధారణ విద్యార్థులు. మా వద్ద సాధించిన ఫలితాలే సాక్ష్యం. మా పూర్వ విద్యార్థులు అధిరోహిస్తున్న ఉన్నత శిఖరాలే నిదర్శనం. దానికి గుర్తింపుగా 2003 నవంబరు ఐదున అప్పటి రాష్ట్ర గవర్నర్ సూర్జత్‌సింగ్ బర్నలా నుండి ఉత్తమ గ్రామీణ విద్యాసంస్థల అవార్డును అందుకున్నామని ఆ సంస్థల డైరెక్టర్ కె.తులసీ విష్ణుప్రసాద్ ప్రజాశక్తికి తెలిపారు. 1999లో నాటి గవర్నర్ రంగరాజన్ నుండి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు, 2007 ఆగస్టు 20న నాటి గవర్నర్ రామేశ్వర్‌ఠాగూర్ నుండి క్వాలిటీ హెచీవ్‌మెంట్ అవార్డును, 2000లో ఉస్మానియా యూనివర్శిటీ రిజిష్టార్ పన్నాలాల్ నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నామని తెలిపారు. అదే సంవత్సరం ఇంటర్ మీడియట్ ఎంఇసిలో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకును సాధించామని తెలిపారు. ఆ సందర్భంగానే విశిష్ట ప్రతిభా అవార్డును చిరంజీవి కోనేరు హంపిద్వారా అందుకున్నామని తెలిపారు. అంతేగాక సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అభ్యుదయభావాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉపాధ్యాయులకు కూడా వాటి యెడల ఆసక్తి కలిగే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. వజ్రోత్సవంలో భాగంగా ప్రతిభ గల గ్రామీణ పేద విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల స్కాలర్‌షిప్స్‌ను ప్రకటించామన్నారు. భవిష్యత్తు ప్రస్తానంలో ట్రిపుల్‌ఐటి, ఎంసెట్, ఎఐఇఇఇ సాధనే తమ లక్ష్యంగా డైరెక్టర్ పేర్కొన్నారు.

అభివృద్ధిపథంలో చుండూరు

మండల పరిధిలోని చినపరిమి గ్రామం పలు అభివృద్ధి కార్యక్రమాలతో దినదినాభివృద్ధి చెందుతుంది. ఉపాది హామీ పథకం, ప్రధానమంత్రి సడక్ యోజనా పథకం, మండలపరిషత్ నిధులు, గ్రామ పంచాయితీ నిధులు వెరసి సుమారు రూ.3.18 కోట్లు విలువైన అభివృద్ధి పనులు జరిగి గ్రామం నిత్యకళ్యాణం పచ్చతోరణంల విరాజిల్లుతుంది. నీటితీరువా వసూల విషయంలో సహితం ప్రతిసంవత్సరం నూరు శాతం వసూలు చేసి మండలంలో ప్రథమ స్థానంలో నిలవడమే ఈ గ్రామం అభివృద్ధికి నిదర్శనంగా చెప్పుకుంటున్నారు. దీనికి గ్రామ ఎక్జిక్యూటివ్ అఫీసర్‌గా గత 15 సంవత్సరాలనుండి పనిచేస్తున్న కె.సమతావాణితో పాటు గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు కృషేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్

కె.సమతావాణికి గ్రామన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నందుకుగాను అవార్డులను కూడా ప్రభుత్వం అందజేయటం ఇందుక నిదర్శనం. అంబేద్కర్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం లక్ష రూపాయలు, ఎస్టీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం లక్ష రూపాయలు గ్రామం మొత్తంలో అంతర్గత రోడ్ల నిర్మాణం రూ.1.5 లక్షలను జగ్జీవన్‌రామ్‌నగర్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం రూ.10 లక్షల విలువైన పనుల చేపట్టగా ప్రధాన మంత్రి సడక్ యోజనా పథకం క్రింద ఊర చెరువు నుండి అంబేద్కర్ కాలనీ వరకు రోడ్ల నిర్మాణంకు రూ.1.50 కోట్లు చినపరిమి నుండి మండూరు పోవు డొంకరోడ్డు నిర్మాణం రూ. 1.50 కోట్లు, మండల పరిషత్ నిధుల నుండి ఆర్ ఆండ్ బి నుండి అంబేద్కర్ కాలనీకి పోవు రోడ్డు నిర్మాణం లక్ష రూపాయలు కళ్లం బిందు మాధవ రెడ్డి ఇంటి నుండి దక్షిణ కాలువ కట్ట రోడ్డు నిర్మాణం రూ.1.50 లక్షలు గ్రామ పంచాయితీ నిధుల నుండి గ్రామ పంచాయితీ ఏరియాలో వివిధ ప్రదేశాలలో పంపులు వేయుటకు రూ.1లక్ష, గ్రామంలో లైబ్రరీ నుండి అరుమళ్ల వెంకట్రామిరెడ్డి వరకు రోడ్డు వేసేందుకుగాను లక్ష రూపాయలు ఖర్చుచేసి పై నాలుగు పథకాల క్రింద సుమారు రూ. 3.18 కోట్లు విలువైనా పలు అభివృద్ధి పనులు గ్రామంలో చేసి ప్రజల మన్నలను పొందినట్లు ఏఓ కె.సమతావాణి ప్రజాశక్తికి వివరించారు. అంతేకాకుండా ప్రజల సహకారంతో వ్యక్తి గత మరుగుదొడ్లు, పారిశుధ్యం వంటి పలు కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల సహకారంతో సర్పంచ్ మెరుగుమాల వసుమతి వార్డు మెంబర్ల సహకారంతో అభివృద్ధి పనులు చేయటానికి కంకణం కట్టుకున్నట్టు సర్పంచ్ తెలిపారు. రాబోయే రోజులలో అధికారుల సహకారంతో గ్రామస్తుల విన్నపాల మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిపేందుకు ప్రళాణికా బద్ధంగా ముందుక సాగుతున్నమని సర్పంచ్, ఏఓ తెలియచేశారు.

అభ్యుదయ రూపశిల్పి నాయుడమ్మ

ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా తాను గుర్తింపు పొందినా తన దేశంలోని గ్రామాల అభివృద్ధిని గురించి ఆలోచించి తన పరిజ్ఞానాన్ని వినియోగించిన భారత శాస్త్రవేత్తల్లో అగ్రగణ్యుల డాక్టర్ యలవర్తి నాయుడమ్మ. ఆయన గుంటూరు జిల్లా యలవర్రు గ్రామంలో 1922 సెప్టెంబరు 10వ తేదిన ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. తురుమెళ్ళలో ప్రాథమిక విద్యానంతరం డాక్టర్ నాయుడమ్మ ఉన్నత విద్య గుంటూరు ఎసి కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఇ కెమికల్ టెక్నాలజీలో బిఎస్‌సి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరి 1943లో డిగ్రీ తీసుకుని మద్రాసులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీలో చేఆరు. నాయుడమ్మ సునిశిత మేధాశక్తిని గమనించిన మద్రాసు ప్రభుత్వం లెదర్ టెక్నాలజీలో ఉన్న విద్యాభ్యాసం, పరిశోధనల కోసం 1946-47లో బ్రిటన్‌కు పంపింది. అక్కడ లెదర్ టెక్నాలజీ ప్రత్యేక అధ్యయనాలను పూర్తి చేసి అమెరికాలోని లీహై యూనివర్శిటీలో అంతర్జాతీయ చర్మశుద్ధిపై డాక్టర్ ఎడ్డిన్ ఆర్.థీస్ నేతృత్వంలో మాసర్ ఇన్ సైన్సు, డాకట్ర్ ఆఫ్ ఫిలాసఫి డిగ్రీలు పొందారు. చరర్మశుద్ధి విద్యలో ఉన్నత శిక్షణ పొందిన ఆయన విదేశాలలోనే ఎన్నో ప్రతిష్టాత్మకమైన ఉద్యోగాలకు అవకాశం వచ్చినా స్వదేశాభిమానంతో తిరిగి మాతృదేహానికి వచ్చి 1951లో మద్రాసులోని సెంట్రల్, లెదర్ ఇన్‌స్టిట్యూట్‌లో సైంటిస్టుగా చేరారు. ఆ సంస్థలో ఎన్నో నూతన లాభాదాయక ప్రణాళికలను రూపొందించి చర్మకారులకు, చర్మ పరిశ్రమకు సన్నిహితులైన డాక్టర్ నాయుడమ్మ కేంద్ర చర్మ పరిశోధనా సంస్థను ప్రపంచం మొత్తంలోనే సాటిలేని పరిశోధనా సంస్థగా రూపొందించారు. మద్రాసు సెంట్రల్ లెదర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కు 1958లో డైరెక్టర్‌గా అతి చిన్న వయసులోనే ఆయన నియమితులయ్యారు. పలుదేశాలు తమ చర్మ సంపదను సద్వినియోగం చేసుకునేందుకు ఆయన సలహాలను స్వీకరించారు. ఐక్యరాజ్య సమితి సలహాదారునిగా సూడాన్, సోమాలియా, నైజీరియా, టర్కీ, ఇరాన్, కామెరూన్ వంటి దేశాలలో తోళ్ళ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడ్డారు. కేంద్ర ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక విషయాల శాఖ కార్యదర్శిగా, భారత విజ్ఞాన శాస్త్ర పరిశోధనా మండల డైరెక్టర్ జనరల్‌గా ఏకకాలంలో 1971 నుండి 77 వరకు ఆరు సంవత్సరాల పాటు తనదైన ప్రత్యేక పరిపాలనా ధోరణిలో సరికొత్త ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నారు. 48 జాతీయ పరిశోధనా శాలలు, 30వేల మందికి పైగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు ఉన్న ఈ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్‌గా ఆయన ఇతర దేశాలలో ఉన్నత ఉద్యోగాలలో ఉన్న భారతీయ శాస్త్ర సాంకేతిక నిపుణులను స్వదేశానికి రప్పించి వారి ప్రతిభను దేశాభివృద్ధికి వినియోగపడేలా విశేష కృషి సల్పారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలనే లక్ష్యంతో వెనుకబడిన జిల్లాల దత్తత అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారు. 1980లో అభివృద్ధి చెందిన దేశాలలోని సైన్స్ అండ్ టెక్నాలజీ కమిటీకి అధ్యక్షులుగా ఆయన అనేక సృజనాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ఆసియా ఖండానికి సంబంధించిన అసోసియేషన్ ఫర్ సైన్స్ కో-ఆపరేషన్‌కు వ్యవస్థాపక సభ్యునిగా వ్యవహరించారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీకి వైస్‌ఛాన్స్‌లర్‌గా, ఐక్యరాజ్య సమితిలో సీనియర్ సలహాదారునిగా, కెనడాలోని అంతర్జాతీయ అభివృద్ధి పరిశోధనా కేంద్రం గవర్నర్‌గా, సైన్స్ టెక్నాలజీ ఫర్ హైపర్ కమిటీ ఛైర్మన్‌గా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారుగా పలు పదవులను ఆయన నిర్వహించారు. చర్మ విజ్ఞానంపై 200 పరిశోధనా పత్రాలను 100 వ్యాసాలను రచించారు. నాయుడమ్మ కృషిని గుర్తించి 1971లో కేంద్ర ప్రభుత్వం ఆయనను "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించింది. బరోడా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ కెజి నాయక్ స్వర్ణపతకం, ఆంధ్ర, నాగార్జున, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలతో పాటు దేశంలోని పలు విశ్వవిద్యాలయాల నుండి 'గౌరవ డాక్టరేట్లు' 1981లో ప్రతిష్టాత్మక 'రాజ్యలక్ష్మీ ఫౌండేషన్' అవార్డులు పొందడం ఆయన ప్రతిభకు నిదర్శనం. కెనడాలోని మాంట్రియల్ అంతర్జాతీయ పరిశోధనాభివృద్ధి కేంద్ర సమావేశానికి వెళ్ళి తిరిగి వస్తుండగా కనిష్క విమానం అట్లాంటిక్ మహాసముద్రంలో కూలిపోయిన ప్రమాదంలో డాక్టర్ నాయుడమ్మ 1985 జూన్ 23న మనకు దూరమయ్యారు. అద్భుత విజ్ఞాన ఖని శాస్త్ర సాంకేతిక రంగాలకు భాష్యకర్త, మానవాళి అభ్యుదయానికి రూపశిల్పి అయిన డాక్టర్ నాయుడమ్మలేని లోటు తీరని లోటుగా మిగిలిపోయింది.

కె.అంజన

వినిమయ సంస్కృతి

విలాసం - విలాపం

ఒకప్పుడు మధ్యతరగతి ప్రజల జీవనవిధానం ఎలా వుండేది? సొంత ఇల్లు, సైకిల్/స్కూటర్, మామూలు ధోవతి- పంచె/ ప్యాంటు -చొక్కా ఓ మాదిరి చీర, ఉదయాన్నే ఒక కప్పు కాఫీ, న్యూస్ పేపర్, పెందరాళే అన్నం కూర, నెలకు సరిపడా సరుకులు, అవసరమైతేనే ఇతరత్రా వస్తువుల కొనుగోళ్ల గురించిన ఆలోచన. మరి ఇప్పుడో! కనీసం డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్, కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఖరీదైన సెల్‌ఫోన్, దానిలో కొంగొత్తగా వినిపించే రింగ్‌టోన్, గళ్లగళ్ల చొక్కాలు, బ్రాండెడ్ జీన్స్-టీషర్టులు, ఏసీలు, కూలర్లు, గీజర్లు, నీళ్ల ట్యాప్‌లు, ఫ్రిజ్జులు, ఓవెన్లు, కరెంటు పొయ్యిలు, కొత్త మోడల్ కార్లు, టీవీలు, మంచాలు, సోఫాసెట్లు, దీవానాలు... ఇవి ప్రధానంగా కనిపించేవి. ఇక సౌందర్యాలంకరణకు వాడే సబ్బులు, పౌడర్లు, సుగంధద్రవ్యాలు, గోళ్లరంగులు ఒకటా రెండా!



బయటి ఫుడ్ సంగతి సరేసరి! షాపింగ్, తర్వాత సినిమా, ఆ తర్వాత బయటి భోజనం ఆనక ఇల్లు చేరి నిద్రపోవడం. ఇది ఇవాల్టి ట్రెండు.

ధనికవర్గం సంగతి చెప్పేదేముంది? ఎప్పుడూ పైచేయే. అన్నిట్లోనూ ఎక్కువే. కింది తరగతివారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. మార్కెట్లో కనిపించేవాటిని కొనే శక్తిలేక, కొనకుండా వుండలేక, అప్పులు చేసైనా కొనాలనుకునే వారూ ఈ మధ్య ఎక్కువౌతున్నారు. 'అలా బతకాలి' అనుకుని అందుకోసం తపనపడుతూ, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏతావాతా అన్ని వర్గాల ప్రజలూ ఈ కన్స్యూమరిజం మాయలో పడిపోతున్నారు. వినిమయసంస్కృతి మన జీవితాలను ఎలా పీల్చిపిప్పి చేస్తోందో? దాని ప్రభావం మన మీద ఎంత తీవ్రంగా వుంటుందో చూద్దాం.

గతంలో ఎంత డబ్బున్నా షాపింగ్ మేనియా ఇంత వుండేదికాదు. ఇది కొంటే మనకు ఉపయోగపడుతుందా? అవసరమా? అని ఆలోచించేవారు. ఇప్పుడో ఎంత డబ్బు వుందన్నది ప్రధానం కాదు. ఎంత కులాసాగా బతుకుతున్నామన్నదే ముఖ్యం. మార్కెట్లోకి కొత్తగా వచ్చిన ఐటమ్‌ను కొంటున్నామా లేదా? వాడుతున్నామా లేదా? అన్నదే గీటురాయిగా తయారైంది. పైగా ఇటీవల కొందరికి ఆదాయ వనరులు విపరీతంగా పెరగడంతో కొత్త వినియోగదారులు తయారయ్యారు. మార్కెట్లోకి వచ్చిన ప్రతిదీ 'ట్రై' చేయాలనే ధోరణి కూడా వాటితోపాటే పెరిగింది. ఉత్పత్తిదారుల ప్రధాన లక్ష్యం వీరే. తమ సరకు కొనిపించేలా చేసేందుకు వేసే ఎత్తులు-జిత్తులు-ఎరలు, పన్నే వలలు, పథకాలు అన్నీ ఇన్నీ కావు.

ఆఫర్ల వర్షం

మార్కెట్లోకి అడుగెట్టిన వినియోగదారుడిని ఆఫర్లు, డిస్కౌంట్లు చుట్టుముట్టేస్తాయి. ఒకటి కొనండి-మూడు పట్టుకెళ్లండి, ఒకటి కొంటే మూడు ఉచితం, 50 నుంచి 80 శాతం డిస్కౌంట్ వంటి బోర్డులు కట్టిపడేస్తాయి. ఇటువంటి ఆఫర్లు వున్న వస్తువుల కొనుగోళ్లు అధికంగా వుంటాయి. ఆ షాపులకు వచ్చే జనాల సంఖ్య కూడా ఎక్కువగా వుంటుంది. ప్రతి రోజూ షాపింగ్ చెయ్యకపోతే తోచని కొంతమంది వీటిని విడువకుండా కొనుక్కెళుతుంటారు. అయితే ఈ ఆఫర్లు, డిస్కౌంట్ల రొంపిలో పడి ప్రస్తుతానికి అవసరం వున్నా లేకున్నా, ఎప్పుడో ఉపయోగపడతాయనో, చవగ్గా వస్తున్నాయనో, సమయానికి చేతిలో డబ్బు లేకున్నా పక్కవాళ్ల దగ్గర అప్పు చేసి మరీ కొనుక్కెళ్లే వారూ మనకు తారసపడుతుంటారు. అయితే తర్వాత ఆ వస్తువులను ఉపయోగించే అవకాశమే రాక, అవి అంతగా ఉపయోగపడక, తక్కువ రకం కావడంతో ఎక్కువ రోజులు మన్నక ... కంపెనీవాణ్ణి తిట్టుకునేవారు, బాధపడేవారు తక్కువేంకాదు. ఎక్స్‌ఛేంజ్ ఆఫర్ల ప్రభావమూ తక్కువేం కాదు. 'ఇలా మీ పాత వస్తువు ఇవ్వండి. అలా మా

కొత్త వస్తువు పట్టుకెళ్లండి' అంటారు సింపుల్‌గా. అక్కడికేదో ఊరకే ఇచ్చేసినట్టు! తీరా మన పాత కుక్కరో, టీవీయో, ఫ్రిజ్జో, వాషింగ్ మిషనో తీసుకెళితే వారిచ్చేదేంటి? మనం వేసుకెళ్లిన ఆటో ఖర్చులు కూడా రావు. అంటే మన వస్తువు పనిచేస్తుండగానే ఎక్స్ఛేంజ్ ఆఫర్ ఎర వేసి మనతో కొత్తది కొనిపిస్తున్నారన్నమాట. దీన్నిబట్టి తెలిసేదేంటంటే... జీవితకాలం మన్నే వస్తువులేం వుండవు. మనం మాత్రం లైఫ్‌టైమ్ కొనుగోలుదారులుగానే మిగిలిపోతాం. ఇవికాక 'కొత్త మోడల్' మేనియా అంతా ఇంతా కాదు. ఇంట్లో వాడుకునే ఫ్రిజ్జు, మంచాలు, టీవీ, సోఫాసెట్టు, కుర్చీలు, డైనింగ్‌టేబులు, కారు, బైకు, సెల్‌ఫోను...ఏవీ ఐదేళ్లకు మించి ఇంట్లో వుంచుకోవడంలా. వాటి స్థానంలో కొత్త మోడల్ వస్తువులు చేరిపోతుంటాయి. సెల్‌ఫోన్ జీవితకాలం మరీ తక్కువగా వుంటోంది. ఏడాదికో ఇన్‌స్ట్రుమెంట్ మార్చేయడం ఫ్యాషనైపోయింది. ఈ 'మార్పులు' స్టేటస్ సింబల్‌గా తయారయ్యాయి.

ప్రకటనల మాయాజాలం

పెట్టుబడిదారులకు మనుషులు మనుషుల్లా కనిపించరు. వినియోగదారులుగానే అగుపిస్తారు. ఏం చేస్తే వీరితో ఆ వస్తువు కొనిపించొచ్చు? అనే ఆలోచిస్తాడు. జనానికి ఏవి అవసరమో వాటిని చేయడు. తనకు లాభాలొచ్చే వాటినే తయారుచేస్తారు. మానవ సహజ బలహీనతలను క్యాష్ చేసుకోవడంలో ఉత్పత్తిదారులు వాణిజ్య ప్రకటనలనే వల వేస్తారు. అందుకు టీవీ, రేడియో, దినవార పత్రికలను సాధనాలుగా వాడుకుంటారు. టీవీ ఇంట్లో వుందంటే ఒక సూపర్‌మార్కెట్ వున్నట్టే. కొనుగోలుదార్లను ఆకట్టుకోడానికి ఎంతో తెలివిగా రెచ్చగొట్టే యాడ్స్ తయారుచేసి వదులుతారు. అందంగా, ఆకర్షణీయంగా, సూటిగా వుండే ప్రకటనల వలలో పిల్లలు, యువత దగ్గర నుంచి ఎంతోకొంత జీవితానుభవమున్న పెద్దల వరకు ఇట్టే పడిపోతారు. ఇంకా బ్లాక్ అండ్ వైట్ టీవీయేనా అంటూ ఒక ప్రకటన వస్తుంది. అది చూశాక కలర్ టీవీ లేనివారి మనసులో ఏమనిపిస్తుంది?

"ఛీ ఏం జన్మ ఇది? కనీసం ఒక కలర్ టీవీ కూడా లేకుండా" అనిపించినా ఆశ్చర్యంలేదు. చిన్నారులకు టీవీలో వచ్చే కార్యక్రమాల కంటే వాణిజ్య ప్రకటనలు చూడ్డమంటేనే ఇష్టం. నాలుగేళ్లలోపు పిల్లలు కూడా వాటిని కళ్లార్పకుండా చూస్తారు. మరీ ముఖ్యంగా నూడుల్స్, చాక్లెట్లు, హెల్త్ డ్రింకులు, బిస్కెట్లు ప్రకటనలు వారికి ఎంతో ఇష్టమైనవి. యాడ్లలో చూయించే కంపెనీలవే కొనిపెట్టమని మారాం చేస్తుంటారు. వీటిలో 'ఉచితం' వున్న వస్తువుల పట్ల పిల్లలు మరింత ఆకర్షితులౌతారు. ఉచితంగా లభించే చిన్నచిన్న బొమ్మలు, వస్తువుల కోసం సదరు ఉత్పత్తులను కొనమని పెద్దలపై వత్తిడి చేస్తుంటారు. అలాగే కళ్లు చెదరగొట్టే రంగురంగుల ప్యాకింగుల పట్ల పిల్లలు మరింత ఆసక్తిని కనబరుస్తారు. షాపుల్లో అదరగొట్టే రంగులతో వేళ్లాడుతున్న ప్యాకెట్లు కావాలని గొడవ చేస్తుంటారు. పెద్దలను కూడా ప్రకటనలు ఇట్టే పడేస్తుంటాయి. మరీముఖ్యంగా సెలబ్రిటీలు, హీరోహీరోయిన్లు, మోడళ్లు కన్పించే ప్రకటనల ప్రభావం అంతా ఇంతా కాదు. సబ్బులు, పౌడర్లు, ఫేస్‌క్రీములు, షేవింగ్ క్రీములు, షాంపూలు, మసాలా పౌడర్లు, గోధుమపిండి... ఈ జాబితాను ఎన్ని రోజులైనా చెప్పుకుపోవచ్చు. ఫలానా హీరోయిన్ వాడిన సబ్బే కావాలని అడిగి మరీ తీసుకెళ్లే స్థాయికి చేరిపోయాం. బ్రాండెడ్ పిచ్చి మనవాళ్లకు ఎంతగా ఎక్కిందో చెప్పతరమా! తమ కంపెనీ ఫేస్ క్రీమ్ వాడితే అందాల రాణి అయిపోయినట్టు, పెర్ఫ్యూమ్ వాడితే అమ్మాయిలంతా ఆ యువకుడి చుట్టూ చేరిపోయినట్టు, ముద్దులు కురిపించేసినట్టు చూయించేస్తారు. అదే నిజమనుకుని వందల రూపాయలు ఖర్చుచేసి ఆ ఉత్పత్తులను కొనుగోలు చేసేవారేం తక్కువ లేరు. ఈ ప్రకటనలు మనిషిని ఎంత పిచ్చివాడిని చేస్తాయో తెలియడానికి ఢిల్లీ వాలా వైభవ్ బేడీ ఉదంతం ఒక ఉదాహరణ. టీవీలో వచ్చే యాక్స్ డియో స్ప్రే ప్రకటన చూసి ఆ మాయలో పడిపోయాడు బేడీ. అది వాడితే యాడ్‌లో చూయించినట్టు అమ్మాయిలంతా ఖచ్చితంతా తనను ముద్దు పెట్టుకుంటారని, అది జరక్కపోయినా కనీసం అంతా తనవైపే తలలు తిప్పి చూస్తారనీ భావించాడు. కానీ వాస్తవంలో అందుకు విరుద్ధంగా జరిగింది. అమ్మాయిలెవరూ అతగాణ్ణి పట్టించుకోలేదు. దాంతో సదరు ఉత్పత్తి యాజమాన్యం తనను మోసం చేసిందని, తనకు న్యాయం చేయాలని కోర్టు మెట్లెక్కేదాకా వెళ్లింది. ఇవికాక టీవీ సీరియళ్లలో చూయించే భవంతులు, ఫర్నిచర్, సదరు పాత్రధారులు వేసుకునే బట్టలు, పెట్టుకునే నగలు, వాడే వాహనాలు కూడా ప్రేక్షకుల్లో వినియోగదారీతత్వాన్ని పెంచుతున్నాయి. తాము కూడా అలాంటివే వాడాలనుకునే ధోరణి పెంచుతున్నాయి. అలా అంత అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు చేసుకోవాలనుకునే వారు పెరుగుతున్నారు. ఈ టీవీ పుణ్యమా అని యువత షోకుల మోజులో పడి చదువును నిర్లక్ష్యం చేస్తోంది. ఎంతసేపున్నా అలా తయారవ్వాలి, అలా అందంగా వుండాలి, అలా దర్జాగా వుండాలి...అందరూ నన్నే చూడాలి వంటి పోకడలు పెరిగిపోతున్నాయి. కుటుంబావసరాలకు కాక వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఆర్భాటం... అతిశయం

తమ సరకును అంటగట్టడానికి, అమ్ముకోవడానికి పెట్టుబడిదారుడు కొత్త కొత్త పుంతలు తొక్కుతాడు. పాత పద్ధతులను-ఆచారాలను కొత్తరూపాల్లో వెలిపిస్తాడు. అందుకు ఉదాహరణగా అత్యంత ఆర్భాటంగా జరుగుతున్న పెళ్లిళ -శుభకార్యాలు చెప్పుకోవచ్చు. బిడ్డ పుట్టింది మొదలు ఉయ్యాల్లో వేయడం, పేరు పెట్టడం, అన్నప్రాసన, బడిలో వేయడం, ఓణీలు-పంచెలు ఇవ్వడం, పెద్దమనిషైనప్పుడు చేసే ఫంక్షన్లు, పెళ్లి చూపులు, శుభలేఖలు, పెళ్లి కూతుర్ని చేయడం, పెళ్లి వేడుక, అప్పగింతల వేడుక, పదహారు రోజుల పండుగ, ఆషాఢపట్టీ......ఇలా ఎన్నని చెప్పాలి? ప్రతిదీ కాస్ట్లీగానే చేయాలనుకునేవారు పెరుగుతున్నారు. అన్నీ ఒకరిని చూచి ఒకరు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. ఈ వేడుకలన్నిట్లోను వాడే వస్తువులు, బట్టలు, బంగారం, వీడియోలు, ఫొటోలు... పెట్టే ఖర్చు అంతా ఇంతా కాదు. శుభలేఖలు ఎంత గ్రాండ్‌గా వేస్తే అంత గొప్ప. పెళ్లి చేసుకునే హాలు ఎంత ఖరీదైనదైతే అంత గొప్ప. పెట్టే భోజనంలో ఎన్ని రకాల వంటకాలు వడ్డిస్తే అంత గొప్ప. పిల్లకు ఇచ్చే కట్నం ఎంత ఎక్కువగా వుంటే అంత గొప్ప. ప్రతిదీ ఎంత ఎక్కువైతే అంత గొప్ప అనే స్టేజికి తీసుకెళ్లారు. అందుకోసం అప్పే చేస్తావో, తలే తాకట్టే పెడతావో నీఇష్టం. కార్యక్రమం మాత్రం అదిరిపోవాలి. ఈ మాయలో పడిపోయి ఇచ్చిన కట్నమంతా పెళ్లి భోజనానికే ఖర్చు చేసుకునే అమాయకులు తయారౌతున్నారు. విదేశాల్లోను, మన మెట్రోపాలిటన్ నగరాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్థులు చేసుకునేవారు కూడా సంప్రదాయపు వివాహాలను ఘనంగా చేసుకోవడానికే మొగ్గుచూపుతున్నారు. స్త్రీలను అణచిపెట్టే సంప్రదాయం కొత్తరూపాల్లో అలముకుంటోంది. ఇంతజేసీ వారి కాపురాలు బావుంటున్నాయా అంటే మూడోనాటికే సమస్యలొచ్చేవే అధికం. పెళ్లనేది ఇద్దరి జీవితానికి సంబంధించినది. రెండు మనసులకు సంబంధించినది. కానీ వేడుకలే జీవితమన్నట్టుంది ప్రస్తుతం కళ్లముందు కనిపించే ట్రెండ్. కమ్యూనిస్టులు తీసుకొచ్చిన దండలపెళ్లిళ్లు, ఆదర్శ వివాహ సంస్కృతి కూడా పల్చపడిపోతోంది. రెండు మనసులు కలవడానికి కాక వేడుకలకు సింబల్‌గా పెళ్లి తయారైంది. అమ్మాయి-అబ్బాయి ఆలోచనలు, అభిప్రాయాలు కలవడం, మనసులు దగ్గరవడం కాదు ...అమ్మాయితరపువారు-అబ్బాయి తరపువారు ఎంతెంత ఖర్చు చేస్తున్నారనేదే పెళ్లికి ప్రధానమైనదిగా తయారైంది. జీవితంలో ఒక్కసారి వచ్చే దానికి మామూలు వధువుగా మిగిలిపోతారా! అని రెచ్చగొట్టేలా ఒక ప్రకటన వస్తుంది. అంటే ఆ షాపుకువెళ్లి అవన్నీ కొని ధరించి పెళ్లి

శుభాకాంక్షలతో...

ప్రజల పత్రికగా పేరొందిన
ప్రజాశక్తి దినపత్రిక 30వ
వసంతంలోకి అడుగిడుతున్న
సందర్భంగా శుభాకాంక్షలతో...

చిన్నయ్య & సన్స్
నర్సరావుపేట

శుభాకాంక్షలతో

ఒ & ఎమ్ సబ్ డివిజన్
కారంపూడి

బి. కుమారస్వామి డి.ఇ
ఎన్.వెంకటేశ్వరరావు ఎ.ఇ
ఎ.శ్రీనివాసరావు ఎ.ఇ.ఇ.
సిబ్బంది

స్వాతంత్ర్యదినోత్సవ మరియు
ప్రజాశక్తి 30 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎస్. రత్నాచారి
ఎ.డి.ఎ - పిడుగురాళ్ళ

కె, అరుణకుమారి
ఎ.ఒ -కారంపూడి

పి, సంధ్యారాణి
ఎ.ఒ, పిడుగురాళ్ళ

వై, పల్లారెడ్డి
ఎ.ఒ - మాచవరం

డి.పాపకుమారి
ఎ.ఒ - దాచేపల్లి

+ cmyk

120 a

మున్సిపాల్టీ ప్రత్యేక సంచిక శుభాకాంక్షలతో...
కళ్యాణ వస్త్ర, స్వర్ణాభరణాల శ్రేణి
जय माता दी
చందన బ్రదర్స్ షాపింగ్ మాల్
CMR
SHOPPING MALL
Visakhapatnam
గాజువాక
చందన బ్రదర్స్
జ్యూయలర్స్ & టెక్స్‌టైల్స్
విశాఖపట్నం
CMR GRAND
The Choice of Celebrity Women
సంపత్‌వినాయగర్ గుడి రోడ్
CMR
CENTRAL
MADDILAPALEM, VISAKHAPATNAM
KBGS

చేసుకుంటేగానీ పెళ్లయినట్టుకాదన్నమాట. వినియోగదారీ సంస్కృతి మాయ అంత తేలిగ్గా వాస్తవాలను, శాస్త్రీయతను వంటబట్టనిస్తుందా?!

తొలి బలిపశువు మహిళ

దీనికంతటికీ ముందుగా బలి అయ్యేది మహిళలే. కట్నాలు-ఖర్చుల బాధనుంచి బయటపడానికి అబార్షన్లకు పాల్పడుతున్నారు. మరీ ముఖ్యంగా పుట్టబోయేది ఆడపిల్లని తెలిస్తే ఆ పసిదాన్ని పుట్టనిచ్చే చాన్సేలేదు. దాంతో స్త్రీపురుష నిష్పత్తిలో ఎంతో వ్యత్యాసం కనిపిస్తోంది. హర్యానా, పంజాబ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో మహిళల సంఖ్య తగ్గిపోయి నలుగురు మగవాళ్లు ఒకే మహిళను పెళ్లాడాల్సిన దుస్థితి దాపురించింది. పెళ్లిఖర్చులకు చేసిన అప్పులు తీర్చలేక జీవితాంతం బాధపడేవారెందరో! వినియోగదారీ సంస్కృతి మాయలో పడిపోయి అతిగా ఖర్చు చేయడం, అప్పులు చేయడం మూలంగా కుటుంబంలో బాధపడేది స్త్రీలే. ఆ సమస్యలన్నిటినీ ఎదుర్కొంటూ కుటుంబాన్ని ఈడ్చుకురావాల్సింది వారే. ఆ సమయంలో విపరీతమైన ఒత్తిడికి గురయ్యేదీ వారే. ఇదివరలో సినిమా పోస్టర్ల మీద మాత్రమే మహిళను అర్ధనగ్నంగా చూయించేవారు. ఇప్పుడు వాణిజ్య ప్రకటనలు కూడా తోడయ్యాయి. వీటిలో మహిళను ఎంతగా కించపరిచేలా చూయిస్తారో తెలీనిదేముంది? పెద్ద పెద్ద ఫ్లెక్సీల మీద బట్టలు, వాచీలు, నగలు, ఫోన్ల ప్రకటనల్లో మహిళను అర్ధనగ్నంగా, రెచ్చగొట్టేవిధంగా చూయిస్తుంటారు. మహిళ శరీరం సదరు కంపెనీ యజమానికి ఒక మార్కెట్ వస్తువు మాత్రమే. ఆమె అవయవాలను ఎంత బహిర్గతం చేస్తే తన ఉత్పత్తులకు మార్కెట్ లభిస్తుందా అనే ఆలోచిస్తాడు. ఇలాంటి ధోరణుల వల్ల సమాజంలో మహిళలపట్ల చిన్న చూపు, చులకన భావం కలుగుతుంది. మహిళ చాలా సులభంగా, చవగ్గా అందుబాటులో వుంటుందన్న చవకబారు అభిప్రాయం కూడా ఏర్పడుతోంది. పైగా మహిళ అంటే చాలు తాము చెప్పే కొలతల్లోనే, రంగులోనే వుండాలి. అలా ఆ రంగులో వుంటేనే అందంగా వున్నట్టు. ఫలితంగా ప్రకటనల్లో చూయించిన పౌడర్లు, క్రీములు, లోషన్ల కోసం ఆడవాళ్లు ఎగబడుతున్నారు. అవన్నీ పూసుకుంటేనే మగవారిని తాము ఆకర్షించగలమన్న చవకబారు అభిప్రాయాలు కలుగచేస్తున్నారు ఉత్పత్తిదార్లు. ఆడవాళ్ల వ్యక్తిత్వాన్ని, శక్తిసామర్థ్యాలను, సమాజంలో ఆమె పోషించే పాత్రను చూసి గౌరవించడం కాక శారీరక అందానికి, వర్ణానికి ప్రాధాన్యత ఇచ్చే ట్రెండ్ పెరుగుతోంది. ఈ ధోరణి మహిళను, మహిళ వ్యక్తిత్వాన్ని కించపరిచేదే.

పర్యావరణంపై దెబ్బ

అవసరం వున్నా లేకపోయినా వస్తువులను విచక్షణారహితంగా వాడడం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కొనుగోలుదారునికి మరింత చేరువకావడానికి చిన్న చిన్న ప్యాకెట్లలో సరుకును విడుదల చేయడం వల్ల కూడా ప్లాస్టిక్ వర్థపదార్థాలు పెరిగిపోతున్నాయి. 5 రూపాయలకే టూత్‌పేస్ట్, ఫేస్ క్రీమ్, పౌడర్ డబ్బా, ఫేస్ లోషన్, హెయిర్ జెల్, 2 రూపాయలకే కొబ్బరినూనె, హెల్త్ డ్రింక్ పౌడర్, తలనొప్పి బామ్, అర్ధరూపాయికే షాంపూ, రూపాయికే మంచినీళ్ల పాకెట్... పిల్లలు తినే కుర్‌కురేలు-లేసుల కవర్లు...ఇలా ఎన్నో రకాల ఉత్పత్తులు వినియోగదారుణ్ణి దారుణంగా ప్రలోభానికి గురిచేస్తున్నాయి. అతిగా వాడిపడేసే బాటిళ్ల, ప్లాస్టిక్‌కవర్లు-బాక్సులు, పేపర్ కప్పులు మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వేల సంవత్సరాలు పడుతుంది. పైగా వీటిని తయారుచేసే సమయంలో విడుదలయ్యే విషవాయువులు, రసాయన పదార్థాలు ప్రాణికోటి మనుగడకే ముప్పు తెస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతోంది. ధనిక దేశాల చెత్తకు బీదబిక్కి దేశాలు డస్ట్‌బిన్లుగా మారుతున్నాయి. సరదాలు ధనిక దేశాలకు, రోగాలు-రొష్టులు బీదదేశాలకు.

ప్రత్యామ్నాయ సంస్కృతి

మానవజీవితాలను అతలాకుతలం చేస్తున్న వినిమయ సంస్కృతికి ప్రత్యామ్నాయాలను మనమే ప్రవేశపెట్టాలి. వ్యక్తివాదం స్థానంలో సమిష్టివాదాన్ని పునఃప్రతిష్ఠించాలి. సమాజం పట్ల, ఉద్యమాల పట్ల ఆసక్తి లేకుండా సమిష్టితత్వం పెరగదు. అందుకే వివాహపద్ధతుల్లో మార్పులు రావాలి. ఆర్భాటపు జీవనానికి కాకుండా సాధారణ జీవనానికి అలవాటు పడాలి. ✦

చేపలు, రొయ్యల ఉత్పత్తి (జిల్లాల వారీగా)

(టన్నులలో)

వ.నెం.	జిల్లా	2006-07	2007-08	2008-09
(1)	(2)	(3)	(4)	(5)
1.	శ్రీకాకుళం	4,300	3,830	6,312
2.	విజయనగరం	4,580	5,202	6,469
3.	విశాఖపట్నం	2,810	3,603	7,336
4.	తూర్పు గోదావరి	15,252	18,403	29,522
5.	పశ్చిమ గోదావరి	2,22,155	2,70,726	3,20,182
6.	కృష్ణా	2,39,273	2,55,200	3,11,668
7.	గుంటూరు	8,913	9,621	14,527
8.	ప్రకాశం	4,948	3,626	6,967
9.	నెల్లూరు	43,317	45,805	54,486
10.	చిత్తూరు	2,321	1,274	1,329
11.	కడప	2,075	2,833	3,929
12.	అనంతపురం	2,078	2,739	3,630
13.	కర్నూలు	17,534	13,030	17,629
14.	మహబూబ్‌నగర్	15,287	15,478	20,453
15.	రంగారెడ్డి	2,400	3,780	6,200
16.	హైదరాబాద్	8	6	6
17.	మెదక్	6,300	4,111	8,320
18.	నిజామాబాద్	6,450	9,974	11,417
19.	ఆదిలాబాద్	9,682	11,311	16,904
20.	కరీంనగర్	7,894	11,157	19,009
21.	వరంగల్	8,007	9,894	16,872
22.	ఖమ్మం	18,716	24,680	24,640
23.	నల్గొండ	18,084	28,911	27,470
	ఆంధ్రప్రదేశ్	6,62,384	7,55,194	9,35,276

ఆధారం: ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ, కమిషనర్.

శాంతిశ్రీ

వసివాడుతున్న 'బాల భారతం'

'నేటి బాలలే రేపటి పౌరులు', 'బాలలు మన జాతీయ సంపద'.. అన్న నినాదాలు లక్ష్యం తప్పుతున్నాయి. 62 ఏళ్ల దేశ స్వాతంత్ర్యంలో 'నేటి బాలలే రేపటి సంక్షోభాల బాధితులు' అయ్యే దుస్థితి దాపురించింది. ఆర్థిక పరిస్థితులు, పౌష్టికాహారం లోపం, అవిద్య, వైద్య సౌకర్యాల లేమి, లింగ వివక్ష, అనారోగ్యకర పోటీలు, ఒత్తిడితో కూడిన చదువులు, పర్యావరణ సంక్షోభం వెరసి బాల్యం పువ్వుగా వికసించకుండానే మొగ్గలోనే వసివాడిపోతోంది. భావితరాన్ని కంటికి రెప్పలా కాపాడి, అభివృద్ధి చెందిన బాల్యాన్ని దేశానికి అందించాల్సిన బాధ్యత నుండి సమాజం, ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి. దీని ప్రభావం వల్ల వీధిబాలలు, బాలకార్మికులు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ప్రత్యేకంగా బాలికలపై జరిగే అత్యాచారాలకు అంతులేకుండా పోతోంది. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ప్రజలందరికీ ఉపాధి కల్పించాలి. పిల్లలకు నిర్బంధ ఉచిత విద్యనందించాలి. అంగన్‌వాడీలను పటిష్టపరిచి, పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలి.



స్వాతంత్ర్యం ఒక మేడిపండు, దారిద్ర్యం ఒక రాచపుండు

అమ్మా నాన్నా.. కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడపాల్సిన 'బాల భారతం' వసివాడిపోతోంది. అనాథ బాలల్లో అత్యధికులు పేద కుటుంబాలకు చెందినవారే. కారణాలు ఏమైనప్పటికీ హాయిగా గడపాల్సిన బాల్యం నేడు అనేక సంక్షోభాలతో, దుష్ప్రభావాలతో మొగ్గలోనే రాలిపోతోంది. పౌష్టికాహార లోపం, రక్తహీనత, హెచ్‌ఐవి తదితర కారణాలతో శిశుమరణాల రేటు రోజురోజుకూ పెరుగుతోంది. నేటి సమాజంలో వీధిబాలల, బాలకార్మికుల, మానసిక రోగుల, హెచ్‌ఐవి బాధితుల సంఖ్య కూడా పెరుగుతోంది. మన పూర్వీకులు మనకందించిన సమాజం కొంతలో కొంత మెరుగు. మరి మనం భావితరాలకు ఏమందిస్తున్నాం? అంటే సంక్షోభాలను, వ్యాధుల్ని, చాలీచాలని ఆహారాన్ని, ఖరీదైన విద్యా, వైద్యాన్ని, వాతావరణ కాలుష్యాన్ని. బాలల ప్రస్తుత స్థితిగతులు ఎందుకిలా ఉన్నాయి? కారణాలేమిటి? పరిష్కారం ఏమిటో తెలుసుకుందాం..

వీధి బాలలు రైల్వే ఫ్లాట్‌ఫామ్‌లపై, రోడ్డు మీద ఫుట్‌పాత్‌లపై ఒకరిద్దరుగా కాకుండా, గుంపులు గుంపులుగా దయనీయస్థితిలో జీవిస్తున్నారు. వీరిలో తల్లిదండ్రులు లేక అనాథలైన వారు కొందరైతే, తల్లిదండ్రుల వల్ల హెచ్‌ఐవి బాధితులైన చిన్నారులు మరికొందరు. అంతేగాకుండా వీరిలో ఇంటి నుండి పారిపోయి వచ్చినవారూ ఉన్నారు. వీరు సంచారజీవులు. రకరకాల చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. సిగరెట్, గంజాయి, మద్యం, గుట్కాలు, తంబాకు, వైట్‌నర్ (ఎరాజెక్స్)కు బానిసలవుతున్నారు. చిన్న వయస్సులోనే వేశ్యాలోలురవుతున్నారు. హోమోసెక్స్ వంటి అవలక్షణాలకు బలవుతున్నారు. మరికొందరు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. వీధిబాలలు పౌష్టికాహారం లోపం వల్ల టి.బి., ఛాతీ సంబంధ వ్యాధులకు గురవుతున్నారు. ఇటీవల కొంత మంది క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారు. వీరు దొంగలుగా, సంఘ విద్రోహ శక్తులుగా మారే ప్రమాదం ఉంది. యునిసెఫ్ లెక్కల ప్రకారం కోటీ 80 లక్షల మంది వీధిబాలలు ఉన్నారు. వీరిలో 50 శాతం వరకూ బాలురే ఉన్నారు.

బాణసంచా, బీడీ, తోళ్ల, గాజు, గనులు, అగ్గిపెట్టెల తయారీ వంటి ప్రమాదకర పరిశ్రమల్లో బాలలు ఎక్కువమంది పనిచేస్తున్నారు. వ్యవసాయం, పశువులు, మేకలు, గొర్రెలు కాయడం, ఇంటిపనులు చేయడం, పాలేర్లుగా, వాహనాలపై క్లీనర్లుగా పనిచేస్తున్నారు. హోటళ్లలో, రెస్టారెంట్లలో, దాబాల్లో పనివారుగా ఉన్నారు. కిరాణా రిటైల్, హోల్‌సేల్ వ్యాపారాల్లో, మోటారు మెకానిజం, పత్తి మిల్లుల్లో, పొగాకు బేరన్లలో, మత్స్య కార్మికులుగా పనిచేస్తున్నారు. తమ చిట్టి చిట్టి చేతులతో రాళ్లు కొట్టి, రత్నాలకు పాలిష్ పెట్టే పనులు చేస్తున్నారు. సిమెంట్, నిర్మాణ, అద్దాల తయారీ, రైల్వే, ఓడరేవుల్లో,

అన్నార్తుల భారతం

తివాచీల, నేత, సబ్బుల తయారీ వంటి అనేక అసంఘటిత రంగాల్లో బాలలు పనిచేస్తున్నారు. వీటన్నింటిలో పనిచేయడం వల్ల బాలలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రత్యేకంగా బాలికలు అత్యాచారాలకు గురవుతున్నారు. బాలలు అధికశ్రమకు, ఆహారలేమి తదితర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దేశంలో కోటి 26 లక్షల మంది బాల కార్మికులు ఉన్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లోనే 4.23 లక్షల మంది బాలకార్మికులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రతి ఏటా పని ప్రదేశాల్లో జరిగే ప్రమాదాల వల్ల 22 వేల మంది బాల కార్మికులు దుర్మరణం పాలవుతున్నారు.

హెచ్ఐవి సోకి ఎవరి ఆదరణా నోచుకోని అనాథలు మనదేశంలో రెండులక్షల పైనే ఉన్నారు. వీరిలో 55-66 వేల మంది చిన్నారులు పుట్టుకతోనే హెచ్ఐవి బాధితులు. బాలికల విషయానికొస్తే వీరి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వివక్షకు తోడు లైంగిక వేధింపులకు, నిరాదరణకు గురవుతున్నారు.

నేటికీ దేశంలో సుమారు ఎనిమిది కోట్ల మంది బాలలు బడికి వెళ్లడం లేదని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. వీరిలో బాలుర కన్నా బాలికలు ఎక్కువమంది ఉన్నారు. 12 ఏళ్ల తర్వాత బాలికలు బడి మానేస్తున్నారు. కూలి పనులు చేసుకొనేవారు తమ పిల్లల బతుకులు బాగుచేద్దామని చదివిద్దామనుకుంటే.. వారికి సరైన పాఠశాలలు లేని పరిస్థితి. ఆర్థిక పరిస్థితుల వల్ల వారితో కూడా పనిచేయించుకోవాల్సి వస్తోంది. పాఠశాలల్లో కనీస వసతుల లేకపోవడమూ ఒక కారణం. చదువుల ఒత్తిడితో పిల్లలు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. నేటి వేగవంతమైన సమాజం, ఆర్థిక పరిస్థితుల ప్రభావం వల్ల ఉన్నత, మధ్యతరగతి కుటుంబాల్లోని తల్లిదండ్రులు పిల్లలతో గడపడానికి కుదరడం లేదు. పిల్లల బాధలను వినే తీరిక తల్లిదండ్రులకు ఉండటం లేదు. దీనివల్ల పిల్లలు అధిక ఒత్తిడితో పిన్నవయస్సులోనే మానసిక రోగులుగా మారుతున్నారు. అంతేగాకుండా ఆధునిక యుగంలో టీవీ, సినిమా, అంతర్జాలం ప్రభావం వల్ల కూడా బాలలు దుష్ప్రభావాలకు లోనవుతున్నారు. 'రియాల్టీ షోల' పేర అటు కార్పొరేట్ మీడియా ఛానళ్ళూ, ఇటు తల్లిదండ్రులు బాలల సృజనాత్మకతను చిదిమేస్తున్నారు. నేటి విద్యావిధానంలో ర్యాంకుల పేరిట కార్పొరేట్ విద్యాసంస్థలు, తల్లిదండ్రులు అనారోగ్యకర పోటీని ప్రోత్సహిస్తున్నారు. వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు.

పేదరికమే వారి పాలిట శాపం..

ప్రధానంగా మన దేశంలో ప్రపంచీకరణ, ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న పేదరికం, పాలకుల నిర్లక్ష్యం, అమలుకాని చట్టాలు, దిగజారుతున్న ప్రమాణాలు, వేడెక్కుతున్న భూగోళం రేపటి బాల్యాన్ని సంక్షోభాల బాధితుల్ని చేస్తున్నాయి. నేటికీ మన దేశ జనాభాలో సగానికిపైనే దారిద్ర్యంలో మగ్గుతున్నారని యుఎన్‌డిపి ఇటీవల విడుదల చేసిన మానవాభివృద్ధి నివేదికకు ఉపయోగించే అత్యున్నత సూచీ తెలియజేస్తోంది. మన దేశంలో నిరుపేదలు 51 శాతంగా ఉన్నారని ఆ సూచీ పేర్కొంది. 104 దేశాల్లో మన దేశం 63వ స్థానంలో ఉండగా, చైనా, వియత్నాం చాలా మెరుగైన స్థానాల్లో ఉన్నాయని ఆ సూచీ తెలిపింది. ఈ కాలంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఉన్నాయన్న విమర్శలను ఈ సూచీ నిర్ధారిస్తోంది. వీధి బాలల్లో 22 శాతం మంది అత్యంత పేద కుటుంబాల నుండి వచ్చినవారే ఉన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే బియ్యం కోటాను తగ్గించకపోతే సబ్సిడీ భారం పెరుగుతుందన్న ప్రభుత్వ లెక్కలను ప్రొఫెసర్ జయతీఘోష్ విమర్శించారు. కార్పొరేట్ రంగానికి ఇచ్చే 3 లక్షల కోట్ల పన్ను రాయితీ కన్నా బియ్యం సబ్సిడీకి ఇచ్చే 70 వేల కోట్లు ఎక్కువేమీ కాదని ఆమె వివరించారు. దీన్నిబట్టి ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రభుత్వం ఎలా నిర్వీర్యం చేస్తుందో అర్థమవుతోంది. ఆర్థిక అసమానతలు పౌష్టికాహార లోపం, తల్లిదండ్రుల మధ్య కొరవడిన సమన్వయం, ఉన్నత కుటుంబాల్లో పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యతా రాహిత్యం, అతి క్రమశిక్షణా బాలలపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. తల్లిదండ్రుల ఉపాధిలేమి, నిరక్షరాస్యత ఒకవైపు. రెక్కాడితే డొక్కాడని కుటుంబాల నుంచే ఎక్కువమంది వీధిబాలలుగానూ, బాల కార్మికులుగానూ మారుతున్నారు. తక్కువ వేతనాలతో ఎక్కువ శ్రమ చేయించుకునే యాజమాన్య దోపిడీ మరోవైపు. వెరసి ఎంతోమంది చిన్నారులు బాల కార్మికులుగా మారుతున్నారు. ప్రత్యేకంగా బాలికలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల లైంగిక వేధింపులకు గురవుతూ ఆత్మన్యూనతతో బాధపడుతున్నారు. కొన్ని కుటుంబాల్లో తండ్రి లేదా వరసైన సభ్యులవల్లా వేధింపుల పాలవుతున్నారు. ఆధునిక సమాజంలో ఉన్న టీవీ, సినిమా, అంతర్జాలం వంటి వాటి ప్రభావం నేటి బాల్యంపై తీవ్ర దుష్ప్రభావాలను కలిగిస్తోంది. కార్పొరేట్ సంస్థల విషకౌగిలిలో ఉన్న మీడియా ఛానళ్ళ వ్యాపారధోరణి తల్లిదండ్రుల లక్ష్యాన్ని పక్కదారి పట్టిస్తోంది. పర్యవసానంగా 'రియాల్టీ షో'ల పేరిట పిల్లల మధ్య అనారోగ్య పోటీని పెంచి పోషిస్తున్నారు. ఎందుకూ కొరగాని విద్యా విధానం, చదువులో అనారోగ్యకర పోటీల వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పాలకపక్షం ప్రభుత్వ విద్య స్థానంలో ప్రయివేటు (కార్పొరేట్) విద్యను ప్రోత్సహిస్తోంది. ఉన్న కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర టీచర్లు, కనీససౌకర్యాల లేమితో పిల్లలు బడి మానేస్తున్న పరిస్థితి.

ఆర్థిక అసమానతలు తొలగించాలి..

పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడితేగానీ బాలల స్థితిగతులు మెరుగుపడవు. నాగరిక సమాజంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనుకుంటే సబ్సిడీపై ఆహారధాన్యాలను అందించాలని జయతిఘోష్ వంటి నిపుణులు చేసిన సూచనలను పాలకులు అంగీకరించి, అమలుచేయాలి. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వంపైనా ఉంది. అందరికీ విద్య సమానస్థాయిలో అందించాలి. ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించి మెరుగుపర్చాలి. పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ వ్యవస్థను విస్తృతపర్చాలి. బాలలకు నిర్బంధ ఉచిత విద్యనందించేందుకు ఉద్దేశించిన విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి. మీడియాను నియంత్రించి, దాని దుష్ప్రభావాలు బాలల మీద పడకుండా ప్రత్యేక చట్టాలు చేయాలి. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీసే ఆటలను, కళలను ప్రోత్సహించేలా ప్రభుత్వమే చొరవ చూపాలి. సందేశాత్మకంగా, స్ఫూర్తిదాయకంగా, వినోదభరితంగా ఉండే సినిమాలకే అనుమతివ్వాలి. విద్యా విధానంలో మార్పులతోపాటు చదువులో అనారోగ్యకరమైన పోటీని అరికట్టి, ఒత్తిడిని తగ్గించాలి. ప్రభుత్వాసుపత్రులకు నిధులు కేటాయించి, పటిష్టపరచాలి. వైద్య సౌకర్యాలు మెరుగుపర్చాలి. హెచ్ఐవి బాధిత చిన్నారుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వారి అభివృద్ధికి తోడ్పడాలి. బాలకార్మికుల చట్టాన్ని అమలుచేయాలి. సమాజంలో పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలి. మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా వంటి ఏ ఒక్క వ్యక్తో, ఏ ఒక్క స్వచ్ఛంద సంస్థో పూనుకున్నంత మాత్రానే భావితరం అభివృద్ధి చెందదు. ప్రభుత్వాలే తమ బాధ్యతను నెరవేర్చాలి. అందుకు బాలల సంక్షేమానికి విధానాలను, చర్యలను రూపొందించి, అమలు జరపాలి. అప్పుడే మనమందరం కోరుకునేలా 'నేటి బాలలు రేపటి సమసమాజ నిర్మాతలు' అవుతారు.

సజ్జా ప్రసాద్

తగ్గిన ఐటి ఎగుమతులు

1990వ దశకంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐటి)లో గుణాత్మక మార్పులు వచ్చాయి. దేశంలోని ఈ అవకాశాన్ని అంది పుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. ఇంజనీరింగ్ చదివిన వేలాది మంది విద్యార్థులు అటు విదేశాల్లో స్థిరపడటానికి, స్థానిక సాఫ్ట్‌వేర్ సంస్థల్లో మంచి వేతనాలతో కొలువు సంపాదించడానికిది ఉపయోగపడింది. అయితే సామాజికంగా అట్టడుగు తరగతుల నుంచి వచ్చిన వారికి దీనివల్ల ఒరిగిందేమీ లేదు. విదేశాలు వెళ్లిన వారు అక్కడ వచ్చిన వేతనాలతో ఇక్కడ స్థిరాస్తులు కొనడం ప్రారంభించారు. దాని ప్రభావంతో రాష్ట్రంలో రియల్ బూమ్ కూడా రావడానికి కొంత దోహదపడింది.



అయితే గత సంవత్సరం ప్రపంచవాప్తంగా వచ్చిన ఆర్థిక మాంద్యం పరిస్థితులను తలకిందులు చేసింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో కోత , లే ఆఫ్‌లు, వేతనాల్లో తగ్గింపు, పని గంటలు పెంపు ఇపుడు ఈ సంస్థల్లో నిత్యకృత్యమయింది. తాజాగా వచ్చిన అనేక సర్వేలు ఇదే విషయాన్ని వెల్లడిచేస్తున్నాయి. సంక్షోభం సమసిపోయిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నా వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. మాంద్యం ముగిసిందని ధనిక దేశాలు డప్పాలు కొడుతున్నా సాఫ్ట్‌వేర్ పరిశ్రమలోని కార్మికుల వెతలు అదే విధంగా కొనసాగుతున్నాయి. నిత్యం అభద్రతా భావంతో వారు బతుకులీడుస్తున్నారు.

రాష్ట్రం నుంచి గణనీయంగా తగ్గిన ఎగుమతులు

మన రాష్ట్ర పరిస్థితులు గమనిస్తే, ఇక్కడ నుంచి సాఫ్ట్‌వేర్ ఎగుమతులు గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది గణనీయంగా తగ్గాయి. సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 2008-09 సంవత్సరంతో పోల్చుకుంటే 2009-10 సంవత్సరంలో దాదాపు 40 శాతం తగ్గాయి. గత సంవత్సరంలో కొత్త ఉద్యోగాలు 25000 పెరిగితే, ఈ సంవత్సరం కేవలం 12000 మాత్రమే కొత్త కొలువులు దొరికాయి. సత్యం కుంభకోణం, ప్రపంచవ్యాప్త ఆర్థికమాంద్యం, రాష్ట్రంలోని రాజకీయ వాతావరణం దీనికి కారణాలుగా కనిపిస్తాయి.

రాష్ట్ర ఎగుమతులపై సత్యం కుంభకోణం ప్రభావం తక్కువగా అంచనా వేయలేము. మన కంపెనీల విశ్వసనీయత ఈ కుంభకోణం వల్ల విదేశాల్లో బాగా దెబ్బతింది. దేశంలోనే అతి పెద్ద కంపెనీగా చలామణీ అయి, ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఒకటిగా గత పది సంవత్సరాల కాలంలో సత్యం కంప్యూటర్స్ స్థానం సంపాదించుకుంది. ఆ తరువాత అది యజమాన్య కుంభకోణాలతో ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. వాటాదారులను నిలువునా ముంచింది. ఇది కంపెనీల నైతికతకు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ఎగుమతుల మీదే కాకుండా, మొత్తం దేశీయ ఎగుమతులపై కూడా దాని ప్రభావం గణనీయంగా పడింది. మేము అటువంటి పనులకు పాల్పడటం లేదని దేశంలోని పెద్ద పెద్ద కంపెనీలు బహిరంగంగా ప్రకటించుకోవాల్సి వచ్చింది.

అమెరికా మాంద్యం ప్రభావం

మన రాష్ట్రం నుంచి అయ్యే ఎగుమతుల్లో 60శాతం అమెరికాకే వెళ్తున్నాయి. ఆర్థికమాంద్యం కోరల్లో ఇరుక్కుపోయిన ఆ దేశ కంపెనీలు తమ ఖర్చులను బాగా తగ్గించుకున్నాయి. ఆ ప్రభావం మన కంపెనీలపై గణనీయంగా పడింది. యూరోపియన్ మార్కెట్‌లో అవకాశాలు (అక్కడి మాంద్య పరిస్థితుల రీత్యా) కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఐటి రంగం మరలా ఇదివరికటి పరిస్థితికి

ప్రజాశక్తి 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా
పాఠకులకు, ప్రజలకు, హౌసింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు

హౌసింగ్ ఎ.ఇ. & సిబ్బంది

వినుకొండ అర్బన్

ప్రజాశక్తి 30 వసంతాల శుభాకాంక్షలతో...

మక్కపాటి వెంకట్రావు

10వ వార్డు సిపిఎం కౌన్సిలర్, సత్తెనపల్లి

ప్రజాశక్తి 30 వసంతాల శుభాకాంక్షలతో...

చౌటూరి అప్పారావు

టెలిఫోన్ మెకానిక్, బిఎస్ఎన్ఎల్, సత్తెనపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గ్రంధాలయ పాఠకులకు, స్నేహితులకు శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజలపక్షం అంటూ ముందుకు సాగుతున్న ప్రజాశక్తి దినపత్రిక
దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ...

పరిశా వెంకట కోటేశ్వరరావు

గ్రంధాలయాధికారి, మంతెనవారిపాలెం

మోర్ల శ్రీనివాసరావు,
గ్రంధాలయాధికారి, పెట్లలవానిపాలెం.

ప్రజాశక్తి 30 వసంతాల శుభాకాంక్షలతో...

ఎద్దులదొడ్డి వెంకటేశ్వర్లు

11వ వార్డు కౌన్సిలర్, సత్తెనపల్లి (కాంగ్రెస్)

ప్రజాశక్తి
30 వసంతాల
శుభాకాంక్షలతో...

నరిశెట్టి గురవయ్య

2వ వార్డు సిపిఐ కౌన్సిలర్, సత్తెనపల్లి

---

30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...

ఐ.వీరయ్య, డి.టి.

సివిల్ సప్లయ్, తాడికొండ

ప్రజాశక్తి 30 వసంతాల శుభాకాంక్షలతో...

పెద్దింటి దానియేలు

సీనియర్ టెలిఫోన్ సూపర్‌వైజర్
బిఎస్ఎన్ఎల్, సత్తెనపల్లి

శుభాకాంక్షలతో...

కె.తిరుపతయ్య

ఎస్‌సి. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్
అచ్చంపేట

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...

డా॥ ఓ. జక్కంపూడి శ్రీమన్నారయణ

రేఖా నర్సింగ్‌హోం

ఎన్.టి.ఆర్. రోడ్ చిలకలూరిపేట

శుభాకాంక్షలతో...

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం

డి.పి.వి.ఆర్.ఎస్.లక్ష్మి

స్పెషల్ ఆఫీసర్
గంగిరెడ్డిపాలెం, బెల్లంకొండ అడ్డరోడ్డు, బెల్లంకొండ మండలం

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో...

యు.వి.ఎన్.వరప్రసాద్

అసిస్టెంట్ ఇంజనీర్, గృహ నిర్మాణ సంస్థ,
పెట్లలవానిపాలెం

చేరుకోవాలంటే అక్కడ సంక్షోభాలు సమసిపోవడమే మార్గం.

రాష్ట్ర రాజకీయాల ప్రభావం

తెలంగాణా, సమైక్యాంధ్ర ఆందోళనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీశాయి. అనేక కంపెనీలు తమ అభివృద్ధి ప్రణాళికలను ఇతర ప్రాంతాలకు తరలించారు. ఉదాహరణకు హెచ్ఎస్‌బిసి కంపెనీ విశాఖపట్టణంలో కార్యకలాపాలను విస్తరిద్దామనుకున్న ప్రణాళికలు వాయిదా వేసుకుంది. అదే విధంగా హనీవెల్ అనే అమెరికన్ బహుళజాతి కంపెనీ తన ప్రణాళికను పక్కన పెట్టింది.

ముందుచూపు కొరవడిన సర్కార్

మన రాష్ట్రం నుంచి అయ్యే ఎగుమతుల్లో ఐటి రంగానిది 49 శాతంగా ఉంది. దేశ వ్యాప్తంగా మనం నాల్గవ స్థానంలో ఉన్నాం. రానున్న ఐదేళ్ల కాలంలో ఏటా 17శాతం వృద్ధి రేటుతో 2015 నాటికి 70వేల కోట్లరూపాయల ఎగుమతులకు చేరుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ అంచనాగా ఈ మధ్యనే విడుదల చేసిన మొట్టమొదటి ఐటి పాలసీలో పేర్కొంది. నూతనంగా ఒక లక్షా 25వేలమందికి ప్రత్యక్షంగా, ఐదు లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించబడుతుందని దాంట్లో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన విధంగా వృద్ధి అసాధ్యమని ఈ సంవత్సరం జరిగిన ఎగుమతుల లెక్కలు మనకు తెలియజేస్తున్నాయి. పరిశ్రమలకు అవసరమైన విధంగా మన విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచడమే కీలకమైన అంశం. దానిలో మనం చాలా వెనుకబడి ఉన్నాం. రాష్ట్రం నుంచి ప్రతి ఏటా 2.85 లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి బయటకు వస్తుంటే వారిని కంపెనీ అవసరాలకు అనుగుణంగా తయారుచేయడం నామమాత్రంగానే ఉంది. ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న ఈ కాలేజీల్లో కనీస మౌలికవసతులు లేని దుస్థితి నెలకొని ఉంది. అటువంటి అరకొర సదుపాయాలతో మన విద్యార్థుల ప్రమాణాలు ఏ విధంగా పెరుగుతాయి? కాలేజీల మౌలిక సదుపాయాలను పెంచేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలను చేపట్టకపోతే అది విద్యార్థుల పాలిట పెనుశాపంగానే మారుతుంది. కక్కుర్తి కమీషన్లకు ఆశపడి వసతుల్లేని ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతివ్వడం ఆపాలి. పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడేవిధంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహమివ్వాలి. అదే విధంగా టైర్ 2 టైర్ 3 నగరాల్లో కూడా ఐటి పరిశ్రమ అబివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహమివ్వాలి.

ఉపాధి ఇవ్వని ఐటి సెజ్‌లు

రాష్ట్రంలో 51 ఐటి, ఐటి ఆధారిత సెజ్‌లకు ప్రభుత్వం అనుమతిస్తే 43 నోటిఫై అయ్యాయి. కేవలం 15 మాత్రమే ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా కలిగిన ఉపాధి కేవలం 24030 మందికి మాత్రమే. లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని కోట్లాది రూపాయల విలువైన భూమిని కారు చౌకగా ఐటి కంపెనీలు కొట్టేశాయి. అవి కల్పించిన ఉపాధి నామమాత్రమే. మన ప్రభుత్వం ఈ కంపెనీలు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. లేని యెడల ఇచ్చిన భూములైనా వెనక్కు తీసుకోవాలి.

సంవత్సరం	రాష్ట్ర ఎగుమతులు
1997 98	284కోట్లు
2002 03	3668
2003 04	5025
2004 05	8270
2005 06	12521
2006 07	18582
2007 08	26122
2008 09	32509
2009 10	22000

2004-05, 2005-06 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల చట్టం 2ఎం(1), 2ఎం(2) మరియు 85(2) క్రింద పనిచేస్తున్న పరిశ్రమల వివరాలు

ఎన్.ఐ.సి. కోడ్	పరిశ్రమ	పరిశ్రమల సంఖ్య 2004-05	పరిశ్రమల సంఖ్య 2005-06
(1)	(2)	(3)	(4)
01	వ్యవసాయ, వ్యవసాయేతర ఆధారత పరిశ్రమలు	815	814
02	భూగర్భ వనరుల ద్వారా నడిచే పరిశ్రమలు	46	47
03	ఆహార మరియు ఆహారేతర ఆధారిత పరిశ్రమలు	6,400	6344
04	పొగాకు సంబంధిత ఆధారిత పరిశ్రమలు	397	414
05	వస్త్ర ఆధారిత పరిశ్రమలు	383	421
06	రెడీమేడ్ దుస్తులు, సంబంధిత తయారీ పరిశ్రమలు	35	44
07	చర్మ ఉత్పత్తి సంబంధిత తయారీ పరిశ్రమలు, బ్యాగులు, ఇతర వస్త్రాల తయారీ పరిశ్రమలు	75	57
08	కలప ఆధారిత తయారీ పరిశ్రమలు (ఇంటి అవసరాలకు వాడే ఫర్నీచర్ కాకుండా)	166	123
09	కాగితం మరియు కాగిత ఆధారిత తయారీ పరిశ్రమలు	337	410
10	కాగితం ముద్రణ, పుస్తకాల ముద్రణ ఆధారిత పరిశ్రమలు	256	319
11	కోక్, రిఫైండ్ పెట్రోలియం మరియు న్యూక్లియర్ ఆయిల్ ఆధారిత పరిశ్రమలు	51	72
12	రసాయన ద్రవాలు మరియు రసాయన ఆధారిత పరిశ్రమలు	859	817

పెండ్యాల మురళి

గుత్తాధిపతుల గుప్పిట్లో సినీ థియేటర్లు

తెలుగు సినీ రంగంలో వారానికి నాలుగైదు సినిమాలు విడుదలవుతున్నాయి. అయితే వాటికి పెద్ద థియేటర్ల కొరత ఉంటోంది. దాంతో వాటిని ఊరు చివర ప్రదర్శించడంతో ప్రేక్షకులు లేక థియేటర్లు బోసిపోవడంతో నిర్మాతలు బెంబేలెత్తుతున్నారు. తెలుగు సినిమాలో పలుకు ప్రారంభమై ఈ ఏడాదికి 80 ఏళ్ళయింది. ఈ క్రమంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి.

ఆరంభంలో సినిమాలు తీసి దాన్ని ప్రదర్శించేందుకు నిర్మాతే ప్రజల ముందుకు వచ్చి డేరాలు వేసి చూపించేవారట. మూకీ, టాకీ, స్కోప్, 3డి స్థాయికి ఎదిగినట్లే ఆ గుడారాలు థియేటర్లయి ఒక్కో మెట్టు ఎదిగాయి. గుడారాల్లో ప్రదర్శించే స్థాయి నుంచి 3డి స్క్రీన్‌పై ప్రదర్శించే థియేటర్లు వచ్చాయి. చాలా థియేటర్లను పెద్ద కంపెనీలు గ్రూపుగా ఏర్పడి లీజుకు తీసుకున్నాయి. దాంతో టిక్కెట్ రేటు విపరీతంగా పెరిగింది. పెద్ద సినిమాకు, చిన్న సినిమాకు ఒకే రేటు ఏర్పడింది. దీనివల్ల చిన్న సినిమాను కూడా అంత డబ్బుపెట్టి చూడడం ప్రేక్షకులకు భారంగా పరిణమించింది. సినిమా వీడియో క్యాసెట్ల పైరసీకి ఇది కూడా ఒక ముఖ్య కారణం. పైరసీ పెరగడంతో థియేటర్లో సినిమా చూసేవారు తగ్గిపోయారు.

వెనక్కి వెళ్తే...

ఆంధ్రప్రదేశ్‌లో నైజాం, సీడెడ్, ఆంధ్రా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వ్యవస్థ వున్నప్పుడు డిస్ట్రిబ్యూటర్‌కి థియేటర్ యజమానులకు. అలాగే నిర్మాతకు డిస్ట్రిబ్యూటర్‌కు సత్సంబంధాలుండేవి. నిర్మాత డిస్ట్రిబ్యూటర్‌కి కథ చెప్పేవాడు. ఎందుకంటే అతనే ఫైనాన్సియర్. కథ ఏ మాత్రం నచ్చకపోయినా వద్దనేవారు. ఒకవేళ బాగుంటే.. నటీనటులు, సహాయనటులను కూడా డిస్ట్రిబ్యూటర్ సూచనల మేరకు తీసుకునేవారు. ఎవరు ఏ సినిమాకు సూటవుతారో, ఎవరిని ఎటువంటి పాత్రలో ప్రేక్షకులు చూడగలరో తమకు తెలుసని డిస్ట్రిబ్యూటర్లు వాదించేవారు. కొబ్బరికాయ కొట్టేవరకు డిస్ట్రిబ్యూటర్ నిర్మాత దగ్గరే ఉండేవాడు. రానురానూ పరిస్థితులు మారాయి. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి.

సినిమాను చూపించి, అమ్మే విధానం కొంతకాలం వరకు ఉండేది. 'శంకరాభరణం' సినిమా బయటకు రావడానికి ఎన్నో ప్రూఫ్ ప్రదర్శనలు వేశారు. ప్రింట్ వేసివేసి ఓ దశలో అరిగిపోయింది. చివరిదశలో లక్ష్మీ ఫిలింస్ కొని, దాన్ని విడుదల చేసింది. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే.

గతంలో నూన్ షోలు ప్రత్యేకంగా ఉండేవి. కొంతమంది ప్రత్యేక కారణాలమీద నూన్ షోలు ప్రదర్శించేవారు. ఇప్పుడు వాటిని మర్చిపోయే స్థితి వచ్చింది. టీవీల్లో అటువంటి సినిమాలు వచ్చేస్తుంటే థియేటర్‌కు వచ్చి చూడాలని ఎవరు మాత్రం కోరుకుంటారు. మాయాబజార్ సినిమానే ఇందుకు ఉదాహరణ. టీవీల్లో ఎన్నో ప్రదర్శనలకు నోచుకుంది. ఆ సినిమాను కలర్‌లోకి మార్చాక ప్రేక్షకులు ఆసక్తిగా చూశారు. అప్పటి తరం కలర్‌లో ఎలా ఉంటారో అన్న ఆసక్తే ప్రేక్షకులను థియేటవర్ వరకూ లాక్కొచ్చింది. అటువంటి కొత్తదనం

ఉంటేనే సినిమాలు ఆడతాయి. సినిమాలు సరిగా ఆడక 3000 థియేటర్లు కాస్త 2,160 థియేటర్లకు పడిపోయాయి. కొన్ని ఫంక్షన్ హాళ్లగానూ, మరికొన్ని వ్యాపార కేంద్రాలుగానూ మారడానికి మూలకారణం ఇదే.

ఇక థియేటర్‌లో టిక్కెట్ అమ్మకాలను బట్టి టాక్స్ కట్టే శ్లాబ్‌సిస్టమ్ అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత పర్సెంటేజీ విధానం ఉండేది. ప్రస్తుతం అదీపోయి జిల్లాలవారీగా అమ్మకాల స్థాయికి చేరింది. దాంతో ఎగ్జిబిటర్లు తమ థియేటర్లను నడుపుకునేందుకు అవసరమైన వనరులు లేక విలవిల్లాడుతున్నారు. సహజంగా పెద్ద హీరోలకే మార్కెట్ ఉంటుంది. పెద్ద హీరో చిత్రాన్ని తమ థియేటర్‌లో వేయాలని చిన్నపాటి ఎగ్జిబిటర్లు అడిగితే సినిమాను కొన్న డిస్ట్రిబ్యూటర్ ఇవ్వనంటాడు. ఇచ్చినా మరేదో పేచీ పెడతాడు. వేరే సినిమాలు ప్రదర్శిస్తే కనీసం థియేటర్ కరెంట్ ఛార్జీలు, ఉద్యోగుల జీతభత్యాలైనా రావు. దాంతో వారు విసుగెత్తి థియేటర్‌ను లీజుకిచ్చే స్థితికి చేరారు. ఓ ఇంటిని కట్టిన వ్యక్తి అద్దెకిచ్చినట్లుగానే థియేటర్ కొన్న వ్యక్తి వారానికి లక్షరూపాయలు యజమానికి ఇస్తాడు. దాంతో లీజుదారు తన లాభాలకు అనుగుణంగా థియేటర్లలో టిక్కెట్‌రేట్లు, సినిమా ప్రదర్శించేందుకు బాక్స్‌కు రేటును పెంచేస్తుంటారు. ఈ థియేటర్లన్నీ బడా పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నాయి. వారే నిర్మాతలు కనుక వారి చిత్రాలు ప్రదర్శించేందుకు వీలుకలుగుతుంది. ఇలా ఇండస్ట్రీ నలుగురైదుగురు చేతుల్లో ఉందని తమ చిత్రం విడుదలకు ముందు డా॥ దాసరి నారాయణరావు ధ్వజమెత్తారు.


బహుళ థియేటర్ల సమూహం 'ఐమాక్స్'

క్లారిటీ తక్కువ: సాగర్

పూర్వపు రోజుల్లో ఒక దర్శకుడికి అవకాశం ఇవ్వాలంటే సదరు నిర్మాత అతని గురువును అడిగి ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఏ అనుభవం లేకపోయినా దర్శకుడు అయిపోతున్నారు. అది నిర్మాత తప్పిదమే. కొత్త నిర్మాత సభ్యుడుగా వస్తే ఫిలిం ఛాంబర్‌లో నమోదుచేసుకోవాలి. అతన్ని వివరాలడిగితే.. మాకన్నీ తెలుసండీ అని సమాధానం వస్తుంది. సినిమా పూర్తయ్యాక బాధపడుతూవచ్చి.. వాడు (దర్శకుడు) కథ చెప్పినప్పుడు బ్రహ్మాండంగా చెప్పాడు. తీసేటప్పుడు వేరేలా తీస్తున్నాడంటూ యూనియన్‌కు ఫిర్యాదుచేస్తాడు. ఇలాంటి కేసులు చాలా ఉన్నాయి. అటువంటి టైమ్‌లో ఏమీ చేయలేం. తన సినిమా ఎలాగో బైటపడాలనే క్రమంలో ఫైనాన్సర్‌ను ఆశ్రయిస్తాడు. దాంతో నిర్మాత అన్ని హక్కులూ అతనికే ఇవ్వాల్సొస్తుంది.

ఐదేళ్ళపాటు పన్ను రాయితీ: కె.రామసుబ్బారెడ్డి

వివిధ కారణాల రీత్యా రాష్ట్రంలో వెయ్యి థియేటర్లు మూత పడ్డాయని ఎ.పి. ఫిలింఛాంబర్ అధ్యక్షుడు కె. రామసుబ్బారెడ్డి తెలియజేశారు. ఎగ్జిబిటర్ సెక్టార్‌నుంచి ఎన్నికైన ఈయన ఎగ్జిబిటర్లు బాధలను వెల్లడిస్తూ.. నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. రాబడి పడిపోయిందన్నారు. టీవీలు, పైరసీల కారణంగా ప్రేక్షకులు థియేటర్లు రాలేకపోతున్నారని అన్నారు. ప్రేక్షకాదరణ ఉన్న హీరోలు ఎక్కువ సినిమాలు చేయాలని సూచించారు. ఎగ్జిబిటర్లు వీలును బట్టి ధర పెంచుకునే 538 జీవో గతంలో ఉండేదనీ, దానిని పునరుద్ధరించాలనీ, సాధారణ హాళ్ళ యజమానులకు కూడా ఇచ్చి రోజుకు ఐదు ఆటలు ప్రదర్శించుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తెచ్చామన్నారు. అలాగే కొత్తగా థియేటర్లు నిర్మించేవారికి ఐదేళ్ళపాటు వినోదపు పన్ను రాయితీ ఇవ్వాలని కోరారు. వీటిలో కొన్నింటినైనా ప్రభుత్వం ద్వారా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఆందోళనా పథంలో చిన్న నిర్మాతలు

థియేటర్ల గుత్తాధిపత్యంపై గతంలో నట్టికుమార్ చిన్న నిర్మాతల మండలి పేరుతో ధర్నాను నిర్వహించారు. తమ చిత్రాలు విడుదలైన చోట పర్సెంటేజీ సిస్టమ్‌ను ఏర్పాటుచేయాలని ఫిలింఛాంబర్‌కు విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర ప్రభుత్వానికీ తెలియజేశారు. దాంతో ఛాంబర్ దిగొచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. అయితే హామీని నెరవేర్చడానికి సరైన విధి విధానాలు లేకపోవడంతో మళ్లీ అది పునరావృతమయింది. ఇటీవలే విడుదలైన 'వీరతెలంగాణ'కు ఖమ్మం, మెదక్ ప్రాంతాల్లో థియేటర్లే దొరకలేదని ఆర్.నారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బింగ్ సినిమాలకు మంచి థియేటర్లు లభ్యమవుతున్నాయి. ఆంగ్ల చిత్రాలు తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదలవుతున్నాయి. అయినా నేడు తెలుగుచిత్రాలకు థియేటర్ దొరకడం లేదు. దీంతో మమ్మల్నీ బతకనీయండంటూ.. చిన్న నిర్మాతలు వేడుకోవాల్సి వచ్చింది.

ఒకప్పుడు గ్రామాల్లో రైతు పనిముట్లు నాగలి, తదితర చేతివృత్తులు చేసుకునేవారు. క్రమేణా 10నిముషాల్లో 20 నాగళ్ళు చేసే ఇండస్ట్రీలు వచ్చాక వారు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. ప్రస్తుతం ఎగ్జిబిటర్ల పరిస్థితీ అదే. రిలయన్స్, జీటీవీ, ఐమాక్స్ తదితర గ్రూపులు వచ్చాక వారితోపాటు స్థానికులైన కొందరు పెద్దలు అల్లు అరవింద్, డి.సురేష్‌బాబు, దిల్‌రాజు వంటివారు ఒక గ్రూప్‌గా ఏర్పడి మిగిలిన థియేటర్లను తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. 'ఏదైనా సినిమా విడుదలైతే ఒకటి, రెండు థియేటర్లున్న యజమానుల దగ్గరకు ఏ డిస్ట్రిబ్యూటరూ రావడంలేదు. అందుకే తాము దిల్‌రాజువంటి వారితో కలిసిపోయాం' అని చిన్న యజమానులు అంటున్నారు. రిలయన్స్‌కు విదేశాల్లో 200 థియేటర్లుండగా మన దేశంలో 300 థియేటర్లు ఉన్నాయి. వీరు నిర్మాణరంగంలోనూ, ప్రొడక్షన్ రంగంలోనూ ప్రవేశించారు. దీంతో చిన్న నిర్మాతలు చిత్రాలు తీసే పరిస్థితి అసాధ్యంగా మారుతున్నది. చిన్న నిర్మాతలు తమకు థియేటర్లు లేవంటున్నారు. ఎన్ని గొడవలు చేసినా పరిస్థితి కొలిక్కిరాలేదు. మగధీరకు 50 రూపాయల టిక్కెట్‌కు పెట్టినట్టే వీరతెలంగాణకు రు. 50 పెట్టి చూడడం ప్రేక్షకుడికి కష్టమే. అందుకే నిర్మాణాన్ని బట్టి రేటు ఉంచాలని చిన్న నిర్మాతలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. మరోవైపు టీవీల్లో సినిమాలు, క్రికెట్‌మ్యాచ్‌లు ఎప్పుడూ ఏదో ఒకటి వుండడం వల్ల ఎంతో బాగుంటేగానీ థియేటర్‌కు ప్రేక్షకుడు రావడంలేదు. అందుకే ఒకప్పుడు జిల్లాకు 100 మంది ఎగ్జిబిటర్లుంటే ఇప్పుడు 8 మంది ఉన్నారు. ఏదేమైనా ప్రభుత్వం చొరవ తీసుకుని చిన్న బడ్జెట్ చిత్రాల ఎగ్జిబిటర్లకు అండగా నిలవాలి. చిన్న చిత్రాలవారికి థియేటర్లు దొరకాలంటే ప్రభుత్వమే చొరవ చూపాలి. ఇది సాధ్యం కాకపోయినట్లయితే.. ప్రతి చిన్న సినిమాను ప్రతి థియేటర్‌లోనూ విరివిగా 12 వారాలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి. 35 ప్రింట్లతో విడుదలైన సినిమాను ప్రదర్శించేలా థియేటర్‌ను ఏర్పాటుచేసేలా నిబంధన పెడితే బాగుంటుందని సినీ పరిశ్రమ ప్రముఖులు చేస్తున్న సూచనలను ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరముంది.

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055865

ఎం.డి. హసన్ షరీఫ్

క్రీడలు - వ్యాపార ధోరణులు

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా బడ్జెట్‌ను ఏడాదికేడాదికీ కుదించుకుంటూ వస్తోంది. గత రెండేళ్లుగా కేటాయిస్తున్న బడ్జెట్ తమ జీతాలకే సరిపోవడం లేదని క్రీడాధికారులు వాపోతున్నారు. ఇక స్టేడియాల నిర్వాహణ, ఆటగాళ్లకు వసతులు సమకూర్చడమెలాగ? అన్నది వారి ప్రశ్న. వీటి కోసం కార్పొరేట్ సంస్థలపై ఆధారపడాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కానీ కార్పొరేట్ సంస్థలు క్రికెట్ మినహా మరే క్రీడనూ ప్రోత్సహించేందుకు ఇష్టపడటం లేదు. మిగతా ఆటలు, ఆటగాళ్లు కునారిల్లి పోవాల్సిందేనా?


వి.వి.ఎస్.లక్ష్మణ్

గత 30 ఏళ్లలో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన రాష్ట్ర క్రీడాకారులు వేళ్లపై లెక్కపెట్టగలిగే స్థాయిలోనే ఉన్నారు. ఎక్కువ మంది అభిమానులను కలిగిన క్రికెట్‌లో మహ్మద్ అజారుద్దీన్, అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్, వెంకటపతి రాజు, వివిఎస్ లక్ష్మణ్, ప్రజ్ఞాన్ ఓజా అంతర్జాతీయ మ్యాచుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. అయితే అజర్ మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంలో దోషిగా తేలి 99 టెస్టుల కెరీర్ చివరి దశలో అవమానకర రీతిలో వైదొలగాల్సి వచ్చింది. అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్ ఏకకాలంలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. వీళ్ల ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌లు చాలా తక్కువగా ఉన్నాయి. అయినా లక్ష్మీ ప్రసన్న, బేడీ, వెంకట్రాఘవన్‌ల త్రయం తర్వాత భారత జట్టులో మణీందర్ సింగ్‌తో కలిసి స్పిన్నర్ల త్రయాన్ని ఏర్పాటు చేయడంలో సఫలమయ్యారు. తర్వాతి తరంలో వెంకటపతి రాజు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రస్తుతం టెస్టు మ్యాచ్‌ల్లో భారత జట్టు తరపున ఆడుతున్న హైదరాబాద్ ఆటగాడు వివిఎస్ లక్ష్మణ్ ఒక్కడే. అయితే ఇటీవల జరిగిన ఐపిఎల్‌లో అద్భుత ప్రతిభ కనబర్చడం ద్వారా ప్రజ్ఞాన్ ఓజా కూడా భారత జట్టులో చోటు సాధించాడు. శివలాల్ యాదవ్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) పగ్గాలు చేతబట్టిన తర్వాత గత పదేళ్లుగా భారత జట్టులో మన రాష్ట్రం ప్రాతినిధ్యం రోజురోజుకూ తగ్గుతూ వచ్చింది. అయితే ఉప్పల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియాన్ని నిర్మించడం రాష్ట్రం ఇటీవల కాలంలో క్రికెట్‌లో సాధించిన ప్రగతిగా చెప్పుకోవచ్చు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన చాముండేశ్వరినాథ్ కూడా పదవిని తన ఆర్థిక బలోపేతానికే ఉపయోగించుకున్నారు. కానీ తమ ప్రాంతం నుండి ప్రతిభగల ఆటగాళ్లను వెలికి తీయడంలో విఫలమయ్యారు.

టెన్నిస్...

క్రికెట్ తర్వాత అత్యంత జనాదరణ కలిగిన క్రీడ టెన్నిస్. ఈ క్రీడలో గత ఐదారేళ్లుగా రాష్ట్రం పేరు మార్మోగింది. సానియా మీర్జా సంచలన విజయాలు నమోదు చేసుకోవడం ద్వారా రాష్ట్రంతో పాటు దేశం ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసింది. వింబుల్డన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ తదితర గ్రాండ్‌శ్లామ్ టోర్నీల్లో సింగిల్స్‌లో మూడో రౌండ్ వరకూ దూసుకెళ్లిన తొలి భారత మహిళగా రికార్డు నెలకొల్పింది. హైదరాబాద్ ఓపెన్ వంటి ఐటిఎఫ్ టైటిళ్లు సాధించిన తొలి భారత మహిళగా కూడా నిలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మహేశ్ భూపతితో జతకట్టి వింబుల్డన్ గ్రాండ్‌శ్లామ్ టైటిల్ సాధించింది. అయితే ఈ విజయాలను కొనసాగించడంలో ఆమె విఫలమైంది. తద్వారా మూడు నాలుగేళ్లకే

తెరమరుగైంది. ఆమె వారసత్వాన్ని అందుకోవడంలో ఇతర క్రీడాకారులు వెనుకబడ్డారు.

బ్యాడ్మింటన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. పుల్లెల గోపీచంద్ ఆల్ ఇంగ్లండ్ టైటిల్ సాధించడం ద్వారా ఒక్కసారిగా అంతర్జాతీయ క్రీడా పటంలో రాష్ట్ర బ్యాడ్మింటన్ చోటు సంపాదిం చుకుంది. గోపీచంద్ వారసత్వాన్ని సైనా నెహ్వాల్ కొనసాగిస్తోంది. వరుసగా మూడు సూపర్ సిరీస్ టైటిళ్లు కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధించడం ద్వారా దేశం గర్వించదగిన క్రీడాకారిణిగా సైనా నిలిచింది. అంతేకాదు ఇటీవల కాలంలో వరుసగా జాతీయ టైటిళ్లను రాష్ట్ర క్రీడాకారులే సాధించడం విశేషం. చేతన్ ఆనంద్, కశ్యప్, అనూప్ శ్రీధర్, జ్వాలా కుట్టి, డిజు జాతీయ స్థాయిలో ఎదురులేని ఆటగాళ్లుగా నిలిచారు. చేతన్ ఆనంద్ పురుషుల సింగిల్స్‌లో, సైనా మహిళా సింగిల్స్‌లో, జ్వాల-డిజు జోడీ మిక్స్‌డ్ డబుల్స్‌లో, జ్వాలజోడీ మహిళా డబుల్స్‌లోనూ వరుస విజేతలుగా నిలిచారు. జూనియర్ విభాగంలోనూ కశ్యప్, అనూప్‌లు ప్రతిభ చాటుతూ బ్యాడ్మింటన్‌లో రాష్ట్రానికి తిరుగులేని ప్రతిష్టను అందించారు. గోపీచంద్ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బ్యాడ్మింటన్ అకాడమీని ఏర్పాటు చేసి దేశంలోని అత్యున్నత ఆటగాళ్ల దృష్టి హైదరాబాద్‌పైనే నిలిచేటట్లు ప్రయత్నిస్తున్నాడు.

సైనా నెహ్వాల్

సానియా మీర్జా

షూటింగ్‌లో గగన్ నారంగ్ విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. 10 మీటర్ల రైఫిల్ షూటింగ్‌లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నారంగ్ అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో టైటిళ్లు సాధించాడు. అయితే ఒలింపిక్స్‌లో విఫలమయ్యాడు. క్రీడా సమాఖ్య ప్రోత్సాహం కొరవడడం వల్లే తాను ఆశించిన స్థాయిలో ప్రతిభ కనబర్చలేకపోతున్నట్లు నారంగ్ నిర్వేదంతో అంటున్నాడు.

అథ్లెటిక్స్‌లో పి శంకర్, జె గీత వంటి అథ్లెట్లు జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. అయితే వారికి తగిన స్థాయిలో ప్రోత్సాహం లభించకపోవడంతో త్వరలోనే కనుమరుగయ్యారు. గీత ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. 4×400 మీటర్ల రిలేలో ఫైనల్‌కు చేరుకున్న భారత జట్టులో గీత కూడా ఉండటం విశేషం. అయితే పతకం తేవడంలో విఫలమడంతో గుర్తింపునకు నోచుకోలేదు. తనకంటే తక్కువ స్థాయి ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లకూ ఇస్తున్న అర్జున అవార్డును తనకెందుకు ఇవ్వడం లేదని ఆమె వేసిన ప్రశ్నకు ఎవరి నుండీ సమాధానం రావడం లేదు.

విశాఖపట్నానికి చెందిన ఉష ప్రపంచ జూనియర్ బాక్సింగ్ టైటిల్ సాధించి ఆశలు రేకెత్తించింది. తర్వాత సీనియర్ స్థాయిలోనూ చెప్పుకోదగిన రీతిలో రాణించింది. అయితే ఆమెలో నిలకడత్వం లోపించడం వల్ల ఆ స్థాయి ప్రతిభను కొనసాగించలేకపోతోంది.

టోర్నీల నిర్వహణ...

గత ముప్పై ఏళ్లలో రాష్ట్రం పలు అంతర్జాతీయ టోర్నమెంట్లకు ఆతిథ్య మిచ్చింది. ఆఫ్రో-ఆసియా గేమ్స్ అందులో చెప్పుకోదగినది. 32వ జాతీయ క్రీడలు, ప్రపంచ మిలిటరీ గేమ్స్, ప్రపంచ జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్, ఆసియన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్, హైదరాబాద్ ఓపెన్ ఐటిఎఫ్ టెన్నిస్ టోర్నమెంట్, అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లు నిర్వహించిన ఘనత రాష్ట్రానికి దక్కింది. అంతేకాదు ఉప్పల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం, గచ్చిబౌలిలో జిఎంసి బాలయోగి స్టేడియం, సరూర్ నగర్ స్టేడియం, అమీర్ పేటలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్‌బి స్టేడియంలో ఇండోర్ టెన్నిస్ కోర్టు, గచ్చిబౌలి షూటింగ్ రేంజ్ తదితర స్టేడియాలను అభివృద్ధి చేశారు. జాతీయ క్రీడలు, ఆఫ్రో-ఆసియా క్రీడల సందర్భంగా కేంద్రం అందించిన నిధులతో పై స్టేడియాలను నిర్మించారు. దీంతో అంతర్జాతీయ స్థాయిలో భారీ టోర్నీ నిర్వహించే సత్తా రాష్ట్రానికి ఉందని చాటి చెప్పగలిగాం.

అయితే రాష్ట్ర ప్రభుత్వం స్టేడియాల నిర్మాణం, టోర్నీల నిర్వహణపై కనబర్చిన శ్రద్ధ ఆటగాళ్లను అభివృద్ధి చేయడంలో కనబర్చలేకపోతోంది. క్రీడాధికారులు కూడా నిర్మాణం పేరుతో వచ్చే ఆదాయం ఆశతో ఆటగాళ్ల అభివృద్ధిని పట్టించుకోవడంలేదు. పైన పేర్కొన్న క్రీడాకారులు ఈ స్థాయి ప్రతిభ కనబర్చారంటే అది వారి వ్యక్తిగత కృషి వల్లే సాధ్యమైంది. క్రీడా సమాఖ్యల, ప్రభుత్వ ప్రోత్సాహం నామమాత్రమే. ఆటగాళ్లు అష్టకష్టాలకోర్చి అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించిన తర్వాత వారిని సత్కరించి, నగదు బహుమతులు ప్రకటించడమే ప్రభుత్వం, క్రీడా సమాఖ్యలు చేస్తున్న పని. వాళ్లు ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్‌కు సన్నద్ధమవుతున్నప్పుడు పట్టించుకోని ప్రభుత్వం, క్రీడాధికారగణం వారు గెలిచిన తర్వాత దానికంతటికీ తామే కారణమన్నట్లు డబ్బాలు కొట్టుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రతిభ గల క్రీడాకారులు చాలామంది ఉన్నారు. వారిని ప్రోత్సహించి రాటుదేల్చడమే కొరవడింది.

బడ్జెట్... రాష్ట్ర ప్రభుత్వ క్రీడా బడ్జెట్ ఏడాదికేడాది కుదించుకుంటూ వస్తోంది. గత రెండేళ్లుగా కేటాయిస్తున్న బడ్జెట్ తమ జీతాలకే సరిపోవడం లేదని క్రీడాధికారులు వాపోతున్నారు. ఇక స్టేడియాల నిర్వాహణ, ఆటగాళ్లకు వసతులు సమకూర్చడమెలాగ? అన్నది వారి ప్రశ్న. వీటి కోసం కార్పొరేట్ సంస్థలపై ఆధారపడాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కానీ కార్పొరేట్ సంస్థలు క్రికెట్ మినహా మరే క్రీడనూ ప్రోత్సహించేందుకు ఇష్టపడటం లేదు. గతంలో సానియా మీర్జా, ప్రస్తుతం సైనా నెహ్వాల్ వంటి కొంతమంది ఆటగాళ్లపై డబ్బుల వర్షం కురిపిస్తూ వారిని తమ ఉత్పత్తుల ప్రచారానికి వినియోగిస్తున్నాయి. దీన్నే క్రీడలకు అందిస్తున్న ప్రోత్సాహంగా అవి పేర్కొంటున్నాయి.

క్రీడలను ప్రోత్సహించాలన్న పట్టుదల ప్రభుత్వానికి లేకపోవడం వల్లే ఆటగాళ్లు వెలుగులోకి రాలేకపోతున్నారు. క్షేత్ర స్థాయి నుండి ప్రక్షాళన జరిగితేనే నిజమైన ప్రతిభ గల ఆటగాళ్లు వెలుగులోకి రాగలరు. క్రీడా పాఠశాలలు, అకాడమీల్లో చిన్నారులను ఎంపిక చేసేటప్పుడే పారదర్శకత ఉండాలి. ప్రభుత్వం నుండి లభిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను సరిగ్గా వినియోగిస్తూ వనరులను సద్వినియోగం చేసుకుంటే అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్లు కూడా రాణించగలరు. క్షేత్ర స్థాయి నుండి ప్రతిభావంతులను వెలికి తీసేందుకు పై స్థాయి నుండి ధోరణిలో మార్పు రావాలి. ప్రధానంగా అధికారులు క్రీడలను వ్యాపారంగా భావించే ఆలోచన నుండి బయటపడాలి. అప్పుడే ప్రతిభ గల ఆటగాళ్లను వెలికి తీయగలుగుతారు. తద్వారా రాష్ట్రం మరింతమంది ఛాంపియన్లను అందించగలుగుతుంది.


గచ్చిబౌలి స్టేడియం


లైట్ల వెలుగులో గచ్చిబౌలి స్టేడియం

ప్రజాసమస్యలే ఎజెండా

కమిషనర్ ఇలంబరిది



ప్రజా సమస్యలే తన ఎజెండా అని నగర కమిషనర్ ఇలంబరిది పేర్కొన్నారు. ఇలంబరిది ప్రజాశక్తితో మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పారు. నిర్దేశించిన సమయంలో ప్రజలు నేరుగా తనను కలిసి సమస్యలు విన్నవించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యనైనా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్పొరేషన్ సేవలన్నీ సరళతరం చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని వెల్లడించారు.ఆందులో బాగంగా 103 ద్వారా నగరంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించే దిశగా పావులు కదుపుతున్నామని చెప్పారు.నగరాన్ని పూర్తిగా అధ్యయనం చేసి సమస్య గురించి తెలుసుకున్నట్లు పెర్కొనారు.అన్ని ప్రాంతాల్లో పర్యటించాన్నారు. చెప్పారు. వార్డుల వారీగా నెలకొన్న సమస్యల్ని తెలుసుకుంటున్నానని చెప్పారు. కార్పొరేటర్లతో కూడా మాట్లాడి సమస్యల్ని అవగాహన చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. సిటిజన్ చార్టర్ ద్వారా·ప్రజలకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సిటిజన్ చార్టర్‌ను మరింత పటిష్టం చేస్తున్నామని వివరించారు. అన్ని రకాల పనులు చార్టర్ ద్వారా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిర్దేశించిన సమయంలోగా సిటిజన్ చార్టర్ ద్వారానే ప్రజలకు పనులు పూర్తిచేసి ఇస్తామన్నారు. ఏ శాఖకు చెందిన పనులైనా సిటిజన్ చార్టర్ ద్వారానే పూర్తిచేస్తామన్నారు. నగరంలో పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశుద్యం పరిశుభ్రంగా ఉండే విధంగా చూస్తామన్నారు. కార్మికులందరూ పనుల్లో నిమగ్నమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.. నగర పాలక సంస్థ సాధారణ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వివిధ స్కీంల కింద వచ్చేటువంటి నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. సమగ్ర మురికివాడల అభివృద్ధి పథకం కింద జరుగుతున్న పనుల్ని పరిశీలిస్తున్నామన్నారు. పనులన్నీ నాణ్యతగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. నగరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి నిర్థిష్టమైన ప్రణాళిక రూపొందించి నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పుట్‌బ్రిడ్జిలు కూడా ఏర్పాటుచేస్తామన్నారు. అలానే పార్కులు కూడా అత్యాధునికంగా వృద్ధి చేసే ఏర్పాట్లు చేస్తామన్నారు. నగర ప్రజల ఆహ్లాదానికి అనుగుణంగా పార్కులు అభివృద్ధి చేయడం జరుగుతోందని చెప్పారు. మానస సరోవాన్ని సైతం మరింత ఆధునీకరించే చర్యలు చేస్తామన్నారు. మొత్తంగా నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించేందుకు తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఇలంబరిది చెప్పారు. స్పష్టమైన ప్రణాళికతో పనులు వేగంగా చేసేందుకు కూడా అవసరమైన కృషి జరుగుతుందాన్నారు. వెల్లడించారు.

- ప్రజాశక్తి, బ్రాడీపేట

కాకాని శివాలయం ప్రసిద్ధి

పెదకాకాని : భారత దేశంలో సుప్రసిద్ధంగా వెలుగొందుతున్న అనేక శైవక్షేత్రాల్లో గుంటూరుకు 7కిమీల దూరంలోని పెదకాకాని గ్రామంలో వేంచేసిన శ్రీ గంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వం స్వామి దేవస్థానం పూరాణ, యితిహాసములతోపాటు చరిత్ర కూడా కలిగి భక్తుల పాలిట కల్పతరువై వెలుగొందుతున్న పుణ్యక్షేత్రమై విరాజిల్లుచున్నది. ఈ మహాపుణ్యక్షేత్రంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరఆస్వామివారు వేంచేసుఉన్నారు.అతి ప్రాచీన మైన పుణ్యక్షేత్రాన్ని గురించిన ఇతిహాస సంఘట నలకు సంబంధించిన ప్రాచీనగాథలు ఉన్నాయి. ఇంద్రకీలాద్రికి, గర్తపురికిని మధ్యన ఉన్న సుందర వనములో సిద్ధయోగియైన మహాభక్తుడు పరమేశ్వ రుని కోసం యుగాల తరబడి తపస్సు చేశాడు. ప్రస్తుతం ఈ ప్రదేశమే కాకాని పుణ్యక్షేత్రమని పిలుస్తు న్నది. ఆ సిద్ధియోగి తపస్సుకు మెచ్చి వరములీయ దలంచి పరమ శివుడు ప్రత్యక్షమై ఈ భక్తాగ్రేసురుని వరం కోరుకోమనగా ఆ పరమ శివ భక్తడు సదాశివుని సదా ఆ క్షేత్రములో శివలింగ రూపంలో వెలసి భక్తుల పాలిట కల్పవృక్షమైవెలుగొంద వలసిందిగా కోరారు. పరమేశ్వరుడు సంతుష్టుడై కాకాని క్షేత్రాన్ని స్వయంభువుగా వెలశాడు.శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి శ్రీశైలక్షేత్రంలో వెలసియున్న అష్టాదశ శక్తులలో ఒకరైన శ్రీ భ్రమరాంబదేవి, ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకరైన మల్లిఖార్జున స్వామివారు ప్రధాన అంశలైనందున ఈ క్షేత్రదర్శనం చేసిన వారికి శ్రీ శైలక్షేత్ర దర్శనం చేసినందువల్ల కలిగే ప్రయోజనం కలుగుతుంది. దీనికి తార్కాణంగా శ్రీశైల స్థల పురాణం అనుబంధములోని అంగక్షేత్ర సంక్షిప్త చరిత్రలో శ్రీ మల్లిఖార్జున దేవుని అంశావతారములు, మల్లిఖార్జున దేవుని శ్రీశైల సమాగమము తగ పంచమ ప్రకరణంలో కాకాని ప్రశస్తిని గూర్చి వివరించడమైంది.

మూడు పూజా పథకాలు

1. నిత్యప్రసాద పథకం

ఈ పథకంలో భక్తులు రూ.1.116లు ఆపై ఎంత మొత్తమైనా చెల్లించవచ్చు. మీరు చెల్లించిన విరాళంపై సంవత్సరానికి వచ్చే వడ్డీతో సంవత్సరంలో మీరు కోరిన ఒక్కరోజు ఉచితంగా ప్రసాదం పంచిపెట్టబడును.

2. శాశ్వత పూజల పథకం

ఈ పథకంలో సంవత్సరానికి ఒక్కసారి భక్తులు కోరి రోజున వారి పేరిట వారి గోత్రనామాలతో ఈ కింద తెలిపిన శాశ్వత పూజలు నిర్వహించబడును.

శాశ్వత పూజలు

శాశ్వత అభిషేక పథకం రూ.1,116

శాశ్వత అష్టోత్తర పథకం రూ.1,116

శాశ్వత కళ్యాణ పథకం రూ.20,116

3. శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్తానంలో రాహు-కేతు గ్రమాల ప్రత్యేక పూజలు రూ. 250 ఈ పూజలు ప్రతిరోజూ జరుగును, ఆదివారం, మంగళవారం, శనివారం, ప్రత్యేక పూజలు నిర్వహించబడును.

దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కెబి శ్రీనివాసరావు

దేవస్థానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్నాయి. యాత్రికులకు వసతి గృహ నిర్మాణం, శివ సదనముపై 18 వసతి గదుల నిర్మాణం, కళ్యాణ మండపంపై డైనింగ్ హాలుకు విద్యుదీకరణ, నీటి సదుపాయాలు, కోటి 25లక్షలతో గేస్‌హౌగ్‌లు నిర్మాణం చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నయి. నూతన గదుల నిర్మాణం కోసం గది ఒక్కింటికి 1,00,000 విరాలం ఇచ్చిన దాతలకు సంవత్సరంలో 30రోజులు ఉచిత వసతి కల్పించబడును. దాత కోరిన రోజున దేవాలయంలో స్వామివారి అమ్మవార్ల పూజలు జరుపబడును. గదులకు విరాళం ఇచ్చిన దాతలు గదికి అవసరమైనప్పుడు 15రోజులు ముందుగా ఆఫీసు వారికి తెలపాలని అన్నారు. పెండ్లివారికి కళ్యాణమండపం, వసతి, భోజన హాలు కలదు.



ఎ.ఎస్.ఎన్. ఇంజనీరింగ్ (కె.ఎస్.ఎస్.ఉమెన్) కళాశాల

అత్యుత్తమ నిపుణులైన మహిళా ఇంజనీర్లను తయారు చేయడమే తమ కళాశాల ముఖ్య ఉద్దేశ్యమని ఎఎస్ఎన్ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. ప్రజాశక్తి ఇంజనీరింగ్ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ నాడు డిగ్రీ స్థాయిలో విద్యాసంస్థను స్థాపించి ఆంధ్రాప్యారిస్‌కే పేరుప్రఖ్యాతులు తెచ్చామన్నారు. అదేబాటలో బి-ఫార్మసీ కళాశాలను స్థాపించి అత్యుత్తమ ఫలితాలతో ముందుకు సాగుతుందని చెప్పారు. ఈనేపథ్యంలోనే 2009-2010 విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్ విద్యను చెప్పేందుకు తెనాలిలో తమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కెఎస్ఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించామన్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీవారిచే గుర్తింపబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తమ ఇంజనీరింగ్ కళాశాలను గుర్తించిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు దగ్గరగా ఆహ్లాదకర వాతావరణంలో తమ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కళాశాలలో అంతర్భాగ సౌకర్యములు అన్నియు, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి నియమనిబంధనలు ప్రకారం నెలకొల్పబడినవని తెలిపారు. అన్ని హంగులతో కూడిన ప్రయోగశాలలు, ఆధునిక కంప్యూటర్ కేంద్రం, విశాలమైన తరగతి గదులు, సెమినార్ హాలులో, వర్క్‌షాపు, విడి, విడిగా వసతి గృహాలు కళాశాల సముదాయంలో ఏర్పాటు చేశామని వివరించారు. దాదాపు 300 మంది విద్యార్థులకు వసతి గృహాలలో సౌకర్యాలు ఆరోగ్యకరంగా కలవన్నారు. సాంకేతిక విద్యారంగంకు ఎంతో భవిష్యత్తు ఉందని డైరెక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. నాడు కేంద్రమంత్రి ప్రమోద్ మహాజన్ రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 11 లక్షల మందికి సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన మాటలు నేడు ఆచరణ సాధ్యమవుతున్నాయని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో ఓమంచి పరిణామం ప్రైవేటు రంగంలో ఇంజనీరింగ్ కళాశాలలు రావడం శుభసూచికం అన్నారు. దీని వల్ల మన విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కలగడంతో పాటు రాష్ట్రానికి కూడా ఎంతో ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఇంతకాలం ఇంజనీరింగ్ చదవాలంటే ఇతర రాష్ట్రాలకు తరలిపోయేవారు. నేడు వీరిని ఆపు చేయగలుగుతున్నామని అన్నారు. మన రాష్ట్రంలోనే వారికి ఉత్తమ విద్యను అందించగలుగుతున్నామని అన్నారు. ఈనాడు ఇంజనీరింగ్ విద్యపై చాలా మంది ఎన్నో అపోహలకు గురవుతున్నారని చెప్పారు. విద్య సాధారణ డిగ్రీలు చేసి నిరుద్యోగులుగా మారే కంటే ఇంజనీరింగ్ చదవి స్వయం ఉపాధిని పొందే అవకాశం అయినా ఉంటుంది. అంతేకాదు చాలా మంది ఉద్యోగం అంటే అది కేవలం ప్రభుత్వ ఉద్యోగమే అనే ప్రభమలతో ఉంటారు. అది తప్పు . నేడు ప్రైవేటు రంగంలో కూడా ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది. నేడు ప్రైవేటు రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కావున ప్రజలు తమ ఆలోచనను మార్చుకోవాలి. కాలంతో పాటే మనం మారాలి. ఉద్యోగం అంటే ప్రభుత్వ అధికారి అనో, లేదా విదేశాలకు వెళ్ళాలనో అనుకోవడం పొరపాటు. సిలబస్ విషయానికొస్తే నేడు మన ఇంజనీరింగ్ సిలబస్ మారవల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఓ విధంగా చెప్పాలంటే జెఎన్‌టియు సిలబస్ కంటే ఆంధ్రా యూనివర్శిటీ సిలబస్ కొంత మెరుగ్గా ఉందని చెప్పారు. కాబట్టి జెఎన్‌టియు సిలబస్ మార్చవల్సిన అవసరం ఉందన్నారు. నేడు ఇంజనీరింగ్‌లో ప్రాక్టికల్, ఎక్స్‌పీరియన్స్ ఎక్కువగా ఉండడం లేదన్నారు. దీని కోసం ఎంతైనా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్‌లేని ఇంజనీరింగ్ సాధారణ డిగ్రీలతో సమానం. కాబట్టి అన్ని కాలేజీలు దీని కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వం కూడా పరిశ్రమల స్థాపనకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని డైరెక్టర్ శివకుమార్ స్పష్టం చేశారు. విద్యతో పాటు విద్యార్థులకు అదనపు కార్యక్రమాలను కూడా అందివ్వాలని తెలిపారు. అది స్కూల్ అయిన, కాలేజి అయిన, ఇంజనీరింగ్ అయిన, దీని కోసం మా ఇంజనీరింగ్ కాలేజీలో కొంత కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు పర్సనాల్టీ, కమ్యునికేషన్ డెవలప్‌మెంట్ కోసం అదనపు శిక్షణను ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈనాడు ఏ చదువు అయినా మంచిదే. కానీ ఆ చదువులో పరిపక్వత ఉండాలి. అలాంటి వారికి భవిష్యత్తు ఉంటుంది. మేము కేవలం చదువు చెప్పడమే కాదు. చదువు అయిన వెంటనే వారికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆవిధంగా విద్యను ఇంజనీరింగ్‌లో అందించేందుకు సర్వశక్తుల శ్రమిస్తామని చెప్పారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గాంధీ స్ఫూర్తితో...



భగవంతుడున్నాడా? లేడా? అని ఎవరైనా ప్రశ్నిస్తే ఉన్నాడని కొందరు, లేరని కొందరు చెబుతారు. కాని గాంధీ ఉన్నాడా అనగానే ఉన్నాడని అందరూ చెబుతారు. సత్యస్వరూపంలో, సేవాభావంతో, అహింసా రూపంలో గాంధీజీ నిండివున్నాడు. త్యాగం, పరోపకారం మహాత్ముని జీవన విధానం. అహింస ఆయన దివ్యసాధనం. భారతదేశ చరిత్రలో విడదీయలేని సేవాతత్పరత గాంధీజీ పెనవేసుకుని వున్నాడు. భారత జాతిపిత మహాత్మాగాంధీజీ పేరుతో వృద్ధులకు సేవ చేస్తూ నిత్యం స్మరించుకోవాలనే తపనతో 2004 జనవరిలో శ్రీమహాత్మాగాంధీ సేవాశాంతి ఆశ్రమం స్థాపించడం జరిగింది. స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ ప్రజాసేవకుడైన శ్రీకన్నెగంటి వెంకట్రావుగారి చేతుల మీదుగా ప్రారంభించబడినది. మొదట్లో ఒక వృద్ధురాలితో సేవా కార్యక్రమం మొదలై ఇప్పుడు 30 మంది నిరాదరణ వయోవృద్ధులకు ఉచిత భోజనం, వసతి, ప్రాథమిక వైద్యసేవలు అందుబాటులో జరుగుతున్నదని మనవి చేయుచున్నారు. తెనాలి పట్టణ ప్రజల ఆదరాభిమానముతో ఆశ్రమం ముందుకు నడుస్తున్నది. శాసన సభ ఉపసభాపతి నాదెండ్ల మనోహర్ ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమవాసులకు సహాయం అందజేశారు. ఆశ్రమ అభివృద్ధికి సహకారమందిస్తానని వాగ్దానం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ బి.వెంకటేశం2008లో అక్టోబరు రెండున ఆశ్రమాన్ని సందర్శించి భోజనశాలలో గాంధీజీ విగ్రహావిష్కరణ చేశారు. ఆశ్రమ కార్యకలాపాలకు సంతోషించి ఆశ్రమ నిర్వాహణకు రూ.20వేలు ఫండ్ గ్రాంటు చేశారు. ఆదేవిధంగా ఎపి టూరిజం మేనేజింగ్ డైరెక్టర్‌గా బి.వెంకటేశం బదిలీ అయిన దరిమిలా ఎలక్షన్ హడావిడిలో ఆశ్రమంనకు ఫండ్ అందలేదు. ఈ వసుధైక కుటుంబంలో ప్రతి మానవుడు నాలుగు ముద్దల అన్నం, కాస్తా జాగా పడుకోవడానికి అందించవల్సిన నైతిక బాధ్యత. ప్రతి మానవుని మీద వుందని నా భావన. మహాత్మాగాంధీజీ నిత్యప్రార్థనలో వైష్ణవ జనతో తనే కహి.... భగవంతుడ్ని కొలిచే ప్రతి మానవుడు దుఃఖములో వున్న వార్ని ఓదార్చాలి. ఆకలితో అలమటించేవారికి పట్టెడన్నం పెట్టాలి. రోగంతో బాధపడేవారికి కాస్త మందులివ్వాలి. ఆ ఆశయంతోనే ఉన్నతుడైన మహాత్ముని మహోన్నతమైన రీతిలో మారిపేర శ్రీమహాత్మాగాంధీ సేవాశాంతి ఆశ్రమం నెలకొల్పడం, సేవలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రామాంజనేయులు ఐఎఎస్, శాసన సభ ఉపసభాపతి నాదెండ్ల మనోహర్ ఆశ్రమానికి తమవంతు సహాయం చేస్తే ఆశ్రమ చరిత్రలో వారి సేవలు నిలుస్తాయని వృద్ధుల కన్నీళ్ళు తుడిచిన వారవుతారని ఆశిస్తున్నారు.

30 శాంతి స్థాపనలో అమరవీరుల సాహసగాథ

వసంతాల ప్రత్యేక సంచిక

శ్రీలంకలో చలై వద్ద సంఘటిల్లిన సైనిక చర్యలో కెప్టెన్ సతీష్‌కుమార్‌శర్మ, కెప్టెన్ వై.విజయప్రసాద్‌లను నష్టపోవడం, లాన్స్ నాయక్ మహీందర్, పేరాట్రూపర్ క్రిష్టప్పలు గాయపడడం మిక్కిలి బాధాకరము, ఆపరేషన్ 'చెక్‌మేట్'లో భాగంగా వారు శ్రీలంక తీరంలో గస్తీ బోటులో నుండగా ఆ దుర్ఘటన జరిగింది. చుండీకులం నుండి 18. కి.మీ తీరము పొడవునా ఎల్‌టిటిఇ దళాలు సముద్ర మార్గమున పారిపోకుండాను, బయటి నుంచి వారికి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి అందకుం డాను నిరోధించే బాధ్యత 21 బెటాలియన్‌లోని ఎ,సిటీములకు అప్పగించబ డింది. పెప్రపుట్టి వద్ద 'ఎ' టీము, హెడ్‌క్వార్టర్సు బెటాలియన్‌తో పుటమట్టలం వద్ద 'సి'టీము నియమింపబడ్డాయి. ఈ రెండు టీముల మధ్య షుమారు తొమ్మిది కి.మీ. దూరం వుంది. వాటి మధ్యలో వుంది చలై గ్రామం. చలై ఎల్‌టిటిఇ శ్రేణులకు సరఫరా కేంద్రమనేది బహిరంగ రహస్యం.

ఈ సమయంలో కెప్టెన్ ప్రసాద్ తోడుగా కెప్టెన్ శర్మ సారథ్యంలో 'ఎ' టీము, కెప్టెన్ విజయహెకావత్ తోడుగా మేజర్ జస్వంత్‌సింగ్ సారథ్యంలో 'సి'టీము సముద్ర తీరగస్తీ చర్యలను నిర్వహిస్తున్నాయి. జూనసు మూడవ వారము నుండి 'సి'టీము సముద్రములోనికి చొచ్చుకొని వచ్చిన భూతలం మీదే వుంది. జులై ఐదున మరొక టీము వచ్చి దీనిలో చేరింది.

సముద్ర తీరమంతా గస్తీ తిరుగుతున్న పదాతి దళాలతోను స్థానిక జాలరుల (15-20 హెచ్‌పి) మరబోట్లతోను నిండివుంది. 1988 జులై 11న 'ఎ' టీము కెప్టెన్ శర్మ, కెప్టెన్ ప్రసాద్‌లు పెప్రపుట్టి నుండి దిగువ తీర సముద్రాన ప్రయాణించి పుటపట్టలం చేరి 'సి' టీముతో ముచ్చటించి సాయంత్రానికి తిరిగి రావడానికి గస్తీ బోటులో బయలు దేరారు.

షుమారు ఉదయం 10గంటలకు గస్తీ ప్రారంభమైంది. 12.30గంటలకు 'సి'టీమును కలిసింది. భోజనాలయ్యాయి. 15.45 గంటలకు వెనుదిరిగారు. మృత్యు ముఖంలోకి తిరిగిరాని లోకాలకు పయనమని వారికేం తెలుసు!

సముద్రములోనికి లోలోపలకు చొచ్చుకొనియున్న చలై తీరాన ఎల్‌టిటిఇ దొంగదెబ్బ తీయడానికి కాపు వేసివుంది. సముద్రతీరపు ఇసుక తిన్నెలలో మకాం వేశారు. తీరం సమీపాన పెక్కుబోట్లు నిలిచి వుంటాయి. అటువంటి రెండు భారీ పడవల వెనుక మాటు వేశారు. ఆ హంతక ముఠాలో 12 మంది సభ్యులున్నారు. ఒకరి వద్ద భారీ మెషీన్‌గన్ మిగిలిన వారి వద్ద ఎకె-47, ఎం-16 రైఫిల్స్ వున్నాయి. వారు తప్పించుకుని పోవడానికి వీలుగా ఇసుక తిన్నెలు, అడవులు, సముద్రపుకయ్యలను దాటటానికి అనువుగా తెప్పలు!

ఆరోజ ఉదయం 10.00గంటల నుండి ఎల్‌టిటిఇ దళం 'ఎ' టీమును మట్టు బెట్టడానికి పొంచి వుంది. ఉదయం దక్షిణానికి వెళ్ళే ఆ బోటు అదృష్టవశాత్తు తృటిలో తప్పించుకొంది. కాని సాయంత్రం తిరిగి అదే దారిని వస్తుందని వారికి తెలుసు! ఓపికతో, కసితో ఎదురు చూస్తున్నారు. అదిగో రానే వచ్చింది. 100 మీటర్ల పరిధిలోనికి రాగానే అదను కోసం వేచివున్న ఎల్‌టిటిఇ హంతక దళం అత్యంత శక్తివంతమైన అధునాతన ఆటోమేటిక్ మెషీన్‌గన్‌లతో తూటల వర్షం కురిపించారు. మొదటి రౌండుతోనే కెప్టెన్ శర్మ గాయపడ్డారు. లాన్స్ నాయక్ మహేందర్ నిలద్రొక్కుకోలేక నీటిలో పడ్డాడు. కెప్టెన్ శర్మ కెప్టెన్ ప్రసాద్‌లు వీరోచితంగా ఎదురు కాల్పులు జరిపారు. పేరాట్రూపర్ క్రిష్టప్ప సాయంతో నీట మునిగిన మహేందర్ పైకి వచ్చాడు. ఇంతలో కెప్టెన్ శర్మ వైరి తూటాలకు బలియయ్యాడు. కెప్టెన్ ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడి, అరివీర భయంకరుడై శత్రువుపై లంఘించాడు. గుళ్ళ వర్షం కురిపిస్తూనే వున్నాడు. కాని దురదృష్టం వెన్నాడింది. మరబోటు ఆపరేటరు గాయపడ్డాడు. బోటు గమనం గతి తప్పింది. శత్రు ఫిరంగుల దాటికి నీళ్ళలో సుడు తిరిగింది. కెప్టెన్ ప్రసాదు, పేరా ట్రూపర్ క్రిష్ణప్ప పోరు మానలేదు. ముగ్గురు టైగర్లను చావు దెబ్బ కొట్టారు. గాయపడిన బోటు డ్రైవర్ తేరుకుని బోటును శత్రువు బారి నుండి రక్షించాడు. టైగర్లు క్షతగాత్రులైన పలులను మోసుకుంటూ అడవిలో అదృశ్యమయ్యారు. కెప్టెన్ ప్రసాదు కూడా తీవ్రగాయాలతో కన్ను మూశాడు. వినీల గగనం నుండి మరో తార నేల రాలింది.

సాయంత్రం 6.15గంటలకు ఎ, సి టీములు రెండూ సంఘటన స్థలికి చేరుకున్నాయి. మృతదేహాలను, క్షతగ్రాతులను బోటులో పుట్‌మట్‌లాన్‌కి అట మండి హెలికాప్టరులో పలాలీకి చేర్చారు. లాన్స్ నాయక్ మహేందర్‌ను, పేరాట్రూపర్ క్రిష్ణప్పను మద్రాసు సైనిక ఆస్పత్రికి ఆ తర్వాత పూనేకు తరలించారు.

సంఘటన పూర్వా పరాలను క్షుణ్ణంగా సమీక్షించగా కొన్ని ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూశాయి. శాంతి స్థాపన సేనలో భాగమ్మై న మనవాళ్ళు అకుంఠిత ధైర్యంతో, అసమాన సాహసంతో కడదాకా పోరు సలిపారు. కడకు తీరని నష్టం! కారణంఋ విచారణలో తేలింది. కొంత స్వీయ భద్రతా చర్యల లోపం'ఎ' టీము గస్తీకి పదకరచన చేస్తున్నప్పుడు అది స్థానికుల చెవినపడింది. దానిని వారు టైగర్లకు చేరవేశారు. ఫలితం శత్రువుది పై చేయి అయ్యింది. ఈ నష్టానికి మరోకోణం కూడా వుంది. సముద్రంలో గస్తి తిరేగేబోటు ఒడ్డుకు మరీ సమీపానికి రావడంతో శత్రు శతఘ్నుల ధాటికి గురి అయింది. బోటు పార్శ్వ తలాల నుండి అగ్ని గోళాలులోనికి దూసుకెళ్ళాయి. శత్రువు దాడి తీవ్రతను చాటుతూ యాభైఒక్కతూ టాల రంధ్రాలు బోటు పార్శ్వాలలో నోళ్ళు విప్పాయి.

ఈసైనిక చర్యలో ఆణిముత్యాల్లాంటి ఇద్దరు అధికారులు అసువుల నర్పించారు. ఒక లాన్స్ నాయక్, ఒక పేరాట్రూపర్ హతులయ్యా రు. ఏశాంతి స్థాపన యజ్ఞంలో ఈ వీర యోధులు సమిధలయ్యారో ఆ యజ్ఞం శ్రీలంక ప్రభుత్వం 20 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎల్‌టిటిఇని అంతమొందించడంతో ఇటీవలే పరిసమాప్తమయ్యింది.

ఉప సంహారం:

విజయ ప్రతాపం జే గీయమానం
శాంతి కపోతాల నిర్యాణం
భరతమాత నేత్రాల నుండి రెండు రక్తాశ్రువులు
మానవేతిహాసంలో మరో మరోమహోజ్వల ఘట్టం
ఆవిష్కరించిన అమరవీరులకు శ్రద్ధాంజలి!

వి.రాజగోపాల్

అవినీతి [జల]యజ్ఞం

రాష్ట్ర ఏలికలు ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న 'జలయజ్ఞం' 'అవినీతి యజ్ఞం'గా పేరు మార్చుకుంది. మారిన ప్రాధాన్యతలకు అనుగుణంగా కూడా నిధులు కేటాయించలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం తలపెట్టిన 'జలయజ్ఞం' కల సాకారమవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి నెలకొంది. బడ్జెట్ కేటాయింపులెలా ఉన్నా ఈ ఏడాది రూ.5,900 కోట్లు అవసరమని అధికారులు లెక్కలేశారు. ఈ మొత్తం కేటాయిస్తే 19 ప్రాజెక్టులు పూర్తిచేయగలమన్నది అధికారుల ధీమా. వీటిలో కొన్నింటిని ఖరీఫ్ నాటికే నీరు విడుదల చేస్తామని అధికారులు చెప్తున్నారు. నిధుల కేటాయింపు పరిస్థితి అందుకనుకూలంగా లేదు. ఇప్పటివరకు రూ.3000 కోట్లే ఆర్థికశాఖ విడుదల చేసింది. ఇది బకాయిల చెల్లింపులకే చెల్లు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న జలయజ్ఞం పరిస్థితి అవినీతిమయంగా మారింది. జలయజ్ఞంలో చేతులు మారిన మొత్తంపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలే గగ్గోలు పెట్టే పరిస్థితి నెలకొంది. ఈ పథకం కింద చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు లక్షా70వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా కాగా ఇప్పటికే 52 వేల కోట్ల రూపాయలకి పైగా ఖర్చు చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా జలయజ్ఞాన్ని ప్రారంభించిన తరువాత ఆ పథకంలోని అవినీతిని సిపిఎం ఎత్తిచూపిన విషయం తెలిసిందే. అప్పట్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులపై కేసు వేయడానికి నోటీసు ఇచ్చిన ప్రభుత్వం ఆ తరువాత వెనక్కి తగ్గింది. అప్పట్లోనే విచ్చలవిడిగా పనులు చేపట్టడానికి బదులుగా ప్రాధాన్యతల వారిగా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలనీ సిపిఎం సూచించింది. ఆ సూచననూ తిరస్కరించిన రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞాన్ని అడ్డగోలు ధనయజ్ఞంగా మార్చేసింది. కాగ్‌తో పాటు ఇతర దర్యాప్తుల్లోనూ అవినీతి తేటతెల్లమవ్వడం, సొంత పార్టీ నేతలే విమర్శల వర్షం కురిపిస్తుండటంతో ప్రభుత్వ పెద్దలకు ఏంచేయాలో పాలుపోని స్థితి నెలకొంది. నీటిపారుదల శాఖ అధికారులు పదేపదే చెబుతున్న నీటిపారుదలసామర్థ్యం (ఇరిగేషన్ పొటెన్షియాలిటీ-ఐ.పి)ని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే ప్రశ్నించినా సమాధానం రాలేదంటే జలయజ్ఞ ఫలితాలు ఎటువైపు పారుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎన్ని ఎకరాలకు ఖచ్చితంగా నీరు ఇచ్చారో చెప్పాలంటూ ఆయన వేసిన ప్రశ్నకు నీటిపారుదల అధికారులు తెల్లముఖం వేశారు. ఎల్లంపల్లి తో ప్రారంభమైన అవినీతియజ్ఞం చిన్న, పెద్దా ప్రాజెక్టన్న తేడా లేకుండా ప్రాణహిత-చేవెళ్ల వరకూ నిరాటంకంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ నేతలే జలయజ్ఞ అవినీతిపై గళం విప్పుతున్న నేపధ్యంలో ఇప్పటిదాకా ఖర్చయినట్టు చెబుతున్న 52వేల కోట్ల రూపాయల్లో వాస్తవంగా సాగునీటి ప్రాజెక్టుల కోసం వ్యయం చేసిందెంతో తేలాల్సి ఉంది. డిజైన్ల దశ నుండి నిర్మాణసంస్థలకు పనులు అప్పగించడం, జరిగిన పనుల్లో నాణ్యత, అడ్డు, అదుపు లేకుండా పెరుగుతున్న ప్రాజెక్టుల అంచనా వ్యయాలు ఇలా ప్రతిదశలోనూ అవినీతిచోటుచేసుకుందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నా జలయజ్ఞంపై సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధపడటం లేదు.

మరోవైపు మారిన ప్రాధాన్యతలకనుగుణంగా కూడా నిధులు కేటాయించలేని పరిస్థితి నెలకొనడంతో జలయజ్ఞం కల సాకారమయ్యేదెప్పుడో చెప్పలేని పరిస్థితి నెలకొంది. బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీస మొత్తంగా రూ. 5,900 కోట్లు అవసరమవుతాయని నీటిపారుదల శాఖ అధికారులు లెక్కలు వేశారు. ఈ మొత్తం కేటాయిస్తే 19 ప్రాజెక్టులు పూర్తి చేయగలమన్నది నీటిపారుదల శాఖ అధికారుల నిర్ధారణ. వీటిలో కొన్నింటి నుండి ఖరీఫ్ సీజన్‌లోనే నీటి విడుదలకు ప్రతిపాదించారు.

కేటాయింపుల పరిస్థితి దీనికి భిన్నంగా మారింది. మే, జూన్ నెలల్లో రూ.2000 కోట్లు మాత్రమే ఆర్థికశాఖ విడుదల చేసింది. జులై నెలాఖరులో మరో వెయ్యి కోట్లు విడుదల చేశారు. దీంతో ఈ ఆర్థిక సంవత్స రంలో ఇప్పటిదాకా విడుదల చేసిన మొత్తం మూడువేల కోట్ల రూపాయలకు చేరింది. ఈ మొత్తం కూడా పాత బకాయిల చెల్లింపుకే సరిపోయింది. ఇంకా మూడు వేల కోట్ల రూపాయల దాకా చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయన్నది అంచనా. దీంతో ఈ ఏడాది పూర్తిచేయాల్సిన ప్రాజెక్టులకు ఇప్పటివరకు రూపాయి కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయని పరిస్థితి నెలకొంది. ఇక 2014కు పూర్తిచేస్తామని ప్రకటించిన పోలవరం ప్రాజెక్టుకు టెండర్ల ప్రక్రియే పూర్తికాని పరిస్థితి నెలకొంది. రాక్‌ఫిల్‌డ్యామ్, స్పిల్ వేతో థర్మల్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒకే సంస్థకు అప్పగించాలని, వేర్వేరు సంస్థలు వీటి నిర్మాణాన్ని చేపట్టినా సమిష్టి బాధ్యతను వర్తింపజేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఒక్క నిర్మాణసంస్థ కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఈ విధానంపై ప్రస్తుతం ప్రభుత్వం పునరాలోచిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టగా చెప్పుకుంటున్న ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పరిస్థితి కూడా ఇదే మాదిరి ఉంది. తాజాగా ఈ ప్రాజెక్టును రెండు దశలుగా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టాల్సిన రిజర్వాయర్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చల ప్రక్రియే ఇంకా ప్రారంభం కాలేదు. కాంతనపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి తదితర పథకాల గురించి ప్రస్తుతం చర్చించే అవకాశం కూడా కనపడటం లేదు. మరోవైపు ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఒక్క పోలవరం ప్రాజెక్టు అంచనా వ్యయమే రూ. 1,547 కోట్ల నుండి రూ. 4,885 కోట్లకు పెరిగింది.

మారిన ప్రాధాన్యతలు

ఏడాది ప్రారంభంలో ప్రకటించిన జలయజ్ఞం ప్రాధాన్యతలు మళ్లీ మారాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 39 ప్రాజెక్టులు పూర్తిచేసి తీరుతామంటూ ప్రతిపాదనలు సిద్ధం చేసిన నీటిపారుదల శాఖ మాటమార్చింది. ఆ ప్రాజెక్టుల పూర్తికి రెండేళ్ల సమయం పడుతుందని తాజాగా నిర్ధారించింది. ప్రస్తుత ఏడాదిలో కేవలం 19 ప్రాజెక్టులు మాత్రమే పూర్తిచేసే అవకాశం ఉందన్న నిర్ధారణకు వచ్చింది. గత అంచనాలతో పోలిస్తే తాజా నివేదికల్లో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం కూడా పెరగడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో రూపొందించిన నివేదికలో 39 ప్రాజెక్టుల పూర్తికి దాదాపుగా ఆరువేల కోట్ల రూపాయలు సరిపోతాయని ఆ శాఖ ప్రతిపాదించింది. తాజా నివేదికలో ఆ మొత్తం రూ. 8,777.15 కోట్లకు పెరిగింది. ఈ ఏడాది పూర్తిచేయాల్సిన 19 ప్రాజెక్టులకే రూ.5,900 కోట్లు ఖర్చవుతాయని నీటిపారుదల శాఖ తాజాగా అంచనా వేసింది.

లెక్కలిలా మారాయి ...

ముఖ్యమంత్రిగా రోశయ్య బాధ్యతలు స్వీకరించిన తరువాత 'తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలిచ్చే సాగునీటి ప్రాజెక్టులకే ప్రాధాన్యత' ఇవ్వాలని నీటిపారుదల శాఖకు సూచించిన విషయం తెలిసిందే. ప్రాధాన్యతలను బట్టే నిధులను విడుదల చేస్తామని, ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేస్తే ఎప్పటికి

పూర్తవుతుందో పూర్తిస్థాయిలో నివేదిక రూపొందించమని ఆయన అధికారులను ఆదేశించారు. దాంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సర ప్రారంభంలో నీటిపారుదలశాఖ అధికారులు పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేశారు. 2014 సంవత్సరం వరకు సిద్ధం చేసిన ఆ నివేదిక ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 39 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాల్సుంది. ఈ ప్రాజెక్టుల పూర్తికి ఆరువేల కోట్లు సరిపోతాయని అంచనా వేశారు. 2014 చివరి నాటికి ప్రాణహిత-చేవెళ్ల, కాంతనపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మినహా మిగిలిన అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామని ఆ నివేదికలో పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో పునరావాసం, భూసేకరణకు అయ్యే మొత్తం వివరాలతో రూపొందించిన ఆ నివేదికను ఆర్థిక సంవత్సర ప్రారంభంలోనే ముఖ్యమంత్రికి కూడా అందజేశారు. ఆ నివేదిక ప్రకారం నిధులు విడుదల చేయడానికి ఆర్థికశాఖ కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బకాయిలతో కలిపి నెలకు వెయ్యికోట్ల రూపాయల వంతున విడుదల చేస్తే సరిపోతుండటమే దీనికి కారణం. ఆ తరువాత సమర్పించిన మరో నివేదికలో నీటిపారుదల శాఖ అప్పటి లెక్కలను సవరించింది. రూ. 5,900 కోట్లతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 19 ప్రాజెక్టులు మాత్రమే పూర్తి చేయగలమని పేర్కొంది.

ఏయే ప్రాజెక్టులు ...

తాజాగా నీటిపారుదల శాఖ రూపొందించిన నివేదిక ప్రకారం ఆంధ్రా ప్రాంతంలో బి.ఆర్.ఆర్ వంశధార (ఫేజ్1, స్టేజ్ 2), వెంకటనగరం, తాడిపూడి, పుష్కరం ఎత్తిపోతల పథకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పూర్తికానున్నాయి. రాయలసీమ ప్రాంతంలో మైలవరం కాలువల ఆధునీకరణ, గురు రాఘవేంద్ర ఎత్తిపోతల, కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ పిఎబిర్ స్టేజ్ 2 పనుల్లో భాగంగా చాగల్లు బ్యారేజి, పెండేకల్లు రిజర్వాయర్, తెలుగుగంగ, హంద్రీ-నీవా సుజల స్రవంతి తొలిదశ పనులు పూర్తిచేయనున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం, దేవాదుల తొలిదశ, మత్తడివాగు ప్రాజెక్టు, చౌటపల్లి హనుమంతరెడ్డి ఎత్తిపోతల పథకం, కిన్నెరసాని ప్రాజెక్టు కాలువలు, రాలివాగు, నీల్వాయి ప్రాజెక్టులను ఈ ఏడాదే పూర్తి చేయనున్నట్లు ప్రతిపాదించారు. ఇవిగాక పులిచింతల ప్రాజెక్టులో 4 టిఎంసీలు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో 3 టిఎంసీల నీటిని ఈ ఏడాదే నిలువచేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే 75 శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్న లక్ష్యంలో భాగంగా తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. నిధుల కేటాయింపులో చోటుచేసుకుంటున్న జాప్యం ప్రాజెక్టు పనులపై ప్రభావం చూపనుంది. కొద్దిమాత్రపు ఖర్చుతో ప్రస్తుత ఖరీఫ్‌లోనే నీటి విడుదలకు అవకాశమున్న ప్రాజెక్టుల పనులు కూడా సకాలంలో పూర్తవుతాయో లేదో చెప్పలేని అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించిన వాటికి కూడా ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకు నామమాత్రపు నిధులు కూడా విడుదల కాకపోవడం ఈ పరిస్థితికి కారణం.

ఎంత నిధులు కావాలి?

ప్రాంతం	2010-11	2011-12
ఆంధ్రా	940.43	258.04
తెలంగాణా	2482.02	968.63
రాయలసీమ	2472.08	1656.11
మొత్తం	**5894.53**	**2782.63**

కె.అరుణ

సీరియళ్లు, వ్యాపార ప్రకటనలు

మహిళా... నీ స్థానం ఎక్కడ?!

వాణిజ్య ప్రకటనలు వికృత ధోరణులు మరీ శృతి మించుతున్నాయి. మహిళలను అంగడిబొమ్మగా చిత్రిస్తున్నాయి. కారు నుండి, ఆహారం వరకూ... అండర్‌వేర్‌నుండి, డియోడరెంట్ వరకూ, సెంటు నుండి కండోమ్‌ల వరకూ... స్త్రీకి సంబంధంలేకున్నా ప్రకటనల్లో కనిపించేది ఆడదే! తన అంగాంగాలను సొగసుగా ప్రదర్శిస్తూ వస్తువు గొప్పదనాన్ని తెలియజేసేది అతివే! అబ్బాయి సెంటు పూసుకోగానే మైమరిచిపోయి గుంపులుగా వెంటపడే అమ్మాయిలు. ఈ వైఖరి మహిళలపట్ల వ్యాపారసంస్థలకున్న ధోరణికి పరాకాష్ట.



మారుతున్న సమాజంతో పాటు విలువలూ రూపాంతరం చెందుతున్నాయి. ఆధునికత సంతరించుకుంటున్న ప్రపంచంలో స్త్రీ పురుషుల సంబంధాలూ కొత్త పోకడలు పోతున్నాయి. నాగరికత పెరుగుతున్నకొద్దీ స్త్రీలపై అన్యాయాలు, అక్రమాలు పెచ్చరిల్లుతున్నాయి. ప్రచార మాధ్యమాలు ఇందుకు దోహదపడుతున్నాయి.

నాటి గౌరవం ఎటుపోయింది?

నాడు సినిమా అంటే ఒక యజ్ఞం. నెలల తరబడి కసరత్తుచేసి అదో తపస్సుగా సినిమా తీసేవారు. ఇంత అంకితభావంతో తీసిన సినిమాల్లో మహిళకు అంతే ప్రాధాన్యత వుండేది. అందుకు తగ్గట్లే సమాజంలోనూ ఆమెపట్ల గౌరవ మన్ననలూ దండిగా వుండేవి. నాటి తారామణులెందరో నేటికీ ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకున్నారు. క్రమేణా నటన అనేది మరుగునపడిపోయింది. అభినయానికి మారుగా అందాల ఆరబోత, విలువలతోపాటు వలువల తీసివేత ముందు వరుసలో నిలిచాయి. కానీ, వారంతా తమంతట తాముగా స్త్రీ సహజ బిడియానికి వీడుకోలు పలకలేదు. కథానాయికలు 'దర్శకేంద్రుల' పాలబడ్డ కీలుబొమ్మలు. గత్యంతరంలేక వారు కథా గ్రటా లేకుండానే వెండితెరనిండా అందాలను, అశ్లీలతను పరిచి చెలామణీ కావాలన్నది దర్శక నిర్మాతల వ్యూహం. అందుకోసం మహిళలు తమ ఆత్మగౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని ఫణంగా పెట్టాలి.

దిగ'జారుడు' మెట్లు!

ఏ రంగంలోనైనా కీలకస్థానాల్లో స్త్రీలు వుండటమనేది అరుదు. కారణం మహిళలకంత సామర్థ్యం లేదనే వారి నిశ్చితాభిప్రాయం. కానీ ఒకానొక రంగంలో మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. అక్కడ అతివలదే రాజ్యం. అదే టివీ రంగం. ఆకట్టుకునే రూపం, ఆకర్షించే హావభావం, ఆసక్తిగొలిపే స్వరం... ఇవన్నీ స్త్రీ సొత్తు. ఫలితం వార్తలు చదవాలన్నా, ఫోన్‌లో బాతాఖానీలన్నా, పాటలైనా, పోటీలైనా... చిన్న తెరపై యువతులకే ప్రాధాన్యత.

ఇక సీరియల్స్ సంగతి సరేసరి! ఓ పక్కన మహిళను గ్లామరస్‌గా చూపిస్తూనే... ఉత్తమ కోడలు అనిపించుకునే సూత్రాలు నేర్పుగా వల్లెవేయడం సీరియల్స్ ప్రత్యేకత! దాదాపుగా అన్నింటిలోనూ కథానాయిక అత్తింట(అది తప్పనిసరిగా కాలం చెల్లిపోయిన ఉమ్మడికాపురమే అవుతుంది) కొలువుతీరే గుంపులకొద్దీ 'ఆడవిలన్'ల ఆగడాలను, కుయుక్తులను, కుతంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అంతటితో ఆగదు! మూడు పెళ్లిళ్లు చేసుకున్న తన 'దైవాన్ని' దక్కించుకోవడం కోసం నానా తంటాలు పడుతుంది. వారి దృష్టిలో అడ్డంకులను అధిగమించిన స్త్రీ అంటే, ఇలాంటి పనికిమాలిన కష్టాలను మేకప్ చెదరకుండా ఎదుర్కొన్న స్త్రీ! మహిళలనే ప్రధాన పాత్రధారులుగా తీసుకుని

మహిళలనే కించ పరచడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. దాంతో ఏ ఛానల్ మార్చినా కోరచూపులు, ఎబ్బెట్టు గొలిపే ఆహార్యం, జుగుప్స కలిగించే హావభావాల తోరణాలే! ఇవన్నీ మేళవించి సాధారణ గృహిణుల్లో 'స్త్రీకి స్త్రీయే శత్రువు' అనే అనుమానాలు రేపుతున్నారు. అసలు సమస్య నుంచి దృష్టిని మళ్ళిస్తున్నారు. నిత్య జీవనంలో స్త్రీ ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలుండగా వాటన్నింటినీ పక్కకునెట్టి చెత్త నింపుతున్నారు. ఆఖరికి క్రికెట్ మైదానంలో ఆటకన్నా ముందు ఛీర్‌గర్ల్సకే ప్రాధాన్యత. ఆటతీరును వివరించడానికి లోనెక్ బ్లౌజ్, ట్రాన్స్‌పెరెంట్ శారీ తప్పనిసరి! చివరికి స్టింగ్ ఆపరేషన్లూ మహిళలచేతే! బైట స్త్రీ అన్నిటా రాణిస్తున్నా... మీడియా మాత్రం పతిసేవలుచేసే స్త్రీనే ఉత్తమ స్త్రీగా ప్రచారం చేయడం విశేషం.

తమకున్న సామర్థ్యంతో ప్రజలను జాగృతపరచగలిగే మహత్తరమైన మాధ్యమం ఇది! కానీ ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను ఇవి చూపించవు. చూపించినా 'మసిపూసి మారేడుకాయ' చందంగా తప్ప వాస్తవాలను వెలికితీయవు. క్షణ క్షణానికీ పోటీపడే ఛానళ్ళు మంచీచెడుల విచక్షణను ఏనాడో కోల్పోయాయి. మహిళ వ్యక్తిత్వాన్ని దిగజార్చుతున్నామని తెలిసీ ఈ ఘాతుకానికి ఒడికడుతున్నాయి. అంతా 'వ్యాపారమయం' అయిపోయినప్పుడు వీరి దృష్టి 'లాభలపై' కాక, విలువలపై ఎలా వుంటుంది?!

మత్తైన మాయాజాలం

ప్రకటనలు వీటన్నింటికీ ఏమాత్రం తీసిపోలేదు. కారునుండి, ఆహారం వరకూ... అండర్‌వేర్ నుండి, డియోడరెంట్ వరకూ, సెంటునుండి కండోమ్‌ల వరకూ... స్త్రీకి సంబంధంలేకున్నా ప్రకటనల్లో కనిపించేది ఆడదే! తన అంగాంగాలను ప్రదర్శిస్తూ వస్తువు గొప్పదనాన్ని తెలియజేసేది అతివే! వీటిలో వుంటే అబ్బాయి సెంటు పూసుకోగానే మైమరచిపోయి గుంపులుగా వెంటపడే అమ్మాయిలుంటారు. లేదంటే భర్త కాస్త 'మూవ్' రాస్తే చాలు, ఇంటిల్లిపాదికీ గొడ్డు చాకిరీ చేసే వనితామణులుంటారు. ఓ లతాంగి భర్త



'తనకోసం' ప్రేమతో తెచ్చిన బట్టల సబ్బుచూసి ఉబ్బితబ్బిబ్బైపోతుంది తప్ప దానివల్ల తన పనేమీ తగ్గదని ఆలోచించదు. సొగసరికీ, 'సెక్స్'కు అనుసంధానించి వస్తువును అమ్ముకోవడం లేటెస్ట్ ఫ్యాషన్! స్లైస్ ప్రకటనలో కత్రినా కురిపించే హొయలు, వగలు, భావాలు అన్నీ దేన్ని ప్రతిబింబిస్తున్నట్లు? ఆమ్‌సూత్రాల పేరిట కామసూత్రాలు తప్ప! నలుపుగా వున్నానని దిగులుపడిపోవడాలు, తెల్లటి ఛాయ లేని స్త్రీలకు జీవితమే లేదని చెప్పే వ్యాపార ప్రకటనలు, ఫలానా ఉత్పత్తులు వాడి భర్తను కొంగున కట్టేసుకునే హితోక్తులు తరచి చూస్తే ఎన్నో! ఆధునికంగా చూపుతూనే స్త్రీని 'కార్యేషుదాసి...'గా చిత్రీకరించడం పురుషాధిక్య ప్రపంచపు దగాకోరుతనానికి సాక్ష్యం. రెండు విరుద్ధ భావాలను ఒకరికే ఆపాదించి తమ ఉత్పత్తులు అమ్ముకోవడం ఈ రంగానికే చెల్లింది.

హోర్డింగులలోనూ ఉండీ లేనట్లుండే వలువలతో వనితలే అమ్మకపు అస్త్రాలు. ఇవిచూసే మీడియాలో పురుషులకన్నా స్త్రీలే సింహభాగం ఆక్రమించారని గర్వించాలి కాబోలు! వీటిని చూసే తమ ప్రతిభకు పీఠం వేశారని స్త్రీ జాతి మొత్తం మురిసిపోవాలి కాబోలు!

తిలాపాపం తలా పిడికెడు

వాణిజ్య పత్రి కలకు సామాజిక బాధ్యత అవసరంలేదు. సామాన్య ప్రజానీకాన్ని భ్రమల్లో ముంచెత్తడమే తెలుసు. అందుకు నిదర్శనం 'పేజ్ త్రీ' పేరిట అర్ధనగ్న చిత్రాలు. అవి పబ్బులో తాగి తందనాలాడే 'సెలెబ్రిటీ'ల అసభ్య చిత్రాలు. లేదంటే అశ్లీల సినిమా దృశ్యాలు. తమ పబ్బం గడుపుకోవడం తప్ప మరో ఆలోచన వీరికి లేదు.

ఇంకేమీ లేవా?!

తన శక్తిసామర్థ్యాలను చాటుకోవడానికి ఆధునిక మహిళకు ఇవి తప్ప మరే అంశాలూ గీటురాళ్ళు కావా?! విద్యార్హతలు, ఆర్థిక స్వావలంబన, అనేక రంగాల్లో తమకంటూ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం ఇవేమీ వారికి కనిపించవా? సక్సెస్ అంటే బ్యూటీకాంటెస్ట్‌లో గెలవడం, ఛీ కొడుతున్న 'మగాడ్ని' క్రీములు వాడి కొంగున చుట్టేసుకోవడమా?! సేవలుచేస్తూ వంటింటికే పరిమితమైపోవడమా? వీరు తెలిసి చేసే కనికట్టును పనిగట్టుకుని ఆదరించాలా? సామాజిక ప్రయోజనమంటూ లేని వీటిని అక్కున జేర్చుకోవాలా? 'తాచెడ్డ కోతి వనమంతా చెరుస్తోంది' లెమ్మనుకుంటూ నిమ్మకుందామా? తప్పులు ఎత్తిచూపలేమా? వద్దని తిప్పిగొట్టలేమా?

పారిశ్రామికీకరణ ఫలితం ఎన్నో అంశాలు దిగుమతయ్యాయి. కానీ అక్కడి విశృంఖలతను దిగుమతి చేసుకోవడం అభివృద్ధెలా అవుతుంది? ఈ మార్పులవల్ల ఎక్కువ దోపిడీకి గురైందీ, గురవుతోంది మహిళ. మీడియా దయవల్ల నాటి 'మదర్ ఇండియా' ఇమేజ్ కాస్తా 'గ్లామర్ గర్ల్' రూపుదాల్చింది. స్త్రీ అంటే విలాస వస్తువనే అభిప్రాయం ఇంతగా పాతుకుపోవడానికి కారణం మీడియానే!

స్త్రీ శరీరాన్ని ప్రదర్శిస్తేనేగానీ ఏ వస్తువూ అమ్ముడుపోదనే అభిప్రాయం మీడియాది. ఆమెలో ఆడతనం తప్ప మరేమీ చూడని, చూపించనీ రంగమూ మీడియానే! ఇక్కడ మహిళలకు విలువ, మన్నన మచ్చుకైనా దొరకవు. ఉన్నతస్థానాలను అధిగమించినా... ఎన్ని కీర్తి కిరీటాలు నెత్తికెత్తుకున్నా... గుర్తింపు, హోదా ప్రశ్నే లేదు. కెమెరా లైట్లలో మాడినా, తనువంతా కరిగించినా... వారి జీవితంలో మిగిలేది చీకటే!

సినిమా, టివీ, ప్రకటనలు... పైకెన్ని కబుర్లు చెప్పినా మీడియా అంటే వ్యాపారమే. కానీ సమాజంపట్ల బాధ్యత లేనప్పుడు అవి వుండీ దండగే! ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలకు కావలసింది వారిని చైతన్యపరిచే రచనలు, సీరియల్స్. యాసిడ్‌దాడులు, ఉన్మాదుల వేధింపులు, కుల దురహంకార హత్యలు... అణగదొక్కుతున్న అడ్డంకులతో నలిగిపోతున్న మహిళల వాస్తవ సమస్యలను నిలువుటద్దంలో చూపించే మాధ్యమాలు. స్త్రీజాతి అభివృద్ధికి ప్రేరణగా ఉపయోగపడే వజ్రాయుధాలు.

ఈ విశృంఖల ధోరణులను అరికట్టాలంటే ప్రభుత్వం పటిష్టమైన నియంత్రణా యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎలాగూ లేదు! అలాగని ఇది కేవలం మహిళాసంఘాల బాధ్యతా కాదు. సమాజంలో మార్పుకు నడుం బిగించాల్సిన అవసరం, ఆవశ్యకత అందరిదీ! అందుకు పూనుకోవాల్సిందీ అందరమే!!

పి.సాంబశివరావు

కంపోజింగ్ నుండి కంప్యూటర్ వరకు

'ఉద్యమాల వాడ'లో 1981లో 'ప్రజాశక్తి' తన ప్రస్థానాన్ని 'హ్యాండ్ కంపోజ్'తో ప్రారంభించింది. నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అప్రతిహతంగా కొనసాగుతోంది. పీడిత ప్రజల ప్రియతమ నేత పుట్టిన రోజైన మే 1వ తేదీన ఆధునికతను సంతరించుకున్న 'ప్రజాశక్తి' రాష్ట్రంలోనే తొలిసారి కంప్యూటర్‌లో పేజీని మేకప్ చేసిన ఘనత పొందింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 9 ఎడిషన్లను కలిగి, అందులో 5 ఎడిషన్లలో రంగుల్లో ముద్రిస్తూ దినపత్రికా రంగంలో 'కీర్తి శిఖరాల'ను అధిరోహించింది. ఇంటర్‌నెట్‌లో ఆన్‌లైన్ 'వెబ్ ఎడిషన్' స్థాపించి ప్రపంచానికే చేరువైంది. అతి తక్కువ వనరులతో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ 'ప్రజాశక్తి' తన ప్రస్థానాన్ని నిరాటంకంగా కొనసాగిస్తోంది.



1981 ఆగస్టు 1వ తేదీన అభ్యుదయ ఉద్యమాల వాడగా పేరొంది విజయవాడ కేంద్రంగా 'ప్రజాశక్తి' ప్రారంభమైంది. ఆ తర్వాత తన ప్రస్థానంలో సాంకేతికంగా వినూత్న పద్ధతులను అనుసరించింది.

తొలినాళ్లలో హ్యాండ్ కంపోజ్ చేసేవారు. దానిని ఒక చట్రంలో మనకు కావలసిన రీతిలో పేజీని మేకప్ చేసి, బిగించేవారు. ఫొటోలను 'బ్లాక్'ల రూపంలో తయారుచేయించి, పేజీల్లో అమర్చేవారు. అలా బిగించిన దానిని 'ఫ్లాట్‌బెడ్ రోటరీ' ప్రింటింగ్ మిషన్‌లో అమర్చి, ముద్రించేవారు. ఇది చాలా కష్టతరమైన ప్రక్రియ. మేకప్ చేసేటప్పుడు కాలానికి కాలానికి మధ్యన చెక్క బద్దెలను వేసేవారు. అవి మిషన్ రన్నింగ్‌లో ఉన్నప్పుడు ఫ్రేమ్ ఏమాత్రం వదులైనా పైకి లేచి అక్షరాలతో పాటు అవీ ప్రింట్ అయ్యేవి. అటువంటి క్లిష్టమైన ప్రక్రియనూ 'ప్రజాశక్తి' నిర్వహించింది.

1983 మే 1, సుందరయ్యగారి జన్మదినాన అధునాతనమైన బంధు ఆఫ్‌సెట్ మిషన్‌ను నెలకొల్పి తెలుగు దినపత్రికల ప్రింటింగ్‌లో నూతనత్వం సాధించింది. ఆఫ్‌సెట్ మిషన్ వచ్చిన తరువాత ప్రీప్రెస్‌లో కొంత సులువు ఏర్పడింది. కంపోజ్ చేసిన దానిని ఫ్రేమ్‌లో మనకు కావలసిన రీతిలో మేకప్ చేసి తరువాత దానిని చిలక మిషన్ (తొలి తరం ప్రింటింగ్ మిషన్)పై వుంచి సెలోఫెన్ పేపర్‌పై ప్రింట్ చేసి దానిని ప్లేట్ మేకింగ్‌కు పంపేవారు. ప్లేట్ మేకింగ్‌లో ఆ సెలోఫెన్ పేపరును అల్యూమినియం ప్లేట్‌పై ఎక్స్‌పోజ్ చేసి కెమికల్స్‌తో కడిగి ప్రింటింగ్ మిషన్‌కు ఇచ్చే వారు. ఆ ప్లేట్స్‌ను బిగించి ప్రింటింగ్‌కు ఉపక్రమించేవారు.

19వ శతాబ్దం మొదటి దశకంలో కొనుగొనబడిన కంప్యూటర్ మొదటి దశలో చిన్న లెక్కలను, ఎక్కువ ఇన్ఫర్మేషన్‌ను దాచుకునే స్టోర్ రూమ్‌గా ఉపయోగపడేది. ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్)లో విండోస్ ప్రవేశించేవరకూ కంప్యూటర్ వాడకం కష్టతరంగా వుండేది. మేధావులకే పరిమితమైన కంప్యూటర్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రవేశించిన తరువాత సామాన్యులకు చేరువైంది. కంప్యూటర్ పని విధానం కూడా వంద రెట్లు మెరుగయ్యింది.

కంప్యూటర్ మన దేశంలో వినియోగంలోకి వచ్చిన తరువాత వివిధ దినపత్రికల్లో కంప్యూటర్ల వాడకం ప్రారంభమైంది. 1990లో ప్రజాశక్తిలో కంప్యూటర్ల వాడకం మొదలైంది. డిటిపి (డెస్క్‌టాప్ పబ్లిషింగ్)కి శ్రీకారం చుట్టడమే కాకుండా దినపత్రిక రంగంలో అనేక నూతన ఒరవళ్లకు



బంధు ఆఫ్‌సెట్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న బి.టి. రణదివె, పుచ్చలపల్లి సుందరయ్య, జోగారావు

ఆద్యురాలైంది. కంప్యూటర్ల వాడకం ఇతర దినపత్రికల్లో వచ్చినా మ్యాటర్‌ను కంపోజ్ చేసి లేఔట్ ఆర్టిస్టులచే పేస్టింగ్ చేయించేవారు. అలాంటి అవసరం లేకుండా కంప్యూటర్‌లోనే తొలుత పేజీ మేకప్ చేసిన ఘనత ప్రజాశక్తిదే. ఆ తరువాత మిగతా దినపత్రికలు కూడా ఈ ఒరవడిని అందుకున్నాయి. ఆ రోజుల్లో ఆపిల్ కంప్యూటర్లు డిటిపి వర్క్‌కు అనుకూలంగా వుండేవి. 1.5 ఎంబి హార్డ్ డిస్క్‌తో (ఫ్లాపీతో సమానం) వున్న ఎస్ఇలు, ఎస్ఇలను ఆధారం చేసుకొని పనిచేసే ప్లస్‌లనే కంప్యూటర్లను వాడేవారు. ఆ కంప్యూటర్లపైనే పేజీలను కూడా పెట్టడం జరిగింది. కంప్యూటర్లు వాడకంలోకి వచ్చిన తరువాత మ్యాటర్ కొరత ఉండేది కాదు. హ్యాండ్ కంపోజ్‌లో ఒక మనిషి ఎనిమిది గంటల్లో చేసే పనిని దీని ద్వారా రెండుగంటల్లోనే చేసేవారు. అలాగే ఫొటోల బ్లాక్ సిస్టమ్‌పోయి పేజీలోనే ఫొటోను ఇన్‌సెర్ట్‌చేసే పద్ధతి వచ్చింది. ఆపిల్ లేజర్ ప్రింటర్ల సహాయంతో మేకప్ చేసిన పేజీ ఫైనల్ అవుట్‌పుట్‌ను ట్రేసింగ్ ఫిల్మ్‌మీద ఇచ్చి ప్లేట్ మేకింగ్‌కు పంపేవారు. దీని వలన పనిలో సౌలభ్యం ఏర్పడింది. దీంతో కొత్తగా ఎడిషన్లను పెట్టడం తేలికైంది. 1994లో హైదరాబాద్‌లో ప్రజాశక్తి రెండో ఎడిషన్ ప్రారంభమైంది.

మిగతా దినపత్రికలన్నీ పాయింట్ టు పాయింట్ నెట్‌వర్క్, ఉపగ్రహ బ్రాండ్‌విడ్త్‌లను ఉపయోగించినా, ప్రజాశక్తి అతి తక్కువ ఖర్చుతో టెలికమ్యూనికేషన్ సిస్టమ్‌ను నిర్వహిస్తోంది. అతి ఖరీదైన సిటిపి (కంప్యూటర్ టు ప్లేట్) టెక్నాలజీని మిగతా దినపత్రికలు ఉపయోగించినా ఎప్సన్ ఇంక్‌జెట్ (పోసిజెట్), లేజర్ ప్రింటర్లను ఉపయోగించి ప్రింటింగ్‌ను మిగతా వారితో పోటీగా తీసుకురాగలుగుతోంది. పరిమిత వనరులతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో అన్నివేళలా ప్రజాశక్తి ముందుంది.

ఈ రోజు తొమ్మిది ఎడిషన్లు, 23 జిల్లా కేంద్రాలు (25 ట్యాబ్లాయిడ్‌లతో), 90 పిసి సెంటర్లతో అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. మొదట హైదరాబాద్‌లో కలర్ ప్రింటింగ్ ప్రారంభించి ఇప్పుడు ఐదు ఎడిషన్లలో కలర్ మిషన్లను కలిగివుంది. మిగతా ఎడిషన్లలో కూడా కలర్ ప్రింటింగ్ సన్నాహాలు చేస్తూ కలర్ ప్రింటింగ్‌తో ప్రజాశక్తి అభిమానులకు చేరువైంది.



పేజీ పెట్టిస్తున్న వి.ఆర్.బొమ్మారెడ్డి

రెండో ప్రపంచ యుద్ధానంతరం రష్యా, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం ఏర్పడింది. ప్రపంచం నలుమూలలా ఉన్న అమెరికన్ సైన్యాలను సమన్వయ పరచటం కోసం చేసే ప్రయత్నంలో కనుగొన్న గొప్ప సాంకేతిక ముందడుగే ఇంటర్నెట్. దీని ఉపయోగాలు ఎలా వున్నాయో మనకందరికి తెలిసిన విషయమే. ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మలిచినటువంటి ఇంటర్నెట్ రాష్ట్రంలో ప్రవేశించిన తొలినాళ్లలోనే దాన్ని విస్తృతంగా ఉపయోగించుకుంది. ప్రజాశక్తి ప్రస్తుతం లీజ్డ్ లైన్ ఇంటర్నెట్ ద్వారా ఇఆర్‌పి ఆన్‌లైన్ ప్రోగ్రాం, ఎఫ్‌టిపి సర్వర్‌ను నిర్వహిస్తోంది.

దినపత్రికలన్నీ ఫేసిమిలీ సదుపాయాలను ఉపయోగిస్తున్న సమయంలో అతి తక్కువ ఖర్చుతో మోడెం లైన్ల ద్వారా పేజీలను సైతం ట్రాన్స్‌మిట్ చేసింది. కొంత కాలం పాయింట్ టు పాయింట్ లీజ్డ్ లైన్ల ద్వారా ఫైల్స్‌ను ట్రాన్స్‌మిట్ చేసింది. తరువాత కాలంలో బ్రాడ్‌బాండ్ ఇంటర్నెట్ విరివిగా వినియోగంలోకి వచ్చాయి. వీటి ఆధారంగా ఎఫ్‌టిపిని వినియోగిస్తూ సమర్థవంతంగా పని చేస్తున్నాయి. ఇంటర్నెట్ విరివిగా వాడకంలోకి రాని కాలంలో టివి గ్రాబింగ్ ద్వారా అరుదైన ఫొటోలను సేకరించి పబ్లిష్ చేసింది.

సుదూర ప్రాంతాల్లో ఉన్న అభ్యుదయవాదులకు ప్రజాశక్తిని అందించాలనే ఉద్దేశంతో 20వ వార్షికోత్సవం సందర్భంగా 2001లో ఇంటర్నెట్ ఎడిషన్ ప్రారంభించింది. తాజా సమాచారంతో పాటు అభ్యుదయ భావాలకు సంబంధించిన సమాచారం దీనిలో పొందుపరుస్తున్నారు. వివిధ శీర్షికలతో విభిన్నమైన కథనాంశాలతో ఈ సైట్‌ను తీర్చిదిద్దడం జరిగింది. వినూత్న రీతిలో ఒపీనియన్ పోల్ పేరిట పాఠకుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. టివి మూవీ పేరిట సినిమా వార్తలు, వివిధ సినిమాల సమీక్షలు, ఉత్సవాలు, సినీ ప్రముఖుల ఇంటర్వ్యూలు, స్టిల్స్ పొందుపర్చబడ్డాయి. ఆణిముత్యాల పేరిట అలనాటి చిత్రాల సమాచారం, ఆనాటి తారల జీవిత చరిత్రలు ఇవ్వబడ్డాయి. చరిత్ర పేరిట ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమం ఇవ్వబడింది. నిరుద్యోగులకు కాంపిటీషన్ మెటీరియల్, వ్యాపార వర్గాలకు కావలసిన సమాచారం బిజినెస్ పేరిట ఇవ్వడం జరుగుతోంది. సైద్ధాంతిక సమాచారాన్ని మార్క్సిస్టు పేరిట ఇస్తున్నారు. పాఠకుల సౌకర్యార్థం ఆన్‌లైన్ ఎడిషన్‌ను ఫాంట్ రూపంలోకి మార్చారు. 2009లో అత్యాధునిక రూపం సంతరించుకుని పాఠకుల మన్ననలను పొందుతోంది. 2010లో సెల్‌లో ఇంటర్నెట్ సౌకర్యం వున్న వారు ప్రజాశక్తిని చూసుకొనే విధంగా రూపొందించడం జరిగింది. ఈ ఇంటర్నెట్ ఎడిషన్ సుదూర ప్రాంతాల్లో ఉండే తెలుగు పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. దీనిని మరింత సమర్థవంతంగా వినియోగంలో తేవడానికి యాజమాన్యం కృషి చేస్తోంది.

బి.ప్రసాద్

పెరుగుతున్న నిరుద్యోగం... పాలకుల నిర్లక్ష్యం

ఒకవైపు ప్రపంచ ఆర్థిక సంక్షోభంతో రోజురోజుకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటడంతో సామాన్యుడు జీవించడమే అసాధ్యంగా ఉంది. చదువుకున్న యువత, శక్తి ఉండీ పనిలేని గ్రామీణ యువత లక్షల్లో ఉంది. వీరికి ఎటువంటి ఉపాధీ చూపకుండా పాలకులు తమ బాధ్యత నుండి పక్కకు తప్పుకుంటున్నారు. దీనివల్ల యువత విచ్ఛిన్న, సంఘవ్యతిరేక కార్యకలాపాల విషకౌగిలిలో చిక్కుకుంటోంది. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, ఉపాధ్యాయులు లేరని కొన్ని, విద్యార్థులు లేరని కొన్ని పాఠశాలలనే మూసివేయడానికి ఏలికలు సిద్ధపడుతున్నారు. ఎవరికీ ఉపయోగపడని పథకాలు ఎన్ని ఉండి ఏం లాభం? ఏలినవారు కార్పొరేట్‌లకు పట్టంగడితే యువతకు ఒరిగేదేమిటి? ఎపిపిఎస్‌సి వంటి సంస్థలు అక్రమాలకు ఆలవాలమైతే లాభపడేదెవరు? అందుకే నేటి యువత వీటన్నిటినీ నిలదీయాలి. ఉపాధి కోసం ఉద్యమించాలి.



ప్రపంచ ఆర్థికమాంద్యం ఉపాధి అవకాశాలను రోజు రోజుకు కుదింపజేస్తోంది. ఉన్న ఉద్యోగాలు ఎప్పుడు పోతాయో తెలియక మధ్యతరగతి యువత ఆందోళన చెందుతోంది. మరోవైపు ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు దేశంలోని సాధారణ ప్రజల జీవితాలనే అతలాకుతలం చేస్తున్నాయి. వీటి ప్రభావం రాష్ట్ర ప్రజానీకంపై ఉండదని బాకాలూదిన కాంగ్రెస్ పాలకుల ప్రచారం ఒట్టిదేనని వివిధ సర్వేల రిపోర్టులు చెపుతున్నాయి. "2007 తరువాత ఏర్పడిన ఆర్థికమాంద్యం వల్ల ఉద్యోగాల కోసం అప్లై చేసుకుంటున్న దరఖాస్తులకు, లభించే ఉద్యోగాల సంఖ్యకు మధ్య నిష్పత్తి 0.73 శాతం నుండి 0.63 శాతానికి పడిపోయిందని, రాష్ట్రంలో ప్రతి వెయ్యిమందిలోనూ 67 మంది నిరుద్యోగులుగా ఉన్నారు. పట్టణ ప్రాంతంలో వీరి సంఖ్య కొంత తక్కువగా 42 మంది మాత్రమే ఉన్నారని 2009-10 జాతీయ నమూనా సర్వే వెల్లడించింది. రాష్ట్రంలో 4.1 శాతంగా ఉన్న నిరుద్యోగుల రేటు 4.3 శాతానికి పెరిగిందని పేర్కొనటం ఆందోళన కలిగిస్తోంది.

2009 నాటికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల్లో తమ పేర్లను నమోదు చేసుకున్న నిరుద్యోగులు రాష్ట్రంలో 19,42,845 మంది ఉన్నారు. 2008-09 మధ్య ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా 12,748 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లను విడుదల చేయగా వీటికి 2,58,374 అప్లయ్ చేసుకున్నారు. వీటిల్లో 1,132 పోస్టులను మాత్రమే భర్తీ చేసి, ప్రభుత్వం చేతులు దులుపుకుందని 2008-09 ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వే పేర్కొనటం చూస్తేనే ఉపాధి కల్పనపై పాలకులకున్న చిత్తశుద్ధి ఏమిటో చెప్పకనే అర్థమవుతుంది. అంతేకాదు 1994-2004 మధ్యకాలంలో ఉపాధి కల్పన పెరుగుదల రేటు జాతీయస్థాయిలో 1.89 శాతం ఉంటే రాష్ట్రంలో 1.44 శాతమే ఉంది. 2000-2005 మధ్య ఇది మరింత దిగజారింది. ఆలిండియా స్థాయిలో 4.42 శాతంగా ఉంటే రాష్ట్రస్థాయిలో 2.65 శాతంగా మాత్రమే నమోదైందని చెప్పిన ఆర్థిక సర్వే రిపోర్టుకు మన పాలకులు ఏం సమాధానం చెపుతారు?

ఎన్నికల ముందు రాజకీయపార్టీలు చేస్తున్న వాగ్దానాలకు, అధికారం చేపట్టిన తరువాత ఉద్యోగాల కల్పనలో పాలకులు అనుసరిస్తున్న విధానాలకు ఎక్కడా పొంతన లేదు. ఫలితంగానే చదువుకున్న నిరుద్యోగులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయాల్లో తమ పేర్లను నమోదు చేయించుకోవడానికి గడప కూడా తొక్కడం లేదు. "మేం అధికారంలోకొస్తే వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా వున్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ఎస్సీ, ఎస్టీ 50 వేలు, బీసీ 70 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను అధికారంలోకొచ్చిన ఆరు మాసాల్లో భర్తీ చేస్తాం. ప్రతియేటా డిఎస్‌సి ద్వారా టీచరు పోస్టులను భర్తీచేస్తాం. ఎపిపిఎస్‌సి ద్వారా ప్రతియేటా 10 వేల ఉద్యోగాల కల్పన,

రాజీవ్ యువశక్తి ద్వారా ప్రతి సంవత్సరమూ లక్ష మందికి స్వయం ఉపాధిని కల్పిస్తాం. రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా సంవత్సరానికి లక్ష మందికి చొప్పున 2010కల్లా 25 లక్షల మందికి శిక్షణనిచ్చి ఉపాధిని కల్పిస్తాం. సెజ్‌ల ద్వారా 4.7 లక్షల మందికి ఉద్యోగాల కల్పన చేస్తాం" అని కాంగ్రెస్ పార్టీ యువతకిచ్చిన ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. రెండోసారి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పాలకులు రాజీవ్ యువశక్తి, రాజీవ్ ఉద్యోగశ్రీ, యువజన, క్రీడా సర్వీసుల శాఖలను బోర్డులకే పరిమితం చేశారు. వాటికి నామమాత్రంగా కేటాయించిన నిధులను కూడా పాలకులు విడుదల చేయకపోవడంతో వాటిని శాశ్వతంగా మూసివేయనున్నారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. సెజ్‌ల పేరుతో పచ్చని పొలాలను నాశనం చేసి రైతుల నుండి 17,031 ఎకరాల భూమిని సేకరించి, బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిన పాలకులు రాష్ట్రంలో 17 వేల మందికి కూడా ఉపాధిని చూపకపోవడం దారుణమైన విషయం. చాలీచాలని వేతనాలతో ఆధునిక కట్టుబానిసలుగా కార్పొరేట్ యాజయాన్యాలతో వెట్టిని చేయించే కొత్త సంస్కృతికి కాంగ్రెస్ పాలకులు శ్రీకారం చుట్టారు. కార్పొరేట్ సంస్థలు విదిలించిన ఎంగిలి మెతుకులకు ఆశపడి, సెజ్‌ల ఏర్పాటుకిచ్చిన భూములు నేడు ఇళ్ళ ప్లాట్లుగా దర్శనమిస్తుంటే కాంగ్రెస్ పాలకులు గుడ్లప్పగించి చూస్తున్నారు. రానున్న మూడేళ్ళలో కొత్తగా వచ్చే ఐటి పార్కుల ద్వారా 10 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని స్వయంగా ముఖ్యమంత్రి రోశయ్యే ప్రచారం చేయడం నిరుద్యోగులను మోసం చేయడమే. అంతేకాదు రైతుల భూములకు ఎసరు పెట్టబోతున్నారన్న మాట. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్దిత గడువులోపల సెజ్‌ను ఏ కార్పొరేట్ సంస్థలైతే ప్రారంభించవో వాటికి కేటాయించిన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొని, రైతులకు అప్పగించాలి. అన్నిరకాల సెజ్‌లలోనూ కార్మికచట్టాలు, నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి. ఇందుకోసం ప్రత్యేకచట్టాన్ని శాసనసభలో తేవాలి. ఉద్యోగ భద్రతకు, ప్రయివేట్ రంగంలో పెరుగుతున్న విద్యా-ఉపాధి అవకాశాల్లో బలహీనవర్గాల రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో సమగ్రచట్టాన్ని తెచ్చేలా ఒత్తిడి పెంచే పోరాటాలకు యువత సన్నద్ధం కావాలి.

పాఠశాలల్లో విద్యార్థులకు బోధించడానికి లక్షల్లో టీచర్లు అవసరం ఉన్నా, మెగా డీఎస్సీ-2008 ద్వారా నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం 52,665 టీచరు పోస్టుల భర్తీని తొక్కిపట్టి, నిరుద్యోగులను దగా చేసింది. మరోవైపున ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్లతోనే దగా చేస్తున్నది తప్ప, ఉద్యోగ నియామకాలను చేపట్టడం లేదు. 2007లో ఎపిపిఎస్‌సి విడుదల చేసిన 20 కేటగిరీలోని 1468 గ్రూప్-2 పోస్టులు, 2008లో వేసిన 1100 జూనియర్ లెక్చరర్స్, అసిస్టెంట్ మోటరు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల 200 పోస్టులు ఇప్పటికీ భర్తీకి నోచుకోలేదు. అరకొరగా చేపడుతున్న ఉద్యోగ నియామకాలు కోట్లు కుమ్మరిస్తే తప్ప ర్యాంకర్లకూ పోస్టింగ్ ఆర్డర్లు అందడంలేదు. డబ్బుల్లేకుంటే ఉద్యోగాలకు అనర్హులమనే చర్చ అభ్యర్థుల్లో జరుగుతున్న తరుణంలో 4561 ఖాళీపోస్టుల భర్తీకి 34 రకాల నోటిఫికేషన్లు విడుదల చేయబోతున్నట్లు ఎపిపిఎస్‌సి ఛైర్మన్ హడావుడి చేయడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో అమాత్యులకే ఎరుక. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాల్సిన ఎపిపిఎస్‌సి నేడు రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి కేంద్రంగా మారింది. నల్లడబ్బును తెల్లడబ్బుగా మార్చే ఏజెన్సీగా మారిపోయింది. ఎపిపిఎస్‌సి నియామకాల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించడం చూస్తేనే అవినీతి ఎంత తారాస్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఇది ఉపాధికల్పనా కేంద్రంగా మారాలంటే బోర్డును తక్షణం ప్రక్షాళనం చేయాలి. బోర్డు సభ్యుల్లో రాజకీయ నిరుద్యోగులకు తావులేకుండా ఉండాలి. వివిధ శాఖల్లో భర్తీకాకుండా పడివున్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గురించి గానీ, 1999 నుండి భర్తీకి నోచుకోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్‌లాగ్ పోస్టుల గురించిగానీ నోరు మెదపడంలేదు. అటువంటి కాంగ్రెస్ తమది బలహీన వర్గాల సంక్షేమ ప్రభుత్వమని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. దీనికి ప్రధానకారణం ప్రభుత్వశాఖల్లో ఏర్పడుతున్న ఖాళీలను గుర్తించి, ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయడానికి యుపిఎస్‌సిలాగా మన రాష్ట్రంలోనూ ఉద్యోగ నియామకాలకు ప్రత్యేక క్యాలండర్, మెకానిజం, లక్ష్యం లేకపోవడమే.

మన రాష్ట జనాభా ఎనిమిది కోట్లు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన లెక్కల ప్రకారం ఓటర్లు 5.85 కోట్లు. వీరిలో యువతీ, యువకులు మూడోవంతు ఉన్నారు. 18-29 సంవత్సరాల వారు 1.85 కోట్లు కాగా, 30-39 మధ్య 1.30 కోట్ల మంది ఉన్నారు. 18ఏళ్ళలోపు వారు 2010లో 10వ తరగతి 10,62,812 మంది ఉన్నారు. ఇంటర్ 15 లక్షలు, పాలిటెక్నిక్ 24వేలు, ఐటిఐ 35 వేల మంది ఉత్తీర్ణులై, ఉన్నత చదువుల కోసం పరుగెడుతున్నారు. వీరుకాక గ్రామీణ ప్రాంతంలో శక్తి ఉండి పనిలేక నిరుద్యోగులుగా కోటి మంది పైగా యువతీ, యువకులున్నారు. వీరి ఓట్లకు గాలం వేయడానికి ఎన్నికల్లో వాగ్దానాలను కుమ్మరిస్తున్న పాలకులు లక్షలు ఖర్చుపెట్టి వివిధ కోర్సులను పూర్తిచేసుకొని బయటికొస్తున్న నవతరం భవిష్యత్‌కు దారి చూపే విధానాలను చేయడం లేదు. వారికున్న శక్తియుక్తులు, సామర్థ్యం, సృజనాత్మకతను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం చేసుకోగల్గిన ప్రణాళికలను రూపొందించడంలో మన పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. మార్కెట్‌లో డిమాండ్, తల్లిదండ్రులను, యువకులను ఆకర్షిస్తున్న కోర్సు 'ఇంజనీరింగ్'. దీన్ని పూర్తిచేసుకొని రాష్ట్రంలో రెండు లక్షల మంది బయటికొస్తున్నారు. మార్కెట్‌లో ఉపాధిని పొందుతున్నవారు వీరిలో కేవలం నాలుగు శాతమే. సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ విధానాల మూలంగా ఉపాధి-ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయని కాంగ్రెస్ పాలకులు చేసుకుంటున్నది గోబెల్ ప్రచారమే. దానికి ఇదే నిదర్శనం. సంఘటిత రంగం కుదించుకుపోయి అసంఘటితరంగం పెరుగుతోంది. 61వ శాంపిల్ సర్వే ప్రకారం 2004-05లో దేశంలో 45 కోట్ల మంది కార్మికులుంటే వారిలో 39.5 కోట్ల మంది అసంఘటితరంగంలోనే పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికులు యువకులు, ఉన్నత విద్యను అభ్యసించిన వారేనని పేర్కొంది. 'పేదరికం, నిరుద్యోగ కారణంతో రాష్ట్రంలో సగటున ఆరుగురు చనిపోతున్నారని యాక్సిడెంటల్ డెత్ మరియు సూసైడ్ ఇన్ ఇండియా -2008 రిపోర్టు పేర్కొంది. దీన్నిబట్టి చూస్తే రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ తీవ్రతకనుగుణంగా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించటంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారనేది సుస్పష్టం. యువతలో పెల్లుబుకుతున్న అసహనం, ఆక్రోశావేదనలు ఉగ్రరూపం దాల్చకుండా పక్కదారి మళ్లించడానికే పాలకులు కుల, మత, ప్రాంతీయ ఉద్యమాలను ప్రోత్సహిస్తున్నారు. పనిచేసే చోటనే వీక్ అండ్ పార్టీలు, పబ్స్, రిసార్ట్స్, క్లబ్స్ వంటి విషసంస్కృతులకు, దిగుమతి చేసుకుంటున్న అశ్లీల సినిమాలు, సాహిత్యం, అంతర్జాలంలో అశ్లీల సైట్స్‌కు బానిసలయ్యేలా పాలకులు, యాజమాన్యాలు కూడబలుక్కొని యువతకు ఎరవేస్తున్నారు. వీటిని నియంత్రించేందుకు చట్టం తేవాలనే డిమాండ్‌ను పాలకులు పెడచెవిన పెడుతున్నారు. ఈ విధానాలపై విరక్తి చెందిన కొందరు యువకులు ఉగ్రవాదం, తీవ్రవాదం, నక్సలిజం వంటి విచ్ఛిన్నకర ఉద్యమాల ఉచ్చులో కూరుకుపోతున్నారు. పాలకవర్గ పార్టీలు తమ పబ్బం గడుపుకోడానికి ఆడుతున్న ఆటలో రాష్ట్ర భవిష్యత్‌కు ఉపయోగపడాల్సిన యువశక్తి బలైపోతోంది.

'ఉన్న ఉద్యోగులను కుదించాలి, ప్రభుత్వసంస్థల నిర్వాహణ భాధ్యతల నుండి ప్రభుత్వం క్రమంగా తప్పుకోవాలి' అన్న ప్రపంచబ్యాంకు షరతులను తు.చ తప్పక అమలుకు కాంగ్రెస్ పాలకులు పూనుకుంటున్నారు. ఫలితంగానే ఉపాధికల్పన, ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, థర్డ్ పార్టీలు, తాత్కాలిక వంటి విధానాలకు శ్రీకారం చుట్టింది. ఉన్న ఉపాధి అవకాశాలను కుదించడంతో పాటుగా ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తోంది. గత ఏడాది వరకు వయోజనుల్లో అక్షరాస్యత పెంపులో కీలకపాత్రను పోషించిన 21,653 నిరంతర విద్యాకేంద్రాలను మూసివేశారు. దానిలో పనిచేస్తున్న 37,096 మంది విద్యా ప్రేరక్‌లను, 2,245 మంది నోడల్ ప్రేరక్‌లను ఇంటికి పంపేశారు.

2006-2009 మధ్య విద్యార్థులు లేరనే సాకుతో 12,158 ప్రభుత్వ పాఠశాలను మూసివేసిన కాంగ్రెస్ పాలకులు ఈ కాలంలోనే వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 64,848 మంది విద్యావాలంటీర్లను 38 వేలకు కుదించి వేశారు. సహకార చక్కెర మిల్లులను మూసివేయడానికి, పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యం పేరుతో మధ్యాహ్నం భోజనం, సంక్షేమ హాస్టళ్ళల్లో భోజనం, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల నిర్వాహణను ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి. అప్పుడే ఉపాధి అవకాశాలను దక్కించుకోగలం.

(రచయిత డి.వై.ఎఫ్.ఐ. రాష్ట్ర అధ్యక్షులు)

ఎం.సూర్యారావు

విద్యార్థి ఉద్యమం ముందున్న సవాళ్లు

స్వాతంత్రోద్యమ కాలంనాటితో పోల్చుకున్నా లేదా సోషలిస్టు ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాలంతో పోల్చుకున్నా విద్యార్థి ఉద్యమాలు నేడు తగ్గినట్లు కనిపిస్తున్నాయి. ఇందులో కొంత వాస్తవం కూడా ఉంది. కాని సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తరువాత, ఆ మేరకు అమెరికా ప్రపంచంపై పట్టుపెంచుకొని, యూరప్, ఐరోపా, లాటిన్ అమెరికా దేశాలలో సరళీకరణ విధానాల పేరుతో అమెరికా విధానాలు అమలవుతున్న కొద్దీ విద్యార్థి ఉద్యమాలు తగ్గుముఖం పట్టాయి. ఆ ప్రభావం 1990 సంవత్సరంలో భారతదేశంపై కూడా పడింది. అంతవరకూ దేశంలో విద్యార్థి ఉద్యమాల ప్రభావం ఎక్కువగా ఉండేది. 1992లో మన రాష్ట్రంలో మెడికల్ ఫీజులు, కోటాకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ఫలితంగా ప్రభుత్వమే కూలిపోయింది. అంత ఉవ్వెత్తున లేచిన ఉద్యమాలు తర్వాత కాలంలో తగ్గుముఖం పట్టడానికి ప్రపంచవ్యాప్తంగా వచ్చిన సరళీకరణ ఆర్థిక విధానాలే ప్రధాన కారణం.

విద్యార్థులపై నిర్బంధం

సరళీకరణ విధానాలు ప్రారంభమైన తర్వాత సేవారంగాలన్నీ వ్యాపార రంగాలుగా మారాయి. విద్య సరుకుగా రూపాంతరం చెందడం, మానవతా విలువలు, విజ్ఞానం సర్వం డబ్బు మయం కావడం. డబ్బుంటే ఏదైనా సాధించవచ్చని ప్రచారం చేయడంతో మానవ సంబంధాలన్నీ డబ్బు సంబంధాలుగా మారాయి. అందులో భాగంగానే విద్యారంగంలో ప్రయివేటీకరణ ప్రారంభమైంది. దేశంలో 1991నుండి ప్రయివేట్‌రంగం ప్రారంభమైతే విద్యారంగంలో 1987లోనే ఆ బీజాలు పడ్డాయి. అప్పటి నుండి క్రమేణా విద్యారంగం ప్రభుత్వరంగం నుండి ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి మారింది. విద్యారంగంలోనూ ప్రభుత్వం నూతన టెక్నికల్ కళాశాలలు, ఐఐటీ వంటి విద్యాసంస్థలు రావడం జరిగింది. టెక్నికల్ విద్యానభ్యసిస్తేనే ఉపాధి అవకాశాలు దొరకడం. దానికి తగ్గట్టుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నవోదయ, గురుకులం వంటి విద్యాసంస్థలు ప్రారంభించడం సామాజిక తరగతుల విద్యార్థులను కూడా ఆ దిశగా ప్రోత్సహించాయి. అప్పుడప్పుడే విస్తరిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల్లో సామాజిక కోర్సులను కాకుండా సాంకేతిక విద్యకు తోడ్పడే కోర్సులను ప్రవేశపెట్టడం, చివరకు సామాజికశాస్త్రాలు లేకుండా చేయడం. చరిత్ర చదవడం అంటే మనకు చరిత్ర ఉండదని ప్రచారం చేశాయి. చదువంటే విజ్ఞానం కోసం కాదు. ఉద్యోగం కోసమే. అది సాధించాలంటే ఎంత ఖర్చైనా భరించి కొనుక్కోవాలి. దీన్ని మరింత బలపరుస్తూ మీడియా ఊదరగొడుతూనే ఉంది. జాతీయోద్యమ కాలం నుండి ఉన్నవారికి ఈ విధానాలపై సహజంగానే వ్యతిరేకత ఉంటుంది. కానీ ఈ విధానాల్లో పుట్టినవారు, వీటి ద్వారా ఉపాధి పొందిన వారు నేడు ఎక్కువ మంది ఉన్నారు. ఆ పోరాటస్ఫూర్తి నేడు ఇనుమడించింది. ప్రభుత్వమే సేవారంగాల బాధ్యత తీసుకుంటే ఎంత బాగా అభివృద్ధి చేయొచ్చో చూపించే ప్రభుత్వాలు నేడు ప్రపంచంలోనే లేవు. ఫలితంగా ఈ విధానాలలో పుట్టి పెరిగిన వారు సమస్యలన్నా, పోరాటాలన్నా తమకు సంబంధం లేనివనుకుంటున్నారు. 'పనీపాటాలేనివారు చేస్తారన్న' ప్రచారమూ చూస్తూనే ఉన్నాం. ఒకవేళ చేస్తే కుల సంఘాలను పుట్టించి, పెంచి పోషించడం; వ్యక్తులతో కావాలనే పోరాటాలు చేయించడం జరుగుతుంది. ఇవన్నీ విద్యార్థులను ఉద్యమాల నుండి పక్కదారి పట్టిస్తున్నాయి. దీనికితోడు ప్రజాస్వామ్యానికి కేంద్రాలుగా

ఉన్న యూనివర్శిటీలలో గొడవలు జరుగుతున్నాయన్న పేరుతో ఎన్నికలు రద్దుచేసి, ప్రజాస్వామ్య వాతావరణాన్నే లేకుండా చేశారు. ఇవన్నీ విద్యార్థులను సామాజిక, రాజకీయాంశాల నుండి వేరుచేయడమే.

రాజకీయాలలో రౌడీలను, గూండాలను, అవినీతివరులను ప్రవేశపెట్టారు. ఎన్నికల్లో ప్రజా సమస్యలు, అభివృద్ధి ఎజెండాతో కాకుండా మందు, డబ్బును ప్రవేశంపెట్టారు. ఈ ధోరణులు కేంద్రంలో ఎన్‌డిఏ అధికారంలోకి వచ్చిన తరాత ఇంకా పెరిగాయి. సామాజిక శాస్త్రాలను రద్దు చేయడం, మూఢనమ్మకాలను పెంచి పోషించే జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలను యూనివర్శిటీలలో ప్రవేశపెట్టడం, మహారాష్ట్రలో పాఠశాల స్థాయిలో విజ్ఞానాన్ని నేర్పే 3500 విజ్ఞానకేంద్రాలను రద్దు చేయడం. వాటి స్థానంలో సరస్వతి శిశమందిర్, విజ్ఞానభారతి వంటి వాటిని నెలకొల్పడం. తత్ఫలితంగా మత విశ్వాసాలను, మూఢనమ్మకాలను కలిపి దేశభక్తి పేరుతో మత సామరస్యాన్ని చెడగొట్టడం వంటి విధానాలు పెల్లుబికాయి. దీనిలో భాగంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధానాలనే అమలుచేయడంలో ఒకడుగు ముందే ఉంది. విద్యార్థులకు రాజకీయాలు వద్దని ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న విద్యార్థిసంఘాన్నే రద్దు చేసింది. చరిత్ర, రాజనీతిశాస్త్రం వంటి కోర్సులను రద్దుచేసింది. మార్కులు, ర్యాంకులే విజ్ఞానానికి కొలబద్దగా మార్చింది. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయలేదు. ప్రభుత్వ ఉద్యోగాలపై నిషేధం విధించింది. ఉన్న ఉద్యోగులను తొలగించడంతో పాటు అక్కడక్కడా అరకొర పోస్టులకు నోటిఫికేషన్ ప్రకటించింది. వాటిలో ఉద్యోగం సంపాదించేవారు తెలివైనవారని, మిగతావారు సోమరులని ప్రచారం చేసింది. ఇక్కడ ఉన్న మోసం ఏమంటే చదువుకున్న వారి సంఖ్య పెరిగింది. కొత్త ఉద్యోగాలు లేవు. పాతవి కుదించబడ్డాయి. కాబట్టి 100 పోస్టులు ప్రకటిస్తే 100 మందినే ఎంపిక చేస్తారు తప్ప 1000 మంది రాస్తే వారందరినీ ఎంపిక చేయరు. కాబట్టి ఎన్ని వంకలు పెట్టయినా, వారికి కావాల్సిన వారిని మాత్రమే ఎంపిక చేస్తారు. అంతేకానీ రానివారు మొద్దులు, ఎంపికైన వారు తెలివైనవారు అని కాదు. కాని ఈ నిజాన్ని చెప్పకుండా ఆ తప్పును విద్యార్థుల మీదకు నెట్టేస్తోంది. ఇదే కోర్సులకు కూడా వర్తిస్తుంది. దీంతో విద్యార్థులు అత్మన్యూనతకు లోనై, ఆత్మహత్యలకు పూనుకుంటున్నారు. ఇంకో భాగం చదువుకుని బయటికొస్తున్న వారిని సమాజం గురించి ఆలోచించకుండా కళాశాలంటే ప్రేమలకు నిలయం, దానికోసమే ఆందోళనలు చేయాలి తప్ప సమస్యలపైన కాదని చెబుతున్నాయి. దీనికితోడు సినిమాలలో అశ్లీలత యువతను చెడుమార్గం



పట్టిస్తోంది. కళాశాలలలో లెక్చరర్లను ఆటపట్టించడం, అమ్మాయిలను వేధించడమే పనన్నట్లు సినిమాలు చూపిస్తున్నాయి. ఏమైనా సమస్యలుంటే హీరో ఉండాలి తప్ప, ప్రజల ఐక్యత, విద్యార్థుల ఐక్యత వద్దని ప్రచారం చేస్తున్నాయి. చదువును కొనుక్కుంటున్నావు కాబట్టి, చదవడం పూర్తవగానే ఆ ఖర్చును లాభాల రూపంలో తిరిగి సంపాదించాలనే ఆలోచనను పెంచి పోషిస్తున్నాయి. అందుకే ప్రతి సంవత్సరమూ ఫీజులు పెంచుతున్నా దానిమీద కోపం కంటే చదువు పూర్తిచేసి ఏదో ఒక ఉద్యోగం సంపాదించడమే మార్గమని తల్లిదండ్రుల నుండి విద్యార్థులపై ఒత్తిడి అధికమవుతోంది.

ఈ అన్ని అంశాల్లోనూ ఎక్కడైనా 'నీవు, నీ సమాజం, సమాజ అభివృద్ధి' అనే అంశాలు కనిపించవు. ఇదే పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్శిటీల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నా, సమస్యలకు నిలయాలుగా మారినా, నిధులు కోత విధిస్తున్నా, ఫీజులు పెంచుతున్నా స్పందించపోవడానికి కారణం? వీటన్నింటి తాలుకా సారాంశం మనిషిని మనిషిగా కాకుండా యంత్రంగా తయారుచేయడం. సమాజం నుండి వేరు చేయడం. నీ స్వార్థం కోసమే చేయి అనే దృక్పథం కలిగిస్తోంది. వీటన్నింటిలో కొట్టుకుపోతోంది ప్రయివేట్ సంస్థల విద్యార్థులే కాదు. ప్రభుత్వ సంస్థల విద్యార్థులు కూడా. అయినా పేదరికం కారణంగా తెలివైన విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతూ స్పందిస్తున్నారు. ఈ స్పందించే విద్యార్థులను ఆందోళన లోనికి రానివ్వకుండా చేసేందుకు మెరిట్ పథకం, ఫీజుల పథకం, ఐఐటీ ఇంగ్లీష్ మీడియం చదువుల పేరుతో అడ్డుకుంటున్నారు. ఇన్ని అవరోధాల మధ్యా ఉద్యమాలు జరుగుతున్నాయంటే ఆర్థిక విధానాల ప్రభావంతో కొన్ని వర్గాలు నిర్లక్ష్యానికి గురవడమే. వీటి నుండి బయటపడడం కోసమే విద్యార్థి ఉద్యమాలు కూడా అన్నివర్గాల సమస్యలనూ పట్టించుకుంటూనే ఈ 'కొన్ని వర్గాలపై' ఎక్కువ కేంద్రీకరిస్తున్నాయి. గతంలో మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యమాల్లో ఉంటే ఆ ప్రభావం వేరుగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితి లేదు. ఈ విధానాల ఫలితంగా చదువులకు దూరమవుతున్నది, ప్రభుత్వ విద్య నిర్లక్ష్యానికి గురైతే చదువులు కోల్పోయేది దళితులు, గిరిజనులు, పేదలు మాత్రమే. అందుకే ఆ వర్గాల విద్యార్థులు కదులుతున్నారు. ఆ స్థాయిలోనే పోరాటాలు జరుగుతున్నాయి. ఈ ఉద్యమాలకు మీడియా ప్రాధాన్యత తగ్గించి, వాటిపట్ల మరింత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

ఈ సరళీకరణ విశ్వరూపం లాటిన్‌అమెరికా దేశాల్లో వలే భారత్‌పై ప్రభావం చూపిన రోజు విద్యార్థి అలోచిస్తాడు. విద్యార్థి ఉద్యమాల అవసరం తెలుస్తుంది. అది ఇప్పుడు అమెరికాలో, ఫ్రాన్సులో, లాటిన్ అమెరికాలో కూడా ఊహజనిత ప్రపంచం నుండి వాస్తవ ప్రపంచంలోకి వచ్చి ప్రభుత్వరంగ ప్రాధాన్యత, విద్యార్థి ఉద్యమాల ప్రాధాన్యత తెలుసుకుంటున్నారు. పోరాటాలు చేస్తున్నారు. ఆరోజులు మనకు కూడా దగ్గర్లోనే ఉన్నాయి. ఇప్పుడు జరుగుతున్న పోరాటాలు నేర్పుతున్న గుణపాఠం అదే.

(రచయిత ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర అధ్యక్షులు)

పి.చంద్రయ్య

సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కెవిపిఎస్

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంతో 1998 అక్టోబర్ రెండున ఏర్పడింది. కుల వివక్ష రూపాలు , సమస్యలను గుర్తించి వాటి నిర్మూలనకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అనేక పోరాటాలు నిర్వహించింది. అదే సమయంలో దళితులను, అభ్యుదయ వాదులందరినీ సమీకరించి ప్రతిఘటనోద్యమాలను నిర్వహిస్తోంది. దళితులతోపాటు ఇతర కులాల వారిపై కొనసాగే వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఏకులంలో పుట్టినా ఏరాజకీయ పార్టీలో వున్నా కులవివక్షను కులవ్యవస్థను నిర్మూలించాలని భావించేవారిని సంఘంలో చేర్చుకుంటోంది. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తోంది. భూమి, బడ్జెట్, దేశసంపదలో వాటాకోసం ప్రభుత్వ ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు మతంతో నిమిత్తం లేకుండా దళితులందరికీ అమలు చేయాలని పోరాడుతోంది. దళితుల ఐక్యతకు కృషి చేస్తున్నది. సామాజిక , ఆర్థిక సమానత్వం సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తోంది. అంతే కాకుండా ఏడున్నర వేల మంది కెవిపిఎస్ కార్యకర్తలతో 11 వేల గ్రామాల్లో సర్వేలు నిర్వహించింది. వివక్ష రూపాలను బహిర్గతం చేసింది. వివక్ష లేదని, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారనే వారు ఆత్మవిమర్శ చేసుకునేలా మీడియా ద్వారా ప్రచారం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారుల దృష్టికి దళితుల సమస్యలన్నింటినీ తెచ్చింది. సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు నిర్వహించింది. బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావుఫూలే తదితర సామాజికోద్యమ నాయకుల జయంతి, వర్ధంతుల సందర్భంగా దళితుల సామాజిక ఆర్థిక సమస్యలపై సెమినార్లు, చర్చాగోష్టులు , రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తుస్తోంది. అంబేద్కర్ నిర్వహించిన నాసిక్ దేవాలయ ప్రవేశ ఉద్యమాల స్ఫూర్తితో సంఘం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ప్రతిఘటనోద్యమాలు నిర్వహిస్తుంది. 2007 అంబేద్కర్ జయంతి సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి రాఘవులు నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలోని 20 మండలాలు 152 గ్రామాలు, 1000 కిలోమీటర్లు 14 రోజుల పాటు సామాజిక చైతన్య యాత్రలు నిర్వహించింది. 69 గ్రామాల్లో వివక్షకు వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాలు చేసింది. హోటళ్లలో రెండు గ్లాసులను ధ్వంసం చేసింది. దళితులను దగ్గరకు రానివ్వని బావుల్లో నీళ్ల తోడారు. అందరితో సమానంగా క్షవరం చేయించారు. స్మశానాల కోసం భూమిని స్వాధీనం చేసుకుని దళితులకు అప్పగించారు. ప్రతి ఏడాది జగ్జీవన్‌రామ్ జయంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్రలు నిర్వహిస్తుస్తున్నారు.

2008లో రాష్ట్రస్థాయిలో దళిత , గిరిజన , బలహీన వర్గాలు, విద్యార్థి, యువజన, కార్మిక, ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, అభ్యుదయ భావాలు గల వ్యక్తులతో కూడిన 75 సంఘాలు రాష్ట్ర స్థాయిలో కెవిపిఎస్ సామాజిక సైకిల్ యాత్ర కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. అదే తరహాలో జిల్లాల్లో 813 సంఘాలు భాగస్వాములయ్యాయి. ఇంకా కులవక్షకు వ్యతిరేకంగా జన్మభూమి, ప్రజాపథం, దళిత గోవిందం గుట్టురట్టు, శవపేటికలతో ఛలో అసెంబ్లీ, కలెక్టరేట్ ముట్టడి, బడ్జెట్‌లో వాటాకోసం నిరాహార దీక్షలు తదితర ఆందోళన కార్యక్రమాలు అనేకం కెవిపిఎస్ నిర్వహించింది.

పోరాటాలతో సాధించిన ఫలితాలు

కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా పున్నయ్య కమిషన్‌ను వేయించగలిగింది. అంటరాని తనం కులనిర్మూలనకు ప్రతి వారంలో ఒకరోజు ఎమ్మార్వో, ఎస్,ఐ తదితర అధికారులు కృషి చేయాలసి జిఓ నెంబర్ 105ను సాధించుకున్నది. ప్రతి నెల చివరి రోజు రాష్ట్ర వ్యాప్తంగా పౌరహక్కుల దినాన్ని పాటించాలని జిఓ నెంబర్ 128 వచ్చేలా కృషి చేసింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయించింది. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీ ఉండేలా చేసింది. మొత్తం దళితుల కోసం 17 జిఓలు సాధించింది. అసెంబ్లీలో దళితుల సమస్యలను చర్చ జరిగేలా చేసింది. రాష్ట్రంలో వివక్ష అంతం చేయడానికి అందరి బాధ్యత అనేది గుర్తుం చేలా చేయగలిగింది. దళితులను , దళితేతరులను చైతన్య పరచగలిగింది. కాని పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అవి అమలయ్యే వరకు పోరాటాలు ఇంకా కొనసాగిస్తామని కెవిపిఎస్ ముందుకు సాగుతోంది.

ప్రతి లక్షరం ప్రజల పక్షం గావిస్తూ ముందుకు
సాగుతున్న ప్రజాశక్తి అభివృద్ధి చెందాలి
పలగాని చంద్రశేఖర ఆజాద్
విద్యుత్ లైన్‌మెన్
ఉండవల్లి సెంటర్, తాడేపల్లి మండలం

ప్రజాశక్తి 30 వసంతాల
శుభాకాంక్షలతో
దోకిన నాగేశ్వరరావు
సీనియర్ టెలిఫోన్ సూపర్‌వైజర్, బి.ఎస్.ఎన్.ఎల్. సత్తెనపల్లి

ప్రజాశక్తి 30 వార్షికోత్సవాలు
విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ

కత్తిక రాఘవరావు
ఎం.పి.టి.సి సభ్యులు - వడ్డేశ్వరం , తాడేపల్లి మండలం

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవం
సందర్భముగా
శుభాకాంక్షలతో...
శ్రేయోభిలాషి
ఫిరంగిపురం

శుభాకాంక్షలతో...
ఎం.సి.హెచ్. అంతయ్య
ఎం.ఇ.ఓ., ముప్పాళ్ళ

మహిళల ఆర్థికస్వావలంబన దిశలో...

ప్రజాశక్తి - బాపట్ల

ఆంధ్రప్రదేశ్ మహిళా పరిపతి ఉద్యమం సాధించినంత ప్రగతిని, బారతదేశంలోని మరే ఇతర రాష్ట్రంలో జరగదనేది నిర్వివాదాంశం రెండు దశాబ్దాల కాలంలో వివిధ ప్రభుత్వ సంస్థలు, ఆధ్రప్రదేశ్ మహిళా పొదుపు పరపతి ఉద్యమం సాధించినంత ప్రగతి, భారతదేశంలోని మరే ఇతర రాష్ట్రంలో జరగలేదని నిర్వవాదాంశం. గత రెండు దశాబ్దాల కాలంలో వివిధ ప్రభుత్వ సంస్థలు సామాజికాభివృద్ధికి మహిళల ఆర్థికాభివృద్ధి మూలమనే సిద్దాంతాన్ని బలీయంగా విశ్వసించి, ఉద్యమ స్థాయిలో పొదుపు బృందాల ఏర్పాటు చేసి, ఋణాలను మంజూరు చేయటం జరిగింది. గ్రామీణ మహిళలు, వాళ్ళు పేద నిరుపేదలైతేనేమి, దిగువ మద్య తరగతి మహిళలైతే నేమి, బయట నుండి అప్పులు దొరకటం అనే నమ్మసక్యం కాని విషయం వాస్తవరూపంలోనికి, వారికి అనుభవంలోనికి రావటం వారు క్రమక్రమంగా దానికి అలవాటు పడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ ప్రాంతాలలోని ఈవర్గాలలోని మహిళలలో రమారమి 80శాతం పైగా మహిళలకు కనీసం ఒక సంస్థ నుండి అప్పు, ఎక్కువలో ఎక్కువ ఒక్కో మహిళకు 4-5సంస్థల నుండి అప్పులు లభిచాయి. ఈ ఇరవై ఏళ్ళకాలంలో ప్రారంభంలో కనీస స్థాయి అప్పు అంటే 1000నుండి 2000వేల వరకు ఉన్న అప్పు మొత్తాలు ఇవ్వాళ ఒక్కో మహిళకు కనీసం లక్షరూపాయల నుండి 2లక్షల వరకు సాలుసరి

వివేక సర్వీస్ సొసైటీ

అప్పు లభ్యమయ్యే స్థాయికి చేరింది. ఈ ఇరవై ఏళ్ళుగా పొదుపు పరపతి ఉద్యమంలో భాగస్వామ్యం పొందిన ఒక మహిళ సగటున సుమారు 5నుండి 6లక్షల రూపాయల అప్పు చేయడం తీర్చడం కూడా జరిగింది. ఇది కాక సాంప్రదాయిక ఋణ వనరులైన వడ్డీ వ్యాపారులు, తాకట్టు వ్యాపారుల వద్ద నుండి పొందే అప్పు ఇంకొకటి ఇన్నేళ్ళలో ఇంతింత మొత్తాలతో వారు సాధించిన 'సాధికారత' ఆర్థిక స్వావలంబన ఏమిటి అనే ప్రశ్న జవాబులేని ప్రశ్నలానే మిగులుతున్నా మహిళలను పొదుపు ఉద్యమంలో భాగస్వాములను చేస్తూ బాపట్ల కేంద్రం గుంటూరు, కృష్ణ, ప్రకాశం జిల్లాలలో 20 మహిళా సహకార సంఘాలతో, 40వే మంది మహిళాసభ్యులకు ఆర్థిక, ఆర్థికేతర సేవలను ఆందిస్తున్న సంస్థ "వివేకసర్వీస్‌సొసైటీ. సహకార సంఘాలన్నింటిని ఒక వేదికమీదకు చేర్చి ఆర్థిక,సామాజికంగా మహిళలు అభివృద్ధి చెందాలని కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఈ సేవలను మరింతగా విస్తరించాలని వివేక జనని సహకార సంఘాల సమాఖ్యలను 2009 లో ప్రారంభించటం జరిగింది. రోబోయే రెండేళ్లలో రెండు లక్షల సభ్యులుగా చేర్చేందుకు కృషి చేస్తుందని వివేక సర్వీస్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వివి నాగరాజు, అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు.

ప్లాస్టిక్‌రహితంగా బాపట్ల

కోన ఛారిటబుల్ ట్రస్టు

ప్రజాశక్తి-బాపట్ల

ప్లాస్టిక్ రహిత పట్టణంగా బాపట్లను తీర్చిదిద్దాలని కోన ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కోన రఘుపతి ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా చేతి సంచులను వినియోగించాలని చేతిబ్యాగులను ఇంటింటికి అందచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే పలు వార్డులలో చేతి బ్యాగులను అందచేయటం జరిగింది. ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగులువలను ఆనారోగ్యంతో పాటూ పర్యావరణానికి కూడా ముప్పు అని పట్టణ ప్రజలలో అవగాహన తీసుకురావాల్సిన అవసరము ఎంతైనా ఉందని కోన రఘుపతి అంటున్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించాలని దీనికి ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలుఅందరూ కృషి చేయాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గంలోని బాపట్లపట్టణ, మండలం, కర్లపాలెం, పివిపాలెం మండలాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించాలని క్రీడాకారులకు కావసిన వస్తువులు, డ్రస్సులు ఆర్థిక సహాయసహాకారాలు అందిస్తున్నది ట్రస్ట్. పేద విద్యార్థులు అయిన వారికి విద్యనందించేందుకు నగదు అందించటం, గ్రామీణ ప్రాంతంలో మంచినీటి చెరువుకు మరమ్మతులు లాంటి సమాజిక పనులను కోనచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రాంతాలలో రోడ్లు, బావులు, మంచినీటి పంపులు, స్మశానవాటికలకు మరమ్మతులు చేయటం లాంటి పనులను చేపట్టటం జరిగింది.

సాంస్కతిక, కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతియేటా స్వర్గీయ కోన ప్రభాకరరావు పేరుతో రాష్ట్రస్థాయిలో నాటకపోటీలమ నిర్వహించి, కళాకారులను తగిని రీతిలో నన్మానించటం చేస్తున్నారు. ప్రజల్లో జాతీయ భావాన్ని మేలు కొల్పేందుకు త్రిరంగ రన్ లాంటి దేశభక్తి కార్యక్రమాలు, క్రిష్టమస్, రంజాన్, సంక్రాంతి పండుగులకు వివిధ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేయటం జరిగింది.

గాంధీజీ నడయాడిన నేల ఇది

ప్రజాశక్తి- పిట్టలవానిపాలెం

స్వాతంత్ర్య కోసం ఎంతటి త్యాగానికి సిద్ధంగా ఉండాలని పిలుపుతో బాపూజీ రాష్ట్రంలో పర్యటిస్తు పిట్టలవానిపాలెం మండలంలోని మంతెనవారిపాలెం ను 1929 సంవత్సరంలో ఏప్రిల్ 18వ తేదీన సందర్శించారు. అక్కడ ప్రజల్ని పలకరించి వారిలోఉద్యమ స్ఫూర్తిని నింపారు. అప్పటి సామాన్య రైతు కనుమూరివెంకటరాజు ఇంటిలో ఆతిథ్యం పొందారు. ఆఇంటి మేడపై కూర్చొని మాటా మంతి జరిపారు. అప్పట్లో అదొక పెద్దగౌరవం. ఇప్పుడు అనుభూతిగా మిగిలింది. గ్రామంలో అప్పట్లో గాంధీజీ హరిజనఫండ్ చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు వేలాదిగా ముందుకు వచ్చి విరివిగా ధనం, నగలు అందించారు. ఈ స్ఫూర్తితో అదే గ్రామానికి చెందిన మంతెన వెంకటరాజు స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. గాంధీజీ విశ్రాంతితీసుకొని ఇంటిని, ఈ ప్రాంతాన్ని సందర్శించిన ప్రతిఒక్కరు చూసి తృప్తి చెందుతుంటారు. గాంధీజీ ఆశయ సిద్ధితో పనిచేసే ప్రతిఒక్కరు స్వాతంత్ర్య దినోత్సవం రోజున తలసుకొని స్మృతి పరిమళం.

హిందీభాష సేవలో హిందీ ప్రేమ మండలి మహావిద్యాలయం

స్వాతంత్ర్య సమర యుగంలో జాతిపిత గాంధీజీ పిలుపు నందుకుని జాతీయ సమైక్యతా సాధనకై 1938వ సంవత్సరంలో తెనాలి పట్టణంలో హిందూ ప్రేమ మండలి మహా విద్యాలయం స్థాపించారు. ఈ సంస్థ స్థాపించిన స్థలంలో మొదట తిలక్ జాతీయ విద్యాలయం ఉండేది. 1929లో పూజ్య బాపూజీ ఇక్కడకు విచ్చేసి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మొదట బ్రహ్మశ్రీ మల్లాది దేవేంద్రుడు ఈ విద్యాలయానికి ప్రధానోపాధ్యాయులుగా ఉండి నిస్వార్థ సేవ చేశారు. 1930-32 ఉప్పు సత్యాగ్రహ కాలంలో ఈ సంస్థ మూసివేయాల్సి వచ్చింది. ఈ విద్యాలయం సత్యాగ్రహ శిబిరానికి ముఖ్య కేంద్రంగా ఉండేది. ఈ స్థలంలోనే గాంధీగారి నిర్మాణ కార్యక్రమంలో ముఖ్య భాగమైన జాతీయ భాషా ప్రచారం నిమిత్తం హిందీ ప్రేమ మండలి మహా విద్యాలయం స్థాపించారు. 2002లో ఘనంగా వజ్రోత్సవాలను జరుపుకుంది. ఈ విద్యాలయంలో ప్రారంభించిన తరగతుల నుండి ఉన్నత పరీక్షల వరకు క్రమశిక్షణ పొందిన అధ్యాపకులచే బోధిస్తూ 60 సంవత్సరాల కాలంలో లక్షన్నర మంది విద్యార్థులకు తర్ఫీదును ఇచ్చారు. అదే విధంగా ఆంధ్రలో హిందీ ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసువారి గుర్తింపు సహకారంతో ఇక్కడ 1954వ సంవత్సరంలో హిందీ ప్రచారక శిక్షణ మహా విద్యాలయం (హిందీ పండిట్స్ ట్రైనింగ్ కాలేజి) స్థాపించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విభిన్న జిల్లాల నుంచి వచ్చిన దాదాపు నాలుగు వేల మంది హిందీ ప్రచారక ట్రైనింగ్, జూనియర్ హిందీ పండిట్ ట్రైనింగ్ ఉత్తీర్ణులై రాష్ట్రంలో నలుమూలల హైస్కూల్‌లో హిందీ పండితులుగా పనిచేస్తున్నారు. ఇక్కడ గత 20 సంవత్సరాల నుండి హిందీ టైప్‌రైటింగ్ విద్యాలయం నడుపుతున్నారు. ఈ సంస్థ హిందీ ప్రచార సాఫల్యానికి బహుముఖ కార్యక్రమాలు నిర్వహించింది. జాతీయ భాషపట్ల ప్రేమగల్గి, నేర్చుకోవడానికి ప్రత్యేక వేసవి తరగతులు, మహిళలకు హిందీతో పాటు కుట్టు, ఎంబ్రాయిడరీ తరగతులు, రాత్రి పాఠశాలలు, హిందీ పరిచయ తాత్కాలిక తరగతులు, హింది విజయపత్ర వితరణోత్సవాలు, హిందీ నాటకోత్సవాలు, వివిధ జయంతులు గోష్టులు. హింది మహాసభలు, సమ్మేళనాలు నిర్వహిస్తూ ప్రచారాన్ని చేస్తుంది. విద్యాలయంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, హిందీ అభిమానుల ఉపయోగార్థం గ్రంథాలయం ఏర్పాటు చేసి అందులో విభిన్న విషయాలకు సంబంధించిన 3,500 గ్రంథాలు సమకూర్చారు. పఠనాలయానికి హిందీ, తెలుగు దైనిక, మాసిక, సాప్తాహిక పత్రికలు 20 వరకు తెప్పిస్తారు. అదే విధంగా పురుషుల వసతి గృహం, మహిళలకు వసతి గృహాలు, సామూహిక శాఖాహార భోజనశాల ఏర్పాటు చేశారు. సంస్థ స్థాపక వ్యవస్థాపకులు కులపతి దంపతులు బోయపాటి నాగేశ్వరరావు, సుభద్రాదేవి నిరంతర కృషి సంస్థ అభివృద్ధికి మూలకారణంగా చెప్పవచ్చు. సంస్థ అభివృద్ధి కోసం వారు జీవితాలను అంకితం చేశారు. సుదీర్ఘకాలం నాగేశ్వరరావు మహావిద్యాలయం ప్రిన్సిపల్‌గా ఉన్నారు. సుభద్రాదేవి వైస్ ప్రిన్సిపల్‌గా, కొంతకాలం ప్రిన్సిపలుగా పనిచేశారు. ఈ సంస్థ పాలక వర్గం అధ్యక్షులుగా వడ్లమూడి కోటయ్య, కోటిరాజు కృష్ణారావు, డాక్టర్ జీవి.సుబ్బారావు, కల్లూరి చంద్రమౌళి, గుంటూరు రాజేశ్వరరావు, వెలువోలు సీతారామయ్య పనిచేశారు. ప్రస్తుతం ప్రముఖ వైద్యులు పి.దక్షిణామూర్తి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ప్రారంభంలో కొంత కాలం సిహెచ్ లక్ష్మీనారాయణశర్మ, రామినేని నారాయణ కార్యదర్శులుగా ఉన్నారు. 1944 నుండి ఇప్పటి వరకు బోయపాటి నాగేశ్వరరావు కార్యదర్శి కరస్పాండెంట్‌గా వున్నారు. ఈ మహావిద్యాలయాన్ని అనేక మంది ప్రముఖులు సందర్శించారు. వీరిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న భీమసేన్ సచార్, భవనం వెంకట్రావు, డాక్టర్ పట్టాభిసీతారామయ్య, దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ, డాక్టర్ సి.నారాయణరెడ్డి, డాక్టర్ చింతామణి దేశముఖ్, దుర్గాబాయి దేశ్‌ముఖ్, ప్రముఖ హిందీ కవి రామధారి సింహ్(దివాకార్), డాక్టర్ శివమంగళ సింహ్(సుమన్), జంధ్యాల పాపయ్యశాస్త్రికి డాక్టర్ గంగాప్రసాద్ 'విమల్'లు ఉన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విజయానికి సూచిక ఎ.ఎస్.ఎన్. విద్యాసంస్థలు

డైరెక్టరు : అన్నాబత్తుని శివకుమార్
వ్యవస్థాపకులు, కీ.శే. అన్నాబత్తుని సత్యనారాయణ (మాజీమంత్రి)

విలువలతో కూడిన విద్యతో పాటు విద్యార్థి భవిష్యత్తు తమ సంస్థ ప్రధాన ధ్యేయమని ఎ.ఎస్.ఎన్. విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూనిస్తూ ప్రస్తుతం విద్యారంగంలో నెలకొన్ని అనారోగ్యకర పోటీవాతావరణంలో సైతం విలువలే ప్రామాణికంగా భావించి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా తమ కళాశాలలో కొత్త కోర్సులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధంగా 1988-89 విద్యాసంవత్సరంలో తమ తండ్రి మాజీమంత్రివర్యులు కీర్తిశేషులు అన్నాబత్తుని సత్యనారాయణ పేరిట ఎ.ఎస్.ఎన్.డిగ్రీ కళాశాలగా స్థాపించడం జరిగిందన్నారు. విశాలమైన తరగతి గదులు ఆధునికమైన అన్ని హంగులతో కూడిన ప్రయోగశాలలు, నిరంతర ఇంటర్‌నెట్ సౌకర్యం వంటి హైటెక్ వసతులతో విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకై నిర్దిష్ట ప్రణాళికతో తమ సంస్థ నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కేంద్రంగా తల్లిదండ్రుల ప్రశంసలు అందుకుని ఇతరులకు ఖామార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తమ కళాశాలో థియరి-ప్రాక్టికల్స్ సమన్వయం, జాబ్ ఏరియంటెడ్ ట్రైని[illegible]తమైన శాస్త్ర పరికరాలు, నిర్దిష్ట ణాపణాళిక బద్ధమైన ప్రాక్టికల్ షెడ్యూల్స్, విశాలమైన ప్రయోగశాలలు, ప్రయోగాశక్తిని రేకెత్తించే విశిష్ట వాతావరణం, [illegible] ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు.

నిత్య జీవితానికి ఉపయుక్తమగు బ్లడ్ గ్రూపింగ్, బ్లడ్ డొనేషన్ వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో కృషి చేస్తున్నామని తెలిపారు. భాషా నైపుణ్యాన్ని పెంచే ఆధునిక వసతులు, ప్రాక్టికల్స్, రివిజన్-మోడల్ టెస్టు, వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలపై అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నరు. తమ కళాశాలలో ఎంపిఇ, ఎంపిసిఎస్, ఎంఇసిఎస్, ఎంఎస్‌సిఎస్, ఎంపిసి, మైక్రోబయోలజీ, మైక్రోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, బయోఇన్‌ఫర్మ్యాటిక్స్, డిసిఎ, బికాం జనరల్, బికాం కంప్యూటర్స్, ఎంసిఎ, ఎంఎస్‌సి (ఆర్గానిక్ కెమిస్ట్రీ), ఎంఎస్‌సి మ్యాథ్స్, ఎంఎస్‌సి ఫిజిక్స్, వీటితో పాటు దూర విద్య ద్వారా ఎంఎస్‌సి కెమిస్ట్రీ, ఎంఎస్‌సి ఫిజిక్స్, ఎంబిఎ, ఎంకాం, బిఎ, బిఎస్‌సి, బికాం వంటి కోర్సులను నడుపుతున్నామన్నారు. డిగ్రీ కోర్సుల నందు పలుమార్లు యూనివర్శిటీ స్థాయిలో ప్రముఖ స్థానం పొందడమేకాక ఎంసిఎ నందు పలుసార్లు నూరుశాతం ఉత్తీర్ణత సాధించామని పేర్కొన్నారు. ఎంసిఎ నందు 2001-02 విద్యాసంవత్సరంలో రెండు గోల్డ్‌మెడల్స్ సాధించడం జరిగిందన్నారు. 2003-04 విద్యాసంవత్సరంలో ఎంఎస్‌సి(ఐఎస్) నందు యూనివర్శిటీ రెండవ ర్యాంక్, ఎంసిఎ నందు రెండు, మూడు, నాలుగవ ర్యాంకులు పలుమార్లు సాధించారని పేర్కొన్నారు. అంతేగాక అంతర్ కళాశాలల విద్యావిషయక సాంస్కృతిక పోటీలలో ప్రతిభా పురస్కారాలు నాగార్జున విశ్వవిద్యాలయం కోకో టీంకు ఎన్నికై ఇతర రాష్ట్రాల్లో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో విజయం పొందారన్నారు. అంతర్ యూనివర్శిటీ, అంతర్ కళాశాలల స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ తొమ్మిదిసార్లు, హ్యాండ్‌బాల్, కోకో, వాలీబాల్, ఇత్యాధిక క్రీడాపోటీల్లో పలుమార్లు ప్రథమస్థానం కైవశం చేసుకున్నామన్నారు. కళాశాల సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో పేరెన్నిక గన్న సాహితీవేత్తలు నిష్ణాతులచే తరచుగా ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంతేగాక యూనివర్శిటీ ప్రొఫెసర్స్‌చే పిజి శాఖల వారికి ఉపయుక్తమైన సెమినార్ల నిర్వహణ, సమాజహిత కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్‌వారి సేవా కార్యక్రమాలు యూనివర్శిటీ స్థాయిలో పలుమార్లు ప్రత్యేక గుర్తింపు, ప్రశంసలు తమ కళాశాల అందుకుందన్నారు. 1997-98లో తమ కళాశాలలో ఎంసిఎ కోర్సును ప్రారంభించిందన్నారు. అదే విధంగా 2004 విద్యాసంవత్సరంలో ఎఎస్ఎన్ ఫార్మశీ కళాశాల స్థాపన జరిగిందన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఆశించే యువత ఆకాంక్షలకు ప్రతీకగా క్రమశిక్షణ, ఉన్నత విలువలతో కూడిన విద్యను అందజేయడం తమ లక్ష్యం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వివిధ సబ్జెక్టులలో అధిక మార్కులు సాధించడమేకాక విద్యార్థుల మానసిక పటుత్వం, విషయ అవగాహన నడవడిక తీరు, భావవ్యక్తీకరణ సామర్థ్యం వంటివి వారి విజయానికి కొలమానాలుగా పరిగణింపబడుతున్నాయన్నారు. జీవితంలో ఎదురయ్యే పరీక్షలనెన్నింటినో సాహసంతో ధీశక్తితో ఎదుర్కొవడానికి కావాల్సిన విజ్ఞాన దీప్తిని, వివేచన శక్తిని, విశ్లేషణ సామర్థ్యాన్ని తమ కళాశాల సాధిస్తుందన్నారు. దేశ భవిష్యత్తు విద్యావంతులైన యువత నడవడిక మేధస్సులపై ఆధారపడి ఉంటుందని, అలాంటి మేధావులను తయారు చేయడమే తమ కళాశాల ధ్యేయమని కరస్పాండెంట్ శివకుమార్ తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలి

ఆరోగ్యమైన దంతాలకోసం శుభ్రత

అందమైన ముఖానికే కాదు ఆహారాన్ని నమలటానికి పళ్ళు ఎంతగానో తోడ్పడతాయి. మరి ఆ దంతాలు ఆరోగ్యముగా ఉండాలంటే ఆహారం విషయములోను జాగ్రత్త తప్పనిసరి. మీ పళ్ల ఆరోగ్యం మీ శరీర ఆరోగ్యములో ఒక ముఖ్యమైన బాగం. పళ్లను గూర్చి అశ్రర్ద చేస్తే దాని ప్రభావము మీ శారీరక స్వస్ధతలో కనిపిస్తుంది. కనుక మీ పళ్లను గూర్చి మంచి శ్రద్ధ వహంచండి. ఇవి ఆరోగ్యంగా ఉంచుతాయి. పాచి మీ పళ్ళ, చిగుళ్ళు పైన ఎల్లపుడూ ఏర్పడుతూ ఉండే బాక్టీరియా లేదా క్రిములతో తయారవుతూ ఉండే దాదాపుగా కంటికి అగుపించని జిగలపొర. మీరు ఆహారము తిన్న తరువాత బ్రష్ చేసి దీన్ని తొలగించకపోతే ఇది ఆహార కణాలలోని చక్కెర పదార్ధాలతో చేరి ఆమ్లాలను తయారు చేస్తుంది. ఈ ఆమ్లాలు పళ్ళపైన దాడిచేసి వాటికి హాని చేస్తాయి. దంతక్షయం మరియు చిగుళ్ళకు సంబందించిన వ్యాధులకు కారణభూతమైనది.



ఈ పాచి దంతక్షయం ఎలా జరుగుతుంది.

1. పాచిమూలంగా పళ్లమధ్యలో మిగిలిపోయిన ఆహార కణాలు ఆమ్లాలుగా తయారవుతాయి. ఇవి పంటి ఎనామిల్‌పైన దాడి చేస్తాయి. పదేపదే జరిగే ఈ దాడులతో ఎనామిల్ పాడయిపోయి పంటిలో రంధ్రము ఏర్పడుతుంది.

2. ఒకసారి రంధ్రం ఏర్పడితే పుప్పి తదుపరి పొరలోకి అంటే దంతాస్థిలోకి కూడా వ్యాపిస్తుంది. అయితే ఈ రంధ్రాన్ని పళ్ల డాక్టరు దగ్గరకు వెళ్ళి పళ్ల సిమెంటు వేయించుకుంటే దంతక్షయం కాకుండా అరికట్టవచ్చు.

3. దంతాస్థిలోనికి పుప్పి వ్యాపంచినపుడు ఆ దశలో కనుక్కుని చికిత్స జరపని పక్షములో పుప్పిబాగా లోపలికి అంటే గుజ్జు లోపలికి వ్యాపిస్తుంది. దీనితో నొప్పి ఎక్కువగా ఉండవచ్చు.

4. ఆఖరి దశలో పుప్పి దంతమూలల దాకా వ్యాపించి అక్కడ పుండు చేస్తుంది. అప్పుడు పంటినొప్పి తీవ్రంగా ఉంటుంది. ఈ దశలో మూలనాళాల ద్వారా మాత్రమే పంటిని కాపాడుటము సాద్యము అవుతుంది. కొన్ని సందర్భాలలో ఆ పంటిని తీయాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది.

చిగుళ్ళ వ్యాది ఎలా ప్రారంభమవుతుంది:

చిగుళ్ళవ్యాధిని సాంకేతిక భాషలో పెరియోడాంటిల్ వ్యాధి అంటారు. పెద్దవారిలో పళు ఊడిపోవటానికి మూలకారణం. చిగుళ్ళవ్యాది ఎలా మొదలయ్యి ఎలా ఎక్కువ అవుతుందంటే.... ఆరోగ్యవంతమైన చిగుళ్లు పంటిని పక్కల నుంచి పట్టి వుంచుతాయి. ఎముక సహాయంతో పంటిని దాని స్దానంలో నిలిపి ఉంచుతాయి. పళ్ళపై నుంచి తొలగించబడని పాచి ఆమ్లాలను మరియు చిరచిర కల్గించే బాక్టీరియాను ఉత్పత్తి చేస్తుంది. ఇది గట్టిపడి కాలుక్యులెస్‌గా మారుతుంది. మామూలు బాషలో దీనిని గార అని అంటారు. ఇది చిగు

ళ్ల వరస చుట్టూ ఒత్తుగా ఉంటుంది. దీనితో చిగురు వాచి దాని నుండి రక్తము రావచ్చుకూడా. ఈ దశనే జింజివైటిస్ అంటారు.

ఎత్తు వంకర పళ్ళు రావటానికి కారణాలు:

1. వంశ పారంపర్యంగా
2. ఉండాల్సిన పాలపళ్ళు అదిక వయస్సు వుంటే ముందే ఊడిపోతాయి.
3. వేల చీకటం వలన కూడా.

ఇతర కారణాలు:

10-14 వరకు లోపు సరిచేయవచ్చు
సమస్య ఎముకలో మరియు పళ్ళలో ఉంటే
సమస్య ఎముకలో ఉంటే 10-12 ఐడియల్ ఏజ్‌లో
సమస్య 11-13 వయసున్న అబ్బాయిల్లో కరమైట్‌గా సెట్ అవుతుంది.

పెద్దవయసులో క్లిప్పుల ద్వారా సరిచేయవచ్చు. లేదా సర్జరీ ద్వారానైనా.

15సంవత్సరాలు దాటిన తర్వాత లేదా పాలపళ్ళు అన్నీ ఊడిన తర్వాత క్లిప్పులు వేయడం అనే అపోహ ప్రజల్లో నెలకొంది. అయితే ఇది సరైన విదానం కాదు.

చికిత్స జరపకపోతే రోగ క్రిములు ఆధారమిచ్చే ఎముక దాకా వ్యాపిస్తాయి. చీముపట్టి ఎముక అరిగిపోవటం మదలై చివరకు పన్ను ఊడి పోవచ్చును. ఈ ధశను పెరియోడాంటైటిస్ లేదా పయోరియా అంటారు.

నివారణ కంటే నిరోధం ముఖ్యం:

ఒకసారి పంటిన ఉన్న ఎనామిల్ తొలగిపోతే మీ శరీరం దాన్ని మళ్ళీ సమకూర్చలేదు. కనుక దాన్ని కాపాడుకోవటము ఉత్తమం. ప్రతిసారి బోజనము చేసిన తరువాత లేదా కనీసం ప్రతి ఉదయం, రాత్రి నియమానుసారంగా బ్రష్ చేసుకుంటే మీ పంటిపైన పాచి పట్టకుండా ఉంచి, గార ఏర్పడకుండా కాపాడుతుంది.

నియమానుసారంగా మీ పళ్ళ డాక్టరును సంప్రదించండి:

6నెలలకు ఒకసారి లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా చూపించుకోవటం ఉత్తమం. దీనితో పళ్ళను మంచి స్దితిలో ఉంచటానికై చిన్న చిన్న సమస్యలు తీవ్రమయ్యే పరిస్దితి ఏర్పడక మునుపే వాటి గూర్చి జాగ్రత్త తీసుకుని చికిత్స జరపటానికి సాధ్యమవుతుంది. మీ పళ్ళ డాక్టరు మీ పళ్లు, చిగుళ్లపై వున్న గారను వైద్యపరంగా శుభ్రం చేస్తారు. దంతక్షయపు చిహ్నలేమయినా కనిపిస్తే మీ డాక్టరు రంధ్రాలను సిమెంటుతో నింపి, జీవితాంతము మీ పళ్ళను ఆరోగ్యముగా బలంగా ఉంచుకోవటానికి ఏమి చెయ్యాలో చెపుతారు.

డాక్టర్ కె.శరత్‌రాజ్, బిడిఎస్, ఎండిఎస్, ఎఫ్ఎజిఇ.,
రూట్‌కెనాల్ స్పెషలిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్.

డాక్టర్ కె.పద్మశ్రీ, బిడిఎస్, ఎండిఎస్, ఎఫ్ఎజిఇ.,
ఎత్తు, వంకరపళ్ళు సరిచేయు నిపుణులు,
అసిస్టెంట్ ప్రొఫెసర్.
సంజీవని మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్,
7-11-44, ఫస్ట్‌ఫ్లోర్, లక్ష్మీడీలక్స్ దగ్గర,
గంగానమ్మపేట, తెనాలి.
ఫోన్: 08644 226228.



ప్రజాశక్తి గేయం

ప్రజలశక్తి - మన ప్రజాశక్తి
ప్రజాశక్తి ప్రజాశక్తి ఇది ప్రజలశక్తీ
వాస్తవాలను రాస్తుంది ప్రజాశక్తీ- రెండు సార్లు
కార్మిక శక్తీ, కర్షక శక్తీ, శ్రామిక శక్తీ, మన ప్రజాశక్తీ
మర్క్సిస్టుశక్తీ , సోషలిస్టుశక్తీ, కమ్యూనిస్టుశక్తీ, మన ప్రజాశక్తీ
ప్రజాశక్తీ:
సామ్రాజ్యవాదులపై ధ్వజమెత్తేశక్తీ
సోషలిస్టు పంథాలో నడిచేశక్తీ,
పెటుబడీదారులపై పోరాడేశక్తీ
పత్రికా విలువలను పాటించే శక్తీ
ప్రజాశక్తీ విలువలను పాటించే శక్తి
అజ్ఞానపు చీకట్లను తొలగించే శక్తీ
విజ్ఞానపు వెలుగుల్ని వెలిగించే శక్తీ
అక్షరా శక్తీ అభ్యుదయ శక్తీ విప్లవ శక్తీ
మన ప్రజాశక్తీ

సిహెచ్ శంకర్
జోనల్ ఇన్‌ఛార్జి
గుంటూరు-3

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
కెప్టెన్ యర్రమనేని విజయప్రసాద్
స్వాతంత్ర్య సంగ్రామంలో తెల్లదొరల పాలన నుండి
భారత దేశానికి విముక్తి కోసం తుదికంటా పోరాడి అశువులు
బాసిన స్వాతంత్ర్య సమరయోధులకు, శత్రుసేనలకు ఎదురొడ్డి
వీరమరణం పొందిన వీర సైనికులకు... ఇదే మా విప్లవ జోహార్లు...
వై.ఎల్.నారాయణ
ఐక్యఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు, తెనాలి


శుభాకాంక్షలతో...
30 వసంతాల "ప్రజాశక్తి"
మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ...
తెనాలి నియోజకవర్గం ప్రజలందరికి,
తెలుగుదేశం శ్రేణులందరికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఆలపాటి రాజేంద్రప్రసాద్
మాజీ మంత్రివర్యులు
తెలుగుదేశం పార్టీ తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం


With Best Compliments From...
పంచాయతీరాజ్ కాంట్రాక్టర్స్
శ్రీ సి.హెచ్. రామ్మోహనరెడ్డి
హైదరాబాద్
శ్రీ మారం ప్రసాద్
గురజాల
శ్రీ కె. వెంకటేశ్వర్లు
గుంటూరు
శ్రీ కె. ముత్యాలరావు

August 15
శుభాకాంక్షలతో...
దుర్గి మండల సర్పంచ్‌లు
మొగిలి బాలశ్రీనివాసరావు
దుర్గి మండల కాంగ్రెస్ నాయకులు
మద్దికర్ర వెంకటేశ్వరరెడ్డి
మండల కాంగ్రెస్ నాయకులు
కందం శ్రీహరిరెడ్డి
రాజీనగర్ సర్పంచ్
యండూరి గురవయ్య
ఆత్మకూరు ఎం.పి.టి.సి
వెలిదండి శ్రీనివాసరావు
దుర్గి ఎంపిటిసి (1)
ఓ.వి. కోటేశ్వరరావు
ఎంపిటిసి, ఓబులేశునిపల్లి
తుపాకుల దిబ్బయ్య
సర్పంచ్, దుర్గి


శుభాకాంక్షలతో...
ప్రజా పత్రికగా పేరొందిన
ప్రజాశక్తి దిన పత్రిక 30 వసంతాలు
పూర్తి చేసుకొన్న సందర్భంగా శుభాకాంక్షలతో...
PIDUGURALLA PATTANA RICE MILLARS ASSOCIATION
కట్టమూరి శంకరరావు
అధ్యక్షులు

అభివృద్ధి పథంలో...
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం
మాచర్ల మండలం, గుంటూరు జిల్లా
పి. సత్యనారాయణ
ఎం.పి.డి.ఒ, మాచర్ల
2010 -11 సంవత్సరానికి చేసిన పని వివరములు
7వేల కుటుంబాలకు ఉపాధి
13వేల మందికి ఉపాధి
3.50 లక్షల పనిదినాలు
3.25 కోట్ల వేతనాలు
0.60 కోట్ల మెటీరియల్ వ్యయం
టి. నాగ శ్రీనివాస్ ఏపీజీ
పి. బ్రహ్మారెడ్డి టి.ఎ
బి. హనుమానాయక్ టి.ఎ
ఎం. వెంకటరమణారావు టి.ఎ


శుభాకాంక్షలతో...
30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI
ప్రజల నేస్తం "ప్రజాశక్తి" మరింత
పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ...
రైతు సోదరులందరికీ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అన్నపురెడ్డి చంద్రశేఖరరెడ్డి
ఛైర్మన్, సాగునీటి సంఘాల
డిస్ట్రిబ్యూటరీ కమిటీ సంగం జాగర్లమూడి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
అచ్చంపేట గ్రామపంచాయితి
కన్నా లక్ష్మీనారాయణ
మేడా తిరుపతయ్య
సర్పంచ్
విజ్జేశ్వరరావు
ఇ.ఓ.
2006-2010 వరకు 4 సంవత్సరాలలో జరిగిన
అచ్చంపేట గ్రామ (పంచాయితి) అభివృద్ధి పనులు
అచ్చంపేట గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, సైడ్లు కాలువలు అభివృద్ధి పరచిన
గ్రావెల్ రోడ్డుకు, 7 లక్షల రూపాయలు అభివృద్ధి.
రక్షిత మంచినీటి పథకం సంబంధించి గ్రామంలో ఫిల్లర్ చెట్ట బాగుచేయుట
పైపులైను 4లక్షల రూ॥లతో అభివృద్ధి
పారిశుధ్య వారోత్సవాలు గ్రామంలో అన్ని ఏరియాలలో 1 లక్ష రూ॥లతో అభివృద్ధి
ఎన్.ఆర్.జి.హెచ్. పథకం ద్వారా ఉపాది కూలీలు 500 మంది పని కల్పించు
70 లక్షల వ్యయంతో ఉపాది కూలీలకు పనిని కల్పించుట
జరగవలసిన పనులు
మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించడం
పుట్లు గూడెం ఫేజ్ 2 క్రింద అచ్చంపేట గ్రామానికి త్వరలో మంచినీటి సరఫరా
అచ్చంపేటకు రెండో ఫిల్లర్ బెడ్ శాంక్షన్ అయినది.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, ఏజెంట్లకు,
మిత్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అద్భుతమైన రుచి !!
రాజశ్రీ వక్కపొడి తింటే
ఒక మధురమైన
అనుభూతి !!
UMBRELLA BRAND
Best Taste and Coolest Experience Only From
SPECIAL
RAJASREE
BETEL NUT POWDER
Re. 1.00
Special Quality
UMBRELLA BRAND
RAJASREE
BETEL NUT POWDER
Rs. 2.00
వక్కపొడి తయారీలో
55సం॥ల అనుభవం
రాజశ్రీ నట్‌పౌడర్ వర్క్స్
రేపల్లె - 522 265, గుంటూరుజిల్లా ఆంధ్రప్రదేశ్

శుభాకాంక్షలతో

దినపత్రికగా ప్రజాశక్తి
29 వసంతాలు పూర్తి చేసికొని
30వ వసంతంలోకి
అడుగిడుచున్న
సందర్భంగా శుభాకాంక్షలు

గంగవరపు జోసప్ కుమార్
మండల అభివృద్ధి అధికారి
పెదకాకాని
గుంటూరుజిల్లా
మరియు మండల పరిషత్
కార్యాలయ సిబ్బంది

శుభాకాంక్షలతో

ప్రజాఉద్యమాల రథసారథి
ప్రగతి చైతన్య వారధి
ప్రజాశక్తి దిన పత్రిక
30వ వసంతంలోకి
అడుగిడుతున్న సందర్భంగా
శుభాకాంక్షలతో...

C.T.O
& Staff
మాచర్ల

శుభాకాంక్షలతో...

ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ ప్రజల పత్రికగా పేరొందిన
ప్రజాశక్తి దినపత్రిక 30వ వసంతంలోకి అడుగిడిన శుభ సందర్భంగా
పత్రిక సిబ్బందికి, పాఠకులకు మండల ప్రజలకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

జె.పార్థసారథి
తహశీల్దార్, వెల్దుర్తి

కె.సాంబశివరావు
డిప్యూటీ తహశీల్దార్

వెల్దుర్తి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్

పి.వెంకటరెడ్డి
వెల్దుర్తి

సంతోషిమాత ఎంపి సంఘం, వెల్దుర్తి

ఎం.చంద్రనాయక్
శ్రీరాంపురం తండా

ఎం.చంద్రనాయక్
రచ్చమల్లపాడు

గంగాభవానీ ఎంపి సంఘం, మండాది

టి.చిన్నరాజ
మండాది

సిహెచ్.వెంకటేశ్వర్లు
పట్లవీడు

ఆర్.భాస్కరరావు
యర్రబాలెం

వై.అనంతలక్ష్మి
ఉప్పలపాడు

కె.సోమ్లిబాయ్
చినపర్లపాయితండా

కె.జుమ్మాబాయ్
కె.పి.పురం

కె.లక్ష్మీబాయ్
కె.పి.పురం

వెంకట త్రివేణి ఎంపి సంఘం
కండ్లకుంట

గణేష్ ఎంపి సంఘం, గుండ్లపాడు

చందమామ ఎంపి సంఘం గుండ్లపాడు

ఎం.చంద్రనాయక్
బోదిలవీడు

సిహెచ్.అంజిరెడ్డి
సిరిగిరిపాడు

జె.వెంకటబ్రహ్మేష్
సిరిగిరిపాడు

ఎ.పెదదానం
సిరిగిరిపాడు

జి.కృష్ణమూర్తి
లోయపల్లి

ఎం.హానిమిబాయి
పి.బి.తండా

ఆర్.శ్రీనునాయక్
వజ్రాలపాడు

ఆర్.శ్రీనునాయక్
దావపల్లి

కె.సుందరరామయ్య
గంగలకుంట

బి.భాగ్యలక్ష్మి
గొట్టిపళ్ల

కె.హేమ్లానాయక్
మరసపెంట

శుభాకాంక్షలతో...

ప్రగతిపథంలో

గూడవల్లి గ్రామపంచాయితీ

చెరుకుపల్లి (మండలం), గుంటూరుజిల్లా

శ్రీ మోపిదేవి వెంకటరమణారావు
రాష్ట్రమంత్రి

వీరంకి సాంబశివరావు
సర్పంచ్,
గ్రామపంచాయితీ గూడవల్లి

30వ వసంతంలోకి అడుగిడుచున్న ప్రజాశక్తి
దినపత్రికకు శుభాకాంక్షలు మరియు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

పంచాయితీ కార్యదర్శి

వార్డు సభ్యులు & సిబ్బంది, గూడవల్లి

ప్రజాశక్తి 30వ వార్షికోత్సవం సందర్భంగా అభినందనలు

ఇసుకపల్లి రామారావు
వి.ఆర్.ఓ., ఉండవల్లి
సెల్ : 9347331859

బొమ్మారెడ్డి వేమారెడ్డి
వి.ఆర్.ఓ. కుంచనపల్లి
గుండిమెడ, ఇప్పటం
సెల్ : 9848424219

గోలి ఇన్నయ్య
వి.ఆర్.ఓ. తాడేపల్లి, కృష్ణనగర్,
సెల్ : 98481 53113

తురకా శ్రీనివాసరావు
వి.ఆర్.ఓ., పెనుమాక.
సెల్ : 9701670777

1981 - 2010
30 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజల పత్రికగా పేరొందిన ప్రజాశక్తి
దినపత్రిక 30 వసంతంలోకి అడుగిడుతున్న
సందర్భముగా శుభాకాంక్షలతో

పిడుగురాళ్ళ పట్టణ & పిడుగురాళ్ళ రూరల్
రేషన్ డీలర్స్ అసోసియేషన్

పిడుగురాళ్ళ

A.KIRAN

Hotel : 6453579
Resi : 6453578
Cell : 98492 49255

MANASA A/C
PURE VEG. MEALS HOTEL
MANASA FUNCTION HALL A/C

S.K.P.T. Street, Main Road,
Guntur - 522 003

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

హౌసింగ్ కార్పొరేషన్
సబ్ డివిజన్, తెనాలి

కె.ఎస్.ప్రకాశరావు, డి.ఇ.ఇ.

ఎస్.కె. రఫీ, ఎ.ఇ., అర్బన్

కె.రామ్మోహనరావు, ఎ.ఇ., తెనాలి రూరల్

యు.వి.ఎన్.వి.ప్రసాద్, ఎ.ఇ., చుండూరు

మరియు సిబ్బంది

August 15

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో

YSN
చిట్స్ (ప్రై) లిమిటెడ్
రిజి నెం. 01/38752

జి.బి.రోడ్డు, మంగళగిరి
ఫోన్ : 08645 - 235012

e-mail : ysn@yahoo.com

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 939205



30 YEARS CELEBRATIONS
30 Years
PRAJASAKTI

శుభాకాంక్షలతో

30వ వసంతంలోకి
అడుగిడుచున్న
ప్రజాశక్తికి
శుభాకాంక్షలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, చెరుకుపల్లి

పి.నీరజ, సబ్ రిజిస్ట్రార్

టి.మధుసూదనరావు,
జూనియర్ అసిస్టెంట్
ఎస్.శ్రీనాధ ప్రసాద్, అటెండర్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో... అభివృద్ధిపథంలో

శేకూరు గ్రామపంచాయతీ

చేబ్రోలు మండలం, గుంటూరుజిల్లా

చేపట్టిన, చేపట్టబోవు అభివృద్ధి పనులు

- రూ.12 లక్షలతో హైస్కూల్ నూతన భవనం నిర్మాణం
- రూ. 80 లక్షలతో శేకూరు హరిజనవాడలో సిమెంటురోడ్డు చేపట్టబోవుచున్నాము.
- అంతర్గత రోడ్లును అభివృద్ధి చేయటానికి కృషి
- పంచాయతీలో మొత్తం 500 గృహాలు మంజూరు - 150 పూర్తి
- ఉపాధిహామీ క్రింద 10 కాలువలు త్రవ్వటం జరిగింది.

మరో 30 కాలువలు త్రవ్వటానికి ప్రణాళిక

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్,
ఎంఎల్ఎ, పొన్నూరు

గైరబోయిన శ్రీనివాసరావు, ఉపసర్పంచ్
జి.ఎల్.ఎన్.గుప్త, కార్యదర్శి

పాలకవర్గ సభ్యులు &
శేకూరు గ్రామ ప్రజల శుభాకాంక్షలతో...

వాసిరెడ్డి నిర్మల ఉదయ భాస్కర్
సర్పంచ్

With Best
Complimets From...

Parasakti Cement Industries Limited

JETTIPALEM - Village, Rentachintal - Mandal
Guntur Dist - A.P.Pin - 522 421
Ph : 08642 - 223931



The Eden of Knowledge!

A Pre-Primary Block "Bhashyam Little Champs" at Chandramouli Nagar, Guntur from this Academic Year.

• CBSE Pattern Education • Effective e-Class Rooms • Computers • Audio Visual Equipment • Play way methods • Amphi-theatre • Music • Western Dance • Classical Dance • Chess • Drawing

BUS FACILITY AVAILABLE

BUS ROUTES for Chandramouli Nagar :

Route : 1 : S.V.N.Colony to Bhashyam Little Champs
(S.V.N.Colony - J.K.C.College - Gujjanagundla - R.T.O. Office - Pattabhipuram - A.T.Agraharam - School)

Route : 2 : Old Guntur (Stadium) to Bhashyam Little Champs
(Old Guntur (Stadium), R.T.C. Bus Stand-Ponnur Road-Sangadigunta-Kanyakaparameswara Temple - Nalla Cheruvu - Nagarampalem - School)

Route : 3 : Mangaldas Nagar to Bhashyam Little Champs
(Mangaldas Nagar - Sitanagaram - R.T.C.Colony - Gunturu vari thota - Kothapet - Nehru Nagar - Sri Nagar - School)

Route : 4 : Gorantla to Bhashyam Little Champs
(Gorantla - Nagaralu - Mutyala Reddy Nagar - Anjaneyapet - Lodge Cetre - Shankarvilas Centre - Donka Road - Arundelpet - School)

Admissions
OPEN
L.K.G to 5th Class : Day-Scholars

BHASHYAM
Little Champs
Winner all the way

3rd Lane Chandramouli Nagar, Ring Road, Guntur. **Ph : 98487 78353**
Sambasiva Pet, Opp.Womens College, Guntur. **Ph : 98485 36950**

Chalapathi Engineering Colleges

Promising Career Path

through

Grand Alliance with HCL

CHALAPATHI - EDUCATION PARTNER OF **HCL**

For aspiring engineering professionals, we have created the perfect Career path to pursue your dreams. To provide you with competitive-edge, we have spared no efforts or resources.

•TRAINING •PROJECTS •WORKSHOPS •PLACEMENTS

KALYANI ADS

EAMCET Code : **CITY**

CHALAPATHI INSTITUTE OF TECHNOLOGY

(Approved by AICTE & Affiliated to JNTU)

Mothadaka, GUNTUR.

EAMCET Code : **CIET**

CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

(Approved by AICTE & Affiliated to ANU)

LAM, GUNTUR.

Courses Offered :

B.Tech

ECE • EEE • CIVIL • CSE • IT

MCA

For Management Seats, Contact :

© 98481 33198, 97016 88979

94907 72244, 0863-2524112, 113

08645-326371, 326372

EAMCET Code : **CLPT**

ISO 9001 : 2000 Certified Institution

CHALAPATHI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

(Approved by AICTE & PCI, Affiliated to ANU)

Courses Offered :

- B.Pharmacy • M.Pharmacy
- Pharm. D (Doctor of Pharmacy)

© 0863-2524124, 94401 01685

chalapathi Educational Institutions

WEB COUNSELLING GUIDANCE CELL

(Timings: 5.00pm to 8.00pm Every Day)

AT OUR CITY OFFICE : # 5-87-70/7/A, Sai Plaza, 2nd Floor, 1st lane, Chandramouli Nagar, GUNTUR - 522 007. Ph: 0863: 2324112, 2324113

K2 HCL

157

Check List

Book Number	SSR02A235	**Date**	15/09/2021
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	NO		
Missing Pages	63 to 66, 110 to 111		
Prepared	ch.Ramya	**Scanned**	ch.Ramya
BOOK SIZE	H 10.8 W 7.3	**Pages**	247